ఆంధ్రపత్రిక

పదునొకండవ సంవత్సరాది సంచిక

ఇందు

రాజకీయ సాంఘిక చారిత్రిక సారస్వత

విషయకవ్యాసములు విశేషాంశములు

ఆంధ్రమహాజనులచే వ్రాయఁబడిన అమూల్యవ్యాసములును వివిధ చిత్రపటములును గలవు

ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రితము : ఆంధ్రపత్రికాధిపతిచే ప్రకటితము

6-7, తంబుసెట్టివీథి, జార్జిటవును, మదరాసు

1920 వ సంవత్సరము మే నెల 12-వ తేది

PRINTED AND PUBLISHED BY
K. NAGESWARA RAO, PROPRIETOR, ANDHRA PATRIKA PRESS
6, & 7. THAMBU CHETTY STREET. GEORGE TOWN, MADRAS

విషయానుక్రమణిక

ముఖపత్రము, విషయసూచిక, పంచాంగము, ప్రస్తావన	1-72
పంచాంగము—గొన్నాడ సుబ్బారావుగారు బి.ఎ., బి.ఎల్.	73-75
ఆంధ్ర దేశాభివృద్ధి – దర్శి చెంచయ్యగారు	76-79
తిక్కన స్మృతి—ఒంగోలు వెంకటరంగయ్య పంతులుగారు బి.ఎ, బి.ఎల్.	80
కళింగ సామ్రాజ్యము—జయంతి వెంకట కృష్ణారావుగారు	81-83
కౌటిల్యుని యర్థశాస్త్రము—మండవేముల వెంకటశాస్త్రిగారు ఓ.ఎ.	84-87
శ్రీకృష్ణుని శీలము—వేదుల వెంకటరావుగారు	88-90
ఆంధ్రోత్కళుల సమస్య—గాదె జగన్నాథస్వామిగారు...	91-94
గోపాలుని రామకవి నన్నయభట్టు వంశకవికాడు—కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు	95-101
పురాతనాంధ్రవార్తాపత్త్రికలు—కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు	102-104
భావముల ప్రభావము—పోరనంది జగన్నాథస్వామిగారు బి.ఎ., ఎల్.టి.	105-108
మాతృ సంబోధనము—కవికొండల వెంకటరావుగారు (పద్యములు)	108
గుంటుపల్లి గోపాల కృష్ణకవి—కొణిదెన బాలకృష్ణయ్యగారు	109-110
విగ్రహారాధన—రాయవరపు మహాలక్ష్మమ్మగారు	111-112
గర్భిణీస్త్రీలు—పూడిపెద్ది భాస్కరరావుగారు ఎల్.ఎమ్.పి.	113-114
నియోజకగణగుణ నిర్ణయము—గోవిందరాజు వెంకటకృష్ణరావుగారు	115-120
ఛందో విమర్శనము—పోరనంది రామశాస్త్రిగారు	121-127
శకుంతల సంపువేళ—అధికారుల సూర్యనారాయణరావుగారు బి.ఎ., బి.ఎల్. (పద్యములు)	127
విభక్తావిభక్త కుటుంబస్థితులు—రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహదూరుగారు	128-134
ఆంధ్రదేశపు ద్రవిడులు—అద్దంకి సీతారామయ్యగారు	135-138
జాతీయవిద్యాస్వరూపము—కొండపర్తి వీరభద్రాచార్యులుగారు	139-143
సారస్వతము—కవికొండల వెంకటరావుగారు బి.ఎ., బి.ఎల్.	144-149
మాలలు—బ్రహ్మభట్ల పట్టాభిరామ శర్మగారు (పద్యములు)	149
పంచముల ప్రాచీనత—మల్యాల సాంబశివరావుగారు బి.ఎ.	150-155
స్వాభావిక జీవనము—పుచ్చా వెంకట్రామయ్యగారు...	156-157
ఆంధ్రవాఙ్మయమున నాచన సోమనాథుని స్థానము—నడకుదుటి వీరరాజుపంతులుగారు	158-171
హిందీభాష—కో. శఠగోపాచార్యులుగారు	172-176
ఆశాబంధములు—బసవరాజు వేంకటప్పారావుగారు బి.ఎ., (పద్యములు)	176
పదిసంవత్సరముల కార్యక్రమము—డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు బి. ఎ. ఎమ్ బి. సి. ఎమ్...	177-181
తిక్కయజ్వస్మృతి—రాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరుగారు (పద్యములు)	181
చెత్తయొక్క చిత్రము—ప్రత్తిగింజల నూనె—తేకుమళ్ల వెంకాజీగారు	182-185
ఆమని—బులుసు రామజోగరావుగారు (పద్యములు)...	185
భరత ఖండపు గ్రామముల స్థితిగతులు—కొమ్మజోశ్యుల జగన్నాథంగారు బి.ఎ.	186-190
మద్యపానము—గొల్లపల్లి సామ్యుయలుగారు	191-192
ఆంధ్రభాషాప్రాశస్త్యము—ముదిగొండ నాగలింగశాస్త్రిగారు (పద్యములు)	192
మా భావమటిది—మంగిపూడి వెంకటశర్మగారు (పద్యములు)	193
స్వాతంత్ర్యరథము—దువ్వూరి రామరెడ్డిగారు (పద్యములు)	194
మనకీ దారిద్ర్యమేల—వడ్లమాని వేంకటసుబ్బారావుగారు బి.ఎ.	195-198
కతిపయ సుభాషితములు—బుక్కపట్టణము రామానుజయ్యగారు (పద్యములు)	198
బసవేశ్వరుఁడు—బండారు తమ్మయ్యగారు (పద్యములు)	199
కవితాకుమారి—గుండిమెడ వేంకటసుబ్బారావుగారు (పద్యములు)	200
ఆంధ్రులు-గ్రంథముద్రణము 1919-20 సం॥ మున ముద్రితాంధ్ర గ్రంథములు	201-212
కౌమారభృత్యము—ఆయుర్వేద విశారద చాతలి రామమూర్తి శాస్త్రిగారు	213-214
ప్రకృతిప్రశస్తి—జ్యోతిషరత్నాకర సిద్ధాంతి శివశంకర శాస్త్రులుగారు	215-216
హస్తివర్మ ఉర్లాముశాసనము	217-224
మనోవ్యాధికిమందు—ముక్తినూతలపాటి గోపాలకృష్ణ శాస్త్రిగారు...	225-226
చిత్రపటముల వివరణము	227-228

చిత్రపటముల విషయానుక్రమణిక

(వీనిలో కొన్నిటికి గల వివరములను 227 పేజి మొదలు 228 పేజీలోపల చూచుకొనవలయును.)

సప్తమాంధ్ర మహాసభ, అనంతపురము, ఆంధ్ర మహాసభల సన్మాన సంఘములు, అనంతపురము, కొచ్చిను మహారాజ కుటుంబము, దివాను. **(A)**

తృతీయాంధ్రాయుర్వేద సమ్మేళనము, రా॥ సా॥ పులమతి ఆదిమూర్తిరావుగారు, హట్టి శివరావుగారు, హట్టి శంకరరావుగారు, హట్టి రామచంద్రరావుగారు శ్రీ విజయరామ గాన కళాశాల విజయనగరము. **(B)**

నాల్గవ ఆంధ్ర సారస్వత మహాసభ, మద్రాసు. ఆంధ్ర పారిశుద్ధ్య విద్యార్థులు, వైద్యకళాశాల, మద్రాసు, బాల సరస్వతీ గ్రంథాలయము, రాజమహేంద్రవరము. **(C)**

పొత్తూరి అయ్యన్న శెట్టిగారి సత్రము, ఒంగోలు; అఖిలభారత గ్రంథాలయ మహాసభ, మద్రాసు. ఒంగోలు, మ్యూనిసిపాలిటీ సభ్యులు, హైందవ కారాగారవిచారణ సంఘము. **(D)**

కలకత్తా విశ్వవిద్యాలయ పటాలము, ఆంధ్ర విద్యార్థులు, ఎం. కేశవరావుగారు, ఎస్. ప్రణవమూర్తిగారు, నిర్బంధ ప్రవాసులు, చెలసాని పట్టాభిరామయ్య చౌదరిగారు, ఏ. ఎస్. రావుగారు. అనంతపురము గ్రంథాలయసభ, పి. సుబ్బారావు గారు, కమ్మ విద్యార్థి మహాసభ, గుంటూరు. **(E)**

శిశుపోషణసంఘము, చెన్నపురి; రామమోహన గ్రంథాలయము, అనంతపురము; ఆంధ్ర వైద్యవిద్యార్థులు, రాయపురము. గ్రంథాలయసభ, బారువ; వైశ్యవిద్యార్థుల సంఘము, తిరుకళిక్కేణి. **(F)**

ట్రెయినింగుకాలేజి, రాజమహేంద్రవరము; శ్రీ గవర్నరుగారిని సందర్శించిన గ్రామోద్యోగుల ప్రతినిధులు. అఖిలభారత గ్రంథాలయ మహాసభ, మద్రాసు; బుక్కపట్టణము రామానుజయ్యగారు, ఆంధ్రపాఠశాల, ఆంధ్రమహాజన సంఘము, రంగూను **(G)**

ఆంధ్రగ్రంథాలయశాఖ, అఖిలభారత గ్రంథాలయప్రదర్శనము, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ, బి. ఏ. ఎల్. టి., శ్రీమతి తిరువేంగడాచారమ్మగారు, తూరుపాటి సన్న్యాసమ్మగారు, గొలజా. శ్రీ శారదాంబాసమాజము, అనంతపురము; 1919 సం॥ లో పట్టపరీక్షలందు నెగ్గిన స్త్రీలు, యువతీ వ్యాయామసంఘము. **(H)**

ఎం. సుబ్బారావుగారు, చోడవరం; ఉప్పల వేంకటేశ్వరరావుగారు, దూర్వాసుల శంకరయ్యగారు, శివలెంక అమృతలింగంగారు, కొత్తమాసు వేంకటరంగం శ్రేష్ఠిగారు, దువ్వూరి రామరెడ్డిగారు, దం. తమ్మయ్యగారు, పా. వీరభద్రుడుగారు. సూర్యనారాయణ పాకయాజి, శ్రీ నిటలాంబకం శివానంద సరస్వతీస్వామి, మహానందయ్యగారు, రాయసము కొండలరావుగారు, యజ్ఞనారాయణ శాస్త్రిగారు, పర్వతం నృసింహ దీక్షితులవారు, శ్రీ విజ్ఞాన ప్రచారిణీసంఘము. రాజమండ్రి. **(I)**

మద్రాసు షెరీఫు, మీరు మజరుద్దీనుగారు, డబ్ల్యు. లా రాయక్ గారు, డాక్టరు, కె. పండలైగారు, పి. రామనాథంగా[illegible] సర్ రాబర్టు స్టోన్సు, మహబుద్దీను గారు ఐ. సి. ఎస్. అక్క[illegible] కె. వి. రాజుగారు. కె. నారాయణప్ప నాయుడుగారు, కె.టి.భాష్యం నాయుడుగారు, డాక్టరు, సి. నటేశంగారు, డాక్టరు, టి. ఆర్. యతిరాజులునాయుడుగారు, రా॥ సా॥ డి. వేంకటస్వామి నాయుడుగారు, బెంగుళూరు; రా॥ సా॥ వెంకటపతి నాయుడుగారు, షణ్ముఖము మొదలియారు గారు, మద్రాసు. రా॥ బ॥ జి. నారాయణస్వామి శెట్టిగారు. **(J)**

గౌ॥ టి. అరుమైనాథం పిళ్లగారు, గౌ॥ మాధవరాజాగారు, గౌ॥ హబిబుల్లా సాహేబుగారు, గౌ॥ ఆర్. లిటిల్ హేల్సుగారు, గౌ॥ టి. ఆర్. రామచంద్రయ్యరుగారు, గౌ॥ డాక్టరు, ఉస్మాను సాహెబుగారు, గౌ॥ ఎ. సుబ్బరాయులు రెడ్డిగారు సదుల్లా బాషా సాహెబుగారు. గౌ॥ అహమ్మదు తంబి మరక్కాయరుగారు, గౌ॥ వా శేషు మెక్ ఫైలు దొరగారు, సర్ క్లెమెంటు సిమ్సన్ దొరగారు, గౌ॥ ఎమ్. సి. రాజాగారు, (పంచముల తరఫున సభ్యుడు) **(K)**

దీ॥ బ॥ పరాంకుశం నాయుడుగారు, పోలీసు డిప్యుటికమీషనరు; రా॥ సా॥ కృష్ణారావు భోన్సలేగారు. తిక్కయజ్వస్మృతి చిహ్నములు :— దొడ్డి యందలి బావి, తిక్కన గృహప్రదేశము, తిక్కన ఘంటపు ఒఱ. **(L)**

బాలభటశిక్షాశిబిరము, గుంటూరు. ఖిలాఫతుసభా స్వచ్ఛంద సేవకులు, చెన్నపురి. కె. హెచ్. [illegible]. సత్యనారాయణగారు, బి. ఏ., నరసాపురము. తాడేపల్లి నరసింహారావు పంతులుగారు, గ్రామ రాష్ట్రము. రావుసాహెబు కె. యజ్ఞన్న పంతులుగారు, బి. ఏ., నరసాపురము. హైలరుగారు, నరసాపురము. వేంకటేశ్వరులు గా, (నవలా గ్రంథమాలా అధిపతి) నారాయణతీర్థులువారు, శ్రీ కృష్ణ తరంగిణి కర్తలు.

శాశ్చ। భూపాద్భయం శస్త్రభయం నరాణాం చోరాగ్ని బాధా బ్దపతౌ పతంగే। ఇదంఫలం సౌరాష్ట్ర విదర్భదేశేషు ప్రశస్తం. కుజస్య మంత్రిత్వఫలం। పురగ్రామ వనాదీని ,దహ్యంతే వహ్నినాభృశం। మందవృష్టి ర్భవేద్యుద్ధం మంత్రిస్యాద్భూమినందనః ఇదంఫలం పాండ్రకళింగదేశయోః ప్రశస్తం. సేనాధిపతేః - చంద్రస్యఫలం - అతివర్ష మతిర్వాయుః అరోగాస్సుఖినోజనాః। బహుక్షీరప్రదా గావః చంద్రేసైన్యాధిపే సతి ఇదంఫలః సర్వదేశేషుప్రశస్తం. సస్యాధిపతేః శుక్రస్యఫలం। జలధాన్యానిసర్వాణి స్థలధాన్యానియానిచ। పాండుభూమిస్తు ఫలితా శుక్రేసస్యాధిపేసతి ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం. ధాన్యాధిపతేః బుధస్య ఫలం। మధ్యవృష్టిర్మందసస్యం మేఘావాతేన పీడితాః। త్రాసస్సర్వ నృపాణాంచ బుధేధాన్యాధిపేసతి। ఇదంఫలం సర్వదేశేషుప్రశస్తం. అర్ఘాధిపతేః చంద్రస్య ఫలం। సువృష్టి స్సర్వసస్యానాం అభివృద్ధిశ్చజాయతే। మహార్ఘ వృద్ధిశ్చ చంద్రే అర్ఘాధిపే సతి ఇదంఫలం ఆంధ్రదేశేప్రశస్తం. మేఘాధిపతేః చంద్రస్యఫలం। సువృష్టి స్సర్వదేశానాం ఫలితాధాన్యజాతయః। బహుక్షీర ప్రదాగావః చంద్రే మేఘాధిపేసతి। ఇదంఫలం సర్వదేశేషు ప్రశస్తం - రసాధిపతేః శనేఃఫలం। మధ్యవృష్టిర్మందసస్యం రసజాతిధనక్షయం। మ్లేచ్ఛానాంజాయతేవృద్ధిః మందే యదిరసాధిపే। ఇదంఫలం కొంకణమాగధ దేశయోః ప్రశస్తం। నీరసాధిపతేః గురోఃఫలం। పూగీఫలా న్యఖిలరత్న సువర్ణభాన్య కార్పాస చర్మ కుసుమానిచ చందనంచ। వృద్ధిం యయుః ద్విజగణాస్సుఖినోభవంతు భూమౌచ నీరసపతౌ సురరాజపూజ్యే ఇదంఫలం మాళవదేశే ప్రశస్తం. పురోహిత గురుఫలం। విప్రాస్స్వకర్మనిరతాః బుద్ధియుక్తాః పురోహితాః। బహుక్షీర ప్రదాగావః గురౌపౌరోహితే సతి పరీక్షకః గురుఫలం।పరీక్షకే సురాచార్యే వృష్టిస్సస్యార్ఘవృద్ధయః ప్రజానురాగ మన్యోన్యం రాజానోనయతత్ప ః। గణకః రవిఫలం। సర్వేయుద్ధకరాః భూపాః అనర్ఘం వ్యాధిసంకులం। అన్యోన్యవైరిణా స్సర్వే గణకే భాస్కరేసతి- గ్రామపాలకః చంద్రఫలం। చోరహీనాధునాలోకే సత్యవాదీ నృపోత్తమః। ఫలితావృక్షజాతాశ్చ శశాంకే గ్రామపాలకే-దైవజ్ఞాధిపఃరవేఃఫలం। విప్రాస్స్వకర్మనిరతాః సర్వేషాం వరదానరాః రక్తభూమిస్తు ఫలితారవౌదైవజ్ఞకేసతి పశునాయకస్య ఫలం। అనర్ఘమల్పవృష్టిశ్చ స్వల్పక్షీరంతథాతృణాం పశుపీడాభవేన్నిత్యం యమశ్చే త్పశునాయకః పక్షాంతరేణ గోపాలస్య ఫలం పశువృద్ధి సుభిక్షంచ బహుసస్యార్ఘసంపదః సంపూర్ణ తృణవృద్ధిశ్చ గోపాలె పశునాయకె స్థానసంరక్షకస్య కృష్ణస్య ఫలం పశూనాం శుభదః॥

ఆర్ద్రాప్రవేశకాల ఫలాని—ఏతత్సంవత్సర ఆషాఢ శు ౯ ఇందు వాసరె మఘానక్షత్రె వజ్రనామయోగె కౌలువాకరణె సూర్యోదయాది ఏకాదశఘటికాః త్రిఃపంచాశత్ ౧౭-౫౩ విఘటికా సమయె రవేః ఆర్ద్రా ప్రవేశత్వాత్ తత్ఫలం-తిథిఫలం పంచమ్యాం సుఖదం భవేత్ వారఫలం సోమవారే సుభిక్షంచ నక్షత్రఫలం। మఘాయాం అల్పవృష్టికృత్ యోగఫలం వజ్రయోగేతు వృష్టిస్యాత్-కరణఫలం కౌలవేవృష్టికృత్సదా - కాలఫలం దివార్ద్రాస్సస్యనాశాయ। పూర్వాహ్ణకాలే జగతోఽపపత్తిః। భరణ్యాది షణ్మండలఫలం తృతీయ మండలే చంద్రమసః విద్యమానత్వాత్ వృష్టినాశః ఇదంఫలం ఆంధ్ర దేశేప్రశస్తం—

మేషసంక్రాంతిఫలాని

ఏతత్సంవత్సర చైత్ర బ౯ ఇందువాసరే రాత్రౌసూర్యోదయాది అష్టాచత్వారింశద్ఘటికా భోగసమయె భానోః మేషరాశి ప్రవేశత్వాత్ తత్ఫలం కాలఫలం। రాత్రౌ సస్యాభివృద్ధిస్యాత్ క్షేమారోగ్యం సుభిక్షకృత్ వారఫలం సోమవారే సువష్టికృత్

ఫలచతుష్టయం

జ్యేష్ఠశుక్ల ప్రతిపద్యుక్త బుధవారఫలం ప్రతిపజ్జ్యేష్ఠ శుక్లాచేత్సౌమ్యవారేణ సంయుతా। సుభిక్షం క్షేమమారోగ్యం మహద్వర్షకరాభువి। ఆషాఢ సితపంచమీయుక్త వారఫలం। ఆషాఢే శుక్ల పంచమ్యాం యిందువారేణ సంయుతా। క్షీరప్రదా స్సదాగావః బహుసస్యార్ఘవృష్టయః। తత్కృష్ణపక్ష రోహిణీయుక్త తిథిఫలం న్యాదశీ రోహిణీ యుక్తా సర్వసస్యవినాశనం। ఆషాఢశుద్ధ ౧ యుక్త హస్తా నక్షత్రఫలం శుభంభవతి. ఏతత్ఫలచతుష్టయం చాంద్రమానే ప్రశస్తం.

కుజచారః

గతాబ్దె వుదయనక్షత్రా పేక్షయా దశమనక్షత్రె కుజస్య వక్రత్వసంభవాత్ అస్మిన్వత్సరెపి తద్వక్రమేవ నివృత్యభావాత్ గతవత్సర ఫలమేవ కుజస్యవక్తవ్యం॥ శ్లో॥ ద్వాదశే కాదశే ధిష్ణే దశమేవా ప్రదీపకె వక్రమశ్రు సుఖంనామ రసవృష్టి వినాశనం చైత్ర శుద్ధ ౧ ప్రభృతి బ ౬ ల పర్యంతం స్వాతినక్షత్రె కుజస్థితః తత్ప్రభృతి ఆషాఢ బ ౮ ల పర్యంతం చిత్తానక్షత్రె వక్రగత్యా ఋజుగత్యావస్థితః తత్ప్రభృతి అధికశ్రావణ ౬ ల పర్యంతం స్వాతినక్షత్రె కుజస్థితః తత్ప్రభృతి నిజశ్రావణ శుద్ధ ౧౫ ల పర్యంతం విశాఖానక్షత్రెస్థితః తత్ప్రభృతి వత్సరాంతం అశ్విని నక్షత్ర పర్యంతం ఋజుమార్గేణ గచ్ఛతి. స్వాతీ పిత్రేచ రౌద్రేచ ప్రాజాపత్యోత్తరాసుచ సంచరన్ జలదాన్హంతి భౌమః సంవర్తకానపి నైఋత్యే శ్రవణేంద్రక్షే రోహిణీషూత్తరాసుచ ప్రచ్ఛన్న వృష్టిదోభౌమః రోహిణీయామ్యగోపివా శుభదః సర్వధిష్ణ్యానా ముదగ్యాయీధరాసుతః యామ్యగోనిష్ట ఫలదో భేదాభేద కరోనృణాం॥

గురుచారఫలం.

కటకరాశి స్థిత గురుఫలం. బృహస్పతౌ కర్కటరాశిసంస్థె గావశ్చ మేఘాశ్చ పయోధరాస్యుః సస్యాభివృద్ధిశ్చ భవేద్ధరిత్ర్యాం సదాద్విజా శ్చాధ్వరతత్పరాస్యుః ఇదంఫలం అబ్దప్రభృతి అధిక శ్రావణ శు 3 ల పర్యంతం తదుపర్యబ్దాంతం సింహరాశిఫలం సింహరాశిగతె జీవె నిస్వాభూసుర సజ్జనాః అనావృష్టి ర్వ్యాళభయం నృపా యుద్ధే లయం యయుః.

అమృతాంజనము తలనొప్పులకును అన్ని నొప్పులకును మంచిమందు

శనిచారఫలం.

సింహరాశి గతఫలం. మృగేంద్రసంస్థేర్కసుతస్య నాగః జనాస్సురన్యాయుపథాచగాశ్చ బాహ్లీక గాంధారక చీనదేశః పద్మానికన్యా గణకాశ్చనష్టాః ఇదంఫలం అబ్దప్రభృతి ఆశ్వీజ ౭ ౧౨ పర్యంతం తదుపరి కన్యారాశి స్థిత శనిఫలం కన్యాస్థితే సూర్య సుతేతురంగ మృగేభధాన్యార్ఘ సువృష్టివృద్ధిః నష్టం తదా కాముక పంచకస్యాద్రనాశ్చ! మధ్యాభపతయశ్చనష్టాః ఇదంఫలం మాఘశుద్ధ ౨ పర్యంతం తదుపర్యబ్దాంతం వక్రగత్యాం సింహరాశి గతఫలం పూర్వమేవోక్తం.

శనినక్షత్ర చారఫలం.

పూర్వఫల్గునీ నక్షత్రఫలం, భాగ్యస్థార్కిర్యదారాష్ట్రి సస్య స్త్రీ రజనీపహ ఇదంఫలం అబ్దప్రభృతి చైత్ర బహుళ అష్టమి పర్యంతం తదుపరి వక్రగత్యా మఖానక్షత్ర ఫలం పిత్ర్యస్థితార్కి బాహ్లీక ధన గాంధార వైరకృత్ ఇదంఫలం ఆషాఢ శుద్ధ ౪ పర్యంతం తదుపరి భాద్రపద శు ౧౧ పర్యంతం పూర్వ ఫల్గుని నక్షత్ర ఫలం పూర్వమేవోక్తం వుత్తరస్థే శనిస్సర్వ గుడాంబుజవణాంత కృత్ ఇదంఫలం తత్ప్రభృతి అబ్దాంతం శనేః త్రిభగతఫలం ఫేహీనం భవతి ఇతిచారః.

అథ మౌఢ్యనిర్ణయః. అధిక శ్రావణ బ ౮ స్థిరవాసర ప్రభృతి నిజ శ్రావణ బ ౮ ల పర్యంతం గురుమౌఢ్యం. జ్యేష్ఠ శు ౧౧ ప్రభృతి అధిక శ్రావణ బ ౯ ల పర్యంతం ప్రాక్ శుక్రమౌఢ్యం శేషాః మాసాః శుద్ధాః.

మకరసంక్రాంతి ఫలం.

ఏతత్సంవత్సర పుష్య శుద్ధ ౪ గురువాసరే శతభిషానక్షత్రే

పరియనామ యోగే భద్రవాకరణే సూర్యోదయాది పంచవింశతి ఘటికా గత విఘటికా సమయే భానోః మకరరాశి ప్రవేశత్వాత్ తత్ఫలం. త్రిశీర్షం ద్విముఖం చైవ పంచవక్త్రం త్రినేత్రకం లంబకర్ణం రక్తదంతంలంబభ్రూ దీర్ఘనాసికం అష్టబాహుం ద్విపాదం చ వికృతం కృష్ణరూపకం స్త్రీ పుంరూపం సువిజ్ఞేయం సంక్రాంతేః పురుషలక్షణం. అస్య పురుషస్య మందాకినీ నామ భేదః నామఫలం భూపానామరిష్టం. నింబోదకస్నానం రోగప్రదం. నీలాంబరధారణం మహాభయం. హరిద్రాగంధలేపనం పుణ్యస్త్రీణామరిష్టం, మాధవీ పుష్పధారణం దుర్జననాశః. పుష్యరాగాభరణ ధారణం విషనాశః. కాంస్య పాత్రఫలం దుష్ట వినాశనం. చిత్రాన్న భక్షణఫలం వ్యాధిపీడా బిల్వఫలభక్షణం వృష్టినాశః. ఆసర్ఘంచ మయూరకంచ ఛత్రఫలం మృత్యునాశనం. ఆయుధస్య కుంతస్య ఫలం యుద్ధం అశ్వవాహనఫలం అశ్వనాశః. చింతాచేష్టాఫలం క్షుద్భయం నిరీక్షావస్థఫలం అర్ఘవృద్ధిః యీశాన్య దిగ్గమనం తద్దేశానామరిష్టం ప్రకారాంతరేణ వుత్తర దిగ్గమనం తద్దేశానామరిష్టం. పక్షఫలం శుక్లపక్షే యదాపుష్యే మకరస్థే దివాకరే ఆహాకారం జగత్సర్వం దుర్భిక్షం క్షామడాంబరం తిథిఫలం శుభంభవతి వారఫలం భృగ్విందు గురుసౌమ్యేషు యదాసంక్రమతే రవిః సుభిక్షం క్షేమమారోగ్యం సువృష్టి స్సర్వసంపదః కాలఫలం అపరాహ్ణత్వాత్ శూద్రాణామరిష్టం నక్షత్రఫలం అరిష్టం కరణఫలం యుద్ధంభవతి మిథునలగ్నఫలం శోభం ముహూర్తఫలం మహార్ఘంభవతి సంక్రాంతి పురుషోధార్య వస్త్రద్రవ్యం నవృద్ధికం తస్మాత్సర్వ ప్రయత్నేన వస్త్రద్రవ్యం నివృత్తయేత్ సంక్రాంతి పురుషోత్పత్తికాలే స్నానదానాదికం కుర్యాత్ యేవమాలోక్య నిశ్చిత్య ఫలం తృణాది సర్వసస్యాంతం నవాంశాధికం భవతి.

అథ పుష్కరనిర్ణయః.

అధికశ్రావణ శుద్ధ 3 లు భానువాసరే స్వామునీశాం త్రయో వింశతి ఘటికానంతరం గోదావరీనది పుష్కర ప్రవేశః,

అథగ్రహణకాలః నిర్ణయః క్రియతే.

ఏతత్సంవత్సర వైశాఖ శుద్ధ ౧౫ లు భానువాసరే స్వాతీ నక్షత్రే రాహుగ్రస్త గ్రస్తాస్తమయః పూర్ణగ్రాసః కపిలవర్ణః ఆగ్నేయస్పర్శః వాయవ్య నిమీలనం యీశాన్యోన్మీలనం నయిరుతి మోక్షః.



రాత్రౌ స్పర్శకాలః ఘ ౨౫-౫౮ ఘంటా. ౪-౪౦ పరదినే నిమీలనకాలః ఘ ౦-౨౧ ఘంటా. ౫-౫౦ పరదినే మధ్యకాల. ఘ ౧-౫౧ ఘంటా. ౬-౨౧ పరదినే వున్మీలకాలః ఘ 3-33 ఘంటా. ౭-౬ మోక్షకాలః ఘ ౬-౨౬ ఘంటా. ౫-౧౭ బింబాదర్శనకాలః ఘ 3-౧౨ ఘంటా. ౧-౧౭ ఆద్యంత పుణ్యకాలః ఘ ౯-౦ ఘంటా. 3-3౭.

గ్రహణ ఫలము వైశాఖమాసే గ్రహణం సమస్త మూలాని కార్పాస స్త్రీ షు. ఉద్యాన్ వినాశయ తత్ర శుద్ధకేషు సంపూర్ణ వృద్ధిం కుసుభచవృష్టిః ఉదగయనత్వాత్ ప్రభూపానామరిష్టం. గ్రాసఫలం శ్లో॥ సర్వగ్రస్తౌ చంద్రసూర్యౌక్షుద్వ్యాధ్యగ్ని భయప్రదౌ గ్రస్తాస్తమయఫలం॥ శ్లో॥ గ్రస్తోదివానస్తమితౌ నృపధాన్యవినాశనం స్వాతి నక్షత్రే గ్రహణసంభవాత్ వాయవ్యమండలం॥ శ్లో॥ వాయవ్యమండలే గ్రస్తేచోరరోగాగ్ని జంభలం. చంద్రపర్వం-చంద్రపర్వ మనావృష్టి ర్జననాశో భవేద్భ ౯ ౦॥

అమృతాంజనము కీళ్లపోట్లను పోగొట్టుటకు వజ్రాయుధమువంటిది.

పరేద్యుః చంద్రదర్శనానంతరం నిత్యభోజనం కర్తవ్యం శ్రాద్ధాదికంతు శాస్త్రతః గ్రహణముక్తింవిధాయ దివైవ యథా కాలే కర్తవ్యం శ్లో॥ అస్తంగతే మృగాంకేతు గ్రహణేన సమన్వితే అహ్నిశ్రాద్ధం ప్రకుర్వీత భోజనంతు విధూదయే॥ కించ గ్రస్తోదయేవిధోః పూర్వంనాహర్భోజన మాచరేత్ పరేగ్రస్తాస్తమయతః న దివా భోజనంచరేత్ కించ గ్రస్తేచంద్రే అస్తంగతేచేత్తదానీం జ్యోతిశ్శాస్త్రతస్య విజ్ఞానముక్తి శ్రాద్ధంకార్యమిత్యాదికాలచంద్రికాది వచన పర్యాలోచనయా పరదినే శ్రాద్ధం యథా కాలే కర్తవ్యం అన్యేషాం భోజనంరాత్రావేవ.

ఏతత్సంవత్సర ఆశ్వీజ శు ౧౫ సౌమ్యవాసరే అశ్వనీనక్షత్రే కేతుగ్రస్తపూర్ణ సోమోపరాగః కపిలవర్ణః ఆగ్నేయస్పర్శః వాయవ్య నిమీలనం ఈశాన్యోన్మీలనం నైరృతిమోక్షః రాత్రౌ స్పర్శకాలః ఘ౧-౭ ఘం౬-౧౨ నిమీలన కాలః ఘ౩-౫౩ ఘం ౭-౧౪ మధ్యకాలః ఘ ౫-౩౬ ఘం ౭ ౫౯ ఉన్మీలనకాలః ఘ ౭-౨౯ ఘం౮-౪౫ మోక్షకాలః ఘ౧౦.౧౫ ఘం౯-౫౧ బింబాదర్శనకాలః ఘ ౩ ౩౬ ఘం ౧-౨౬ ఆద్యంతపుణ్యకాలః ఘ ౯-౮ఘం ౩-౩౯

గ్రహణమాసఫలం:— శ్లో॥ కాంభోజచీనాన్యవనాన్ సశల్యబాహ్లీక సింధూతటవాసజాశ్చ ఆవర్తపౌండ్రక బిషాశ్చ కిరాతదేశాన్ సంప్రాసురోశ్వయుజ భూరిసువృష్టిదశ్చ అయనఫలం దక్షిణాయనత్వాత్ వైశ్యశూద్రాణా మరిష్టం సర్వగ్రాసఫలం శ్లో॥ సర్వగ్రస్తౌచంద్రసూర్యౌ క్షుద్వ్యాధ్యగ్నిభయప్రదౌ అశ్వనీనక్షత్రే గ్రహణసంభవాత్ వాయవ్యమండలం చోరరోగాగ్నిభయం చంద్రపర్వత్వాత్ అనావృష్టిః జననాశో భవతి



దివాప్రథమయామపర్యంతం భోజనంకర్తవ్యం — పూర్ణిమాప్రయుక్త శ్రాద్ధాన్యపి దివా ప్రథమయామే కర్తవ్యం. తదుక్తంకాలచంద్రికాయాం రాత్రౌతస్యాః పూర్వయామే గ్రహేచే ప్రాతర్యామే పౌర్ణమాస్యాం విధేయం.

అథ వర్షయోగవిచారః

చైత్ర శు ౧॥ ప్రభృతి వైశాఖ బ ౩౦ ల పర్యంతం రవ్యాది గ్రహాణాం సౌమ్యజల మేఘామృత నాడీ సంచారవశాత్ బుధస్య వక్రకాలే శుక్రస్య ఋజుత్వగమనత్వాత్ వృష్టిర్భవతి శ్లో॥ బుధశుక్రౌ సమీపస్థౌ కుర్యాదేకార్ణవంమహీత్ ఋజురేకః పరోవక్రి భృగునందన సౌమ్యయోః కేదారాంశ్చ కటాకాశ్చ భిద్యంతే నాత్రసంశయః యిత్యాది వచనపర్యాలోచనయా వర్షయోగే సత్యేపి క్వచిద్గ్రహాణాం క్రూరాశుభనాడీ సంచారవశాత్ సామాన్యవృష్టిర్భవతి జ్యేష్ఠ శు ౧॥ ప్రభృతి బ ౩౦ ల పర్యంతం బుధ శుక్రేతర గ్రహాణాం సౌమ్యాది శుభనాడీ సంచారవశాత్ వృష్టియోగత్వేపి బుధశుక్రయోః క్రూరనాడీ సంచారవశాత్ ఫరో బుధకోపవశాచ్చ యేతన్మాసే క్వచిద్వృష్టిః ఆషాఢ శు ౧॥ ప్రభృతి బ౩౦ల పర్యంతం కుజ గురుశన్యేతర గ్రహాణాం చండదహన వాయునాడీషు సంచారత్వాత్ పురోబుధకోపవశాచ్చ వృష్టిభంగః తన్మధ్యేకుజచలనవశాత్ జలరాశిషు చంద్రసంయోగకాలే క్వచిద్దేశేషు అల్పవృష్టిః అధికశ్రావణ శు ౧॥ ప్రభృతి బ ౩౦ పర్యంతం రవిబుధేతర గ్రహాణాం సౌమ్యజల మేఘనాడీ సంచారవశా గురోరస్తమయత్వాచ్చ శుక్రోదయవశాచ్చ పూర్వశుక్రవశాచ్చ సువృష్టియోగః సత్యేపి శుక్రస్య మఖాపంచక అవయోగ సంచారఫలాత్ రవి బుధయోః క్రూరనాడీ సంచారవశాత్ వృష్టిభంగః క్వచిత్సుయోగాత్ గుణదోషేషు గుణాధిక్యత్వాత్ మధ్యవృష్టిః నిజశ్రావణ శు ౧॥ ప్రభృతి బ ౩౦ ల పర్యంతంరవ్యాదిగ్రహాణాం సౌమ్యమేఘ అమృత నాడీషు విద్యమానత్వాత్ శనేరస్తమయత్వాత్ శుక్రస్య మఖాది పంచకావయోగత్వేపి సువృష్టిర్భవతి భాద్రపద శు ౧॥ ప్రభృతి బ ౩౦ ల పర్యంతం కుజేతర గ్రహాణాం జలమేఘామృతనాడీషు విద్యమానత్వాత్ తన్మధ్యే శుక్రస్య పశ్చిమ స్వాతిత్రయ నక్షత్ర సంచార వశాచ్చ శన్యస్తమయవశాచ్చ వృష్టిః ఆశ్వీజ శు ౧॥ ప్రభృతి బ ౩౦ ల పర్యంతం గురుశనీనాం జలామృత మేఘనాడీషు విద్యమానత్వాత్ బుధశుక్ర సమీపయోగవశాత్ వృష్టిః కార్తీక శు ౧ ప్రారభ్య బ౩౦ల పర్యంతం శనిగుర్వేతర గ్రహాణాం చండదహన వాతనాడీషు విద్యమానత్వేపి గురుశన్యోఃజలామృతనాడీ సంచారవశాచ్చ ఖండవృష్టిః మార్గశిర శు ౧॥ ప్రారభ్య బ ౩౦ ల పర్యంతం రవి గుర్వేతరగ్రహాణాం క్రూరనాడీ సంచారవశాచ్చ వృష్టిభంగః.

అథ అర్ఘవిచారః క్రియతే

చాంద్రార్ఘః.

చైత్ర ఆషాఢ అధికశ్రావణ నిజశ్రావణ భాద్రపద కార్తిక మార్గశిర మాసేషు సమార్ఘః వైశాఖ ఆశ్వీజ మాఘ ఫాల్గుణేషు న్యూనార్ఘః జ్యేష్ఠపుష్యయోః అత్యర్ఘః.

సౌరార్ఘః

మేష మీన ధనుషు అత్యర్ఘః వృషేసమార్ఘః మిథున కటక సింహ కన్యా తుల వృశ్చిక మకర కుంభమాసేషు న్యూనార్ఘః

ఆదాయవ్యయాః.

మేష వృశ్చికయోః ఆ ౨ వ్య ౧౪ వృషతులయోః ఆ ౧౧ వ్య ౫ మిథున కన్యయోః ఆ ౧౪ వ్య ౨ కటకస్య ఆ ౮ వ్య ౨ సింహస్య ఆ ౧౧ వ్య ౧౧ ధనుర్మీనయోః ఆ ౫ వ్య ౫ మకరకుంభయోః ఆ ౮ వ్య ౧౪ సర్వాదాయః ౫౯ సర్వవ్యయః ౫౩.

అమృతాంజనము మాసమునకు వేలకు వేలు సీసాలు విక్రయము

అథ కందాయాని

అశ్వ	భర	కృత్తి	రో	మృ	ఆర్ద్రి	పున	పుష్య	ఆశ్రే
౨	౫	౦	౩	౬	౧	౪	౭	౨
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౨	౦	౩	౧	౪	౨	౦	౩	౧
మఖ	పూఫ	ఉత్త	హ	చి	స్వా	విశా	అనూ	జ్యే
౫	౦	౩	౬	౧	౪	౭	౨	౫
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౪	౨	౦	౩	౧	౪	౨	౧	౩
మూ	పూషా	ఉషా	శ్ర	ధ	శత	పూభా	ఉభా	రే
౦	౩	౬	౧	౪	౭	౨	౫	౦
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౧	౪	౨	౦	౩	౧	౪	౨	౦

కందాయఫలం.

ఆదిశూన్యే మహావ్యాధి మధ్యశూన్యే మనోవ్యథా, అంత్యశూన్యే ఫలంస్వల్పం త్రిశూన్యే నిష్ఫలంభవేత్, విషమే త్వర్థలాభస్స్యాత్ సమేతు సమతాంభవేత్ శూన్యేశూన్య మవాప్నోతి కందాయ ఫల మీదృశం.

అశ్వన్యాదీనాం సంవత్సరఫలాని.

అశ్విని	పుష్యమి	స్వాతి	వుత్తరాషాఢానాం	రోగం
భరణి	ఆశ్రేష	విశాఖ	శ్రవణానాం	ఆయుష్యం
కృత్తిక	మఖ	అనూ	ధనిష్ఠానాం	అర్థలాభం
రోహిణి	పుబ్బ	జ్యేష్ఠ	శతభిషానాం	మనస్తాపం
మృగశిర	ఉత్తర	మూల	పూర్వాభాద్రాణాం	రాజపూజ్యం
ఆర్ద్రి	హస్త	పూర్వాషా	వుత్తరాభాద్రాణాం	యుద్ధం
పునర్వసు	చిత్త	అభిజిత్	రేవతీనాం	భూషణం

పంచాంగశ్రవణఫలం

యశ్శృణోతి మధు శుక్లపక్షకే వర్షనాథ సచివాదికం ఫలం, ప్రాప్నుయా ద్దురితముక్త విగ్రహః మాయు రర్థ మతులం యశస్సుఖం, కన్యావనీ కాంచన దిగ్గజానాం గవాం సహస్రం సశతం ద్విజేభ్యః, దత్వా ఫలం యల్లభతే మనుష్య తత్తత్ఫలాన్యబ్దఫలాని శృణ్వన్. రాజా మంత్రీ సస్యనాథో రసానా మీశాస్సార్థం స్వామినో నీరసానాం అర్ఘాధీశః కించ మేఘాధినాథో దద్యుశ్రేయః శ్రూయతాం తత్ఫలాని.

ఉపాకర్మ నిర్ణయః

అస్మిన్వత్సరే శ్రావణ పౌర్ణమాస్యాయాం ఉపాకర్మ కర్తవ్యమితి సూత్రోక్త పూర్ణిమాయాం గురుమూఢ దూషితత్వాత్ - గ్రహణే సంక్రమేవాపి మౌఢ్యేపి గురుశుక్రయోః । ప్రోష్ఠపద్యాముపాకుర్యా చ్ఛ్రావణే దూషితేయది. ఇత్యాదివచనబలాత్ భాద్రపద శుద్ధ పూర్ణిమాయా మేవ యజుర్వేదీయ నవీనవటూనా ముపాకర్మ కర్తవ్య మితి - భాద్రపద శుద్ధ పూర్ణిమా సంగవకాలవ్యాప్త్యభావాత్ భాద్రపద శుద్ధ చతుర్దశీ గురువాసరే యజుర్వేదీయ నవీనవటూనాముపాకర్మ కర్తవ్యం బృహచా శ్రావణేకుర్యారితి వచనప్రామాణ్యేన యేతస్మాన్సే శ్రవణర్షయుక్త ద్వాదశ్యా మేవ ఋగ్వేదీయ నవీనవటూనా ముపాకర్మకర్తవ్యం - సామవేదీనాంతు హస్తానక్షత్రయుక్త భాద్రపద శుద్ధ ద్వితీయ్యాయా మేవ ఉపాకర్మ కర్తవ్యమ్.

సింహగురునిర్ణయపత్రిక

కాలామృతే । తృతీయబిందౌ । ఆర్ద్రాదావనిలాంతఋక్షదశకే సూర్యస్థితేవాగురౌ సింహస్థేప్యథవా తదంశకగతే పూర్వేదళే పారిఘే ఉద్వాహో నశుభః । తద్వ్యాఖ్యానే గోబిలఃవింధ్యస్యోత్తర దిగ్భాగే సింహయుక్తే బృహస్పతౌ । వివాహం నైవ కుర్వీత నాయందోషో స్తి దక్షిణే । ధర్మప్రవృత్తౌ । శాంతికం పౌష్టికం యాత్రా । ప్రతిష్ఠోద్వాహపూర్వకం । నకుర్యా త్సర్వమాంగల్యం । సింహం యాతే బృహస్పతౌ । జ్యోతిస్సారే వసిష్ఠః । సింహస్థేపి మఖాసంస్థే గురుంయత్నేన వర్జయేత్ । అన్యత్ర సింహభాగేతు వివాహాది ర్విధీయతే । మార్తాండే । మాండవ్యః । ఇష్టాపూర్తేచ చౌలాది సంస్కారాన్ వాస్తుకర్మచ - అన్యాని శుభకర్మాణి నకుర్యాత్సింహగే గురౌ । వసిష్ఠః । సింహస్థితే దేవగురౌ వివాహం నేచ్ఛంతి యాత్రావ్రతబంధనం చ । కళింగవంగాఖ్యక మాళవేషు దేశేషు పిత్ర్యర్క్షగతేషు గర్గాః । గోదావర్యుత్తరేతీరే । భాగీరథ్యాశ్చ దక్షిణే । వివాహాది నకుర్వీత సింహస్థేపిచ దూష్యతే । సింహే సింహాంశకేజీవే కళింగే వంగఘూర్జరే । కాలమృత్యుర్యయం జీవః దంపత్యోర్నిధనప్రదః । సింహరాశిగతేజీవే గౌతమ్యాదక్షిణేతటే । వ్రతచౌలవివాహాదీన్ నకుర్యాదితి మహర్షయః । గౌతమః । నర్మదోత్తరదేశేషు సింహస్థే దేవమంత్రిణి । శుభకర్మ నకుర్వీత నిషేధో నాస్తిదక్షిణే । భాగీరథ్యుత్తరేతీరే గోదావర్యాశ్చదక్షిణే । వ్రతోద్వాహాది కర్మాణి సింహసంస్థే న దూష్యతి బ్రహ్మసంహితాయాం । సింహస్థితే యది గురుః యది సింహభాగే తద్వర్జయే సకలకర్మసు సర్వదేశే । వింధ్యస్య దక్షిణ దిశి త్వపరార్థభాగే । సింహాంశకే సురగురౌ పరివర్జయంతి । సింహేగురుః సింహనవాంశ కోర్ధ్వం గోదావరీ దక్షిణకూలజాతైః । ఉద్వాహకాలా త్యయదోషభీతైః కార్యోవివాహశ్చవశోబ్రవీత్ ॥ ధర్మాబ్ధిసారే । మృగేంద్ర మధ్య మాంశస్తే జీవయోగేచ నిస్వతా । గౌతమీయామ్య దేశేతు దంపత్యోర్నిధనప్రదః । ప్రసంగాద్వింధ్యవిభాగః । భాగీరథీ నర్మదాచ యమునాచ సరస్వతీ । విశోకాచ వితస్తాచ వింధ్యస్యోత్తర సంస్థితాః । గోదావరీ భీమరథీ తుంగభద్రాచ వేణికా । తాపీపయోష్ణ వింధ్యస్య దక్షిణేతు ప్రకీర్తితాః । ధర్మసింధుసారే । మఖానక్షత్రగతే సింహాంశకగతేచ గురౌ సర్వదేశేషు సర్వమాంగలిక కర్మణా నిషేధః । గంగా గోదా మధ్యదేశేతు సర్వసింహస్థె వివాహ వ్రతబంధయోః దోషః । సింహాంశోత్తరం సర్వకర్మాణి సర్వదేశేషు కర్తవ్యాని । ముహూర్త చింతామణౌ

అమృతాంజనము అన్ని మందుల షాపులలో దొరకగలదు

సింహేగురౌ సింహలవే వివాహం నేష్టేథ గోదోత్తర తశ్చ యావత్ భాగీరథీ యామ్యతటేహి దోషో నాన్యత్రదోషో తపనోపి మేషే । మఘాది పంచపాదేషు గురుః సర్వత్ర నిందితః । గంగాగోదాంతరం హిత్వా శేషాంఘ్రిషు నదోషకృత్ । సర్వసింహాగురుగ్వజ్ఞః కళింగే గౌడ ఘూర్జరే । జ్యోతిర్విదాభరణే శ్రీ కాళిదాసః । ససింధుజె సింధురవైరిరాశౌ సితేంశులీనేచ గురౌ, వాహం । నభస్యమార్గే నసహేగమాహు స్తదోత్తరా శార్క గతోరితఃతు ఇత్యాది వచన పర్యాలోచనయా సింహసంస్థే గురౌ సర్వదేశేషు శుభకర్మాణి వర్జనీయాని ఇతి యేకః పక్షః । సింహాంశకగతే । గురోః సర్వదేశేషు ఇతి ద్వితీయః । వింధ్యస్యోత్తర దేశేషు నిషేధః ఇతి తృతీయః। గురోర్మఘానక్షత్ర సంచారకాలే నిషేధ ఇతి చతుర్థః । భాగీరథీ గోదావరీ మధ్య దేశే నిషేధయితి పంచమః। కళింగవంగఘూర్జరయోః సింహాంశనిషేధ ఇతిషష్ఠః । భాగీరథీ ఉత్తరతీరే గోదావరీ దక్షిణతీరే సింహగురుదోషో నాస్తీతి సప్తమః । గౌతమీ దక్షిణదేశే సింహాంశక ఏవదోషః ఇతి అష్టమః పక్షనిచయైః నిర్ధారిత గురోః మఖానక్షత్ర పూర్వఫల్గుని నక్షత్ర ప్రథమపాద సంచారకాలే గౌతమీ దక్షిణదేశీయ కృష్ణాకావేరి నదీతీరీయతత్ప్రాంత దేశేషు శుభకర్మాణి వర్జనీయాని తత్ప్రభృతి వత్సరాంతం శుభకర్మాణి కర్తవ్యాని.

మహోదయవిచారః

అస్మిన్ వత్సరే పౌష్యమాయాం ఇందువార శ్రవణనక్షత్ర వ్యతీపాతయోగః సంయోగమస్తి యేతేషాం సంయోగాత్ కేచిన్మతే మహోదయ మస్తీతి కథ్యతే కేచిన్మతే మహోదయం నాస్తీతి అభిప్రాయః తత్ర భవతాం పూజ్యానాం మతాని విరళీక్రియతే నిర్ణయసింధుకారకస్తు పౌషమాస్యాయాం అర్ధోదయో యోగవిశేషః తదుక్తం మదనరత్నే మహాభారతే అమార్కపాతశ్రవణే యుక్తాచే పుష్యమాఘయోః అర్ధోదయః సవిజ్ఞేయః కోటిసూర్యగ్రహైఃసమః ఇత్యస్తి పుష్యమాఘయో ర్మధ్యవర్తినీ పౌషిపూర్ణిమా నుత్తరామావాస్యేత్యర్థః ఇతి భట్టాః మదనరత్నమతే పుష్యచ మాఘస్యచ మాసస్యేత్యర్థః హేమాద్రిమతేతన్న తన్మతే మాఘయేవ ఉక్తత్వాత్ తథాహి కించన్యూనం మహోదయ మితి కేచిదాహుః తన్నిర్మూల మేవ హేమాద్రౌ మదనరత్నేచ స్కాందేచ మాఘామాయాం వ్యతీపాతే ఆదిత్యే విష్ణుదైవతే అర్ధోదయః సవిజ్ఞేయః సహస్రార్క గ్రహైస్సమః పునరపి మాఘమాసే కృష్ణపక్షే పంచదశ్యాం రవేర్దినే వైష్ణవేనతు ఋక్షేణ వ్యతీపాతే సుదుర్లభే వ్రతంకుర్యా దితి అగ్రేణ అన్వయః నిర్ణయసింధుకారకాభిప్రాయః విచార్యమాణే సతి మహోదయం నాస్తి అర్ధోదయవిచారే మాఘామాయా మేవ అమార్కపాతశ్రవణేతి శ్లోకోక్త ప్రకారేణ మాఘామాయా మితి హేమాద్రిః మదనరత్నమతస్తు పుష్యస్యచ మాఘస్యచ మాస్యమాయాం యేతస్మిన్ యోగో మదనరత్నేన అంగీకృతం భట్టమతే పుష్యామాయాం యేతస్మిన్ యోగోయది పుష్యేవ నతు మాఘ ఇతి భట్టమతేప్యస్తి ధర్మసింధుసారమతే ధర్మప్రవృత్తికారక మతేపి అర్ధోదయవిచారే యేతేషామివాంగీకృతం మహోదయవిచారస్తు నాస్తి యేతస్మిన్ మహోదయ విషయే కేషాంచిత్ సంభవితాని మతాని మయాలిఖితాని తస్మాత్ కారణాత్ పూర్వే యేతస్మిన్ యోగసంభవకాలే శిష్టైః యదాంగీకృతం ఇదానీ నుపిచ తద్విధేన అనుష్ఠేయ మితి మయా విజ్ఞప్తిః క్రియతే॥

అమృతాంజనము

కృని డబ్బీతో సహా సీసా ౧-కి అణాలు ౧౦ మాత్రమే.

అమృతాంజనము అమృతశబ్దమాదిని గల మాయమందుగాదు. నకలుమందుల వలన మోసము గలుగును. పంచభాష చీటిని చూచుకొనిన మోసముగలుగదు. అమృతాంజనము అన్ని బాధలకుపరమామృతము. తలనొప్పుల మాన్పును. వాయుపుపోట్ల బాపును. పార్శ్వపు నొప్పుల బారదోలును. పోట్ల పోగొట్టును. వనమూలికలచే తయారుచేయబడిన

మంచిమందు. అమృతాంజనమునకు సాటియైనమందు అమృతాంజనమే. అమృతాంజనము జగత్ప్రఖ్యాతివలన దేశమునం దంతటను అమృతములు అంజనములు వెలసినవి. అమృతాంజనము అన్ని నొప్పులకు సిద్ధామృతము. అమృతాంజనము సర్వవిధనొప్పులకు సంజీవినివంటిది. అమృతాంజనము పలువిధములైన నొప్పులకు పరమామృతమువంటిది.

గొప్పగొప్పవారిచే వేనకువేలు యోగ్యతాపత్రములు పొందియున్నది. వేనకువేలు విక్రయము.

అమృతాంజనమును విదేశములలో కూడ వాడుచున్నారు.

అమృతాంజనము డిపో } 109 ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి.
లేక, 7 తంబుశెట్టివీథి, మద్రాసు.

అమృతాంజనము గాయముపుండ్లకు ఘనమైన మందు!

ఆనందాదియోగములు

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	ముహూర్తరాజః
అశ్వి	మృ	ఆర్ద్రే	హ	అనూ	ఉషా	శ	ఆనందం-ద్రవ్యలాభః
భర	ఆ	మ	చి	జ్యే	అభి	పూ	కాలదండం-విఘ్నః
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	ధూమ్రాక్షం-హానిః
రో	పు	ఉఫ	వి	పూ	ధ	రే	ప్రజాపతిః-కార్యసిద్ధిః
మృ	ఆ	హ	అ	ఉషా	శ	అ	సౌమ్యం-ధనవ్యయః
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్షం-విఘ్నః
పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజం-రాజ్యలాభః
పు	ఉఫ	వి	పూ	ధ	శ	రో	శ్రీవత్సం-లక్ష్మీలాభః
ఆర్ద్రే	హ	అనూ	ఉషా	శ	అ	మృ	వజ్రం-కలహః
మ	చి	జ్యే	అభి	పూ	భ	ఆ	ముద్గరం-మరణం
పూ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	ఛత్రం-రాజ్యలాభః
ఉఫ	వి	పూ	ధ	శ	రో	పు	మిత్రం-కార్యసిద్ధిః
హ	అనూ	ఉషా	శ	అశ్వ	మృ	ఆ	మానసః-శ్రీలాభః
చి	జ్యే	అభి	పూ	భ	ఆ	మ	పద్మం-కార్యహానిః
స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	లంబం-భోజనలాభః
వి	పూ	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతం-ద్రవ్యనాశః
అనూ	ఉషా	శత	అ	మృ	ఆ	హ	మృత్యు-హానిః
జ్యే	అభి	పూ	భ	ఆ	మ	చి	కారణం-కార్యహానిః
మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	సిద్ధి-కార్యసిద్ధిః
పూ	ధ	రే	రో	పు	ఉఫ	వి	శుభం-శుభకార్యసిద్ధిః
ఉషా	శ	అ	మృ	ఆ	హ	అనూ	అమృతం-స్త్రీసన్తోషం
అభి	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలం-భోజనహానిః
శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	గదా-అశుభం
ధ	రే	రో	పు	ఉఫ	వి	పూ	మతంగం-స్వర్ణలాభః
శ	అ	మృ	ఆర్ద్రే	హ	అనూ	ఉషా	రాక్షసం-క్లేశం
పూ	భ	ఆ	మ	చి	జ్యే	అభి	చరం-దుర్వార్తాశ్రవణం
ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	స్థిరం-కార్యసిద్ధిః
రే	రో	పు	ఉఫ	వి	పూ	ధ	వర్థమానం-అతిశయలాభః

జీర్ణరసాయనము

26 మాత్రల డబ్బీ వెల రూ. 1-4-0

అజీర్ణమువలన భుజించిన వస్తువులు రక్తమునకు సరిగా మారవు. అజీర్ణము మిగిలిన రోగములకు కారణము దినివలన జీర్ణకోశములందు రసస్రావము క్రమముగ గలిగి దుర్బల మేర్పడి ఆయువు క్షీణించును.

1. ఆకలి లేకపోవుట, 2 అగ్నిమాంద్యము, 3 మలబద్ధము, 4. కడుపులో శూల, 5. అరుచి, పులితేపులు, 6. వికారము, గుండెలలోను రొమ్ములోను మంట, బరువు, 7. తలనొప్పి, తలదిమ్మ, 8. చిక్కిపోవుట, 9. జ్వరము, 10. వెన్నుపూస మీదను ప్రక్కను గూళ్ళలోను పోటు, ఆయాసము మొదలగునవి. ఈ గుణములన్నియు నొకసారియే కనబడకున్నను అజీర్ణము వీటికి ప్రధానకారణము. అజీర్ణలక్షణములు కనుపించిన వెంటనే జీర్ణరసాయనము మాత్రలను సేవించిన జీర్ణశక్తి హెచ్చును, మలబద్ధము మానును, రక్తము పుష్టి జెందును. ఆకలి హెచ్చును.

అమృతాంజనము డిపో, 6 తంబు శెట్టివీధి, మద్రాసు.

అమృతాంజనము డిపో వారి దివ్యౌషధములు

	రు.అ.
దంతచూర్ణము, పండ్లుతోముటకు	0- 2
జీర్ణరసాయనము మాత్రలు, అజీర్ణమునకు	1- 4
దంతశూలహారి, పండ్లపోటునకు	0- 8
వజ్రగుళికలు, ధాతుపుష్టికి	1- 0
జ్వరహారి, జ్వరములకు సీసా 1-కి	0-12
మూలశంకకు తైలము, డబ్బి 1-కి	0-12
తేలుమందు, తేలుకాటునకు సీసా 1-కి	0- 8
నేత్రాంజనము, కంటివ్యాధులకు	0- 6
కలరామాత్రలు, వాంతిబేదులకు	0- 4
గజ్జితైలము, గజ్జిచిడలకు డబ్బి 1-కి	0- 3
వాముకర్పూరము సీసా 1-కి	0- 6
వేలకుమందు సీసా 1-కి	0- 4
తామరతైలము, తామర, తీటకు	0- 6
కుష్ఠుకు తైలము డబ్బి 1-కి	0- 4
సురశిద్రావకము సీసా 1-కి	1- 0
కఫహారి, కోరింతదగ్గులకు	1- 4
కఫహారిచూర్ణము, దగ్గు ఉబ్బసములకు డబ్బి	0- 8
వాయువుపోట్లకు మందు	1- 0
సుందరితైలము, ముఖకాంతికి	0- 8
పగుళ్లకు తైలము, శీతపగుళ్లకు	0- 6
కర్ణశూలహారి, చెవిపోటునకు	0- 6
జులాబిమాత్రలు, మలబద్ధమునకు	0- 8
జంతువాతహారి, ఎమిడికలకు	0- 8
కుసుమారిమాత్రలు, కుసుమవ్యాధులకు	1- 0
మోహినీతైలము, వెండ్రుకలు పెరుగుటకు	0-12
రోమహారి, వెండ్రుకలు ఊడుటకు	0- 8
ఉబ్బసమునకు మందు సీసా 1 కి	1- 0
కస్తూరిమాత్రలు పెద్దవి, మంచివి 50-కి	0-10
సుఖభోగి మాత్రలు	1- 0
సుఖభోగి తైలము, పుండ్లకు	1- 0
విరేచనములకు మాత్రలు డబ్బి 1-కి	0- 8
గ్రహణిమాత్రలు డబ్బి 1-కి	0- 8
శిరోవేదన మాత్రలు, తలనొప్పులకు	0 12
శంఖు ద్రావకము సీసా 1-కి	1- 0
ఆదిపచ్చికాన లేక జున్ను తులము 1-కి	3-8
గోరోజనము మొదటిరకము ,, ,,	10-(
కుంకుమపువ్వు ,, ,, ,,	3- 0
పచ్చకర్పూరము ,, ,, ,,	3- 0
,, రెండవరకము ,, ,,	1- 0
రసకర్పూరము ,, ,,	0-10

అమృతాంజనము చక్కని డబ్బీతో సహా సీసా ౧-కి అణాలు ౧౦ మాత్రమే

21 | ౯ | ౧౯ | ఆ॥శుక్ల॥ప్ర౨౩-౮ఉభా౮-౫౩ఐం౪౫-౪౬బవ౨౩-౮అహః౨౯-౫౮ రావి౭-౫౬ ప్రతిపత్తిథిః రక్రాంచాంద్ర మానాబ్దాదిః తైలాభ్యంగనం నింబకుసుమభక్షణం నూతనవస్త్రధారణం వసంతనవరాత్రారంభః యోగకాలః చంద్రోదయః దక్షిణశృంగోన్నతిః భుక్తి౧-౭చ౨౯ [తీర్థానాంపు భు౧-౯రజబ్ నెల చ౧

22 | ౧౦ | ౨౦ | సో॥ద్వి౨౧-౯రే౭-౧౩ఐం౩౯-౪౦కౌ౨౦-౯రావి౨౫-౮ మేషాయనగతోర్కః౧౦-౩౧తిథిద్వయం వేదవ్యాస

23 | ౧౧ | ౨౧ | మం॥తృ౧౫-౪౫అశ్వ౪-౪౨వై౩౨-౫౦గ౯౫-౪౫దివి౨౭ ౩౮అహః౩౦-౬ఉత్తరాభాద్ర౩ర్కః౨౯-౪౧చతుర్థితిథిః ఉత్తమమన్వాదిః ఆందోళనతృతీయ సౌభాగ్యగౌరీవ్రతం డోలోత్సవః అమృతయోగఃభు౧-౭౭చ౨

24 | ౧౨ | ౨౨ | బు॥చ౯-౫౮భర౧-౩౧కృ౫౬-౨౦విష్క౦౨౫-౪౫ భద్ర౯-౫౮ దివి౨౯-౪౧ అహః౩౦-౬ శవేకేక్రాంరావే మత్స్యజయంతిః లక్ష్మీపంచమీ భు౧-౨౭చ౩

25 | ౧౩ | ౨౩ | గు॥పం౪-౨౧ఏవ్యం౫౩ ౪౯౫౩-౪౫ప్రీ౧౮-౧౪బా౪-౨౭రావి౫-౨అవమ సిద్ధయోగః భు౧-౩౩చ౪

26 | ౧౪ | ౨౪ | శు॥స౫౨-౨౭మృ౪౯-౩౩ఆయు౧౦-౩౦గర౨౫- ౬ ఉభా౪ర్కః ౫౭-౩౬ దివి౬-౪౬ సంతానగౌరీవ్రతం భు౧-౪౭చ౫ [ష్టమి భు౧-౪౯చ౬

27 | ౧౫ | ౨౫ | శ॥ష౪౬-౧౦ఆర్ద్ర౪౫-౨౫సౌ౨-౪౪శో౫౨-౧౭భ౧౯-౨౩వి౯-౨౬అహః ౩౦-౭౨శవాస్యోప్తిః అశోకా

28 | ౧౬ | ౨౬ | ఆ॥న౪౦-౫౧పుః౪౯-౪౧అతి౪౭-౪౧బా౧౩-౪౨దివి౧౩-౧౯శ్రీరామజయంతి కవీంద్రతీర్థానాం పుణ్యదినం

29 | ౧౭ | ౨౭ | సో॥ద౩౫-౪౫పుష్య౩౮-౨౬సు౪౦-౪౬తై౮-౫౫దివి౦-౩౬ధర్మరాజదశమి భు౨-౫౯౮ [భు౧-౫౭చ౭

30 | ౧౮ | ౨౮ | మం॥ఏ౨౯-౩౧ఆశ్రే౩౫-౫౬ధృ౩౪-౪౯వణ౩-౩౭రేవర్కః౭౪-౫దివి౯-౬ అహః ౩౦-౧౮ సర్వేషామేకాదశి డోలోత్సవః భు౨-౧౩చ౯

31 | ౧౯ | ౨౯ | బు॥ద్వా౨౯-౫౨మ౩౪-౧౫శూ౨౮-౫౧బా౨౯-౫౨వ్యప్రః౫౭-౭౩ది౫-౫రా౨౩-౪౭ శక్రాంకేవే దవనోత్సవః భు౨-౨౭చ౧౦

1 | ౨౦ | ౩౦ | గు॥త్ర౨౫-౨౩పూఫ౩౩-౩౫గం౨౩-౩౮తై౨౫-౨౩ రా౨౧-౨౦ నిర్గమ౨౯-అనంగవ్రతంసత్యప్రియతీర్థానాంపుణ్యదినం భు౨-౨౯చ౧౧

2 | ౨౧ | ౩౧ | శు॥చతు౨౪-౧ఉఫ౩౪-౫వృ౨౦-౭వణ౨౪-౧రా౨౫-౧౩ రే౨ర్కః ౩౬-౫౧అహః౩౦-౨౪రవే భు౨-౩౭చ౧౨

3 | ౨౨ | ౧ | శ॥ ○ పూ౨౩-౫౫హ౩౫-౪౯ధ్రువం౧౩-౧౦బ౨౩-౫౫రా౨౬-౨౩త్యాప్ర౪-౭౨అన్వాధానం రౌచ్యకమన్వాదిః దమనపూజ మహాచైత్రిభు౨-౪౫

ర	కే		
బు-శు	బ౬మీనె బుధః బ౩మీనెశుక్రః బ౯ మేషేరవిః		గు శ
		కు-రా	

4 | ౨౩ | ౨ | ఆ॥కృష్ణ॥ప్ర౦౫-౧చిత్త౩౮-౪౯వ్యా౫-౨౧కౌ౨౫-౧ శేషః ౧-౧రా౨౩-౩౯యోగకాలః షడశీతిముఖః౩౮-౪౮షు౨-౫౩చ౧౪

5 | ౨౪ | ౩ | సో॥ద్వి౨౭-౩౩స్వా౪౩-౫౯హ౧౪-౨గర౨౭-౩౩రా౨౮-౩౨అహః౩౦-౩౦మృక్రాం, భు౩-౧చ౧౫

6 | ౨౫ | ౪ | మం॥తృ౩౧-౫విశ౮-౨౧వణిజం౧౪-౨౫భ౩౧-౫రే౩ర్కః౦-౮ శేషః౨-౩౯రా౨౮-౪౭ రాక్రాం సిద్ధయోగః

7 | ౨౬ | ౫ | బు॥చ౩౫-౩అనూ౫౪-౯సిద్ధి౧౫ ౮బ౩-౨౦ శేషః౩-౪౩కేవే అమృతయోగః భు౩-౧౭చ౧౭ [భు౩-౯చ౧౬

8 | ౨౭ | ౬ | గు॥ప౪౦-౩౨జ్యేష్ఠ౬౦-౦వ్య౧౬-౨౯కౌ౭-౪౮ వి౯-౪౨ అహః ౩౦-౩౬ శ్వేతవరాహకల్పాదిః సిద్ధయోగః

9 | ౨౮ | ౭ | శు॥ష౪౫ ౪౯జ్యే౦-౪౮వ౧౭-౪౨గ౧౩-౧౧ రే౪ర్కః౨౩-౫౦త్యాజ్యాభావఃభు౩-౩౩చ౧౯ [భు౩ ౨౫చ౧౮

10 | ౨౯ | ౮ | శ॥స౫౦-౫౨మూ౭-౨౦పరిఘ౧౧౯౧౮-౨౩ది౨ ౫౪రావి౩-౩భు౩-౪౧చ౨౦

11 | ౩౦ | ౯ | ఆ॥అష్ట౫౫-౧పూషా౧౩-౨౪శివం౨౧-౦బా౨౨-౫౮రా౪-౪౯అహః౩౦-౪౪భు౩-౫౧చ౨౧

12 | ౩౧ | ౧౦ | సో॥న౫౮-౪౬ఉషా౧౯-౫౧సి౨౧-౦తై౨౬-౫౬అశ్వ౧మేషేర్కః౪౮-౦౧౩౦-౨౫భు౩-౫౭చ౨౨

13 | ౧ | ౧౧ | మం॥ద౬౦-౦శ్ర౨౩-౧౮సా౨౦-౪౫వణ౨౯-౫౦రా౩-౩శవేః షువత్పుణ్యకాలః భు౦-౨చ౨౩త్రిద్యుస్పృక్

14 | ౨ | ౧౨ | బు॥ద౦-౫౨ధని౨౬-౩౮శు౧౯-౩౫భ౦-౫౨వైప్రః-౭౦నిర్గః౧౯-౪రా౧౪-౨౫అహః౩౦-౫౦రావే భు౦-౯

15 | ౩ | ౧౩ | గు॥ఏ౧-౪౭శత౨౮-౪౨శుభ౧౩-౨౬బా౧-౪౭రా౧౪-౦సర్వేషామేకాదశి భు౦-౭౭చ౨౫ [చ౨౪

16 | ౪ | ౧౪ | శు॥ద్వా౧-౨౪ఏవ్యం౫౮-౩౩పూభా౨౯-౨౮బం౧౪-౧౫తై౧-౨౪రా౨౨-౨౩ అశ్వ౨ర్కః౧౨-౪౦ శువే సత్యవిజయతీర్థానాంపు భు౦-౨౫చ౨౬ [స్నానం సిద్ధయోగః భు౦-౩౩చ౨౭

17 | ౫ | ౧౫ | శ॥చతు౫౭-౨౮ఉభా౨౯-౬౨౦౧౦-౭భ ౨౮-౫౩రా ౨౭-౨౮అహః ౩౦-౫౮ మాసశివరాత్రిః శివసన్నిధా

18 | ౬ | ౧౬ | ఆ॥ ● అమా౫౩-౪౨రే౨౭-౪౦వై౫-౬విష్క౦౫౪-౨౫చ౨౫ ౪౧శేషః౨-౧౫పి-డపత్న్యయజ్ఞంఅన్వాధానం భు౦-౪౮చ౨౮ కూర్మకల్పః

కుజచారః	శు౧౨ప్రాగుదయంబు ౩౬	గురుచారః	శు ౧౨ పూభా ౨ శు ౩౭	బ ౧౨ ఉభా ౪ శు ౯
శు ౧౧ స్వా ౧ వక్రీకు ౯	బ౧ బుధవక్రత్యాగః ౧౨	శు ౧౪ గురు వక్రత్యాగ౧౪	శు ౧౫ పూభా ౩ శు ౧౯	శనిచారః
బ ౬ చిత్తరకుజః ౩౩-౦	బ ౬ పూభా౪బుజ్మీనె	శుక్రచారః	బ౩పూభా౪మీనెశుక్రః౧	బ౮మఖచతుర్థేవక్రీశ౪౧
బ౩౦ చిత్త౩కుజః ౩౪-౦	బు ౫౬	శు౩ శత౩ శుక్రః ౩౧	బ౫ ఉభా ౧ శు ౪౭	రాహుకేతుచారాన్నస్థః
బుధచారః	శు ౧౦ ఉభా ౧ బు ౨౦	శు ౭ శత ౪ శు ౧౩	బ ౮ ఉభా ౨ శు ౨౫	
శు ౪ పూభా౪ బు ౨౭	బ ౧౨ ఉభా ౨ బు ౪౦	శు౯ పూభా౧ శుక్రః౫౫	బ ౧౦ ఉభా ౩ శు ౭	

అమృతాంజనము అన్నినొప్పులకు సిద్ధౌషధము

19	౭	౧౭	సో॥ శుక్లప్రత౯-౩౦ అశ్వి౨౫-౯౧ ప్రీతి౫౨-౫౪ కి౨౧-౨౮ ది౧౫-౪౩ అశ్వి౩ ర్క్షః ౩౬-౩౮ రా౹౧౭-౩ ౯ క్రాం యాగకాలః భుం-౪౮ చ౪౯ [శ చంద్రోదయః భుం-౫౬ చ౩౦
20	౮	౧౮	మం॥ ద్వి౪౩-౪౯ భ౨౨ ౧౫ ఆయుః౪౫-౫౨ బా౧౬-౨౭ రా౯-౨౨ అహః౩౧-౪ శవే క్రాం దక్షిణశృంగోన్నతి
21	౯	౧౯	బు॥ తృ౩౮-౫ కృ౧౮-౩౭ సౌ౩౮-౨౬ తై౧౦-౫౮ వృషభాయనగోర్క్షః ౪౨-౧౮ రా౨౪-౫౨ రావే త్రేతాయుగాదిః అక్షతృతీయా పరశురామజయంతిః దగ్ధయోగః విద్యాధిరాజతీర్థానాంపు భు౧-౩ పాబాణ
22	౧౦	౨౦	గు॥ చ౩౨-౩ రో౧౪-౩౮ శో౩౦-౪౭ వణి౫-౫ ది౨౭-౪౦ భు౧-౧౧ చ౨ [నెల చ౧
23	౧౧	౨౧	శు॥ పం౨౫-౫౭ మృ౧౦-౨౮ అతి౨౩-౪ బా౨౫-౨౭ ది౩౦-౨౦ అశ్వి౪ ర్క్షః ౩-౧౪ అహః౩౧ ౧౦ శంకరాచార్య జయంతిః యెంబెరుమానార్ తిరునక్షత్రం భు౧-౯ చ౩
24	౧౨	౨౨	శ॥ ష౧౯-౫౯ ఆర్ద్ర౯-౨౨ సు౧౭-౨౭ తై౧౯-౫౯ రా౩ ౧౪ తిథిద్వయం మరణయోగః భు౧-౨౭ చ౪ [౩౪ చ౫
25	౧౩	౨౩	ఆ॥ స౧౪-౨౦ పున౭-౩౧ పుష్య౫౬-౨౮ ధృతి౮-౪ వణి౧౪-౨౦ దివి౧-౨౦ అష్టమితిథిః భానుసప్తమీ భు౧-
26	౧౪	౨౪	సో॥ అ౯-౧౪ ఆశ్రే౫౬-౨౨ శూల౧-౧౧ గ౫౩-౨౩ క౯-౧౪ ది౨౯-౩౫ భర౧ ర్క్షః ౭౯-౭ వ్యప్రః౭-౪౨ నిర్గః౨౨ ౪౨ అహః౩౧ ౧౬ భు౧-౪౨ చ౬
27	౧౫	౨౫	మం॥ న౪-౪౫ మ౫౪-౨౨ వృ౪౮-౪౭ కౌ౪-౪౫ కి౨౫-౦౪ వే శక్రాం శేవ భు౧-౫౦ చ౭
28	౧౬	౨౬	బు॥ ద౧-౭ ఏ వ్యం౫౭-౫ పూఫ౫౩-౨౫ ధృ౪౩-౫౦ గర౧-౭ దివి౧౪-౨ స్మార్తయేకాదశి అవమా భు౧-౫౮ చ౮
29	౧౭	౨౭	గు॥ ద్వా౫౬-౪౦ ఉఫ౫౩-౪౧ వ్యా౩౯-౪౬ బ౨౬-౩౪ ది౧౧-౨౮ భర౨ ర్క్షః ౫౫-౩౦ అహః౩౧-౨౨ పరశురామద్వాదశి వైష్ణవానాం యేకాదశి భు౨-౫
30	౧౮	౨౮	శు॥ త్ర౫౬-౩౩ హ౫౫-౦ హ౩౬-౪౪ కౌ౨౬-౪౫ కి౧౫-౮ భు౨-౧౩ చ౧౦
1	౧౯	౨౯	శ॥ చతు౫౭-౩౯ చి౫౭-౪౬ వజ్రం౩౫-౪ గర౨౭-౨౩ దివి౧౫-౫౬ శుక్రాం నృసింహజయంతిః భు౨-౨౦ చ౧౧
2	౨౦	౩౦	ఆ॥ ◯ పూ౫౯-౫౭ స్వా౬౦-౦ సిద్ధి౩౩-౩౭ భ౨౮-౨౩ ది౧౨-౪౬ అహః౩౧-౨౮ అన్వాధానం కోకిలావ్రతం వ్యాసపూజా దధ్యన్నదానాని భు౨-౨౯ చ౧౨
3	౨౧	౩౧	సో॥ కృష్ణప్రత౬౦-౦ స్వా౧-౫౯ వ్య౩౩-౨౮ బా౩౦-౨౦ ది౧౭-౮ భర౩ ర్క్షః ౨౨-౧౪ యాగకాలః కర్తరిప్రవేశః త్రిద్యుస్పృక్ భు౨-౩౭ చ౧౩
4	౨౨	౧	మం॥ ప్ర౩-౪౪ విశా౭-౧౪ వ౩౪-౬ కౌ౩-౪౪ ది౧౭-౫౯ రాక్రాం భు౨-౪౪ చ౧౪ [చ౧౫
5	౨౩	౨	బు॥ ద్వి౮-౩ అనూ౧౨-౫౨ ప౩౫-౯ గ౮-౩ ది౨౮-౨౧ అహః౩౧-౩౪ శవే శేవ అమృతసిద్ధయోగా భు౨-౫౨
6	౨౪	౩	గు॥ తృ౧౩-౧ జ్యే౧౯-౧౪ శివం౩౬-౫౩ భ౧౩-౧ త్యాజ్యాభావః పార్థివకల్పః భ౪ ర్క్షః ౪౯-౨౭ భు౨-౫౯ చ౧౬
7	౨౫	౪	శు॥ చ౧౮-౭ మూ౨౫-౪౮ సిద్ధి౩౮-౨౯ బా౧౮-౭ ది౨౧-౨౨ రా౨౦-౪౫ పంచమితిథిః భు౩-౭ చ౧౭
8	౨౬	౫	శ॥ పం౨౩-౧ పూషా౩౨-౫ సా౩౯-౩౨ తై౨౩-౧ రా౨౨-౯ అహః౩౧-౩౮ శూన్యతిథిః భు౩-౧౫ చ౧౮
9	౨౭	౬	ఆ॥ ష౨౭-౧౪ ఉషా౩౭-౪౨ శు౪౦-౩౫ వణి౨౭-౧౪ రా౧౬-౫౧ వైధ్రః౧-౧౭ నిర్గః౨౧-౨౩ భు౩-౨౩ చ౧౯
10	౨౮	౭	సో॥ స౩౦-౩౪ శ్ర౪౨-౨౬ శు౪౦-౩౭ భద్ర౪-౪ రా౨౧-౨౦ కృ౧ ర్క్షః ౧౭-౫ శవే మృద్ధారుశిలాకర్మాణివర్జనీయాని భు౩-౩౦ చ౨౦ [చ౨౧
11	౨౯	౮	మం॥ అ౩౨-౪౬ ధని౪౬-౬ బ్రం౩౯-౪ బా౧-౪౦ త్యాజ్యాభావః అహః౩౧-౪౪ గావేషత్పాతయోగః భు౩-౩౮
12	౩౦	౯	బు॥ న౩౩-౪౬ శత౪౮-౫౨ ఐం౩౭-౫౨ తై౩-౬ ది౪-౪౧ భు౩-౪౬ చ౨౨ [లః ద్వాపరయుగాంతః భు౩-౫౪ చ౨౩
13	౧	౧౦	గు॥ ద౩౩-౨౬ పూభా౪౯-౩౩ వై౩౪-౩౦ వణి౩-౩౬ ది౪-౨౮ కృ౨ వృష భర్క్షః ౪౪-౫౪ శవే హరిపదపుణ్యకాలః
14	౨	౧౧	శు॥ ఏ౩౧-౪౧ ఉభా౪౯-౨౭ విష్కం౩౯-౯ బ౨-౩౮ దివి౩-౩౦ అహః ౩౧-౫౦ సర్వేషామేకాదశి భు౩-౨
15	౩	౧౨	శ॥ ద్వా౨౯-౩ రే౪౮-౧౧ ప్రీతి౩౬-౧౮ కౌం-౨౬-౧౮-౪౯ భు౦-౧౦ చ౨౫ [చ౨౪
16	౪	౧౩	ఆ॥ త్ర౨౫-౫౪ అశ్వి౪౬-౦ ఆయు౨౦-౪ వణి౨౫-౫౮ ౪-౨౮ త్రయోదశితిథిః మాసశివరాత్రిః భుం-౯ చ౨౬
17	౫	౧౪	సో॥ చతు౨౦-౪౫ భర౩-౨౭ సౌ౧౪-౨౭ శ౨౦-౪౫ ది౮-౪౯ కృ౩ ర్క్షః ౧౩-౧౨ అహః ౩౧-౫౬ తిథిద్వయం శవే క్రాం భు౦-౨౭ చ౨౭ [భుం-౩౭ చ౨౮
18	౬	౧౫	మం॥ ● అమా౧౫-౩౦ కృ౩౯-౩౦ శో౭-౨ అతి౫౩-౨౬ నాగ౧౫-౩౦ ది౧౧-౧౬ ప్రతిపత్తిథిః ౯క్రాం రావే

బు-శు	కే-౪		
	శు౧౫ కన్యాశుజః మేషే బుధః		గు
	శు౧౩ మే శుక్రః బ౧౦ వృషేరవిః		శ
		శు-రా	

కుజ, బుధచారౌ			శుక్రశనిరాహుచారాః	
శు౧౫ చి ౨ కన్యావక్రీకుజః ౧౨-౧౪	శు౧౦ రేవతౌ బు౧౪-౦	బ౬ భర౧ బు౫-౦	శు౧ రేవ౧ శుక్రః౩౧ ౦	బ౨ అశ్వి౩ శు౫౦-౦
శు౧ ఉభా౩ బు౩౯-౧౪	శు౧౩ రేవతి౪ బు౨౨-౦	బ౮ భర౨ బు౩౧-౦	శు౪ రే౨ శు౧౦-౧౦	బ౫ అశ్వి౪ శు౩౦-౫౦
శు౩ ఉభా౪ బు౪౯-౧౨	శు౧౫ అశ్వి మేషే బు౨౩-౦	బ౧౦ భ౩ బు౨౨-౦	శు౬ రే౩ శు౫౯-౦	బ౮ భ౧ శు౧-౪౦
శు౬ రేవ౧ బు౧-౨౦	కృ౧ ప్రాగస్తం బు౩౫-౦	బ౧౨ భర౪ బు౧౩-౦	శు౯ రే౪ శు౪౧	బ౧౦ భ౨ శు౫౪-౧౮
శు౮ రేవ౨ బు౭-౦	అశ్వి౨ బు౫౯-౦	బ౧౩ కృ౧ బు౫౦-౧౦	శు౧౩ అశ్వి౧ శు౨౩	బ౧౩ భ౩ శు౩౬-౦
	కృ౨ అశ్వి౩ బు౫౮	బ౩౦ కృ౨ వృషే బు౩౪-౨౦	బ౧ అశ్వి౨ శు౯	బ౫ శనివక్రత్యాగః౪౪-౦
	బ౪ అశ్వి౪ బు౪౯	గురుచారః నాస్తి		వి శా౧ రాభ౩ కే౩౬-౦

అమృతాంజనము వాతనొప్పులకు వజ్రాయుధము

రౌద్రినామ సంవత్సర జ్యేష్ఠమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౨ కల్యాది ౫౦౨౧ హూణ 1920

19 | ౭ | ౧౬ | బు॥ శుక్లప్ర౯-౫౨రో౩౫-౩౬సుక౫౭-౫బవ౯-౫౨దివి౧౬-౫౪రా ౧౬-౩౭ సమశృంగ చంద్రోదయః బొద్ధ
కలికిజయంత్యౌ సోపపదం భు౦-౪౪ చ౨౯

20 | ౮ | ౧౭ | గు॥ ద్వి౩-౪౬విష్కం౫౩-౫౨మృ౩౧-౨౫ధృతి౪౫-౯కా౩-౪౬రా౧౮-౫౬
కృత్తర్క౨ః౪౧-౫౨అహః౩౨-౨అవమా రంభాతృతీయ రంజాం సెల చ౧

21 | ౯ | ౧౮ | శు॥ చ౫౧-౩౨ఆర్ద్రి౨౭-౧౭శూ౩౭-౨వణ౨౪-౫౯ రావి౨౩-౧౬ భు౧-౨

22 | ౧౦ | ౧౯ | శ॥ పం౪౫-౪౮పున౨౩-౨౪గం౩౦-౧౦బవ౧౯-౧౦మిథునాయన [రా౨
గతోర్క౨ః౪౮-౪౨రావి౧౦-౮పాతాభావఃభు౧-౧౦చ౩

23 | ౧౧ | ౨౦ | ఆ॥ వ౪౦-౩౪పుష్య౧౯-౫౫వృ౨౪-౧౧కా ౧౩-౧౧ రా ౧౮-౧౫ అహః
౩౨-౬ అరణ్యగౌరీవ్రతం భు౧-౯చ౪ [భు౧-౨౭ చ౫మరణయోగః

	శు-కే	బు-ర	
	బ౩౦ తులా యాం కు		గు
—	బ౨ మిథునె బు శు౭ వృషే శుక్రః		శ
		రా	కు

24 | ౧౨ | ౨౧ | సో॥ స౩౫-౫౧ఆ౧౭-౩ధృ౧౮-౭గ౪౮-౧౩శో౧ర్క౨ః౧౦-౫౨రా౧౩-౫౨

25 | ౧౩ | ౨౨ | మం॥ అ౩౨-౧౮మ౧౪-౫౮వ్యా౧౧-౪౭భ౪-౫రావి౨-౨౭శ్రాంకే వే భు౧-౩౬చ౬ సిద్ధయోగః

26 | ౧౪ | ౨౩ | బు॥ న౨౯-౩౫పూఫ౧౩-౪౯హ౫-౪వజ్రం౫౫-౨బా౦-౫౭దివి౩౧-౪౮భు౧-౪౫చ౭

27 | ౧౫ | ౨౪ | గు॥ ద౨౮-౩౬ఉఫ౧౩-౪౭సి౫౮-౧౨శ౨౮-౩రా౩-౧౭రో౨ర్క౨ః౪౦-౬కర్తరిత్యాగః సిద్ధయోగః భు౧-౫౩చ౮

28 | ౧౬ | ౨౫ | శు॥ ఏ౨౭-౪౧హ౧౪-౫౫వ్య౫౫-౪౭ భ౨౭-౪౧ రా ౩-౩౩ అహః ౩౨-౧౨ యేకాదశితిథిః శుక్రమౌఢ్యం
సర్వేషామేకాదశి నిర్జలైకాదశి కూర్మజయంతిః భు౨-౨౯

29 | ౧౭ | ౨౬ | శ॥ ద్వా౨౮-౩౭చి౧౭-౯స౫౪-౨౭బా౨౮-౩౭దివి౩౨-౧౨ఉత్క్రాం రామలక్ష్మణద్వాదశి భు౨-౧౦చ౧౦

30 | ౧౮ | ౨౭ | ఆ॥ త్ర౩౦-౪౮స్వా౨౦-౫౭పరి౫౪-౪౦తై౩౦-౪౮రా౩-౪౨భు౨-౯చ౧౧ [నవతీర్థానాంపుభు౨-౨౭చ౧౨

31 | ౧౦ | ౨౮ | సో॥ చతు౩౪-౭వి౨౪-౪౨శివ౫౪-౪౬గర౨-౨౮రా౪-౨౪రో౩ర్క౨ః౯-౩౯ రాత్క్రాంనమ్మాళ్వారుతిరున,సత్యాభి

1 | ౨౦ | ౨౯ | శం॥ ◯ పూ౩౮-౧౫అనూ౩౧-౧౮సి౫౫-౫౨భ౬-౧రా౧౪-౩౨అహః౩౨-౧౪ కేవే అన్వాధానం భాఖ్యకమ
న్వాదిః వృషభపూజ భు౨-౩౬చ౧౩

2 | ౨౧ | ౩౦ | బు॥ కృష్ణప్ర౪౩-౧జ్యే౩౭-౩౫సా౫౭-౨౪బా౧౦-౩౮త్యాజ్యాభావఃయాగకాలఃభుక్తి౨-౪౫చ౧౪

3 | ౨౨ | ౩౧ | గు॥ ద్వి౪౮-౪మూ౪౪-౧౨శు౫౯-౧౧తై౧౫-౩౩రావి౭-౩౧రో౪ర్క౨ః౩౯-౨౪పాతాభావఃభు౨-౫౩చ౧౫

4 | ౨౩ | ౧ | శు॥ తృ౫౩-౯పూషా౫౦-౩౯శుక్ల౬౦-౦వణ౨౦-౩౬దివి౧౦-౪౬మరణయోగఃభు౩-౨చ౧౬

5 | ౨౪ | ౨ | శ॥ చ౫౭-౩౭ఉషా౫౬-౩౨శుక్లం ౦-౪౫భ౨౫-౨౩ది౧౨-౩౭అహః౩౨-౧౬కవే భు౩-౧౦చ౧౭

6 | ౨౫ | ౩ | ఆ॥ ప౬౦-౦శ్ర౬౦-౦బ్ర౧-౪౮కౌ౨౮-౪౯దివి౭-౯౪వే శవే త్రిద్యుస్పృక్ భు౩-౯చ౧౮

7 | ౨౬ | ౪ | సో॥ పం౦-౩౭శ్ర౧-౧౭ఐం౨-౩౮తై౦-౩౭దివి౧౧-౫౫మృగ౨ః౯-౮శవే అమృతయోగఃభు౩-౨౮చ౧౯

8 | ౨౭ | ౫ | మం॥ ష౨-౫౩ధని౫-౬వై౧-౧౬విష్క౫౮-౪౧వణ౨-౫౩ది౨౩-౫౨రావే భు౩-౩౬చ౨౦

9 | ౨౮ | ౬ | బు॥ స౩-౪౨శ౭-౪౦ప్రీ౫౭-౩౬బ౩-౪౨ది౨౪-౨అహః౩౨-౨౦ సిద్ధయోగః భు౩-౪౫చ౨౧

10 | ౨౯ | ౭ | గు॥ అ౩-౨౭పూభా౯-౫౭ఆయు౫౪-౧౫కా౩-౨౭రాం౦-౪౯మృ౨ర్క౨ః౩౯-౪౬భు౩-౫౩చ౨౨

11 | ౩౦ | ౮ | శు॥ న౧-౫౪విష్కం౫౭-౪ఉభా౯-౧౫సౌ౪౮-౫౪గ౧-౫౪రా౬-౨౬అవమాభు౪-౨చ౨౩

12 | ౩౧ | ౯ | శ॥ ఏ౫౫-౩౬రే౮-౧౭శో౪౩-౫బ౨౭-౩౯రా౨౪-౧౮ స్మార్తైకాదశి భు౪-౧౦చ౨౪

13 | ౩౨ | ౧౦ | ఆ॥ ద్వా౫౦-౫౬అశ్వి౬-౯అతి౩౭-౧౮కా౨౩-౨౬శేషః౦-౩౦దివి౨౯-౧౩ అహః ౩౨-౨౨ మధ్వవైష్ణవా
నామేకాదశి దగ్ధః భు౪-౯చ౨౫ [కాలఃశవేకేక్రాంభు౪-౨౮

14 | ౧ | ౧౧ | సో॥ త్ర౪౫-౩౯భర౩-౩౪సు౪౦-౩౩గర౧౮-౧౮ది౩౧-౫౪మృగ౩మిథునేర్క౨ః ౧౦-౨౦ శవే షడశీతిపుణ్య

15 | ౨ | ౧౨ | మం॥ చతు౩౯-౫౬కృం-౧౪రో౫౬-౧౦ధృతి౨౩-౨౭భ౧౩-౧౫రావి౫-౧౭ మాసశివరాత్రిః కృష్ణాంగారక
చతుర్దశి భుం-౮చ౨౭ [అన్వాధానం పిండపితృయజ్ఞః భుం-౧౭చ౨౮

16 | ౩ | ౧౩ | బు॥ ● అమా౩౩-౫౦మృ౫౨-౧౬శూ౧౬-౩౦చతు౬-౨౩ది౯-౩౦పాతాభావః క్రాం

కుజచారః	శు౧౦ రో౩ బు౯-౦	ఆర్ద్ర౨ బు౩౮-౦	శుక్రచారః	బ౫ రో౩ శు౯-౫౪
శు౬ కువక్రత్యాగః౩౨-౦	శు౧౨ రో౪ బు౪-౦	బ౮ ఆర్ద్ర౩ బు౨౮-౦	శు౧ భ౪ శుక్రః౨౨-౦	బ౮ రో౪ శు౬-౦
బ౩౦ చి౩ తులాయాం కుజః	శు౧౩ మృ౧ బు౪౮-౧౪	బ౧౧ ఆర్ద్ర౪ బు౫౭-౦	శు౫ కృ౧ శు౪-౧౪	బ౧౧ మృ౧ శు౪౮-౦
బుజ్వ౪-౧౮	శు౧౫ మృ౨ బు౩౨-౧౮	బ౧౩ పున౧ బు౫౨-౦	శు౭ కృ౨ శు౪౬-౧౫	బ౧౪ మృ౨ శు౩౨-౦
బుధచారః	బ౨ మృ౩ బు౧౮-౫౪	బ౩౦ పున౨ బు౫౪-౨౫	శు౧౦ కృ౩ శు౨౯-౩౦	శని రాహు కేతుచారాః
శు౨ కృ౩ బు-౯-౧౫	బ౪ మృ౪ బు౮-౧౦	గురుచారః	శు౧౧ ప్రాగస్తం శు౬-౧౫	నష్టః
శు౫ కృ౪ బు౩-౫౦	బ౫ ఆర్ద్ర౧ బు౫౮-౦	శు౭ ఆశ్లే౨ గురుః బుజ్వ	శు౧౩ కృ౪ శు౧౩-౫౦	
శు౬ రో౧ బు౫౦-౦	బ౬ పశ్చాదుదయం	౯-౦	శు౧౫ రో౧ శు౫౪-౩౯	
శు౮ రో౨ బు౩౪-౦	బుధః౩౬	బ౧౩ ఆశ్లే౩ గురుః౨౨-౧౪	బ౩ రో౨ శు౩౨-౫౪	

అమృతాంజనము తలనొప్పుల మాన్పును, వాయువుపోట్లు బాపును, పార్శ్వపునొప్పుల బాఱదోలును.

అమృతాంజనము సకలనొప్పులకు సంజీవివంటిది

17 ౪ ౧౪ గు॥ శుక్ల ప్ర౨౭-౩౭ ఆర్ద్ర ౪౭-౫౯ గండ౮-౯కిం-౪౨దివి౧౧-౪౬వృగ౪ అర్కః ౪౧-౩ అహః౩౨-౨౪
ప్రతిపత్తిథిః యోగకాలఃభుక్తిం-౨౭చ౨౯ [చంద్రోదయః భుం-౩౭చ౩౦

18 ౫ ౧౫ శు॥ద్వి౨౧-౨౩ పున౪౩-౫౯వృం-౪౨ధృ౫౨-౨౯కా౨౧-౨౩ది౧౫-౫౯ తిథిద్వయం వృత్తరశృంగోన్నత

19 ౬ ౧౬ శ॥తృ౧౫-౪౩ పుష్య౪౦-౪౨వ్యా౪౬-౪౩గ౧౫-౪౩ది౨-౪౭ చతుర్థి తిథిఃభుం-౪౭చ౧వ్యాల్

20 ౭ ౧౭ ఆ॥చ౧౦-౨౪ఆశ్రే౩౭-౨౨హ౩౯-౩౩ బ౧౦-౨౪ది౧౦-౪౮ అహః౩౨-౨౬ చురణయోగః భుం-౫౭చ౨

21 ౮ ౧౮ సో॥పం౫-౪౫మఖ౩౫-౬వజ్రం౩౩-౩౭బా౫-౪౫ది౬-౧౪ ఆర్ద్రాగ్నర్కః౧౧-౫౩ రా౨౨-౧౦ జ్వాలాముఖి
యోగః భు౧-౭చ౩

22 ౯ ౧౯ మం॥ష౧-౫౫పుబ్బ౦౫౭-౧౪ పూ౩౩-౪౨సి౨౮-౨౩ తై౧-౫౫రా౧౯-౮ శక్రాంఅవమ భు౧-౧౭చ౪

23 ౧౦ ౨౦ బు॥అ౫౭-౧౪ ఉఫ౩౩-౨౧వ్య౨౪-౦ భ౨౮-౨౦రా౨౨-౧౦కటకాయనగతోర్కః౨౦-౨భు౧-౨౭చ౫

24 ౧౧ ౨౧ గు॥న౫౬-౩౯హ౩౪-౧౬వ౨౧-౩౧బా౨౭-౭రా౨౨-౨౫ ఆర్ద్రార్కః౪౨-౫౨ అహః౩౨-౨౮ సత్యాధిరాజ

25 ౧౨ ౨౨ శు॥ద౫౭-౨౭చి౩౬-౨౦పరి౯-౫తై౨౭-౩ రా౧౮-౩౦ కర్కాంచాతుర్మాస్య మన్వాదిః [తీర్థానాంపుభు౧-౩౭చ౬
శాకవ్రతారంభః భు౧-౪౭చ౭ [శయనైకాదశి గోపద్మవ్రతంభు౧-౫౭చ౮

26 ౧౩ ౨౩ శ॥ఏ౯-౨౭స్వా౩౯-౪౦శివం౧౭-౧౯వణ౨౭-౨౭ రా౨౨-౧౫ పెరియాళ్వారుతిరు స్మార్తఏకాదశి

27 ౧౪ ౨౪ ఆ॥ద్వా౬౦-౦విశా౪౪-౯సి౧౬-౧౮బ౨౯-౪౪రా౨౨-౩౮అహః ౩౨-౨౬
వైష్ణవానామేకాదశి త్రిద్యుస్పృక్ వాసుదేవద్వాదశిభు౨-౧౭చ౯

	కే		శు-ర
	బ౧౧కటకె శుక్రః బ౩౦కటకెరవిః		బు-గు శ
		కు-రా	

28 ౧౫ ౨౫ సో॥ద్వా౨-౫౮అనూ౪౯-౩౯సా౧౬-౨౦బా౨-౩౮ త్యాజ్యాభావః ఆర్ద్ర౩
రవిః౧౩-౫౯భు౨-౧౭చ౧౦ [చ౧౧

29 ౧౬ ౨౬ మం॥త్ర౭-౧జ్యేష్ఠ౫౫-౪౪శు౧౭-౪౦తై౭-౧ది౫-౩ పాతాభావః భు౨-౨౫

30 ౧౭ ౨౭ బు॥చతు౧౧-౪౯మూ౬౦-౦శుభం౯-౧౫వణ౧౧-౪౮రా౨౫-౨౬అహః
౩౨-౨౪ శివశయనం కోకిలావ్రతంభు౨-౩౭చ౧౨

1 ౧౮ ౨౮ గు॥ ○ పూ౧౬-౫౧మూ౨-౨౬బ్రం౨౧-౫బ౧౬-౫౧ శేషః౨-౨౫ ఆర్ద్ర౪
రవిః౪౫-౭ ప్రతిపత్తిథిఃఅన్వాధానంవ్యాసపూజ యతీనాంక్షౌరకాలః

2 ౧౯ ౨౯ శు॥కృప్ర౨౧-౪౦పూషా౮-౫౧ఐం౨౨-౧౮కా౨౧-౪౦దివి౩౦-౫౦ శూన్యతిథిః రవియోగకాలఃభు౨-౫౭చ౧౪

3 ౨౦ ౩౦ శ॥ద్వి౨౫-౫౨ఉషా౧౪-౪౭వై౨౩-౩౧గర౨౫-౫౨ది౨౫-౩౮ అహః ౩౨-౨౨ ద్వితీయాతిథిః షడశీతిముఖః
చాతుర్మాస్యద్వితీయా భు౩-౭చ౧౫

4 ౨౧ ౩౧ ఆ॥తృ౨౯-౧౬శ్ర౧౯-౫౩విష్కం౨౩-౨౯భ౨౯-౧౬ది౩౦-౩౫భు౩-౧౭చ౧౬

5 ౨౨ ౧ సో॥చ౩౧-౩ధని౨౪-౩ప్రీ౨౩-౨౮బం౨౪రా౧౦-౩౫ పునర్కః౧--౧౦ భుక్తి౩-౨౭చ౧౭

6 ౨౩ ౨ మం॥పం౩౨-౩౪శ౨౬-౫౬ఆయు౨౨-౧౩కౌ౧-౪౩రా౧౧-౨౦ అహః ౩౨-౨౦ కుబేరావే జయతీర్థానాంపు

7 ౨౪ ౩ బు॥ష౩౨-౨౮పూభా౨౮-౩౨సౌ౯-౨౦గర౪-౨౧రా౨౦-౨౨ భు౩-౪౭చ౧౯ [భు౩-౩౭చ౧౮

8 ౨౫ ౪ గు॥స౩౦-౪౮ఉభా౨౮-౫౯శో౧౬-౧౦భ౧-౩౩రా౨౬-౧౬పునర్కః౪౭-౧౩భుక్తి౩-౫౭చ౨౦

9 ౨౬ ౫ శు॥అ౨౮-౬రే౨౮-౧౪అతి౧౧-౨౭కా౨౮-౪ శేషః౨-౩౨అహః౩౨-౧౬ అష్టమీతిథిః దగ్ధయోగః ఇంద్రసావ
ర్ణిక మన్వాదిః భు౪-౭చ౨౧ [భు౪-౧౭చ౨౨

10 ౨౭ ౬ శ॥న౨౪-౨౫అశ్వ౨౬-౨౫సు౬-౩౦గర౨౪-౨ది౧౬-౯రావి౧౭-౭ తిథిద్వయం శివేదగ్ధసిద్ధయోగౌ క్రాం

11 ౨౮ ౭ ఆ॥ద౧౯-౫౨భ౨౩-౫౧ధృతిం-౩౧శూల౫౩-౩౧భ౧౯-౫౨రా౧౯-౫౬యేకాదశితిథిః భు౪-౨౭చ౨౩

12 ౨౯ ౮ సో॥ఏ౧౪-౪౦కృ౨౦-౩౩గం౫౬-౫౨బా౧౪-౪౦రా౨౫-౪౮పు౩రవిః ౧౮-౯ పాతాభావః సర్వేషామేకా
దశి దగ్ధయోగఃభు౪-౩౭చ౨౪

13 ౩౦ ౯ మం॥ద్వా౮-౫౯రో౧౬-౪౬వృ౪౦-౪౫తై౮-౫౯శేషః౧-౪౭ది౨౯-౫౦అహః౩౨-౧౪భు౪-౪౭చ౨౫

14 ౩౧ ౧౦ బు॥త్ర౨-౫౫ఏమ్మం౫౩-౪౭వృ౧౨-౪౪దృ౩౨-౨౬వణ౨-౫౫రాం-౧అవమ మాసశివరాత్రిఃభు౪-౫౭చ౨౬

15 ౧ ౧౧ గు॥ ● అమా౫౦-౪౧ఆర్ద్ర౮-౩౨వ్యా౨౪-౮చతు౨౪-౪రా౪-౯పునర్కటకెరవిః౪౮-౫౮అన్వాధానం పిండ
పితృయజ్ఞః ఏకోనత్రింశద్ఘటికామూర్ధ్వందక్షిణాయనపుణ్యకాలః భు౫ ౭చ౨౭

కుజచారః	శు౮పుష్య౧బు౫౪-౩౦	గురుచారః	శు౧౩ఆర్ద్ర౩శు౯-౧౪	శనిచారః
శు౧౧చిత్ర౪కు౪౨-౧౫	శు౧౧పుష్య౨బు౩౦-౨౦	బ౧ఆశ్రే౪గు౯-౧౫	శు౧౫ఆర్ద్ర౪శు౫౨-౦	శు౪పూఫ౧శని౨౪-౧౨
బ౪స్వా౧కు౫౦-౧౫	శు౧౪పుష్య౩బు౪౦-౧౫	శుక్రచారః	బ౩పున౧శు౩౫-౦	రాహుకేతుచారా
బ౩౦స్వా౨కు౨౦-౧౨	బ౫పుష్య౪బు౫-౦	శు౨మృగ౩శు౧౨-౦	బ౬పున౨శు౧౮-౦	స్వా౪రాహు } ౨౭ ౧౨
బుధచారః	బ౭బుధవక్రారంభః౧౫-౦	శు౪మృగ౪శు౫౪-౦	బ౯పున౩శు౧-౨౪	భ౨కేతుః
శు౨పున౩బు౫౩-౧౪	బ౧౦పశ్చాదస్తంబు౪౫-౦	శు౮ఆర్ద్ర౧శు౫౬-౦	బ౧౧పున౭-౪౪-౧౨	
శు౫పున౪బు౨౦-౧౦	పుష్య౩బు౯-౦	శు౧౧ఆర్ద్ర౨శు౨౬-౧౪	బ౩౦పుష్య౧శు౪౪-౦	

అమృతాంజనము అన్నినొప్పులకు అమృతమువంటిది

16	౨	౧౨	శు॥శుక్ల॥ప్ర౪౪-౩౮పునర్వ౪-౩౦హ౧౬-౩౮కిం౭-౪౦దివి౨౩-౧౪అహః౩౨-౧౨ రక్రాం యాగకాలః భుం-౮
17	౩	౧౩	శ॥ద్వి౩౯-౧౮పుష్యం-౪౪ఆశ్రే౫౬-౩౮వణ౯-౩౦ పుష్యార్కః౯-౪౧దివి౩౦-౫౬అహః౩౨-౧౦ చంద్రోదయః ఉత్తరశృంగం భుం-౧౮చ౨౯ [జిలహేత్ చ౧
18	౪	౧౪	ఆ॥తృ౩౪-౩౫సుఖ౫౪-౫౦సిద్ధి౨-౪౮వణి౫౩-౩౭తైతి౬-౫౭దిః౬-౧౧గోదావరీపుష్కరప్రవేశః కేవేభుం-౨౮
19	౫	౧౫	సో॥చ౩౦-౪౨పూఫ౫౩-౧౪వరి౫౧-౬వణి౨-౩౯దివి౪-౧౮ పుష్యార్కః౯-౪౧ అహః౩౨-౧౦ శవే కూడికుడుత్తనాచ్చియారు తిరునక్షత్రం భుం-౩౮చ౨ [చ౩
20	౬	౧౬	మం॥పం౨౭-౪౬ఉఫ౫౩-౧౨పరి౪౭-౨బా౨౭-౪౬దివి౧౧-౧౩ భుం-౪౮
21	౭	౧౭	బు॥ష౨౬-౫హ౫౩-౧౧శివం౪౨-౫౪తై౨౬-౫౭దివి౪-౧౨ భుం-౫౯చ౪
22	౮	౧౮	గు॥స౨౫-౩౦చి౫౫-౨సిద్ధం౪౮-౯వ౨౫-౩౦ దివి౩-౪౮ పుష్య౨ రవిః ౫౦-౧౨అహః౩౨-౮భు౧-౯చ౫ [భు౧-౧౯చ౬
23	౯	౧౯	శు॥అ౨౬-౧౩స్వా౫౮-౭సా౩౮-౪౬బవ౨౬-౧౩౯-౪౫కుక్రాం రాత్రాం
24	౧౦	౨౦	శ॥న౨౮-౯విశా౬౦-౦శు౩౮-౫కౌ౨౮-౯ సింహాయనగతోర్కః ౫౭-౫౭ దివి౩ ౯పాతాభావః దగ్ధసిద్ధయోగౌ భు౧-౩౦చ౭ [చ౮
25	౧౧	౨౧	ఆ॥ద౩౧-౧౫విశా౨-౩౨శుక్లం౩౭-౩౩గ౩౧-౧౫దివి౧౩-౨౬ భు౧-౪౦
26	౧౨	౨౨	సో॥ఏ౩౫-౧౮అనూ౭-౫౯బ్రం౩౯-౧౪వణి౩-౧౭దివి౨౩-౨౧పుష్య౩ర్కః౨౦-౨౯సర్వేషామేకాదశీ భు౧-
27	౧౩	౨౩	మం॥ద్వా౪౦-౧౩జ్యే౧౩-౫౩ఐం౪౦-౪౮బవ౭-౪౬త్యాజ్యాభావః రవే భు౨-౧చ౧౦ [౫౦ చ౯
28	౧౪	౨౪	బు॥త్ర౪౫-౪మూ౨౦-౨౦వైధృ౨-౨౦కౌ౧౨-౪౯దివి౫-౫౪రా౧౪-౫౬భు౨-౧౧చ౧౧
29	౧౫	౨౫	గు॥చతు౫౦-౪పూషా౨౬-౫౦విష్కం౪౩-౩౫గ౧౭-౪౪ రా౧౬-౫౨పుష్య౪రవిః౫౦-౩౭భు౨-౨౧చ౧౨
30	౧౬	౨౬	శు॥○పౌ౫౪-౨౫ఉషా౩౨-౫౨ప్రీతి౪౫-౬భ౨౨-౧౫రా౧౧-౫౨అన్వాధానం ఆళవందారు తిరునక్షత్రం భు
31	౧౭	౨౭	శ॥కృష్ణ॥ప్ర౫౮-౧శ్ర౩౮-౨౯ఆయు౪౫-౪౮బా౨౬-౧౩రా౧౭-౬యోగకాలః భు౨-౪౨చ౧౪ [౨-౩౧చ౧౩
1	౧౮	౨౮	ఆ॥ద్వి౬౦-౦ధని౪౨-౪౪సౌ౪౫-౨౩తై౨౯-౧త్యాజ్యాభావః అహః౩౧-౫౨త్రిదినస్పృక్ భు౨-౫౨చ౧౫
2	౧౯	౨౯	సో॥ద్వి౦-౧౩శ౪౫-౫౨శో౪౪-౩గ౦-౧౩దివి౧-౪౦ఆశ్రే౧రవిః౨౦-౨౦కువే, రావే, భు౩-౨చ౧౬
3	౨౦	౩౦	మం॥తృ౧-౧౭పూభా౪౭-౪౮అతి౪౧-౨౦ధ౧-౧౭దివి౨-౨౩సిద్ధయోగః భు౩-౧౩చ౧౭ [చ౧౮
4	౨౧	౩౧	బు॥చ౧-౧౦ఏవ్యం౫౮-౫౦ఉభా౪౮-౩౦సు౩౮-౩౦బా౧-౧౦దివి౨-౫అహః౩౧-౪౮అవమా భు౩-౨౩
5	౨౨	౧	గు॥ప౫౭-౨౭రే౪౭-౫౮ధృతి౩౪-౧౩గ౨౮-౬దివి౭-౪౯ఆశ్రే౨ర్కః౪౯-౫౦భు౩-౩౩చ౧౯
6	౨౩	౨	శు॥ష౫౩-౪౭అశ్వ౪౬-౨౪శూ౨౯-౩౦భ౨౫-౩౭రా౪-౫౭శవే భు౩-౪౩చ౨౦
7	౨౪	౩	శ॥అ౪౯-౧౭భర౪౪-౦గం౨౩-౪౨బా౨౧-౯దివి౯-౨౬వ్యప్రః౩౧-౫౩నిర్గః౫౨-౨౭ పశ్చాదస్తం గురుః గురుమౌఢ్యప్రారంభః కేక్రాం భు౩-౫౪చ౨౧ [నివృత్తిః కువే భు౪-౪చ౨౨
8	౨౫	౪	ఆ॥న౪౪-౦కృ౪౦-౪౫వృ౧౬-౩౫తై౧౬-౪౭దివి౧౨-౨౨అహః౩౧-౪౦పశ్చాదుదయం శుక్రః శుక్రమౌఢ్య
9	౨౬	౫	సో॥ద౩౮-౧౯రో౩౭-౨ధ్రు౯-౩౬వణి౧౧-౪౨దివి౮-౧౬ఆశ్రే౩రవిః౧౯-౧౬రా౧౮-౨౭భు౪-౧౪చ౨౩
10	౨౭	౬	మం॥ఏ౩౨-౧౬మృ౩౨-౫౮వ్యా౨౯-౫౨బ౨-౨౨బ౫-౧౮రా౨౦-౫౪సర్వేషామేకాదశీ భు౪-౨౫చ౨౪
11	౨౮	౭	బు॥ద్వా౨౬-౪ఆర్ద్రా౨౮-౪౭వర౬-౪౯తై౨౬-౪రావి౨౫-౧౦అహః౩౧-౩౪ద్వాదశితిథిః భు౪-౩౫చ౨౫.
12	౨౯	౮	గు॥త్ర౨౦-౧పున౨౪-౪౧సిద్ధి౪౦-౫౦కణ౨౦-౧శేషః౦-౨౭ఆశ్రే౪ర్కః౪౮-౬రావి౧౧-౫౭తిథిద్వయం మాసశివరాత్రిః భు౪-౪౫చ౨౬
13	౩౦	౯	శు॥చతు౧౪-౭పుష్య౨౦-౪౮వ్య౩౪-౪౦శ౧౪-౭రా౯-౩౧అమావాస్యాతిథిః అన్వాధానం భు౪-౫౫చ౨౭
14	౩౧	౧౦	శ●అమా౮-౩౧ఆశ్రే౧౭-౨౮పరి౨౬-౪౫నా౮-౩౧ రా౧౪-౩౮అహః౩౧-౨౮౮క్రాం యాగకాలః భు౫-౬

కే
శు ౩ సింహే గురుః
బు-గు
శు-ర
బ ౬ సింహే శుక్రః
శ
కు-రా

కుజచారః	శు౬పుష్య౧బువక్రీ౪-౦	గురుచారః	శు౫పుష్య౩శు౫౫-౦	బ౯పశ్చాదుదయం శు౬
శు౭స్వాతిశు౩౪-౧౫	శు౧౦పునర్వబువక్రీ౫౪-౦	శు౩మ౧సింహే గు౨౩-౦	శు౮పుష్య౪శు౩౮-౦	మఖా౨శు౪౧-౦
శు౧౫స్వా౪శు౩-౨౦	శు౧౩ప్రాగుదయం బు౧౬	బ౨మ౨గురుః ౩౫-౦	శు౧౧ఆశ్రే౧శు౨౪-౧౨	బ౧౨మ౩శు౪౪-౧౦
బ౬విశా౧శు౧౫-౦	బ౧బుధవక్రత్యాగః౩౨-౦	బ౮పశ్చాదస్తం గురు	శు౧౪ఆశ్రే౨శు౧౩-౫౦	బ౩౦మఖా౪శు౨౨-౧౪
బ౧౨విశా౨శు౨౧-౧౫	౭౬పుష్య౧బు౨౪-౧౦	౪౬-౦	బ౧ఆశ్రే౩శు౪౨-౧౦	శనిచారః
బుధచారః [౫౦	బ౯పుష్య౨బు౩౧-౦	శుక్రచారః	బ౩ఆశ్రే౪శు౨౫-౦	శు౩పూఫ౨శనిః౧౦-౦
శు౨పుష్య౨బువక్ర౩౩-	బ౧౨పుష్య౩బు౫౭-౦	శు౩పుష్య౨శు౧౨-౦	బ౬మఖా౧శు౫౮-౧౪	రాహుకేతు చారౌ నష్టః

అమృతాంజనము

అన్నినొప్పులకు జగత్ప్రసిద్ధిగాంచిన దివ్యామృతము వేలకువేలు విక్రయము.

అమృతాంజనము డిపో, 6 తంబుశెట్టివీధి మద్రాసు లేక 109 ఫేరిరోడ్డు, బొంబాయి.

అమృతాంజనము అన్నితలనొప్పుల మాన్పును

15	౧	౧౧	ఆ॥శు॥ప్ర౩-౫౫మ౧౪-౪౮పు౧౮-౪౮బ౩-౫౫రా౨౨-౫౮కేవే ఉత్తరశృంగోన్నతచంద్రోదయః భు౫-౧౬చ౯౯
16	౨	౧౨	సో॥ద్వి౦-౪ఏష్యం౫౬-౫౨పూఫ౧౩-౩౬శి౧౩-౧౩కాం౦-౪ది౩౧-౯మ౧౩౦ హేరవిః౧౬-౪౨శేక్రాం హరిపద పుణ్యకాలః కృతయుగాంతః అవమా జిలహేత్ చ౧
17	౩	౧౩	మం॥చ౫౫-౦ఉఫ౧౨-౬సిద్ధి౮-౨౫వణ౨౬-౩రావి౧-౧౭నాగచతుర్థి జ్వాలాముఖియోగః భుం-౯చ౨
18	౪	౧౪	బు॥పం౫౪-౨౬హ౧౨-౨౬సా౪-౩౩బవ౨౪-౪౪రా౧-౪౨గరుడపంచమి నాగపంచమీ భుం-౯చ౩
19	౫	౧౫	గు॥ష౫౫-౫చి౧౩-౫౮శుభ౧౨-౫౬శుక్లం౫౬-౫౫కౌ౨౬-౪౬ ది౨౮-౩౭మ౨౪రవిః౪౫-౮ వైధ్రుః ౩౧-౧౬ నిర్గః ౪౬-౫౮దగ్ధః భుం-౩౦చ౪
20	౬	౧౬	శు॥స౫౭-౨స్వా౧౬-౪౪బ్రం౫౮-౩గర౨౬-౫౮రావి౦-౨౩రాక్రాం సత్యవ్రత తీర్థానాం పు-భుం-౪౦చ-౫
21	౭	౧౭	శ॥అ౬౦-౦విశా౨౦-౩౯-ఐం౫౯-౩౬భ౨౮-౩౧రావి౦-౧౫త్రిద్యుస్పృక్ భుం-౫౭చ౬ [భు౧-౨చ౭
22	౮	౧౮	ఆ॥అ౧-౨౫అనూ౨౫-౪౧వై ౫౯-౨౫బ౧-౨౫ర౯-౫౧ అహః ౩౧-౧౬
23	౯	౧౯	సో॥న౪-౨౮జ్యేష్ఠ౩౧-౩౨విష్కం౬-౦ కౌ౪-౨౮ త్యాజ్యాభావః మఘ ౩ రవిః ౧౨-౪౭భు ౧-౧౨చ౮ [చ౯ దధివ్రతారంభః
24	౧౦	౨౦	మం॥ద౯-౧౬మూ౩౭-౫౯వి౨-౧౧గర౯-౧౬రా౨-౨౩ భు౧-౨౩
25	౧౧	౨౧	బు॥ఏ౧౪-౨౪ పూషా౪౪-౩౪ ప్రి౩-౭ భ౧౪-౨౪ కన్యాయునగతోగ్నః ౧౮-౫౬దివి౪-౩౭సర్వేషామేకాదశి భు ౧-౩౩
26	౧౨	౨౨	గు॥ద్వా౧౯-౧౯ఉషా౫౦-౪౯ఆయు౪-౪బా౧౯-౧౯దివి౬-౩౯మఖ౪౪రవిః ౪౦-౨౬అహః౩౧-౬త్రయోదశీతిథిః పవిత్రార్చనం దామోదరద్వాదశి భు౧-౪౪
27	౧౩	౨౩	శు॥త్ర౨౩-౪౨శ్ర౫౬-౨౨సౌ౫-౧౩తై౨౩-౪౨దిః౧-౪౪అహః౩౧-౪శూన్యతిథిః రవే వరలక్ష్మీవ్రతం ఋగ్వే దీనాం ప్రాచీనవటూనాం ఉపాకర్మ భు౧-౫౫చ౧౨ [చ ౧౩
28	౧౪	౨౪	శ॥చతు౨౭-౨౦ధని౬౦-౦శో౫-౪౪ గ్రజం ౨౭-౨౦ ది ౭-౭ చతుర్దశీతిథిః వరాహజయంతిః రవే భు౨-౫
29	౧౫	౨౫	ఆ॥○ పూ౨౯-౫౦ధని౦-౫౩అతి౫-౩౮ బ౨౯-౫౦ దిర౯-౫౭ అహః ౩౧-౨అన్వాధానం హయగ్రీవోత్పత్తిః యజుర్వేదీనాం ప్రాచీనవటూనాం ఉపాకర్మ భు ౨-౧౬చ-౧౪ [చ౧౫
30	౧౬	౨౬	సో॥కృష్ణ॥ప్ర౩౧-౬శత౪-౨౫సు౩-౫౫బా౧-౬ది౨౦-౪౯పూఫ౧రవిః౭-౪౬ రావే యాగకాలః భు౨-౨౬
31	౧౭	౨౭	మం॥ద్వి౩౧-౬పూ౫-౪౭ధృ౨-౧౯శూ౫౭-౪౯తై౦-౩౨రా౦-౧అశూన్యశయనవ్రతంచాతుర్మాస్య౨భు౨-౩౬
1	౧౮	౨౮	బు॥తృ౨౯-౪౯ఉభా౭-౧౮గం౫౫-౨౯ధ౨౯-౪౯వ్యప్రః౪౫-౪౬నిర్గః౫౯-౧౮రా౮-౧౩భు౨-౪౮చ౧౭
2	౧౯	౨౯	గు॥చ౨౭-౧౬రే౭-౧౧వృ౫౦-౨౧బా౨౭-౧౯రా౨౫-౧౧పూఫ౨రవిః ౩౪-౨౫ సంకటచతుర్థి భు౨-౫౮
3	౨౦	౩౦	శు॥పం౨౩-౫౦అశ్వ౫-౫౨ధ్రువం౪౪-౧౯తై౨౩-౫౦ దివి౨౮-౫౮అహః౩౦-౫౨ రవేమవేళవే భు౩-౯చ౧౯
4	౨౧	౧	శ॥ష౧౯-౨౭భ౩-౩౮వ్యా౩౭-౫౬వణ౧౯-౨౭రావి౧-౨౪ తిథిద్వయం రవే క్షేత్రాం భు౩-౧౯చ౨౦
5	౨౨	౨	ఆ॥స౧౪-౩౫కృ౦-౩౮రో౫౭-౧౧హ౩౦-౫౫బ౧౪-౩౫రా-౭ ౯అష్టమితిథిః శ్రీకృష్ణజయంతి కణ్ణను తిరు నక్షత్రం భానుసప్తమి భు౩-౩౦చ౨౧ [గురుమహాభాష్యనివృత్తిః భు౩-౪౧చ౨౨
6	౨౩	౩	సో॥అ౮-౫౧మృ౫౩-౯వజ్రం౨౩-౨కౌ౮-౫౧విం౧౦-౪౪పూఫ౩రవిః౦-౯అహః౩౦-౪౪ప్రాగుదయంగురుః
7	౨౪	౪	మం॥న౨-౫౦ఏష్యం౫౩-౫౧ఆర్ద్ర౪౮-౫౩సిద్ధి౧౫-౫౦గ౨-౫౦ది౧౨-౩౯అవమా భు౩-౫౧చ౨౩
8	౨౫	౫	బు॥ఏ౫౦-౩౬పునర్వ౪-౩౮వ్యతీ౬బ౨౫-౩౨దివి౧౬-౪౫ స్మార్తానామేకాదశి భు౪-౨చ౨౪
9	౨౬	౬	గు॥ద్వా౪౪-౪౬పుష్య౪౦-౩౮వరి౦-౨౦శ౭౫౭-౧కౌ౧౭ ౪౧ది౩ ౧౮పూఫ౪ రవిః౨౬ ౯ అహః౩౦-౩౮ వైష్ణవానామేకాదశి భు౪-౧౨చ౨౫
10	౨౭	౭	శు॥త్ర౩౯-౨౭ఆశ్లే౩౭-౧౭శి౯౪-౨౦గ౧౨-౭దివి౧౦-౫౧ రవే భు౪-౨౩చ౨౬ మృత్యుయోగః
11	౨౮	౮	శ॥చతు౩౪-౪౫మఖ ౩౪-౩౫ సి౪౨-౩౦భ౭-౬దివి౫-౫౧రావి౨౩-౧౦కేవే మాసశివరాత్రిః భు౪-౩౪చ౨౭
12	౨౯	౯	ఆ॥● అమా౩౦-౫౪పూఫ౩౨-౧౯సా౩౫-౪౪ చతు౨-౫౦రా౧౯-౩౧ ఉఫ౧రవిః ౫౭-౨౧ క్రాం అన్వా ధానం పిండపితృయజ్ఞః రుద్రసావర్ణిక మన్వాదిః భు౪-౪౪చ౨౮

	కే		
	శు ౮ వృ కుజః శు ౧౨ సిం బు బ ౧ క శుక్రః శు ౨ సిం రవిః		బు గు-శు ర-శ
		శు-రా	

కుజ, బుధ, గురు, శుక్ర,	శు౪ఆశ్లే౧బు౫౨-౦	బ౩మఖ౪బు౯-౦	బ౪మఖ౪గు౩౬-౦	బ౪ఉఫ, ౩శు౨౨-౧౦
శని,రాహు,కేతుచారః	శు౭ఆశ్లే౨బు౧-౦	బ౫పూఫ౧బు౧౨-౦	బ౮ప్రాగుదయంగురు౮-౦-	బ౭ఉఫ౪శు౧౦-౧౦
శు౪మ్నిశా౩శు౬-౫౦	శు౮ఆశ్లే౩బు-౨౦	బ౭పూఫ౨బు౫-౦	శు౪పూఫ౧శు౪-౧౦	బ౯హ౧శు౫౨ ౦
శు౮శా౪శు౫౪-౧౦	శు౧౦ఆశ్లే౪బు౧౨-౦	బ౮పూఫ౩బు౫౮-౦	శు౬పూఫ౨శు౪౬-౦	బ౧౩హ౨శు౩౪-౦
శు౧౫అనూ౧శు౩౫-౦	శు౧౨మఖ౧బు౨౧-౦	బ౧౧పూఫ౪బు౪౯-౧౦	శు౮పూఫ౩శు౨౮	శు౫పశ్చాదస్తంశనిః ౧౫
బ౫అనూ౨శు౫౯-౦	శు౧౪మఖ౨బు ౩౦-౦	బ౧౩ఉఫ౧బు౪౦-౧౦	శు౧౧పూఫ౪-౧౮-౦	బ౧౪పూఫ౪శనిః౩౧
బ౧౨అనూ౩శు౨౩-౦	బ౧మ౩బు ౩౯-౧౪	బ౩౦ఉఫ౨బు౩౭-౧౦	శు౧౩ఉఫ౧శు౫౨-౦	శు౧౪స్వాతీ౪రా
శు౧పుష్య౪బు౧౩-౨౦	ప్రాగస్తంబు ౩౭-౧౦	శు౫మఖ౩గు౨౫-౦	బ౧ఉఫ౨శు౩౪-౧౦	భ౧కేతుః-౩౪-౧౪

అమృతాంజనమునకు సాటి వేరొండులేదు

13	౩౦	౧౦	సో॥ శుక్లప్ర౨౭-౫౩ ఉ ఫ౧౮-౩౧ శు౨౮-౪౧ బ౨౭-౫౩ రా౨౧-౫౨ అహః౩౦-౨౬ వైధృ ప్ర౪౬-౮ నిర్గః ౫౦-౧౦ శైవమౌనవ్రతం రక్షాంయాగకాలః భు౪-౫౫చ౯
14	౩౧	౧౧	మం॥ ద్వి౨౬ ఉహ౩౧ ౧౬శు౮౦౨౪-౪౪-కౌ౨౬-౬రావి ౨౧-౧౬ ఉత్తర శృంగోన్నతచంద్రోదయః సామవేదినాముపాకర్మ భు౫-౫చ౩౦
15	౩౨	౧౨	బు॥ తృ౨౫-౨౭చి౩౨-౯బ్ర౨౧-౧౯గర ౨౫-౨౭రా౧౬-౪౫ హరితాళిక స్వర్ణగౌరీవ్రతం బలభద్రజయంతిః తామసమన్వాదిః షోడశ ఉమా వ్రతం భు౫-౧౬చ౧ మొహరం నెల
16	౧	౧౩	గు॥ చ-౨౬-౧౪స్వా౩౪-౫౬వి౦౧౯-౮ భ౨౬-౧౪ రా౧౯-౨౯ ఉత్తర౨ కన్యాయాంరవిః౧౭-౨౬అహః౩౦-౨౦ వినాయకచతుర్థి భు౫-౨౬
17	౨	౧౪	శు॥ పం౨౮-౧౭వి౩౮-౪౦వై-౧౭-౫౭బా౨౮-౧౭రా౧౯-౧౦ ఋషిపంచ
18	౩	౧౫	శ॥ ష౩౧-౨౨అ౪౩-౨౭వి౧౮-౧తై౩౧-౨౨రా౨౮-౩౦ త్యాగ్రప౪-౧౯
19	౪	౧౬	ఆ॥ స౩౫-౯ జ్యే౪౯-౧ప్రీ౧౮-౫౦క౩-౨౬ శేషః ౩-౫ ఉఫ౩రవిః౪౧-౫౯ అహః ౩౦-౧౨ అముక్తాభరణ సప్తమీ శ్రేష్ఠాదేః ఆరాధనం భానుసప్తమీ-శీతలావ్రతం భు౦-౨౭చ౫
20	౫	౧౭	సో॥ అ౪౦-౧౬మూ౫౫-౨౫ఆయు౧౯ ౩౦భ౭-౫౩ రా౫-౨౦-౫౦ దూర్వాష్టమీ భు౦-౩౮-చ౬
21	౬	౧౮	మం॥ న౪౫-౩౦ పూషా౬౦-౦సౌ౨౦-౪౫బా౧౨-౫౪దివి౨-౧౬ నందనవమీ భు౦-౪౮చ౭ [భు౦-౫౯-చ౮
22	౭	౧౯	బు॥ ద౫౦-౩౭పూషా౨-౨౧శో౨౨-౧౫తై౧౮-౪౮వి౨౪-౨౩ అహః ౩౦-౬ గజలక్ష్మీవ్రతం క్షీరవ్రతారంభః
23	౮	౨౦	గు॥ ఏ౫౫-౧౨ఉషా౮-౨౭అతి౨౩-౩౪వణ౨౨-౨౫దిర౯-౨౩ ఉపర రవిః ౬-౧౬ పరివర్తనైకాదశి స్మార్త ఏకాదశి భు౧-౯చ౯ [ఋగ్వేదీనాం నూతనవటూనాముపాకర్మ భు౧-౯చ౧౦
24	౯	౨౧	శు॥ ద్వా౫౮-౦శ్ర౧౪-౩సు౨౪-౮బవ౨౬-౩౬దివి౨౪-౫౧ వైష్ణవానామేకాదశి వామనజయంతిః శ్రవణద్వాదశి
25	౧౦	౨౨	శ॥ త్ర౬౦-౦ధని౧౮-౫౧ధృతి౨౪-౩కౌ౯-౧౦రా౭-౫౮ తులాయనం౧౦-౩శనిత్రయోదశి భు౧-౯చ౧౧
26	౧౧	౨౩	ఆ॥ త్ర౨-౨౨శత౨౨-౩౪శూ౨౩-౬తై౨-౨౨రా౧౬ హం౧రవిః౩౦-౩కృష్ణ౫౫-౧౩ వేభు౧-౪౦చ౧౨
27	౧౨	౨౪	సో॥ చతు౨-౪౫పూభా౨౫-౫౦౨౧-౧౦వణ౨-౪౫రా౧౯-౩౬నిర్గః౭ అన్వాధానంఅనంతపద్మనాభవ్రతం ఉమామహేశ్వరవ్రతం వాజసనేయానాం యజుర్వేదీనాం నూతనవటూనాముపాకర్మ భు౧-౫౦చ౧౩
28	౧౩	౨౫	మం॥ ○ పౌ౨ ౫౦ఉభా౨౬-౧౮వృ౧౮-౧౨బ౨ ౫౦రా౨౬-౨౫యోగకాలఃభు౨ ౧చ౧౪ [౫౨అవమా
29	౧౪	౨౬	బు॥ కృష్ణ॥ ప్ర౧-౪౧ఏవ్య౫౭-౫౪ రే౨౬ ౨౦ధృ౧౪ ౧౦కౌ౧-౪౧శేషః౦-౧౯ హ౨ ర౫౩-౨౪ అహః౨౯-
30	౧౫	౨౭	గు॥ తృ౫౫-౪౩అ౨౫ ౧౩వ్యా౯-౨౬వ౨౭-౩౫ది౧౫ ౨౪రా౧౮-౩౨ బృహత్యుమావ్రతం మహిళీతిముఖః
1	౧౬	౨౮	శు॥ ద౫౧ ౩౭భ౨౩-౫హ౩-౪౬వ౫౩-౨౨బ౨౩-౩౬రా౨౧-౩౮కేశాం భరణీమహాలయఃభు౨-౩౨ః౧౭
2	౧౭	౨౯	శ॥ ౦౪౬-౪౨కృ౧౯-౪౭సిద్ధి౫౦-౬కా౧౯-౧౦రా౨౭-౪౫అహః౨౯-౪౪ భు౨-౪౨ చ౧౮
3	౧౮	౩౦	ఆ॥ ష౪౧-౯రో౧౬-౨వ్య౪౩-౦క౧౩-౫౬ శేషః౧-౧౬దివి ౨౯-౨౮హస్త౩ రవిః౧౬-౧౨ వ్యతీపాతమహాలయః కపిలాషష్ఠీ చంద్రషష్ఠీ భు౨ ౫౨చ౧౯
4	౧౯	౧	సో॥ స౩౫-౧౨మృ౧౨-౩౦వరి౩౫-౨౦భ౮-౧౧రా౨-౧౫ మృత్యుయోగః భు౩-౩చ౨౦
5	౨౦	౨	మం॥ అ౨౯-౬ఆర్ద్ర౭-౫౯పరి౨౭-౩౮బా౨-౯రా౬-౨౪అహః౨౯-౩౮మధ్యాష్టమి సూర్యసావర్ణికమన్వాదిః రుద్రాష్టమీ భు౩-౧౩చ౨౧ [ద్ధాపనం హరిశంకరయోగః దుర్గోద్ధాపనం భు౩-౨౩చ౨౨
6	౨౧	౩	బు॥ న౨౩-౧౨పునర్-౫కివం౧౯-౨క౨౩-౧౨దివి౨-౫౫తిథిద్వయం హస్తరవిః౩౮-౪౩ అహిర్నవమీ శక్రో
7	౨౨	౪	గు॥ ద౧౭-౨౨పుష్యం-౩౬ఆశ్లేష౬-౨౧సిద్ధి౧౧-౧౯బ౧౭ ౨౨రావి౧ ౫ఏకాదశితిథిః కుజవేధః భు-౩-౩౪
8	౨౩	౫	శు॥ ఏ౧౨-౫వఖ౫౩-౫౨సాధ్యం౫ ౯శు౫౩-౮బా౧౨-౫౭౨౫-౨౪ వైధృః ౫౩-౩౦ కేవే సర్వేషామేకాదశి యతీనాం మహాలయః సిద్ధయోగః భు౩-౪౪చ౨౪ [భు౩-౫౫చ౨౫
9	౨౪	౬	శ॥ ద్వా౬-౮పూఫ౫౧-౩౧శుభ్ర ౫౨-౨౫ తై౭-౨౮ ది౧౩-౫ నిర్గః ౬-౧౬ అహః ౨౯-౨౮ లియుగాదిః
10	౨౫	౭	ఆ॥ త్ర౩-౩౪ఉఫ౫౦-౧౭బం౪౬ ౫౧వణ౩ ౩౪ది౯-౭చిత్తరవిః౦-౪౯మాసశివరాత్రిః విషశస్త్రహతానాం మహాలయః భు౪-౫చ౨౬ [అవమా మహాలయ అమావాస్య అమాసోమవారవ్రతం భు౪-౧౫చ౨౭
11	౨౬	౮	సో॥ చతు ● ౦-౪౦ఏవ్య౦౫౩-౫౮హ౪౯-౫౫వి౦౪౨-౨౦ శ౦-౪౦ ది౧౧-౫ అన్వాధానం పిండపితృయజ్ఞః

సెప్టెంబరు

అక్టోబరు

భాద్ర

పురటాశి

౧౩౩౦

	కే		
	బ౧౦ ధ కుజః బ౧ తు బుధః శు ౧౨ తులా శుక్రః		గు-శ
శు	రా		బు-ర శు

కుజచారః	బుధచారః				
శు౨అనూర కు౩౩-౧౪	శు౨ఉఫ౩బు౨౯-౧౦	శు౧౩చిత్తా౧బు౩౪-౦	బ౧౦స్వా౩బు౫౬-౦	శు౩హ౪శు౫౪-౧౦	౭౫స్వా౩శు౪౮-౦
శు౬జ్యే౧శ౧౦-౨౦	శు౪ఉఫ౪బు౧౮-౦	శు౧౪చి౨బు౪౨-౦	బ౧౩స్వా౪బు౧౫-౦	శు౬చి౧శు౩౬-౦	బ౧౦స్వా౪శు౩౦
శు౧౧జ్యే౨శ౧౫-౦	శు౮ఉఫ౪బు౧౮-౦	బ౧చి౩బు౩౦-౦	గురుచారః	శు౯చి౨శు౧౮-౦	బ-౧౩విశా౧శు౧౪
శు౧౫జ్యే౩శ౧౦-౫౦	శు౬హ౧బు౨౦-౦	బ౪చి౪బు౩౮-౧౦	శు౪పూఫ౧గు౪౪-౧౦	శు౧౨చి౩శు౧-౦	శనిచారః
౭౫జ్యే౪శ౫౩-౦	శు౮హ౨బు౧-౦	బ౫పశ్చాదుదయంబు౩	బ౪పూఫ౨గు౪౩-౫౦	శు౧౩చి౪శు౪౩-౦	శు౧౩ప్రాగు శ౪౯
౭౧౦మూ౧శ౪౫-౧౪	శు౯హ౩బు౫౨-౧౦	బ౬స్వా౧బు౩౮-౧౪	శుక్రచారః	బ౧స్వా౧శు౨౫-౦	బ౧౧ఉ౧శనిః ౧౧
	శు౧౧హ౪ బు౪౩-౧౪	బ౮స్వా౨బు౩౮ ౦	శు౧హ౩శు౧౬ ౧౦	బ౫స్వా౨శు౬-౦	రాకేతుచారౌనష్టః

అమృతాంజనము అనేకవేల యోగ్యతాపత్రములు పొందియున్నది

12	౨౭	౯	మం॥శుక్ల॥ప్రౌ౫౮-౧౦చి౫౦-౫౨వై౩౮-౫౫కిం౨౮-౨౪ది౧౦-౧౪అహః౨౯-౨౧ సం॥క్రాంయాగకాలః దౌహిత్రకమహాలయః శరన్నవరాత్రి ప్రారంభః భు౪-౨౬చ౨౮
13	౨౮	౧౦	బు॥ద్వి౫౮-౫౮స్వా౫౩-౨౨వ్య౦౩౬-౨౫బా౨౮-౩౪ది౫-౨౨చిత్త౨రవిః౨౨-౧౩ రా॥క్రాంఉత్తరశృంగోన్నత చంద్రోదయః ప్రీతిద్వితీయా సిద్ధయోగః భు౪-౩౬చ౨౯ [సఫర్
14	౨౯	౧౧	గు॥తృ౬౦-౦విశా౫౬-౨౬ప్రీ౩౪-౫౭తై౨౯-౨౯ది౭-౪౯ త్రిద్యుస్పృక్ స్తనవృద్ధిగౌరీవ్రతం భు౪-౪౬చ౧
15	౩౦	౧౨	శు॥తృ౧-౨౦అనూ౬౦-౦ఆయు౩౪-౨౮గ౧ ౨౦ది౭-౧౪జ్వాలాముఖియోగః భు౪-౫౭-చ౨
16	౧	౧౩	శ॥చ౪-౩౬అనూ౧-౧౩సౌ౩౪-౩౬భ౪ ౩౬వి౧౬-౩౦చిత్త౩తులాయాంరవిః౪౩-౨౧ ఉపాంగలలితావ్రతం విషువత్పుణ్యకాలః భు౫-౭-౩ [భు౦-౩చ౪
17	౨	౧౪	ఆ॥పం౮-౫౧జ్యే౬-౪౬శో౩౫-౭బా౮-౫౧త్యాజ్యాభావః అహః ౨౯-౧౦
18	౩	౧౫	సో॥ష౧౪-౨౮మూ౧౨-౫౮అతి౩౬-౪౮తై౧౪-౨౯ది౮-౩౩రా౧౦-౨౬ సప్తమితిథిః శుక్రా సరస్వతీపూజ మనవాళమహాముని తిరునక్షత్రం భు౦-౧౩చ౫ [తిథిః భు౦-౨౪చ౬
19	౪	౧౬	మం॥అ౧౯-౫పూషా౧౯-౨౯సుక౩౮-౧౪ వణ౧౯-౫ రా౧౨-౩౩ శూన్య
20	౫	౧౭	బు॥అ౨౪-౧౫ఉషా౨౫-౫౫ధృ౪౦-౨బ౨౪-౧౫గా౭-౫౧చిత్త౪ రవిః౪-౫ అహః ౨౯-౨ అష్టమితిధిః కాళికాష్టమి దుర్గాష్టమి భు౦-౩౪చ౭
21	౬	౧౮	గు॥న౨౮-౫౦శ్ర౩౧-౪౬శూ౪౨-౦కౌ౨౮-౫౦రా౧౩-౩౬వ్యప్రః ౫౪-౫౩ మహానవమి స్వారోచిషమన్వాదిః దుర్గాబలిః సువాసినీపూజా భు౦-౪౫చ౮
22	౭	౧౯	శు॥ద౩౧-౮ధని౩౬-౫౦గం౪౨-౯తై౦-౨రా౭-౨నిర్గ ౮-౪౭అహః ౨౮-౫౮ విజయదశమి రాజ్ఞాంపట్టాభిషేకః శమీపూజ సో.పదం పూదత్తాళ్వారుతిరునక్షత్రం ద్విదళవ్రతారంభః భు౦ ౫౫చ౯
23	౮	౨౦	శ॥ఏ౩౩ ౫౮శ౪౦-౫౧వృ౪౦-౨౦వ౨-౩౧శే౦-౧౮స్వా౧౪౨౪-౨౪రా౨౮-౩౯ సర్వేషామేకాదశి భు౧-౬
24	౯	౨౧	ఆ॥ద్వా౩౬-౪౬పూభా౪౩-౩౮ధ్రు౩౮-౩౦బ౪-౫౨శేషః౧-౪౬పద్మనాభద్వాదశీ ద్వాదశిభు౧ ౧౬చ౧౧
25	౧౦	౨౨	సో॥త్ర౩౭-౪ఉభా౪౫-౧౩వ్యా౩౫-౮కౌ౬-౪౭ది౮-౧౬వృశ్చికాయనగతోరవిః ౨౫-౫౧భు౧-౨౭చ౧౨
26	౧౧	౨౩	మం॥చతు౩౫-౪౬శ౪౫-౨౬హ౩౧-౨౧౫ ౪౫ది౧౫-౧౯స్వా౨రవిః౪౪-౨౦శివే భు౧-౩౯౧౩ [భు౧-౪౮
27	౧౨	౨౪	బు॥○పౌ౩౩-౨౫అశ్వ౪౪-౩౪వజ్రం౨౬-౩భ౪-౩౬-రా౬-౫ అహః౨౮-౪౮ అన్వాధానం కౌముదీపూజా
28	౧౩	౨౫	గు॥కృష్ణ॥ప్ర౩౦-౫భర౪౨-౪౫సిద్ధి౨౧-౨౦బా౧ ౪౫ది౭-౫౧కేవ్రాం యాగకాలః భు౧ ౫౮చ౧౫
29	౧౪	౨౬	శు॥ద్వి౨౫-౪౮కృ౩౯-౫౯వ్య౧౫-౨౦౯౨౫-౪౮ది౧౧-౨౧ద్వితీయాతిథిః భు౨-౯ [యమమావ్రతం భు౨-౧౯
30	౧౫	౨౭	శ॥తృ౨౦-౫౨రో౩౬-౩౮పరి౭-౫౮భ౨౦-౫౨ది౧౬-౪౭రా౨౧-౪స్వా౩రవిః౨౩ ౫౪ తిథిద్వయం చంద్రోద
31	౧౬	౨౮	ఆ॥౧౫-౨౭మృ౩౨-౫౪శి౦-౪౭శివ౫౨-౨౮బా౧౫-౨౭రా౨౩-౪ పంచమీతిథిః భు౨-౩౦చ౧౮
1	౧౭	౨౯	సో॥ష౯-౨౯ఆర్ద్ర౨౮-౨౧సి౪౫-౧౧తై౯-౨౯రా౨౭-౪౩ భు౨-౪౦చ౧౯ [౨౮ అవమా భు౨ ౫౧చ౨౦
2	౧౮	౩౦	మం॥స౩-౩౦పున౫౪-౨పు౨౪-౨౨సా౩౭-౨౨వ౩-౩౦శేషః౦ ౫౮రా౧౪-౨౬స్వా౪౨౩-౨వైప్రః౫౨-
3	౧౯	౧	బు॥అ౫౧-౫౧పుష్య౨౦-౨౩శుభం౨౯-౩౬బా౨౪-౪౨రా౨౧-౫౩ నిర్గః ౮ ౪౨ సత్యపరాక్రమతీర్థానాంపు
4	౨౦	౨	గు॥న౪౬-౫౧ఆశ్రే౧౬-౪౫శు౨౨-౨౨తై౧౯-౨౧రా౧౬ ౩౬అహః౨౮-౩౨భు౩-౧౨చ౨౨ [భు౩-౧చ౨౧
5	౨౧	౩	శు॥ద౪౨-౯మఘ౧౩-౩౧బ్ర౧౫-౨౧వణ౧౪-౩౧౮౪-౧౩విశా౧రవిః౪౧-౫౦భు౩-౨౨చ౨౩
6	౨౨	౪	శ॥ఏ౩౮-౯పూఫ౧౧-౮ఐం౮-౪౭బ౧౦-౯ది౨౮-౮కేవే సర్వేషామేకాదశి భు౩-౩౩చ౨౪
7	౨౩	౫	ఆ॥ద్వా౩౫-౪ఉఫ౯-౩౩వై౩-౩౦వ్య౦౫౫-౦కౌ౭-౫౭రా౧-౫౬క్రాం దగ్ధయోగః భు ౩-౪౩చ౨౫
8	౨౪	౬	సో॥త్ర౩౪-౭హ౯-౨ప్ర౫౪-౩౬౯౪-౪౫రా౨౦-౫౧నరకచతుర్దశిస్నానంచంద్రోదయకాలేకర్తవ్యం భు౩-౫౪
9	౨౫	౭	మం॥చతు౩౩-౨౮చి౯-౪౧ఆయు౫౧-౪౧భ౩-౪౮౨౪-౮విశా౨రవిః౨-౧౮స్వాత్యభ్యంగనస్నానం మాసశివరాత్రిః కృష్ణాంగారక చతుర్దశి యమతర్పణం భు౪-౪చ౨౭ [భు౪ ౧౫చ౨౮
10	౨౬	౮	బు॥ అమా౩౪-౪౧స్వా౧౧-౩౫సౌ౪౯-౫౮చతు౪-౫ది౨౬-౨౧అహః౨౮-౨౦రాక్రాం అన్వాధానం పిండపితృయజ్ఞః ధనలక్ష్మీపూజా మూర్జరాణాం సంవత్సరాదిః దీపావళిః ఆయుధపూజ కేదారేశ్వరవ్రతం

అక్టోబరు నెల ౩౧

నవంబరు నెల

	కే		
	శు ౯ వృశ్చికే బుధః		
	శు ౬ వృ శుక్రః బ ౧౨ క శనిః		గు-శ
కు		ర-బు శు-రా	

కుజచారః	బుధచారః	బ౧౦ విశా౪బు౮ ౧౦	శు౬విశా౪శు౨౦-౦	బ౧౪జ్యేష్ఠ౪శు౫-౦
శు౧మూ౨శు౩౨-౦	శు౧విశా౧బు౩౪-౦	బ౩౦విశా౩బు౮ ౫౦	శు౯అనూ౧శు౬-౫౦	శనిచారః
శు౫మూ౩శు౧౧-౦	శు౩విశా౨బు౫౩-౦	గురుచారః	శు౧౧అనూ౨శు౪౮-౨౦	బ౧౨ఉఫ౨శనిః౨౯-౦
శు౯మూ౪శు౫౦	శు౫విశా౩బు౪౨-౦	శు౬పూఫ౩గు౫౯-౧౦	శు౧౪అనూ౩శు౩౦-౧౦	రాహుకేతుచారా
శు౧౪పూషా౧శు౨౯-౦	శు౯విశాఖ౪బు౨౨-౦	శు౧౧పూఫ ౪-గు౩౯-౦	బ౨అనూ౪శు౧౨ ౫౦	బ౩స్వా౨రాహుః అశ్వ౪
బ౪పూషా౨శు౪౬-౦	శు౧౩అనూ౧బు౭-౦	శుక్రచారః	బ౪జ్యే౧శు౫౮-౨౦	కే ౪౦-౦
బ౯పూషా౩శు౪౫ ౦	బ౪బుధపశ్చాద్రంభః ౧౦-౦	శు౧విశా౨శు౪౬-౦	బ౮జ్యే౨శు౪౦-౧౦	
బ౧౪పూషా౪శు ౨-౦	బ౮పశ్చాదస్తంబు౫౪-౦	శు౩విశా౩శు౩౦-౧౦	బ౧౧జ్యేష్ఠ౩శు౨౨-౨౦	

అమృతాంజనము బంటి తలనొప్పికి వరప్రసాదము

11	౨౭	౯	గు॥ శుక్ల॥ ప్ర౩౬-౫౯ విశా౧౪-౪౫ శో౪౯-౩౦ కిం౧౫-౪౮ దివా౧౫-౨౮ అహః౨౭-౧౮ యోగకాలః కార్తికస్నాన ప్రారంభః బలిపాడ్యమి ఆకాశదీపారంభః భు౪-౨౫చ౯ [యమద్వితీయాభు౪-౩౬చ౩౦
12	౨౮	౧౦	శు॥ ద్వి౪౦-౧౯ అనూ౧౯-౫ అతి౪౯-౭ బా౮-౩౭ రా౬-౩ విశా౩౪ః౧౯-౩ ఉత్తరశృంగోన్నతచంద్రోదయః
13	౨౯	౧౧	శ॥ తృ౪౪-౪౩ జ్యే౨౪-౨౮ సు౪౧-౪౯ తై౧౨-౩౧ త్యాజ్యాభావః త్రిలోచన గౌరీవ్రతం భు౪-౪౬ శ్రీబలవల్ చ౧
14	౩౦	౧౨	ఆ॥ చ౪౯-౫౮ మూ౩౦-౨౩ ధృ౫౦-౨౦ వణి౧౫-౨౦ దివి౨౬-౧౭ వి౨౯-౪౭ అహః౨౮-౧౨ నాగచతుర్థి భు౪-౫౬-౬౨
15	౧	౧౩	సో॥ ప౫౪-౧౪ పూషా౩౬-౫౪ శూ౫౨-౧౪ బ౨౨-౬ శేష౧-౨౩ రా౩౦-౪౮ విశాఖవృశ్చికేరవిః౩౬-౧౫ హరిపదపుణ్యకాలః త్రేతాయుగాంతః భు౫-౮చ౩
16	౨	౧౪	మం॥ ష౬౦-౦ ఉషా౪౩-౧౯ గం౫౩-౧౦ కౌ౨౭-౭ శేషః ౩-౨౨ రా౨౬-౯ శుక్రాంత్రిద్యుస్పృక్ భుం-౪చ౪ (చ౫
17	౩	౧౫	బు॥ ష౦-౨౯ శ్ర౪౯-౭ వృ౫౪-౪ తై౦-౨౯ రా౩౧-౫౨ అహః౨౮-౬ భుం-౧౫
18	౪	౧౬	గు॥ స౪-౫౬ ధని౫౪-౧౫ ధృ౫౪-౪౩ వణి౪-౫౬ శేషః౪-౧౮ అనూ౧రవిః ౫౩-౫౪౪ వేభుం-౨౬చ౬ కోటిసోమవారవ్రతం సావిత్రికల్పః
19	౫	౧౭	శు॥ అ౮-౪౭ శత౫౮-౭ వ్యా౫౩-౫౫ బ౮-౪౭ ది౧౩-౪౨ రావే కృతయుగాదిః భుం-౩౬చ౭ గోష్టాష్టమి
20	౬	౧౮	శ॥ న౧౧-౨౭ పూభా౬౦-౦ హా౫౨-౪౦ కౌ౧౧-౨౬ ది౧౪-౪౫ అహః౨౮-౦ భుం-౪౮చ౮ దగ్ధసిద్ధయోగా
21	౭	౧౯	ఆ॥ ద౧౩-౫౩ పూభా౧-౯ వ౫౦-౧౫ గ౧౩-౫౩ ది౨౬-౧౧ భు౧-౦చ౯ (నాంపు భు౧-౦చ౧౦
22	౮	౨౦	సో॥ ఏ౧౩-౨౬ ఉభా౩-౪౪ సి౪౬-౪౧ భ౧౩-౨౬ రా౬-౩ అనూ౨రవిః౧౧-౯ సర్వేషాముత్థానైకాదశి వేదనిధి తీర్థా
23	౯	౨౧	మం॥ ద్వా౧౧-౫౪ రే౪-౧౯ వ్య౪౧-౩ బా౧౧-౫౪ రా౨౫-౪౪ అహః౨౭-౫౬ శవే చిలుకద్వాదశి స్వాయంభువ మన్వాదిః యోగీశ్వరద్వాదశి క్షీరాబ్ధిమహోత్సవః భు౧-౨౨చ౧౧ [చ౧౨
24	౧౦	౨౨	బు॥ త్ర౧౦-౪౦ అశ్వి౩-౩౭ వ౩౬-౨౫ తై౧౦-౪౦ ది౨౬-౫౧ ధనురాయనగతో రవిః౧౦-౫౦ క్రాం భు౧-౩౩
25	౧౧	౨౩	గు॥ చతు౬-౧౪ భ౨-౫ కృ౫౭-౪౭ ప౩౦-౫౦ వ౬-౧౪ రా౩-౬ అనూ౩రవిః౨౮-౧౨ అహః౨౭-౫౨ శవే అన్వాధానం వ్యాసపూజ ధాత్రీపూజ జ్వాలాతోరణః తిరుమంగయాళ్వారు తిరునక్షత్ర భు౧-౪౪చ౧౩
26	౧౨	౨౪	శు॥ ○ పౌ౨-౨ ఏ మృ౦౫౫-౧౨ రో౫౬-౯ శి౨౪-౪౧ బ౨-౨౯ ౪౪ యోగకాలః అవమా భు౧-౫౬చ౧౪
27	౧౩	౨౫	శ॥ కృష్ణద్వి౫౨-౫౮ మృ౫౨-౪౯ సిద్ధం౧౭-౨౦ తై౨౪-౫౧ దివి౯-౩౮ శవే భు౨-౭చ౧౫ చాతుర్మాస్యద్వితీయా
28	౧౪	౨౬	ఆ॥ తృ౪౫-౫౦ ఆర్ద్ర౪౮-౪౦ సా౯-౫౪ వణి౯-౭ ది౧౨-౨౨ అనూ౪రవిః౪౫-౦ విద్యానిధి తీర్థానాం పుణ్యదినం భు౨-౧౮చ౧౬ [చ౧౭
29	౧౫	౨౭	సో॥ చ౩౯-౫౩ పు౪౪-౨౩ శు౧-౨౩ శుభం౫౨-౯ బ౧౨-౫౯ ది౧౬-౩౧ పాతాభావః అహః౨౭-౫౦ భు౨-౨౯
30	౧౬	౨౮	మం॥ పం౩౪-౩ పుష్య౪౦ ౧౬ బ్రం౪౫-౩౯ కౌ౬-౫౮ దివి౩-౧ భు౨-౪౦చ౧౮ దగ్ధయోగః
1	౧౭	౨౯	బు॥ ష౨౮-౩౧ ఆశ్రే౩౬-౩౧ ఐం౩౮-౨౦ గ౦-౪౭ ది౧౦-౫౬ శవే భు౨-౫౨చ౧౯ (భు౩ ౩చ౨౦
2	౧౮	౧	గు॥ స౨౩-౨౬ మఖ౩౩-౧౪ వై౩౧-౫ బ౨౩-౨౬ ది౪-౫౨ రా౨౪-౫౨ జ్యేష్ఠ౧ రః౧-౪౦ సప్తమితిథిః శవే
3	౧౯	౨	శు॥ అ౧౮-౫౯ పూఫ౩౦-౪౦ విష్కం౨౪-౨౮ కౌ౧౯-౫౯ రా౨౦-౧౮ అహః౨౭-౪౮ తిథిద్వయం కేవేభు౩-౧౬ చ-౨౧ ఇంద్రసావర్ణికమన్వాదిః [చ౨౨
4	౨౦	౩	శ॥ న౧౫-౨౧ ఉఫ౨౮-౪౬ ప్రీ౧౮-౪౦ గ౧౫-౨౧ రావి౨౧-౪౫ దశమితిథిః క్రాం-దగ్ధ ఉత్పాతయోగాః భు౩-౨౫
5	౨౧	౪	ఆ॥ ద౧౨-౪౭ హస్త౨౮-౩ ఆయు౧౩-౩౧ భ౧౨-౪౭ రా౨౦-౨౪ జ్యే౨రవిః౧౮-౦ భు౩-౩౬చ౨౩
6	౨౨	౫	సో॥ ఏ౧౧-౪౭ చి౨౮-౨౩ సౌ౧౬ బా౧౧-౪౭ రా౧౫-౦ అహః౨౭-౪౪ సర్వేషామేకాదశి భు౩-౪౮చ౨౪
7	౨౩	౬	మం॥ ద్వా౧౨-౨౫ స్వా౩౦-౩ శో౬-౨౩ తై౧౨-౨౫ రా౧౭ ౦ రాత్రాంయమదీపం భు౩-౫౯చ౨౫ [చ౨౬
8	౨౪	౭	బు॥ త్ర౧౨-౨౦ విశా౩౨-౫౫ అతి౩ ౪౯ వణి౧౨-౨౦ రా౧౫-౫౩ జ్యే౩రవిః౩౪-౪౯ మాసశివరాత్రిః భు౪-౧౦
9	౨౫	౮	గు॥ చతు౧౪-౨౮ అనూ౩౬-౫౯ సుక౨-౪౧ శ౧౪-౨౮ రా౨౪-౨౮ అమాతిథిః పద్మనాభ తీర్థానాం పుణ్యదినం భు౪-౨౧చ౨౭ (ధానం పిండపితృయజ్ఞః భు౪-౩౨చ౨౮
10	౨౬	౯	శు॥ ● అమా౧౮-౩ జ్యే౪౨-౪ ధృ౨-౨౮ నా౧౮-౩ త్యాజ్యాభావః అహః౨౭-౪౦ శూన్యతిథిః క్రాం అన్వా

నవంబరు నెల — వృశ్చిక — డిసెంబరు నెల — మార్గశిర ౩౦ — ధను

	కే		
	బ ౧౦ వృ బు		
	బ ౧౦ మక శు		
	శు ౭ మకరే శు		శ-గు
కు-కు	౪	బు-రా	

కుజచారః	బ౧౦ క్ర౨కు౫౦-౦	బ౬ విశా౩బు౪౩-౫౦	కు౪ మూ౨శు-౩౩-౦	బ౫ పూషా౪శు౫౪-౦
కు౩ ఉషా౧కు౩౮-౦	బ౩౦ క్ర౩కు౧౬-౦	బ౧౦ విశా౪బు౫౬-౦	కు౬ మూ౩శు౧౬-౦	బ౮ ఉషా౧శు౩౮-౨౦
కు౭ ఉషా౨కు౬-౦	బుధచారః	బ౧౩ అనూ౧బు౩౬	కు౮ మూ౪శు౧౬-౦	బ౧౦ ఉషా౨శు౨౨-౩౦
కు౧౧ ఉషా౩కు౩౨-౨౦	కు౪ విశా౨బుఓక్రీ౩౮-౨౪	గురు, శుక్రచారౌ	కు౧౧ పూషా౧శు౪౨-౨౦	బ౧౪ ఉషా౩శు౧౧-౦
కు౧౫ ఉషా౪కు౮-౦	కు౯ ప్రాగుదయంబు౫-౦	బ౭ ఉఫ౧గు౧౫-౫౦	కు౧౪ పూషా౨శు౨౫-౨౦	శనిరాహుకేతుచారాః నష్టః
బ౬ క్ర౧కు౨౪-౦	కు౧౨ బుధవక్రత్యాగః ౩౪	కు౧మూ౧శు౫-౦	బ౩ పూషా౩శు౧౦-౨౦	

అమృతాంజనము తలనొప్పుల మాన్పును, వాయువుపోట్లు బాపును, పార్శ్వపునొప్పుల బాఱదోలును.

అమృతాంజనము బాముల కన్నిటికి రామబాణము

డిసెంబరు నెల — 1921 జనవరి నెల — ౧౩౩౯

11	౨౭	౧౦	శ॥ శుక్ల॥ప్ర౨౨-౨౭మూల౭-౫౫శూ౨-౩౦బ౨౨-౨౭రా౧౫-౫౪జ్యేష్ఠరవిః౫౦-౪౦యోగః భు౪-౪౪చ౯
12	౨౮	౧౧	ఆ॥ ద్వి౭-౪౧పూషా౫౪-౨౧గం౩-౭కౌ౨౭-౪౧దివ౪-౯పాతాభావః ఉత్తరశృంగోన్నత చంద్రోదయః
13	౨౯	౧౨	సో॥ తృ౩౨-౬ఉషా౬౦-౦వృ౪-౪౫గ౩౨-౬ది౧౬-౩౪అహః౨౭-౩౭భు౫-౬రబ్బీలసానిచ౧[భు౪-౫౫చ౩౦
14	౩౦	౧౩	మం॥ చ౩౭-౨౭ఉషా౧-౦ధ్రు౬-౩౭వణి౫-౨౫ది౧౨-౭ వరచతుర్థిభు౫-౧౭ చ౨
15	౧	౧౪	బు॥ పం౪౩-౯శ్ర౭-౪౧వ్యా౭-౪౦బ౧౦-౧౭మూ౧ ధనుష్షీరవిః౫-౫౫ది౧౭-౩౦ సంక్రాం షడశీతిపుణ్యకాలః ధనుర్మాసారంభః భు౫-౨౭చ౩ [భు౦-౧౦చ౪
16	౨	౧౫	గు॥ షష్ఠ౬-౩౯ధని౨-౩౩హ౭-౨౫కౌ౧౪-౪౪ రా౪-౧౯ అహః౨౭-౩౬ స్కందషష్ఠి శీతఘ్నదానాని
17	౩	౧౬	శు॥ సప్త-౧౦శత౧౭-౫వ౭-౪౧గర౧౭-౪౫రా౬-౩౧రావే మిత్రసప్తమి భు౦-౨౧చ౫
18	౪	౧౭	శ॥ అష్ట౧-౭పూభా౨౦-౫౭సి౬-౩౮ధ౨౦-౯రా౧౭-౨మూ౨రవిః౨౧-౩౬భు౦-౩౨చ౬
19	౫	౧౮	ఆ॥ నవ౧-౨౧ఉభా౨౨-౩౪వ్య౩-౪౭బా౨౧-౧౪రా౨౫-౨౩అహః౨౭-౩౪ప్రళయకల్పః భు౦-౪౩చ౭
20	౬	౧౯	సో॥ దశ౯-౫౬రేవ౩-౨౧వరి౦-౩౬వణి౫౬-౧౦తై౨౦-౯ త్యాజ్యాభావః శివే భు౦-౫౫చ౭
21	౭	౨౦	మం॥ ఏక౭-౫అశ్వ౨౩-౧౭శి౫౧-౩౬వ౧౭-౩౧ది౧౩-౧౭రా౯-౫మూ౩రవిః౩౭-౭ కేంద్రాం వైకుంఠయేకాదశి శ్రీరంగక్షేత్రే ద్వారదర్శనం భు౧-౬౯
22	౮	౨౧	బు॥ ద్వాద౪-౧భ౨౧-౩౨సిద్ధ౫-౫౭బ౧౫-౩౩రా౨-౫౫అహః౨౭-౩౦ మత్స్యద్వాదశి వైకుంఠద్వాదశి భు౧-౧౭చ౧౦
23	౯	౨౨	గు॥ త్రయ౯-౪౪కృ౯-౧౫సా౩౭-౯కౌ౧-౫౩ మకరాయనగతో రవిః ౩౫-౫౦రా౯-౪౨ హనుమద్వ్రతం తొండరడిప్పొడియాళ్వారుతిరు భు౧-౨౬చ౧౧
24	౧౦	౨౩	శు॥ చతు౩౪-౫౩రో౧౬-౧౯శు౩౧-౫౦గ౭-౯శేషః౧-౦రా౧-౫౪ మకర రవిః౫౨-౩౭ పాషాణగౌరీవ్రతం భు౧-౪౦చ౧౨
25	౧౧	౨౪	శ॥ ○ పౌర్ణ-౧౭మృ౧౨-౩౭శు౨౪-౨౨భ౧-౩౧రా౪-౪౬ పాతాభావః అన్వాధానం దత్తాత్రేయజయంతి భు౧-౫౧చ౧౩
26	౧౨	౨౫	ఆ॥ కృష్ణ॥ప్ర౨౩-౯ఆర్ద్ర౭-౩౯బ౬-౩౫కౌ౨౩-౯రా౭-౩౨అహః౨౭-౨౭ యోగకాలః భు౨-౨చ౧౪
27	౧౩	౨౬	సో॥ ద్వి౧౭-౩౨పున౪-౩౯ఐం౭-౨౦గర౧౭-౩౨వి౨౩-౧౩ తిథిద్వయం రవే భు౨-౧౩చ౧౫
28	౧౪	౨౭	మం॥ తృ౧౧-౫౦పుష్య౦-౨౧ఆశ్లే౬-౨వై౦-౫౨విష్క౦౫౨-౧౧భ౧౧-౫౦రా౨-౪౪ పూషా౧రవిః౭-౪ చతుర్థీతిథిః పరశురామజయంతి శివే సిద్ధయోగం భు౨-౨౫చ౧౬
29	౧౫	౨౮	బు॥ చ౬-౨౦మఘ౫౨-౫౭ప్రీతి౪-౧౧బా౬-౨౦ది౨౪-౪౦అహః౨౭-౩౦భు౨-౩౬చ౧౭
30	౧౬	౨౯	గు॥ పం౧-౭పుబ్బ౫౫-౨౭పూఫ౫౦-౧౧ఆయు౩౭-౩౭తై౧-౭వి౧౨-౨కేవే అవమా భు౨-౪౭చ౧౭
31	౧౭	౩౦	శు॥ సప్త-౯ఉఫ౪౭-౧౪సౌ౩౩-౧భ౨౫-౯ది౭-౩౬పూషా౨రవిః౨౩-౨౦శక్రాం భు౨-౫౭చ౯
1	౧౮	౧	శ॥ అష్ట౦-౫౨హ౪౭-౧౩శో౨౭-౩౦ బా౨౨-౬ ది౭-౫౩ అహః౨౭-౩౪ కాలభైరవాష్టమి త్రిస్పృష్టః [భు౩-౧౦చ౨౦
2	౧౯	౨	ఆ॥ నవ౯-౩౧చిత౭-౧౭అతి౨౩-౫తై౨౦-౧౨వి౭-౧౪భు౩-౨౧చ౨౧
3	౨౦	౩	సో॥ దశ౯-౨౩స్వాతి౭-౨౫సు౯-౫౦వణి౯-౨౭ది౧-౩౩పూషా౩రవిః౩౭-౪౪ రాక్రాం భు౩-౩౨చ౨౨
4	౨౧	౪	మం॥ ఏక౦-౦విశా౫౧-౯ధృ౬-౫౦బవ౯-౪౬ది౩-౩అహః౨౭-౩౬శివే సర్వేషామేకాదశి భు౩-౪౩చ౨౩
5	౨౨	౫	బు॥ ద్వా౫౩-౪అనూ౫౪-౫౭శూ౧౫-౨౦ కౌ౨౧-౩౩ ది౧-౪౭ అమృతసిద్ధియోగ రఘునాథతీర్థానాం
6	౨౩	౬	గు॥ త్ర౫౫-౪౯జ్యేష్ఠ౬౦-౦గం౧౪-౩౭గ౩-౨౭ది౧౦-౨౭పూషా౪రవిః౫౪-౬భు౪-౬చ౨౫
7	౨౪	౭	శు॥ చతు౬౦-౦జ్యేష్ఠ౦-౪వృ౧౪-౪౬భ౨౭-౫౪త్యాజ్యాభావః అహః౨౭-౪౨ మాసశివరాత్రిః త్రిద్యుస్పృక్ భు౪-౧౭చ౨౬
8	౨౫	౮	శ॥ చతు౧-౪౧మూల౫-౫౩ధృ౧౫-౬శ౧-౪౧ది౧-౩౦రా౪-౪౪అన్వాధానం పిండపితృయజ్ఞః భు౪-౨౭చ౨౭
9	౨౬	౯	ఆ॥ ● అమా౭-౩పూషా౧౨-౧౭వ్యా౧౬-౨౪నా౭-౩రా౬-౪౨అహః౨౭-౪౪ రక్రాం యోగకాలః షడశీతిముఖః పద్మకయోగః భు౪-౪౦చ౨౮

	కే		
	బ ౩ శుం భేకుజః		
	బ౧ ధ ౧ బుధః		
శు శ	బ౭ శుం శుక్రః		గు
ర	బు	రా	శ

కుజ, బుధచారౌ	శు౧అనూ౨బు౧౬-౦	బ౧మూ౧బు౪౦-౫౦	శుక్ర, శనిచారౌ	బ౭ధని౩శు౩౪-౦
కు౪శ్రవణశు౩౩-౧౦	శు౩అనూ౩బు౫౬-౦	బ౩మూ౨బు౪౬-౨౦	శు౧ఉషా౪శు౫౫-౦	బ౧౦ధని౪శు౨౫-౨౦
కు౭ధ౧శు౫౪-౦	శు౬అనూ౪బు౩౬-౨౦	బ౫మూ౩బు౩౧-౫౦	శు౪శ్ర౧శు౧౪-౦	బ౧౩శత౧శు౬-౨౦
కు౧౩ధని౨శు౧౫-౦	శు౭జ్యే౧బు౫౪-౧౦	బ౭మూ౪బు౨౨-౦	శు౭శ్ర౨శు౨౭-౦	బ౩౦శత౨శు౭-౦
బ౨ధని౩శు౩౫-౨౦	శు౧౦జ్యే౨బు౨౬-౧౦	బ౧౦పూషా౧బు౧౬-౦	శు౧౦శ్ర౩శు౯-౨౦	బ౧౨శనివక్రారంభః౫౧
బ౭ధని౪శు౫౬-౦	శు౧౨జ్యే౩బు౧౩-౦	బ౧౨పూషా౨బు౧౦-౨౦	శు౧౩శ్ర౪శు౬-౫౦	రాహుకేతుచారౌ
బ౧౨శత౧శు౧౭-౨౦	ప్రాగస్తం బు౪౬-౦	బ౧౪పూషా౩బు౪-౦	శు౧౫ధ౧శు౫౪-౦	బనిస్వా౧రా } ౯-౨౦
బ౩౦శత౨శు౩౭-౨౦	శు౧౪జ్యే౪బు౩౬-౦	గురుచారః నాస్తి	బ౩ధని౨శు౪౨-౨౦	అశ్వి౩ కేతుః

అమృతాంజనము వాతనొప్పులకు వజ్రాయుధమువంటిది

రౌద్రినామసం॥ పుష్యమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౨ కల్యాది ౫౦౨౧ హూణ 1921

10	౨౭	౧౦	సో॥ శుక్ల॥ప్ర౧౨-౨౬ఉషా౧౮-౨౬హా౧౮-౪౬బ౧౨-౨౬ రా౨-౬ ఉషా౧రవిః౯-౩౫ అహః౨౭-౪౪ గ్రక్రాం ఉత్తరశృంగోన్నత చంద్రోదయః భు౪-౫౧చ౨౯
11	౨౮	౧౧	మం॥ ద్వి౧౭-౪౨శ్ర౨౫-౧౦వజ్రం౧౯-౧౭కా౧౭-౪౨రా౮-౨౦శూన్యతిథిః భు౫-౨చ౧జమాదిలవల్
12	౨౯	౧౨	బు॥ తృ౨౨-౧౬ధ౩౦-౪౬సి౧౯-౨౫గ౨౨-౧౬రా౨౨-౨౬తృతీయ్యాతిథిః దగ్ధయోగః భు౫-౧౩చ౨
13	౧	౧౩	గు॥ చ౨౫-౫౬శత౩౫-౩౪వ్య౯-౫౬భ౨౫-౫౬రా౨౪-౪౪అహః౨౭-౪౬ఉషా౨మకరేరవిః౨౫-౭ ఉత్తరాయణ పుణ్యకాలః కూశ్మాండదానాని భు౫-౨౨చ౩
14	౨	౧౪	శు॥ పం౨౮-౯ పూభా ౩౯-౧౨ వ౧౮-౫౮ భా ౨౮-౯ త్యాజ్యాభావః భు౦-౬చ౪
15	౩	౧౫	శ॥ ష౯-౫౬ఉభా౪౧-౪౮ప౧౭-౨౭తై౯-౫౬ది౪-౪౧భు౦-౧౬చ౫
16	౪	౧౬	ఆ॥ స౯-౪౦రే౪౨-౪౮శివం౧౪-౧౬వ౯-౪౦ది౧౨-౧౭అహః౨౭-౫౦ ఉషా౩రవిః౪౦-౪౩భానుసప్తమీ భు౦-౨౬చ౬ [చ౭
17	౫	౧౭	సో॥అ౮-౨౪అశ్వ౪౨-౪౪శి౧౦-౩౦బ౨౮-౨౪రా౪-౫౨కేక్రాం భు౦-౩౭
18	౬	౧౮	మం॥న౨౬-౪భ౪౧-౪౧సా౫-౫౩కౌ౨౬-౪ది౬-౯పాతాభావభు౦-౪౮ చ౮ [మీతిథిః భు౦-౫౭చ౯
19	౭	౧౯	బు॥ ద౨౨-౩౫కృ౩౯-౩౩శు౦-౨౬శు౫౬-౪౯గ౨౨-౩౫ది౧౦-౩౭అహః౨౭-౫౧ఉషా౪రవిః౫౬-౩౪దశ
20	౮	౨౦	గు॥ ఏ౧౮-౧౪రో౩౬-౩౫బ్రం౪౮-౯భ౧౮-౧౪ది౧౭-౩౬రా౨౧-౫౨తిథిద్వయం సర్వేషామేకాదశి రైవతమన్వాదిః భు౧-౮చ౧౦ [త్తమ తీర్థానాం పుణ్యదినం కూర్మద్వాదశి భు౧-౧౮చ౧౧
21	౯	౨౧	శు॥ ద్వా౧౩-౧౪మృ౩౩-౫౬ఐం౪౦-౨౦బా౧౩-౧౪రా౨౪-౪౯కుంభాయన గతోరవిః౫౫-౨౮ వే రఘూ
22	౧౦	౨౨	శ॥ త్ర౮-౮ ఆర్ద్ర౨౯-౧౦వై౩౨-౩తై౮-౮రా౨౯-౧౧త్యా-ప్ర౩-౪౪భు౧-౨౮చ౧౨
23	౧౧	౨౩	ఆ॥ చతు౧-౫౮ ○ ఏవ్యం౫౫ ౯పున౨౫-౦ విష్క౨౪-౧౦వ౧-౫౮ఫ౨౭-౩౮శేషః౦-౪౯రా౧౭-౪౧ అన్వాధానం అవమః శ్రవణ౧రవిః౧౨-౨౩భు౧-౩౮చ౧౩
24	౧౨	౨౪	సో॥ కృ॥ప్ర౫౦-౫౦పుష్య౨౦-౫౧ప్రీ౧౫-౫౪బా౨౪-౩ రా౨౨-౪౮యాగకాలః భు౧-౪౯చ౧౪
25	౧౩	౨౫	మం॥ ద్వి౪౪-౫౧ఆశ్లే౧౬-౫౩ఆయు౮-౩౨తై౧౭-౪౬రా౨౨-౪౬మృత్యుయోగః భు౧-౫౯చ౧౫
26	౧౪	౨౬	బు॥ తృ౩౯-౪౩మ౧౩-౨౨సౌ౧-౧౦శో౫౨-౫౪వ౧౨-౪౨ రా౧౭-౭అహః౨౮-౦శ్ర౨రవిః౨౮-౨౬ర వే - దగ్ధయోగః భు౨-౧౦చ౧౬
27	౧౫	౨౭	గు॥ చ౩౫-౨౫పూఫ౧౦-౯అతి౪౨-౨౪బ౭-౩౪రా౪-౨౨కే-వే భు౨-౨౧చ౧౭
28	౧౬	౨౮	శు॥ పం౩౨-౨ఉఫ౮-౧౧సు౪౨-౮కౌ౩-౧౩ది౨౭-౨౭క్రాం కూరత్తాళ్వార్ తిరు భు౨-౩౦చ౧౮
29	౧౭	౨౯	శ॥ ష౯-౩౯హ౭-౩ధృ౩౭-౧౮గ౦-౫౧రా౦-౪౧శ్ర౩రవిః౪౪-౪౮మృత్యుయోగః సత్యకామతీర్థానాం పుణ్యదినం భు౨-౪౧చ౧౯
30	౧౮	౩౦	ఆ॥ స౨౮-౨౨చి౨౬శూ౩౩-౨౨బ౨౮-౨౨ది౨౭-౧౦భానుసప్తమీ కు-వే భు౨-౫౧చ౨౦
31	౧౯	౧	సో॥ అ౨౮-౩౨స్వా౨౫౦౩౦-౪కౌ౨౮-౩౨ది౨౪-౫౪తిప్రోష్టకాః భు౩-౧చ౨౧
1	౨౦	౨	మం॥ న౨౯-౫౦వి౧౦-౨౦వృ౨౮-౪౧గ౨౯-౫౦ది౨౦ ౩౪భు౩-౧౨చ౨౨ [భు౩-౨౨చ౨౩
2	౨౧	౩	బు॥ ద౩౬ ౨౭అనూ౧౩-౫౭ధృ౨౭-౪౦శ౧-౯ రా౦-౪౩అహః౨౮-౧౮శ్రవణ ౪రవిః౧-౨౩ అమృతయోగః
3	౨౨	౪	గు॥ ఏ౩౬-౯జ్యే౧౮-౩౨వ్యా౨౮-౪౪బ౪-౧౮అహః౨౮-౧౮త్యాజ్యాభావఃసర్వేషామేకాదశిభు౩-౩౩చ౨౪
4	౨౩	౫	శు॥ ద్వా౪౦-౪౧మూ౨౩-౪౭హ౨౮-౧౬కౌ౮-౨౭ది౯-౨౬రా౨౧-౩౯భు౩-౪౩చ౨౫
5	౨౪	౬	శ॥ త్ర౪౫-౫౭పూషా౨౯-౧౭వజ్రం౨౮-౦౫౪౧౩-౧౮రా౨౩-౩౦అహః౨౮-౨౪ధనిష్ఠ ౧రవిః ౧౮-౧౫శని త్రయోదశి భు౩-౫౪చ౨౬ [భు౪-౩చ౨౭
6	౨౫	౭	ఆ॥ చతు౫౧-౨౪ఉషా౩౬-౫౮సి౯-౪౮భ౧౯-౨౦రా౨౦-౩౦మాసశివరాత్రిఃవిద్యాధీశతీర్థానాంపుణ్యదినం
7	౨౬	౮	సో॥ అమా ● ౫౬-౪౬శ్ర౪౩-౪౪వ్య౩౧-౬చ౨౪-౭౫ రావి ౨౬-౧౪ అన్వాధానం పిండపితృయజ్ఞః అమా సోమవారవ్రతం కేచిన్మతే మహోదయః భు౪-౧౬చ౨౮ పద్మకయోగః

	కే		
శు-శ	బ౧౨మీ కుజః బ౭శుం బుధః		
ర-బు	బ౪ మీ శుక్రః		గు
		రా	శ

కుజచారః	బుధచారః	శు౧౩శ్రవణ౩బు౧౩-౦	బ౧౨శత౧బు౧౫ ౫౦	శు౧౧పూభా౨శు౫౩-౦
శు౩శత౩కు౫౭-౦	శు౧ఉషా౧బు౪౯-౨౦	శు౧౪పశ్చాదుదయ బు౪౨-౦	బ౧౪శత౨బు౫౦-౨౦	శు౧౪పూభా౩శు౫౯-౦
శు౯శత౪కు౧౭-౦	శు౩ఉషా౨బు౪౪-౨౦	బ౧శ్ర౪బు౭-౦	గురు, శు ఽచారా	బ౪పూభా౪శు౧-౦
శు౧౩పూభా౧కు౩౭-౦	శు౫ఉషా౩బు౩౭-౨౦	బ౩ధని౧బు౨౫-౨౦	శు౩గురువక్రారంభః౨-౦	బ౭ఉభా౧శు౩-౨౦
బ౩పూభా౨కు౫౭-౨౦	శు౭ఉషా౪బు౩౧-౫౦	బ౫ధని౨బు౨౮-౦	శు౨శత౩శు౫౮-౨౦	బ౧౦ఉభా౨శు ౽-౦
బ౮పూభా౩కు౧౮-౫౦	శు౯శ్రవణ౧బు౨౫-౦	బ౭ధని౩బు౩౧-౨౦	శు౫శత౪శు౧-౨౦	బ౧౩ఉభా౩శు౨౫-౦
బ౧౨పూభా౪కు౩౭-౨౦	శు౧౧శ్రవ౨బు౧౯-౨౦	బ౯ధని౪బు౪౪-౫౦	శు౮పూభా౧శు౫౭-౦	శనిరాహుచారా నష్టః

అమృతాంజనము అన్నినొప్పులకు సిద్ధౌషధము

8	౨౭	౯	మం॥ శుక్ల॥ ప్ర౬౦-౦ధ౪౯-౧౯వ33-3కిం౨౮-౨3 త్యాజ్యాభావః అహః౨౮-3౨ధని౨౭విః3౫-౯ యోగ కాలః త్రిదినస్పృక్ మాఘస్నానారంభః ఉత్పాతయోగః భు౪-౨౪చ౯
9	౨౮	౧౦	బు॥ ప్ర౧-౧3శ౫౪-౨౮ప33-౨౦బ౧-౧3దివి౮-౫౦రా-వే ఉత్తరశృంగోన్నతచంద్రోదయః భు౪-3౪చ3౦
10	౨౯	౧౧	గు॥ ద్వి౪-3౨పూభా౫౮-౨3శి3౨-౪3కా౪-3౨దివి౧౧-౨౮భు౪-౪౫ జమాదీసాని చం౧ [చ౨
11	3౦	౧౨	శు॥ తృ౭-౯ఉభా౬౦-౦శి3౧-౨౪౫౭-౯దివి3-౨౮వరచతుర్థి కుందచతుర్థి కుక్రాం మరణయోగః భు౪-౫౫
12	3౧	౧3	శ॥ చ౮-౧౨ఉభా౧-౭సా౨౮-౫౪భ౮-౧౭రావి3-౬ మదనపంచమీ వసంతోత్సవః అహః౨౮-3౬ధని3 కుంభేరవిః౫౨-3౭కలియుగాంతః శుక్రాం శవే సోపపదం భు౫-౧౬చ3 [భు౦-౧చ౪
13	౧	౧౪	ఆ॥ పం౭-3౭రే౨-౧౭శు౨౫-౨౫బా౭-33 గా౭3-౫౦వైధృ౧౭-౨౨నిర్గః3౦-౨౨ హారిపద పుణ్యకాలః
14	౨	౧౫	సో॥ ష౬-౪౯అశ్వ౨-3౧శుభం౨౧-౨౨తై౬-౪౯దివి౬-౯ వైవస్వతమన్వాదిః కేక్రాం భు౦-౧౦చ౫
15	3	౧౬	మం॥ స౪-౬భ౧-3౭కృ౫౮-౨౧బ౧౫-౫౦వ౪-౬రా౨-౭అహః౨౮-౪౪ధనిరవిః౧౦-౪ రథసప్తమి భీష్మా ష్టమీ అభోజ్యార్కవ్రతం సూర్యచంద్రవ్రతం భు౦-౯౬ [దినం భు౦-౨౯చ౭
16	౪	౧౭	బు॥ అం-3౫ఏస్వం౫౫-౪౦రో౫౭-౯౨౯-౪౪బం-3౫బా౨౭-౫౦రా౯-౨౧ శ్రీమదానందతీర్థానాం పుణ్య
17	౫	౧౮	గు॥ ద౫౧-౨౮మృ౫౪-౧3వై3-౫వి౫౨-౫౬త్రై౨3-౪దివి౧౦-౨౮ మృత్యుయోగః భు౦-3౮చ౮
18	౬	౧౯	శు॥ ఏ౪౫-33ఆర్ద్ర౪౯-౫౪ప్రీ౪౮-౨౬వణ౧౮-3౧దివి౧౨ ౫౨ అహః౨౮-౫౨ శత౧ రవిః౨౭-౪౭ సర్వేషా మేకాదశీ భీష్మఏకాదశీ సిద్ధయోగః భు౦-౪౮చ౯ [కులశేఖరాళ్వార్ తిరు భు౦-౫౭చ౧౦
19	౭	౨౦	శ॥ ద్వా3౯-3౭పున౫-౪3ఆయుః౪౦-3౦ బ౧3-౬ దివి౧౭-౪౮ భీష్మద్వాదశీ తిలద్వాదశీ సోపపదం
20	౮	౨౧	ఆ॥ త్ర33-3౮పుష్య౪౧-౨౯సౌ3౨-౪౨కౌ౬-3౮దివి౪-౧౮ మీనాయనం తోరవిః౨౭-౫౮ వరాహకల్పాదిః భు౧-౬చ౧౧
21	౯	౨౨	సో॥ చ౨౭-౪౮ఆశ్లే3౭-౨౦శో౨౪-౫౮౫౦-౪3దివి౧౧-౧౬అహః౨౮-౫౨శత౨౭ః3౫-౫౫భు౧-౧౬చ౧౨
22	౧౦	౨3	మం॥ ○ పౌ౨౨-౨౨మ33-౫3అతి౧౭-3౧బ౨౨-౨౨దివి౫-3౬రావి౨3-౫౮ తిథిద్వయం అన్వాధానం వ్యాసపూర్ణిమ భు౧-౨౫చ౧3 [భు౧-3౪చ౧౪
23	౧౧	౨౪	బు॥ కృ॥ ప్ర౧౭-౨౬పూఫ౧3-౯సు౧౦-3౭కౌ౧౭-౨౬రావి౧౯-౧౦ యోగకాలః ద్వితీయాతిథిః కే-వే
24	౧౨	౨౫	గు॥ ద్వి౧3-౧౦ఉఫ౨౮-౨౭ధృ3-౫౬శూ౫3-౫౫౧3-౧౦రావి౧౯-౫౮ వ్యప్ర.౫౪-౫శక్రాంభు౧-౪౫చ౧౫
25	౧3	౨౬	శు॥ తృ౯-౪౪హ౨౬-౫౮౧౦౫౨-౪౭ భ౯-౪౪ రావి౧౭-౫౦ నిర్గః౮-3౭ శత3రవిః౪-౧౭కు-వే మరణయోగః భు౧-౫3చ౧౬
26	౧౪	౨౭	శ॥ చ౭-౨3చి౨౬-3౫వృ౪౮-౪౧బా౭-౨3రావి౧౧-౪౪ సిద్ధయోగః అహః౨౯-౦భు౨-3చ౧౭ [భు౨-౧౨చ౧౮
27	౧౫	౨౮	ఆ॥ పం౬-౧3స్వా౭-౨౪ధృ౪౫-3౪తై౬-౧3రావి౧౨-౪౮౮వే రాక్రాం
28	౧౬	౨౯	సో॥ ష౬-౧౨విశా౨౯-౨౭ వ్యా౪3-౨౯ వణ౬-౧౨ రావి౧౦-౫3 అహః ౨౯-౬శత౪౪రవిః౨3-3భు౨-౨౧చ౧౯
1	౧౭	3౦	మం॥ స౭-౪౧అనూ3౨-3౯హ౪౨-౧3బ౭-౪౧గా౧౮-3 [illegible]స్పోష్టకాం భు౨-3౧చ౨౦
2	౧౮	3౧	బు॥ అ౧౦-౧౪జ్యే3౭-3వజ్రం౪౧-౫౭కౌ౧౦-౧౪ త్యాజ్యాభావః భు౨-౪౦చ౨౧
3	౧౯	౧	గు॥ న౧౪-౦మూ౪౨-3౦సి౪3-౨౫౧౪-౦ రావి౮-౫౨ అహః౨౯-౧౪ పూభా౧రవిః౪౨-౧౦ దశమీతిథిః
4	౨౦	౨	శు॥ ద౧౮-33పూషా౪౮-౧౬వ్య౪౪-౬భ౧౮-33దివి౮-౪౮ శూన్యతిథిః భు౨-౫౯చ౨3 [భు౨-౪౯చ౨౨
5	౨౧	3	శ॥ ఏ౨3-౫౦ఉషా౫౫-౧౧వ౪౫-౪౨బా౨3-౫౦దివి౧౦-3౪ఏకాదశీతిథిః సర్వేషా౧౧శీ భు3-౯చ౨౪
6	౨౨	౪	ఆ॥ ద్వా౨౯-౧౦శ్ర౬౦-౦పరి౬-౨౮తై౨౯-౧౦దివి౬-౧౭ దగ్ధయోగః భు3-౧౮చ౨౫
7	౨3	౫	సో॥ త్ర3౪-౨౪శ్ర౧-౪౬శి౭-౪౫౧-౪౨దివి౧౨-౪౬పూభా౨రవిః౧-౪౫ మహాశివరాత్రిః భు3-౨౭చ౨౬
8	౨౪	౬	మం॥ చతు3౮-3౮ధని౭-౪౭శి౮-౧౧భ౬-౨౭దివి౨౭-౨౨ఉత్పాతయోగః కృష్ణాంగారకచతుర్దశీ భు3-3౬
9	౨౫	౭	బు॥ ● అమా౪౨-౮శత౧౨-౫౦సా౪౮-౨శ౧౦-౨౪రా౦-౨౮ అన్వాధానం పిండపితృయజ్ఞః ద్వాపరయుగాదిః భు3-౪౬చ౨౮

ఫిబ్రవరి నెల

మార్చి నెల

కు-శు	కే-౪		
బు-౪	బ3 మే పే కుక్రః		గు శ
		రా	

కుజచారః	బ౧3రే3కు౪౬-౦	బ౬శత౪వక్రీబు౫-౦	శు3 రే౧శు౫౧-౦	శనిచారః
కు౧ఉభా౧కు౫౭-౦	బుధచారః	బ౧౧శత3వక్రీబు౨-౦	శు౭రే౨శు౪౪ ౨౦	శు3 ఉఫ౧వక్రీశనిః3౯-౧౦
కు౫ఉభా౨కు౧౭-౦	కు౨శత3బు౨౫-౦	గురుచారః	శు౧౨రే3శు౪౦ ౨౦	రాహుకేతుచారా
కు౧౦ఉభా3కు3౭-౦	కు౫శత౪బు౨-౨౦	కు౧పూఫ౪వక్రీగు3౧-౫౦	శు౧౫రే౪శు౨౦-౫౦	బ౧౧చిత్ర రా } ౪౫-౨౦
కు౧౪ఉభా౪కు౫౭-౦	కు౧౦పూభా౧బు౨-౦	బ౧3పూఫ3వక్రీగు౫౨-౦	బ3అశ్వ౧శు౫౪-౦	అశ్వ౨ కేతుః }
బ౪రే౧కు౪౨-౦	కు౧౫బుధవక్ర౨౮-౦	శుక్రచారః	బ౭అశ్వ౨శు౨౮-౦	
బ౯రే౨కు౧౪-౦	బ౪పశ్చాదస్తంబు౮-౦	కు౧ఉభా౪శు3౮-౦	బ౧౧అశ్వ3శు33-౨౦	

అమృతాంజనము ఒంటి తలనొప్పికి వరప్రసాదము

రౌద్రినామసం॥ ఫాల్గుణమాస తిథివారాదయః శాలివాహనశకం ౧౮౪౨ కల్యాది ౫౦౨౧ హూణ 1921

10	౨౬	౮	గు॥ శుక్ల॥ప్రర౪-౨౫పూభా౧౭-౮శు౪౬-౫౮కిం౧౭-౧౭ రా౧౨-౪౬పూభా౩రవిః౨౧-౩౭ రక్రాం రా-వే
			యాగకాలః భు౩ ౫౫చ౨౯ [సమశ్ళంగం సత్యబోధతీర్థానాం పుణ్యదినం భు౪-౪చ౩౦
11	౨౭	౯	శు॥ ద్విర౫-౨౪ఉభా౨౦-౮శు౪౪-౫౧బా౧౪-౫౫రా౨౧-౨౭వై ప్రః౧౧-౫౩ నిర్గః౨౪-౨౯ చంద్రోదయః
12	౨౮	౧౦	శ॥ తృర౫ ౯రే౨౧-౫౫బ్రర౧-౪౯ తై౧౫-౧౩ త్యాజ్యాభావః శు-క్రాం-శే-వే భు౪-౧౪చజబు ౬౦౧
13	౧	౧౧	ఆ॥ చర౩-౪౦అశ్వ౨౨-౨౫ఐం౩౭.౪౪వ౧౪-౨౧రావి౧౬-౩౩అహః౨౯-౪౦ పూభార మీనేరవిః ౪౧-౫౦
			శాంతిచతుర్దశి షడశీతి పుణ్యకాలః మరణయోగః వ్యాసరాజతీర్థానాం పుణ్యదినం భు౪-౨౪చ౨
14	౨	౧౨	సో॥ పంర౦-౫౦భ౨౧-౪౬వై౩౨-౪౫బ౧౨-౧౨రా౨౧-౨౭భు౦-౨చ౩ [దినం భు౦-౧౦చ౪
15	౩	౧౩	మం॥ష౩౭-౭కృ౨౦-౫౦వి౨౬-౫౯కా౮-౫౯రా౨౮-౪౪ జ్వాలాముఖయోగః సత్యవ్రతతీర్థానాం పుణ్య
16	౪	౧౪	బు॥ స౩౨-౩౫రో౧౭-౩౪ప్రీ౨౦-౩౩క౪-౫౮శేషః౨-౨౪రావి౯-౬సిద్ధయోగః భు౦-౧౮చ౫[భు౦-౨౭చ౬
17	౫	౧౫	గు॥ అ౨౭-౨౩మృ౧౪-౯ఆ౧౪-౩౩భ౦-౧రావి౪-౧౭ఉభా౧వి౨-౨౭అహః౨౯-౪౯ మృత్యుయోగః
18	౬	౧౬	శు॥ న౨౧-౪౬ఆర్ద్ర౧౦-౩౮సౌ౬-౧౪శో౫౨ ౨౩కా౨౧ ౪౬తిథిద్వయం రాః౮-౪౭భు౦-౩౪చ౭
19	౭	౧౭	శ॥ ద౧౫-౪౭పున౬-౩౩అతి౫౦-౪౧౪ర౧౫-౪౭దివి౨౫-౧౦ఏకాదశితిథిః భు౦-౪౨చ౮
20	౮	౧౮	ఆ॥ ఏ౮-౯పుష్య౨-౨౪ఆశ్లే౫౫-౫౩ సుర౩-౩౩భ౮-౯రా౨-౧౮ అహః౨౯-౫౧ఉభా౨ రవిః౨౩-౪౧
			సర్వేషా మేకాదశి భు౦-౫౦చ౯ [ఆమలకపూజ కామదహనం భు౦-౫౮చ౧౦
21	౯	౧౯	సో॥ ద్వా౩-౫౩ఏమ్మ౦౫౪-౨౪ మ౫౪-౨౯పృ౩౫-౨౫ బా౩-౫౩ కా౨౭-౧౨దివి౨౬-౨౩ నృసింహద్వాదశి
22	౧౦	౨౦	మం॥చ౫౩-౧౭పూఫ౫౧-౧౫శూ౨౮-౫౦గ౨౫-౫౧దివి౧౩-౨౪ మేషాయనగతోరవిః ౨౬-౧౦వ్యప్రః౩-౩౪
			నిర్గః౧౬-౨౫-వే-కే-వే భు౧-౬చ౧౧
23	౧౧	౨౧	బు॥ ◯ పౌర్ణ-౦ఉఫర౮-౪౪గ౦౨౧-౪౩భ౨౧-౯దివి౮-౨౯అహః౩౦-౨ఉభా౩రవిః౪౫-౧౩ అన్వాధా
			నం బ్రహ్మసావర్ణి కమన్వాః హోళికోత్సవః భు౧-౧౪చ౧౨ వసంతోత్సవః
24	౧౨	౨౨	గు॥ కృ॥ప్రర౫-౩౧హ౪౭-౨వృ౧౫-౪౪బా౧౭-౧౦దివి౮ ౪-వే యాగకాలః భు౧ ౨౨చ౧౩
25	౧౩	౨౩	శు॥ ద్విర౩ ౧౩చిర౬-౨౪ధృ౧౦-౩తై౧౪-౬దివి౬-౪౯రాక్రాం చాతుర్మాస్యద్వితీయా భు౧-౩౦చ౧౪
26	౧౪	౨౪	శ॥ తృర౧-౫౮స్వా౪౬-౫౨వ్యా౧-౫౩హా౫౬-౧౫వ౧౯-౩౫దివి౦-౩౦బ్రహ్మకల్పః భు౧-౩౮చ౧౫
27	౧౫	౨౫	ఆ॥ చర౨-౦విశార౮-౩౮వ౫౮-౧౮బ౧౨-౦దివి౧౬ రావి౨౮-౫౭ ఉభా
			రరవిః౭-౧౩ త్యాజ్య౪-౧౧ఉత్పాతమరణయోగౌ భు౧-౪౬చ౧౬[౧౭
28	౧౬	౨౬	సో॥ పర౩-౮అనూ౫౧-౨౪సి౫౮-౨౮కా౧౨-౨౫శేషః౩-౫భు౧-౫౪చ
29	౧౭	౨౭	మం॥ షర౫-౫౫జ్యే౫౫-౪౫వ్య౫౮-౧౫గ౧౩-౩౨౬-౨౫భు౨-౨చ౧౮
30	౧౮	౨౮	బు॥ సర౯-౩౯మూ౬౦-౦వరి౫౮-౪౪భ౧౭-౪౬రావి౩౬-౪౬త్యాజ్య౪-౨౧
			అహః౩౦-౧౮రేవ౧రవిః౨౯-౩౪భు౨-౧౦చ౧౯
31	౧౯	౨౯	గు॥ అర౪-౭మూ౧-౧౪పరి౯-౪౩బా౨౧-౫౩శేషః౦-౫౨దివి౨౭-౩౭
			మరణయోగః త్రిస్పృష్టకాః భు౨-౧౮చ౨౦
1	౨౦	౩౦	శు॥ నర౯-౧౫పూషా౭ ౧౩శి౬౦-౦తై౨౬-౪౧దివి౨౯-౨౪భు౨-౨౬చ౨౧
2	౨౧	౩౧	శ॥ ద౬౦-౦ ఉషా౧౩-౪౬శి౧-౧౭ప౨౯-౩౮దివి౨౪-౫౧ అహః౩౦-౨౪రేవతి౨రవిః౫౨-౨౫ త్రిదినస్పృక్
			భు౨-౩౪చ౨౨
3	౨౨	౧	ఆ॥ దర-౪౦శ్ర౨౦-౧౫సి౨-౪౯భ౪-౪౦రావి౦-౫౧భు౨-౪౨చ౨౩
4	౨౩	౨	సో॥ ఏ౯-౩౯ధని౨౬-౨౭సాధ ౯బా౯-౩౯రావి౧౫-౩౫సర్వేషా మేకాదశి దగ్ధయోగః భు౨-౫౦చ౨౪
5	౨౪	౩	మం॥ ద్వా౧౩-౫౦శత౩౧-౫౦శుర-౫౪తై౧౩-౫౦ రావి౧౮-౩౧వైప్రః౬-౪౫నిర్గః౯-౧౩ మృత్యుయోగః
			భు౨-౫౮చ౨౫ [శివరాత్రిః భు౩-౬చ౨౬
6	౨౫	౪	బు॥ త్ర౧౭-౬పూభా౩౬-౧౮శుభ్రం౫-౧వ౧౭-౬త్యాజ్యాభావః అహః౩౦-౩౬రేవ౩రవిః౧౫-౪౨రావే మాస
7	౨౬	౫	గు॥ చతుర్ద-౧౫ఉభా౩౯-౩౭బ్ర౫-౨౮శ౧౯-౧౫ అమాతిథిః దివి౧-౩౭భు౩-౧౪చ౨౭ [చ౨౭
8	౨౭	౬	శు॥ ● అ౨౦-౧౧రేవ౧-౪౧ఐం౨-౩౦వై౫౭-౩౦నా౨౦-౧౦దివి౧౦-౩౯ప్రతిపత్తిథిః అన్వాధానం భు౩-౨౨
9	౨౮	౭	దుర్మతి సం॥ చైత్ర శ॥ శు॥ప్రర౯-౪౫అశ్వ౪౨-౨౫వి౫౭-౫౭బవ౯-౪౫రావి౧-౪౨యాగకాలః భు౩-౩౦

కు-ర	శు-కే		
బు			
	శు౭ మే పే.కుజః		
			గు-శ
		రా	

కుజచారః	బ౧౩భ౧కు౫౩-౨౦	బ౫శ౬౪బు౯-౨౦	గురుచారః	బ౫శుక్రవక్రారంభః౧౪-౦
కు౩రేవ౪కు౨౧-౦	బుధచారః	బ౯పూభా౧బు౩-౨౦	బ౧౦పూఫ౨వక్రీగు౨౫-౧	శనిచారః
కు౭అశ్వ౧కు౫౩-౦	కు౧౫శత౨బువక్ర౪౬-౧౦	బ౧౦పూభా౨బు౧౩-౨౦	శుక్రచారః	శనిరాహుకేతుచారాః నస్థః
కు౧౨అశ్వ౨కు౨౩-౦	కు౪ప్రాగుద కుంబు౫౮-౦	బ౧౨పూభా౩బు౨౯-౨౦	కు౧అశ్వ౪శు౫౬-౦	
బ౩అశ్వ౪కు౫౩-౫౦	కు౮బువక్రత్యాగః౩౦-౧౦	బ౧౪పూభా౪బు౩౩-౦	కు౭భ౧శు౩౫-౨౦	
బ౯అశ్వ౪కు౩౯-౦	కు౧౫శత౩బుబు౫౩-౦		బ౧౯౨శు౨౦-౦	

అమృతాంజనము అనేకవేల యోగ్యతాపత్రములు పొందియున్నది

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథివార నక్షత్రములను తెలియజేయు చక్రము

ముహూర్తము పేరు.	తిథులు.	వారములు.	నక్షత్రములు.	లగ్నములు.	విశేషవిధులు.
శంకుస్థాపనం	౩-౫-౭-౧౧-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే-అనూ-ఉఫ-పుష్య-శ్రవ-పున-ధ-శ-అశ్వ-స్వా	వృ కర్కా-కుం-మీ	చతుర్థశుద్ధిః
గృహప్రవేశం	౨-౩-౫-౭-౧౦-౧౩-౧౫	సో-బు గు-శు	అశ్వ-రో మృ-పున-పుష్య-ఉఫ-స్వాతి అనూ-శ్ర-ధ-శత	వృష-సింహ-వృశ్చి కుం మి-క-ధ-మీ	ద్వాదశ శుద్ధిః
నిషేకం	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ రో ఉఫ-హ-స్వా-అనూ-మూల ఉషా-శ్ర-శత-ఉభా	వృ-మి కర్కా-సిం తు-ధను-కుం-మీ	లగ్న శుద్ధి
గర్భాధానం	౨-౩-౫-౭ ౧౦	సో బు-గు-శు	రో-ఉఫ హ-స్వాతి-అనూ-ఉషా-శ్రవ శత-ఉభా-ధని-మృగ	వృ-మి-క-సిం తు ధను-కుంభ	లగ్న శుద్ధి-సప్తమమందు పాపగ్రహములు లేకుండుట పర్వవర్జముగా
పుంసవనం	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వ-రో-మృగ-పు-పుష్య-ఉఫ-హ-చి స్వా అనూ-మూల ఉషా శ్ర-ధ-శత ఉభా-రే	మ-ధ-కు-మీ	నవమశుద్ధి-మూడవమాసం
సీమంతం	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	ఆ-మం-గు	అశ్వ-రో-మృ పున-పుష్య-ఉఫ-హ చి స్వా-అనూ-మూ ఉషా-శ్ర ధ-శ-ఉభా-రే	మే-ధ-మీ	౬-౬ ౮-మాసముల- నవమ శుద్ధి.
జాతకర్మ	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	రో-ఉభా-ఉషా-స్వా-పున-శ్ర-ధని-శత అశ్వ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-క-ధను-మీన-కటక	అష్టమశుద్ధిః
నామకరణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ రో-ఉత్తరాత్రయం-స్వా-పున-శ్ర ధ-శ-హస్త-పుష్య-అనూ	వృ తు మి-కన్యా-ధను-మీన-కటక	అష్టమశుద్ధిః
డోలారోహణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో-మృ ఉత్తరాత్రయం-పున-హ-చి స్వాతి-వి-అనూ	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ	౧-౩-౫ మాసములు శుభం అష్టమశుద్ధిః
అన్నప్రాశనం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వ-రో. మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క తు-ధను-మీ	పురుషులకు-౬-౮-౧౦ మాసముల యందును స్త్రీలకు ౫-౭-౯-మాసములు, శుభం దశమశుద్ధి, లగ్నమందుపాప గ్రహములు లేకుండుట
కర్ణవేధః	౨-౩ ౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-మృ-పున-పుష్య హ-చి-స్వాతి-అనూ శ్ర-ధ-శ-రే-ఆర్ద్ర-ఉత్తరాత్రయం	వృ మి కర్కా-క-తు-ధ-మీ	౬-౮ మాసములయందు శుభం అష్టమశుద్ధిః
కేశఖండనం	౨-౩-౫ ౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ మృ-పున-పుష్య-హ-చి-స్వా శ్ర ధ శ-రేవతి	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ	ఉత్తరాయణం - పూర్వాహ్ణం
అక్షర స్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వ-పున-పుష్య-హస్త-చిత్త-అనూ శ్ర-ధ-రేవతి	మే-కర్కా-తు-మ	ఉత్తరాయణం, ౫-వ సంll అష్టమశుద్ధి, సూర్యుడు చర స్థిర రాసులయం దుండగా
విద్యారంభః	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వ-మృ ఆర్ద్రా-పున-పుష్య ఆశ్రే పూర్వత్రయం-హ-చి స్వా-అనూ మూల	మే-కర్కా-తు-మ	అనధ్యయనములను విడచిపెట్టవలెను. శత్రువిద్యాభ్యాసమునకు-ఆది-మంగళ వారములు - శుభం
ఉపనయనం	౨-౩-౫-౭-౧౦	బు-గు-శు	అశ్వ-రో-మృ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హ-చి-స్వా-శ్రవ-ధ-శత	పాప గ్రహములు కేంద్రమందు లేకుండ నుండు లగ్నము	అష్టమశుద్ధి - లగ్నమందు పాపగ్రహములు లేకుండుట - పూర్వాహ్ణము

అమృతాంజనము సకలనొప్పులకు సంజీవివంటి దివ్యామృతము

ముహూర్తము పేరు.	తిథులు	వారములు.	నక్షత్రములు.	లగ్నములు.	విశేషవిధులు.
వివాహం	౨-౩-౫-౭-౧౦ ౧౩	బు-గు-శు	రో-మృ-మ-స్వా-హ-అనూ-శ్ర-రే-ఉత్తరాత్రయం-మూల	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ-మే	సప్తమ శుద్ధిః
కంచుక ధారణం	౨-౩-౫-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వ-పున-పుష్య-ఉత్తరాత్రయం-హస్త-చి-స్వా-అనూ-శ్ర-రే	వృ-మీ-కర్కా-క-తు-మ-కుం-ధ	పూర్వాహ్నమందు శుభము
నవవస్త్ర ధారణము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	బు-గు-శు	అశ్వ-ఉత్తర-ఉత్తరాషాఢ-ఉత్తరాభాద్ర-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-మ-మీ-మ-కుం	తృతీయ శుద్ధి
ప్రయాణం	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	మృ-అశ్వ-పుష్య-పున-హ-అనూ-శ్ర మూల-ధ-రేవతి	మే-వృ-కర్కా-తు-ధను-మీనం-మకరం	పంచమశుద్ధిః-వారశూల-తిథిశూల-నక్షత్రశూలలు కల దిక్కులు వదలి పెట్టవలెను.
కూపారంభః	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	రో-పుష్య-ఉత్తరాత్రయం-హ-అనూ-శ్ర శత-ధ-రేవతి	కర్కా-వృ-మీ-మ-	తూర్పు-ఈశాన్య-ఉత్తర దిక్కులయందు ఉత్తమము
బీజావాపము నకు	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-పున-పుష్యమి-ఉత్తరాత్రయం-మూల-ధ-రే	వృ-మి-కర్కా-కన్య-తుల-ధను-మీనం	శుభగ్రహదృష్టికల లగ్నము శుభమైనది

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు వదలి పెట్టవలెను. పంచకరహితమూ కావలెను. చంద్రతారాబల యుక్తముగా నుండవలెను. పాపగ్రహములు అనగా - రవి - చంద్ర-కుజ- రాహు కేతు-క్షీణచంద్ర - పాపయుత । బుధులు-లగ్నమునకు - ౩-౬-౧౧ స్థానములయందును శుభగ్రహములగు గురు - శుక్ర - పూర్ణచంద్ర పాపయుతము కాని బుధుడు వీరలు లగ్నమునకు, ౧-౨-౪-౫-౭-౯-౧౦-౧౧ ఈ స్థానములయందును ఉండిన శుభము. చంద్రుడు పాపుడైనను శుభుడైనను లగ్నమునందు వుండకూడదు.

పంచకరహితము చేయు విధము.

శుక్లప్రతిపత్తు మొదలగు-తిథిసంఖ్యయును ఆదివారము మొదలు వార సంఖ్యయును అశ్విన్యాదిగా నక్షత్ర సంఖ్యయును మేషాదిగా లగ్న సంఖ్యయును గలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ౧ మిగిలెనేని మృత్యుపంచకము. ౨ మిగిలెనేని అగ్నిపంచకము. ౪ మిగిలెనేని రాజపంచకము. ౬ మిగిలెనేని చోరపంచకము. ౮ మిగిలెనేని రోగ పంచకము. శేష సంఖ్యలు శుభమయినవి.

మతాంతరముగా తిథిసంఖ్య శుక్లపక్షములో। శుక్లప్రతిపత్తు నుండియు కృష్ణపక్షములో కృష్ణ ప్రతిపత్తు నుండియు గణించుట కలదు. మార్తాండమతరీత్యా గతతిథులను లగ్న సంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ముందు చెప్పిన ప్రకారముగనే చూచుకొనుట కూడ గలదు. ధ్రువకము కలుపుట శాస్త్ర సమ్మతము కాదు.

గౌరీపంచాంగం కాలము ౧-కి ౩౹ ఘడియ. ఘంట ౧ నిమిషం ౩౦.

పగటి ముహూర్తములు.

వారాః	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	ఆదా	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు.

వారాః	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	గలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

అమృతాంజనమునకు సాటి వేరొండు లేదు

అమృతాంజనము అన్నితలనొప్పులకు శ్రేష్ఠమైన దివ్యాంజనము

అమృతాంజనము

గాయము పుండ్లకు ఘనమయిన మందు

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి రూ.0-10-0. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము లోకప్రసిద్ధిని బడసియున్నది. అమృతాంజనము అన్నినొప్పులకు సిద్ధామృతము

అమృతాంజనము అమృతశబ్ద మాదినిగల మాయమందుగాదు.

నకలుమందులవలన మోసము గలుగును.

పంచభాషచీటిని చూచికొనిన మోసము గలుగదు.

అమృతాంజనము అంజనశబ్ద మంతమున గల నకలు మందు గాదు.

అమృతాంజనమునకు సాటియైనమందు అమృతాంజనమే.

అమృతాంజనపు జగత్ప్రఖ్యాతివలన దేశమునందంతటను అమృతములు అంజనములు వెలసినవి.

తామర తైలము.

తామర, శీట, గజ్జికి మంచితైలము. డబ్బీ 1-కి 0-6-0.

దంత చూర్ణము.

ఒకసారి పరీక్షించుట యుక్తము. డబ్బీ 1-కి 0-2-0 డజను రూ. 1-2-0.

మోహిని తైలము.

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది. 5 తులములుగల సీసా 1-కి రూ. 0-12-0.

అమృతాంజనం డిపో మదరాసు, లేక ఫోర్టు, బొంబాయి.

ప్రస్తావన

శ్లో॥ ఓన్నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే, నిర్మలాయ ప్రశాన్తాయ దక్షిణామూర్తయే నమః॥

శ్రీ మహావిష్ణుని యాజ్ఞానుసారము ప్రవర్తమానంబగు విశ్వమహాచ్చరిత్రమునం దొక వత్సరము గతించినది. సృష్ట్యాది 1955885021 వత్సరములు గతించినవి. కలియుగాది 5021 హాయనములు ముగిసినవి. ప్రభవాది 53 ఏండ్లు నిండినవి. కాలమహాస్రవంతియందు సిద్ధార్థిసంవత్సరవీచికలు లీనము నొందినవి. రౌద్రి సంవత్సరవీచిక లుదయించినవి. వర్తమాన సంవత్సరసంజాతములగు కాలవీచికలు కాలమహాప్రవాహము నేరీతిని ప్రవహింపఁజేయునదియు జగన్నాటక సూత్రధారునకు విదితము.

లోకమునందు భావపరివర్తనము ప్రబలుచున్న విధమును గతవత్సరవృత్తాంతము విదితము చేయుచున్నది. గతసంవత్సరమునందు మహాసంగ్రామ మంతము నొందినను సంగ్రామదావానలము మహాదహనము చేయుచునే యున్నది. సకలదేశములందును సకలసంఘములందును నతివిచిత్రముగ నశాంతి పెరుగుచున్నది. రాజ్యాంగసంస్థాపనలు సాంఘికవ్యవస్థలు ఆర్థికపరిస్థితులు నూతనరూపమును దాల్చుచున్నవి. నూతనపరిస్థితులు విశ్వహృదయమునకు శాంతిని సమకూర్చుట లేదు. సంగ్రామానలమున దగ్ధము లగు వ్యవస్థలకు పునర్జన్మము కలుగ లేదు. సంగ్రామసమయమునందు బలభాగ్యభోగముల ననుభవించిన ప్రజావర్గము నిరతము బలభాగ్యభోగ్యముల ననుభవింపఁ గోరుచున్నది. గతాగత సంరంభమునందు వర్తమానము మహావ్యథ ననుభవించుచున్నది. ధనమునకు పనిపాటలకు నిరంకుశాధికారమునకు స్వాతంత్ర్యమునకు అధికారమునకు ప్రజలకు స్త్రీలకు పురుషులకు త్యాగమునకు భోగమునకు మహాసంరంభము జరుగుచున్నది. ప్రాచ్యపాశ్చాత్యప్రపంచములకు క్రైస్తవమహమ్మదీయజాతులకు పాలకపాలిత జాతులకు ధనసాంఘికబలములకు ప్రాచీననూతనాదర్శములకు మహాసంఘర్షణము వ్యాపించుచున్నది. సంఘర్షణపరిణామము మహాదేవుని యధీనమునఁ గలదు. సకలదేశములందును సకలసంఘములందును జీవయాత్రాచరణము దుర్భరం బగుచున్నది. భాగ్యారాధనము భోగారాధనము పరమార్థముగఁ బరిణమించుచున్నవి. భాగ్యభోగారాధనపరాయణు లైన ప్రజలయందు సంరంభజ్వాలానలము వ్యాపించుచున్నది. దగ్ధపటల మైన ప్రపంచారణ్యము మహాబృందావనరూపమును దాల్చి మహదానందమును కలుగఁజేయవలసియున్నది. ఆనందబృందావననిర్మాతలు సకలదేశములందును బృందావన నిర్మాణమునకై మహాప్రయత్నంబులు చేయుచున్నారు. రాజ్యధర్మావలంబకులు సంపద్ధర్మావలంబకులు విప్లవధర్మారాధకులు సంఘధర్మకాములు కులధర్మప్రతిపాదకులు మతధర్మాధికారులు బృందావననిర్మాతలు. మహాసంరంభసంజాతమానం బగు నూతనప్రపంచస్వరూప మగ్రాహ్యము. మహాసంగ్రామముతో నారంభ మైన లయప్రవాహము ప్రవర్ధమానం బగుచున్నది. మహాలయమునం దె మహానిర్మాణము సాధ్యము కాఁగల దని లోకము పరమవిశ్వాసముతో నిరీక్షించుచున్నది.

ఇకారాంతవర్షసప్తక మనిష్టదాయకము అను జ్యోతిషసిద్ధాంతమున కనురూపముగ సిద్ధార్థిసంవత్సరము ముగిసినది. ఈ సప్తవర్షములందు మూఁడవది యగు రౌద్రిసంవత్సర మారంభ మైనది. ఇకారాంత సప్తవత్సరములందు ప్రథమసంవత్సరమునకు శుక్రుఁడు రాజు. రెండవ యేఁటికి కుజుఁ డధిపతి. మూఁడవ సంవత్సరమునకు ప్రభాకరుఁడు ప్రభువు.

రౌద్రిసంవత్సరమునకు సూర్యుఁడు రాజు, గణకుఁడు దైవజ్ఞుఁడు; ఫలము రాజులకు యుద్ధము, అగ్నిచోరభయములు, పరస్పరవైరము, సంగరము, స్వకర్మ నిరతత్వము. అంగారకుఁడు మంత్రి; ఫలము మందవృష్టి, అగ్నిభయము. చంద్రుఁడు సైన్యాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి, గ్రామపాలకుఁడు; ఫలము అతివర్షము, అతివాయువు, సువృష్టి, సస్యాభివృద్ధి, ధాన్యసమృద్ధి క్షీరసమృద్ధి, గ్రామసౌఖ్యము, శాంతి. శుక్రుఁడు సస్యాధిపతి; ఫలము ధాన్యసమృద్ధి. బుధుఁడు ధాన్యాధిపతి; ఫలము మధ్యవృష్టి, మందసస్యము. శని రసాధిపతి; ఫలము రసహాని, మధ్యవృష్టి. గురువు నీర

సాధిపతి, పురోహితుఁడు, పరీక్షకుఁడు; ఫలముసువర్ణ రత్నాదుల వృద్ధి, సుగంధద్రవ్యసమృద్ధి, గోక్షీరసమృద్ధి, పురోహితానుకూల్యము, సువృష్టి, ప్రజానురాగము, సస్యసమృద్ధి. యముఁడు పశుపాలకుఁడు; ఫలము పశు పీడ. సామాన్యఫలము :—

శ్లో. అన్యోన్య నృపసంక్షోభం చోరవ్యాఘ్రాదిభి ర్భయం
మధ్యవృష్టి రనర్ఘత్వం రౌద్ర్యబ్దే మధ్యమం ఫలమ్.

రౌద్రిసంవత్సరి సామాన్యఫలము నృపసంక్షోభము, చోరభయము, క్రూరమృగభయము, మధ్యవృష్టి, సామాన్యపు వెలలు. జ్యోతిషసిద్ధాంతఫలము సామాన్యమైన వెలలను సూచించుచున్నను వెలలు లోకమందంతటను మితి మీఱి పెరిగి మహాసంక్షోభమునకు కారణం బగుచున్నవి. లోకావృతంబైన దుర్భిక్ష మాంధ్రదేశమునందును వ్యాపించినది. గతసంవత్సరము చెన్నరాష్ట్రమునందు నితరరాష్ట్రములందును గల యాహారపదార్థనియంత్రణాధికార మీ యేఁడు తొలఁగింపఁబడినది. ఈనిర్ణయమువలన కలుగఁగల లాభనష్టములు వర్తమానసంవత్సరమున వ్యక్తము కాఁగలవు. పంటకాఁపులందు కొందఱ కిది లాభకర మైనను ప్రజాసామాన్యమునకు కష్టకారణం బగుచున్నది. భుక్తిసంపాదనమే వర్తమానయుగమందును సకలజనులకు నుత్తమ ధర్మముగ పరిణమించుచున్నది. భుక్తిసంపాదనసంరంభము పొందఁగల మహారూపములను భావికాలము తెలుపఁగలదు.

పదునెకండవ సంవత్సరాదిసంచికయందు గత సంచికలందువలె వివిధవిషయములకు సంబంధించిన వ్యాసములు పద్యములు గలవు. గతసంవత్సరవృత్తాంతమునందు ప్రముఖ మైన రాజ్యాంగసంస్కరణశాసనమునకు సంబంధించిన వ్యాసములు గలవు. గతసంచికయందు నన్నయభట్టారకశాఖానిర్ణయమును చేయుచు ప్రచురింపఁబడిన వ్యాసముమీఁద వాదప్రతివాదములు జరిగినవి. ఖండనమండనములను చేయుచు నుభయ పక్షావలంబకులును వ్రాసిన వ్యాసము లీ సంచికయందు ప్రచురింపఁబడినవి. ఆ వ్యాసములు మహాకవిశాఖానిర్ణయమును చేయుట కెంత ప్రయోజనకరములో పాఠకులు నిర్ణయింపఁగలరు. ఈ నిర్ణయమును లేఖకులు పాఠకులు శాఖాభిమానమును వదలి సత్యాభిమానమును పూని చేయుట ధర్మము. మహాకవి నన్నపార్యుఁడేకులబ్రాహ్మణుఁ డైనను ఆంధ్రలోకారాధ్యుఁడు. శాఖానిర్ణయ మా మహాకవియొక్క పూజ్యతకు న్యూనాధిక్యములను కలుగఁజేయఁజాలదు ప్రచురించినపద్యములు ప్రజల హృదయక్షేత్రములం దంకురించిన నూతన భావాంకురములకు నిదర్శనములు. మాతృదేశసంకీర్తనము భారతజాతీయ ప్రతిభ దీక్షాపరత్వము సేవావిధానము భావములందు సందర్శనీయము. సంచికయందు ప్రచురించిన పటములలో ఆంధ్రమహాసభ సారస్వత మహాసభ గ్రంథాలయ[illegible]సభ మొదలగు పటములు గలవు. గత[illegible]వత్సర[illegible]త్తాంతమునందు ప్రమేయముగలిగిన మహాజనుల పట[illegible]ులును గలవు. భరతవర్షమును సందర్శించు నున్న శ్రీయువరాజు పటమును గలదు.

అమృతసరమునందలి సువర్ణదేవాలయము ముఖపటాంతర్గర్భితము. పద్మాసనాసీనుఁ డైన బాలభరతుఁడు ముఖపటమునకు హృదయము. ఘోరహత్యలకు స్థాన మైన యమృతసరోనగరమందు బాలభరతునకు దివ్యబలము గలిగినది. జాలియనువాలాబాగు హత్యలు, స్మరణచిహ్నము, జాతీయమహాసభ, భారతప్రవృత్తికి నిదర్శనములు. ముఖపటమునకు బాహ్యముఖమునందు జాతీయభావప్రవర్తకుల పటములు గలవు. సత్యయోగి గంధిమహాత్ముఁడు. ధర్మయోగి మదనమోహనమాలవ్యపండితుఁడు. కర్మయోగి తిలకులోకమాన్యుఁడు. న్యాయయోగి చిత్తరంజనదాసు. భక్తియోగి మోతిలాలు నెహ్రూ. త్యాగయోగి శ్రద్ధానందస్వామి. సత్యవ్రతులు ధర్మరాజులు కర్మయోగులు భక్తిపరాయణులు త్యాగవ్రతులు బాలభరతుని సతతము ప్రేమించి సేవించెదరుగాత! నూతన సంవత్సరమున సర్వేశ్వరుఁడు సమస్తలోకములను శాంతిసౌఖ్యముల నొడగూర్చి రక్షించుఁగాత!

సిద్ధార్థియందువలె రౌద్రిసంవత్సరమున నును శాంతిస్థాపనమునకు ప్రయత్నములు జరుగుచున్నవి. స్వార్థసంరంభమునం దీ ప్రయత్నముల పరిణతిని నిర్ణయించుట దుష్కరము. ధర్మసంస్థాపనమున కేర్పడిన నూతనయుగారంభమునందు సర్వేశ్వరుఁడు సకలజాతుల వారిని స్వధర్మనిరతులనుచేసి లోకకల్యాణమును కూర్చుఁగాత!

ప్రపంచప్రవృత్తి

ప్రపంచప్రవృత్తి మిగుల విచిత్రము, అనంతము, అగమ్యము. త్రిగుణావృతమైన ప్రపంచప్రవృత్తికి వేగ

గమనము వర్తమానయుగధర్మము. ఈ వేగగమనము పను మహాసంగ్రామానలము ప్రచండతను కలుగఁజేసినది. సకలదేశములందును సకలవ్యవస్థలందును ప్రచండ పరిస్థితులు కలుగుచున్నవి. మానవులు వాయువేగమనోవేగములతో సకలసంస్థాపనములను పరివర్తించుటకు తలఁపడుచున్నారు. బండ్లకు బదులు మోటారుబండ్లు వ్యాపించుచున్నవి. సామాన్యయానములు పోయి వాయువిమానములు చెలరేగుచున్నవి. టెలిగ్రాఫుపద్ధతులు వెనుకఁబడి శబ్దగ్రహణపద్ధతులు ప్రబలుచున్నవి. వ్యక్తిధనస్వామ్యము వెనుకఁబడి జాతీయధనస్వామ్యము వికసించుచున్నది. ప్రజాస్వామ్యధర్మము దుర్బలమయి సాంఘికస్వామ్యధర్మము ప్రబలమగుచున్నది. ఈ పరివర్తనమహావేగమునకు దుర్భరజీవనవేగము త్తేజమును గలిగించుచున్నది. సకలదేశములందును సకలసంఘములందును సకలసంస్థాపనలందును మహావేగసంజాతమైన ప్రచండసంరంభము గోచరమగుచున్నది. రాజ్యాధికారివర్తనము బలపరివర్తనము సంపత్పరివర్తనము కర్మపరివర్తనము ధర్మపరివర్తనము మొదలగు రూపములతో పరివర్తనదేవత విహరించుచున్నది. ప్రజాస్వామ్యము గల దేశములందు ప్రజలు ధనస్వామ్యమును [illegible] దలపెట్టుచున్నారు. నిరంకుశస్వామ్యము [illegible] దేశములందు ప్రజాస్వామ్యమును నెలకొల్పఁ బ్ర[illegible]త్నించుచున్నారు. సంపూర్ణప్రజాస్వామ్యము గల దేశములందు సాంఘికప్రభుత్వమును నిలుపుటకు పూనుకొనుచున్నారు. యజమానులకు పనివాండ్రకు, యంత్రాధీశులకు కర్మకారులకు, ధనవంతులకు ధనరహితులకు ప్రచండమైన సంరంభ మారంభమైనది. ఈ సంరంభమునందు కులభేదములు మతభేదములు జాతిభేదములు మహోత్పాతమునకు కారణభూతము లగుచున్నవి. తెల్లజాతులకు నల్లజాతులకు వివిధదేశములందు సంరంభము పెరుఁగుచున్నది. పింగళజాతులకు శ్వేతజాతులకు పూర్వసముద్రతీరములందు సంరంభము పుట్టినది. మహమ్మదీయమతమునకు క్రైస్తవమతమునకు మధ్యప్రాగ్దేశమునందు ప్రబలవైరము కలుగుచున్నది. సకలదేశములందును కులీనులకును సామాన్యులకును మహాసంరంభము సంప్రాప్తమగుచున్నది. సకలదేశములందును యథేచ్ఛావిహారము చేయుచున్న ప్రచండపరివర్తనముయొక్క స్వరూపము గ్రహించుటకు ప్రపంచపరిస్థితులను సింహావలోకనము చేయుట యవశ్యము.

తృష్ణాప్రభావము

శా. ఆశాపాశము దాఁ గడున్ నిడుపు లేదంతంబు రాజేంద్ర! వా
రాశిప్రావృతమేదినీవలయసామ్రాజ్యంబు చేకూడియుం
గాసిం బొందిరి గాక వైన్యగయభూకాంతాదులు స్వర్థకా
మాశం బాయఁగ నేర్చిరే మును, నిజాశాంతంబులం జూచిరే?

ప్రపంచప్రవృత్తియందు మహాతృష్ణాసంజాతమైన యనర్థపరంపరలను ప్రపంచచరిత్ర మనంతముఖముల బోధించుచున్నది. మహాయోగి భర్తృహరి తన నీతిశతకమునందు వర్ణించిన తృష్ణాస్వరూప మవ్యవహితముగ వర్తమానకాలమునందు గోచరించుచున్నది. రాజులు రాజ్యతృష్ణాప్రేరితులై మహాసంగ్రామములను సమకూర్చిరి. వణిజులు వాణిజ్యతృష్ణాపరాయణులై మహావిలయమునకుఁ దోడ్పడిరి. శ్రీమంతులు ధనాశాపరులయి కష్టపరంపరలను కలుగఁజేసిరి. కురుక్షేత్రమునందు కురుపాండవులకు సంప్రాప్తమైన మహాభారతసంగ్రామమువలె నైరోపామహాసంగ్రామమును రాజ్యతృష్ణాప్రభావమునకు మహానిదర్శనము. దురాశాపరాయణుఁడైన దుర్యోధనుఁడు బంధుమిత్రపుత్రసహితముగ సర్వస్వమును గోల్పోయెను. తృష్ణోపహతులైన జర్మనులు సకలమును గోల్పోయి దుర్దశాపన్నులైరి. శ్రీకృష్ణుఁడు దుర్మదాంధులైన క్షత్రియుల వినాశము చేసి భరతవర్షమునందు శాంతిని ప్రతిష్ఠింపఁ దలపెట్టెను.

క. ఎప్పుడు ధర్మక్షయ మగు
నెప్పుడు పాపంబు వొడము నీ లోకమునం
దప్పుడు విశ్వేశుఁడు హరి
తప్పక విభుఁ డయ్యుఁ దన్నుఁ దా సృజియించున్.

భారతయుద్ధమునకు క్షత్రియకులవిలయము బౌద్ధమతస్థాపనము మహాఫలములైనను శ్రీకృష్ణుఁడు నిర్దేశించిన శాంతిస్థాపనము భరతవర్షమునకు కలుగలేదని ఘోరమైనపరరాజ్యాక్రమణచరిత్రము వ్యక్తము చేయుచున్నది. ఐరోపా మహాసంగ్రామము యూరపురాజ్యములందు మహావిలయమును గలిగించినది. జర్మనుల బలవ్యామోహమును నిర్మూలము చేసినది. ప్రజలు కష్టపరంపరల ననుభవించిరి. కాని పరాజితరాజ్యములందును విజయరాజ్యములందును తృష్ణావ్యామోహము తఱుఁగలేదు. శాంతిసాధనములు సాధ్యము గాలేదు. మహారాజ్యముల భూవిభాగతంత్రములు లోకవ్యాప్తమైన మహాతృష్ణాపరత్వమునకు నిదర్శనములు.

భూవిభాగము

మహారాజ్యముల తృష్ణకు మూలమైన భూగోళ విస్తీర్ణము 19,65,50,000 చదరపు మైళ్లు. అందు 5,55,00,000 చదరపుమైళ్ల ప్రదేశము భూమయము. 14 10,50,000 చదరపుమైళ్ల ప్రదేశము జలమయము. భూగోళమునందు యూరపుఖండ పరిమితి 37,50,000 చదరపుమైళ్లు, జనసంఖ్య 40,00,00,000; ఆసియాఖండపరిమితి 1,70,00,000 చదరపుమైళ్లు, జనసంఖ్య 91,00,00,000; ఆఫ్రికాఖండపరిమితి 11500000 చదరపుమైళ్లు, జనసంఖ్య 18,00,00,000; ఉత్తరదక్షిణామెరికల పరిమితి 1,48,00,000 చదరపుమైళ్లు, జనసంఖ్య 1, 85,00,00,000; ఓషియానియాపరిమితి 34,50,000 చదరపుమైళ్లు, జనసంఖ్య 80,00,000. ఆసియాఖండము పరిమితియందును జనబాహుళ్యమందును భూఖండములందు మొదటిదిగ నున్నను స్వాతంత్ర్యమున కడపటిదిగ నున్నది. భూభాగమందు బ్రిటీషుసామ్రాజ్యము 1,42.20,000, రుష్యారాజ్యము 84,00,000, ఫ్రాన్సు 43,36,000, చీనారాజ్యము 4 ,00,000 చదరపుమైళ్ల ప్రదేశముఁ గలిగియున్నవి. బ్రిటీషుసామ్రాజ్యము భూవిస్తీర్ణమునందు నాలుగవ భాగము నాక్రమించుచున్నది. బ్రిటీషుసామ్రాజ్యవిస్తీర్ణమును సంధినియమముల ననుసరించి పొందిన ధర్మకర్తృత్వాధికారము వృద్ధిచేసినది. ఈ మహాసామ్రాజ్య నిర్వాహణభారము దుర్భర మని రాజనీతిజ్ఞులకు విదితము. ప్రపంచప్రవృత్తియందు సామ్రాజ్యవిస్తీర్ణము జనబాహుళ్యము మతవ్యాపనము బ్రిటీషుసామ్రాజ్యమునకు ప్రముఖతను కలుగఁజేయుచున్నది. బ్రిటీషు సామ్రాజ్యమునందు భిన్నమతములకు భిన్న జాతులకు జెందిన ప్రజలు 43,50,00,000 మంది కలరు. అందు 32,00,00,000 మంది ప్రజలు భరతఖండమున గలరు. ఆసామ్రాజ్యమునందు 21,00,00,000 మంది హిందువులు, 10,0 ,00,000 మంది మహామ్మదీయులు, 8,00,00,000 మంది క్రైస్తవులు, 1,20,00,000 మంది బౌద్ధులు 1,20,00,000 మంది జంతుపూజకులు, 40,00,000 మంది సిక్కు-జైనాదులు గలరు. జాతుల ననుసరించి సామ్రాజ్య ప్రజావిభజనము చేసిన తెల్లజాతి ప్రజలు 6,00,00,000 మంది మాత్రమే గలరు. శేషించిన ప్రజలయందు 32,00,00,000 మంది భారతీయులు గాక 4,00,00,000 మంది నల్ల జాతులవారు గలరు. విస్తీర్ణమునందును ప్రజాబాహుళ్యమునందును భరతఖండము బ్రిటీషు సామ్రాజ్యమున మొదటిదిగ నున్నను సామ్రాజ్యవ్యవహారములందును అంతర్వ్యవహారములందును స్వదేశీయులకు తగిన ప్రతిపత్తి లేదు. అధికారవర్గమునకును భారతీయులకును గలుగుచున్న సంరంభమున కిదియే మూలబీజము. బ్రిటీషు రాజనీతిజ్ఞు లీ సమస్యను విశాల భావముతో నిర్ణయింపవలసి యుందురు.

ప్రపంచప్రవృత్తియందు మనుజులకు మతభేదములు జాతిభేదములు రాజ్యవ్యాపార ప్రయోజనములు కలహకారణములుగ పరిణమించుచున్నవి. ప్రపంచమునందు గల 164,64,91,000 మంది ప్రజలలో 56,45,10,000 క్రైస్తవులును 30,08,30 000 మంది చీనాదేశ మతస్థులును 2 ,18,2 ,000 మంది మహామ్మదీయులును, 21,05,40,00 మంది హిందువులును, 13,80 31,000 మంది బౌద్ధులును 14827000 మంది జంతుపూజకులును గలరు. మతముల ననుసరించి పరిశీలించినపుడు క్రైస్తవ మతము బలీయముగ నున్నది. ఐరోపా మహాసంగ్రామము దుర్భేద్యమైన క్రైస్తవమతరాజ్యముల సంయోగబలమును భేదించినది. క్రైస్తవరాజ్యములందు నవజీవనోత్సాహభరితంబులైన రుష్యాజర్మనీరాజ్యములకును సంపన్నములైన ఫ్రాన్సుగ్రేటుబ్రిటనులకును సాహచర్యము సన్నిహితభావికాలమున సాధ్యము కాఁజాలదు. అమెరికా రాజ్యము గతకాలమునందువలె భావికాలమునందును తటస్థస్థితిని పూనుట సంభవము రాజ్యాంగసంరంభము విజృంభించిన నవయుగమునందు మతసంరంభము సంభవమగుచున్నది.

ఖిలాఫతు సమస్య మహామ్మదీయప్రపంచమును చేరఁదీసి మతాభిమానమును బ్రజ్వలింపఁజేయుచున్నది. ఖిలాఫతుసమస్యకు ఆముష్మికధర్మము బాహ్యకారణమైనను నైహిక ప్రయోజనములాంతరంగిక కారణంబులు. ఐహికాముష్మికములందు వర్తమానయుగమున నాముష్మికము బలీయముగ నున్నది. ఆముష్మిక ప్రయోజనములు సన్నిహితభావికాలమునందు క్రైస్తవమహామ్మదీయమతప్రవర్తకులకు పూర్వకాలమునందువలె ఘోరయుద్ధములను సమకూర్చుట సహజము.

ప్రపంచమునందుఁ గల జనులు జాతుల ననుసరించి కాకేషియనులు 645,000,000 మంది, మంగోలియనులు 65,50,00,000 మంది, నీగ్రోలు 19,00,00,000 మంది సెమిటికులు 8,10,00,000 మంది, మలయాజాతులు 520,00,000 మంది కలరు. మహాజాతులందు కాకేషియా

జాతి గొప్పదైనను మతదేశభేదములచే దుర్బలముగ నున్నది. మంగోలియాజాతి యేక మతదేశపాశబద్ధమై బలీయమై యజేయము కాఁగలదు. భావిప్రపంచపరిణామమునందు మంగోలియారక్తసమ్మిళితమైన రుష్యాప్రజలకును జపాను చీనాసామ్రాజ్య ప్రజలకును సంయోగము కలిగినప్పుడు ప్రపంచపరిస్థితులు పొందగల విపరీతదశ వర్తమానమునందు దురూహ్యము.

సంగ్రామ ఫలము

సంగ్రామఫలమును చూచుటకు లోకము త్వరపడుచున్నది. లోకము 64 మాసములు తీవ్రమైన సంగ్రామవేదన ననుభవించినది. మహాసంగ్రామము సామ్రాజ్యముల నంతము చేసినది. పరిశ్రమలను పాడుచేసినది. ప్రజానాశనమునకు తోడ్పడినది. లోకప్రవృత్తికి మూలబీజమైన పదార్థోత్పత్తిని వికలము చేసినది. సకలమును నూతనాకృతిఁ దాల్చుచున్నది. యుద్ధారంభమునందు మహాప్రతాపవాక్యములను బ్రకటించిన జర్మను చక్రవర్తి 1919-వ సం॥ నవంబరు 30-వ తేదిని రాజ్యత్యాగము చేసి ప్రచ్ఛన్నప్రవాసమును స్వీకరించెను. యుద్ధమునకు మూలకారణమైన ఆస్ట్రియా సామ్రాజ్యము నామరూపములు లేక నశించినది. విజయప్రాప్తికి అమెరికా సంయుక్తరాష్ట్రములు అంత్యదశయందు సాధనము లయినను బ్రిటీషు సామ్రాజ్య బలమే ప్రధానసాధనము. గ్రేటుబ్రిటను యుద్ధనిర్వాహణమునకు 9,60,00,00,000 నవరసులను వ్యయము చేసెను. బ్రిటీషు సామ్రాజ్యాంతర్భాగములు 75,60,00,000 నవరసులను వ్యయము చేసినవి. యుద్ధనిర్వాహణమునకై సంయుక్తరాష్ట్రములు 57,04,416 మందిని, కనడా 6,28,864 మందిని, ఆస్ట్రేలియా 4,16,809 మందిని దక్షిణాఫ్రికా 13,670 మందిని, ఇండియా 14,00,000 మందిని సైనికులను సిద్ధము చేసినవి. ఈ సైన్యమునందు లక్షలకొలంది సామ్రాజ్య రక్షణమునకై ప్రాణములను సమర్పించిరి. రణరంగములం దుభయపక్ష సైనికులును 3,55,00,000 మంది యుద్ధము చేసిరి. ఆ సైనికులందు 70 లక్షల మంది మృతి నొందిరి. 180 లక్షలమంది క్షతగాత్రులైరి. 60 లక్షలమంది తప్పిపోయిరి. సముద్రరంగమునందు వివిధరాజ్యముల పొగయోడలు నయిదువేలు నాశనము నొందినవి. యుద్ధము వలన పరిశ్రమలకును వ్యాపారములకును నపారమైన నష్టము కలిగినది. ఈ మహాయజ్ఞమునకు కలిగిన ప్రతిఫలము స్వల్పమని వర్తమానపరిస్థితులు తెలుపుచున్నవి. యుద్ధమువలన జర్మనురాజ్యమునకు యూరపుఖండమునందు 40000ల, ఇతర ప్రాంతములందు 112 600 ల చదరపుమైళ్ల ప్రదేశము తగ్గిపోయినది. జర్మనుల యుద్ధనౌకలు మిత్రమండలికి సంక్రమించినవి. జర్మనుల సైనికబలము స్వల్పసంఖ్యకు నేమింపఁబడినది. జర్మనుల నౌకానిర్మాణము విమాననిర్మాణము నేమింపఁబడినది. జర్మనులు ముప్పదియాఱేండ్లలో మిత్రమండలి రాజ్యములయుద్ధవ్యయపూరణమునకు 17,72,00,00,000 నవరసుల ద్రవ్యము నిచ్చునట్లు నిర్ణయింపఁబడినది. జర్మను చక్రవర్తిని మహాపరాధిగ విచారించుటకు నిర్ణయింపఁబడినది. జర్మనుల బలవిలయము ఫ్రాన్సుదేశ భయనిర్మూలనమునకు కారణమైనను లోకప్రవృత్తియందు శాంతిస్థాపనమునకు సాధనము గాలేదు. శాంతిస్థాపనము నూతనరాజ్యనిర్మాణమును చేసినది. జకోస్లావుజాతి ప్రజలకు జకోస్లావోకియా రాజ్యము దక్షిణస్లావుజాతికి జూగోస్లావియా రాజ్యము, ఏర్పడినవి. ఎస్తోనియా ఫిన్లాండు లిథుయానియా పోలాండు రాజ్యములు నిర్మింపఁబడినవి. రుష్యా జర్మనీ ఆస్ట్రియా రాజ్యముల దౌర్జన్యమువలన మూఁడుశతాబ్దములు కష్టపరంపరల ననుభవించిన పోలాండురాజ్యము పునర్నిర్మితమై స్వాతంత్ర్యస్థితిని వడసినది. విధివశమున నూతనప్రతిష్ఠితరాజ్యములందును ప్రజలకు శాంతి గలుగలేదు. ప్రజ లన్నాతురులై వ్యాధిగ్రస్తులై కలహనిమగ్నులై మడియుచున్నారు.

రుష్యా బొల్షి విజయము

రుష్యాదేశచరిత్ర మతివిచిత్రముగ నున్నది. ఆ దేశమునందు నిరంకుశాధికారాంతముతో శాంతిసుఖములు కలుగుటకు బదులు విప్లవదుఃఖములు విహరించుచున్నవి. దేశము పీట్రోగ్రాడునుండి వ్లాడివోస్టాకువఱకును విప్లవమయమై రక్తసిక్తమగుచున్నది. భిన్నప్రదేశములందు కోల్చకు డెనికిను మొదలగు నాయకులు స్వతంత్రరాజ్యములను స్థాపించిరి. ఈ నాయకులకు బ్రిటిషు ఫ్రెంచి ప్రభుత్వములు సహాయము చేయఁదలపెట్టినవి. ఆంగ్లసైన్యములు ఆర్కేంజలు ముర్మను మండలములందు కోల్చకుపక్షమునకు సహాయముచేసినవి. కాని, ప్రజాభిప్రాయప్రాతికూల్యమును కోల్చకుసైన్యదౌర్బల్య

మును బ్రిటిషుసైనికులను స్వదేశోన్ముఖులఁజేసినవి. బ్రిటిషు రాజ్యాధికారు లవలంబించిన యాహారవ్యాపార ప్రతిషేధకతంత్రము రుష్యాయందు భిన్నపక్షముల వారికి సంయోగమును కలిగించినది. బొల్షివికుపక్ష ప్రతిఘటకులైన రుష్యాజాతీయవాదులు స్వజాతీయాభిమానమును ప్రజ్వరిల్లఁజేయుచు బొల్షివికుపక్షానుకూల్యమును పూనిరి. ఆపత్కాలమునందు భిన్నపక్షములవారి కాత్మసంరక్షణమునకై సంయోగముకలుగుట సహజము. మిత్రమండలి ప్రతిషేధకతంత్రము బొల్షివిక్కులకు బలమును గలిగించినది. మిత్రమండలి రాజ్యనీతిజ్ఞులు తలఁచినట్లు రుష్యాప్రజలు మిత్రమండలిపక్షసైనికనాయకులకు సహాయము చేయలేదు. డెనికను కోల్చకు సైన్యములు పరాజయముపొందినవి. బోల్షివికుల బలము ప్రబలినది. బోల్షివికులు నిర్వక్రపరాక్రమముతో రుష్యాను పాలించుచు నితర రాజ్యములకు భయభ్రాంతులను గలిగించుచున్నారు. యూరపురాజ్యముల యాహారపదార్థములకు సదనమైన రుష్యాదేశ మిపుడు పాడుపడి ప్రజాపోషణమున కననుకూలముగ నున్నది. క్షామదేవత యుద్ధదేవత జాడ్యదేవత రుష్యాయందు విహరించుచున్నవి. రుష్యాస్థితి దురవగాహముగ నున్నది. సర్వసమత్వపరిపాలనము సుఖశాంతులను స్థాపించిన దని కొందఱు ప్రతిపాదించుచున్నారు. బొల్షివికుల పరిపాలనము జారు నిరంకుశాధికారమును మీఱిన దనియు, సంపత్స్వామ్యనాశనము మానవధర్మవికాసమునే మూలచ్ఛేదము చేసిన దనియు మఱికొందఱు ప్రతిపాదించుచున్నారు. రుష్యాస్థితి యెటులున్నను రుష్యావ్యవహారములందు ప్రమేయము గల్పించుకొనుట యనాలోచితమను మత మిపుడు యూరపురాజ్యములలో వ్యాపించినది. రష్యాగతిని రుష్యావశము చేయుట వివేకమని రాజనీతిజ్ఞులు తలఁచుచున్నారు. రుష్యాప్రజలు సాంఘికమహాపరివర్తనముఁ జేయఁ దలపెట్టినారని వారి వ్యవహారక్రమము వ్యక్తము చేయుచున్నది. సర్వజనసమత్వప్రతిపాదకమైన సాంఘికధర్మస్థాపన మెంతవఱకు నిత్యవ్యవహారములందు ప్రయోగయోగ్యము కాఁగలదో కాలపరిణామము వ్యక్తము చేయఁగలదు.

వర్తమాన సాంఘిక రాజకీయార్థిక సంరంభములందు నిత్యవ్యాప్తిని గాంచిన బొల్షివికు సోవీటు పదముల భావార్థమును తెలిసికొనుట సాంఘికధర్మస్వరూపముఁ దెలిసికొనుటకు సాధనముగా నుండఁగలదు. బొల్షివికుపదము రుష్యాభాషయందు బాహుళ్యాధికారమును సూచించుచున్నది. సోవీటుపదము స్లావుభాషలయందు "మహాసభ" యను నర్థమును నిరూపించుచున్నది. సర్వియాప్రభుత్వము 1805 వ సంవత్సరమున సోవీటు అని పిలువఁబడినది. కాని ఈ రెండుపదములకు నిపుడు రుష్యాప్రజలును నితర దేశీయులును విశేషార్థమును కల్పించుచున్నారు. రుష్యాదేశీయులు, అందునను సాంఘికధర్మప్రతిపాదకులు ఆ పదములను సాంఘికస్వామ్యధర్మమునం దుపయోగించుచున్నారు. వారి దృష్టియందు సకలైశ్వర్యములును సకలజనస్వామ్యమునకును సకలజనానుభోగమునకును తగియున్నవి. రాజులు భూస్వాములు యంత్రాధికారులు ప్రత్యేకస్వాతంత్ర్యములను స్వామ్యములను గలిగియుండఁజనదు. సంపదలు పంటలు లాభములు సకలజనులకును సమానముగ ననుభోగ్యములు. సకలజనులు రాజ్యమునను పోషణార్హులు. సకలజనులు నుచితముగ విద్యాశిక్షణము లందనర్హులు. ముఖ్యముగ శిశువులు వృద్ధులు రాజ్యపోషణమునకు నర్హులు. స్త్రీపురుషులు సకలవ్యవహారములందును సమానస్వత్వములను కలిగియుందురు. సంబంధబాంధవ్యములందు సామాన్యకులీనభేదములు పరిత్యాజ్యములు. రాజ్యవ్యవహారములందు మండలసంఘములు గ్రామసంఘములు పరిపాలనభారమును వహించుటకు నిర్ణయింపఁబడినను ఆచరణమునందు సైన్యాధికారము ప్రబలముగ నున్న దని వార్తలు తెలుపుచున్నవి. రుష్యాయం దవలంబితమైన పరివర్తనమునకు లెనిను మహానాయకుఁడు. ఆ మహానాయకునకు ట్రోటిస్కీ సేనాధ్యక్షుఁడు. ఈ యుభయనాయకులును రాజకీయార్థికసాంఘికపరివర్తనములను ప్రపంచమునందు వ్యాపింప సమకట్టినట్లు వార్తలు తెలుపుచున్నవి. బొల్షివికు సైనికులు 20,00,000 మంది గల రనియు, వారు వారి ధర్మమును ప్రాగ్దేశములందు వ్యాపింపఁజేయఁ బ్రబలప్రయత్నములు చేయుచున్నా రనియు వార్తలు తెలుపుచున్నవి. రుష్యాయందు నిరంకుశాధికారము నిర్మూలము చేసిన పరివర్తనకారులు నిరంకుశాధికారమును తిరిగి వ్యాపింపఁజేయుటవలన ఆ దేశమునకు సుఖశాంతులు గలుగఁ జాలవు. పూర్వము ముప్పది లక్షల ప్రజలు కలిగిన పెట్రోగ్రాడు నగర మిపుడు ఏడు లక్షల ప్రజలు మాత్రమే కలిగియున్నది. ప్రజ లన్ని భాగములందును ఈతిబాధలకు లోనై కృశించి నశించుచున్నారు. రుష్యాదేశమును స్వయముగ సందర్శించిన యొక యాత్రికుఁ డిటులు వ్రాయు

చున్నాఁడు: "బహుపాలకధర్మము మనగల సాంఘిక వ్యవస్థ గాదు. వివేకవిజ్ఞానములల శత్రుత్వము సంఘశుభస్థితికి మూలాధారము కాదు. బహుపాలకధర్మఫలము కేవలము నిర్మూలనము. ఈ ధర్మ మింతకు ముందు గల సంఘధర్మస్థితిని ముందు దుస్సాధ్యము చేసినది." బాల్షివికు ధర్మము సకల దేశములందును బహుభంగుల భయమును కలుగఁజేయు చున్నది. సుస్థిర దశా రహితము లయిన మధ్యఆసియాప్రదేశములందు ఈధర్మవ్యాపనమున కవకాశములు కల వని బ్రిటిషు రాజ్యాధికారులు భయపడుచున్నారు. బ్రిటిషు రాజ్యాధికారప్రాబల్యము గల మెసపొటేమియా పరిష్యా ఆఫ్గనిస్థానము హిందూ దేశము మొదలగు దేశములందు ఈ ధర్మవ్యాపనమున కవకాశము లుండఁజాలవు.

ధర్మసంరంభము

రుష్యాపరివర్తనమునందు ప్రవృత్తిపరికల్పితమైన ధర్మరహస్యము సందర్శనీయము. ప్రవృత్తి నిరంతర సంచలనము నభిలషించుచున్నది. రాజ్యాధికారు లధిక రాజ్యమును కాంక్షించెదరు. వర్తకు లధికవర్తకము నభిలషించెదరు. శ్రీమంతు లధిక సంపదలను కోరెదరు. అధికారు లధికాధికారమును వాంఛించెదరు. అధికాధిగమనాపేక్షకు మూలబీజము సామాన్యముగ స్వోపభోగము పరపీడనము గాని పరహితము పరపోషణము గాదు. కడచిన ఘోరసంగ్రామముల కివియే మూలబీజములు. ధనవంతులు ధనరహితులను, విద్యావంతులు విద్యావిహీనులను, పండితులు పామరులను, సురూపులు కురూపులను, కులీనులు సామాన్యులను నిందించుట నిరసించుట లోకమునందు పరిపాటి యైనది. అష్టైశ్వర్యములు ప్రాజ్ఞులకు సన్మార్గమునకును మూర్ఖులకు దుర్మార్గమునకును గారణంబు లగుచున్నవి. స్వీయ విద్యాధనాధికారములను పరపీడనమునకై వినియోగించెడి మానవధర్మవినాశకులతో లోకము నిండియున్నది. దుఃఖపరంపరల ననుభవించిన లెనిను దుఃఖనాశనమునకు పూనుకొనుట సహజమైనను, ఆతఁడు అవలంబించిన వ్యవహారవిధానము దుఃఖనాశనమునకు సాధనము గాఁజాలదు. ఇంతవర కేభోగ్యపదార్థములు లోకమునందు దుఃఖప్రవృత్తికి మూలబీజములైనవో ఆభోగ్యపదార్థములు భావికాలమునందు పరివర్తనరూపమున సుఖప్రవృత్తికి సాధనములు కాఁజాలవు. పరపీడనమును నధికసంఖ్యాకులు చేసినను స్వల్పసంఖ్యాకులు చేసినను అది దుఃఖప్రవృత్తి యందు పరిణమించుచున్నది. లెనిను నవయుగధర్మస్థాపనమునందు యూరపుతత్త్వజ్ఞులకు చిరపరిచితమైన యధిక సంఖ్యాలాభసిద్ధాంతమును గ్రహించుచున్నాఁడు గాని బుద్ధదేవునివలె మానవకల్యాణప్రయోజనమును కనుఁగొనుట లేదు. దుఃఖనివృత్తి భోగత్యాగములలో దేని యందు సంభవము అగును? యను మహాసమస్యను వర్తమానయుగము తిరిగి నిర్ణయింపవలసియున్నది. కురుక్షేత్రమునందు శోకసంవిగ్నమానసుఁడై నిశ్చేష్టుఁడై నిలువఁబడిన యర్జునునకు శ్రీకృష్ణుఁ డుపదేశించిన మహాయోగమునే లోకకల్యాణమునకై లోక మిపుడు గ్రహింపవలసియున్నది. దుఃఖనివృత్తి ప్రవృత్తిపరివృతులైన మానవులకు కేవలము ప్రవృత్తియందుఁ గాని కేవలము నివృత్తియందుఁ గాని సాధ్యము గాదు. ప్రవృత్తి నివృత్తియందు దుఃఖనివృత్తి సాధ్యము. కేవలము కర్మయోగము గాని కేవలము సన్న్యాసయోగము గాని విజయునకు దుఃఖనివృత్తిని కలుగఁజేయ లేదు. కర్మయోగ మఖండమైన ప్రవృత్తి పాశబంధములను కల్పించుచున్నది. సన్న్యాసయోగము ప్రవృత్తి మార్గమును నిరసించుచున్నది. కర్మసన్న్యాసయోగము ప్రవృత్తి నివృత్తి మార్గములను సమన్వయము చేయుచున్నది. ఫలాపేక్షారహితమైన ప్రకృతి భోక్తృత్వము బంధమునకుగాకను మోక్షమునకు సాధనంబగుచున్నది. కర్మసన్న్యాసయోగమువలన విజయునకు దుఃఖనివృత్తి గలిగినది. తీవ్రవేదన ననుభవించుచున్న లోకమునకు దుఃఖనివృత్తి భోగ-త్యాగయోగ మూలముననె కలుగఁగలదు. సకలజనులు శ్రీకృష్ణుఁ డుపదేశించినట్లు యోగారూఢులై భోగద్వేష లాభభావములను పరిత్యజించి త్యాగప్రేమసేవాభావములను భజించుటయందె దుఃఖనివృత్తి సాధ్యము.

శ్లో. భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్,
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వామాం శాంతిమృచ్ఛతి.

సంధిమహాసభ

సంధిమహాసభ 1919-వ సంవత్సరారంభమునందు వర్సేలునందు సమావేశమైనది. ఆ మహాసభయందు అమెరికాసంయుక్తరాష్ట్రములు బ్రిటిషుసామ్రాజ్యము ఫ్రాన్సు ఇటలీ జపాను మొదలగు రాజ్యములు చేరినవి. ఈ పెద్దరాజ్యములు పంచమహారాజ్యము లని

పే రొందినవి. సంధిమహాసభయందు మాంటేగు గారు బికనీరుమహారాజు భారతవర్షప్రతినిధులు. జర్మనులు సంధినియమములను జూను 20-వ తేది నంగీకరించిరి. ఆ నియమములు జర్మనురాజ్యబలమును నిర్మూలము చేసి ఆ రాజ్యమును సామాన్యరాజ్యస్థితికి మార్చుచున్నవి. జర్మనుదేశము పరివర్తనమయమై అశాంతస్థితి యందున్నది. గతించిన మూఁడు మాసములలో రాజ్యపరివర్తనముఁ జేయుటకై సైనికాధికారులు ప్రయత్నించిరి. కాని, ఇంతవఱకును ప్రజాస్వామ్యాధికారులు రాజ్యాధికారమును పూని సంధినియమములను నిర్వహించుటకు ప్రయత్నించుచున్నారు. జర్మను రాజ్యమును పూర్వదిశయందు బాల్షివికుల విప్లవమును పశ్చిమదిశయందు పరాసుల సైన్యదౌర్జన్యమును పీడించుచున్నవి. సరిహద్దుప్రాంతములందు నూతననిర్మితరాజ్యములు దేశాక్రమణముఁ జేయుచున్నవి. మిత్రమండలి కోరినట్లు జర్మనుచక్రవర్తిని వారి వశము చేయుటకు హాలండు ప్రభుత్వము నిరాకరించినది. ఈ నిరాకరణమును మిత్రమండలి రాజ్యములు ప్రతిఘటింపఁ దలఁచినట్లు సూచనలు లేవు. ఇతరాపరాధులను స్వదేశ న్యాయస్థానములందు జర్మనులు విచారించి దండించుట కంగీకరించిరి. మిత్రమండలివారు జర్మనుల వ్యవహారక్రమము నంగీకరించిరి.

జర్మనులయెడ నితరరాజ్యములకు సానుభూతి కొంత కలుగుచున్నను, ఫ్రాన్సుదేశమును మాత్రము భయభ్రాంతు లింకను బాధించుచున్న వని వ్యవహారక్రమము విశదము చేయుచున్నది. పరాసులు జర్మనుపురములైన ఫ్రాంకుఫోర్టు మొదలగు పురముల నాక్రమించుకొనినపుడు బ్రిటీషురాజ్యాధికారులు వారిని మందలింపవలసిన యవసర మేర్పడినది పరాసు రాజ్యాధికారుల సమాధానము తాత్కాలికోపశమనమును కలిగించినను పరాసుల స్వభావమునకు నిదర్శనముగ నున్నది. పరాసులు స్వప్రయోజనమునకై సంధినియమముల నుల్లంఘించి సంధిమహాసభకు దుర్బలత్వమును కలిగించిరి. ఇంగ్లాండు ఫ్రాన్సు రాజ్యములు సంధివ్యవహారములందు కాఠిన్యమును చూపుచున్నను, అమెరికాసంయుక్తరాష్ట్రములు మార్దవస్వభావముఁ జూపుచున్నవి. మే నెల నుండియు యథాప్రకారము వ్యాపారవ్యవహారములను జర్మనురాజ్యముతో నడుపుటకు సంయుక్తరాష్ట్రప్రభుత్వము తీర్మానించినది. భావికాలమందు జర్మనురాజ్యస్వరూప మెట్లు పరిణమించినను మిత్రమండలి రాజ్యములం దీ విషయమై నిర్ణీతాభిప్రాయము లే దని వర్తమానరాజ్యతంత్రము విశదము చేయుచున్నది.

ఆస్ట్రియాదేశము 1!19 సెప్టెంబరు 10-వ తేదిని సంధినియమముల నంగీకరించినది. అనేకశతాబ్దులుగా యూరపురాజ్యములకు కలహకారణమైన యాస్ట్రియా రాజ్యము నామరూపములు లేక నశించినది ఆ రాజ్యము పోయి నూతనరాజ్య మేర్పడినను కలహాంకురములు నశించిన వని విశ్వసించుట కవకాశము లేదు.

బల్గేరియాదేశము 1919 నవంబరు 27 వ తేదిని సంధినియమముల నంగీకరించినది. బల్గేరియా మెసిడోనియా త్రేసు దేశములందు తనహక్కులను విడనాడినది. నష్టపూరణమునకై మిత్రమండలికి విశేషధనమును సమర్పింప నంగీకరించినది.

శత్రురాజ్యములైన హంగరీ తురుష్కదేశములు సంధినియమముల నింకను నంగీకరింపలేదు. హంగరీరాజ్యసంధినియమము లేరూపము దాల్చినను ఆ నియమములందు లోకప్రయోజనములు విశేషముగ గనఁబడవు. తురుష్కరాజ్యసంధినియమములు మహమ్మదీయప్రపంచమును భరతవర్షమును కలవరపఱచుచున్నవి. ఇదియే ప్రస్తుతాందోళనమునకు కారణమైన ఖిలాఫత్ సమస్యకు మూలము. ఇందు మహాసమస్యలు చేరియున్నవి. క్రైస్తవమహమ్మదీయమతసమస్య పాశ్చాత్యప్రాచ్యవిజ్ఞానసమస్య యూరపు ఆసియాఖండముల సమస్య స్వజాతీయ విజాతీయసమస్య—ఇ వన్నియు ఖిలాఫత్ సమస్యకు మహాబలమును కలిగించినవి. తురుష్కసామ్రాజ్యము స్వతంత్ర మహమ్మదీయ రాజ్యములయందు ప్రధానరాజ్యము. ఆ రాజ్యము మహమ్మదీయమతపీఠమునకు మూలస్థానముగఁ బరిగణితము. మహమ్మదీయ నవహృదయము మహమ్మదీయ బలరక్షణవ్యాపనమునకు తురుష్కసామ్రాజ్యము మూలాధారమని నమ్మినది. తురుష్క యువజనకక్షి మహమ్మదీయప్రాభవవ్యాప్తి నపేక్షించుచు మహాసంగ్రామమునందు జర్మను పక్ష మవలంబించినది. జర్మనులు తురుష్కులకు మహమ్మదీయప్రపంచాధిపత్యమును నిర్ణయించిరి. తురుష్కులాశాప్రేరితులై యనవసరముగ మిత్రమండలితో ప్రతిఘటించిరి. యుద్ధసమయమందు తురుష్కులు క్రైస్తవులను చిత్రవధలకు పాలుచేసి రను నపవాదము కలిగినది. సన్నిహితప్రాగ్దేశములం దే డెనిమిది శతాబ్దముల

నుండియు మహమ్మదీయజాతులకు క్రైస్తవజాతులకు ప్రచండసంరంభము పర్యాప్తంబగుచున్నది. ఏవిధమున నైనను మహమ్మదీయపీఠమును కాన్‌స్టాంటునోపిలు నుండి వెకలింపవలయు నని యూరపు రాజ్యతంత్రజ్ఞులు తలఁచుచుండిరి. రుష్యారాజ్యము విప్లవము పాలు గాకుండిన తురుష్కుల నిర్గమన మవితర్కితముగ జరిగియుండును. జర్మనుల పరాభవము మహమ్మదీయ నవహృదయమున కాశాభంగమును గలిగించినను రుష్యా విప్లవ మాశోద్ధరణమునకు కారణ మైనది. యుద్ధము ప్రస్తుతము మహమ్మదీయప్రాభవవ్యాప్తిని మూలచ్ఛేదము చేసినది. మహమ్మదీయమతమునకు మూలావలంబనమైన తురుష్కసామ్రాజ్యము విలయము నొందినది. ఆసియా ఆఫ్రికా ఖండములందుఁ గలఁ యే మహమ్మదీయ రాజ్యమునకును మహమ్మదీయప్రాభవత్వసిద్ధికి తోడ్పుటకు ప్రతిపత్తి గాని ప్రతిభ గాని బలము గాని లేదు. యూరపుఖండమునుండి తురుష్కరాజ్యము నిర్గమించినపుడు మహమ్మదీయప్రతిభ యస్తమించు ననుభయము మహమ్మదీయహృదయములందుఁ గలుగుట సహజము. కాని కాన్‌స్టాంటునోపిలు తురుష్కరాజ్యమునకు రాజధానినగరముగ నుండుటవలన దానికి గలుగఁగల బలము మాత్రము సంశయాస్పదము.

మహమ్మదీయప్రాభవవ్యాపనమునం దైహికాముష్మికధర్మములు చేరియున్నవి. ఇరువదవ శతాబ్ది ఆరంభముతో లోకమునందు నూతనయుగ మారంభ మైనది. ఆసియాఖండమును నూతయుగ కాంతులు మేలుకొలిపినవి. జపానుదేశ మాసియాఖండవాసుల కాత్మబలమును తెలియఁజేసినది. జపానురాజ్యము ప్రసరింపఁజేసిన ప్రబోధకాంతు లాసియాఖండము నావరించినవి. రణరంగములందును వ్యాపారతంత్రమునందును పరిశ్రామికనిర్మాణమునందును జపానీయులు చూపిన ప్రావీణ్య మాసియాఖండవాసుల ప్రసుప్తబలమును వ్యక్తము చేసినది. శ్వేతజాత్యాధిక్యసిద్ధాంతము నిరాధార మైనది. ఆసియాఖండవాసుల యసహాయస్థితికి మూలకారణ మవకాశాభావము గాని సామర్థ్యాభావము గాదని ధ్రువపడినది. ఐరోపామహాసంగ్రామ మీ విశ్వాసమును వేయిరెట్లధికము చేసినది. జపానీయులు సులభముగ విజయములను పడసిరి. తెల్లజాతుల విజయములకు నల్లసైన్యములు సాధనభూతము లైనవి. శ్వేతజాతుల ధర్మపాలనసిద్ధాంతమును సాహస ధైర్య ప్రతిభలను బలప్రభావవిశ్వాసమును వివేకభావమును మహాసంగ్రామము నిర్మూలము చేసినది. మహమ్మదీయులు నూతనప్రబోధమును ఖిలాఫత్ సమస్యను సమన్వయము చేయుచున్నారు. భారతీయులును స్వజాతీయ స్వదేశోద్ధరణమునకే ప్రబోధమునె పన్నుచున్నారు.

మహమ్మదీయమతస్థాపకుఁ డైన మహమ్మదునకు అరాబియా జననస్థలము. మహమ్మదీయపీఠాధిపతులకు ప్రథమమున మక్కామెదీనాలును తదనంతరము బాగ్దాదుకాంస్టాంటినోపిలులును వాసస్థలములు. పీఠాధిపతులు మొదటను అరాబులు, తదనంతరము తురుష్కులు. ఇపుడు పీఠాధికారులు తురుష్కు లని కొందఱును అరాబు లని కొందఱును వాదించుచున్నారు. పీఠాధిపత్యము తురుష్కరాజ్యమున నిలిచియుండిన, మహమ్మదీయప్రపంచము పొందఁగల వ్యాపనమున కధికతరావకాశములు కలుగఁగలవు. పీఠాధిపత్యము అరాబియారాజ్యాధీన మైన, మహమ్మదీయప్రపంచమునకు విశేష మైన బలము కలుగఁజాలదు. అరాబియారాజ్యము యుద్ధమునకు పూర్వము తురుష్కసామ్రాజ్యమునందు సామంతరాజ్యముగ నుండెను. సంగ్రామానంతర మొక స్వతంత్ర రాజ్యముగ స్వయంనిర్ణయధర్మము ననుసరించి నిర్మింపఁబడినది. బ్రిటీషు సామ్రాజ్యాధికారుల ప్రాపకమువలన నేర్పడిన యరేబియారాజ్యము స్వయంవ్యక్తిత్వము గల రాజ్యముగ నేర్పడఁజాలదు. మహమ్మదీయ ప్రపంచబలమునకీ వ్యవహారము విశేషప్రయోజనము నొడగూర్పదు. ఖిలాఫత్సమస్య కేవలము మతసమస్య కాదనియు మహమ్మదీయప్రపంచస్వాతంత్ర్యసమస్య యనియు వ్యక్త మగుచున్నది. లోకమునకు భావికాలమునం దుపకారాపకారములు అరాబియాప్రజలవలన కలుగునో తురుష్కులవలన కలుగునో దైవమునకే యెఱుక. ప్రపంచశుభోదయము మతాధిపత్యమును రాజ్యాధిపత్యమును విడఁదీయుటయందుఁ గలదు. గాని యేకము చేయుటయందు లేదని మతకలహములు చాటుచున్నవి. మతావేశమును పూని సకలమతములవారును మానవజాతికి మహాపరాధములు జేసిన విధమును మతచరిత్రలు చాటుచున్నవి. హిందువులు క్రైస్తవులు మహమ్మదీయులు మతావేశముచే చేసిన హత్యలను సకలమత ప్రవర్తకులును గమనింపవలయును. క్రైస్తవ మహమ్మదీయ మతప్రవర్తకుల ప్రచండవాద ప్రతివాదములకు కారణంబైన ఖిలాఫత్సమస్య నీ దృష్టితో విమర్శించి నిర్ణ

యించుట ధర్మము. మహమ్మదీయప్రాభవము నీ ధర్మదృష్టితో నిర్ణయించినపుడే దానివలన లోకమునకు కలుగఁగల యుపద్రవము పోయి పరమప్రయోజనము కలుగఁగలదు. దాని నైహికదృష్టితో నవలోకించుట వలన ననర్థపరంపరలు గలుగ గలవు.

నానాజాతిసమితి

ఐరోపామహాసంగ్రామమునకు నానాజాతిసమితి నిర్మాణము మహాఫల మని పరిగణింపఁబడుచున్నది. ఆ పరిగణన మెంతవఱకు యథార్థము కాఁగలదో భావి కాలము దెలుపఁగలదు. ప్రపంచమునఁ గల యెనుబది స్వతంత్ర సామంతరాజ్యములలోను మూడువంతుల రాజ్యములు నానాజాతిసమితియందు చేరి సమితినిర్ణయముల నామోదించినవి వర్సేలు సంధిపత్రమునందు 1919 జూను 28-వ తేదిని సంతకము చేసిన రాజ్యముల వారీసమితియందు మూలసభ్యులుగ నున్నారు. బెల్జియము, బొలీవియా, బ్రజీలు, బ్రిటీషుసామ్రాజ్యము, కనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండు, ఇండియా, చైనా, క్యూబా, జెకొస్లావాకియా, ఈక్వెడారు, ఫ్రాన్సు, గ్రీసు, గ్వాటమలా, హాయాటి, హెజాజు, హాండూరాను, ఇటలి, జపాను, లైబీరియా, నికరాగ్యువ, పనామా, పెరూ, పోలాండు, పోర్చుగలు, రుమేనియా, సర్వియా, సయాము, ఉరుగ్వే, అమెరికా సంయుక్తరాష్ట్రములు మూలసభ్యత్వము వహించిన రాజ్యములు. అనంతరము మఱికొన్ని రాజ్యములు సమితియందు చేరినవి. జాతిసమితియందు స్వతంత్ర పరిపాలనము గల రాజ్యము లన్నియును రెండువంతుల రాజ్యముల సమ్మతులను బడసినప్పుడు సభ్యత్వమును పడయఁ గలవు. సమితికి ప్రధానకార్యస్థానము జినీవానగరము. సమితికి ముఖ్యప్రయోజనము అంతర్జాతీయ సాహచర్యము నభివృద్ధి చేసి అంతర్జాతీయ యోగక్షేమములను యుద్ధసహాయము లేకయే సాధించుట యని తెలుపఁబడినది. ఇందునకు సాధనములు: 1. నానాజాతుల వ్యవహారములు ధర్మమార్గమున బహిరంగపద్ధతులను నిర్వహించుట; 2 వివిధరాజ్యముల వ్యవహారము లందును అంతర్జాతీయ న్యాయసూత్రములను స్థాపించుట; 3. వివిధజాతులు నంతర్జాతీయ సంధినియమములను ధర్మైకదృష్టితో న్యాయసరణి నవలంబించుట.

సమితియందు చేరిన జాతులస్వాతంత్ర్యమును దేశములను సంరక్షించుటకు జాతిసమితి బాధ్యత వహింపఁగలదు. సమితియందు చేరిన రాజ్యములకు కలహకారణములు సంప్రాప్తము లైనపుడు పంచాయతీవిచారణ వలన నివారణోపాయము నిర్ణయింపఁబడును. సమితి నియమముల నతిక్రమించి యుద్ధమునకు దిగిన రాజ్యము మీఁద నితరరాజ్యములు శత్రుభావమును పూనఁగలవు. ప్రతిఘటించిన రాజ్యమును సామదానభేదదండోపాయములచే సన్మార్గమునకు మరల్చుట కితరరాజ్యములు పూనుకొనును. సమితియందు చేరిన రాజ్యమునకును సమితియందు చేరనిరాజ్యమునకును కలహకారణము లంకురించినపుడు చేరనిరాజ్యమును సమితియందు చేర్చి కలహకారణములను నివర్తించుటకు ప్రయత్నములు సలుపఁబడును.

నిబంధనలందు 23-వ నిబంధన వివిధదేశములందలి కార్మికులకు సౌకర్యములు కలుగఁజేయుట కేర్పడినది. కర్మోపజీవు లైన స్త్రీపురుషులు బాలబాలికలు అర్హమగు ప్రతిఫలము పొందుటకును కాలనియమానుసారముగ పనిచేయుటకును స్వదేశవాసులు న్యాయమార్గమున చూడఁబడుటకును శ్వేతస్త్రీవ్యభిచారవృత్తి నాఁపుటకును నిర్ధారణ చేయఁబడినది. సమితి నిర్ణయించిన 26 సూత్రములును సద్భావభరితములై యున్నవి. విల్సను మహాశయుఁడు తలపోసిన పదునాలుగు విషయముల లోను కొన్ని యీసూత్రములందు చేర్పఁబడినవి. జాతి సమితికి కార్యనిర్వాహకసంఘముగ తొమ్మిది రాజ్యముల ప్రతినిధులు నియమింపఁబడిరి. అమెరికాసంయుక్తరాష్ట్రములు బ్రిటీషుసామ్రాజ్యము ఫ్రాన్సు ఇటలీ జపాను రాజ్యములకు ప్రతినిధులను నియమించు నధికారము గలదు. సమితియందు చేరిన రాజ్యములకు నలుగురు ప్రతినిధుల నెన్నుకొను నధికారము గలదు. సమితి యందుఁ గల యొక రాజ్యపు వ్యవహారము వివాదాంశమైనపుడు ఆ రాజ్యమున కొక ప్రతినిధిని నియమించుటకు స్వాతంత్ర్యముగలదు. ఏ రాజ్య మైనను సమితికిఁ గల బాధ్యతలను నివర్తించిన తరువాత రెండేడ్ల గడువు పెట్టి సమితినుండి తొలఁగిపోవచ్చును.

సమితియందు చేసిన ధర్మసంస్థాపన లన్నియు శాంతిప్రతిష్ఠాపనమున కనుకూలముగ నున్నవి. కాని యుద్ధము చేసిన రాజ్యముల హృదయములందు పశ్చాత్తాపపురిస్కృతంబు లైన శాంతిబీజములు ప్రక్షిప్తము లైన వని నమ్ముటకు సూచనలు గోచరములు కాలేదు.

సకల రాజ్యములును శత్రువినాశనము నధికలాభమును గోరుచున్నవి గాని పరశ్రేయస్సహనమును గోరుట లేదు. సంధినియమములను రాజ్యవిభాగములను విమర్శించినపుడు విజయవంతము లైన రాజ్యముల ప్రయోజనము గోచరం బగుచున్నది. కాని పరాజితము లైన రాజ్యముల ప్రయోజనములు గోచరము లగుట లేదు. వియన్నా పారిస్ సంధినియమములవలె వర్సేలు సంధినియమములును ప్రబలరాజ్యభంజన ధర్మము ననుసరించి నిర్మింపఁబడినవి. ఆ సంధినియమములవలె వర్తమాన సంధినియమములును కలహ మహాబీజములకు నిలయములు. రాజ్యవిభాగములు తటస్థ రాజ్యనిర్మాణములు నష్టపూరణములు రాజ్యగ్రహణములు గత సంధి నియమములను సకలవిధములఁ బోలియున్నవి. శత్రురాజ్యదేశములు మిత్రమండలి రాజ్యములకు సంక్రమించినవి. జర్మనుల వలసరాజ్యములు మిత్రమండలి రాజ్యములకు సంక్రమించినవి. ఇటలీ సర్వియా రొమేనియా రాజ్యము లాస్ట్రియా రాజ్యభాగములను గ్రీసు ఫ్రాన్సు గ్రేటుబ్రిటను పొందనున్నవి. ఫ్రాన్సు చిరకాలము పలవరించిన యాల్సేసులొరేనులను ఇతరదేశములను పొందినది. మిత్రమండలిలోఁ జేరిన రాజ్యములన్నియు రాజ్యలాభమును ధనలాభమును పడసినవి. ఈ ప్రత్యేకలాభము లన్నియు భావికలహకారణమునకు మహాబీజము లని ప్రాజ్ఞులు గ్రహించుచున్నారు. ఆల్సేసులొరేనుమండలముల పునర్గ్రహణమునకును శత్రుసంహారమునకును ఫ్రాన్సుదేశము పరితపించినది. కలవరించినది, మహాతపంబును చేసినది. విజయము రాజ్యలాభము ఫ్రాన్సు హృదయమునకు సంతృప్తి కలుగఁజేయలేదు. నలువ దేండ్లు ఫ్రాన్సు హృదయ మనుభవించిన మహావేదననే నేఁడు జర్మనుహృదయ మనుభవించుచున్నది. ఫ్రాన్సు పొందిన తపఃఫలమునే కాలాంతరమున జర్మను హృదయము పొందఁగలదు. సంగ్రామబీజములు శాంతిఫలములను కలుగఁజేయనేరవు.

యూరపుఖండమునందలి మూఁడు వంతుల దేశములలో సంగ్రామబీజములు వికసించుచుండఁగా జాతిసమితి నిర్ణయములవలన స్థిరశాంతి లోకమునకు కలుగునని తలంచుట కేవలము భ్రమ యని తోఁచుచున్నది. విప్లవదశయం దున్న రుష్యా జర్మనీ బాల్కను రాష్ట్రములకును ఫ్రాన్సు ఇటలీ గ్రేటుబ్రిటను రాజ్యములకును బాహ్యాభ్యంతరసౌహార్దస్వభావము సమకూడినపుడే యూరపుఖండమునందును లోకమునందును స్థిరశాంతి సాధ్యము కాఁగలదు. పదునెనిమిదవ శతాబ్దియారంభమునుండియు లోకమునందు జరిగిన మహాయుద్ధములకు యూరపురాజ్యములే మూలకారణములు. యూరపురాజ్యముల మహాతృష్ణయే పంచమహాఖండములందును సంగ్రామబీజముల నాటి ప్రజానాశనముఁ జేసినది. ఐరోపా మహాసంగ్రామము యూరపురాజ్యముల తృష్ణను పెంచినది గాని తగ్గింపలేదు. లోకమునందు స్థిరశాంతి స్థాపిత మగుటకు యూరపురాజ్యము లవలంబించిన రాజ్యాక్రమణతంత్రము పోయి విల్సనుమహాశయుఁడును నితరరాజ్యధర్మజ్ఞులును సంగ్రామసమయమునందు ప్రతిపాదించిన స్వయంనిర్ణయధర్మము సకలరాజ్యములకును సమన్వయింపవలయును. యూరపురాజ్యములే అమెరికనుల ప్రతిఘటనస్వభావమునకు కారణ మని తోఁచుచున్నది. విల్సను మహాశయుఁడు ప్రతిపాదించిన జాతిసమితినిర్ణయములను సెనెటు సభ నిరాకరించినది. కేవలము త్యాగదృష్టితో యుద్ధమునందు చేరి ధర్మబలములకు విజయమును కూర్చిన యమెరికారాజ్యమువలననే లోకమునకు స్థిరశాంతి కలుగవలయును కాని మహాసామ్రాజ్యభారము వహించుచు ననేకదేశములను పాలించుచున్న బ్రిటీషురాజ్యాధికారుల సాహచర్యము వర్తమాన ప్రపంచస్థితియందు స్వయంనిర్ణయ ధర్మబద్ధమైన స్థిరశాంతిస్థాపనమునకు పరమసాధనముగ నున్నది. క్లేశబాహుళ్యసమస్యావృత మైన వర్తమాన విషమదశయందు లోకప్రవృత్తిని నిర్ణయించుటకు మహారాజ్యములు స్వీయధర్మబలసంపదలను సమర్పించి భగవత్సంకల్పమును సమర్థించును గాత!

బ్రిటిషుసామ్రాజ్యము

బ్రిటిషుసామ్రాజ్యము వర్తమానకాలమున నున్నతదశయందున్నది. విస్తీర్ణమునందును జనబాహుళ్యమునందును సహజసంపదలందును మహాబలమునందును రాజ్యాంగపరిజ్ఞానమునందును బ్రిటిషుసామ్రాజ్యమునకు సాటియైన సామ్రాజ్యము లోకమునందు నొకటి లేదు. సామ్రాజ్యమునందుఁ గల భిన్నజాతులు భిన్నమతములు భిన్నప్రయోజనములు భిన్నస్వత్వములు భిన్నలక్ష్యములు సామ్రాజ్యభారమును దుర్భరము చేయుచున్నవి. యుద్ధనిర్వహణమునందు బ్రిటిషురాజ్యనీతిజ్ఞులు చూపిన రాజ్యాంగపరిజ్ఞానము బ్రిటిషు ప్రజల సామర్థ్యమునకు

నిదర్శనము. లోకప్రవృత్తియందు వ్యక్తులు రాజ్యములు భగవద్దత్తము లైన విజ్ఞానబలసంపదలను లోకోద్ధరణమునకై వినియోగించుట భగవత్సంకల్పము. భగవంతుఁడు ప్రసాదించిన బుద్ధిబలసంపదలను సత్పురుషులు యజ్ఞార్థము వినియోగించి కృతార్థు లగుదురు. స్వార్థపరాయణులు స్వార్థమునకై వినియోగించి పాపభాక్కు లగుచున్నారు.

శ్లో. యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః,
భుంజతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్.

బ్రిటిషు ప్రజలు తమ సామ్రాజ్యబలసంపదలను లోకకల్యాణమునకు వినియోగించినపుడే భగవత్సంకల్పము సఫలము కాఁగలదు.

వర్తమానకాలమునందు బ్రిటిషుసామ్రాజ్యమును క్లిష్టమైన బాహ్యాభ్యంతరసమస్యలు ప్రతిఘటించుచున్నవి. గ్రేటుబ్రిటనునందు కార్మికుల సమస్య తీవ్రతఁ దాల్చుచున్నది. ఐర్లాండునందు సిన్‌ఫీనరులు చెలరేఁగుచున్నారు. ఈజిప్టునందు జాతీయవాదులు ప్రబలుచున్నారు. భరతఖండమునందు రాజ్యాంగసంస్కరణములు ఖిలాఫత్ సమస్య మహాందోళనమును కలుగఁజేయుచున్నవి. దక్షిణాఫ్రికా మధ్యమాఫ్రికా దేశములందు శ్వేతప్రజలు భారతీయులను స్థానభ్రష్టులఁ జేయ సమకట్టుచున్నారు. బొల్షివిక్కులు సామ్రాజ్యమునందు విప్లవవ్యాపనముఁ జేయఁ దలపెట్టుచున్నారు. ఈ విషమపరిస్థితులలో, సామ్రాజ్యభారమును సంయుక్తమంత్రివర్గము లాయడ్ జార్జి ముఖమున నిర్వహించుచున్నది. ప్రధానమంత్రి లాయడ్ జార్జి చతురోపాయములచే సామ్రాజ్యభారమును వహించుచున్నాఁడు. ప్రధానమంత్రిని పదచ్యుతునిఁ గావించుటకై చేసిన ప్రయత్నములు విఫలము లైనవి. సంయుక్తపక్షబలము ప్రబలముగ నున్నది. పార్లమెంటునం దిపుడు సంయుక్తపక్షసభ్యులు 470 మంది, వ్యతిరేకసభ్యులు 307 మంది గలరు. అందు కార్మికులు 65 మంది, సంయుక్తవాదులు 48 మంది, లిబరలులు 33 మంది, సిన్‌ఫీనరులు 73 మంది, జాతీయవాదులు 7 మంది, స్వతంత్రులు 10 మంది గలరు.

యుద్ధానంతరము కార్మికపక్షమునకు బలము కలిగినది. కార్మికపక్షబలము క్రమముగ నభివృద్ధిఁబొందుచున్న విధము నుపనియోజనములు వెల్లడి చేయుచున్నవి. ఉపనియోజనములలో కార్మికుల సమ్మతులు వేలకొలఁది హెచ్చినవి. కార్మికుల సంఘములందు ముప్పది లక్షల సభ్యులు గలరు. భావికాలమున బ్రిటిషు పరిశ్రమల యోగక్షేమములు కార్మికుల యధీనము ననే గలవు. గత సంవత్సరము గ్రేటుబ్రిటనునందు 1157 సమ్మెకట్టులు జరిగినవి. అందు 24,82,000 మంది పనివాండ్రు చేరియుండిరి. పనివాండ్రు ఎక్కువ జీతమును తక్కువ కాలమును కోరుట పరిపాటి అయినది. వారమునకు 48 గంటలు పని కోరుచున్నారు. ఈ సమ్మెకట్టులలో సెప్టెంబరు మాసమున జరిగిన రైలు పనివాండ్ర సమ్మెకట్టును, మార్చి మాసమున జరిగిన గనుల పనివాండ్ర సమ్మెకట్టును, ప్రముఖములు. సామాన్యముగ సమ్మెకట్టులయందు పనివాండ్రకు విజయము కలిగినది. అధికవ్యయమును పదార్థనిర్మాణవ్యయమును వృద్ధిచేసి సకలపరిశ్రమలకును దుర్బలత్వముఁ గలిగించినది. ఇంగ్లాండునందు గనుల పనివాండ్రకును రైలు పనివాండ్రకును యానముల పనివాండ్రకును గలిగిన సంయోగమువలన కార్మికత్రితయమునకు ఫలము కలిగినది.

గతసంవత్సరము బొగ్గు గనుల పనివాండ్ర స్థితిగతులను విచారించుటకై నియమింపఁబడిన సాంకీపంచాయతీసభాతీర్మానము బొగ్గు పరిశ్రమమునందు నూతన ధర్మమును స్థాపించినది. సాంకీనివేదనమునందు పనివాండ్రకు దినమునకు 2 షిల్లింగులు హెచ్చించుట (2) దినమునకు ఆఱు ఏడు గంటలు పని చేయుట (3) గనులు రైలు మార్గములు మున్నగు ముఖ్యపరిశ్రమలను జాతీయస్వామ్యాయత్తము చేయుట ముఖ్యవిషయములు. సంకీనివేదనమున కనురూపముగ జీతములు హెచ్చించుటకును కాలనియమముఁ జేయుటకును పార్లమెంటునందు శాసనము నిర్మింపఁబడినది. జాతీయస్వామ్యము విషయమై కార్మికులకును ధనస్వాములకును ప్రబల మైన సంరంభము సంప్రాప్తము కానున్నది. కార్మికుల జయాపజయములను నిర్ణయించుటకు భావికాలమున ప్రజాసంపత్స్వామ్యసమస్య భయంకరరూపముఁ దాల్పఁగలదు. ధర్మపునర్నిర్మాణసమస్యయందీ సమస్యకు మహాబలము కలుగఁగలదు.

ప్రత్యక్షాచరణము

కార్మికపక్షమునకు క్రమముగ రాజ్యాంగరంగమున బలము కలుగుచున్నను, ప్రత్యక్షాచరణాయుధప్రయోగము కార్యసాధనమునకు మూలమని యువ

జనవర్గపు విశ్వాసము నమ్ముచున్నది. కార్మికవర్గము స్వీయ సంకల్పములను సిద్ధింపఁజేసికొనుటకు కార్మిక ప్రతినిధులు గలరు, సమ్మతులు గలవు. నియోజకవర్గము గలదు. పారిశ్రామికసమస్యలను రాజకీయలాభములకై ప్రయోగించుట సంక్షోభద్రవమునకు కారణమగును కాని ధనస్వామ్యాల నష్టమునకు కారణము కాజాలదని సంయుక్త పక్షమువారు వాదించుచున్నారు. కార్మికమహాసభయందీ విషయము స్థిరపడకపోయినను కార్మికజనాభిప్రాయము ప్రత్యక్షాచరణమున కున్ముఖముగ నున్నట్టులు తోఁచుచున్నది. భావిసాంఘికసంరంభమునందు ప్రత్యక్షాచరణము జాతీయస్వామ్యము కార్మికుల శక్తిపాత్రముగఁ బ్రయోగింపఁబడుట సంభవము. కార్మిక పరివర్తన పరిణామఫలమును వర్తమానపరిస్థితులందు నిర్ణయించుట దుస్తరము. భావిప్రపంచప్రవృత్తిని వర్ణించుచు లాయిడు జార్జి గారు తెలిపిన సద్భావములు లోకమున కాదర్శములుగ నుండఁగలవు :

"ప్రపంచమునందు నవజీవనప్రవృత్తికి లక్షుల కొలఁది వీరులు పోరాడిరి. వారి విషయమున చేసిన ప్రతిజ్ఞలను పాలింపలేని మన మగౌరవమునకు పాలగుదుము. ప్రాచీనజీవనప్రవృత్తి యంతము నొందవలయును. ఆ ప్రపంచప్రవృత్తియందుఁ గల దారిద్ర్యము దుఃఖము నిర్వ్యాపారము దేహక్లేశము నిరాధారత్వము మొదలగు దుఃఖకారణములు పోవలయును. పక్షాభిమానమును పరిత్యజించి సకల జనులును స్వకర్మఫలభోక్తృత్వమున కనురూపమైన నవప్రవృత్తినిర్మాణమునకు తోడ్పడవలయును."

ప్రధానమంత్రిముఖవినిర్గతములగు సద్భావములు సకలజాతులకు నాదర్శభూతములు. నవప్రవృత్తి నిర్మాణము భరతఖండమున మిగుల నవసరం బని దేశమునందు ప్రాప్తం బగుచున్న నిత్యసంరంభము వ్యక్తీకరించుచున్నది. భారతనాయకానుచరులును మంత్రివర్యుఁ డుపదేశించిన రీతి నాత్మోత్కర్షపురస్కృతంబైన పక్షాభిమానమును మానిపవిత్రమైన మానవాభిమానమును వహింతురుగాత!

సంగ్రామనిర్వహణమునకు గ్రేటుబ్రిటను అపారమైన ద్రవ్యమును వ్యయము చేసినను, దేశార్థికస్థితి శుభస్థితియందు కల దని యాయవ్యయములు వ్యక్తము చేయుచున్నవి. గతసంవత్సరాయము 11,6,86,50,000 నవరసులు; వ్యయము 1,64,22,95,000 నవరసులు. అధికవ్యయము 47,36,45,000 నవరసులు. ఈ సంవత్సరము బడ్జెటునందు వ్యయము 1,11,74,52, 000 నవరసులు; ఆదాయము 1,13,16,50,000 నవరసులనియు నధికాదాయము 16,40,00,000 నవరసు లనియు కోశాధ్యక్షుఁడు ఛేంబర్లిను గారు మదింపు వేసిరి, సంవత్సరమున కప్పులమీఁది వడ్డీకిఁగాను ఇంగ్లాండు 40,00,00,0,00 నవరసులను చెల్లింపవలసియున్నది. అయినను, అప్పుల మీఁద నితరరాజ్యము లీయవలసిన మొత్తమును విశేషముగ కలదు. ఆదాయము నభివృద్ధి చేయుటకు క్రొత్త పన్నులు విధింపఁబడినవి. బ్రిటిషు ద్వీపములందు మద్యాదాయము దినదినాభివృద్ధిఁ గాంచుచున్నది. మద్యపానమునకై 1918-వ సం॥ నందు 25,93,00,000 నవరసులు వ్యయము చేయఁబడినవి. యుద్ధకాలములో 1,00,00,00,000 నవరసులు మద్యపానమునకు వ్యయము చేయఁబడినట్లు మదింపు వేయఁబడినది. అమెరికాయందు మద్యపాననిషేధమును బోధించిన జాన్సను గారింగ్లాండునందును నిషేధమును బోధింప నుద్యమించుచున్నారు. బ్రిటిషుద్వీపములయాదాయమును భరతఖండాదాయముతోఁ బోల్చినపుడు హిందూదేశపు దరిద్రస్థితి వ్యక్తమగుచున్నది. అయినను, అధికారులు హిందూదేశార్థికస్థితిని వ్యవహారములందు గమనింపకుండుట సంతాపకరము. గత సం॥ర వ్యయమాదాయమును మించినను ప్రజాయోగక్షేమమునకు మూలబీజములైన గృహనిర్మాణము శిశురక్షణము ఆరోగ్యపోషణము విద్యాప్రదానము మొదలగు మహద్విషయములకు కోట్ల నవరసులు వ్యయము చేయుట కేర్పాట్లు చేయఁబడినవి. ఆర్థికపత్రసమర్పణ సమయమునందు ఛేంబర్లిను గారు తెలిపినటు లార్థికస్థితియందు బ్రిటిషుద్వీపము లద్వితీయస్థానము నలంకరించుచున్నవి.

ఐర్లాండు

బ్రిటిషు రాజనీతిజ్ఞులను ప్రతిఘటించుచున్న విషమసమస్యలలో ఐర్లాండు సమస్య క్లిష్టముగ నున్నది. గడచిన యెన్నికలలో సిన్‌ఫీనరులు 73 స్థలముల నాక్రమించుకొనఁగలిగిరి. సిన్‌ఫీనరుల నాయకుఁడు డివేలెరా కారాగృహమునందు బద్ధుఁడై యుండెను. సిన్‌ఫీనరులు స్వదేశమున స్థాపింపఁ దలపెట్టిన రిపబ్లికునకు డీవేలెరాను అధ్యక్షునిఁ జేసిరి. సిన్‌ఫీనరులు స్వపరిపాలనమును స్థాపించుటకును బ్రిటీషుపరిపాలనమును దుస్తరము చేయుటకును సమకట్టిరి. గతసంవత్సరారంభమున సిన్‌ఫీనర్ల సభలో "స్వపరిపాలనమును నిర్మా

లము చేసి స్వపరిపాలనమును స్థాపించుటకు కృతనిశ్చయులము. ఆంగ్లేయధర్మమును ఐర్లాండు ధర్మమును విముక్నించుటవలన జాతీయస్వాతంత్ర్యమును కాపాడుటకు శాశ్వతపోషణము గలుగవలయును." అని తీర్మానింపఁబడినది. సిన్‌ఫీనరులు పంపిన యీ సందేశము నెవ్వరును విశ్వసింపలేరు. అది యమెరికారాజ్యమునందు మాత్రము కొంత సంచలనము గలిగించినది. గతసంవత్సరమధ్యభాగమునందు డీవేలెరా చెఱసాల నుండి తప్పించుకొని అమెరికాదేశము చేరెను. అచట 20,00,000 నవరసులను దేశప్రయోజనములకై పొందఁగలిగెను. ఆ ద్రవ్యసహాయమువలనను ఇతరసాధనములవలనను సిన్‌ఫీనరులు తమ దేశమునందు హత్యలను చేయుచున్నారు. సంక్షోభము నభివృద్ధి చేయుచున్నారు. ఈ సంక్షోభపరిణామము నిప్పుడు నిర్ణయించుట దుస్తరము. దినదినాభివృద్ధి చెందుచున్న క్రూరహత్యలు దోపిడులు దౌర్జన్యములు మతాధిపతులకు సయితము విషాదమును గలిగించుచున్నవి.

ఆస్క్విత్తుమంత్రివర్గము శాసించిన స్వరాజ్యశాసనమును సర్ ఎడ్వర్డు కార్సన్ ప్రభృతులు ప్రతిఘటింపఁదలపెట్టినవిధము లోకమునకు సువ్యక్తము. ప్రధానమంత్రి లాయడ్ జార్జి వేఱొకశాసనమును గతమాసమున సిర్మింప నమకట్టెరు. ఆస్క్విత్తుశాసన మైర్లాండు సమస్య నేకదృష్టితో నిర్ణయించుట కేర్పడినది. అపుడు లిబరలు పక్షమునకు బల మధికముగా నుండెను. లిబరలు పక్షము జాతీయవాదులకు సానుభూతిఁ జూపినది. లాయడ్ జార్జి గారి శాసన మైర్లాండుసమస్యను ద్వైధీభావదృష్టితో చూచుచున్నది. ఐర్లాండునందు రెండు భాగములను స్థాపించుచున్నది. అలస్టరు భాగమునకు ప్రత్యేకపరిపాలనము నొడఁగూర్చుచున్నది. అయిర్లాండు దేశము నీ విధముగ విభజించి రెండు భాగములందును వేఱువేఱు పరిపాలనవ్యవస్థలను స్థాపించుటకు జాతీయవాదులు సమ్మతింపరు. సర్ ఎడ్వర్డు కార్సను గారి యాశీర్వాదము వడసిన శాసనమును జాతీయవాదులు దీవింపఁజాలరు. వర్తమానకాలమునందు సంయోగవాదుల బల మధికముగ నున్నది. పార్లమెంటునందు నూతనశాసన మనతికాలమున నామోదిత మగుట సహజము. కాని, ఈ శాసన మెవరికిని తృప్తి గలుగఁజేయ దని డిల్లియను ఆస్క్విత్తు గార్ల ప్రసంగములు వ్యక్తము చేయుచున్నవి: అయిర్లాండునందు కనడారాష్ట్రములందు గల స్వపరిపాలనమును స్థాపించుటకు అల్‌స్టరు వాసులు నంగీకరించుచున్నారు. కాని అయిర్లాండువాసుల కందఱకును నీ విషయమై సంయోగాభిప్రాయమెట్లు గలుగునో కాలము నిర్ణయింపవలయును: సామ్రాజ్యవాది యైన కార్సను గారికిని రిపబ్లికనువాది యైన డివేలెరా గారికిని సాహచర్యము సాధ్యమా? అయిర్లాండునకు సంపూర్ణస్వాతంత్ర్యము నొసఁగుట కాంగ్లేయు లెవరును సమ్మతించుట యసంభవము. సామ్రాజ్యాంతర్గత మైన స్వరాజ్యము నొసంగుట సాధ్యము. దేశక్షేమాభిలాషు లైన సకలపక్షములవారును దేశక్షేమమునకై భిన్నాభిప్రాయములను విడిచి స్వరాజ్యస్థాపనము చేయుట బ్రిటిషుసామ్రాజ్యబలమునకును, అయిర్లాండు క్షేమమునకును పరమసాధనము కాఁగలదు.

ఈజిప్టు

ఈజిప్టునందును అయిర్లాండునందువలె సంక్షోభ మేర్పడినది. ఈజిప్టు బ్రిటీషుసామ్రాజ్యమునందలి సంరక్షితరాజ్య మని విల్సను మహాశయుఁ డంగీకరించెను. ఈజిప్టు జాతీయవాదులు స్వతంత్రపరిపాలనమును స్థాపింప నమకట్టిరి. జాతీయవాదులు సంధిమహాసభయందు జాతీయాశయములను ప్రకటింప నుద్యమించిరి. జాతీయవాదనాయకులు నిర్బంధప్రవాసమునం దుంచఁబడిరి. ఈజిప్టులో కలవర ముదయించి హత్యలు జరిగినవి. మఱియు బ్రిటీషు సైన్యాధికారులు సైనికులు వధింపఁబడిరి. దేశమున సైనికశాసనము ప్రయోగింపఁబడినది. స్వదేశీయోద్యోగస్థులు మూఁడు దినములు కట్టు కట్టి పని చాలించుకొనిరి. అలెంబె సేనాధ్యక్షుఁడు రక్షకుఁడుగ నియమింపఁబడెను. మంత్రిని చంపుటకు సెప్టెంబరు మాసమున ప్రయత్నములు చేయఁబడినవి. అక్టోబరునందు ఆలెంబరు ప్రభుపాలకుఁడుగ నియమింపఁబడెను. రాజ్యాంగవిధానమును నిర్ణయించుటకు మిల్నరుపంచాయతీసభ నియమింపఁబడినది. జాతీయవాదులు మిల్నరు పంచాయతీసభను బహిష్కరించిరి. మిల్నరుగారు తమనివేదికను పార్లమెంటున కచిరకాలముననే సమర్పింపఁగలరు. వారి నివేదిక మాంటుఫర్డు నివేదికకంటె నుదారతరముగ నుండు నని తలఁచెదము. ఈజిప్టునందు ప్రవర్ధమానం బగుచున్న సంక్షోభము సామ్రాజ్యబలమునకు కంటకముగ నున్నది.

దక్షిణాఫ్రికాయందు జాతీయవాదులు వియో

గమును స్వతంత్రపరిపాలనమును గోరుచున్నారు. మెసపొటేమియాయందు దరాబు లపుడపుడు హత్యలను చేయుచు రాజ్యభారవహనమును దుర్భరము చేయుచున్నారు. అరాబియాయందును పరిష్యాయందును బ్రిటీషుసామ్రాజ్యము ధర్మరక్షణభారమును స్వీకరింప నంగీకరించినది. సామ్రాజ్యాంతర్భాగములందు ప్రజ లన్నాతురులై పరితపించుచున్నారు. మహమ్మదీయప్రపంచమును ఖిలాఫతు సమస్య కల్లోలపఱచుచున్నది. బ్రిటిషుసామ్రాజ్యమునందు 10,00,00,000 మంది మహమ్మదీయులు గలరు. మహమ్మదీయుప్రసన్నత్వము సామ్రాజ్యశాంతి కత్యంతావశ్యకము. ఈ విషమపరిస్థితులందు సామ్రాజ్యధర్మసంరక్షణమునకు గల సాధకబాధకము లను రాజ్యాధికారులు గ్రహించి సామ్రాజ్యబలమును ధర్మనిర్వహణమునకు వినియోగపఱచుటకు భగవదనుగ్రహమువలన ప్రయత్నింతురు గాత!

భరతవర్షము

భరతవర్షము బ్రిటిషుసామ్రాజ్యమునకు మకుటమను నార్యోక్తి నైరోపాసంగ్రామము సహస్రవిధముల సమర్థించినది. ఫ్లాండెర్సులో సంకటదశయందు, భారతయోధులు యూరపియనుసభ్యత్వమును సంరక్షించిరి. యుద్ధనిర్వహణమునకు భరతఖండము తోడ్పడిన విధము లాయడ్ జార్జి, కర్జను ప్రభువు, షెమ్సుఫర్డు ప్రభువు మొదలగు రాజనీతిజ్ఞులు ప్రశంసించిరి. హిందూదేశము యుద్ధనిర్వహణమునకు పది లక్షల యోధులను పది లక్షల పరిచారకులను సమకూర్చినది. బ్రిటీషుద్వీపవాసులకును రణరంగమందలి సైనికులకును నాహారపదార్థముల నందఁజేసినది. కోట్ల రూప్యములను సహాయార్థము సమర్పించినది. పూర్వరంగములందు యుద్ధసామగ్రులను సమకూర్చినది. మెసపొటేమియా పలస్తీను రంగములందలి విజయములకు భారతయోధులే మూలకారకు లని బ్రిటీషు రాజనీతిజ్ఞులు తెలిపియుండిరి. దరిద్రదశయందున్న భరతఖండము రణరంగములందలి సైన్యవ్యయభారము వహించినది. 1918 సంవత్సరమున 2,00,000 అధికసైనికుల వ్యయభారమును భరించుట కంగీకరించినది. ఈవ్యయము 4,50,00,000 సవరను లగును. 1916 సంవత్సరమునందు 100,000,000 సవరనుల నుచితముగ సమర్పించినది. బ్రిటిషుదేశమునకై భరతఖండము 110,000,000 సవరనులను సామగ్రికై వ్యయము చేసినది. హిందూదేశమునుండి మిత్రమండలికి 40,000,000 సవరనుల యాహారపదార్థములు పంపఁబడినవి. అనేకకోట్ల రూప్యములు విలువగల బట్టలు సంచులు కంబళ్లు లోహములు లోహసామగ్రులు బాగుగ మిత్రమండలి రాజ్యములకు పంపఁబడినవి. రోగార్తులకు రాజులు ప్రజలు లక్షలరూప్యములను దానముచేసిరి. జాతీయవికాసమున కవకాశములు లేని భరతవర్షము బ్రిటిషుసామ్రాజ్యరక్షణమునకు సకలసంగ్రామరంగములయందు నపార మైన సహాయము చేయఁగలిగినది. జాతీయవికాసమునకు సంపూర్ణావకాశము లుండినప్పుడు ముప్పది మూడు కోట్ల ప్రజలును నపార మైన సహజసంపదలును గల భరతఖండము సామ్రాజ్యసంరక్షణమునకు మహత్తర మైన సహాయము చేయఁగలిగియుండును. బ్రిటిషురాజనీతిజ్ఞులు నిరంకుశపరిపాలనమువలన భరతఖండజాతీయజీవనప్రవాహమున మందగమనము కలిగినది. లోకావృతం బైన స్వజాతీయప్రత్యభిజ్ఞానము భారతీయుల హృదయములం దుదయించినది. నిరంకుశాధికారాచ్ఛాదిత మైన యధికారవర్గదృష్టికి మాత్ర మీ ప్రత్యభిజ్ఞానము నరవగాహముగ నున్నది. విజాతీయు లైన యాంగ్లేయులు భారతజాతీయహృదయస్వరూపమును గ్రహించుట దుష్కరము. పరాధీనరాజ్యములం దీకారణముననే సజాతీయవిజాతీయవిజ్ఞానములకు సంరంభము సంప్రాప్త మగుచుండును ఈ సంరంభమునందు చైతన్యము గల సజాతీయవిజ్ఞానమునకు విజయము సంప్రాప్త మగుచుండును. విల్సను మహాశయుఁడు ప్రతిపాదించిన స్వయంనిర్ణయధర్మమును పోషించుటకు సజాతీయవిజ్ఞానసంరక్షణమే మూలబీజము. లోకప్రవృత్తియందు సకలజాతులును దేశకాలస్థితి కనురూపముగ వికసించుచున్నవి. జాతీయవికాసమునందు వివిధజాతులు భిన్నమార్గముల నవలంబించినను సకలమార్గములును ప్రపంచప్రవృత్తికి సాధనాంతరములుగ నుండఁగలవు. జాతీయప్రయోజనమును జాతీయదృష్టితో చూచినపుడే ప్రవృత్తియందలి మహావిలాసము గోచరం బగుచున్నది. దురహంకారపూరితు లైన విజాతీయులు పరాధీనజాతుల విజ్ఞానమును నాశనము చేయుట సామాన్యముగ సంభవించుచున్నది.

భరతఖండమునందు విజాతీయసజాతీయవిజ్ఞానములకు సంరంభము చిరకాలమునుండి గలుగుచున్నది. గ్రీకులు హూణులు యవనులు మహమ్మదీయులు

యూరపీయులు తమతమ విజ్ఞానమును వ్యాపింపఁజేయుటకు చేసిన ప్రయత్నములను దేశచరిత్రము బహుభంగుల తెలుపుచున్నది. కాని జాతీయప్రత్యభిజ్ఞానమునకు పాశ్చాత్యవిజ్ఞానసంసర్గమువలన కలిగిన వికలత్వమింతఁ ఆకెప్పుడును కలుగలేదు. భారతీయుల భావములు భాషలు మతసాంప్రదాయాచారములు చిత్తప్రవృత్తులు పాశ్చాత్యవిజ్ఞానాచ్ఛాదితములై జడత్వముఁ దాల్చినవి. ఆకోన్మల్లంఘనము పరప్రకర్షణము భారతీయప్రవృత్తికి సహజావస్థగఁ బరిణమించినవి. ఈ నిశ్చలదశలో మహాసంగ్రామము సంప్రాప్తమై భారతీయులందు ప్రత్యభిజ్ఞానము నుదయింపఁజేసినది. ఆంగ్లేయ రాజనీతిజ్ఞులు భారతజాతీయభారము వహించుచున్నట్టు ప్రచారము చేయుట పరిపాటి యైనది. సంగ్రామ మా ప్రగల్భముల నంతము నొందించినది. భారతీయులకు మహాసంగ్రామ మాత్మస్వరూపమును స్ఫురింపఁజేసినది. బంకించంద్ర చట్టోపాధ్యాయుఁడు సంకీర్తనము చేసిన మాతృస్వరూపము మనోగత మైనది.

వందే మాతరమ్.

సుజలాం సుఫలాం మలయజశీతలాం
సస్యశ్యామలాం మాతరం—వందే మాతరం.
శుభ్రజ్యోత్స్నా పులకితయామినీమ్
ఫుల్లకుసుమితద్రుమదళశోభినీమ్
సుహాసినీం సుమధురభాషిణీమ్
సుఖదాం వరదాం మాతరం—వందే మాతరమ్.
త్రింశత్కోటికంఠకలకలనినాదకరాళే
ద్వాత్రింశత్కోటిభుజధృతఖరకరవాళే
కథయంతి జనాస్త్వాం కథం మాతరబలాం
బహుబలధారిణీం నమామి తారిణీం రిపుదలవారి
ణీం మాతరం—వందే మాతరం.

భారతజాతీయజీవనప్రవృత్తియందు సకలమును నూతనాకృతిని దాల్చినది. స్వరాజ్యస్థాపనము జన్మస్వాతంత్ర్యముగాని పరరాజ్యదేయము గాదనుభావము ప్రజ్వలినది. భారతీయులను బలిష్ఠమగు పాశ్చాత్యాధికారవ్యామోహము విడిచినది. ప్రపంచావృత మైన స్వాతంత్ర్యప్రకాశ మావరించినది. అధికారవ్యామోహమునకును జాతీయప్రకాశమునకును పర్యాప్తం బైన ప్రచండసంరంభమును గతవత్సరమునందు పర్యాప్తం బైన రాజ్యాంగజీవనచరిత్రము వ్యక్తము చేయుచున్నది.

మాంటుఫర్డు రాజ్యాంగ నివేదిక ననుసరించి రాజ్యాంగసంస్కరణశాసనము పార్లమెంటునందు ప్రవేశమును పొందినది. ఆ చిత్తుశాసనము శాసనరూపమును నిర్విఘ్నముగ తాల్చుటకు పార్లమెంటు జాయింటుకమిటీవిమర్శనమున కాశాసనము సమర్పితము. జాయింటుకమిటీయందు నార్తంబరులాండుప్రభువు, క్రూప్రభువు, సెల్బోరను ప్రభువు, బ్రోడీను ప్రభువు, ఐలింగ్టను ప్రభువు, సైడెన్హాము ప్రభువు సింహాప్రభువు, బెన్నెటు, సర్ హెనికెయికు, మాంటేగు, మేజరు ఆర్మ్స్బి, సర్ జాన్ డి. రీసు, స్ప్రూరుగారులు సభ్యులు. సంయుక్తోపసంఘమునకు సెల్బోరను ప్రభు వధ్యక్షుఁడు. సంయుక్తోపసంఘసమక్షమున సాక్ష్యము నిచ్చుటకు భిన్నపక్షములవారు చేసిన ప్రయత్నములు నిందలకును నసూయలకును కారణంబు లైనవి. మాంటుఫర్డు నివేదిక పుట్టించిన విభేదములను భిన్నపక్షావలంబకులు సంయుక్తోపసంఘసమక్షమున బలపఱచిరి. సంయుక్తోపసంఘ సమక్షమున నిచ్చిన సాక్ష్యమును (1) అధికారసాక్ష్యము (2) అనధికారసాక్ష్యము అని ద్వివిధముగ విభజింప నగును. అధికారాభిప్రాయము నందు క. సైడెన్హామువర్గము సంస్కరణములకు పరాఙ్ముఖులు. గ. ఆంగ్లేయోద్యోగస్థులు అర్ధాంగీకారపరులు; చ. వర్తమాన ప్రభుత్వోద్యోగస్థులు మాంటుఫర్డు నిర్దిష్ట మైన ద్విరాజ్యాంగవిధానానుమోదకులు. జ. అనధికారులు. ట. బ్రాహ్మణేతరులు. సైడెన్హామువర్గ మిత్రులు. సంస్కరణపరాఙ్ముఖులు. త. మితవాదులు. మాంటుఫర్డువిధానరూప మైన సంస్కరణమున కామోదకులు. ప. జాతీయవాదులు. జాతీయమహాసభా ప్రతిపాదిత సంస్కరణాకాంక్షులు. ఈ వివిధపక్షముల వారి పక్షమున 70 మంది సాక్ష్యము నిచ్చిరి. వారిసాక్ష్యము 590 పుటలయందు 10176 ప్రశ్నోత్తరములరూపమున ప్రచురింపఁబడినది. దానియందలి ముఖ్యాంశముల నైనను ప్రచురించుట దుస్తరము. కాని సంస్కరణశాసనస్వరూపమును గ్రహించుటకు భిన్నపక్షములవాదముల సారాంశమును గ్రహించుట యవసరము.

సైడెన్హాముప్రభువుగారు విశాలమైన సంస్కరణములు బ్రిటీషుసామ్రాజ్యక్షేమమునకును హిందూదేశా



The 'Seventh Andhra Conference, Anantapur　　సప్తమాంధ్రమహాసభ, అనంతపురము

The Reception Committee, Andhra Conferences, Anan'apur



ఆంధ్రమహాసభల సన్మానసంఘములు, అనంతపురము

The Cochin Maharajah's Family, and Dewan

కొచ్చిను మహారాజకుటుంబము, దివాను

భ్యుదయమునకును ప్రతిబంధకము లని వాదించిరి. కారణము నిరంకుశాధికార ప్రియత్వము. విద్యావంతుల పొడ వీరికి గిట్టదు. విద్యావంతులు రాజ్యాధికారమును వశము చేసికొనెద రనియును ప్రజాస్వామ్యము మాటలయందుమాత్ర ముండు ననియును వీరు వాదించిరి. రాజ్యాంగసంస్కరణము లనర్థదాయకము లని ఘోషించెడి బ్రాహ్మణేతరనాయకులతో వీరికి మిత్రత్వము గలిగినది. సకలదేశములందును విద్యావంతులు ప్రజానాయకులుగ నుందు రను సామాన్యవిషయమును వీరు మఱచుట విచిత్రముగ నున్నది. బ్రాహ్మణేతర ప్రతినిధులు రావుబహాదరు రెడ్డినాయుడుగారును రామారాయణింగారును కులప్రాతినిధ్యము కులనియోజకవర్గ మేర్పడిన సంస్కరణములవల్ల సుముఖత్వముఁ దెలిపిరి. పంచములవిషయమై బ్రాహ్మణులను దూఱుచు నాయుడుగా రారోపించిన నిందలు సత్యదూరములై గర్హ్యములుగ నున్నవి. నాయుడుగారి నావహించిన బ్రాహ్మణభయము విచిత్రముగ నున్నది. సింహాప్రభువుగారి ప్రశ్నలు రెడ్డినాయుడుగారిని నిరుత్తరుని జేసినవి. పంచమగృహములందు నాయుడుగా రెన్నినాళులు సేవను జేసినదియును వారిమిత్రులును స్వగ్రామవాసులుఁ దెలుపగలరు. భారతప్రభుత్వము ద్విరాజ్యాంగవిధానము నామోదించినది. సామ్రాజ్యప్రభుత్వమునందు సంపూర్ణాధికార మభేద్యముగ నుండవలయు నని వారు కోరిరి. కార్యనిర్వాహకసభయందును శాసనసభయందును రాజ్యసభయందును నిరంకుశదుర్గము దుర్భేద్యముగ నుండవలయు నని ప్రభుత్వప్రతినిధి మెస్టనుప్రభువు ప్రతిపాదించెను. మంత్రాంగసభయం దిరువురు భారతీయులు మాత్ర ముండవలయును. శాసననిర్మాణసభ కార్థికవ్యవహారనిర్ణయాధికార ముండఁజనదు. రాజ్యసభకు సమర్థాధికార ముండవలయును. ప్రజాయత్తశాఖలు స్వల్పముగ నుండవలయును. సమర్థనాధికారము మహోపసంఘాధారమున రాష్ట్రపాలకుల కుండవలయును. సంస్కరణముల ననంతపాశబద్ధములను జేసి నిర్వీర్యముఁ జేయుట ప్రభుత్వప్రతినిధుల సంకల్పము. అనధికార ప్రతినిధులయందు బ్రాహ్మణేతర ప్రతినిధుల వాదము విచిత్రముగ నున్నది. కులప్రాతినిధ్యము కులనియోజకవర్గము గలిగినపుడు సంస్కరణము లవసరములు. ఇవి లేనపుడు సంస్కరణము లనుపయోగములు. కులప్రాతినిధ్యముతో సంస్కరణము లవసరము లగు నరుట యొక వింత. చెన్నరాష్ట్ర నివాసులను పాటించి భరతఖండము నంతను మూలఁద్రోయుట యుక్తి యొక విచిత్రము. బ్రాహ్మణేతరనాయకుల సిద్ధాంతములు కేవలము స్వార్థప్రయోజనసంజాతము లని విదిత మగుచున్నది. మితవాద ప్రతినిధులు మోంటుఫర్డువిధానమును బలపఱచుటకు కృతనిశ్చయులై యుండిరి. రాష్ట్రప్రభుత్వములందు ద్విరాజ్యాంగవిధానము నామోదించుచు నావిధానమునే సామ్రాజ్యప్రభుత్వమునందును నవలంబింపవలయు నని మితవాదనాయకులు కోరిరి. అని వినఁటమ్మాగారు వీరి కోరిక పోయినను వీరి మార్గమునే యవలంబించినది. శ్రీనివాసశాస్త్రి రామచంద్రరావు పంతులుగార్లు మొదలగువారి వ్యాఖ్యానములు సంస్కరణ శాసనమును విశాలము చేసిన వని యంగీకరించినను మూలసిద్ధాంతములందే వీరి వ్యాఖ్యానములకును జాతీయవాదుల వ్యాఖ్యానమునకును భేదము గలదు. డిల్లీ కాంగ్రెసునందు "1. భారతీయులు స్వపరిపాలనమున కర్హులు. 2. సంస్కరణశాసన మాశాభంగకరము, అసంతృప్తిజనకము. 3. రాష్ట్రములందు సంపూర్ణ స్వపరిపాలనమును స్థాపింపవలయును. 4. సామ్రాజ్య ప్రభుత్వమున దు పదేండ్లలో స్వపరిపాలనమును స్థాపింపవలయును." అని జాతీయవాదులు వాదించిరి. ఈ వాదమునే పటేలు లోకమాన్యతిలకు మహాశయుఁడు మొదలగు జాతీయవాదులు ప్రతిపాదించిరి. ఇంగ్లాండునందు స్వదేశమునం దుదయించిన విభేదములు విపరీతముగఁ బెరిగినవి. దేశక్షేమమునకై భిన్నపక్షములవారికి సంయోగాచరణము గలుగకుండుట సంతాపకరము. సంతు నిహాలుసింగు వ్రాసినటులు నాయకుల సిద్ధాంతములకు వారి భావసమర్థనము ప్రధానమైనది గాని దేశక్షేమము ప్రధానము గాలేదు. ఇప్పటికిని సింగ్లాండు ప్రాతినిధ్యము విషయమై జరుగుచున్న వాదప్రతివాదములు నిందారోపణములు నాయకుల యభిమానమునకు నిదర్శనములుగ నున్నవి.

సంయుక్తోపసంఘము నవంబరు మాస మధ్యమునందు నివేదికను ప్రచురించినది. నివేదికానురూపముగ శాసనము డిసెంబరుమాసాంతమునకు నిర్మింపఁబడినది. శాసనము రాష్ట్రములందు ద్విరాజ్యాంగమును సమర్థించుచున్నది. సంయుక్తకోశమును సమర్థించుచున్నది. సభాధిపతులను ప్రత్యేకముగ నియమించుచున్నది. మంత్రులకు కార్యనిర్వాహకసభ్యులకు సమాన ప్రతి

పత్తిని గలుగఁజేయుచున్నది. నియోజకవర్గమును విశాలముచేయుచున్నది. బ్రాహ్మణేతరులకు చెన్నరాష్ట్రమునందు ప్రత్యేకప్రాతినిధ్యము నంగీకరించుచున్నది. సామ్రాజ్యశాసనసభయందు ఆర్థికపత్రప్రతిపాదనము నంగీకరించుచున్నది. సమర్థశాసనమునకు రాజ్యసభను స్థాపించినది. కార్యనిర్వాహకసభయందు ముగ్గు రనధికారసభ్యులకు స్థానములను గల్పించుచున్నది. సంస్కరణము కొంతవఱ కుదారమైనను ప్రస్తుతావసరములకు తగియుండదని జాతీయవాదులు వాదించుచున్నారు. శాసనము సామ్రాజ్యప్రభుత్వమునం దధికారము నొసగుట లేదు. ఆర్థికస్వాతంత్ర్యమును కలుగజేయుట లేదు. ఈ భావము ననుసరించియే జాతీయ మహాసభయందు రాజ్యాంగ ప్రతిపాదన మామోదింపఁబడినది. జాతీయ మహాసభయందు జాతీయ వ్యక్త్యభిజ్ఞానమున కనురూపముగ రాజ్యాంగసంస్కరణశాస్త్రాన మామోదింపఁబడినది. జాతీయ ప్రవృత్తి కనురూపముగ జాతీయ జీవనమునందు భావములు వికసించుచుండును. బొంబాయి మహాసభయందు ద్విరాజ్యాంగవిధానము నంగీకరించి జాతీయవాదులు డిల్లీ అమృతసరము సభలయందు దానిని నిరాదరించుట యనుచితమని మితవాదులు ప్రశ్నించుచున్నారు. భారతజాతీయప్రవృత్తియందు కలుగుచున్న తీవ్రవేగమును వీరు గమనించుట లేదు. లోకమంతయును స్వాతంత్ర్యవేగావృతమై తీవ్ర గమనమును జేయుచున్నది. ఎస్తోనియా లిథుయానియా అరాబియా ఆర్మీనియా మొదలగు దేశములు స్వాతంత్ర్యమునకు తగియుండినను ప్రాచీనసభ్యత్వమున కలవాటుపడిన భరతవర్షము స్వాతంత్ర్యస్థితికిఁ దగదా? యను ప్రశ్నమును జాతీయవాదులు వేయుచున్నారు. జాతీయవాదులు కోరెడిస్వాతంత్ర్యము బ్రిటీషు సామ్రాజ్యాంతర్గతమైన స్వాతంత్ర్యముగాని ప్రత్యేకస్థితి గాదు. భారతీయు లందఱును తదేకదృష్టితో స్వాతంత్ర్యప్రాప్తికి పాటుపడి భారతవిజ్ఞానమును సంరక్షించుట పరమధర్మము.

గతసంవత్సరాంతమునందు శ్రీ పంచమజార్జి రాజేంద్రుఁడు ప్రకటించిన యభయప్రదానమును సహాకారప్రతీక్షణమును గమనార్హములు.

ప్రకటనము.

భారతదేశమున నున్న నా రాజప్రతినిధికిని, స్వదేశ సంస్థానాధీశులకును, నా భారతప్రజలకును అభినందనములు:

1. భారతదేశ చరిత్రమున నేడు నూతనయుగము ప్రారంభమైనది. భారతదేశమున కెక్కుడు సుపరిపాలనము లభించుటకును, ఆ దేశ ప్రజలెక్కుడు సంతృప్తస్వాంతులుగ నుండుటకును, పార్లమెంటు సభవారు చేసిన ప్రధానశాసనములలో నొకటి యగు నీ శాసనమునకు నేను నా సమ్మతి నొసంగుచున్నాను. 1773, 1784 సంవత్సరములలో నిర్మితములైన శాసనములు తూర్పు ఇండియా సంఘపాలనమున దేశమునందు న్యాయము నిర్వహింపబడుటకు యంత్రనిర్మాణము జరిగినది. 1833 సంవత్సరపు శాసనమువలన ప్రభుత్వోద్యోగములలో భారతీయులకు ప్రవేశము కలిగినది. 1858 సంవత్సరపు శాసనమువలన పరిపాలనము కంపెనీవారియొద్దనుండి సార్వభౌముని హస్తగతమై, నేఁడు భారతదేశమున గల ప్రజాహితజీవనమునకు మూలకారణమైనది. 1861 సంవత్సరపు శాసనము ప్రతినిధిప్రతిష్ఠాపనబీజముల నాటినది. ఆ బీజమే 1909 సంవత్సరపు శాసనమువలన మొలకలెత్తి వృద్ధిజెంద మొదలిడెను. ప్రస్తుతము నిర్మితమైన శాసనమువలన ప్రజాప్రతినిధులకు ప్రభుత్వనిర్వహణమున పాల్గొన నవకాశము లభ్యమై, బాధ్యతాయుత ప్రభుత్వమునకు మార్గ మేర్పడుచున్నది. ఈ శాసనోద్దేశములు సఫలములగు నెడల మానవాభ్యుదయమున కెంతయు లాభము చేకూరఁగలదు. కావున మీ రెల్లరు నాతో నేకీభవించి ఈ పరిస్థితులను గుర్తించెదరని విశ్వసించుచున్నాను.

2. భారతదేశక్షేమము మాకు వశీకృతమైనప్పటినుండియు ఆ దేశ సంరక్షణము మా పవిత్రధర్మముగ నెంచుచున్నాము. 1858 వ సంవత్సరమున శ్రీ విక్టోరియా రాణి, ఇతర ప్రజలందుఁబలెనే భారతప్రజలయెడలను మాకు సమానధర్మములు కల వని ప్రకటించియుండెను; మత స్వాతంత్ర్యమును, న్యాయసమత్వమును ఎల్లరకు నిష్పక్షపాతముగ నామె యొసంగియుండెను. 1903 వ సంవత్సరమున నా తండ్రి యగు సప్తమ ఎడ్వర్డు సార్వభౌముడు ఆ విధముగనే న్యాయసమ్మతముగ పాలించెద నని ప్రకటించియుండెను. మఱల నాతఁడు 1908 వ సంవత్సరమున ఏబది వత్సరములకు పూర్వము మీయబడిన వాగ్దానముల నెల్ల నామోదించుచు మఱియొక ప్రకటనము గావించియుండెను. 1910 వ సంవత్సరమున నేను సింహాసన మధిష్ఠించినపుడు భారతదేశపు సౌఖ్యమును సౌభాగ్యమును నెల్లప్పుడు నామానసమున నగ్రస్థానము నాక్రమించు నని వాగ్దానము గావించియుంటిని. ఆటుపిమ్మట నేను భారతదేశమును సందర్శించినప్పుడు ఆ దేశములయెడ నాకు గల సానుభూతిని వారిక్షేమమునెడ నాకు గల అభిలాషను వెల్లడించియుంటిని.

3. మేమును, మా పూర్వులును నిట్టి ప్రేమపూరితమానసులమై యుండగా, పార్లమెంటు సభవారును, ఈ దేశజులును, భారతదేశమున నున్న మా ఉద్యోగులును భారతీయుల నైతికార్థికాభివృద్ధికై నావలెనే పట్టుదలఁ గనబరచియున్నారు. సర్వేశ్వరుడు మా కిచ్చిన సౌకర్యముల నన్నిటిని వారికి నొసంగుచున్నాము. కాని, ఆ దేశీయులు తమ దేశవిషయములను నిర్వహించుకొని, తమ క్షేమ

మును సంరక్షించుకొనుటకు స్వాతంత్ర్యము లభించువఱకు దేశాభివృద్ధి సాధ్యము కాదు. విదేశముల బారినుండి భారతదేశమును సంరక్షించుట సామ్రాజ్యధర్మము. దేశవిషయ నిర్వాహణమునకై భారతీయులు ప్రయత్నింపవచ్చును. కాలము పరిపక్వమై, అనుభవము లభించినగాని అట్టి భారమును సంపూర్ణముగ వహించుట శక్యసాధ్యము కాని యిప్పుడట్టి అనుభవజ్ఞాన మలవడుటకును బాధ్యత వృద్ధియగుటకును అవకాశ మీయఁబడును.

4. నా భారత ప్రజలలో ప్రజాప్రతినిధి ప్రతిష్ఠానముల యెడల వృద్ధి యగుచున్న అభిలాషను నేను సానుక్రోశ పూర్వకముగ తిలకించుచున్నాడను. స్వల్పవిషయములతో ప్రారంభమై, యీ ఆశయము దేశమునందలి ధీమంతుల నెల్లర నావరించుచున్నది. నిర్మల మానసముతోడను, ధైర్యసంపత్తితోడను ఇది న్యాయసమ్మతమార్గముల ననుసరించుచున్నది. దేశభక్తి యను పేరుతో దుర్నయముల జేయువారి యుద్యమముపై నెట్టి కళంకముల పడద్రోయుచున్నను, అది అట్టి ఆటంకముల దాటి అచంచలముగా నిలిచియున్నది. మహాసంగ్రామమున బ్రిటిషు సామ్రాజ్యము సమర్థించిన ఆదర్శములచే నిది ప్రేరితమైనది. మన విజయమునకు భారతదేశము తోడ్పడియున్నదను కారణముమీద నది ఆధారపడుచున్నది. బ్రిటిషు దేశమునకు భారతదేశముతోడి సంబంధము మూలముననే రాజకీయబాధ్యతా నిర్వాహణకుతూహలము భారతీయులయం దుద్భవించినది. బ్రిటిషు వారు భారతీయులకు నేర్పినవిద్యయే యిందులకు గారణము. అది లేనిచో భారతదేశమున బ్రిటిషువారు చేయుచున్న పని అసంపూర్ణమగును. కావుననే, అనేకవత్సరములకు పూర్వము ప్రతినిధి ప్రతిష్ఠాపనములు ప్రారంభింపబడి యుండెను. అవి క్రమవికాసము నొంది, తుదకు బాధ్యతాయుతప్రభుత్వమునకు మార్గదర్శక మగు వాస్తవాంతరము సమీపమునకు వచ్చినవి.

౫. ఈ విధ మగు సానుభూతితోడను, ద్విగుణీకృతోత్సాహముతోడను ఈ మార్గమున చేయు పురోవృద్ధి వీక్షించుచుందును. మార్గము నిరాఘాటముగ నుండదు. నవ్యవ్యవస్థాపనము చేయుటకు భారత ప్రజలలో నన్నితరగతులవారికి సమానభావమును, కార్యశూరతయు నత్యవసరములు. ఈ ఉత్కృష్టలక్షణములు సమయమునకు బయల్పడునని తలంచుచున్నాను నూతనముగ స్థాపితములైన ప్రతినిధిప్రతిష్ఠాపనములు ప్రజల వాంఛలను వ్యక్తీకరించుచుండవలెనుగాని నిజోజనస్వాతంత్ర్యము లేనివారల క్షేమమును మఱపుజెంద రాదు. ప్రజానాయకులును, మంత్రులును అట్టిబాధ్యతనువహించి, ప్రభుత్వక్షేమమునకై స్వార్థత్యాగముతో వర్తించి, దేశభక్తి, పాక్షిక సాంఘిక వాద్యుల కతీత మని గ్రహింపవలెను శాసనసభలుకూడ అల్పవిభేదములను పాటింపక, ప్రధానదృక్పథమును మఱపుజెందక, నా ఉద్యోగులతో సహకారభావముతో మెలంగవలయును. మఱియు నా యుద్యోగులు తమ క్రొత్త సహోద్యోగుల నాదరించి వారియెడల దయగలిగియుండవలె ననియు, స్వాతంత్ర్య ప్రతిష్ఠాపన లబ్ధికి వారికి నెలయుపయోగము చేయవలె ననియు, నూతన ధర్మనిర్వాహణమున నా ప్రజలకు ఘనసేవ చేయవలయు ననియు వెల్లడించుచున్నాను.

౬. ఇట్టి సమయమున నా ప్రజలకును నా ఉద్యోగులకును గల ద్వేషభావములను సాధ్యమైనంతవరకు తొలగింపవలె నని నా యభిప్రాయము. రాజకీయాభివృద్ధియందలి యుత్సాహముతో నిదివఱకు శాసనోల్లంఘనమును గావించినవారెల్లరును భావికాలమున శాసనమును గౌరవింప వలయును. శాంతిరక్షణమునకు బాధ్యులగువారు తా మంతము నొందింప నెంచిన విషయములను మరపు జెందవలయును. నూతనయుగ ముదయింపనున్నది నా ప్రజలును, నా ఉద్యోగులును ఏకాశయమునకై పరస్పర సేవాభావములతో కృషి సలుపుట కనువేర్పడవలయును. కావున, ప్రజాక్షేమమున కనుగుణమని తనకు తోచిన రీతిని రాజకీయ నేరస్థులకు విమోచనమును నా పక్షమున గల్పింపవలయు నని నేను నా రాజప్రతినిధికి తెలియఁజేయుచున్నాను. ప్రభుత్వశాసనానుగుణముగ గాని, లేక అవసరశాసనానుసరణముగ గాని నిర్బంధితులైనవారి కీపద్ధతిపై ఈ యుత్తరువు ననువర్తింప జేయవలయు నని నా అభిప్రాయము. ఈ విధముగ విముక్తిజెందినవారికముం దిట్టికార్యములను జేయకుండ కనియు, నా ప్రజ లెల్లరును అట్టి శాసనములను ఆచరణలోనికి దెచ్చు నవసరము కలుగకుండ వర్తింపగలరనియు నమ్ముచున్నాను.

7. బ్రిటిషు ఇండియాలో నీ నూతన రాజ్యాంగ యంత్రముతోపాటు, స్వదేశసంస్థానాధీశుల సభను కూడ నెలకొల్పుటకు నే నంగీకరించితిని. వారి సలహావలన స్వదేశసంస్థానములకును, సామ్రాజ్యమునకును మేలు కలుగగల దని భావించుచున్నాను. స్వదేశాధీశుల హక్కులను, మర్యాదలను సంరక్షించుటయే నా నిశ్చితాభిప్రాయ మని మఱియొకమాఱు దెలుపుచున్నాను.

8. సంస్థానాధీశుల సభను బ్రిటిషు ఇండియాలో నూతన రాజ్యాంగయంత్రమును ప్రారంభించుటకు నా పక్షమున నా కుమారుడగు, ప్రిన్సు ఆఫ్ వేల్సును, రాబోవు శీతకాలమున భారతదేశమునకు బంపుట కుద్దేశించుచున్నాను. దేశభావిస్థితికి కారణభూతులగువారియందు పరస్పర సద్భావమును, విశ్వాసమును ఉండి, తన్మూలమున వారిపాలనము క్రమాభివృద్ధి నొందవలెనని నా కోరిక. సర్వేశ్వరుడు భారతదేశమున నెక్కుడు భాగ్యమును, నెక్కుడు సంతృప్తిని నెలకొల్పి, రాజకీయస్వాతంత్ర్యమును సంపూర్ణముగ వ్యాప్తి నొందించుగాక యని నా ప్రజలతోపాటు నేనును అతనిని ప్రార్థించుచున్నాను.

(సభాయుతు లగు రాజప్రతినిధి యుత్తరువు ప్రకారము)

ఆర్. ఏ. గ్రాహాము,

ఆక్టింగు చీఫు సెక్రిటరీ.

ఈ ప్రకటన వ్యాఖ్యానమునందును జాతీయవాదులకును మితవాదులకును భిన్నాభిప్రాయములు గలిగినవి. జాతీయమహాసభయం దీవిషయమై ఈక్రింది తీర్మాన మామోదితము.

స్వపరిపాలనమునకు దేశీయు లిదివఱకే అర్హులు. సంస్కరణ చట్టము అపర్యాప్తమున అసమగ్రము, అసంతృప్తికరము. స్వయంనిర్ణయసూత్రము ననుసరించి పార్లమెంటువారీ దేశమునందు త్వరలో సంపూర్ణస్వపరిపాలనము నేర్పరుపవలెను. శ్రీ సార్వభౌముడు కోరిన చందమున నీ సభవారు సహకారులై చట్టము ననుసరించి ఈ సభవారు మాంటాగుగారికి వందనముల నర్పించెదరు.

మితవాదిమహాసభయం దధికతరామోదమును తెలిపెడి తీర్మాన మామోదితము. ఉభయపక్షములకును జాతీయప్రత్యభిజ్ఞానమునందుఁ గల భిన్నభావమునకీ తీర్మానములు ప్రమాణములు. జాతీయవాదు లాత్మావలంబనధర్మము నధికతరముగ విశ్వసించుచున్నారు. మితవాదులు పరావలంబనబలము నధికతరముగ నపేక్షించుచున్నారు. భారతజాతీయోద్ధరణము భారతీయులమూలమున సాధ్యము గావలసి యుండును. కాని జాతీయహృదయము నెఱుఁగని పరావలంబనమూలమున సాధ్యముగాఁజాలదు.

పంజాబుహత్యలు

గతసంవత్సరమునందు భారతజాతీయప్రవృత్తిని కలవరపఱచిన విషయములయందు పంజాబుహత్యలు ప్రముఖములు. ప్రజలహృదయములను రాజ్యాంగసంస్కరణశాసన మాకర్షించినను పంజాబు హత్యలు చండశాసనప్రయోగమును శాశ్వతము గావించినవి. గతసంవత్సరమునందు రౌలటుశాసనము గొప్పకలవరమును గలిగించినది. రౌలటు శాసనోపసంహారమునకై గంధిమహాత్ముఁ డుపదేశించిన సత్యాగ్రహవ్రతము భారతీయుల ధర్మబలమును వ్యక్తము చేసినది. పశుబలారాధకుల కీ ధర్మబలవిజయము హృదయశల్యముగఁ బరిణమించినది. నిరంకుశాధికారాధీశుఁడైన సర్ మైకేలు ఓడ్వాయరుగారు బాహుబలముతో ధర్మబలమును నిర్మూలము చేయ సమకట్టిరి. ఓడ్వాయరు గారికిని రైజాడా భగతురాముగారికిని జరిగిన సంభాషణము వారి పశుబలాభిమానమునకు నిదర్శనము:

ఓడ్వాయరుగారు జలంధరునందు హరితాళము ఎట్టులు జరిగినదని ప్రశ్నించిరి. భగతురాముగారు 'పూర్ణమైన హరితాళము జరిగినది. అల్లరు లేమియును జరుగలేదు. గంధిమహాత్ముని యాత్మబలము దీనికి మూలము' అని ప్రత్యుత్తర మిచ్చిరి. ఓడ్వాయరుగారు పిడికిలి బట్టి చేయి యెత్తి 'గంధియాత్మబలమును మించిన బలము గలదని రైజాడాసాహిబూ నీవు గమనింపుము' అనియెను.

పంజాబుహత్యలకు ఓడ్వాయరుగారి దురహంకారము దురభిమానము నిరంకుశాధికారాభిమానము గారణములని ఓడ్వాయరుగారి స్వభావమును పంజాబుదేశచరిత్రమును వ్యక్తము చేయుచున్నవి. సామ్రాజ్యశాసనసభయందు 1917 సంవత్సరము సెప్టెంబరుమాసమునందు ఓడ్వాయరుగారు భారతజాతి నంతను నిరసించిరి. "బ్రిటీషు సైన్యము నౌకాదళము గలుగ జేసిన యోగక్షేమములను మఱియు బ్రిటీషుసామ్రాజ్య మనుభవించుచున్న కష్టములను నిర్లక్ష్యము చేసి రాజ్యాంగసమస్యలను నిరసనభావముతో చర్చించుచు రాజేంద్ర ప్రభుత్వము మీఁదను నాయకులు సత్యాగ్రహమును బోధించుచున్నారు." అని నిరసనవాక్యముల నుపయోగించిరి. ఈ నిరసనవాక్యముల నుపసంహారము చేసికొనిరి. ఏప్రిలు 7 వ తేదిని శాసనసభయందు చేసిన ప్రసంగమునందు పంజాబునుండి 3,55,000 మంది సైనికులు సైన్యమునందు చేరినటులు ప్రశంసించిరి. వేఱొక సందర్భమునందు పంజాబులు "ఉదారస్వభావు లనియును విశ్వాసపాత్రు లనియును శత్రుసమూహాయాతమును నంతఃకలహములను నిర్మూలము చేయఁగల బ్రిటీషుప్రభుత్వ మాంవో శనకర్తలను నిర్మూలము చేయఁగలరు" అని అధికారస్తోత్రవాక్యములను ఉపయోగించెను. ఈభావముల కనురూపముగ ఓడ్వాయరుగారు పంజాబును బాలించెను. అధికారాభిమానము ప్రజానిరసనము ఓడ్వాయరుగారి పాలనధర్మములు. ఈధర్మము లిరువదవ శతాబ్దియందు స్వయంనిర్ణయప్రతిపాదకమైన మహాసంగ్రామానంతరము నిరుపయోగము లని ఓడ్వాయరుగారు గ్రహింపకుండుట సంతాపకరము. సైనికులను సమకూర్చుటయందును ఋణపత్రములను సమకూర్చుటయందును పంజాబునందు నిరంకుశమార్గము లవలంబింపబడిన వని పంజాబుప్రజలు ప్రకటించుచున్నారు. ఓడ్వాయరుగారి నిరంకుశత్వము హరితాళముతో ఫలించినది. పంజాబునకు గంధిమహాత్ముని యాగమనము నిరోధింపఁబడినది. కిచిలు, సత్యపాలుగారులు నిర్బంధప్రవాసమునం దుంచఁబడిరి. ప్రజలు చెలరేఁగి అమృతసరము మొదలగు ప్రదేశములందు దౌర్జన్యకార్యములను జేసిరి. ప్రజల హృదయవీర్యమును నిర్మూలము చేయుటకై ఓడ్వాయరుగారు పంజాబునందు చండశాసనమును ప్రయోగించిరి. డయరు జాన్సను ఓబ్రీను బాస్వర్తు స్మిత్తు శ్రీరామసూరు మాలికుసాహేబుఖాను గారులు

చండశాసనము నవమానకరముగ నుపయోగించిరి. హంటరుకమిటీనెదుట వారిచ్చినవాఙ్మూలమే వారిని దోషులనుగ జేయుచున్నది. జాలియన్వాలా బాగునందు నిరాయుధులు నిరపరాధకులు 1200 మంది గుండ్లవాతఁబడిరి. చండశాసకులు విధించిన కొరడాదెబ్బలు ప్రాఁకెడి శిక్ష నిర్బంధములు ధర్మవిరుద్ధము లని యంగీకరింపవలయును. గుజ్రన్వాలాయందు నిరపరాధులమీఁద విమానములనుండి బాంబులు వేయఁబడినవి. ప్రజలనుండి దండద్రవ్యము వసూలుచేయఁబడినది. ఓడ్వ్యరుగారును వారి నియమితానుచరులును చండశాసనమును నిర్దాక్షిణ్యభావముతో వాడిన విధమును ఓడ్వ్యరుగారి స్వభావమును డయరుగారి వాఙ్మూలమును ధ్రువపఱచుచున్నవి.

పంజాబుహత్యలను విచారించుటకై నియమించిన హంటరుసంఘమువారి నివేదిక ఈ యభిప్రాయములను ధ్రువపఱచుచున్నది. జాతీయమహాసభోపసంఘము నియమించిన యుపసంఘము 1700 సాక్షుల వాఙ్మూలములను బరిశీలించి స్థలములను సందర్శించి నివేదికమును సిద్ధముచేసినది. నివేదికను సిద్ధముచేసిన గాంధి దాసు తయ్యాబ్జి జయకరు గారులు భారతీయుల కృతజ్ఞతకు పాత్రులు. సుప్రసిద్ధన్యాయవాదులైన వీరినివేదికను ద్రోసివేయుట కవకాశములు లేవు. నివేదికమునందు ప్రజల దుర్మార్గము గర్హింపఁబడినది. పంజాబునందు తిరుగుబాటు లేదని నిర్ణయింపఁబడినది. చండశాసనమును బ్రయోగించుట కవసరము లేదనియును చండశాసనమనవసరసమయమునందు చిరకాల ముపయోగింపఁబడిన దనియును తీర్మానింపఁబడినది. ప్రజలనుభవించిన కష్టములకు ప్రతీకారముగ నీక్రిందివిషయములాచరణీయములని నిర్ణయింపఁబడినది.

1. రౌలటు శాసనోపసంహారము, 2. సర్ మైకేలు ఓడ్వ్యరును పదభ్రష్టుని జేయుట, 3 జనరలు డయరు మొదలగువారికి రాజ్యమునందే యుద్యోగమును నీయకుండుట, 4. అపరాధములను జేసిన చిన్నయుద్యోగస్థులను వారి యపరాధము స్థిరపడినపుడు తీసివేయుట 5. శ్రీ చెమ్స్ఫర్డుప్రభువును స్వదేశమున కంపుట, 6. దండనద్రవ్యమును తిరిగి ఇచ్చుట; ఇతరదండనకార్యముల నుపసంహరించుట.

నివేదిక సూచించిన ప్రతీకారకార్యములు సౌమ్యములుగ నున్నవి. దురహంకారపూరితులైన యధికారులిట్టి దుండగములను జేయుట కవకాశములు పరిపాలనమునుండి పోయినఁ గాని స్వాతంత్ర్యము సున్నయగును. పంజాబుహత్యలు ప్రజలయందు కలిగించిన నూతనచైతన్యమునకు అమృతసరపు జాతీయమహాసభ నిదర్శనము. కాశీయాత్రకువలె అమృతసరముయాత్రకు వేలకొలఁది ప్రతినిధులు పోయి జాలియన్వాలాబాగునందు భస్మధారణమును జేసి పవిత్రులైరి. భారత జాతీయజీవనమునందు పంజాబుహత్యలు దుండగములు మహాప్రబోధమును గలిగించినవి. పంజాబు వ్యవహారములు భారతీయుల దురవస్థను లోకమునకు వ్యక్తము చేసినవి. ఆసేతుహిమాలయపర్యంతము గల భారతీయుల హృదయములందు పంజాబుచర్యలు రోషానలమును ప్రజ్వలింపఁజేసినవి. జాతీయమహాక్షేత్రమును సందర్శించుటకై 20,000 భారతీయులు చేరియుండిరి. అమృతసరమునందు పర్యాప్తంబైన యుత్సవపరంపరలు కోలాహలము భారతీయుల ప్రకృతిని వ్యక్తము జేసినవి. సత్యపాలు కిచులుగారల శోకమహోత్సవము జరిగినది. షౌకతాలీ మహమ్మదాలీగారల శోకమహోత్సవము జరిగినది. అమృతసరము నగరముత్సవపరంపరలతో నిండి ప్రతిధ్వనించినది. నాయకుల యూరేగింపులు వారికి సమర్పించిన పుష్పాంజలులు పుష్పహారములు నీరాజనములు జయఘోషములు ప్రజలయుద్రేకపూరితమైన ప్రకృతికి పరిపూర్ణ ప్రమాణములు. అమృతసరమునందలి వీథులు లక్షలకొలఁది జనులతో క్రిక్కిఱిసినవి. సౌధాగ్రములనుండి సుందరాంగులు పూలవానలను గురిపించిరి. వీథులు తోరణములతో [illegible] సింగారింపఁబడినవి. జయఘోషము లాకసమును నిండినవి. హిందువులు మహమ్మదీయులు సమానోత్సాహముతో నుభయమతనాయకులకును స్వాగతము నొసంగిరి. పంజాబుహత్యలు హిందూమహమ్మదీయసంయోగమును బలపఱచినవి. కష్టకాలమునందు భిన్నమతావలంబకులకు జాతిమతభేదము లంతరించి మిత్రత్వసంయోగములు సహజముగ గలుగుట ప్రకృతిధర్మము. హిందూమహమ్మదీయనాయకులను హిందూమహమ్మదీయులు సమభావముతో నభినందించి సన్మానించిరి. హిందూమహమ్మదీయవ్యక్తిత్వభావము పోయి భారతజాతీయవ్యక్తిత్వము పరిస్ఫుటమైనది.

చిరకాలమునకు వెలువడిన హంటరుసంఘపు నివేదికయును నీభావమును బలపఱచినది. హంటరుసం

ఘమువా రధికారపక్షపు సాక్షులను మాత్రము విచారించిరి. ప్రజాపక్షపు సాక్షులను విచారించి యుండలేదు. అధికారపక్షపు సాక్షుల వాఙ్మూలములనైనను నివేదికకు మూలాధారముగ గైకొనలేదు. సంఘమునందలి యూరపియను సభ్యు లయిదుగురును నొక విధమునను భారతీయసభ్యులు ముగ్వురును వేఱొకవిధమునను తీర్మానమును వ్రాసిరి. షాఫీ గారు భారతీయసభ్యుల తీర్మానముతో నేకీభవించిరి. కాంగ్రెసు సంఘనివేదికకును భారతీయసభ్యుల నివేదికకును విశేషమైనభేదము గలదు. యూరపియను సభ్యులనివేదికకును కాంగ్రెసుసంఘనివేదికకును పోలికయే లేదు. ఉభయులును తిరుగుబాటు లేదని నిర్ణయించిరి. ఒకరు సత్యాగ్రహము దుర్ణయములకు కారణ మనిరి. రెండవవారు సత్యాగ్రహము శాంతికి సాధనమనిరి. ఒకరు ప్రభుత్వము వారిచర్యలను సమర్థించిరి. రెండవవారు ప్రభుత్వము చర్యలను తీవ్రముగ ఖండించిరి. ఒకరు చండశాసనప్రయోగమును ప్రయోగవిధానమును సమర్థించిరి. రెండవవారు చండశాసనప్రయోగావసరమును శంకించిరి. ప్రయోగవిధానమును గర్హించిరి. క్రూరకార్యములను చేసిన డయరుగారి ప్రవర్తనమును సయితము యూరపియను సభ్యులు సమర్థించిరి. హిందూదేశమంత్రి డయరుగారి చర్యలను గర్హించి వారి నుద్యోగమునుండి తొలగించినను డయరుగారిని ప్రభుత్వోద్యోగులను ప్రశంసించిరి. మాంటేగూగారి నిర్ణయము లాశాభంగమును గలిగించినవి. జనరలు డయరుగారు 12 వ తేది -యుదయమునను సభలను సమావేశములను నిషేధించినటులు ప్రకటించిరి. ప్రకటనము జనులకు తెలిసినదియు లేనిదియు డయరుగారు కనుఁగొనఁ బ్రయత్నింపలేదు. జలియన్వాలాబాగునందుకూడిన ప్రజలమీఁదను మందుగుండ్లు సామాను లయిపోవునంతవఱకును డయరుగారు తుపాకులను ప్రేల్పించిరి. ప్రజలు చచ్చియును గాయములు తగిలియును బాధపడుచున్నను క్రూరమృగముల రీతిని డయరుగారు వీరల నుపేక్షించి వెడలిపోయిరి. పాఱిపోవుచున్నవారిని తుపాకులతో కాల్చి చంపుట నింద్య మని హంటరు సంఘమువా రంగీకరించియును డయరుగారి క్రూరచర్యలను సమర్థించిరి. అల్లరులు నిలిచిన తరువాతను చండశాసనమును ఉపయోగించుటయును ఆ శాసనమును గతకాలమునకు వినియోగించుటయును చిరకాలమువఱకును నుపయోగించుటయును న్యాయవిరుద్ధము. ప్రజాహితజీవనమునకు ప్రతిఘటనమును బూనిన ఓడ్వాయరు గారు పంజాబుకలవరములకు బాధ్యులు. ఓడ్వాయరుగారు వారి వ్యవహారచర్యలను ఖండించినవారలకు గుణపాఠమును నేర్ప సమకట్టిరి. పంజాబు నాయకుల ననవసరముగ నిర్బంధించిరి. గాంధిగారి యాగమనమును ప్రతిషేధించిరి. శ్రీ మన్నుఫర్డు ప్రభుత్వమును బెదరించిరి. పంజాబు దుండగములకు కారకులైరి. చండశాసనమును విచ్చలవిడిగ ప్రయోగించి ప్రబలమైన యశాంతిని గలుగ జేసిరి జనరలుడయరుగారి చర్యల నామోదించుటయే ఓడ్వాయరుగారి నిరీక్షణమును వెల్లడిచేయుచున్నది. అయినను హంటరు నివేదికము మాంటేగుగారి లేఖ ఓడ్వాయరుగారిని శ్లాఘించుచున్నవి. చండశాసనపరిపాలన మన్యాయపూరిత మని హంటరుసంఘము సయితము కొంతవఱ కంగీకరించుచున్నది చండశాసనప్రయోగవిధానము లమానుషము లని కాంగ్రెసు నివేదిక ఘోషించుచున్నది. హంటరు సంఘనివేదికయును నీవిషయమును కొంతవఱ కంగీకరించుచున్నది.

హంటరుసంఘ నివేదికము నిరంకుశాధికార చర్యలకు పైపూతపూసినది. మూలాధార మధర్మసిద్ధాంతబద్ధమైనపుడు నిర్మాణ మంతయును నధర్మసిద్ధాంతమయమై యుండుటయందు వింత యుండదు. నిరాయుధులు ప్రభుత్వముపట్ల తిరుగుబాటును చేయుట యసంభవము. కుట్రయును తిరుగుబాటును లేదని అధికారపక్షపు సాక్షులు తెలిపియుండిరి. డయరుగారిని తొలఁగించుటయును చండశాసనవిధానమును నిర్మించుటయును హంటరు సంఘవిచారణకు ఫలములు. నిరపరాధు లెందఱో చండశాసనమునకు గుఱియైనను మహాసంక్షోభమునకు కారకులైన యధికారులు స్తోత్రమునకు పాత్రులైరి. అభయశాసనము సంక్షోభకారకుల కభయము నొసంగుచున్నది. అష్టకష్టములకు పాలైన నిర్దోషులగతికి విమోచనము గలుగలేదు. హంటరుసంఘనివేదికము యూరపియనులకును భారతీయులకును భారతవ్యవహారములపట్లఁ గల నిరీక్షణమును విదితము చేసినది. హంటరునివేదికము ప్రజాహృదయమును కనుఁగొనలేదు. ప్రజాస్వాత్వములను పరికించుటలేదు. ప్రజాభిప్రాయములను పాటించుట లేదు. కేవల మధికారదృష్టిని మాత్రము పాటించినది. మాంటేగుగారి లేఖార్థములును నధికారాభిమానమును

బలపడినది. ఈనివేదికము యూరపియనుల కాహ్లాదమును గలిగించినను భారతీయులం దన్నిపక్షములవారికి నాశాభంగమును గలిగించినది. హిందూ మహమ్మదీయ సంయోగము జాతీయభావములు దృఢతరములైనవి. పంజాబు యాగములు పరోక్షముగ జాతీయబలమునకు దోహదము నొసంగినవి. ధర్మనిర్వాహణమున కేర్పడిన పార్లమెంటుసంబైనను భరతఖండమునకు న్యాయము గలుగు నని నమ్ముటకు సూచనలు లేవు. పంజాబు వ్యవహారములు రాజ్యాంగసంస్కరణముల పట్ల విముఖత్వమును గలుగ జేసినవి. అవసరజాతీయమహాసభ ఈ విషయము నెటుల నిర్ణయించునదియును కాలము తెలుప గలదు.

సామ్రాజ్య ప్రభుత్వము

నిరంకుశాధికారాధీన మైన భారతప్రభుత్వము ప్రజాశయములకు పరాఙ్ముఖత్వమును జూపుచున్న దను భావము గతసంవత్సరమునందు క్రమముగ ప్రబలినది. సిద్ధాంతమునందు ప్రజాస్వామ్యము ప్రయోగమునందు నిరంకుశాధికారము ప్రభుత్వధర్మము లను భావము భారతీయుల హృదయములందు నాటుకొనినది. మాంటుఫర్డు నివేదిక ప్రచురణానంతరము పర్యాప్తం బైన రాజ్యవ్యవహారము లీభావమును స్థిరతరముచేసి ప్రబలమైన యాందోళనమునకు హేతుభూతము లైనవి. తదనుగుణముగ ఇండియా ప్రభుత్వము సంస్కరణముల పట్ల సంకుచితభావమును ప్రకటించినది. పంజాబునందు చండశాసనప్రయోగము నామోదించినది. అభయశాసనము ప్రజాభిప్రాయములకు ప్రతికూలముగ నిర్మించినది. అభయశాసననిర్మాణసమయమునందు జరిగిన వాదప్రతివాదములు భారతీయులకును యూరపియనులకును ధర్మనిరీక్షణమునందు గల భేదమును విశదముచేసినవి. చండశాసననిర్వాహకుల కభయశాసనము సంపూర్ణముగ నభయము నొసంగినది. ఈశాసనము చండశాసనమును సద్భావముతో నిర్వహించిన సకలోద్యోగులకును నభయము నొసగుచున్నది. సద్భావమును స్థిరపఱచుటకు ప్రభుత్వకార్యదర్శి ధ్రువపత్రము చాలియున్నది. చండశాసనము ననుసరించి శిక్షలను బొందినవా రందఱును న్యాయముగ శిక్షలను బొందిరని నిర్ణయింపఁబడినది. ఆ స్థితికి గలిగిన పక్షమునకు ప్రభుత్వము యుక్తమని తోఁచిన ప్రతిఫలము నొసఁగ నిర్ణయింపఁగలదు. ఈయభయశాసనమీమాంస యంతయును పూర్వచరిత్రము. శాసనప్రవేశమును గాంచిన సమయమునందు హంటరుసంఘము శిక్షాపాత్రులను నిర్ణయించి న్యాయపరిపాలనము జేయు నని అధికారులు వాదించిరి. ఈ వాదవ్యాజమును హంటరుసంఘ నివేదికము రుజువుచేసినది. చండశాసనప్రయోగమును సమర్థించి అధికారులను ప్రశంసించిన హంటరుసంఘనిర్ణయములవలన కలిగిన ప్రజావేదనము సువ్యక్తమైనది. నిరంకుశాధికారాభిమానులు చండశాసన నిర్వాహకులకు ధర్మాధర్మవివక్షత లేని యభయము నొసగిన విధమును కాంగ్రెసు నివేదికయు హంటరు నివేదికయును విశదముచేయుచున్నవి. అభయశాసనమునకు భారతీయుల ప్రతిఘటనభావము న్యాయోచిత మని యధికారవ్యవహారములు రుజువు చేసినవి. అభయశాసనము పాలకపాలితసంయోగమునందు కలుగుచున్న భేదభావమును వృద్ధిచేసినది. గతసంవత్సరమునం దంగీకృతములగు శాసనములందు "ఆయుధశాసనసవరణశాసనము" పేర్కొనఁదగి యున్నది. ఈ శాసనము జాతిమతదశావిభేదము లేక, సకలజనులును సామాన్యముగ లైసెన్సును పొందవలయు నని నిర్ణయించుచున్నది. కాని అధికతరముగ లైసెన్సులు దొరకుట గాని లేనివారినుండి ఆయుధములను తీసికొనుట గాని వాడుకయందు సంప్రాప్తము గాకున్నది. ఆయుధశాసనమును రద్దుచేయుఁడని భారతీయులు కోరుచుండిరి. కాని నిర్బంధములను వృద్ధిచేయుఁడని వారు కోరియుండలేదు. గతసంవత్సరమునం దామోదితములగు శాసనములలో ఢక్కా-విశ్వవిద్యాలయశాసనము పంజాబు హైకోర్టుశాసనము నాగపుర విశ్వవిద్యాలయనిర్మాణతీర్మానము గణనీయములు. ఢక్కా-విశ్వవిద్యాలయ శాసనము విద్యాశిక్షణమునందు నూతనవిధానమును నిర్ణయించుచున్నది. ఇది ఏకప్రదేశవాసము గల సాశ్రయ విశ్వవిద్యాలయమార్గమున నిర్మింపఁబడును. విద్యానిర్వాహకుల కధికతర మైన యవకాశము లిందుఁ గలుగఁ గలవు. గతసంవత్సరము కర్మకరుల నియమభంగశాసనము సవరణను బొందినది. ప్రజాస్వామ్యత్వమతివేగముగ పోవుచున్న సమయమునం దీశాసనమును, పండిత మదనమోహనమాలవ్య గారును నరసింహేశ్వరశర్మ గారును నిర్దేశించినటులు, రద్దుచేయకపోవుట పాలకుల సంకుచితభావమునకు నిదర్శనము. కాఫీ తేయాకు

వాటికేశ్వరుల కసంతృప్తిని గలిగించుట కధికారు లంగీకరింపఁజాలరు. గతసంవత్సరపు శాసనసభయందుజాతీయవాదులగు శ్రీయుత పటేలు గారును, ప్రజాసామాన్యపక్షమున మదనమోహనమాలవ్య గారును వార్షికసమస్యలందు నరసింహేశ్వరశర్మ గారును జేసిన నిర్భయవాదములు ప్రశంసాపాత్రములు. శ్రీ మెస్టనుప్రభువుచేసిన ప్రభుత్వవ్యవహారసమర్థనమునందు విశ్వాసము గలుగలేదు. తురుష్కసమస్యయందును దక్షిణాఫ్రికా భారతీయులసమస్యయందును రాజప్రతినిధి సానుభూతిని తెలిపినను ప్రయోజనము కలుగలేదు.

ఆర్థికపరిస్థితులు

యుద్ధము 1918 సంవత్సరమునం దంతమును పొందినను 1919 సంవత్సరమునందు ప్రజలలో సంక్షోభము ప్రబలినది. గతసంవత్సరమునందును వర్తమానసంవత్సరమునందును ధరలు విపరీతముగ పెరిగినవి. ఆహారపదార్థములు ప్రజలకు దుర్లభములైనవి. భిన్నరాష్ట్రములం దాహారపదార్థముల రాకపోకలకు నిర్బంధము లేర్పఱుపఁబడినవి. ఈనిర్బంధములు రయితులకును సామాన్యులకును ప్రయోజనకరములు గాకపోయినను, వర్తకులకును యంత్రాధికారులకును నపారమైన లాభమును గలిగించినవి. యుద్ధమువలన సామాన్యులు కష్టములపాలగుచుండ, కొంతమంది లక్షాధికారు లగుటయును సంభవించినది. ఈ లక్షాధికారులు ధనయంత్రాలయాదిసంఘముల స్థాపనమునకు బూనుకొనినవిధమును గతసంవత్సరవ్యవహారములు తెలుపుచున్నవి. బొంబయియందును కలకత్తాయందును 80 కోట్ల రూప్యముల విలువ గల జాయింటు స్టాకు కంపెనీలు నిర్మింపఁబడినవి. ప్రతిదినము పత్రికయందు నూతనసంఘనిర్మాణములు ప్రకటింపఁబడుచున్నవి. పదేండ్లకు పూర్వము పదిలక్షల మూలధనమును సమకూర్చుట యసాధ్యముగ నుండెను. గతసంవత్సరము 100 లక్షలు మూలధనము గల సంఘముల స్థాపనము సుకరమైనది. బొంబయియందు దూదియంత్రములు, కలకత్తాయందు జనుపనారమరలు, చెన్నపురియందు చర్మముల వ్యాపారము సర్వత్ర వస్త్రధాన్యాదుల వ్యాపారములు విపరీతలాభములు నొడఁగూర్చినవి. అమెరికా, గ్రేటుబ్రిటను దేశములందు కోటీశ్వరు లేర్పడినటులు హిందూదేశమునందు లక్షాధికారులు గలిగిరి. లక్షాధికారులు పాశ్చాత్యవిధానముల ననుసరించి సంయుక్తద్రవ్యసంఘములను నిర్మించిరి. ఈ సంఘములందు తాతా సంఘములను బ్రమాణసంఘములనుగ పేర్కొనవచ్చును. తాతా కుటుంబమువారు పదిహైదేండ్లకు పూర్వము విద్యుచ్ఛక్తినిర్మాణ యంత్రాలయమును లోహయంత్రాలయమును స్థాపించుటకు బొంబాయి నగరమునందు భిక్షాటనమును చేసినను కన్నెత్తి చూచెడివారు లేకుండిరి ఇపుడు వారిచేతులందు మన్ను బంగారముగ మాఱుచున్నది. దేశమునందు యంత్రాలయములను స్థాపించుచున్నారు. విపరీతమైనధరలను బెట్టి స్థలములను మందిరములను గొనుచున్నారు. తాతాకంపెనీలవలె నితరసంఘములును నూతనపరిశ్రమలను స్థాపించుటకు తలపెట్టుచున్నారు. ప్రకటితములైన సంఘములందు కొన్నిసంఘములు సాగకపోయినను సంఘనిర్మాణవిధానము పరిశ్రమయుగారంభమునకు నిదర్శనము. యంత్రపరిశ్రమ వ్యాపనమువలన భావికాలమునందు కలుగఁగల శుభాశుభస్థితుల నిర్ణయించుట దుస్తరము.

హిందూదేశపరిశ్రమలందు నేతపరిశ్రమము ప్రముఖము. ఆదికాలమునుండియును భరతఖండము దూదిపంటకు నేతపరిశ్రమమునకు ప్రసిద్ధినొందినది. పూర్వము నూలు వడుకుట గృహపరిశ్రమముగ నుండెను. కంపెనీవారు వారిపుణ్యమున నా పరిశ్రమము నాశనము చేసిరి. ఇపుడు దేశమునందు 262 దూదియంత్రాలయములు గలవు. అందు 20,85,678 బస్తాల దూది వాడఁబడి 61,50,40,464 రతుల నూలు వడుకఁబడుచున్నది. అందు 349580450 రతుల నూలు 1450726160 గజముల బట్టలు నేయఁబడుచున్నవి. శేషించిన 265560014 రతులనూలు చేతిమగ్గములకును ఎగుమతులకును వినియోగపడుచున్నది.

దేశమునందు పండిన దూదియందు 20 లక్షల బస్తాలదూది యంత్రాలయములయందు వాడఁబడి 16 లక్షల బస్తాల దూది ఎగుమతి చేయఁబడుచున్నది. యుద్ధమునకు పూర్వము దూదియెగుమతి అధికముగ నుండియుండెను. హిందూదేశమునకు చాలినన్ని బట్టలను సమకూర్చుటకు నేతపరిశ్రమము రెండురెట్లు వ్యాప్తిని పొందవలసియున్నది. ఈ వ్యాపనమునకు లంకాషైరు యంత్రాధిపుల పోటీయును ప్రభుత్వమువారి యుదాసీనతయును ప్రజల యుదాసీనతయును ప్రతిబంధకములు. స్వదేశయంత్రాలయములయందు వడికిన

నూలుమీఁదను 1918-19 సంవత్సరములలో 143 లక్షల శుల్కము వసూలుచేయబడినది. ఈ శుల్కారోపణము మన ప్రభుత్వమునకుఁ గల నిర్లక్ష్యమును వ్యక్తము చేయుచున్నది. లోకమునం దంతటను యంత్రాధీశుల కును కర్మకరులకును మహాసంరంభము పెరుగుచున్న సమయమునందు దూదియంత్రాలయవ్యాపనమును దేశ క్షేమాభిలాషులు బాగుగ నిర్ణయింపవలసియుందురు.

దేశక్షేమమునకు మహాయంత్రాలయములు ప్రయోజనకరములో చేతిరాటములు మగ్గములు ప్రయోజనకరములో నిర్ణయించుట గహనవిషయము. మహాత్మగాంధి దేశక్షేమమునకు దూదియంత్రాలయములను నిర్మూలము చేయుట సాధన మని కోటీశ్వరుడైన సర్ దోరాబ్జీ తాతాతో చెప్పినటులు ప్రతీతి కలదు. గాంధిమహాత్ముఁడు స్త్రీపురుషులు రాటములతో నూలును వడికి మగ్గములమీఁద బట్టలనునేసి స్వదేశవస్త్రాభిమానమును చూపవలయు నని యనవరతము బోధించుచున్నాఁడు. దూదియంత్రములను నిర్మూలముచేయుట గాని, రాటములతో స్త్రీపురుషులు నూలును వడుకుట గాని, వర్తమానభోగభాగ్యయుగమునందు సాధ్య మని తోఁపదు. కాని గాంధిమహాత్ముఁ డుపదేశించినటులు ముప్పది మూఁడు కోట్ల భారతీయులలో రెండుకోట్లమంది యైనను దినమునకు రెండుగంటలకాలము దూదిని వడుకుట కుపయోగించిన, నేతపరిశ్రమవలన దేశక్షేమ మతిశీఘ్రముగ వృద్ధిని పొందగలదు.

దేశమునం దంతటను వర్తమానకాలమునందు సైతము నేతగాండ్రు చేతిమగ్గములమీఁదనే రమణీయమైన వస్త్రములను నేయుచున్నారు. మనగడయందును అందమునందును యంత్రాలయనిర్మితవస్త్రములు చేతిమగ్గముల బట్టలకు సాటిరావని యనుభవజ్ఞులకు విదితమై యున్నది. ఈ బట్టల నూలైనను యంత్రాలయములందు సిద్ధమగుచున్నది. నూలును బట్టలను కేవలము బొమ్మల వలెఁ గాక మానవహృదయముతో సిద్ధముచేయుట మానవధర్మాభ్యుదయమునకు సాధనమని కళాభిమానులందఱును నంగీకరించుచున్నారు. భరతఖండమునందు చేతి నేతపరిశ్రమను నుద్ధరించుటకు చేసిన ప్రయత్నము లింతవఱకును సఫలము కాలేదు. దేశక్షేమమును కోరువా రందఱును వారిదృష్టి నీ పరిశ్రమమునందు నిలిపి దాని నుద్ధరించుటకు సాధనంబుల నన్వేషింపవలసి యుందురు.

దేశపరిశ్రమలలో జనుపనార పరిశ్రమము ముఖ్యముగ నున్నది. ఈ పరిశ్రమము యూరపియనుల హస్తమున నున్నది. బంగాళాప్రాంతమునందుఁ గల 76 యంత్రాలయములందును 4284 లక్షలు విలువ గల సంచులు గతసంవత్సరమునందు నేయఁబడినవి. జనుపనారపరిశ్రమము యంత్రాధికారులకు లాభకరమైనను ఆహారపదార్థముల పంటలకును నారోగ్యమునకును ప్రతిబంధకముగ నున్నది. తాతాకంపెనీవారు సాక్షి యందు స్థాపించిన లోహపరిశ్రమము గమనార్హముగా నున్నది. గత సంవత్సరమునం దీ సంఘము 130043 టన్నుల ఉక్కుపట్టాలు మొదలగువానిని సిద్ధముచేసినది. దేశమునందు లోహయంత్రాలయములను స్థాపించుట కవకాశములు గలవు. వానిని వెంటనే వృద్ధిచేయుట ప్రభుత్వధర్మము. దేశమునందు సిలిమంద, తేయాకు, కాఫీ, ఉన్ని, పట్టు మొదలగు పరిశ్రమలు గలవు. దేశక్షేమమునకీ పరిశ్రమములను వికసింపఁజేయుట అత్యంతావసర మయినను ప్రభుత్వమువారు విశేషమైన ప్రమేయమును కలుగ జేసికొనుట లేదు. పారిశ్రామికసభ చేసిన నిర్ణయము లెప్పు డాచరణమునకు వచ్చునదియును తెలియకున్నది. పరిశ్రమశాఖను ప్రజాయత్తశాఖగ జేసి ప్రభుత్వమువారు తమ బాధ్యతను వదలుకొనునటులు ఊహింపఁదగి యున్నది. సామాన్య పరిశ్రమల స్థితిగతు లీరీతి నుండఁగా మూలపరిశ్రమల స్థితిగతులను యోచించుట నిరర్థకము. గ్రేటుబ్రిటనునందు మూలపరిశ్రమలు స్వదేశాయత్తములై యుండవలయు నని మహాందోళనము జరుగుచున్నది. భరతఖండమునకు సకలవస్తువులకును పరదేశము లాధారములైనవి. దేశమునందు బొగ్గు, లోహములు, జలపాతములు కలవు. నిర్మాణపదార్థముల కవసరమైన సహజ పదార్థములు కలవు సారవంతము లైన క్షేత్రములు కలవు, సుజలపూరితము లైన నదీనదములు గలవు. ఇమ్మహాసంపదలను స్వాధీనము చేసికొని ప్రజోపయోగమునకు మార్చినపుడే ప్రజాక్షేమము సాధ్యము కాఁగలదు. క్షేమమునకు నుత్పత్తివలె భోగము సాధనము కాజాలదు. ఉత్పత్తిని వెంటనే వృద్ధిచేయుటకు వంశానుగతములగు చేతిపనులను వృద్ధిచేయుట యావసర మగుచున్నది.

వ్యవసాయము

భరతఖండమునందు 100 కి 70 మందికి వ్యవ

సాయము జీవనాధారముగ నున్నది. రయితుల పూనిక యనుభవము సరళప్రవృత్తి విఖ్యాతవిషయములు. అయినను దారిద్ర్యమునకు హిందూదేశపు రయితులు ప్రసిద్ధికెక్కి యున్నారు. రయితులలో చాలమందికి కడుపునిండ కూడులేదు; కట్టుకొనుటకు బట్టలేదు; నివసించుట కిల్లులేదు. సుఖపడుట కితరసాధనములు లేవు. రయితుల శుభస్థితి దేశశుభస్థితికి సాధనమని యందఱును నేకగ్రీవముగ సంగీకరించుచున్నారు. ఆహార పదార్థములు దుర్లభమైన కష్టకాలమునందు రయితుల క్షేమమును వృద్ధిచేయుచు పాడిపంటల నభివృద్ధిచేయుట దేశక్షేమమునకు మూలాధారము. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వమువారు వ్యవసాయశాఖ నేర్పాటుచేసి సర్వజ్ఞులైన పౌరసేవోద్యోగులను భిన్నరాష్ట్రములందు శాఖాధికారులనుగ నియమించిరి. భిన్నరాష్ట్రములందు వ్యవసాయకళాశాలలను స్థాపించి వ్యవసాయకళను నేర్పుచున్నారు. పూనాయందొక మూలాన్వేషణాలయమును స్థాపించి మూలాన్వేషణమును జేయుచున్నారు. ఇపుడు వ్యవసాయశాఖయందు 1000 మంది పనిచేయుచున్నారు. దేశమునందు 400 ప్రదర్శనక్షేత్రములు గలవు. ఈ క్షేత్రములందు ప్రత్తి చెఱకు వడ్లు పొగాకు గోదుమలు వేరుసెనగ మొదలగు పంటల వృద్ధిమార్గము లన్వేషింపఁబడినవి. ఈశాఖవలన సంవత్సరమునకు 350 లక్షల రూప్యములు లాభము గలిగినదని ప్రభుత్వాధికారులు నిర్ణయించుచున్నారు. కాని ప్రజలకు మాత్ర మిది గోచర మగుట లేదు.

వ్యవసాయాభివృద్ధికి భూములు నీటివసతులు రయితులు పరికరములు సాధనములు. ఇపుడు దేశమునందు 22,78,47,771 యకరములు సాగగుచున్నవి. ఇంకను వెంటనె 16,00,00,000 యకరములు సాగగుటకు తగినభూమి గలదు. ఈ భూమి సాగుబడి యగుటకు తగిన ప్రతిపత్తిని అధికారులు రయితులకు గల్పింపవలయును నీటివసతులను వృద్ధిచేయవలయును. ఉన్నవసతుల నందుబాటునం దుంచవలయును. జీవచ్ఛవములగుచున్న రయితులను ఋణపాశ వినిర్ముక్తులను జేయుటకు మహాప్రయత్నములు జరుగవలయును. పాలకులకు సిస్తు వసూలునందు గల భక్తిశ్రద్ధలు వ్యవసాయాభివృద్ధియందు లేవు. సిస్తు వసూలుచేసెడి పద్ధతులు కష్టములకు కారణంబు లగుచున్నవి. వర్తమానకాలమునందు రయితుల కారోగ్యపోషణము పరిపతి వ్యాపనము పశురక్షణము విద్యాశిక్షణము పరమావసరములుగ నున్నవి. ఈ యవసరములు రయితుల పూనికవలననే తీరవలసి యున్నవి. రయితులు వారి బాధ్యతలను ప్రయోజనములను స్వత్వములను గనుఁగొని పాటుపడిన, వారియభ్యుదయము సులభసాధ్యము గాఁగలదు.

వర్తకవ్యాపారములు

గతసంవత్సరమునందు (1918-19) 423 కోట్ల రూప్యముల వ్యాపారము జరిగినది. అందు 169 కోట్లు ఎగుమతులు 239 దిగుమతులు గలవు. ఈ మొత్తము విలువనుబట్టి నిర్ణయించినయధికమైనను పరిమితినిబట్టి నిర్ణయించిన తగ్గుచున్నది ధరలు విపరీతముగ పెరిఁగినందున మొత్తము పెరిఁగినను దుర్భిక్షమువలనను పరిమితి తగ్గినది. ఎగుమతుల ధరలు దిగుమతుల ధరలు 100-కి 20-27 వఱకు పెరిఁగినవి. ఎగుమతులందు జనుపనార వస్తువులు తేయాకు చర్మములు భోజనపదార్థములు ప్రముఖములు. గత సంవత్సరమునందు గ్రేటుబ్రిటనుతో వర్తకము 100-కి 17 వంతున తగ్గి జపాను అమెరికా దేశములతో పెరిఁగినది. దిగుమతులందు బట్టలు నూలు 70 శర్కర 15 లోహవస్తువులు 12 మద్యములు 3, ఉప్పు 2 1/3, ఆహారపదార్థములు 2 కోట్ల విలువ గలవి గలవు. ఈ దిగుమతులు మన యసహాయస్థితికి నిదర్శనములు. దేశమునం దుత్పత్తికాఁగల వస్తువుల నీవిధముగ మనము కొనుచున్నంతవఱకును మనకు పరాధీనస్థితి దుర్భేద్యముగ నుండఁగలదు. ఈ దిగుమతి వస్తువులు మనదేశమునం దుత్పన్నమైన సంవత్సరమునకు 100 కోట్ల రూప్యములు దేశమునందు నిలిచియుండుటయును ధరలు తగ్గుటయును సంభవించును. గాంధిమహాత్ముని స్వదేశవ్రతమున కిదియె ప్రయోజన మని భారతీయు లందఱును మననము చేయవలయును

ఎగుమతులందు జనుపనార వస్తువులు 52, దూది 31, దూదివస్తువులు 14, ఆహారపదార్థములు 40, చర్మములు 10, నూనెగింజలు 11, లోహములు 3½ కోట్ల రూప్యముల విలువవి గలవు. దూదిని ఆహారపదార్థములను నూనెగింజలను నెగుమతి చేయుటవలన నపారమైన నష్టము గలుగుచున్నది. బట్టలధరలు ఆహారపదార్థములధరలు పెరుఁగుచున్నవి. వ్యవసాయాభివృద్ధి కవసరమైన పదార్థములు విదేశములకు పోవుచున్నవి. ఇదంతయును నసమాజస్థితి యైనను ప్రతీకారము మాత్రము మనకు తోఁచకున్నది. వ్యాపారమంతయును

పరదేశీయుల హస్తమునందు కలదు. విదేశవ్యాపారమున కవసరమైన ఓడలు నావికులు పరుల హస్తములందు గలరు. కాని మన హస్తములందు లేవు. ఈ విషమపరిస్థితులందు మనదేశసంపద లేరీతిని వృద్ధిని బొందగలవో ధీమంతులు నిర్ణయింపవలయును.

విదేశప్రవాసము

భారతీయులకు విదేశప్రవాసము దుర్భర మగుచున్న విధమును వలసరాజ్యముల వ్యవహారములు పరిస్ఫుటముచేయుచున్నవి. దక్షిణాఫ్రికాప్రాంతములు భారతీయుల సహాయమున నభివృద్ధిని బొందినవి. తూర్పు ఆఫ్రికాయందు భారతీయులు ప్రథమప్రవాసులు. ఫిజీ ద్వీపముల సంపదలను భారతీయులు వికసింపఁజేసిరి. కొలంబియా బ్రిటిషుగయానా మొదలగు దేశములందు భారతీయులు పాటుపడి దేశాభ్యుదయమునకు తోడ్పడిరి. విదేశములందు భారతీయులు పదిలక్షలమంది యుందురు. భారతీయులను బహిష్కరించుటకు వలసరాజ్యములన్నియును నేకముఖమున పనిచేయుచున్నవి. భారతీయులు విదేశములకు స్వయముగ వెడలలేదు. విదేశీయులు స్వలాభమునకై యాశలను బెట్టికొనిపోయి వారిని నిర్బంధములకు పాలుచేసిరి. భారతీయు లీ కష్టములనుండి గట్టెక్కి స్వతంత్రజీవనముచేయ సమకట్టినపుడు వారిని బహిష్కారముచేయ బ్రయత్నించుచున్నారు. కారణము భారతీయులు తెల్లవారిని జీవనసంరంభమునందు మ్రింగుదురని తెలుపుచున్నారు. తెల్లవారు నల్లవారి దేశముల నాక్రమించుకొనిరి. దేశవికాసమునకు తమకు తోడ్పడిన భారతీయులకు పౌరస్వత్వములను గాని సామాన్య మానవహక్కులనుగాని యొసఁగుటకు నిరాకరించుచున్నారు. తెల్లవారు నోటితో సామ్రాజ్యాభిమానమును బోధించుచు చేతితో భారతీయులను గెంటివేయుచున్నారు. తెల్లవారికి వలసరాజ్యములందు కొమ్ములు మొలచినవి. తెల్లవారు నిరభ్యంతరముగ భరతఖండమునందు వ్యాపారోద్యోగములను జేసి సకలస్వత్వములను బడయవచ్చును. భారతీయులు వారికిఁగల హక్కులను సయితము వదలుకొనవలయును. దక్షిణాఫ్రికానుండి మనసోదరులను స్వదేశమునకు పంపునటులు పంచాయతిసభ నిర్ణయించినటులు తెలియుచున్నది. మన ప్రభుత్వ ప్రతినిధి సర్ బెంజామిను రాబర్ట్సను నేమియును చేయజాలకుండెను. ఫిజీ దీవులందు చండశాసనమును ప్రయోగించి భారతీయులను హింసించి శిక్షించిరి. తూర్పు ఆఫ్రికాయందు భారతీయులను స్వత్వవిహీనులను జేయుచున్నారు. సామ్రాజ్యాధికారు లీ యన్యాయాచరణమును ప్రతిషేధింపకపోవుట సంతాపకరము. భారతీయుల ప్రవాసము నామోదించిన ఆండ్రూసుగారు రిపుడు విముఖత్వమును జూపుచున్నారు. పరాధీనస్థితియం దున్న భారతీయులు ప్రతిఘటించుటకు శక్తిలేకను పరితపించుచున్నారు. భారతీయులకు స్వతంత్రస్థితి కలిగినఁగాని వారు కొంత ప్రతీకారము నైనను జేసి యాత్మగౌరవమును గాపాడుకొనఁజాలరు. స్వార్థపరులు కలహబీజములను నాటి పరపీడనమునకు పూనుకొనుట సామ్రాజ్యక్షేమమునకును ప్రపంచశాంతికిని ప్రతికూలము. భారతీయులు వారి యాత్మగౌరవమును కాపాడుకొనుటకు వలస రాజ్యములందు యూరపియనులతో సమాన ప్రతిపత్తి గలిగియుండుట యవసరము. సమాన ప్రతిపత్తి స్వదేశమునందె యసాధ్యముగ నున్నపుడు విదేశములం దెటులు సాధ్యమొ దురూహ్యముగ నున్నది. ముప్పదిమూఁడుకోట్ల సంతానులను పోషించుచున్న భారతమాత మఱి పదిలక్షలమందిని పోషింపఁజాలక బోదు. అయినను భారతీయులు వారి జన్మస్వాతంత్ర్యమును సమర్థించుకొనుటకు విదేశప్రవాసస్వత్వమును సకలవ్యవహారములందు సమాన ప్రతిపత్తిని గలిగియుండవలయునని సామాన్యముగ దెలిసియున్నది. దారుణసంగ్రామ మీ స్వల్పఫలమును గలుగజేయ జాల నపుడు మహాఫలమైన స్థిరశాంతి నొడగూర్చుట కేవలము మాయావాదముగ నున్నది.

విదేశరాజ్యాంగము

భరతఖండము బ్రిటిషు సామ్రాజ్యాంతర్భాగముగ నుండుటవలన కలుగఁగల లాభనష్టములను నిర్ణయించుటకు సమయము సంప్రాప్తమైనది. బ్రిటీషు సామ్రాజ్య ప్రతిభను గాపాడుటకు భారతీయులు సంగ్రామ సమయమునందు హాంగుకాంగునుండి హావరువఱకును మోసూలునుండి నేటలువరకును ప్రవర్తితంబైన రణరంగములందు ప్రాణములను సమర్పించి విజయములను బడసిరి. బ్రిటీషు సామ్రాజ్యవ్యాపన మధికమైన కొలది భరతఖండభార మధిక మగుచుండును. మెసపొటేమియా పలస్తీను విజయములకు భారతీయులు కారకులు. అయినను భారతీయులకు వలసరాజ్యములందుఁగాని ధర్మకర్తృత్వము గల రాజ్యములందుఁ గాని

నిలువను నీడ లేదు. మెసపొటేమియాంనిర్వాహణభారము కొంతవఱకు భారతీయులమీఁద పడునను వదంతి గలదు. మోసూలు బాగ్దాదులందుగల నూనెగనుల లాభమును పొందువా రాంగ్లేయులు. వెట్టికి పనిచేసెడివారు భారతీయులు. లాభమునుబొందెడి బ్రిటీషుప్రజలు మెసపొటేమియా భారమును వహింపవలయును. భారతీయులేవిధమైనభారమును బూనుటకు నిరాకరింపవలయును. బ్రిటీషు రాజ్యాధికారము గల ఆసియా ప్రదేశముల యందు ప్రమేయము గలిగినపుడెల్ల భారతీయసైనికులకు పని కలుగుచుండును. భారతీయులు పనుల నిర్వహించుటకు పనికివత్తురుగాని లాభమును బొందుటకు పనికిరారు. ఇంతవఱకును పశ్చిమోత్తరసీమాంతముల యందును పారశీకమునందును రుష్యా జర్మను రాజ్యనీతివలన కలిగిన భయభ్రాంతు లిపు డంతరించి నూతన పరిస్థితు లేర్పడినవి. బ్రిటీషు సామ్రాజ్యమును ప్రతిఘటించుచున్న ఖిలాఫాత్ సమస్య భరతఖండమును ప్రతిఘటించుట సంభవము. కాన్‌స్టాంటి నోపిలునుండి కాబూలువఱకును గల మహమ్మదీయప్రపంచమును ప్రతికూల మైన తురుష్కసంధినియమములు ప్రతిఘటనమునకు పురికొల్పు చున్నవి. భరతఖండమునందు ప్రజలలో హిందూమహమ్మదీయ సమ్మేళనమును బాహ్యదేశములందు హిందూమహమ్మదీయ సైనిక సంరంభములును సంభవములు. బ్రిటీషు రాజనీతిజ్ఞులు మహమ్మదీయ సంరంభము నాఁపుట సామ్రాజ్యక్షేమమునకును భరతఖండశాంతికిని మూలసాధనము. సాహచర్యనిరాకరణోద్యమము పాదుకొనక పూర్వమే రాజనీతిజ్ఞులు ధర్మమార్గము నవలంబింపవలసి యుందురు.

గతసంవత్సరమందు నిరర్థకముగా నాఫ్గనిస్థానము రాజు అమీరుల్లాఖాన్ యుద్ధమునకు దిగెను. అచిర కాలముననే అమీరుల్లాఖాను యోడిపోయి సంధిని చేసికొనెను. సీమాంతప్రాంతవాసు లైన వజీరులు మాషుదులు మొదలగు జాతులతో యుద్ధము కలిగినది. వారు చాలమంది యోడిపోయినను యుద్ధము లింకను ముగియలేదు. ఈ యుపద్రవమును ఖిలాఫాత్ సమస్య వృద్ధిజేయుచున్నది. ఇపుడు రుష్యా జర్మను సామ్రాజ్యములు భయభ్రాంతులకు గారణము గాకపోయినను నూతనపరిస్థితులు సైనిక వ్యయభారమును వృద్ధిజేయుచుండును. గతసంవత్సరము నందు సైన్యపోషణమునకై 55 కోట్ల రూప్యములు వ్యయముచేయఁబడినవి. సైన్య వ్యయభారము క్రిందను దేశము క్రుంగిపోవుచున్న దని భారతీయులు పెట్టెడి మొరలు నిరర్థకములై వ్యయము మాత్రము నిరంతరాభ్యుదయమును బొందుచున్నది.

ఆదాయవ్యయములు

యుద్ధము ప్రత్యక్షముగను పరోక్షముగను భరతఖండమునకు లాభములను గలిగింపకపోయినను వ్యయభారమునుమాత్రము వృద్ధిని జేసినది. హిందూదేశమునకు 1913 నందుఁగల 411 కోట్ల రూప్యముల ఋణపు మొత్తము 1919 సంవత్సరమునకు 568 కోట్ల రూప్యములకు పెరిఁగినది. యుద్ధమువలన 150 కోట్ల రూప్యముల ఋణము పెరిగినది. కష్టకాలమునందు సామ్రాజ్యమునకు సహాయమును జేయుట ప్రయోజనకరమైనను విజయమువలనను గ్రేటుబ్రిటను ఫ్రాన్సు ఇటలి కనడా దక్షిణాఫ్రికా మొదలగు దేశములు పొందినలాభములందు కీసవాలైనను భరతఖండము పొందలేదు. ఋణమునందు విశేషభాగము స్వదేశమునందు సమకూడుట సంతృప్తికర మైనను ప్రతిఫలము లేని వ్యయమునకు 150 కోట్ల అప్పు పెరుఁగుట దేశాభ్యుదయమునకు ప్రయోజనకరము కాదు. ఈ యప్పు సంవత్సరమునకు 9 కోట్ల రూప్యముల వడ్డీని పెంచుచున్నది. మీఁదు మిక్కిలి భారతీయులను వలసరాజ్యములనుండి వెడలఁగొట్టుటకు ప్రబలప్రయత్నములు జరుగు చున్నవి. రాజ్యాదాయము 1913-14 నందు 84262000 సవరనులనుండి 1919-20 నందు 123190800 సవరనులకు పెరిఁగినది. ఆదాయము పెరుఁగుటకు ఉప్పుపన్ను, వృత్తిపన్ను, ఆదాయపుపన్ను, శుల్కములు వృద్ధిచేయఁబడినవి. శుల్కములవృద్ధి సహజమైనను ఉప్పుపన్ను, ముఖ్యముగ ఆదాయపుపన్ను ప్రజాపీడనమునకు కారణమగుచున్నది. ఉప్పుపన్నును తీసివేయుటయును జనపనార దూదియెగుమతులమీఁదను శుల్కములను వేయుటయును సన్ననూలుమీఁదను శుల్కము నభివృద్ధిచేయుటయును సమంజసముగా నుండును. ఆదాయమునందు మద్యాదాయము ఆఱేండ్లలో 80 లక్షల సవరనులనుండి 120 లక్షల సవరనులకు పెరుఁగుట ధర్మప్రవృత్తికి ప్రతికూలముగ నున్నది. వ్యయము 1913-14 నందు 83672000 నుండి 1919 నందు 12232[illegible]700 సవరనులకు పెరిగినది. అధికవ్యయమునందు సైనికశాఖకు 150 లక్షల సవరనుల వ్యయ మధికమైనది. గతసంవత్స

రమునందు పౌరసేవోద్యోగస్థులకు వేతనము లధికముగ వృద్ధి చేయఁబడినవి.

మారకము

బ్రిటీషు సామ్రాజ్య సన్నిహిత సంబంధము భరతఖండార్థికస్థితిని తారుమారు చేయుచున్నది. ఈ సంబంధ మార్థికస్థితిని బాగుచేసినదియును పాడుచేసినదియును భావికాలమున నార్థికశాస్త్రజ్ఞులును నిర్ణయింపఁగలరు. యూరోపీయనులు దేశసౌభాగ్యమును బాగుచేసినదనియును భారతీయులు పాడుచేసినదనియును ప్రతిపాదించుచున్నారు. ఆర్థికవిపర్యాసమునకు మూలకారణము బంగారు, వెండి మారకముల సంయోగము వలన గలుగుచున్నది. లోకమునం దంతటను ముఖ్యముగ బ్రిటీషు సామ్రాజ్యమునందు బంగారు నాణ్యములు వాడుకయం దుండుటయును భరతఖండమునందు వెండినాణెములు వాడుకయం దుండుటయును విపరీత పరిస్థితులను గలిగించుచున్నవి. ఈ పరిస్థితుల పరిణామ మార్థికనిర్ణయములయందు గోచర మగుచున్నది. భరతఖండమున చెలామణియందు బంగారు, వెండి నాణెములు గల వని సిద్ధాంతమునందు కలదు గాని వాడుకయందు లేవు. వెండినాణెములకును, బంగారు నాణెములకును గల మారకము ధర బ్రిటీషు సామ్రాజ్య ప్రయోజనముల ననుసరించి నిర్ణయింపఁబడు చున్నది గాని భారతదేశీయప్రయోజనముల ననుసరించి నిర్ణయింపఁబడుట లేదు. యుద్ధసమయమునందు కోశాధికారు లవలంబించిన యార్థికతంత్రము విపరీతపరిస్థితులను వృద్ధిచేసినది. వెండి బంగారు మారకపుకరలను మించిన వెలలకు భరతఖండమునందు కౌన్సిలు బిల్లులను విక్రయించుటవలన నపారమైన నష్టము దేశమునకు కలిగినది. ఆంగ్లేయవర్తకు లందఱును ఈ యేర్పాటు వలన నపారమైన లాభము గడించిరి. ధనాగారములందు నిలువ యుండవలసినద్రవ్య మంతయు గ్రేటుబ్రిటనుకు తక్కువ మారకమునకు చేరుటయును తిరిగి యెక్కువ మారకమునకు స్వదేశమునకు చేరుటయును సంభవించినది. ఇపుడు వెండిధర ప్రతిదినమును తగ్గిపోవుచున్నది. స్మిత్తు పంచాయతి సంఘము రూపాయికిని నవరనులకును నిర్ణయించిన రెండుషిల్లింగుల మారకపుధర తగ్గిపోవుచున్నది. ఈమార్పు లార్థికపరిస్థితులందు కల్లోలమును గలిగించుట సంభవము. యుద్ధకాలమునందు ప్రభుత్వమువా రవలంబించిన బంగారపు దిగుమతుల ప్రతిషేధకము ప్రజలకు నష్టమును గలుగఁజేసినది. ప్రజలకు బంగారముమీఁదగల మక్కువకు మందు బంగారమును విచ్చలవిడిగ నందఁజేయుటగాని దానిని ప్రతిషేధించుట గాదు. ఆర్థికవ్యవహారములను నిర్ణయించుట కెన్నియో పంచాయతిసభ లేర్పడినవి. ప్రయోజన మేమియును గలుగలేదు. ఏదేశమునందును లేని కృత్రిమమైన యార్థికనిర్మాణము భరతఖండమునందు వర్ధిల్లజాలదు. భరతఖండమున కీదురవస్థ యార్థికస్వాతంత్ర్యము గలిగినపుడె తొలఁగఁగలదు. ఆర్థికస్వాతంత్ర్యమునకు వలసరాజ్యములందు గల స్వరాజ్యస్థాపనము శరణ్యము.

ఇంతవరకు గల సామ్రాజ్యప్రభుత్వవిధాన మీయేఁటితో నంతమునొందును. నూతనసంవత్సరారంభమునందు నూతనశాసనసభను శ్రీ యువరాజు స్వయముగ నుపక్రమణము చేయఁగలడు. సామ్రాజ్య పరిపాలనమునందు రాజ్యాంగశాసన మేవిధమైన బాధ్యతను కలుగఁజేయు లేదని భారతీయు లేకగ్రీవముగ ఘోషించు చున్నారు. భారతప్రభుత్వము పూర్వము వలె నిరంకుశాధికారమునం దుండును. రాజ్యాంగమునం దన్నిశాఖలును నభివృద్ధిని గోరుచున్నవి. విద్య పరిశ్రమలు పారిశుద్ధ్యము వైద్యము వాణిజ్యము వ్యవసాయము వికాసము నభిలషించుచున్నవి. ఈ వికాసము భారతీయులమూలముననే సాధ్యము కాఁగలదు. నిరంకుశాధికారసర్వజ్ఞత్వము వికాసమునకు ప్రతికూలముగాని యనుకూలము గాదు. భారత ప్రభుత్వమునం దధికారమును బడసి బాధ్యతాయుతపాలనము స్థాపితమగుటకు భారతీయులు నిరంతరము పాటుపడవలసి యుందురు.

చెన్నరాష్ట్రము

భరతఖండమునందుఁ గల పదునాలుగురాష్ట్రములందును బర్మారాష్ట్రము గాకను చెన్నరాష్ట్రము విస్తీర్ణమునందు 141726 చదరపుమైళ్లవైశాల్యమును గలిగి రెండవదిగను జనబాహుళ్యమునందు 4,14,05,404 జనులను గలిగి మూఁడవదిగను నున్నది. ఈరాష్ట్రమును భారతప్రభుత్వదృష్టి ద్రవ్యోత్పన్నమున నాకర్షించుచున్నది గాని యితరవిషయములం దాకర్షించుట లేదని వ్యవహారచరిత్రము నిర్ణయించు చున్నది. మాఱుమూల రాష్ట్రమనునామము సార్థకపడుచున్నది. భారతప్రభుత్వాంశమునం దున్నతోద్యోగముల నిచ్చుటయందును

దేశావసరములకు వలయు నీటిసదుపాయములను రైలు మార్గములను పరిశ్రమలను నిర్మించుటయందును ప్రతిపత్తిని గలిగించుటయందును చెన్నరాష్ట్రమునకు భారత ప్రభుత్వము నిరాదరణమును జూపుచున్నది. భారత ప్రభుత్వమునకు రాష్ట్రీయ ద్రవ్యదానభాగ నిర్ణయమునందు మెస్టనుప్రభువు చేసిన తీర్మాన మీసిద్ధాంతమునకు నిదర్శనము. భాగ్యవంతములైన బొంబయి వంగ సంయుక్తరాష్ట్రములకు 56,63,240 లక్షలరూప్యములను దానభాగము నిర్ణయించుటయును బీదదైన చెన్నరాష్ట్రమునకు 348 లక్షల రూప్యములను నిర్ణయించుటయును పరమాన్యాయ మని పరిగణింపఁబడుచున్నది. ఈయన్యాయము రాష్ట్రీయ స్వపరిపాలనావసరమును నిర్దేశించుచున్నది. చెన్నరాష్ట్రవ్యవహారముల నవలోకించినవారల కారాష్ట్రవికాసమునకు వలయు ద్రవ్యావసరము వ్యక్తమగుచున్నది.

చెన్నరాష్ట్రవాసులందు 100-కి 68 మందికి వ్యవసాయము జీవనాధారము. అందు 100-కి 49 మంది భూస్వాములుగను రయితులుగను నున్నారు. ఈ రాష్ట్రమునందు గల ౯,10,49,628 యకరములందును 1917-18 సంవత్సరమునందు 3,88,21,332 సాగైనది ఇందు 48,00,000 యకరములందు రెండుపంటలు పండుచున్నవి. సాగుబడికి దగినభూమి 2,00,00,000 యకరములు గలవు. అందు వరిపంట 1,16,55,302; పప్పులు కాయధాన్యములు 1,79,73,042; నూనెగింజలు 29,32,169; ప్రత్తి 27,00,417; చెఱకు ౨,19,030 యకరములందు పండుచున్నవి. చెన్నరాష్ట్రపు పంటలకు కృష్ణా కావేరీ గోదావరుల నీటికాలువలు, పెరియారు, ఋషికుల్య, నాగవల్లి, తుంగభద్రల నీటికాలువలు పెద్ద తటాకములును సాధారణములు. మెరకపంటలకు వర్షము బావులు ఆధారము. వానలు చెడినపుడు పంటలుచెడి కఱవేర్పడుచున్నది. చెఱువులను బాగుచేయుటకును కృష్ణా జలాశయమును తుంగభద్రా జలాశయమును నిర్మించుటకును బావులకును నేర్పాటులను జేసిన 2,00,00,000 య|| సాగునకువచ్చి ప్రజలకు యోగక్షేమములు గలుగగలవు. ప్రపంచమునంతను దుర్భిక్ష మావరించిన సమయమునందీ యవసరమును సమర్థించుట యనవసరము. కృష్ణాగోదావరి కావేరి డెల్టాలు ప్రభుత్వమున కనేకరెట్ల ప్రతిఫలమును గలుగజేయుచున్నవి. సర్ ఆర్థరు కాటను రయితుల కన్నదానము చేసి శాశ్వతమైన ప్రతిష్ఠను గడించెను. చెన్నరాష్ట్రమునందు నీటిసదుపాయములకు వ్యయముచేసిన 1114 లక్షలకును ప్రతియేటను 2466 లక్షల రూప్యముల పంటలు పండుచున్నవి. వ్యయము చేసిన మూలధనమునకు పదిరెట్లలాభము ప్రభుత్వమునకు గలిగినది. మూలధనముమీదను 100 కి 10 వంతున వడ్డీ గిట్టుచున్నది. కర్జనుప్రభువు 1901 వ సంవత్సరమునందు నియమించిన జలాధారపరిశోధకసంఘము కృష్ణా తుంగభద్రా జలాశయముల నిర్మాణమును నామోదించినది. ముప్పదేండ్లనుండియును నెవరెంత ఘోషించినను నీ నిర్మాణములను భారతప్రభుత్వము తలపెట్టలేదు. మద్రాసు ప్రతినిధు లీ విషయమును హెచ్చరించినపుడు ద్రవ్యము లేదను మామూలుపాటను పాడుట యాచారమైనది. ఈకాలమునందె పంజాబు నందలి నీటివసతులకు 2000 లక్షల రూప్యములు వ్యయముచేయబడినవి. పంజాబునకు నీటివసతులవలన కలిగిన లాభమున కందఱు సంతసించుచున్నారు. చెన్నరాష్ట్ర మేమి పాపము చేసికొనిన దను ప్రశ్నకుమాత్రము సమాధానముకలుగదు. భారతదేశ ద్వారపాలకులైన పంజాబు ప్రజలకు జీవనసదుపాయములను గల్పించుట ధర్మము. ఇది కేవలము రాజనీతి గాకను నార్థికనీతియును నైయున్నది. కాని చెన్నరాజ్యమును మఱచుటమాత్రము భారతప్రభుత్వనిరాదరణమునకు నిదర్శనము.

నీటిసిస్తు సగటున యకరమునకు 3-8-0. వసూలగుచున్నను చెన్నరాష్ట్రమునందు యకరమునకు 4-8-0 వసూలగుచున్నది. గతసంవత్సరమునందు చెన్నరాష్ట్రప్రభుత్వము నీటితీరువను యకరమునకు 1-5-0 చొప్పున హెచ్చుచేయఁ దలపెట్టినది. ఇది ఇటులుండగ రెట్టింపు మూడురెట్లు నాలుగురెట్లు తీరువ కట్టి రయితులను వేధించుట కాద్యంతములు లేవు. ఈవిధమున వసూలు చేసిన ద్రవ్యము భారతప్రభుత్వమునకు సమర్పింపఁబడుచున్నది. నీటితీరువ చెన్నరాష్ట్రమునం దధికముగ నున్న దని విమర్శకులకు విశదము. మదరాసు ప్రభుత్వమునకు భారతప్రభుత్వపు దానభాగము తగ్గిన నీటితరమును తగ్గించుటకును ప్రజాక్షేమమున కవసరమైన నీటి సదుపాయములను గల్పించుటకును సాధనములు కలుగఁగలవు.

ఈరాష్ట్రమునందు వ్యవసాయస్థితి యిటులుండగ పరిశ్రమలస్థితిని విమర్శించుట యనవసరము. చెన్నరాష్ట్రమునందు 468 ఆవిరియంత్రాలయములు గలవు.

అందు దూదికి సంబంధించినవి 179 గలవు. దేశమునందు దూదిపంట విశేషముగ నున్నను నూలుబట్టల యంత్రాలయములు 19 నారయంత్రములు 3 మాత్రము గలవు. శేషించిన యంత్రాలయములందు వడ్లమరలు చాల గలవు. చర్మయంత్రాలయములు నాలుగైదు గలవు. పారిశ్రామికశాఖవారు చేసినయుపకారములందు పెన్సిలు యంత్రాలయము సబ్బుయంత్రాలయము గణనీయములు. చెన్నరాష్ట్రదారిద్ర్యమున కీయంత్రాలయములు నిదర్శనములు. వ్యవసాయము ప్రధానవృత్తిగ గల చెన్నరాష్ట్రమునందు నాలుగైదు ముఖ్యపరిశ్రములను వృద్ధి చేయుట కవకాశములు గలవు. 1 నేతపరిశ్రమ. ఇయ్యది యంత్రముల మూలమునను చేతిమగ్గముల మూలమునను జేయఁదగియున్నది. చేతిమగ్గములను వ్యాపింపఁజేయుటకై పరిశ్రామికశాఖ కొంతపని చేసినది. దత్తమండలములు గంజామునందుచూపిన ప్రయోగములవలన విశేషమైన ప్రయోజనము గలిగినటులు గనిపించదు. గాంధిమహాత్ముఁడు బోధించినటులు నూలును వడికి బట్టలను నేయుట కేర్పాటును జేయుట ప్రజాక్షేమమునకు మొదటిసాధనము. 2. నూనెపరిశ్రమము. నూనెగింజలు కొబ్బరి పండెడిదేశమునందు నూనెపరిశ్రమను నుపపరిశ్రమలను నెలకొలుపుట కవకాశములు గలవు. తాతా కంపెనీవారు పడమటితీరమునందు గొప్ప యంత్రాలయమును స్థాపించుచున్నారు. తూర్పుతీరమునందును స్థాపించుట కవకాశములు గలవు. ఈ యంత్రాలయములందు పశువుల కాహారములను చేల కెరువును సిద్ధముచేయుట కవకాశములు మెండుగ గలవు. 3 చర్మముల పరిశ్రమ. యుద్ధకాలమునందు తోళ్లవర్తకులు పొందిన లాభము చర్మపరిశ్రమ ప్రయోజనమునకు నిదర్శనము. 4 వ్యవసాయపరిశ్రమ. ఇతరపరిశ్రమల మూలమునను వ్యవసాయపరిశ్రమము నభివృద్ధి చేయవలయును. గతసంవత్సరమునందు వ్యవసాయశాఖచేసిన 8 లక్షల రూప్యములకు తగిన ప్రతిఫలము కలుగలేదు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాల వ్యవసాయాభివృద్ధికి చేయుచున్న యుపకృతి యతిస్వల్పము. వ్యవసాయకళాపరిజ్ఞానము సహజము గల రయితులకు సహాయము పరపతి గలిగినపుడు వ్యవసాయమువలన రయితులు ప్రజలు లాభమును పొందఁగలరు. గతసంవత్సరమునందు దూదిపయిరును 8,61,121 యకరములం దధికముగ పండించుట దేశక్షేమమునకు శుభసూచకము గాదు. ఇది విదేశీయులలాభమున కనుకూలము గాని స్వదేశక్షేమమునకు ప్రయోజనకరము గాదు.

విద్యాప్రవృత్తి

విద్యాప్రవృత్తి దేశావసరముల కనురూపముగ నభివృద్ధిని బొందుటలేదని విషయవిమర్శనము విదితము చేయుచున్నది. 1918-19 యందు కళాశాలలలో 7972 మధ్యమపాఠశాలలందు 143277 ప్రథమపాఠశాలలందు 12,49,923 బాలురు విద్య నభ్యసించుచుండిరి. బాలుర సంఖ్య 347,122 మందికి పెరిగినది. పంచములను సహాయమును పొందినపాఠశాలలందు చేర్చుకొనవలయు నని యుత్తరువు చేయఁబడినది. పంచములకు ప్రత్యేకము 6185 పాఠశాలలు గలవు. ఏతత్సంవత్సరమునందు 248 లక్షలు అనఁగా లోగడియేటికంటె 22 లక్షలధికముగ వ్యయము చేయఁబడినవి. ఈవ్యయమునందు 100-కి 53 రాజ్యభాగమునుండియును 47 ప్రజలనుండియును వచ్చినది. ఈయంకె లెట్లున్నను విద్యార్థు లధికముగ తప్పిపోవుటయును సాంకేతికవిద్యాశిక్షణమునకు సాధనములు లేకపోవుటయును విద్యాప్రవృత్తియందలి దౌర్బల్యమును బోధించుచున్నవి. ప్రథమతరగతియందు 100 మంది విద్య నారంభించిన, స్కూలుఫైనలుకు 50 మంది తేలుదురు. స్కూలుఫయినలునందు 12 మందియును ఇంటర్మీడియేటునందు ముగ్గురును బి. ఏ. యం దొకరును కృతార్థులగుదురు. నూఱుమందియం దొకరు మాత్రము విద్యాపాండిత్యమున కర్హుఁడై శేషించిన వారర్హులు కానపుడు విద్యాప్రవృత్తి యంతయును నిజప్రయోజనమునకు విఘాతమును గలుగఁజేయుచున్నదని స్పష్టమగుచున్నది. ఈ యేఁట ప్రకటితములైన ఇంటర్మీడియేటు, బి. ఏ. పరీక్షల ఫలితము లీయర్థమును ప్రతిపాదించుచున్నవి. సాహిత్యవిద్యాస్థితి ఇటులుండఁగ లేని వృత్తివిద్యలను జర్చించుట నిరుపయోగము. విద్యాశాఖానిర్వాహకుల యందు దక్షత్వాభిమానము పోయి యుపయోగాభిమానము ప్రబలినఁగాని విద్యాప్రవృత్తివలన దేశమునకు కలుగఁగల ప్రయోజనము కలుగఁజాలదు.

ఆరోగ్యము

ప్రజారోగ్యము 1918-19 సంవత్సరమునందు మిక్కిలి చెడిపోయినది. ఆకాలమునందు 17,22,000 మరణములు 11,56,204 జననములు గలిగినవి. జననములకంటె మరణము లాఱులక్షలు హెచ్చినపుడు చెడుస్థితిని

వర్ణించుట యనవసరము. మరణములకు విషజ్వరము విశూచిమశూచి జ్వరములు గారణములు. వైద్యసహాయమునకు 721 వైద్యాలయములందు 35 లక్షల రూప్యములు వ్యయము చేయఁబడి 75,43,205 రోగులకు వైద్యసహాయము చేయఁబడినది. రోగికి మందునకు 0-5-8, భోజనమునకు 0-3-8 సగటున వ్యయమైనది. చెన్నపురి వైద్యకళాశాలయందు 473 మందియును రాయపురము తంజావూరు విశాఖపట్టణము కాలికట్టు వైద్యశాలలందు 820 మందియును విద్య నభ్యసించుచున్నారు. విద్యార్థులందు సగముమంది మాత్రము పరీక్షలందు కృతార్థులగుచున్నారు. వైద్యసహాయము ప్రజలకు సులభముగ లభించుటకు విశేషముగ వైద్యాలయములు వైద్యులు గావలసియుందురు. కాని ఇందులకు తగినప్రయత్నములను ప్రభుత్వము విపులముగ చేయుట లేదు. ఆయుర్వేదము సులభముగను చవుకగను వైద్యసహాయమును సమకూర్పఁ గలిగినను దానియందింకను నాంగ్లాభిమానులకు విశ్వాసకనికరములు గలుగుట లేదు. దేశము దినదినము రోగభూయిష్ఠమయి మరణము లభివృద్ధిని బొందుచున్న సమయమునందు ప్రభుత్వము వైద్యసహాయము ప్రజలకు సులభసాధ్యమగుటకు మంచిప్రయత్నములను జేయుట పరమావసరంబగుచున్నది.

పరపతిసంఘములు

చెన్నరాష్ట్రమునందు వ్యవసాయము ప్రధానవృత్తిగ నున్నది. ప్రజలందు 100-కి 70 మంది ఋణగ్రస్తులై ఋణదాతలకు దాసులై దుఃఖముల ననుభవించుచున్నారు. రయితులకు పరపతి లేదు. షాహుకారులు విపరీతమైన వడ్డినిగట్టుచు ఋణమును పెంచుచుందురు. దరిద్రగ్రస్తులైన రయితులు కిస్తీలను చెల్లించుటకును వాయిదాల నిచ్చుటకును పంటలను చవుకగ నమ్ముటయును తిరిగి ప్రియముగ భుక్తికిగొనుటయును సంప్రాప్తమగుచున్నది. పరపతిసంఘములు రయితుల దురవస్థను దొలఁగించుటకు సాధనభూతములుగాఁ గలవను విశ్వాస మధికారులకు కలదు. కాని పరపతిసంఘములస్థితిని విమర్శించినపుడు రయితులకు విశేషమైన ప్రయోజనము గలుగ లేదని విదితమగుచున్నది. గతసంవత్సరమునందు 3573 సంఘములు గలవు. అందు 2,44,297 సభ్యులు గలరు. సంఘముల మూలధనము 34 లక్షలు వ్యవహారధనము 305 లక్షలు. కేంద్రసంఘముల పెట్టుబడి 101 లక్షలు. నికరమైన లాభము 3,58,000 రూప్యములు. ప్రభుత్వమునకు పరపతిశాఖకు వ్యయము 2,26,000 రూప్యములు. ధనమునందును సభ్యత్వమునందును వ్యవహారములందును నభివృద్ధి గలదు. రాష్ట్రీయధనాగారమును నుపయోగకరముగఁ జేయుటకు పరపతి సభాసమావేశములందు విచారణలు జరిగినవి. సామాన్యముగ నన్ని మండలములందును మండలసంఘములు స్థాపింపఁబడినవి. మండలసంఘములకు గ్రామసంఘము లనుబంధముగ నేర్పడినవి. అన్ని మండలసంఘముల మూలధనము 14 లక్షలు మాత్రము గలదు. ఈ మండలసంఘములందుం డిపాజిటులు 84 లక్షలకు పెరుఁగుట భావి శుభోదయమునం దాశను గలిగించుచున్నది. సంఘములందు విశేషభాగము వ్యవసాయదారుల కప్పులనిచ్చుట కేర్పడిన పరపతిసంఘములు. ఆ సంఘములందు గతసంవత్సరమునందు 1320 సంఘములకు మూలధన మేమియు లేకుండుట రయితుల దరిద్రస్థితికి నిదర్శనము. రయితులను బాగుచేయుటకు సొమ్మును పెట్టుబడి పెట్టుటయే కాకను వారిపంటలను మంచిధరల కమ్ముటకును వారికి వలయువస్తువులను చవుకధరలకు సమకూర్చుటయును నవసర మని ఈ యుద్యమాభిమానులు ఘోషించుచున్నారు. గతసంవత్సరమునం దిట్టి సంఘములు 89 కలవు. చెన్నరాష్ట్రమునందుఁ గల జనసంఖ్యను గ్రామసంఖ్యను గమనించినపుడీ యభివృద్ధి బహుస్వల్పమని విశదమగుచున్నది. సహకారోద్యమవ్యాపనమునకు ప్రజలును ప్రభుత్వమును విశ్వప్రయత్నములను జేయవలయును. ప్రజలు వారిద్రవ్యమును నగలకు ధారపోసి అప్పులను జేసెడి మార్గమును వదలి ధనమును సంఘములందు నిలువచేసెడి మార్గములను నేర్చుకొనవలయును. భరతఖండమునందు 1913-18 సంవత్సరములందు 1:70 లక్షల సవరనుల బంగారమును కోట్లరూప్యముల వెండియును వస్తువులకు వినియోగింపఁబడినవి. ఈ సొమ్మునందు కొంతయైనను నుత్పన్నమునకై వినియోగించుట కేర్పాటులు చేయుట శుభస్థితికి మూలసాధనము. ప్రభుత్వము తక్కువవడ్డికి రయితుల యవసరములకు వలయు ద్రవ్యమునంతయును మండల ధనాగారములకు సమకూర్పవలయును. యుద్ధసమయమునం దీ వ్యవహారము కష్టసాధ్యమైనను నిపుడు సులభసాధ్యము కాఁగలదు. విద్యావంతు లీవిషయమునందు ప్రజలకు మార్గదర్శకులు గావలసి యుందురు.

తృతీయాంధ్రాయుర్వేదసమ్మేళనము

The Third Andhra Ayurvedic Conference.

Rao Sahib Pulamati Adimurti Rao Garu

రావుసాహేబు పులమతి ఆదిమూర్తిరావు గారు

Hatti Siva Rao Garu

హట్టి శివరావు గారు

Hatti Sankara Rao Garu



హట్టి శంకరరావు గారు

Hatti Ramachandra Rao Garu



హట్టి రామచంద్రరావు గారు

Sree Vijayarama Gana Kalasala, Vizainagaram

శ్రీ విజయరామ గానకళాశాల, విజయనగరము

ఆదాయవ్యయములు

చెన్నరాష్ట్రాదాయము క్రమాభివృద్ధిని బొందుచున్నది. 1919-20 సంవత్సరాదాయము 969, వ్యయము 973 లక్షలు. ఆదాయము మదింపుకకు 88, వ్యయము 12 లక్షలు పెరిగినది. 1920-21 సంవత్సరమున నాదాయము 1089, వ్యయము 993 లక్షలు అని మదింపు వేయఁబడినది. ఈయంచనాలు మామూలుగ తప్పిపోవుచున్నవి. ఆదాయమును తక్కువచూపుటయును వ్యయమును నధికము చూపుటయును నాచారము. ఈయేఁడును నీమార్గ మవలంబింపఁ బడిన దని రాఁగల సంవత్సరపు లెక్కలు విదితము చేయఁగలవు. గతసంవత్సరాదాయ వ్యయప్రధానశీర్షికలు

1919-1920 సం॥ రపు—ఆదాయము

భూమిసిస్తు	...	...	...	359.00
స్టాంపులు	...	...	...	95.00
అబ్కారి	...	...	...	266.80
ఆదాయపు పన్ను	...	...	...	57.50
అడవులు	...	...	...	61.00
రిజిస్ట్రేషను	...	...	...	33.00
ఇతర బాబతులు	...	...	...	76.01
		మొత్తము	...	94[illegible].31

1919-1920 సం॥ రపు—వ్యయము

భూమిసిస్తు	...	...	...	186.28
అడవులు	...	...	...	38.05
పరిపాలనము	...	...	...	19.82
కోర్టులు	...	...	...	39.03
పోలీసు	...	...	...	141.26
విద్యాశిక్షణము	...	...	...	128.56
వైద్యము	...	...	...	35.05
పారిశుద్ధ్యము	...	...	...	28.19
వ్యవసాయము	...	...	...	19.12
పరిశ్రమలు	...	...	...	19.20
ఇతరములు	...	...	...	7.47
క్షామోపహారములు	...	...	...	9.64
దేశోపయోగకార్యములు		...	...	37.39
"	...	...	...	74.65
ఇతరములు	...	...	...	192.57
		మొత్తము	...	97[illegible].73

ఆదాయమునం దన్నిశాఖలయందును నభివృద్ధి ప్రతియేఁటను గలుగుచున్నది. భూమిసిస్తు ప్రతియేఁటను 10 లక్షలు పెరుఁగుచున్నది. స్టాంపులు అబ్కారి రివిన్యూ పెరుఁగుచున్నవి. అబ్కారి ప్రతియేఁటను 20 లక్షలు పెరుఁగుచున్నది. మద్యాదాయము 1920-21 యందు 300 లక్షలు రావచ్చును. మద్యాదాయాభివృద్ధి పరమానర్థములకు కారణం బగుచున్నది. అమెరికాయందు మద్యవిక్రయమునకు నిషేధములు జరుగుచుండఁగ సప్తమహావ్యసనములం దొక మహావ్యసనముగ బరిగణింపబడిన మద్యపానమునకు మనదేశమున నిషేధప్రక్రియలు గల్పింపఁబడకపోవుట సంతాపకరము. మద్యాదాయమును రాష్ట్రాదాయముగ మార్చుటయును ప్రజాధీనము చేయుటయును నూతనపరిపాలనమునకు సంప్రాప్తము గానున్నది. ఈ విషయమునందు భారత మంత్రులు ధర్మమార్గము నవలంబింపవలసి యుందురు. గతసంవత్సరమునందు విద్యాశిక్షణమునకు 123, పోలీసునకు 141 లక్షలు వ్యయము చేయఁబడినవి. విద్యావ్యయమునందు వేగము జనులవలన ముఖ్యావసరము వచ్చుచున్నది. పోలీసు శాఖావ్యయ మీవిధముగ పెరుఁగుట యనావశ్యకమని పరిశోధకులు చెప్పుచున్నారు. చెన్నరాష్ట్రపు బోంకెన మవలంబించిన లోభప్రవృత్తి యాత్మవిఘాతమునకు కారణంబైన దని కొన్నను ప్రభువు నిర్ణయించిన భాగదానము విశదము చేయుచున్నది. ఈ రాష్ట్రప్రభుత్వము దారస్వభావములో దేశాదాయమును దేశావసరములకును నుద్యోగుల వేతనాభివృద్ధికిని వినియోగించియుండిన మెస్టను ప్రభువు దానభాగ నిర్ణయమున కవకాశ ముండియుండదు. ఇతరరాష్ట్రములవలె నీ రాష్ట్రమును నుచితభాగము నియ్యవలసి యుండును. మద్రాసు 350, బొంబయి 55, వంగదేశము 65, సంయుక్తరాష్ట్రము 245, పాంచాలము 180, బర్మా 65, మధ్యరాష్ట్రములు 20, అస్సాము 15, భారత ప్రభుత్వమునకు నమర్పింపవలెనని మెస్టను సంఘము నిర్ణయించినది. ఏడవ యేఁట నైనను మద్రాసుభాగము 170, బొంబయిభాగము 130, బంగాళా భాగము 190 లక్షలు నిర్ణయింపఁబడినవి. ఈ యసంబద్ధనిర్ణయమునకు చెన్నరాష్ట్రపాలకులె బాధ్యులు. ఇపుడు చేయుచున్న యాందోళనమువలన ప్రయోజనము గలుగునని నమ్ముట కవకాశములు లేవు. 1921-వ సంవత్సరమునందు చెన్నరాష్ట్రమునకు నిలువ 44, బొంబాయికి 389, బంగాళమునకు 343 సంయుక్తరాష్ట్రములకు 76 లక్షలని నిర్ణయింపబడినపు డేగద్ధతిని చెన్నరాష్ట్రమునకు 348 లక్షల దాన భాగమును నిర్ణయించినదియును గోచరమగుట లేదు.

రాష్ట్రీయశాసనసభ

శ్రీ విల్లింగ్డను ప్రభువు గతసంవత్సరమునందు గవర్నరుపనికిఁ బూనుకొనిరి. గత సంవత్సరమునం దామోదితములైన శాసనములందు చెన్నపురి కార్పొరేషను శాసనము గ్రామపంచాయతిశాసనము చెన్నరాష్ట్రపు మ్యునిసిపలు శాసనము ప్రముఖములు. ఈ శాసనములు కొంత యభివృద్ధిని జూపుచున్నను వర్తమానపరిస్థితుల కవసరమైన యభివృద్ధిమార్గమును గనఁబఱచుట లేదు. గతసంవత్సరమునం దాగస్టునందు నూతననిర్మితమైన శాసనసభ గూడినది. అంపు రాజాగారు పంచముల ప్రతినిధిగను అరుమైనాథంపిళ్లగారు క్రైస్తవ ప్రతినిధిగను నియమింపఁబడిరి. శాసనసభయందు పూర్వము గల సంయోగబలము లేదు. ఎవరి యిష్టానుసారముగ వారు వాదములఁ బూనుకొనిరి. పూర్వముగల అధికారానధికారపక్షములు బలరహితములైనవి. అనధికారపక్షము శాఖోపశాఖలుగ చీలిపోయి అధికారిపక్షము నెదుర్కొనుటకు సమర్థతను పొందకున్నది. ఇదంతయును భావికాల శాసనసభల వ్యవహారములకు నిదర్శనముగ నున్నది. ప్రథమసమావేశమునందు శాసనసభయందు ప్రసంగము లాంగ్ల భాషయందు జరుగవలయునను నిర్ణయము సధికారులు చేసిరి.

శ్రీ విల్లింగ్డను ప్రభువు కార్యనిర్వాహకమునం దత్యంతసామర్థ్యమును జూపుచున్న విధమును రాజ్యవ్యవహారములు వ్యక్తము చేయుచున్నవి. గవర్నరుగారు సామాన్యముగ నాహూతులైన ప్రదేశములకు పోయి సానుభూతిని దెలుపుచున్నారు. కాని యధికారాభిమానము పూర్తిగ కలదని వ్యవహారములు విశదము చేయుచున్నవి. క్రొత్తశాసనసభ లనతికాలమున రానున్నవి. బాధ్యతాయుతపాలనమునకవి సోపానము లని యధికారులు ప్రతిపాదించుచున్నారు. గవర్నరు సభాధ్యక్షుడుగ నుండుట స్వాతంత్ర్యస్థితికి ప్రతిబంధకము. రాఁగల సంవత్సరమునం దంతయును భగవదనుగ్రహము వలన నూతనాకారమును దాల్చునుగాత!

ఆంధ్రదేశము

భారతప్రభుత్వము చెన్నరాష్ట్రమువట్ల చూపెడి నిరాదరణస్వభావమునే చెన్నరాష్ట్రప్రభుత్వ మాంధ్రులవట్లఁ జూపుచున్నది. చెన్నపురియందే యుద్యోగకార్యాలయములను జూచినను నీ విషయము బోధపడుచున్నది. సెక్రటేరియటునందును రివిన్యూబోర్డునందును హైకోర్టునందును డైరెక్టరుల కార్యాలయములందును నాంధ్రుల జాడ గనఁబడదు. కారణము: ప్రభుత్వపుదృష్టి మద్రాసు మీఁదను దక్షిణదేశముమీఁదను ప్రసరించును గాని యుత్తరదేశముమీఁదను ప్రసరింపదు. విద్యాలయములు వైద్యాలయములు జలాశయములు రైలుమార్గములు యంత్రాలయములు దక్షిణమండలములందువలె నుత్తరమండలములందు స్థాపితములగుట లేదు. ఈ విషయగణనమును గా॥ బయ్యా నరసింహేశ్వరశర్మ గారు మొదటి యాంధ్రమహాజన సభయందును గా॥ కొండ వెంకటప్పయ్యగారు వారి యాంధ్రోద్యమ గ్రంథమునందును విపులముగ వివరించియుండిరి. ఈ యెనిమిదేండ్లయందును సధికారులదృష్టిని నాంధ్రోద్యమము కొంతకు కొంత యాకర్షించిన దని నమ్మఁదగు నవకాశములు గలవు. ఆంధ్రుల ప్రతిపత్తికి తగినరీతిని వారిస్థితిగతులు ప్రభుత్వదృష్టి నాకర్షించుట లేదు. రాజ్యాదాయమునందును వైశాల్యమునందును జనసంఖ్యయందును విద్యావివేకములందును సమానప్రతిపత్తి గలయాంధ్రులేల వెనుకఁబడియున్నారను ప్రశ్న సహజముగ కలుగుచున్నది. సమాధాన మాంధ్రుల యలసత్వమునందు గోచరము కావలసియున్నది. ప్రపంచప్రవృత్తియందు ప్రజలు వారివారి వికాసవిలయములకు వారే కర్తలని శ్రీకృష్ణుఁడు చేసినమహోపదేశము సర్వకాలసర్వావస్థలకును సన్వయించుచున్నది.

శ్లో॥ సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత
శ్రద్ధామయోయం పురుషో యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః.

ఆంతరంగిక ప్రవృత్తి కనురూపమైన యాచరణము మహాపురుషార్థసిద్ధికి సాధనము. ఎవరిశుభస్థితికి వారే కర్తలు. ఆంధ్రులు శుభస్థితిని బడయుటకు త్రికరణశుద్ధిగ పాటుపడవలయును. వారియుపేక్ష నిరాదరణమునకు కారణమయినది. వారివ్యవహారపరత్వము వారియాదరణగౌరవములకు కారణము కాఁగలదు. మన గతమునకైనను మనయలసత్వముమాత్రమె నిందార్హము గాని ప్రభుత్వము ద్రవిడసోదరులు నిందాపాత్రులు గారు.

ఆత్మవికాసమున కుద్యోగములు గౌరవపదములు పరమసాధనములు గాకపోయినను స్వయంస్థితిని గనుఁగొనుట కవి సాధనములు గాన ప్రస్తావవశమున వివరింపఁబడినవి. ఆంధ్రులాత్మావలంబనమును నమ్మి యాంధ్రోద్యమమును వ్యాపింపఁ జేయుచున్న

విధము నాంధ్రోద్యమవ్యాపకము బోధించుచున్నది. ఉత్కలోద్యమనిర్వాహకులు వారి యుద్యమవ్యాపనమున శిథిలారావలంబనమును నమ్మియుండిన విధమును ఉత్కలోద్యమగ్రంథము విశదము చేయుచున్నది. ఉత్కళు లధికారుల నాశ్రయించి వారి ప్రాపకమును నభిప్రాయములను పూజించుచుండిరి. ఆంధ్రులాంధ్రోద్యమారంభమునందు వారి యుద్యమబలమును నమ్మిరి గాని యధికారుల ప్రాపకమును నితరుల స్తోత్రపాఠములను నాశింపలేదు. ఆంధ్రోద్యమధర్మము దిగంతములను వ్యాపించి యధికారుల యాదరణమునకును మిత్రుల స్తోత్రములకును భాజనమైనది. భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణము నాంధ్రులవలె కర్ణాటకులు మహారాష్ట్రులు ఘూర్జరులు ఉత్కలులు ద్రవిడులు సింధువాసులు హిందుస్థానులు పరమోత్సాహమునఁ గోరుచున్నారు. భారతమాతృసౌభాగ్యసందర్శనము సర్వాంగసౌభాగ్య సందర్శనమునందె సాధ్యమని విశాలహృదయము గల నాయకు లందఱును నంగీకరించిరి. ఆంధ్రోద్యమ ముద్యోగలాభమున కేర్పడిన సంకుచితోద్యమమను నపవాదిపును తొలఁగినది. ఎంతటి సదుద్యమమైనను సామాన్యుల హస్తములందు హేళనమునకు గుఱియగుటయును మహాజనుల హస్తములందు ప్రశంసలకు పాత్రమగుటయును లోకాచారము. గాంధిమహాత్మునివంటి మోంటేగు మంత్రియును దీవించిన యుద్యమము తిరుగులేకను విజయసింహాసనము నలంకరింపఁగలదు. ఆంధ్రు లీ కాలమునందును నాత్మవికాసమునకు స్వయంసహాయమును నమ్మి కేవలము రాష్ట్రనిర్మాణమునకే కాకను సంఘభూతములైన వివిధాంగవికాసములకును పాటుపడుచున్న విధము నాంధ్రదేశచరిత్ర మనంతముఖముల చాటుచున్నది. వివిధోద్యమముల స్వరూపము లాంధ్రహృదయమున వెలుఁగుచున్న మహాప్రకాశమునకు నిదర్శనములు. కేవలము రాజావలంబనమును గోరక నాంధ్రులు స్వయంసహాయాధారమున నాంధ్రప్రపంచ నిర్మాణమునకు పూనుకొనుచున్నారు.

ఆంధ్రప్రబోధము

శ్లో. బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్మాం ప్రపద్యతే,
వాసుదేవ స్సర్వమితి స మహాత్మా సుదుర్లభః.

భారతభూమి చిరకాలము దుఃఖపరంపరల ననుభవించినను ఆంధ్రవిజ్ఞానహృదయమునకు స్తంభనము కలిగినది గాని వికాసము గలుగలేదు. స్తంభితమైన విజ్ఞానహృదయమునకు సులభముగ ప్రబోధము గలుగుచున్నది. బుద్ధదేవుని ధర్మప్రవృత్తిని ఆచార్యవర్యుల విద్యాప్రవృత్తిని శిల్పుల శిల్పప్రవృత్తిని మహాకవుల భావప్రవృత్తిని గాయకుల గానప్రవృత్తిని ప్రజల సాహిత్యప్రవృత్తిని తుంపెలిని మేలుకొలిపినది. విస్మృతములైన వాఙ్మయారామములు తత్త్వబోధలు కావ్యములు పాటలు సాహిత్యములు సంస్మరణమునకు వచ్చుచున్నవి. ఆంధ్రహృదయము నావరించిన యంధకారము నంతరించి జ్ఞానదీపికలు ప్రకాశించుచున్నవి. 'రామమోహనుని "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" యను వేదవాక్య మాంధ్రహృదయమునందు ప్రతిధ్వని బుట్టించినది. విద్యాసాగరుని యార్తనాద మాంధ్రహృదయమునం దనుతాపమును గలిగించినది. దయానందుని యార్యప్రకాశ మాంధ్రహృదయమునందు ప్రవేశించినది. బిపినచంద్రపాలుని స్వదేశావధాన మాంధ్రహృదయమును జాతీయపరవశము చేసినది. పండ్రెండేండ్లకు పూర్వ మాంధ్రజాతీయ కవి "మేలుకొనుమీ భరతపుత్రుఁడ! మేలుకొనుమీ సుజనపుత్రుఁడ! మేలుకొనుమీ యార్యపుత్రుఁడ! మేలుకొనవయ్యా! వత్సా మేలుకో!" యని ప్రబోధగానమును పాడెను. ఆంధ్రహృదయము నీ ప్రబోధగీతము కలవరపఱచుచున్నది. ఆంధ్రులు జాతీయాత్మస్వరూపమును సందర్శించుటకు పరితపించుచున్నారు. ఆంధ్రహృదయానుతాపము బాహ్యసాధనములందువలె నాంతరంగికసాధనంబులందును గోచరంబగుచున్నది. ఆంధ్రహృదయప్రవృత్తి జాతీయ ప్రత్యభిజ్ఞానమునకును నిర్మాణమునకును బాహ్యాభ్యంతరసాధనములను సమన్వయము చేయుటకు పరితపించుచున్నది. ఆంధ్రదేశవ్యాప్తంబులైన వివిధోద్యమముల సద్దృష్టితో నవలోకించినపు డాంధ్రోద్యమతత్త్వము బోధపడఁగలదు.

బాహ్యాభ్యంతరసాధనములు విజ్ఞాతకు జ్ఞేయమునకు సాధకునకు సాధ్యమునకు సాధనభూతము లగుచున్నవి. సాధ్యస్వరూపము నెఱుఁగని సాధకునకు సాధనస్వరూపములును తెలియవు. సాధకుఁడు తనకు కావలసిన పరమార్థమును దెలిసికొనినపు డారూఢమైన సాధనల నవలంబించి గమ్యస్థానమును జెందఁగలఁడు. అక్షరస్వరూపము నెఱుఁగని పిల్లలు కొంచివటులు గీతలను గీచి తామే మేము వ్రాసితిమని యానందించుచుందురు. అక్షరస్వరూపము నెఱిఁగిన

పండితులు యథాక్రమముగ వ్రాయుటకు తగిన సాధనసంపత్తిని గలిగియుండరు. వేషమునందు ఆంగ్లాభిమానద్యోతకము లైన నల్లబనాతు సీమ మల్లు భాషయందు జాతీయాడంబరము స్వస్వరూపగ్రహణమునకు సాధనము గాజాలదు. ఆంధ్రహృదయము స్వస్వరూపగ్రహణమున కవసర మైన బాహ్యసాధనములతో తనివోందక బాహ్యసాధనములకు ప్రాణమైన యాంతరంగికసాధనమును బడయుటకు బలుతపంబు చేయుచున్నది. ఈ తపస్సునకు దేశమునందు పర్యాప్తం బైన వివిధోద్యమములు నిదర్శనములు. ఆ యుద్యమముల యాంతరంగిక స్వభావమును బరిశీలించినవార లాంధ్రోద్యమస్వభావమును గ్రహింపగలరు.

వివిధోద్యమములు

రాజ్యధర్మప్రాపకముగల వర్తమానయుగమునందు ప్రజలదృష్టి సహజముగ రాజ్యాంగవిధానముమీదను ప్రసరించుచున్నది. రాజ్యాంగసంస్కరణములు సకలాభీష్టములను నొడగూర్చు నని కొందఱు నమ్ముచు వారి దృష్టి నంతయును రాజ్యాంగములమీదను కేంద్రీకృతము చేయుచున్నారు. వారి భావములు ప్రసంగములు రాజ్యాంగవాసనలతో నిండియుండును. ఈ లక్ష్యము పాశ్చాత్యసంపర్కము గల విద్యాధికులయం దారూఢముగ నిలిచినది. విద్యాప్రవృత్తి వార్తాపత్రికలు ఉద్యోగాభిలాష యూరపియనుల ప్రతిభ ప్రజలయందీలక్ష్యము నతివేగముగ వ్యాపింపజేయుచున్నవి. పరమానందయ్యశిష్యుడు "సర్వరోగాపహారము తిప్పతీగ" యని సిద్ధాంతము చేసినటులు "సర్వాభీష్టప్రదము స్వరాజ్యము" అని రాజ్యాంగలక్ష్యము గలవారు సిద్ధాంతము చేయుచున్నారు. ఈ లక్ష్యమును సాధించుటకు స్వయంసహాయమునకంటెను ప్రభుత్వావలంబన మధికముగ నాధార మగుచున్నది పరావలంబనము సకలోద్యమముల సిద్ధికిని బాహ్యసాధనముగ పరిణమించుచున్నది. మన మేదో కోరుచుందుము. ప్రభుత్వ మేదో చేయుచుండును. ప్రజలలక్ష్య మంతయును బాహ్యసాధనములందు కేంద్రీకృత మైనపు డాంతరంగిక సాధనములను నిర్ణయించి యవలంబించుట కవకాశములు సంకుచితము లగుచుండును. బాహ్యలక్ష్యప్రవాహమునం దాంతరంగికలక్ష్యములు మునిగిపోవును. రాజ్యాంగాందోళనమునం దితరోద్యమములు మునిగిపోవును. ఆంతరంగికలక్ష్యమునకు సాధనము లైన కళలు కావ్యములు ధర్మములు సాహిత్యములు బాహ్యలక్ష్యమునందు విలయమును బొందుచున్నవి. చిరకాలాగతం బైన విజ్ఞానము తాత్కాలికసంభవ మైన లక్ష్యమునందు మాయమగుచున్నది. స్వధర్మస్వరూపములను బోధించెడి విద్యలు కళలు సాహిత్యములు రాజ్యాంగలక్ష్యములందు లయమును బొందుచున్నవి. స్వాధ్యాయనిరతులు పండితులు కవులు గాయకులు సాహిత్యవిశారదులు ప్రతిభావిరహితులై స్వరాజ్యఘోషకుల మహాప్రవాహమునందు కొట్టుకొనిపోవుచున్నారు. ఆంధ్రహృదయపరిజ్ఞానమునకు సాధనభూతు లయిన మహనీయుల ప్రజ్ఞాప్రకర్షణ మాంధ్రోద్యమప్రాప్తి కాంతరంగికసాధనముగ నున్నది. ఆంతరంగిక సాధనములను సాహిత్యపరిషత్తులు, సారస్వతమహాసభలు, గ్రంథాలయములు, సహకారసంఘములు, బాలభటనివహములు, శాఖాసభలు, గ్రంథపత్రికాప్రచురణములు పరిస్ఫుటము చేయుచున్నవి. ఆంధ్రదేశమునందు పర్యాప్తం బైన వివిధోద్యమము లందును ప్రత్యభిజ్ఞానాత్మక మైన యాత్మావలంబనము గోచరంబగుచున్నది. ఆంధ్రోద్యమాంగము లైన వివిధోద్యమములకును సాధన మాత్మావలంబనము గాని కేవలము రాజ్యావలంబనము గాదు. ఆంధ్రహృదయ మాత్మావలంబనమును నమ్మినను రాజ్యావలంబనమును నిరసించుట లేదని వ్యవహారక్రమము విశదము చేయుచున్నది.

బహిరంగసాధనములు

ఆంధ్రప్రజలును బహిరంగసాధనములందు రాజ్యధర్మమును ప్రధానసాధనముగఁ బరిగణించుచున్నారు. ఆంధ్రరాష్ట్రీయోపసంఘము సంప్రాప్తమైన తరువాతను రాజ్యాంగసాధనములు రాష్ట్రీయమహాసభయందు కేంద్రీకృతములు. రాజ్యాంగసాధనములను నిర్వచించుటయందును నిరూపించుటయందును నాంధ్రరాష్ట్రీయసభ భారతజాతీయమహాసభాసిద్ధాంతముల నవలంబించుచున్న విధమును అనంతపురమునందును మహానందియందును చేసిన తీర్మానములు ధ్రువపఱచుచున్నవి. విద్యావంతులందు జాతీయపక్షము బలీయముగ నున్నను నితరపక్షములవారికిని వీరికిని నితరప్రాంతములందు వలె దూషణభూషణము లాంధ్రదేశమునందు చెలరేగ లేదు. అన్నిపక్షముల వారును రాష్ట్రీయమహాసభయందును

గూడి యధిక సంఖ్యాకుల భావములకు బద్ధు లగుచుందురు. అనంతపురమునందు న్యాపతి సుబ్బారావుపంతులు గారు ప్రకాశముగారి తీర్మానమునకు సవరణ నుపపాదించినను తీర్మానము ప్రతిఘటనము లేక నామోదింపబడినది. అనంతపురమునం దీక్రింది ప్రతిపాదన మంగీకరింపఁబడినది.

"ఇప్పుడు పార్లమెంటువారియెదుట నున్న ఇండియా పరిపాలనపు బిల్లు అసంతృప్తికరముగను ఆశాభంగకరముగను ఉన్నదనియు ఆ బిల్లు బాధ్యతాయుత ప్రభుత్వమునకు సార్థక మగు సాధనగా నుండుటకు ఇంగ్లాండులో విచారణసంఘమువారి యెదుట దేశీయ మహాసభారాయబారులు నివేదించిన విజ్ఞాపనలోని సవరణలను జేర్చి ఢిల్లీలో ఆ దేశీయమహాసభవారి తీర్మానములకు అనుకూలముగా నుండునట్లు చేయుట ఆవశ్యక మని ఈ సభవారు కోరుచున్నారు."

అనంతపురమునందు రాష్ట్రీయమహాసభకు ఆయుంచర్ల కృష్ణారావుపంతులుగా రధ్యక్షులుగ నుండిరి. వారు మితవాదు లని ప్రతీతి యున్నను జాతీయవాదతీర్మానము నామోదించునటులు చేసిరి. ఆంధ్రుల సామరస్యభావమున కీసాహచర్యము నిదర్శనము. రాజ్యాంగరంగమునందు ప్రత్యేకాభిప్రాయము గలవాడు వారి వ్యక్తిత్వమును ప్రదర్శించుచు దేశావసరములకు త్రికరణశుద్ధిగఁ బనిచేయుటయె గమ్యస్థానమును జేరుటకు సాధనముగ నున్నది.

మహానందియందు గతమాసమునందుఁ గూడిన రాష్ట్రీయమహాసభ యాంధ్రులదృష్టిని బాగుగ నాకర్షించినది. సభాసమావేశకాలమును మార్చుట యుహాపోహలకు కారణం బైనది. దత్తమండలములం దుత్తరమండలములందుగల ప్రచలనము రాజ్యాంగజీవనమునందు లేకున్నది. జాతీయవాదపక్షబల మెటులున్నదియును గనుఁగొనుట కవకాశములు గోచరము గాకున్నవి. జాతీయస్వరాజ్యసమితి కక్షికి విజయము గలుగు ననుభయము పొడచూపినది. ఆంధ్రరాష్ట్రీయసభాసమావేశమె యసంభవ మను భయము గలిగినది. సంవాదములందుఁ గల కక్షుల యభిప్రాయములు పత్రికలయందలి వాదప్రతివాదములు భయభ్రాంతులకు కారణంబులు. సభాసమావేశము సభాధ్యక్షుని నియామకము సక్రమము గాదని కొంద రభిప్రాయపడిరి. కర్తవ్య మగోచరముగ నుండెను. ఆంధ్రులు సందిగ్ధసమయమునందు మాతృసేవానిరతులై మహానందికి గుంపులుగుంపులుగఁ జేరిరి. ఆ మహాక్షేత్రము నందలి నిత్యప్రవాహావాహశోభితములైన నిర్మలోదకములు, గంభీరములైనవృక్షరాజములు, ప్రకృతిసౌందర్యవిలసితంబు లైన పరిసరంబులు, స్థాణుస్వయంభూలైన మహానందీశ్వర దర్శనము జాతీయయాత్రికులకు మహానందమును గలిగించినవి. సభాధ్యక్షులు టంగుటూరి ప్రకాశము పంతులు గారు సభావ్యవహారముల నత్యంతవిచక్షణ సామర్థ్యములతో నిర్వహించిరి. మహాసభకు మోచర్ల రామచంద్రరావు పంతులు గారును ఆయుంచర్ల కృష్ణారావు పంతులుగారును వచ్చి వారి పక్షవాదమును పరిస్ఫుటము చేసిరి. సభ్యులు వారి ప్రసంగములను ప్రశాంతస్వభావముతో నాలకించిరి. సభయం దామోదిత మైన ఈ క్రింది తీర్మాన మాంధ్రరాష్ట్రీయసభ అమృతసరమునం దామోదితమైన జాతీయమహాసభా ప్రతిపాదనము నవలంబించుచున్న విధమును వ్యక్తము చేయుచున్నది. ఈ తీర్మానమునందు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి ప్రతిష్టంభ సధర్మము గమనార్హము. సీతారామయ్యగారు పాలుగారు నిర్ణయించిన ప్రతిష్టంభనతంత్ర మాచరణీయ మనియును నవసర మనియును ప్రతిపాదించిరి. ఈ తీర్మానమునందలి భావార్థమును సభ్యు లంగీకరించిరి.

(అ) హిందూదేశము సంపూర్ణ బాధ్యతాయుతపరిపాలనమునకు ఇదివరకే తగియున్నదని యీ సభవారు అభిప్రాయపడుచున్నారు. అట్లు తగియుండలేదని యెవరు ఎక్కడ చెప్పినను అట్టి అపోహలను ఈ సభవారు ఖండించుచున్నారు.

(ఇ) నూతనసంస్కరణపు చట్టము అపర్యాప్తముగను అసంతృప్తికరముగను ఆశాభంగకరముగ నున్నదని యీ సభవా రభిప్రాయపడుచున్నారు.

(ఈ) స్వయంనిర్ణయ సూత్రమున కనుగుణముగా హిందూదేశములో సంపూర్ణ బాధ్యతాయుతపరిపాలనము స్థాపించుటకు ప్రయత్నములు వెంటనే సలుపవలె నని బ్రిటీషుపార్లమెంటువారిని ఈసభవారు కోరుచున్నారు.

ఈ లోపుగా అట్టి సంపూర్ణబాధ్యతాయుత పరిపాలనము త్వరలో లభించునటులు సంస్కరణముల నాచరణలోనికి తెచ్చుటకై ఆంధ్రులు సాధ్యమైనంతవరకు తోడ్పడి పనిచేయవలయు ననియును అవసరమైనపుడు ప్రతిష్టంభన తంత్ర మవలంబింపవలయు ననియును యీ సభవా రుపదేశించుచున్నారు.

ఆంధ్రరాష్ట్రీయమహాసభ యామోదించిన రాజ్యాంగసంస్కరణతీర్మానము జాతీయమహాసభాతీర్మానమునకు ముందంజ వేయుచున్నది గాని వెనుకంజ వేయుట లేదు. ఆర్కాటు రంగనాథము మొదలియారు గారి కౌతుకమువారును రాష్ట్రీయమహాసభావిజయమునకు

తోడ్పడిరి. బహిరంగసాధన మాంధ్రరాష్ట్రీయసభయందు వసా కృష్ణా గోదావరిమండల సభలయందును నీరూపమునన యంగీకృతమైనది. ఆంధ్రుల జాతీయపరత్వమున కిది నిదర్శనముగ నున్నది. కులసభలయందును శాఖాసభలయందును బహిరంగసాధనము యథోచితముగ నవలంబింపబడుచున్నది. కాంగ్రెస్సునకు జేరుట కాంతరంగికసాధనము మూలసాధనమని యాంధ్రుల యుద్యమములు వ్యక్తము చేయుచున్నవి.

ఆంతరంగిక సాధనములు

ఆంధ్రుల యాంతరంగిక సాధనావలంబనమునకు వారు సారస్వతమహాసభ యందును విద్యాప్రవృత్తి యందును సాహిత్యారాధనమునందును, సహకారోద్యమమునందును నవలంబించిన స్వాయంపాలనవిధానము ప్రమాణముగ నున్నది. సారస్వతమహాసభయందును సాహిత్యపరిషత్తులందును నాంధ్రులు స్వస్వరూపమును వ్యక్తము చేయుచున్నారు. జ్ఞానాప్తులైన యాంధ్ర సారస్వతస్వరూపమును సారస్వతసభయందు వ్యక్తము చేయుచున్నారు. సాహిత్యాధిపులైన మహాపండితులను సత్కరించుటకు ప్రయత్నములను జేయుచున్నారు. చెన్నపురియందు గూడినసభయందు బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయ శాస్త్రిగారిని శ్రీమాన్ మహామహోపాధ్యాయ బిరుదముతోను 1,116 రూప్యములతోను నాంధ్ర మహాజనులు సత్కరించిరి. బరంపురమునందు సమావేశమైన సభయందు కల్లూరి వేంకట్రామ శాస్త్రిగారిని శ్రీమాన్మహోపాధ్యాయ బిరుదముతోను పండిత సన్మానముతోను నాంధ్రపండితులు సన్మానించిరి. సభయం దామోదితములైన తీర్మానములును నాంధ్రుల ప్రత్యభిజ్ఞానమునకు నిదర్శనములు. సహకారోద్యమమునం దాంధ్రదేశము నూతనమార్గము నవలంబించుచున్నది. ఆంధ్రదేశమునకు ప్రత్యేకాధికారిని నియమించుట కాంధ్రులు కోరుచున్నారు. సహకార సంఘములందు పంచములకు నిరభ్యంతరముగ ప్రవేశము గలుగుచున్నది. గ్రంథాలయోద్యమము స్వయంసహాయాధారముగ వికసించిన విధము విమర్శకుల కానందమును గలిగించినది. ఆంధ్రహృదయమునందు గ్రంథాలయములు సాధకపరిజ్ఞానము నుదయింపజేయుచున్నవి. విద్యాప్రవృత్తియం దాంధ్రు లవలంబించిన యాత్మావలంబనవిధానమున కాంధ్రజాతీయ కళాశాల నిదర్శనముగ నున్నది. ఆ కళాశాలయందు కర్మయోగమును జ్ఞానయోగమును విద్యాప్రవృత్తితోను సమన్వయము చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. దేశమునందుగల సంస్కృతపాఠశాలలును జాతీయోద్యమములును నీ ధర్మమును విశదము చేయుచున్నవి. ఆంధ్రహృదయము స్వస్వరూపమును బ్రదర్శించుటకు చేయుచున్న ప్రయత్నముల నీ వివిధోద్యమములును ద్యోతకము చేయుచున్నవి. ఈవివిధోద్యమముల ఫలము ఆంధ్రోద్యమమునందు గోచరించుచున్నది.

ఆంధ్రమహాసభ

అనంతపురమునందు గూడిన సభయం దాంధ్రమహాసభ నుపసంహారము చేయవలయునని ప్రతిపాదింపబడెను. ఆ ప్రతిపాదనము మహానందిసభకు నిలుపంబడినది. భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణమునకట్లు నాంధ్రమండలములందు భేదాభిప్రాయము లేదని యనంతపురమునం దంగీకృతమైన ఈ క్రింది తీర్మానము వ్యక్తము చేయుచున్నది.

"ఇప్పుడు ప్రభుత్వమువారు ప్రవేశపెట్టబోవు రాజ్యాంగ సంస్కరణ ప్రణాళికలో నిమిడియున్న బాధ్యతాయుతమగు పరిపాలన సౌష్ఠవముగ నుండుటకును, అట్టి బాధ్యతను ప్రజలు చక్కగ నిర్వహించుటకును ఇండియాలోని రాష్ట్రములు భాషాప్రయుక్తముగ విభజనచేయుట ఆవశ్యకము గావునను అట్టి విభాగముయొక్క విభజనము మాంటుఫర్డు సంస్కరణ నివేదికయందును, ఇప్పుడు పార్లమెంటు చేయుచున్న ఇండియా ప్రభుత్వ శాసనమునందును అంగీకరింపంబడియున్నది గనుకను మదరాసు రాజధానిలో ఉత్తరమున నున్న 11 జిల్లాలును చెన్నపురియును చేర్చి ఒక్క ప్రత్యేక ఆంధ్రరాష్ట్రముగా చేయవలసినదని ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు."

ఆంధ్రరాష్ట్రనిర్మాణ మాంధ్రోద్యమ ప్రాప్తికి బాహ్యసాధనమైనను నాంధ్రవ్యక్తిత్వము కేవలము రాష్ట్రమువలననే గలుగజాలదు. ఒకవేళ కలిగినను నది ప్రత్యభిజ్ఞానములేని వ్యక్తిత్వముగ పరిణమించును. ఆంధ్రహృదయమునందు సర్వతోముఖమైన ప్రత్యభిజ్ఞానమును నుదయింపజేసి పోషించుటకు సకలోద్యమములను నాంధ్రమహాజనసభయందు కేంద్రస్థము చేయుట సాధనము. ఆంధ్రులందరును నీసిద్ధాంతము నంగీకరించుచున్న విధమును మహానందియం దేకగ్రీవముగ నంగీకృతమైన క్రింది ప్రతిపాదనము సమర్థించుచున్నది.

"ఇప్పుడు ప్రభుత్వమువారు నిర్మించిన రాజ్యాంగసంస్కరణ శాసనమునకు మూలాధార మగు బాధ్యతాయుతపరిపాలనము సార్థకముగ నుండుటకును, అట్టి బాధ్యతలను ప్రజలు చక్కగా నిర్వహించుటకును భారతరాష్ట్రములు భాషాప్రయుక్తముగ విభజన చేయుట ఆవశ్యకము గావునను అట్టి విభాగమున కవకాశము ఆ శాసనము నందలి 1?-వ సెక్షనులో సూచింపఁబడినది గావునను చెన్నరాజధానిలో మత్తగమున నున్న పండ్రెండుమండలములను చెన్నపురితో చేర్చి యొక ప్రత్యేకమైన ఆంధ్రరాష్ట్రముగ చేయవలయు ననియును;

భాషాప్రయుక్తరాష్ట్రవిభజనకై ప్రయత్నములు చేయుచున్న ఉత్కళ, కర్ణాటక, మహారాష్ట్ర, ఘూర్జర, సింధు దేశములతో సంప్రతించి రాఁగల జాతీయమహాసభ నాటికి అఖిలభారతసభ యొకటి సమావేశము గావించి జాతీయమహాసభయందు భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణ విషయమును గూర్చిన తీర్మానమును ప్రతిపాదించుటకును ప్రయత్నింపవలయు ననియు; ఈ ప్రయత్నమునకు తగు వ్యయములు స్థాయిసంఘ ద్రవ్యమునుండి యొసంగవలయు ననియును ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ఆంధ్రమహాజనసభ స్థాయిగా నేర్పడవలయు ననియు ప్రతి సభ్యుఁడు సాలు చందా 1 రూపాయికి తక్కువగాని మొత్తముగాని, రూ 0-4-0 లకు తక్కువగాని మొత్తముగాని ఇవ్వవలయు ననియును తీర్మానించుచున్నారు. 18 సంవత్సరములకు పైఁబడిన వయస్సు గల స్త్రీపురుషులు ప్రతివారును ఈ సభలో సభ్యులుగా నుండవలయు నని తీర్మానించుచున్నారు.

సర్వతోముఖమైన ఆంధ్రోద్యమమును కేంద్రీకృతము చేయుట కనురూపమైన యేర్పాటు చేయుటకును స్థాయిసంఘమువారికి అధికార మిచ్చుటకును సభవారు తీర్మానించుచున్నారు.

స్థాయిసంఘము మహాసభకు కార్యనిర్వాహకసభగా నేర్పడి సంవత్సరమునందంతటను సభోద్దేశ్యములను నెఱవేర్చుటకు పాటు పడవలయు నని తీర్మానించుచున్నారు.

స్థాయిసంఘమునందు వివిధోద్యమములందు పనిచేయుచున్నట్టివారు వారి యుద్యమనిర్వాహకులనుండి యేర్పఱచిన కార్యదర్శిని గాని సభాధ్యక్షుని గాని ఉద్యమనిర్వాహకు లేర్పఱచిన యితరునిగాని ఒకనిని సభ్యునిగా నుండునట్లు తీర్మానించుచున్నారు.

స్థాయిసంఘమునందు ఇదివఱకు వలెనే విశేష సభ్యులను సామాన్యసభ్యులను చేర్చుటకు తీర్మానించుచున్నారు.

ఆంధ్రదేశమున సాహిత్యమునందును కవిత్వమునందును గానమునందును చిత్రలేఖనమునందును శిల్పము మొదలగు కళలయందును పారిశ్రామికవిద్యలందును నైపుణ్యము గాంచిన ప్రసిద్ధపురుషులను ఈ మహాసభాసమావేశములందు సత్కరించుటకును తగురీతిని ధనసహాయము సాధ్యమైనంతవఱకు చేయుటకును ఈ సభవారు తీర్మానించుచున్నారు."

భాషాప్రయుక్త రాష్ట్రసిద్ధాంతమును సామాన్యముగ నాయకులనేకులు నంగీకరించుచున్నారు. ఆంధ్రజాతీయవాద నాయకులు ప్రకాశముపంతులుగారి యధ్యక్షోపన్యాసమునందును రంగనాథముదొలియారుగారు వారియధ్యక్షోపన్యాసమునందును ప్రత్యేకాంధ్రనిర్మాణావసరమును బాగుగ సమర్థించిరి. లోకమాన్య తిలకు రాజ్యాంగవిధానపత్రికయందును గంధిమహాత్ముఁడు స్వదేశపత్రములందును భాషాధారమున రాష్ట్రముల పునర్నిర్మాణమును ప్రతిపాదించుచున్నారు. వి. పి. మాధవరావుగారీవిషయము నిదివఱకే యంగీకరించిరి. కస్తూరి రంగయ్యంగారు తత్కాలోద్యమప్రతిబంధకి వారి సమ్మతిని దెలిపిరి. తిరునల్వేలియందు జరిగిన చెన్నరాష్ట్రీయ మహాసభయందు భాషా తీర్మానమంగీకృతము ప్రయుక్తరాష్ట్రనిర్మాణ సంస్కరణ శాసనకర్తలు శాసనమునందు నూతన రాష్ట్రముల నిర్మాణమున కవకాశములను గల్పించిరి. ఈయవకాశములనుచితరీతిని వినియోగపఱచుట కాంధ్రులు పూనుకొనవలయును. భాషాప్రయుక్త సిద్ధాంత వ్యాపనమునకు మోచర్ల రామచంద్రరావు పంతులుగారొసఁగిన రూ. 1000 లును గ్రంథప్రచురణమునకును స్థాయిసంఘమునందు నిలువయున్న ద్రవ్యము సంచారకులకును వినియోగింపవలయునని తీర్మానింపఁబడినది. తీర్మానము నాచరణమునందు పెట్టుట కాంధ్రులు పూనుకొనవలయును. ఆంధ్రులయందుదయించిన ప్రబోధమును వికసింపఁజేసి మూలమూలలను వ్యాపింపఁజేయుట కాంధ్రులు వెంటనే పూనుకొనవలయును. వేలకొలది సభ్యులాంధ్ర మహాజనసభయందు జేరి కార్యాచరణమునకు పూనుకొనిన నచిరకాలముననె ఆంధ్రరాష్ట్రము సంప్రాప్తమై సర్వతోముఖమైన యాంధ్రాభ్యుదయ వికాసము గలుగఁగలదు. సత్త్వముగలయుద్యమములకు ప్రతిఘటనము బలమునొసంగునుగాని వికలత్వము గలుగఁజేయదు. ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు ప్రతిఘటన యింకను నుండుటసంభవము. ప్రతిఘటనమును తొలఁగించుట కాంధ్రత్వాభిమానులందఱును త్రికరణశుద్ధిగ పాటుపడవలయును. ఆంధ్రమహాజనసభ కేవలము బాహ్యసాధనముతో సంతృప్తినిబొందలేదు. ఆంతరంగిక సాధనములను నిరూపించి వికసింపజేయుట కాంధ్రమహాజనసభను చైతన్యప్రదమై షోడశకళాపరిశోభితమైన మహాసభనుగ జేయుదలపెట్టిరి. ఈప్రయత్నముల

కాంధ్రులందరును దోడ్పడి స్వధర్మము నారాధించుదురు గాక!

సింహావలోకనము

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః ॥

వర్తమానకాలము ప్రపంచ పరిణామమునందు మహాసంధి సమయము. మహాసామ్రాజ్యములు వికలత్వమును బొందినవి. అధికారము స్వీయప్రతిభను గోల్పోవుచున్నది బాహుబలధర్మము నష్టాకృతిని దాల్చుచున్నది. ధనబలము పరాజయమును బొందుచున్నది. మతధర్మము పరివర్తనమును బొందుచున్నది. మహాసందిగ్ధసమయమునందు కురుక్షేత్రమున మహాసంగ్రామారంభమునందు పార్థుని నావహించిన శోకసమ్మోహములు ప్రపంచము నావహించినవి. వ్యక్తులు సంఘములు జాతులు సత్యధర్మస్వరూపమును సందర్శించుటకు పరితపించుచున్నవి. చిరకాలానుభవలబ్ధంబైన సంస్కారావరణము ప్రతిబంధకముగ నున్నది. పురుషార్థమునకు బలము భాగ్యములు భోగములు సాధనము లని నమ్మిన జనులు వ్యతిరేకమైన ధర్మస్వరూపమును సందర్శింప జాలరు. శత్రుసంహారమునకు సంఘవిప్లవమునకు మహాసంక్షోభమునకు సాధనంబులైన బాహుబలమును భాగ్యబలమును నధికారబలమును బడయుటకు సకలజాతులు విశ్వప్రయత్నములను జేయుచున్నవి. శిథిలములైన పార్థివస్వరూపనిర్మాణమునందు గల యాసక్తి ధర్మస్వరూపనిర్మాణమునం దపురూపము. మహారాజ్యములు భూవిభాగమునకు భాగ్యవిభాగమునకు పరితపించుచున్నవి గాని ధర్మవిభాగమునకు పరితపించుట లేదు. నూనిగనులు బొగ్గుగనులు లోహపుగనులు రాజ్యతంత్రజ్ఞుల నాకర్షించినటులు మానవహృదయవేదనలు రాజ్యతంత్రజ్ఞుల చిత్తవృత్తి నాకర్షించుట లేదు. సంక్షోభదావానలము ప్రపంచవ్యాపకమును బొందుచున్నది. బోల్షివికులు సాంఘికపరివర్తనకారులు కార్మికులు సంక్షోభదావానలమును వ్యాపింపజేయుచున్నారు. విల్సను మహాశయుడు నిర్ణయించిన శాంతిబీజములు నిర్వీర్యములై విప్లవబీజములు వర్ధిలుచున్నవి. రణరంగములం దుదయించిన సంగ్రామదావానలము సకలసంఘముల నావరించుచున్నది. ప్రపంచవ్యాప్తమైన హృదయసంతాపమును శాంతింపజేయుటకు బలము భాగ్యములు భోగములు నిరుపయోగములుగ నున్నవి. పార్థివసంపదలు పూర్వమువలె భావికాలమునందును సంరంభమునకు సాధనములుగాని శాంతికి సాధనములుగా జాలవు. లోకవ్యాప్తంబైన మహాసమ్మోహమును బాపుటకు ధర్మారాధనము శరణ్యము. శ్రీకృష్ణుడు విజయునకు ధర్మస్వరూపమును పరిస్ఫుటము చేసి చరితార్థుని జేసెను. యంత్రతంత్రములు శస్త్రాస్త్రములు పరితప్తమైన మానవహృదయమునందు శాంతిని గలుగ జేయ జాలవు. రాజ్యలాభములు వ్యాపారప్రయోజనములు జాతీయాభిమానములు మతావేశములు గతయుగములందువలె వర్తమానయుగమునందును సంతాపదావానలమును ప్రజ్వలింపజేయును గాని చల్లార్ప జాలవు. సంతాపదావానలమును నుపశమింపజేయుటకు శ్రీకృష్ణుడు రణరంగమునందు జేసిన ధర్మోపదేశమునే బుద్ధదేవుడు సంసారరంగమునం దుపదేశించెను. బుద్ధదేవు డుపదేశించిన సంఘారాధనము సత్యారాధనము ధర్మారాధనము వర్తమాన వ్యాపార యుగమునందును క్షాత్రయుగమునందువలె శాంతిస్థాపనమునకు సమారాధ్యములు. భరతఖండమునకు దురారాధ్యమైన క్షాత్రబలము మహాదుఃఖమును గలుగజేసినపుడు శ్రీకృష్ణుడు భారతసంగ్రామరూపమున క్షాత్రబలసంహారమును జేసి ధర్మారాధనమును స్థాపించెను. బుద్ధదేవుడు సంఘారాధనమునందును సత్యారాధనమునందును ధర్మారాధనమును పరిస్ఫుటముచేసెను. వర్తమాన సంధిసమయమునందు ప్రపంచశాంతికి నిశ్చలమైన ధర్మారాధనము సాధనముగ నున్నది. వర్తమానకాలమునందు పర్యాప్తంబైన రాజ్యవ్యవస్థలు సంఘవ్యవస్థలు వ్యాపారపద్ధతులు సిద్ధాంతములు ధర్మప్రతిపాదకములైనప్పుడు ప్రపంచమునకు శాంతిసాధ్యము. శాంతిస్థాపనమునకు వ్యక్తులు సంఘములు జాతులు ప్రత్యేకలాభారాధనమును విసర్జించి ధర్మారాధనమునకు బూనుకొనవలయును. స్వార్థప్రయోజనాపాదితములైన ధర్మముల పరిత్యాగము విశ్వమానవధర్మాపాదితమైన ధర్మారాధనము భగవదారాధనమునకు సంఘారాధనమునకు సత్యారాధనమునకు ధర్మారాధనమునకు పవిత్రసాధనము. వర్తమానకాలమునందు గాంధిమహాత్ముడు ధర్మారాధనము భారతీయులకు తరణోపాయమని బోధించుచున్నాడు. భారతీయులును నితరులును మహానుభావు లుపదేశించిన ధర్మము నారాధించి ప్రపంచమునందు సుఖశాంతులను స్థాపించుటకు పాటుపడి పరమేశ్వరుని ప్రీతికి పాత్రులగుదురు గాక!



The Fourth Andhra Literary Conference, Madras   నాల్గవ ఆంధ్ర సారస్వత మహాసభ, మద్రాసు

The Andhra Sanitary Students, Medical College, Madras



ఆంధ్ర పారిశుద్ధ్యవిద్యార్థులు, వైద్యకళాశాల, మద్రాసు

Bala Sarasvati Library, Rajahmundry



బాలసరస్వతీ గ్రంథాలయము, రాజమహేంద్రవరము

పంచాంగము

పొన్నాడ సుబ్బారావు గారు, బి. ఏ., బి. ఎల్.

కాలమునకు ఆదియు నంతమును లేదు. కాని సూర్య చంద్రులు భూమిచుట్టు తిరుగు కాలమును సంవత్సర మనియు నెల లనియు నెలలును తిరిగి వారములు దినములు, గడియలు ఘంటలుగా విభజించు వాడుక ప్రపంచమునం దంతటను ఏదో ఒకవిధముగా నున్నది. వివిధదేశములలో వాడుకలో నున్న కాలవిభజనమును గూర్చి యిచ్చట సూచ్చటించెదను. సౌరమాన సంవత్సరము చాంద్రమాన సంవత్సర మని సంవత్సరము రెండు విధములుగా నున్నది.

సౌరమాన సంవత్సరము

ఇది తిరిగి రెండు విధములు. ఒకవిధము మన దేశములోను, రెండవది ఐరోపాఖండమందును వాడుకలో నున్నది. భూమి సూర్యునిచుట్టు తిరుగును. కాని సూర్యుఁడే భూమిచుట్టు తిరుగునట్లు మనకు కనఁబడును. సూర్యుఁడు భూమిని ఒకసారి చుట్టి తాను బయలుదేరిన నక్షత్రము నొద్దకు తిరిగి 365 దినముల 6 గంటల 11 మినిట్లు 31 సెకండ్ల కాలములోఁ జేరును. ఈ పరిమితియే సౌర సం॥రము (Sidercal year) ఇది మన హిందూ దేశములో వాడుకలో నున్నది. కాని ఋతువులు 365 దినముల 5 గంటల 48 మినిట్లు 28 సెకండ్ల కాలములో తిరుగును. ఈ ఋతు సౌరసంవత్సరము (Tropical year) ఐరోపాలో వాడుకలో నున్నది. ఐరోపా సౌరసంవత్సరమునకును మన హిందూ సౌరసంవత్సరమునకును, 23 మినిట్లు వ్యత్యాస మున్నది. ఈ వ్యత్యాసము సుమారు రెండువేల సంవత్సరములలో 32 దినము లగును. పదివేల సంవత్సరములలో ఆఱు మాసము లగును. ఐరోపా సౌర సం॥రము ఋతువులను బట్టి నిర్ణింపఁబడిన దగుటచే నెన్నివేల సం॥రములు గడచిన పిదపనైనను మే జూను నెలలలో వేసవియు, నవంబరు డిసెంబరు నెలలలో శీతలమును ఉండును. కాని మన సౌర సం॥ర ప్రకారము పదివేల సం॥రములు గడచినపిదప మేషవృషభమాసములలో (చైత్ర వైశాఖములు) శీతలమును, ధనుర్మకరమాసములలో (మార్గశిరపుష్యములు) వేసవియును వచ్చును. అరవ (ద్రవిడ) దేశములో హిందూసౌరసం॥రము వాడుకలో నున్నది. సూర్యుఁడు మేషమందు సుమారు ఏప్రిలు తే 13 దిని ప్రవేశించుటచే అరవసంవత్సరాది సాధారణముగా, ఏప్రిలు తే 13 దిని ప్రారంభమగును. పైలెక్క ప్రకారము 60 సం॥ల కొకసారి ఒకదినము చొప్పున ఐరోపా సౌర సం॥రమునకు వ్యత్యాసము కాన్పించును.

మన సౌర సం॥రము 12 నెలలుగా విభజింపఁబడినది. సూర్యుఁడు ఒక్కొకరాశిలో ప్రవేశించునపుడెల్ల ఒక్కొక్కమాస మారంభ మగును. ఈ ప్రవేశమునకే మాససంక్రమణ మని పేరు. రాసుల పేర్లును మాసముల పేర్లును సమమే.

సౌరమాసముల పరిమాణము

	దిన ఘ విఘ		దిన ఘ విఘ
మేషము	30-56- 6	తుల	29-53-34
వృషభము	31-25-12	వృశ్చికము	29-25-24
మిథునము	31-38-38	ధనుస్సు	29-11- 1
కర్కటకము	31-28-30	మకరము	29-26-52
సింహము	31- 1- 4	కుంభము	29-49-12
కన్య	30-26-27	మీనము	30-21-10

ఐరోపాఖండమందు సౌర సం॥రమును 12 నెలలుగా భాగింతురు. ఆవిధము ఈ క్రింద విపులముగాఁ గనఁబఱచెదను.

2. చాంద్రమాన సంవత్సరము

చంద్రుఁడు భూమిచుట్టు ఒకసారి 27 దినముల 7 గంటల 43 మినిట్లలో తిరుగును. కాని భూమి చంద్రునితోఁ గూడ సూర్యునిచుట్టు తిరుగుచుండుటచే దాను

బయలుదేఱిన నక్షత్రములో తిరిగి ప్రవేశించుసరికి చంద్రునికి 29 దినముల 12 గంటల 43 మినిట్లు (31 గడియ 48 విగడియలు) అగును. ఈపరిమితియే చాంద్ర మాసము. ఇట్టి 12 మాసములు ఒక సం॥ర మగును. దీని పరిమితి $29\frac{1}{2} \times 12 = 354$ దినములు. ఈ సం॥రము మహమ్మదీయులలో వాడుకలో నున్నది. ఇది సౌరసం॥రముకంటె $11\frac{1}{4}$ దినములు తక్కువగా నుండుటచే 30 సం॥లలో ఋతువులు ఒకసారి తిరిగి పోవును. పీర్లపండుగ క్రమముగాఁ బ్రతిసం॥రము 11 రోజుల చొప్పున తగ్గి అన్ని ఋతువులలోనువచ్చుట మనము చూచుచున్నాము.

మనదేశములోఁ జాంద్రమాన సం॥ రము వాడుకలో నున్నను సౌరసం॥రముకంటె వెనుకఁబడ కుండునట్లు అప్పుడప్పుడు అధికమాసములు కలుపుచుందురు. 235 చాంద్రమాసముల పరిమితియు 19 సౌర సం॥రముల పరిమితియు సమాన మగును (6939 దినములు). కనుక 19 సం॥లలో, 235 చాంద్రమాసములను సర్దిన యెడల 7 అధికమాసములు మిగులును. కనుక ప్రతి 19 సం॥ లకు, 7 అధికమాసములు వచ్చు సం॥రము లుండును. సాధారణముగా ప్రతి 3,6,8,11,14,17,19 సం॥ లు అధికమాస సం॥రము లగుచుండును. ప్రతి చాంద్రమాసములోను సౌరమాససంక్రమణము ఉండవలెను. వృశ్చిక ధనుర్మకర మాసములు తప్పఁ దక్కిన సౌరమాసములు చాంద్రమాసములకంటె దీర్ఘములగుటచే ఒక మాససంక్రమణము అమావాస్యరోజున పడిన యెడల రెండవ మాససంక్రమణము మరియొక అమావాస్య దాఁటిన పాడ్యమిరోజున పడవచ్చును. అనఁగా ఒక చాంద్రమాసములో సంక్రమణ ముండదు. అట్టి మాసము అధికమాస మగును. మేషసంక్రమణము చైత్రమాసమందును, వృషభసంక్రమణము వైశాఖ మాసమందును, ఈ రీతిగా తక్కిన సంక్రమణములు తక్కిన మాసములలోను వచ్చుచుండును. వృశ్చిక ధనుర్మకరమాసములు చాంద్రమాసములకంటె సన్నము లగుటచే ఆ యా సంక్రమణములు ఆ యా చాంద్రమాసములలో సరిగా పడును. గనుక మార్గశిర, పుష్య, మాఘమాసము లెన్నఁడును అధికమాసములు కానేరవు. కాని వృశ్చికధనుస్సులయు, ధనుర్మకరములయు, మకరకుంభములయు సంక్రమణములు రెండునుఁ గలసి ఒకచాంద్రమాసములోఁ బడవచ్చును. అట్లు జరిగిన యెడల ఒక చాంద్రమాసము క్షయ మగును. అట్టి క్షయమాసములు చాలకాలమున కొకసారి వచ్చును. ఈవఱకు క్రీ॥ శ॥ 1521 లో మార్గశిరమును, 1540 లోను 1681 లోను 1822 లోను పుష్యమును, క్షయ మాసము లైనవి. తిరిగి 1963 లోఁ బుష్యమాసమును, 1982 లో మాఘమాసమును క్షయమాసము లగును. మార్గశిర, పుష్యమాఘ మాసములు తప్ప తక్కినవి క్షయమాసములు కానేరవు. క్షయమాసము వచ్చిన సం॥ లో ఒకటి గాని రెండు గాని అధికమాసములు వచ్చును. కాన 11 మాసముల సం॥ ర మెన్నఁడును చూడము. ఈ అధికమాసచాంద్రమాస సం॥రమే మన తెనుఁగు దేశములో వాడుకలో నున్నది. చాంద్రమాసముల పేర్లు నక్షత్రములను బట్టి వచ్చినవి. చైత్రపూర్ణిమయందు చిత్తానక్షత్రమందును, వైశాఖపూర్ణిమయందు విశాఖానక్షత్రమందును, ఈవిధముగనే జ్యేష్ఠ ఆషాఢ శ్రావణ భాద్రపదాశ్వయుజ కార్తిక మార్గశిర పుష్య మాఘ ఫాల్గుణ మాసములయందును ఆయానక్షత్రముల యందును చంద్రుఁ డుండును.

3. ఐరోపాఖ్యాలండదు చరిత్రము:—రోమ్యులసు క్రీ॥ పూ॥ 753 లో రోము పట్టణమును కట్టెను. అతని కాలములో 304 దినములు గల 10 నెలల సం॥రము వాడుకలో నుండెను. నెలలపేర్లు ఏ వనగా:

1. మార్చి మార్సు అనే దేవుని పేరు.

2. ఏప్రిలు	5. క్విన్‌టిలీసు	8. అక్టోబరు
3. మే	6. సెక్సిటిలీసు	9. నవంబరు
4. జూను	7. సెప్టెంబరు	10. డిసెంబరు

రోమురెండవరాజైన న్యూమా (Numa) జానసు అను దేవునిపేర జనవరినెలను సంవత్సరాదియందును, ఫిబ్రవరి అని మరియొక దేవునిపేర ఒకనెలను సంవత్సరాంతమందును కలిపెను. క్రీ॥ పూ॥ 452లో ఫిబ్రవరి నెల జనవరితరువాతకు మార్పఁబడెను. అప్పటికి చాంద్రమాస సం॥రము వాడుకలో నుండెడిది. సౌర సం॥రము

కంటె 11¼ రోజులు తక్కువగా నుండుటచే రెండు సం॥ల కొకసారి ఫిబ్రవరినెల తరువాత 22 లేక 23 దినములు గల నెలను అధికమాసముగాఁ గలుపుచుండెడివారు.

రోము దేశములో పంచాంగము సిద్ధాంతుల చేతులలో నుండుటను బట్టి ఆసిద్ధాంతులు రాజకీయోద్యోగస్థుల ప్రోత్సాహము పైని అధికమాసములు కలుపుటను మానిరి. రోములో ప్రతి సంవత్సరారంభమున మంత్రులు వగైరా గొప్పయుద్యోగస్థులను మార్చు వాడుక ఉండెడిది. అందుచేత ప్రాఁతయుద్యోగస్థులను వారి పదవులలో నుంచి నియమితకాలమునకు ముందుగా తప్పించివేయు సాధనము పంచాంగములో నధికమాసములు కలుపుట మానివేయుటయే! ఈవిధముగా జరుగుటచే జ్యూలియసు సీజరు కాలమునకు (క్రీ॥ ముం 46) పంచాంగము 3 నెలలు తప్పు వచ్చెను. ఋతువులు మాఱినట్లు కనఁబడెను. పంచాంగము పొరపడును గాని ఋతువులు మాఱవు అని సీజరు సిద్ధాంతీకరించి జరిగిన పొరపాటును సవరణచేయుటకు క్రీ॥ ముం 45 లో 90 రోజులు కలిపించెను. ముందు ఇట్టి పొరపాటు జరుగకుండునట్లు చాంద్రమాస సం॥రమును తీసివేసి సౌర సం॥రమును వాడుకలోనికి తెచ్చెను. క్విన్‌టిలీసు అను నతడు తన పుట్టుక నెలపేరు తనపేరిట జూలై అని క్రొత్త నామ మిడెను. సీజరు సిద్ధాంత మిది.

జనవరి 31	ఏప్రిలు 30	జూలై 31	అక్టోబరు 30
ఫిబ్రవరి 29	మే 31	సెక్స్టిలీసు 30	నవంబరు 31
మార్చి 31	జూను 30	సెప్టెంబరు 31	డిసెంబరు 30

సం॥రమునకు 365 దినములు. 4 సం॥ల కొకసారి లీపుసం॥రము వచ్చును. అప్పుడు ఫిబ్రవరినెలకు 30 దినములు.

సీజరు గతించిన పిమ్మట అతని దత్తపుత్రుఁడు అగస్టసు రాజ్యమునకు వచ్చి తనపేరు లోకవిఖ్యాతి నొందించు మార్గము ఒకనెలకు తనపేరును పెట్టుకొనుట యని నిశ్చయించి సెక్స్టిలీసు అనుపేరు ఆగష్టుక్రింద మార్చి, తన నెలకు కూడ 31 దినము లుండునట్లు ఆజ్ఞాపించెను. అందుచే సెప్టెంబరు నవంబరులకు 30 దినములును అక్టోబరు డిసెంబరులకు 31 దినములును ఫిబ్రవరినెలకు 28 దినములును సవరణ కావలసి వచ్చెను.

ఐరోపా సౌర సం॥ర పరిమితి 365 దినముల 5 గంటల 48 మినిట్లు సీజరులెక్క ప్రకారం 365 దినముల 6 గంటలు చొ॥ 4 సం॥ల కొకసారి లీపు సం॥రము వచ్చుచుండెను. ఈప్రకారము 4 సం॥ల కొకసారి 45 మినిట్లు హెచ్చు కలుపుచుండిరి. ఈహెచ్చు 400 సం॥లకు 75 గంటలు లేక 3 దినములు అగును. సీజరుకాలమునుండి క్రీ॥వె 325 సం॥నకు 4 రోజులు వ్యత్యాసము కాన్పించెను. క్రీ॥ వె 1582 సం॥రముసరికి మఱి 10 రోజులు వ్యత్యాసము కాన్పించెను. 1582 లో పోపు గ్రిగోరి (Pope Gregory) అక్టోబరు 4-వ తేది తరువాత 15-వ తేది వచ్చునట్లు సవరణచేసి ఇఁకముందు పొరపాటు రాకుండుటకు 400 సం॥లలో 3 లీపు సం॥ములు వదలివేయు మని ఆజ్ఞాపించెను. దీనిప్రకారము 1700 1800 1900 లీపు సం॥లు కావు.

గ్రిగోరి చేసిన మార్పును ఐరోపాలో కొన్ని దేశములవారు ఆచరించిరి. మఱి కొన్ని దేశములవారు నిరాకరించిరి. తుదకు 1751 లో ఇంగ్లండునందు పార్లమెంటువారు ఒకశాసనముఁ జేసిరి. ఆ శాసనమువలన 175ౘ సం॥రము సెప్టెంబరు 2-వ తేది తరువాత 14-వ తేది వచ్చునట్లు చేయఁబడెను. రష్యాదేశస్థులు నేఁటివఱకు గ్రిగో మార్పును ఒప్పుకొనలేదు. వారు 1700 1800 1900 లీపు సం॥ములు చేయుటచే 13 రోజులు వ్యత్యాస మున్నది. అందుచే వారు రెండు తేదీలను కూడ నవంబరు 1,1919 / 14,1919 అని వ్రాయుదురు.

మోహినీతైలము వెండ్రుకలను పెంచి నిగనిగలాడించును

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తులములు నూనె గల సీసా 1-కి రూ. 0-12-0

అమృతాంజనం డిపో, నెం. 6, తంబుశెట్టివీధి, మద్రాసు; నెం. 109, ఫ్రెరిరోడ్డు, ఫోర్టు, బొంబయి

ఆంధ్ర దేశాభివృద్ధి

దర్శి చెంచయ్యగారు

న్యూటను అను గణితజ్యోతిషశాస్త్రపండితుఁడు క్రొత్తక్రొత్తసంగతులను కనిపెట్టి ప్రపంచమునకు మేలు చేసినాఁడని అందఱును అంగీకరించినారు. అతఁడు నాగరికత నందిన రాష్ట్రములో పుట్టి ఆరాష్ట్రమునందే గణితశాస్త్ర జ్యోతిషశాస్త్రములకు సంబంధించిన జ్ఞాన మెంత వ్యాపించియుండినదో అంత యెరింగికొని పనిచేసినందున చర్వితచరణము కాకుండ అతఁడు క్రొత్త సంగతులను కనుగొనఁగలిగెను. న్యూటనంతటి కుశాగ్రబుద్ధి గలవాఁడే ఏ మధ్య ఆఫ్రికా అడవులలోనో పుట్టియుండి ఒకరాతిని ఒకచేతితోను ఇంకొకరాతిని ఇంకొక చేతితోను తీసికొని వాటిని చేర్చి ఇదిగో ఇవి రెండయినవి అని కనిపెట్టియుండిన లోకమునకు ఏమి మేలై యుండును. ఒకవేళ తనతో నుండు తక్కిన అడవిమానసులకు అచ్చెరువును గలిగించి యుండును గాబోలు! ఈరీతినే లోకవిజ్ఞానమునకు తోడ్పడిన ఏ కుశాగ్రబుద్ధిచరిత్రను తీసికొనినను అడవులలో ప్రపంచమున వ్యాపించిన జ్ఞానానుభవము లేక అతఁడు ఏ క్రొత్తవిషయమును లోకకల్యాణమునకై కనిపెట్టలేదనుట స్పష్టముగా తెలియగలదు. హిమాలయపు అటవికులలో జన్మించియుండినచో డార్విన్‌సిద్ధాంతి లోకజ్ఞానమును పెంచియుండఁగలఁడా? రవీంద్రనాథుఁడు అటవికులలో బుట్టియుండినచో ఏ యిరువురు మువ్వురు అటవికులకో తృప్తి కలిగించునట్టి ఏరెండుపాటలనో వ్రాసియుండగలుగునే కాని లోకసమ్మోహన మొనర్చు మహాకావ్యముల రచింపగలిగియుండునా?

ఆంధ్రదేశమున కుశాగ్రబుద్ధులు లేరందురా? ఎందఱు అష్టావధానులు, ఎందఱు శతావధానులు, ఎందఱు ఆశుకవులు, ఎందఱు సాంగవేదపాఠకులు, ఎందఱుద్దండసంస్కృతపండితులు!!! మఱి వీరేల నేటిదినమున మన పురోభివృద్ధికి తోడ్పడఁజాలకున్నారు? నేటికిని వీరికిని శతాబ్దముల యంతర మున్నది. అదియే కారణము. నేటి భావప్రపంచముతో వీరికి సంబంధము లేదు. కొన్ని నూఱుల యేండ్లకు మున్ను వీరుండురేని వీరి పేళ్లన్నియు శిలాశాశ్వతములై యుండును. నేఁడో మన యభివృద్ధికి వీరు పనికిరానివారైనారు. నేఁడు పాశ్చాత్యశాస్త్రములు, పాశ్చాత్యసిద్ధాంతములు ఎఱిఁగినవారే కాలగతి నెఱుంగఁగలవారుగ నున్నారు. కాలము ననుసరింపఁగలవారుగ నున్నారు. పాశ్చాత్యశాస్త్రములును సిద్ధాంతములును పరభాషలో నుండుటను బట్టియు, ఆ పరభాష కష్టసాధ్యమై యుండుటం బట్టియు, మనపండితులు ఆ విజ్ఞానమును సాధింపలేకున్నారు. ఆ విజ్ఞానము నంతటిని మనము మనభాషలోనికి భాషాంతరీకరణమూలకముగా నేని, ఇతరవిధములనేని తీసికొనరాఁగలిగితిమా, వీరెల్లరును మన జాతీయజీవనమునకు మహోత్తమరీతిని తోడు కాఁగలరు.

ఒక్క విషయ మిచ్చట గమనింపఁదగినది. నేటిదినము మనదేశములో మనభాషలలో సాధారణముగా వెలసియుండు జ్ఞానము ఎక్కువగా మతవిషయికమయినది. మానవుని ఇహసౌఖ్యవిదూరునిగ చేయునది. తన యాత్మముక్తిని సమకూర్చుకొనుటకు పురికొల్పునది. ఇది సాత్త్వికగుణమును విపరీతపఱచి మానవుని సంఘము నుండి దూరపఱచుచున్నది. మన మత సిద్ధాంతము యొక్క మూలభావ మిది యని యనుటకు రాదు. అది నిజముగా సర్వశ్రేయోదాయకమై, ప్రజాహితజీవనమును పురికొల్పునదై యుండినదనుటకు మన ప్రాచీన చరిత్రమే సాక్ష్యము కాని నేటిస్థితిని ఉన్నదున్నట్టు లాలోచించుట యవసరము. మనలో సామాన్యముగా నుండు విజ్ఞానము ఒక్కొక్కమానవుని ఆత్మముక్తికి సాధనముగా నాలోచింపఁబడుచున్నదే కాని జాతీయముక్తికి సాధనముగా లేదు. మన శాస్త్రులును, పండితులును సంఘముల కేమాత్రము నుపకారముఁ జేయ శక్తిమంతులుగా నుండలేదు. అంటరానివారి సమస్య, వర్ణసమస్య, బాల్యవివాహసమస్య, నిర్బంధవైధవ్యసమస్య, అనేకశతాబ్దములుగ నున్న రాజకీయపరాధీన సమస్య, మున్నగు సమస్య లేవియు వారికి పట్టలేదు. పాశ్చాత్య వాఙ్మయమును చదువం జదువ విలక్షణమగు విలాసము

కలుగుచున్నది. రాజసగుణప్రధానత్వము దానివలన కలుగుచున్నది. ఆరాజకీయ, సాంఘిక, నైతికప్రపంచమంతయు జాతీయజీవనమును విజృంభింపఁజేయుటకై యేర్పడినది. నిండు ప్రపంచమునందుండి పోరాడుటకును స్తబ్ధత్వమును పోనాడుకొనుటకును, సంఘసేవా తన్మయత్వమును పొందుటకును ఆ వాఙ్మయము మిక్కిలి సహకారి. మాజినీకృత మగు "మనుష్యధర్మము" లను గ్రంథమును చదివినయెడల మానవుఁడు దేశభక్తి ప్రపూరితుఁడై, దేశమునకై సర్వమును త్యాగముచేయునట్టి తెగువ కలవాఁ డగుచున్నాఁడు. ఇది సాకార గుణము. రూసోకృత " సంఘము వ్యక్త్యంగీకార నిర్మితము." అను గ్రంథమును ఇట్టి గుణమునే కలిగించునదై యున్నది. మనయంతటి నిగూఢంబగు జీవితతత్త్వము పాశ్చాత్యుల కర్థము కాదు గాని వారి జీవితతత్త్వము వారి కెంతో శుభకర మైన దనుట ఎల్ల రెఱింగినదే. నిజముగా మనకంటెను వా రెక్కువ యభివృద్ధి నొందియే యున్నారు. పాశ్చాత్యభూములలో శాసనపద్ధతియు, సామంత పరంపరాపద్ధతియును నశించినవి; నిరంకుశాధికారము ఎక్కడనో భూగర్భమున దాఁగినది; ప్రజాధికారము దినదినాభివృద్ధి నొందినది; స్త్రీలు పురుషులతో సమానముగా నిర్వాచకపదవి నధిష్ఠించినారు; జనులు క్రమక్రమముగా వికాసవంతు లై, సంపద్యుక్తులై, సౌఖ్యపరు లగుచున్నారు; త్రాగుడు రమారమి నెల్లయెడల నిరోధిత మగుచున్నది; లోకశాంతిని స్థాపించుటకై ఏర్పడిన "సర్వజాతీయసంఘము" స్థాపిత మగుచున్నది. పాశ్చాత్యజీవితతత్త్వము దేశీయక్షేమమునకై ప్రతిమానవుఁడు త్యాగిగాఁ గావలయు నను సిద్ధాంతముపై నాధారపడినది. నేఁటిదినము మన జీవితతత్త్వమింకను ఆ యాధారమును గ్రహింపలేదు.

పాశ్చాత్య, పౌరస్త్య విజ్ఞాన ప్రవాహములు రెండును నేకమయినప్పుడు రెంటియందలి నెరసులు క్షాళితము లగును. రెంటియందును బలీయశ్శక్తులు విజృంభించును. రెండింటి యైక్యముచే నవీనప్రపంచమునకు పునాది యేర్పడును. భౌతికమాత్రం బగు పాశ్చాత్య దృష్టిపథంబు మాఱిపోవును. చారిత్రికసందర్భముల వలన మన భారతభూమి నావరించియుండు ఆముష్మిక రూపపారమార్థిక దృక్పథము మాఱిపోవును. పారమార్థికచింతతో నిండిన నిర్మలమైన భౌతికప్రపంచకదృష్టి నెలకొనును. అనఁగా సర్వలోకసంరక్షకుఁ డయ్యు సర్వలోకత్యాగసమర్థుఁ డైన జనకమహారాజు దినములం బోలు దినములు ప్రసన్నము లగును. క్రౌర్యములకు తా వీయని జాతీయజీవనమును లోకజీవనమును వ్యాపించుటకు మార్గ మేర్పడును. పాశ్చాత్యులు, ఏ సర్వసౌభ్రాత్రమునకై తారాడుచు సర్వజాతీయసంఘము నేర్పఱచినారో ఆసౌభ్రాత్రము యథార్థముగఁ గన్పట్టు దినములు రాఁగలవు. కాఁబట్టి ఉత్తమపాశ్చాత్యగ్రంథ సముదాయమును మన భాషారూపమును దాల్చున ట్లొనర్చుట ప్రకృతము అత్యావశ్యకము.

మన విద్యావిధానము లోపభూయిష్ఠ మని అందఱును ఒప్పుకొనినదియే! నేఁడు మనదేశములో నగపడియుండు జాతీయజీవనమునందలి యుత్సాహము గాని, మన ప్రజాహితజీవనపరత్వము గాని, మన రాజకీయాంశములు గాని, మన విద్యాపద్ధతుల ప్రభావమువలన కలిగిన వనరాదు. పాశ్చాత్యులతోడి సంబంధముచే కలిగిన వాతావరణము మూలకముగను, పాశ్చాత్యదేశములకు రాకపోకలు జరుగుటమూలకముగను, పాశ్చాత్యపద్ధతుల ననుకరించి నడుపంబడు పత్రికాప్రపంచము మూలకముగను, పాశ్చాత్యరాజనీతిశాస్త్రము నభ్యసించుట మూలకముగను, ముఖ్యముగా ప్రభుత్వపద్ధతి నిరంకుశముగా నుండుటవలనను కలిగిన వని చెప్పవచ్చును. మన విద్యాలయములో చదివించు పాఠ్యగ్రంథము లింతటిఫలమును సమకూర్పగలవి కావు. నిజమునకు బారెఁడుదూరపు సంగతులు నేర్పు గ్రంథములు కూడ నందు కొన్ని గలవు. తక్కుంగలవి పనికిమాలినవి. చరిత్రశాస్త్రమున పట్టపరీక్షొందిచితు లగు మనపండితులలో రాజస్థానకథావళిఁ జదువనివా రున్నారు. కార్లైలు ఫరాసు విప్లవము నెపోలియను వాషింగ్టను జీవితముల, నెఱుంగనివా రున్నారు. అదే రీతిని అర్థశాస్త్రపండితులు దత్తుకృత 'హైందవార్థికచరిత్రము'ను గాని, డిగ్బీకృత 'సంపద్యుక్తభారతభూమి'ని గాని, రానడేకృత 'ఆర్థికసమస్య'లను గాని కారల్ మార్క్సు కృత 'మూలధనయజమాను'లను గాని. ఎఱుంగనివారున్నారు. ఇఁక రాజనీతిశాస్త్రకోవిదు లని పే రొందినవారో ప్లెటోకృత 'ప్రజాసత్తాకము' నెఱుఁగరు. అరిస్టాటిలుకృత 'ప్రభుత్వము'ను గాని రూసోకృత 'సంఘము వ్యక్త్యంగీకార నిర్మితము'ను గాని, మాంటెగ్యూకృత

'న్యాయశాస్త్రతత్త్వము'ను గాని, సర్ థామస్ మూర్ కృత 'ఆదర్శభూమి'ని గాని, మిల్లుకృత 'ప్రాతినిధ్యప్రభుత్వము'ను గాని, చూచినవారు గారు. అన్నిటికంటె నాశ్చర్యమేమి యనఁగా షట్పరీక్షాంచితు లైనను మన సంస్కృతపండితులు భగవద్గీతముఖము నైనను చూచియుండరు.

విశ్వవిద్యాలయ మన్ని గ్రంథములను చదివించుట కేర్పడినదియా యని ప్రశ్నింపవచ్చును. అందు కేర్పడినది కాదు నిజమే. కాని అట్టి యుద్గ్రంథపఠనమునకు నుత్సాహమును కల్పించి తగు గ్రంథసామగ్రితో పరిచయము చేయవలసిన ధర్మము మాత్రము విశ్వవిద్యాలయమునకు గలదు. ఆపని మన విశ్వవిద్యాలయము చేయలేదు. చేయఁజాలదు. పరభాషామూలకముగా నీయుత్సాహముఁ బురికొల్పఁజాలదు. అందుచేత ముందు రాఁదగిన వికాసముఁ గూర్చి ఆలోచించినను దేశభాషలలోనికి నీగ్రంథము లన్నింటిని ప్రకటించుట యావశ్యకము. మన దేశములో నింగ్లీషు చదువుకొనినవారు మిక్కిలి తక్కువగా నున్నా రనుట విదితము. వీ రైనను తమ భావములను భార్యలకు సోదరీమణులకు, తల్లులకు, ఇంగ్లీషురాని తండ్రులు తాతలు బంధువులు మొదలగువారికిని చెప్పలేకున్నారు. ఇతరులకన్ననో ఇంగ్లీషు రాదు. ఇంగ్లీషు నేర్చుకొనిన కొలఁదిమంది కన్ననో సాంఘిక, రాజకీయ, వైజ్ఞానిక విషయములను దేశభాషలలోఁ జెప్పుటకు శక్తి చాలదు. కాఁబట్టి వీరిలో వీరికిఁ గల సంబంధమే తాలుమాత్రమై యున్నది. పాశ్చాత్యసాంప్రదాయబద్ధము లగు రాజకీయ, సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక గ్రంథములు దేశభాషలలో ప్రకటితము లగునేని ఈసంబంధము మఱల పూర్వరూపమును దాల్చి సహజాభివృద్ధికి మార్గ మేర్పడు ననుట స్పష్టము.

లోకములో నే జాతియొక్క వాఙ్మయప్రపంచమును పరిశీలించి చూచినను అందు నుత్తమ మగు భాగము కొంతవఱకు పరదేశవాఙ్మయాధారము పై నిర్మిత మైనదిగానే కన్పించుచున్నది. మన హైందవభూమినుండి ఆధ్యాత్మికవాఙ్మయము నితరు లెరవు దీసికొని మహాలాభమును పొందుచున్నారు. మన రామాయణ మహాభారతములు, మన వేదవేదాంతములు, అన్నియు ఆంగ్లులు, జర్మనీవారు, ఇతర నాగరకజాతులు తమ తమ భాషలలోనికి వ్రాసికొనినారు మనమును, రాజనీతి, అర్థశాస్త్రము, సంఘశాస్త్రము, విజ్ఞానశాస్త్రములు, వీని విషయమున కొంతవరకు పరదేశజుల జ్ఞానమును ఎరవు తెచ్చికొనవచ్చును. సాక్రటీసు, ప్లేటో, అరిస్టాటిలు, క్సెనఫను, ప్లూటార్కు, డిమాస్థనీసు, సిసెరో, మాజనీ, రూసో, వాల్టేరు, మాంటెస్క్యూ, హ్యూగో, డ్యూమసు, జోలా, మోరు, కార్లైలు, స్పెన్సరు, మిల్లు, వాలెసు, న్యూటను, బేకను, డార్విను, హక్స్లి, కారల్ మార్క్స నిచ్చీ, వైస్మాన్, డివ్రిస్, డియోస్త్రయఫ్స్కి, బెకునిక్, గోర్కి, టాలుస్టాయి, కొరొపాట్కిన్, వాషింగ్టన్, నెపోలియన్, లింకన్, వీ రెల్లరును అన్ని జాతులవారికి పూజ్యులు. వీ రెల్లరి భావప్రపంచమును మన భాష కలంకారముగ కొని తెచ్చుట మన వాఙ్మయము నగణ్యగుణయుతము చేయుట యగును గాని వేఱుకాదు. కవిత్రయము చేసిన పని యేమి? వారు స్వతంత్రగ్రంథరచనకు గడంగ లేదే! సంస్కృతగ్రంథములకు తెనుఁగురూపము నిచ్చిరి. ఏవా రాపని నిరుపయోగకర మని అనఁగలరు ? ఆంధ్రమున వ్రాయని మాత్రమున ప్లేటోగాని, అరిస్టాటిలు గాని, మాజనీ గాని, రూసో గాని, టాలుస్టాయి గాని, కొరొపాట్కిన్ గాని, రవీంద్రనాథుఁడు గాని, రాయ్ గాని, చిరంజీవిత్వమున కనర్హులని ఎవరు అనఁగలరు?

మన దేశభాషల చరిత్రము ననుసరించిన నేమి, పాశ్చాత్య దేశభాషల ననుసరించిన నేమి, ఒక్క విషయము స్పష్టముగా బయల్పడుచున్నది. ఎచ్చటను ఉత్తమభాషాంతరీకరణమే ప్రథమకర్తవ్యముగ నంగీకృత మైనది. ఆంధ్రభూమిలో నున్నన్ని సంస్కృతపురాణములు కావ్యములే భాష కలంకారము లైనవి. ఐరోపాఖండమునందును గ్రీకు లాటిను భాషలలోను నుపక్రమిత మైనది ఇట్టి గ్రంథసామగ్రిని జీర్ణించుకొని ఆయా జాతులవారు స్వతంత్రగ్రంథముల రచింప మొదలిడినారు. కాఁబట్టి రాజకీయ, సాంఘిక, ఆర్థిక విషయములను గుఱించి మనము స్వతంత్రగ్రంథముల రచించు యుగము ఇంకను రాలేదు మొదట ఇతరభాషలలోని గ్రంథసముదాయమును దేశభాషలలోనికి తెచ్చి వానిని జీర్ణించుకొని తక్కుంగల పనికి గడంగవలసి యుందుము. అప్పటికిని స్వతంత్రగ్రంథములు వ్రాసినవారు భాషాంతరీకర్తలకంటె ప్రతిభావంతు లని గాని, వారికంటె దేశమున కెక్కువసేవ చేయగలవా రని గాని ఎవ్వ రనఁ

గలరు? ఆంధ్రదేశములో కవిత్రయమును కాదని పైకెగసిన కవిపుంగవుఁ డెవఁడు గలఁడు? ప్లేటో, అరిస్టాటిలు ఇత్యాదుల కాంధ్రరూప మిచ్చు మహానుభావుల పదవి తమకు లభింపదే యేమి చేయవచ్చునని స్వతంత్ర రాజకీయ గ్రంథనిర్మాతలు ఆలోచింపవలసిన యవసరము నేర్పడు ననుట నిస్సంశయము.

ఆంగ్లభాషను హైందవభూమిలోని ప్రతిపురుషుఁడును, స్త్రీయును అభ్యసించుట పొసఁగదు. అవసరము కాదు. పట్టణవాసులకు తప్ప అది లభ్యమును గాదు. ఇంతే కాక దాని యభ్యాసమును సులభసాధ్యము కాదు. పది పదునైదేండ్లు నేర్చుకొనినను ఎంతో పాండిత్యము కలుగదు. అందు కొంతభాగము కాలము వ్యయపఱచినయెడల ఎవ్వఁడైనను దేశభాషలలో పండితుఁడు కావచ్చును. ఇంగ్లీషుభాష అందఱకు అక్కఱ లేదు. ప్రభుత్వోద్యోగములకు ఆశపెట్టుకొనిన వారికి మాత్రమే అది యత్యవసరము. వారు పడునట్టి వ్యయమునకు మితి లేదు. కుమారున కింగ్లీషు నేర్పు నుద్దేశముతో నాశము చెందిన కుటుంబము లెన్నియో కలవు. నూటికి డెబ్బది, యెనుబది మంది పరీక్షలలో పరాజితు లగుచుండుట దినదినము మన కండ్లయెదుట జరుగుచుండుపని. ఇట్టిస్థితిలో కుటుంబములు కూలక నిలుచు టెట్లు? నిజముగా పాశ్చాత్యవిద్య — ఇంగ్లీషుభాష కాదు — ప్రజలలో వ్యాపింపవలయు ననిన యెడల పాశ్చాత్యభాషలలోని ఉద్గ్రంథములను భాషాంతరీకరించి సులభమైన వెలలకు నయ్యవి ప్రజలకు అబ్బునట్లు చేయుటయే మంచి మార్గము. అప్పుడు ఒక్కవిద్యార్థి ఒక్కసంవత్సరము వెచ్చపెట్టునట్టి మొత్తముతో నెవ్వఁడేని పాశ్చాత్యవిద్యకుం జెందిన యెల్ల యుత్తమగ్రంథములను కొని చదువుకొనవచ్చును.

మఱియొక సంగతి: ఈభారతభూమిలో హిందూ మహమ్మదీయజాతులు రెండును కలవు. ఇందులో మహమ్మదీయులు ఎవ్వరో కొందఱు తప్ప — అందులోను ఉద్దండకవులును ఉన్నారు — సామాన్యముగా ఉరుదు, అరబ్బీ లే చదువుదురు. దేశభాష లనిన వారికి గిట్టదు. దానికి కారణము లేకపోలేదు. దేశభాషలలో ఎక్కువగా పురాణాచారములకు సంబంధించిన హిందూమత విషయము లెక్కువగా నుండుట గలదు. హిందువులకివి యెంతయో యెక్కువగా ప్రియము లైనను మహమ్మదీయులు వీని ప్రేమింతు రనుట కానిమాట. అయిన రెండుజాతులవారు ఏకదేశనివాసులును సోదరులును భాష యనునది యైక్యసాధనము. ఈ భాషలో రెండుజాతులకును అభిరుచి పుట్టించుటకు దారి లేదా? లేక యేమి? జాతీయ జీవనాధారమైన చారిత్రి కార్థిక, రాజకీయ, సాంఘిక, వైజ్ఞానిక, గ్రంథ నిర్మాణమే ఇందునకు సాధనము. కాఁబట్టి పాశ్చాత్యభాషలలోని యుత్తమగ్రంథములను భాషాంతరీకరించితి మేని అట్టి అభిరుచి కల వాఙ్మయమునకు పునాది గట్టిగా వేసిన వార మగుదుము. ఐక్యభావమును అభివృద్ధి చెందించిన వార మగుదుము.

ఎన్ని విధముల నాలోచించినను పాశ్చాత్యభాషలలోని యుద్గ్రంథములను ఆంధ్రరూపమునకు గొని తెచ్చుట అత్యవసరముగా నున్నది. లోకములో పాశ్చాత్యుల సంగతి మనము తెలిసికొని, వారును మనమును కలిసి లోకకల్యాణమునకై పని చేయుటకు లోకశాంతిని సంపాదించుటకు కూడ ఇది సాధనభూతము కాఁగలదు.

దేశభాషల యౌత్కృష్ట్య మిట్టిదని దక్షిణభారతమున కంతటికిని ప్రబోధమును కల్పించిన యాంధ్రుల మగు మనము ఈ యుపకరణము నెంతవఱకు సమకూర్చుకొనఁగలమో చూడవలసియున్నది.

తామరతైలము

రాజా రాణి గుర్తు గల డబ్బి 1-కి అణాలు 0-6-0 మాత్రమే. డజన్ 1-కి రూ. 3-8-0

అమృతాంజనం డిపో, నెం. 6, తంబుశెట్టి వీథి, మద్రాసు; నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి

తిక్కన స్మృతి

ఒంగోలు వేంకటరంగయ్యపంతులు గారు, బి. ఏ., బి. ఎల్.

తిక్కన సోమయాజి వంశపు పూర్వోత్తరసందర్భమునకును నెల్లూరికి వాయవ్యమున క్రోశత్రయదూరమున నుండు పాటూరునకును అనాదిసంబంధము పారంపర్యముగ కలదు. ఈ పాటూరునకీ ఖ్యాతి నొసంగఁజాలమిఁ గొందఱు మండలాంతరమునందలి ప్రాటూరికో నా మహామహు నన్వయింపఁజూతురు గాని, ఈ వికల్పము నిరాధార మనఁజెల్లును. పాటూరఁ దిక్కన యన్వవాయలింగము లనేకములు గలవు. పుత్రపౌత్రాద్యనుస్యూతవంశావళి గల పాటూరివారి కుటుంబశాఖ యిప్పటికి నొకటి యా గ్రామమునఁ గలదు. తిక్కన యుండిన యింటికట్టని యచటివారు విశీర్ణశిష్టకాకుడ్యఖండ మొకటి చూపుదురు. అద్దాని ప్రతిబింబము ప్రక్కనున్న యొకటవ పటమున చూడనగును. అయ్యది ప్రాచీనమై గంభీరసూచనగలదై యున్నది.

పై ప్రదేశపు చేరువనె తిక్కన స్నానపానాదుల కుపయోగించినట్లు కీర్తి గన్న బావి నొకదానిని గ్రామవాసులు గౌరవించుచున్నారు. ఈ బావి నీరు రుచ్యమనియు ఆరోగ్యకర మనియు ప్రశస్తి గలదు. బావిని చూడ ప్రాతకాలపు కట్టడ మని స్ఫురించును. ఈ పుణ్యతీర్థపు టాకృతి రెండవ పటమున కన్గొనఁగును.

ఉదాహృతకుడ్యకూపములు తిక్కనకు మాత్రమె కాక యతని పూర్వికులకును అర్వాచీనులకును గూడ సంబంధము గలిగియుండును. తిక్కనకు మాత్రమే సంబంధించిన వస్తు వొకటి యా గ్రామమున తద్వంశజుల యింటఁ గలదు. అదియే యా కవిబ్రహ్మ వాగనువర్తి యైన దివ్యకఠినీకోశము. తిక్కన చేతి నలంకరించిన గంట మేపాటిదియో యూహింప నవకాశము లేదు. ఈ యొఱను చూడ నా గంటము సామాన్యప్రమాణమును మించి యుండు నని తోఁచుచున్నది. ఈ గంటపుటొఱ దాదాపు పండ్రెండంగుళముల పొడవును తలతట్టు ఒక యంగుళము వ్యాసమును గలిగి యున్నది. ఆకృతి యందమై మెఱుఁగు గల్గి నునుపెక్కి యున్నది. ఈ యొఱ యే కొయ్యతో చేయఁబడినదియు నిర్ణయించుటకు వలనుపడదు గాని దృష్టికి చందనపుకొయ్య యని తోఁచుచున్నది. ఈ యొఱ చూపునకు నలుపు నెఱుపు గలసిన వర్ణము గల చేవకొయ్యవలె నున్నది. దీని నింగ్లీషున చాక్లెటు వన్నె యనఁదగును. నిలువున రెండు తునుకల జంటించి వర్తులముగ తీర్చినట్లు కనఁబడుచున్నది. కడు ప్రాఁతది యగుటచే కించిద్విశ్లథస్థితిని చెంది కొలఁదిగ పైభాగమున చీలినటు లున్నది. ఆ చీలికను కొనసాగనీక నిలుపుటకై పై భాగమున రాగికమ్మి చుట్టును మెలిపెట్టియున్నది. ఇయ్యది మూడవ పటమున (క) చిహ్నితమై యున్నది. ఈ పటములో ఈ కట్టునకు $1\frac{1}{2}$ అంగుళము క్రింద మరియొక కట్టు బిగించియున్నది. ఇది (చ) చిహ్నితమై యున్నది.

ఈ యొఱయొక్క శిరోభాగమున వర్ధకి కొంత చిత్రపు పని చేసియున్నాడు. ఆ ప్రదేశముననె యొక సరస్వతీప్రతిమయు మరియొక ప్రక్క గణేశప్రతిమయు సుందరముగ చెక్కఁబడియున్నవి. కాలగతిచే సరస్వతీబింబము నాతిస్పష్టాంగవైభవమై యున్నది. లంబోదరుని వక్రతుండము సువ్యక్తముగ నున్నది. సరస్వతీప్రతిమ మూడవ పటమునను వినాయకుని రూపము నాల్గవ పటమునను చూడనగును.

1917-వ సంవత్సరమున నెల్లూర జరగిన యైదవ యాంధ్రమహాసభస మావేశసమయమున నీ పవిత్ర వస్తువు మంగళవాద్యములతో నూరేగింపఁబడి సభామందిరమున ప్రదర్శింపఁబడియె. ఆ కాలమున నిద్దాని ప్రతిబింబగ్రహణమున కవకాశము లేకపోయెను. ఇప్పటికైన ఆ మహాత్ముని స్మరణమునకీ పాటి సేవ చేయఁగలిగినందునకు సంతసింతము.

“ఆంధ్రావలి మోదముం బొరయ” భారతసంహితం “దెలుఁగు బాస వినిర్మించిన” మహనీయుని సంస్మృతిచిహ్న మా భారతముఁ గాక వేఱొండు కాఁజాలదు. అయినను, ఆ పుణ్యచరిత్రుని స్పర్శపావనము లగు వస్తుసంచయములఁ జూచుటయు స్మరించుటయు ఆయన సంచరించిన ప్రదేశముల సంచరించుటయు ఆంధ్రలోకమున కొక నూతనోద్దీపనకారణ మగును. భారతసదృశంబు లగు “పుణ్యప్రబంధంబులు దేవసన్నిధిం బ్రశంసించుటయు నొక్క యారాధనవిశేషం బగు” నని తిక్కన సోమయాజి చెప్పినట్లు ఆయన స్మరణముచే ఆ మహామహు నొక విధమున నారాధించినట్టు లగును.

Rao Sahib Krishna Rao Bonsala

రావు సాహేబు కృష్ణరావు భాన్సలే గారు

Dewan Bahadur Parankusam Naidu Garu, Dy. Commissioner of Police.

దివాన్ బహదూర్ పరాంకుశంనాయుడు గారు, పోలీస్ డిప్టి కమిషనర్

ఇక్ఫ్లుయంజా! కలరా!!

ప్లేగు!!!

వీటికి పరమౌషధము

యూకలిప్టస్ ఆయిల్

స్వేచ్ఛమైన నీలగిరి తైలము

వైద్యమునందు ప్రసిద్ధిచెందిన ఒకవైద్యుల వల్ల చెప్పబడిన ఈ తైలము వాంతిభేది, ప్లేగు వ్యాధి, తేలు మొదలైన విషజంతువులకాటులు, కత్తి మొదలైన గాయములు, నరములచుళుకు, సిప్పు మొదలైనవాటివల్ల కలిగెడు అనేకతరమైన రణములు, ఇక్ఫ్లుయంజా, మలేరియా అనేకవిష జ్వరములు, దగ్గు, వుబ్బసము, వాయువ్రవల్ల కలిగెడి పోట్లు, నొప్పులు, పల్లునొప్పి, తలనొప్పి, ఒంటితలనొప్పి, కండ్లమంట, శీతభేది, ఉష్ణభేది మొదలైనవాటికి అనుభవసిద్ధౌషధము.

1 ఔన్సు బుడ్డి 1-కి క్రయము	రు.	0--4-0.
వి. పి. చార్జి	,,	0-12-0.
1 ఔన్సుబుడ్డి 1 డజను (12) కి	,,	2--8-0.
వి. పి. చార్జి	,,	0-12-0.
24 ఔన్సుబుడ్డి 1-కి క్రయము	,,	2--8-0.
వి. పి. చార్జి	,,	1--0-0.
24 ఔన్సు 1 డజను (12) కి	,,	28--0-0.

ఇందుకు అడ్వాన్సు రు. 2-0-0 మణియార్డరు మూలకముగా పంపవలయును.

చిరునామా:—

టి. సి. నాగలింగప్ప అండుకంపెని

2/4 శింగణ్ణచెట్టివీధి, పార్కుటవున్ పోస్టు, మద్రాసు.

టి. సి. యస్

పరిమళానంద నస్యము

అత్యుత్తమమైన
ఈ "పరిమళానంద నస్యము"
అనేక తరమైన నాసికము
మఱియు
మెదడుకు సంబంధించిన రోగములను
నివారణచేయును.
మిక్కిలిమనోహరమైన
సువాసన కలిగియుండును.

క్రయము డబ్బి 1-కి రూ. 0-4-0.
వి.పి. చార్జి 3 అ.
క్రయము: 1 డజను (12 డబ్బీలకు)
రూ. 2-8-0 వి.పి. 8 అ.

మేలైన మద్రాసు సాదానస్యము

ఆంధ్రదేశమునందనేకులచే
ఉపయోగింపబడుచున్న
ఈ నస్యము
మిక్కిలి శ్రేష్ఠమైన
పొగాకుతో చేయబడి
దీనివాసన ఘాటుతో గూడిన
కమ్మదనము కలిగియుండును.

క్రయము: 1 శేరు 24 తులములు
రూ. 0-14-0; వి. పి. 0-5-0.
క్రయము: 1 వీసె (120 తులములు)
రూ. 3-8-0; వి. పి. 1-0-0.

చిరునామా:—

టి.సి. నాగలింగప్ప అండు కంపెని

2/4 శింగణ్ణచెట్టివీధి, పార్కుటవున్ పోస్టు, మదరాసు.

కళింగసామ్రాజ్యము

జయంతి వేంకటకృష్ణారావు గారు

నవీన భారతరంగమున నెచ్చోట నెమకినను కానరానిదియును పౌరాణికాది యుగములఁ బేరు వడసినదియు భారతీయఖ్యాతిని దిగంతముల నాటినదియు నగు కళింగసామ్రాజ్యము నామమాత్రావశిష్టమై నేఁటి విద్యార్థుల కెట్టి చిహ్నమును కానుపింపకయే పోయె. ఉదయాద్రి నొక్కెడ నుండు (In the Eastern Phats) ఉదయగిరి మధ్యసీమలదటి "కళింగఘాటీ"యనఁబడు కొండదారియు, గంజాంమండలసీమను దక్షిణమునఁ గల "కళింగపట్టణ"మను చిన్న రేవును అచ్చటనే యుండు "ఉద్యాన"మనఁబడు తోటలలోని కాళింగులును, ఇప్పటికిని శ్రీకాకుళప్రాంతముల నుండి బండ్లఁ దోలియు వర్తకము చేసియు జీవించు "కింతలికాళింగులు"ను, మనదేశపు టుత్తరజిల్లాలోని వైశ్యులలో నొకతెగవారగు కళింగకోమటులున్ను, ఈకళింగమును స్మరణకు తెచ్చుచుందురు. ఐతిహాసిక గ్రంథములఁ జదువునప్పుడును కళింగ మనియెడు పేరుఁ గాననగును. ఇట్టి కళింగసామ్రాజ్యపు ప్రాక్చరిత్రముఁ గొంత నిట చర్చింతము.

కళింగపు పూర్వపు స్థితి

ఋగ్వేదమునఁ బేర్కొనఁబడిన దీర్ఘతాముని వరమున బలి సుధేష్ణలకుఁ గలిగిన సంతానమునఁ గళింగుఁడు తృతీయుఁ డనియు, అంగవంగులు వానికన్నఁ బెద్దలనియు మహాభారతమున నాదిపర్వమునను, బ్రహ్మపురాణమునను వ్రాయఁబడి యున్నది. దీనింబట్టి ఋగ్వేదకాలమునందే కళింగ ముండునటుల తోఁచును. పాణిని సూత్రములు గూడ దీనినిఁ బేర్కొనుచున్నవి. విష్ణుపురాణమున రుక్మికి కళింగాధిపుడు సాహాయ్య మొనరించి బలరామునిచేఁ బరాభవ మొందెనని వర్ణింపఁబడి యున్నది. కళింగచిత్రాంగదుని కుమార్తెను దుర్యోధనుఁడు వివాహమైనటుల మహాభారతము శాంతిపర్వమున వ్రాయఁబడియున్నది. వనపర్వమున యుధిష్ఠిరునకు లోమముని వైతరణీనదికి దక్షిణమున నుండి కళింగసామ్రాజ్యము విస్తరిల్లు నని సూచించినటులఁ దెలియుచున్నది. గంగాతీరమునుండి దక్షిణమునఁ గొంతవఱకు తామ్రలిప్తమును, దానికి దిగువ నుత్కళమును, దానికి దిగువ కళింగమును, కల వని పేర్కొనియున్నారు. సందిగ్ధస్థానమగు నీ నేలకిప్పట్టున నెల్లలు ఉత్తరమున 'చిల్కా' సరోవరము, దక్షిణమునఁ గొల్లేరు సరస్సు. హంటరు తన "ఒరిస్సా"యను గ్రంథమున వీనినే కళింగ [illegible]లనియు, నివి కళింగౌన్నతి నాఁటి గొప్ప [illegible]శాఖ (Gulfs)లనియును, వ్రాసియున్నాఁడు. ప్లిని [illegible] వర్ణించుచు, కళింగము మహేంద్రమాలకు దిగువ నున్నదనియు, గంగానదికి దక్షిణమున 47½ మైళ్లదూరమున తద్రాజధాని యగు 'కోరంగి' యున్నదనియు వ్రాసియున్నాడు. చీనానుండి తీర్థార్థియై భారతదేశమునకు వచ్చిన "హ్యూయానిత్సాంగు"కూడ ఇటులనే పేర్కొనియున్నాడు. ఉత్కళులుగూడ ఉత్తరకళింగమే ఉత్కలమనియు, మధ్యసీమ కళింగ మనియు తోశలి (ఇది ఉత్కళపదము. దీని కర్థము క్రింద.) కళింగమే తెలుఁగుదేశమని చెప్పెదరు. వీనిని బాగుగా చర్చించియే మనోమోహన గంగులీగారు తమ "ఒరిస్సా దాని చిహ్నములు" (Orissa & her remains) అను గ్రంథమున కాళింగమునకుత్తరమున వైతరణీనదియును, దక్షిణమున గోదావరియును, తూర్పున సముద్రమును, పశ్చిమమున నొరిస్సా సామంతరాజ్యములు నుండెనని సమర్థించిరి. ఇంతియగాక ఉత్కళము కళింగము, రామాయణ భారత కాలముల నాఁడు వేర్వేరు రాజ్యములనియు, బౌద్ధయుగమునాఁడు దత్తధాతువంశమునఁ గాన్పించునటుల ఉత్కలముకూడ

కళింగదేశమున సంకీర్ణ మయ్యె ననియు వ్రాయుచున్నారు. "ఎన్‌సైక్లోపీడియా"లోఁ గళింగ మొక గణనీయసీమగ వ్రాయఁబడి యున్నదఁట! ఏ యెటుల సమర్థించినను ఇప్పటి కాళింగు లుండు తావులను జూచిన కళింగ మెచ్చోట నుండెనదో ఊహింప నగును.

ఇప్పటి కాళింగు లెవరు? ఎచ్చటివారు?

ఈ కాళింగుల వేషభాషలఁ గాంచిన వీరు తెలుఁగువా రని స్పష్ట మగును. ఆంధ్రోద్యమారంభమునుండి ఆంధ్రు లనియెడు గంజాం విశాఖపట్టణ మండలవాస్తవ్యులు కళింగసీమవారలే యని చెప్ప నగును. గాని ఇత్సాంగు (Jasing, a traveller ofter Hientsang) వ్రాతలఁ జూచిన, యవద్వీపమే (Java) కళింగ మైనటులుఁ గాన్పించును. భరతఖండాంతర్గత మగు కళింగ మేడ? యవ ద్వీప మేడ? దాని నెటుల కళింగ మని పిలువ నగు నని యోచించిన, కొంతదనుకఁ గాళింగులచరిత్రము బోధపడగలదు. హంటరు వ్రాసిన వ్రాతలు దాక్షిణాత్యుల తోడనో వారికి ముందుగనో నౌకాయానప్రవీణులై పరదేశములతో, అందునను ముఖ్యముగా యవద్వీపముతోను, కళింగులు క్రీస్తు శకమునకు సుమారు ఎనిమిది శతాబ్దములు ముందుగనే వర్తకమును సలుపుచుండి రని కానఁబడును. చిల్కాసరోవర మానాఁడు పరుల నౌకల తోడ నిండియుండినటులను, కళింగరాజుల విద్యాభ్యాసమున నావికశిక్ష గూడ నొక ముఖ్యాంగ మైనట్లును కాన్పించును. ఇది నావికులై విదేశయాత్రికు లగువారికి స్థిరవసతి యగుట యెట్లు? ఆంగ్లేయులు ఇంగ్లాండుననే కానఁబడుదురా! ఆంగ్లేయు లున్నచో నెల్ల ఇంగ్లాండనఁగలమా? బౌద్ధయుగమున నౌకాయానమున కెట్టి యాటంకములును లేకుండుటంబట్టి కళింగవాణిజ్య మధిక మయ్యెను. ప్రాచీనకట్టడములపైఁ గల చిత్రములును, వ్రాతలును, దీనికి సాక్ష్యములు. సర్ ఏ. పి. ఫైరీగారి 'పేగు' దేశచరిత్రమున నాదేశపు పురాతన నాణెముల పై, హైందవులచిహ్నములు లున్నవనియును, "మార్సిడన్" గారు కనిపెట్టినటుల హిందూభాషలే మలయభాషకు (Malian Language) మాతృక లనియును, ఈనాఁకిని సింహపురమున (Singpore) కళింగవంశజుఁడు కాళింగు డనియే పిలువబడుచు నివసించుచున్నాఁ డనియును వ్రాయుచున్నారు. ఆ వరుసడినే నేటికిని అట కరుగు హిందువులను ఆ సీమవారు కాళింగు లని పిలుతు రఁట.

కళింగపు టున్నత స్థితి

'సర్ వాల్టర్ యిలియట్'గారు "భారతదేశపు తూర్పునకును, బంగాళాఖాతపు టీవలి నేలలకును గల పురాతన వాణిజ్యము, నేటికంటె వేయి మడుంగులు నెక్కుడుగ నుండె ననుట కెట్టి సందేహమును లేదు. బౌద్ధోన్నతితో నీవాణిజ్యమును హెచ్చెను. బౌద్ధులు బాధితులు అయ్యును విడువక ఈసీమల కరుదెంచి స్థిర నివాసములఁ గావించుకొని" రని వ్రాసియున్నారు. యవద్వీపాక్రమణమును గూర్చి వ్రాయుచు (The colonization of Java—page (48) "ఈ శకారంభమున డెబ్బది యైదవ వత్సరమునఁ గొందఱు కాళింగనావికులు బయలు దేరి సాహసించి యవద్వీపముఁ జేరిరి. అట పట్టణములును, పల్లెలును కట్టుకొని తమ మాతృదేశముతో వాణిజ్యమును సలుపుచు చిరకాల ముండి" రని నుడివిరి. (Elephant Stone) 'ఎలిఫెంట్‌స్టోన్'గారు ఈ యవద్వీపమునందలి హిందువుల నాగరకతను వర్ణించుచు క్రీ॥ శ॥ 75-వ యేట కళింగమునుండి వచ్చిన కాళింగు లనియెడి హిందువు లచ్చట విడిసి ఆ ద్వీపవాసుల నాగరకులఁగా నొనరించి రని వ్రాసియున్నారు. చీనాదేశ నివాసి 'హ్యూయనిత్సాంగు' చీనాకు పోవునపుడు "యవద్వీపమునుండి కళింగనావలో నెక్కిపోయినట్లును, నావికులు బ్రాహ్మణమతస్థు" లనియును, వ్రాయుచున్నాడు. యవద్వీపపు టైతిహాసకులే గాక పాశ్చాత్యు లగు (Crowford) క్రాఫర్డు, (Fergusson) ఫెర్గూసన్, గార్లును, కళింగాక్రమణముఁ గూర్చి వ్రాయుచు "శ్రీ శంకరాచార్యు"ని యద్వైతవిజృంభణకాలమున నీ కళింగులట కపరిమితముగ వచ్చి తమ బౌద్ధమతమును కాపాడుకొని రని చెప్పుచున్నాడు. ఇటుల రాజ్యవిస్తీర్ణమున నేమి, వాణిజ్యముననేమి, నాగరకతనేమి, మతప్రచారమున నేమి కాళింగు లింటను రచ్చనుఁ గూడఁ బేరొం

దిరి. 'కెవాయియువేన్', కేటలాగులో క్రీ॥ శ॥ 720-వ సంవత్సరమున 'వజ్రబోధి' యను బౌద్ధుఁడు మత ప్రచారమునకై చీనారాజధాని కేగి యట మాంత్రిక (Mystical) బౌద్ధమును స్థాపించె నని వర్ణింపబడెను.

కాళింగులు తమ మాతృభూమియందును విశేష ముగాఁ బేరొందిరి. మాగధులు ప్రక్కలోని బల్లెములై అశోక, పుష్యమిత్ర, సముద్రగుప్తాది చక్రవర్తులను ధిక్కరించి జయించి మనిరి. హర్షవర్ధనుని కాలమున శశాంకుఁ డనువాని యధీనమున నీకళింగ మున్న దఁట! ఖరవేలుని కాలమునుండియు ఆంధ్రులతోడి సంబంధ బాంధవము లీకళింగుల కుండినటుల మగధపై వెడలిన దాడులే రుజువుచేయును. రాజనరేంద్రుని మనుమడు కళింగ మేలినటుల స్పష్టపడుచున్నది. కన్నడపు "రాజశేఖర విలాసము"న రాజరాజుని కొడుకు గంగయ్యకొండచోళుఁడు కళింగమును జయించి సముద్రమార్గమున బర్మాదేశమును గూడ జయించినటులఁ దెలియుచున్నది. కులోత్తుంగచోళదేవుఁడు తన సేనాధ్యక్షుఁ డగు 'కరుణాకరతొండమను'ని పంపి కళింగమును సాధించె నఁట. క్రీ॥ శ॥ 1001 న రాజరాజచోళుఁడు తనకుమార్తెను వేంగినృపతి యగు విమలాదిత్యున కిచ్చి కళింగమును తాను జయించినరాజ్యములతోఁ గలుపుకొనె నఁట. అనాదిగ వచ్చిన ఈ బాంధవమునే మన విజయనగరపు కృష్ణదేవరాయలును కటకమును జయించి తిరుగా కలుపుకొనియెను.

ప్రస్తుత చిహ్నములు

స్వరాజ్య మనియును ప్రజాస్వామిక మనియును నలుగడల మారుమ్రోగు నీదినములలో వీరల చరిత్రమును కొంతవఱకు సహాకారిగఁ గాఁగల దనవచ్చును. ఇప్పటికిని ప్రజాస్వామికపాలనచిహ్నము లగు పంచాయతీ సంస్థలు వీరిలోఁ గలవు. సంస్థలే గాక వీరలకు నియమితస్థానములకు వైశ్యరాజులును, గలరు. ఈ సంస్థలవారి విధులను గాని, ఆజ్ఞలను గాని, మన్నించనివ్యక్తి బహిష్కృతుఁ డగును. నేటికిని వీరు నిష్కళంకముగ నీసభల నెరపుచున్నారు. మన మింతదనుక చూచిన కళింగపు సరిహద్దులోనే గాక, ఎన్నియో పురుషాంతరములనుండి వీరు స్థిరవసతులను గావించుకొనిన ఉత్కళసీమలలోఁ గూడ నీసమావేశములు కూడుచుండు నఁట.

సింహావలోకనము

ఒకప్పుడు రాజధానిగ నుండె నని చెప్పఁబడు ముఖలింగప్రాంతపుకట్టడములను చూచిన, మహేంద్రగిరి నెక్కి దృష్టి నలుగడలఁ బ్రసరింపఁజేసినను, కళింగఘాటీ ప్రకృతిశోభ నానందించినను, ఉద్యానమున విహరించినను, మనపూర్వులను స్మరింపక పోరు. వారల మనవారనుకొనుట మనకు ఘనతకుఁ గూడ కారణ మగును. మన మెప్పుడు మన పూర్వవిభవమును మఱతుమో మన మనుమలును మనల నప్పుడే మఱతురు. కాన నీసీమచరిత్రము నెఱుంగుట మనకు విధి. కోణార్క జగన్నాథ, భువనేశ్వరాలయములును తత్సమీప బౌద్ధవిహారములును, ఎవరిని రంజింపచేయవు? కళింగమును గూర్చి, అశోకుని శిలాశాసనములు ఎవరిని తర్కింపనీవు? అటికాదేశము పాశ్చాత్యుల కెట్లు మార్గదర్శకమయ్యెనో, కళింగము కూడ మనవారల కంతటి మహోపకారముఁ జేసియున్నది.

వారికిఁగల వసతులు దీనికిని గలవు. దానివలననే ఇదియు నౌన్నత్యము ననుభవించెను. ఏజియను (Aegean-Sea) సముద్రమున అది ఎటుల నీదెనో కళింగనౌకలు బంగాళాఖాతమును నటుల పాలించెను. పాశ్చాత్యులా సీమఖ్యాతిని దిగంతముల నాటిరి. భారతీయులో కళింగులమాటయే మఱచిరి. స్వతంత్రశిల్పము, స్వతంత్రఖ్యాతి, స్వతంత్రరాజ్యాంగపద్ధతి, ఇది యది యననేల? అన్నిఁటను స్వాతంత్ర్యముఁ జూపిన వీరలచరిత్ర నెరుగవలసినదే! ఎరుగకున్న నిజముగా స్వాతంత్ర్య మననెట్టిదో మన మెఱుఁగుటకు చాలకాలము పట్టును. లేనిచోఁ పాశ్చాత్యులు పెట్టినదే భిక్ష యగును.

కౌటిల్యుని యర్థశాస్త్రము

మండలేముల వెంకటశాస్త్రి గారు బి. ఏ.

సర్వసాధారణముగ నర్థశాస్త్ర మనఁగా విత్తమును గూర్చిన శాస్త్ర మని యభిప్రాయము కలుగును. విత్తసముపార్జనాది వ్యవహారములకు సంబంధించిన శాస్త్రముచర్చ యొకటి మనవాఙ్మయమున నిటీవల వెలువడినది. కాని కౌటిల్యునిచే రచింపఁబడిన యర్థశాస్త్ర మీవిధముగఁ గాక ధర్మార్థకామమోక్షము లను నాలుగింటిలోను రెండవదానిఁ జర్చించును. ఐహికమున ప్రజ లభివృద్ధి నొంది సౌఖ్యము పొందుట కనువగు మార్గము లిందు నిరూపింపఁబడినవి. క్షత్రియుల కుచితమగు స్వరాజ్యరక్షణమును, ప్రజలహితమునకు సాధనములగు మార్గముల ననుసరించుటయు, మొదలగు విషయము లన్నియు నతని గ్రంథమున విపులముగఁ జూపఁబడినవి.

కౌటిల్యుని గ్రంథమును విమర్శకదృష్టితోఁ బరీక్షించువారికి వాని యసాధారణప్రతిభయు, పాండితియు, క్రమముగఁ దేటపడఁగలవు. ముఖ్యముగ నిది రాజ్యపరిపాలన విధానములఁ దెలుపును. కావున రాజుల కత్యంతోపయోగకరము. ఆ విషయమునఁ గడుఁ బరిశ్రమము చేసి జ్ఞానమును సంపాదించి యభిప్రాయమీయ సమర్థులగు పండితులకుఁ గూడ దానివిలువ యసమానము. మనదేశమునఁ బూర్వు లందఱు నాత్మవిజ్ఞానపరులై నిరర్థకము లగు విషయములలో బుద్ధిని వికసింపఁజేసి మానసికానందమును మాత్రము పొందిరనియు రాజ్యాంగతంత్రములయందును ఆర్థికప్రయత్నములలోను వెనుకఁబడి హీనస్థితియందుండి రనియు నీకాలమునఁ గూడ మనలో నావిధ మగు ప్రయత్నము కానరాదనియు, అందువలననే మనయందు దేశీయభావము బాగుగ నాటుకొనలేదనియు పాశ్చాత్యులు కొంద అభిప్రాయపడి యున్నారు. నిజముగ మన మాత్మవిజ్ఞానపరులమై, యసమాన మగు జ్ఞానము నుపార్జించి, తోడిజాతులకంటె నధికుల మని పేరొంది యుంటిమి. పాశ్చాత్యవిద్యాభ్యాసబలముచే మన కీ కాలమునఁ దొల్లిటివాసన తగ్గుచున్నది. అందుకై మనము విచారించుట యుక్తము. దాని నభివృద్ధినొందింపఁ బ్రయత్నించుచు నార్థికవిషయమునఁ గూడ జాగరూకులమై యుండినచో జాతీయాభ్యుదయము నొందుదుము. పాశ్చాత్యపండితులు పొరబడి మనలో లేని లోపముల నారోపించి రనియు, ప్రపంచమున నెవ్వరును తలయెత్తని కాలమున మన మసాధారణ మగు నాగరకత కలిగి యుంటి మనియు నర్థశాస్త్రముఁ జదివిన మనము గ్రహింతుము. ఈకాలమున నాగరకశిఖామణు లని పేరొందిన విదేశీయులలోఁ గూడఁ బరిష్కరింపఁబడని సూత్రములను పరిపాలనక్రమమును క్రీ॥ పూ॥ నాలుగవ శతాబ్దము ననే మన దేశీయులు నిశ్చయపరచి గ్రంథస్థ మొనరించిరి. రాజునకును బ్రజలకును మితిలేని కలహములు కలుగుటయు, రాజ్యాధిపతు లధికారమునఁ గల యాసచే మృత్యు లగుటయు రాజును పదభ్రష్టత్వ మొందింపఁ జేయుటయును మనదేశమున సర్వసామాన్యములు గావు. అవి లేకుండినచో నాగరకులము కాకపోయినయెడ, మన మనాగరకుల మని పిలువఁబడినను శాంతినొంది జీవించి, యభివృద్ధి నొందఁగల మని ధైర్య ముండిన నంతియ చాలును. రాజునకునుఁ బ్రజలకును కలహములు లేక యనుకూలముగ వ్యవహారము నడచు మార్గమును గౌటిల్యుఁడు చూపియుండెను.

అర్థశాస్త్ర మంత విలువ గల గ్రంథ మైనచో నది యెవఁడు రచించెను? కౌటిల్యుఁ డనుపేరు బిరుదనామముగఁ దోఁచుచున్నది గదా? అతని నిజ మగు పేరేమి? అతఁ డేకాలమున నెవనికొలువున నుండి దీనిని

వ్రాసెను? అని కొన్ని సందియములు గలుగుట నిజము. మనదేశస్థులలో బుద్ధిమంతులు కొందఱీవిషయమునం జాలం బరిశీలన మొనరించి యతఁడు మౌర్యవంశమునకు మూలపురుషుఁ డగు చంద్రగుప్తుని కాలమువాఁ డనియు నతనికి విష్ణుగుప్తుఁ డనియు చాణక్యుఁ డనియుఁ బెక్కు నామములు కల వని తెలుపుచుఁ దమవాదమును బలపఱచుటకు "విష్ణుగుప్త ఇతి సాంస్కారికసంజ్ఞా చాణక్యః కౌటిల్యః ఇతి" అనువచనమును శంకరార్యుని గ్రంథమునుండి తీసి చూపుదురు. సాంస్కృతికసారస్వత పరిచితు లగు వారెల్లరును కౌటల్యుని యర్థశాస్త్రమును గూర్చి హేమచంద్రుఁడును కామందకుఁడును పెక్కుచోటులఁ బ్రశంస సేసి రని యెఱుఁగుదురు. కామందకుని "నీతిసార" మితని యర్థశాస్త్రము ననుసరించియే వ్రాయఁబడినది. కొన్నిపదములును పదసమూహములును కూడ నర్థశాస్త్రమునుండి కైకొనఁబడినట్లు చూపఁబడినవి. కౌటిల్యునకును చంద్రగుప్తునకును గల సంబంధము కూడ గ్రంథస్థము లగు కొన్ని నిదర్శనములచే నిర్ధారణచేయఁబడినది. విష్ణుపురాణము కౌటిల్యుఁ డను బ్రాహ్మణుని యాలోచనచే నందరాజ్యము నశించి చంద్రగుప్తుని యధీనము కాఁగల దనియు నతఁడు బ్రాహ్మణపక్షపాతియై వారికి సుఖమును గలిగింపఁ గానట్లు చేయించుననియు చెప్పుచున్నది. ముందు జరుగఁగలదానిని పురాణములు ప్రజలహితమునకు తెలియఁబఱచుట మనదేశమున నాచారముగనుండుటచే నిందుఁగూడ భవిష్యత్కాలమున జరుగనున్న దని వ్రాయఁబడినది. ఒకవిమర్శకుఁడు, "నవైవతాన్ నందాన్ కౌటిల్యో బ్రాహ్మణ స్సముద్ధరిష్యతి.. కౌటిల్యఏవ చంద్రగుప్తం రాజ్యేఽభిషేచ్యతి" యనుదాని నియభిప్రాయమునకు బలముగాఁ జూపించియుండెను. చాణక్యునకును చంద్రగుప్తునకునుగల సంబంధము నాధారముగఁగైకొని ముద్రారాక్షస మను నాటకము వ్రాయఁబడినది. కావున వారిరువురకును పైన వివరింపఁబడిన సంబంధము కల దనుట నిర్వివాదాంశము. కౌటిల్యునికాలము క్రీ॥పూ॥ నాలుగవ శతాబ్దమై యుండవలయును. కాని యంతటి యుద్గ్రంథ · మంతపూర్వకాలమున నొకఁడు · రచించి యుండుట యసంభవమని తలఁచి, విమర్శకులును కొందఱు బుద్ధిమంతు లగు పండితులును అప్పుడప్పుడు దానిని వ్రాయుచు వచ్చుటచే నంతటి మేటి గ్రంథ మాయె నని తలంచుచున్నారు. ఈ యభిప్రాయము కూడ సరికాదు. అర్థశాస్త్రపు శైలిని విమర్శించిన, భాషాస్వభావజ్ఞాను లది యొక్కనిచే వ్రాయఁబడియుండవలయు ననియు లేనిచోఁ నింతవరకు నొకేరీతిగ నుండుట కష్ట మనియు దమ యభిప్రాయము నిచ్చిరి. కావున నియర్థశాస్త్రము కౌటిల్యుఁ డనియును, విష్ణుగుప్తుఁ డనియును నామాంతరములు గల చాణక్యునిచేతనే వ్రాయఁబడె ననియు, నతనికిని చంద్రగుప్తునకును మన మూహించిన సంబంధము కల దనియు నతఁ డిరువదినాల్గు శతాబ్దముల వెనుకటివాఁ డనియు నెఱుఁగఁదగును.

అంతటి యుద్గ్రంథ మనఁబడుట, కందుగల విశేషవిషయములఁ గొన్నిటినిమాత్రము చూడవలసి యున్నది విష్ణుగుప్తుఁ డసాధారణరాజనీతిజ్ఞాని యని చూచియుంటిమి. కావున, దాని నతఁ డెట్లు వ్యక్తపఱచినదియు దిక్ప్రదర్శనముగఁ జూడవలయును. ప్రాచ్యదేశములలో నొకఁడు రాజై పరిపాలించుట సామాన్యముగఁ గలదు. దాని కను వగు మార్గములనే యతఁడు సూచనచేసెను. అందు మొదటియంశము రాజత్వమును, దానిలక్షణములను బరిశీలించుటయునై యున్నది. ప్రజలు తమ ప్రభువు నెన్నుకొను నాచారము లేకపోయినను, రాజు తనపరిపాలనమునఁ గల ప్రజల కెల్ల దేవునివంటివాఁడై వారి కష్టసుఖముల నారయుచు నుండవలయు ననియు, ప్రజానుకూల్యము లేని పరిపాలనము నిరర్థక మనియు నర్థశాస్త్రము ఘోషించుచున్నయది. ఉచితప్రవర్తకులై బుద్ధిమంతు లగు సచివుల సాహాయ్యమున రాజు పరిపాలనము చేయవలయును. ఉద్యోగులు ధర్మప్రవర్తన కలిగి యుండునట్లు శాసనములను జేసి, వారి వ్యాపారమును రహస్యముగఁ బరిశీలించుచు, దేశమున నన్యాయ్య మను మాటయైన లేకుండునట్లు చూడవలయును. శాసనములఁ జేయునపుడు మంత్రిసభలో చర్చించి, వారి యభిప్రాయమునకు సరిపడి దేశమునకు క్షేమముఁ గూర్పఁగల వని తెలిసికొనవలయును. లేనిచో శాసనములఁ జేయ

రాదు. రాజునకు విధివిహితము లని మఱికొన్ని ధర్మములఁ దెలిపి, యర్థశాస్త్రము దేశహితమునకై యాచరింపఁదగు కార్యములను స్పష్టపఱచెను. రాజ్యమునకుఁ బ్రజలు ముఖ్యబలము. గావున వారిహితమునకై పెక్కుపకారములఁ జేయుట ప్రతిరాజునకును విధి యగు కృత్యము. మనదేశమున పంటలు సరిగా ఫలించినఁగాని యభివృద్ధి కలుగదు. కావున వర్షములేమిచే దేశభాగములు నష్టము నొందకుండుటకై గొప్పనదులలో నుండి కాల్వలఁదీసి కృషీవలులకు సాహాయ్యముచేయుట రాజులకు మొదటికర్తవ్యము. అట్లు చేసిన యుపకారమువలన ఫలమును సరి యగుమార్గమునఁ బ్రజలు పొందుటకై యుద్యోగుల నియమించి, ఆవ్యాపారమునందు ఏమఱక కడు జాగరూకుఁడై యుండఁదగును. భుక్తికి విశేషముగ దేశమున నుండిన చాలదు. కావున ప్రజల యుపయోగమున కనుకూలము లగు పదార్థములను తయారుచేయించుచు, నుచిత మగు మూల్యమునకు లభించునట్లు చేయుచు, వారివసతికి తోడ్పడవలయును. విరివిగ చెఱువులఁ ద్రవ్వించుటయు, బాటలఁ జక్కఁగ వేయించుటయు వానియిరుదెసల బాటసారులకు నీడను ఫలములను కూడ నిచ్చు వృక్షముల వేయించి, దగ్గఱగా నచ్చటచ్చట నుచితముగా భోజన మొసఁగు సత్రముల స్థాపించుటయు, దొంగలును ఘాతుకమృగములును బాధింపకుండ బాటలను భద్రపఱచుటయు గూడ రాజు విధిగా చేయవలసినపనులే! దేశమున నెందుఁజూచినను వస్తుసమృద్ధిఁ గలుగఁజేసి, ధన మొసఁగి, వృత్తులఁ గాపాడుచు, సమస్తవిధములచే తనరాజ్య మౌన్నత్యము నొందునట్లు చేసిన ప్రభువు బుద్ధిమంతుఁ డనియు ధర్మపరుఁ డనియు నర్థశాస్త్రము వేనోళ్లఁ బొగడుచున్నది. బీదసాదల కుచితముగ వైద్యులు లభించునట్లు చేసినచో, నట్టి ప్రభువును ప్రజ లందఱును శిరసావహింతురు.

రాజ్యమునకు ముఖ్య మగు బలము చతురంగబలము కదా? అందు మనుష్యులు కాల్బల మగుటచే వారియభివృద్ధి యెట్లు కలుగునో మీఁద చూచియుంటిమి. పిదప, దేశమునఁగల పశువులు, నశ్వములును, ఏనుఁగులును, మొదలగువాని నెట్లు జాగరూకుఁడై ప్రభువు పోషింపఁదగినదియు నర్థశాస్త్రమున విపులపఱుపఁబడినది. పశువులు మేయుటకు పచ్చికబయళ్ల నేర్పఱచి, వానివలన వచ్చు క్షీరములు మొదలగునవి యేయేవిధముగా వినియోగము చేయవలసినదియుఁ జూచుటకు ప్రభు వొక యుద్యోగవర్గము నేర్పఱచుట యుక్తము. అశ్వములును, కరిబృందములును, రాజ్యమునఁ గడు చక్కఁగా పెంచఁబడవలయును. వానికి నిత్యమును భోజనము నిచ్చుటకును, తఱఫీదు నిచ్చుటకును, తెవులు తగిలినపుడు వైద్యము సలుపుటకును గూడ నవకాశము లీయబడవలయును. వానియారోగ్యమునకై యప్పుడప్పుడేవో యుత్సవములఁ గూడ సలుపుచుండవలయునఁట! తనయుద్యోగులలో నీయంశములఁ జూచుట కాఱుభాగములుగా నేర్పఱచి, గోవులు, పచ్చికబయళ్లు, నశ్వములు నేనుఁగులు, నరణ్యభాగము మొదలగువానికి సంబంధించిన పనులు సరిగా జరుపఁబడుచుండునట్లు రాజు తెలిసికొనవలయు నని కౌటిల్యుఁడు నొక్కిపలికెను. రాజ్యము, దేశమునఁ జాలభాగమువఱకు విస్తరించి యుండినచో రాజధానికిని రాజ్యభాగములకును నడుమ మంచిబాటలు వేయించి పై నుదాహరించిన విధమున నవి సురక్షితము లగునట్లు చేయుట రాజులకు విధి. ఒకభాగమున క్షామపీడ గలిగినను, మిగిలిన భాగములనుండి వస్తువులను ధాన్యమును దెచ్చి దానిని నివారణచేయుటకును, ఒకభాగమునఁ దిరుగఁబాటు కలిగినచోఁ దనసైన్యముల నన్నిభాగములనుండియుఁ దెచ్చి యాభాగమును రాజు వశపఱచుకొనుటకును, శత్రువుల యులికిడి కలిగిన తోడనే రాజధానికి సులభముగా నా సంగతి తెలియుటకును, ప్రజల యుపయోగమునకును మంచిబాటలను వేయించుట రాజునకు ముఖ్యధర్మము. అవి వేయునపుడు పెద్దనదులను దాఁటుటకు వంతెనలఁ గట్టుటయు, బాటల వేయ నలవిగానిచోటులలో, పడవలపై ప్రయాణము సలుపుట కవకాశము కలుగఁజేయుటయును ముఖ్యమే. ధర్మముగా వైద్యమును చేయుటకు వైద్యాలయముల స్థాపించుటయు, వనౌషధుల నపరిమితముగ జాగ్రత్త చేయించి ప్రజల యభివృద్ధికిఁ దోడ్పడుటయు, నంతకు పూర్వకాలమున గూడ నుండె ననియు, నట్లురేడుట

యుక్తమనియుఁ గౌటిల్యుఁడు వ్రాసెను. పట్టణములను పల్లెటూరులను పరిశుభ్రముగా నుంచుటకును, క్షామము వలన గాని, వఱదలవలన గాని, యగ్నిచే గాని ప్రమాదము కలిగినచో, ప్రజలకు సహాయము చేయుటకును వేఱువేఱుగా నుద్యోగులనుంచవలసినదనియును మనము తెలిసికొనఁగలము. రాజ్యమున ప్రజలసంఖ్య హెచ్చుచున్నది లేనిది కనుఁగొనుటకును, వారి యభివృద్ధిని తెలిసికొనుటకును కూడ నుపయుక్తమని యెంచి, అప్పుడప్పుడు కాక, ఎల్లకాలమును పనిచేయు నుద్యోగుల నియమింపుఁడని కౌటిల్యుఁడు రాజులకు బోధించెను. ఆ విధముగఁ జంద్రగుప్తుని కాలమున జరుగుచుండెనఁట!

రాజ్యపరిపాలనవిధానమున 'న్యాయము' నొసంగుట కేర్పాటులు బహుళముగా జరుపవలె ననియు, న్యాయపరిపాలనము లేని రాజ్య మధోగతిపాలగు ననియు నతఁడు శాసించుచున్నాడు. న్యాయస్థానము లసంఖ్యాకములుగ నెలకొల్పి ధర్మశాస్త్రపరిజ్ఞాతలగు వారిని న్యాయమూర్తులఁగా నియమించి, యుక్తమగు విచారణ చేసి న్యాయ మొసంగినచో, ననదలకు సయితము సులభముగా న్యాయము దొరకఁగలదని యతఁడు సూత్రములఁ గొన్నిటిని నిరూపింపసాగెను. ప్రజలయందొకరితో నొకరు చేసికొను నమ్మకపు టేర్పాటులఁ గూర్చియు వాని నెట్లు న్యాయస్థానములు మన్నింపవలసినదియుఁ గూడఁ గౌటిల్యుఁడు తెలిపెను. దిక్ప్రదర్శనముగ నచ్చటచ్చట బరీక్షించినను మన కిన్ని సంగతులు తెలిసినపుడు గ్రంథమునఁగల యంశము లెవ్వియో వానిస్వభావ మెద్దియో చదువరులే యూహింతురు గాక! ఈ సందర్భమున విచారించినచో నతని పాండిత్యమును ప్రతిభయునుఁ దేటపడఁగలవు.

ఇఁక నీ యర్థశాస్త్రమున ముఖ్యముగ మనము గమనింపఁదగిన కొన్ని మాటలను మాత్రము వ్రాసి విరమించెదను. ప్రపంచమున నిట్టి రాజ్యము లభివృద్ధి నొందుట కనువగు సూత్రముల నిరూపించుటయే గాక, వాని ననుభవమున నెట్లు ప్రవర్తింపఁ జేయుటయో గూడ మన మిందుఁ గనుగొనఁగలము. ఆ పరిపాలనవిధాన మన్ని విధములను సమగ్రమై, ఇచ్చట లోపము కలదని సూచించుట కైనను మార్గ మీయక, అసమానమై యొప్పుచున్నది. మన దేశమునకు కార్మిక వ్యాపారముకంటె సేద్యమే తగియుండుటచే, నట్టి సేద్యవృత్తికై రా జొనరించు సాహాయ్యమును, విపులముగ నీ గ్రంథకర్త చర్చించినాఁడు. పిదప మన దేశము పురాణయుగమునుండియు నాచరింపదగినవని యెన్నఁబడు దేశహిత కార్యము లన్నియు నిందు నిరూపింపఁబడినవి. కావున మన దేశీయు లీ విషయమున నజ్ఞానులని దూఱు పాశ్చాత్యవిమర్శకులను మన మెదిరించి, ధైర్యసాహసములతోఁ దొల్లిటి మన యౌన్నత్యమును సిద్ధాంతము చేయుట కియ్యది గొప్ప యాధారము. ఆ కాలముననే గాక యిప్పుడు సైతము దొరతనము వారు ముఖ్యములని యెంచి యొసఁగఁజూచుచున్న లాభకరము లగు పను లన్నియు నే విధముగా జరుపవలెనో మన యర్థశాస్త్రము చెప్పుచునే వచ్చుచున్నది. మౌర్యయుగమునాఁటి మన దేశచరిత్రమును వ్రాయఁబూను వారికి దీని సాహాయ్య మింతింతనరాదు. దేశాభ్యుదయముఁ గోరి నూతన నిబంధనము లేర్పఱుపఁ బ్రయత్నించు దేశభక్తులు గూడ దీని నత్యుత్సాహముతో జదువుదురు. ఈ యర్థశాస్త్రము నాంగ్లభాషలోనికి తర్జుమా చేయుటచే, సంస్కృతజ్ఞానము విశేషముగ లేనివారును గ్రహించుట కవకాశ మైనది. త్వరలో నాంధ్రమునఁ గూడ మహాత్ము లెవ్వరైన పూనుకొని, దానిని చక్కని శైలిలో వ్రాతురు గాక! అంతటి గొప్ప విషయమును గూర్చి ఇంత స్వల్పభాగమున వ్రాయఁబూనుట యనుచితమే యైనను, మన యాంధ్రసోదరులలోఁ గొందఱైన దీనిని జదివి, రసమును గ్రహించినచోఁ, గృతార్థుఁడ నయ్యెదను.

శ్రీకృష్ణనిశీలము

వేదుల వేంకటరావు గారు

మహాభారతము కావ్యముల నెల్లఁ బ్రసిద్ధమగు కావ్యము. అందు శ్రీకృష్ణుఁడు ప్రధానపాత్రము. అతని శీలమును కొందఱు విమర్శకులు చక్కఁగఁ బరీక్షింపఁజాలక, కావ్యము గొప్పదే యైనను, తదితరపాత్రసంపోషణము ప్రశంసార్హముగ నున్నను, శ్రీకృష్ణపాత్రపోషణము మాత్రము అగ్రాహ్యమై యున్నదని చెప్పిరి. కాని, కావ్యపరిశీలనమును చక్కఁగఁ జేసినచో వారట్లు చెప్పియుండరు. శ్రీకృష్ణపాత్రమువంటి దింకొక్కటి ప్రపంచమున నున్న కావ్యములం దెందును లేదని చెప్పుట యతిశయోక్తి గాదు. శ్రీకృష్ణుఁడు సామాన్యమానవుఁ డెట్లు కాఁజాలఁడో, శ్రీకృష్ణపాత్రముకూడ నట్లే సామాన్యపాత్రము గానేరదు. ఆపాత్రపోషణమును విమర్శింపఁ దలయు నన్న, వానిని కేవలము మనుష్యమాత్రునిగను, పాండవుల మేనమఱఁదిగను మాత్రము చూడరాదు. అతఁడు దేవాంశసంభూతుం డనియు, సాక్షాద్భగవంతుఁ డనియుఁ గావ్యమునందుఁ బెక్కుసార్లు చెప్పఁబడి యున్నది. కనుక, పాత్రపోషణ పరిశీలనమందు శ్రీకృష్ణుని రెండువిధముల — అనఁగాఁ బాండవబాంధవునిగను, భగవంతునిగను — చూడవలసియున్నది. అట్లొనరించినయెడల నా పాత్రపోషణక్రమము తెల్లము గాఁగలదు.

భారతమందు ఉద్యోగపర్వము ప్రధాన మైనది. ఏలయనఁగా కావ్యమందుఁ గల ప్రధానపాత్రముల గుణవిశేషము లిచ్చటనే బాగుగఁ దెలియుచున్నవి. పాండవుల యుత్కృష్టగుణములును, కౌరవుల హీనగుణములును శ్రీకృష్ణుని యసాధారణశేముషియు నిచ్చటనే ప్రజ్వలితము లగుచున్నవి కనుక శ్రీకృష్ణునిశీలము ఈపర్వమునందుఁ గన్పట్టువఱకును పరీక్షింతము.

శ్రీకృష్ణుఁడు భగవంతుఁ డని చెప్పఁబడినది. అట్లయినచో, మానవలోకమందు భగవంతుఁ డేల యవతరింపవలయు ననియు, అవతరించినను కేవలము పాండవపక్షపాతి యగుటకుఁ గారణ మేమనియు సందేహము కలుగవచ్చును. ఇవ్విషయమున, హిందూమతసిద్ధాంతమునం దొకభాగమును గొలఁదిగ చర్చింపవలయును.

అద్వైతమతము - మానవుఁ డొకఁడు దేవుఁ డొకఁడును లేఁ డనియు, దేవుఁ డన్నిఁటను గలఁ డనియుఁ జెప్పుచున్నది.

"క. ఇందుఁ గలఁ డందు లేఁ డని
సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెం దెందు వెదకి చూచిన
నం దందే కలఁడు దానవాగ్రణి వింటే."

అఖిలసృష్టికిని కారణభూతుఁ డెవఁడో వాఁడే దేవుఁడు. అనఁగా, సృష్టినంతటిని నేశక్తి నడపించుచున్నదో, అహోరాత్రము లేకారణమువలనఁ గలుగుచున్నవో, ప్రాణవాయువు లెందువలన వీచుచున్నవో, అఖిలజీవకోటికిని జననమరణకారణ మేదో, ఆ శక్తియే, ఆ కారణమే దైవము. మానవునికి జీవ మున్నంతకాలము ఆతనియం దాశక్తి కలదు. కావున, "అహంబ్రహ్మా" స్మని చెప్పఁబడినది. అయినచో, బీదలు ధనవంతులు మొదలగు ననేకరీతులమానవు లున్నారు. వీ రందఱు దేవాంశసంభూతులే యైనచో నిన్ని భేదము లేటికి? యనవచ్చును. ఇందునకు రెండు కారణములు కలవు. ప్రస్తుతస్థితి పూర్వజన్మఫలము కర్మానుబంధము. తరువాత సృష్టివైచిత్ర్యములును మార్పులును దైవమునకు వినోదము లని చెప్పఁబడినది. అనఁగా వీనితో దైవమునకు సంబంధ మధికముగా లేదు.

"పడఁతుల్ వేడుక బొమ్మరిం డ్లిసుకలో
బా గొప్ప నిర్మించి చొ
ప్పడ ముగ్గుల్ పచరించి యాడుకొని యా
పై నాటగొ ల్లించు క
ట్టడముల్ పా డొనరించి పోవుగతి వే
డ్కల్ నీకు నీ విశ్వమున్
పొడమం జేసి భరించి మాపుటలు నె
ప్డున్ భక్తచింతామణీ"

ఇంక నొక్క యంశము కలదు. "Heroes are demigods" అనునది పాశ్చాత్త్యప్రజల నమ్మకము. సామాన్యమానవుల కసాధ్యము లైన మహాకార్యముల నాచరించి దుష్టసంహార మొనర్చినవారిని వారు "హీరోస్" లేక దేవాంశసంభూతులు గా నెంచుచున్నారు. వారినే ఇచ్చోట హిందూమతస్థులు దేవుని యవతారములుగ నెంచుచున్నారు. శ్రీకృష్ణునిఁగఁ జూచుట కీయంశము లన్నింటిని మనంబున నిడికొనవలెను.

ఉద్యోగపర్వమునందు మొదట సంజయరాయబారము ముఖ్యమైనది. ధృతరాష్ట్రవచనంబులు పాండవులకు వినయముగా సంజయుఁడు చెప్పుచున్నాఁడు. ధర్మసుతుఁడును దానికిఁ బ్రత్యుత్తరము నిచ్చుచున్నాఁడు. శ్రీకృష్ణుఁ డిచ్చోట సంజయునితోఁ దనభావముఁ గొంత వెల్లడి చేయుచున్నాఁడు. పాండవుల కాతనియెడ గురుభావమును, అపారభక్తియును గలవు. ఆతనియెడ మహాకర్షణశక్తి యుండెడిది. వాని మందహాసము సమ్మోహనాస్త్రమైననుఁ గావలయు. లేక నిజరూపవిజృంభణ మైననుఁ గావలయు. దుర్యోధనాదులకు వానియెడ నీర్ష్యాభయంబులు గలవు. విదురాదిపుణ్యులకు ఘనమైన భక్తి గలదు. తొలుతనుండియు వానికిఁ గౌరవనాశనము నిజభావమై యున్నట్లు కనఁబడుచున్నది. సంజయునితో శ్రీకృష్ణుఁడు యుద్ధవిషయమై చెప్పుచు కౌరవరాజును గూర్చి ఇట్లాడుచున్నాఁడు.

"అత్తతి భీష్మముఖ్యు లగు నచ్చటి వృద్ధజనంబు లెల్ల నో
రెత్తక యూరకుండిరి, మహీశ్వరుచిత్త మెఱుంగకున్కిఁ దా
నొత్తి కుమారులం గనియు నోపఁడె యక్కట! మాన్పఁ గన్న, నా
చిత్తము గాదు, లోకముల చిత్తము లెల్లను సంతసింపవే."

కౌరవరా జగు ధృతరాష్ట్రుఁ డూరకుండక కుమారుల దుర్వ్యాపారమును వారించినచో లోకు లందఱును సంతసింపరా? యనెను. "నాచిత్తమే కాదు" నామాట యటుండనిమ్ము; లోకు లందఱును సంతసించినచో నేనును సంతసించినట్లే యనుమాట. తాను సర్వాంతర్యామి యగుటను, ప్రతిమానవుని హృదయమందును తా నివసించు

టను, వా రందఱిభావ మె ట్లుండినఁ దనభావము నట్లుండును. అది గాక, పద్యమునం దింక నొక ధ్వని గలదు. 'అప్పు డట్లు చేసినచో బాగుండును. కాని చేయలేదు. మించినదాని కిప్పు డేమి చేయఁ గలము? ఏది కానున్నదో కానిమ్ము.' ఇచ్చట వాని యర్థ మేమన? సంధి పొసఁగుట దుర్లభము. (ద్రౌపదికి మానభంగము గావించినవారితో సంధి యెట్లు పొసఁగును?) ధర్మబలమును తన (దైవ)బలమును కలవా రగుటచే పాండవులు విజయు లగుదురు. కౌరవు లంత మొందుదురు. కృష్ణునియం దున్న దేవుఁడు యుద్ధము నిశ్చయింపఁ జేసి ధర్మపరు లగు పాండవుల పక్షమును వహించి యధర్మపరు లగు కౌరవుల రూపుమాప నెంచుచున్నాఁడు.

"సత్యం సర్వత్ర జయతి."

ఒకవేళ పాండవులు యుద్ధమునకు సమ్మతింపక వనవాసమునే చేయుచుండినచోఁ గౌరవులు మడియకుందురా? అట్లయినచో నా భగవంతుఁ డేమి చేయును? ఇవ్విషయమై శ్రీకృష్ణుఁ డిట్లు చెప్పుచున్నాఁడు:—

"......కేరడము లాడు చుందురేని
కదిసి యల పాండవాగ్ని య కాదు సువ్వె
తమ్ముఁ దమ లోభ మను చిచ్చు దరికొనంగఁ
దెగినవా రయిపోదు రితియ తలంప.

ఎట్లయినను యుద్ధముననో, ఇతరకారణములవలననో, కౌరవులు తెగుట నిశ్చయము. వారు తెగుట — పాండవు లాలోచింపవలసిన విషయము కాదు — లోకబాంధవుఁ డాలోచించుచున్నది. ఇందువలన మహాభారతయుద్ధకారణము శ్రీకృష్ణుఁడే కావచ్చును. ఇందులకే ఈతఁడు యుద్ధమునకుఁ గొందఱినిఁ బురికొల్పెను. అపరాధులను దండింపవలె నన్న కోర్కె యాతనికి ముమ్మాటికిని గలదు. ఆ కార్యమును పాండవులమూలమున సాధింపవలయును. కనుక నెట్లైనను వారిని యుద్ధమునకు సంసిద్ధులఁ జేయవలయును. వారిని తానే దండింప నశక్తుఁ డెప్పటికినిఁ గాఁడు. ఏల యనఁగా:—

"...............ఏను నిక్కము
ల్గిన నచటం గలండె రణకేళికి మార్కొన నొక్కఁ డేనియున్."

ప్రఖ్యాత మగు "మాంటిక్రిస్టో" యను నవలను రచియించిన అలగ్జాండరు డ్యూమాస్ కూడ నీయంశమునే బోధించుచు, 'తనశత్రువులను దండించుటయందు మాంటిక్రిస్టో ప్రభువు దైవప్రేరితుఁడు' అని చెప్పెను. అట్లే యిచ్చటఁగూడ శ్రీకృష్ణుఁడు పాండవులఁ బ్రేరేపించుచున్నాఁడే కాని తా నేమియుఁ జేయలేదు. యుద్ధమునకు కొందఱిని పురికొల్పె నని యీ క్రింది పద్యభాగములవలనఁ దెలియుచున్నది. భీముఁడు అగ్రజుదుఃఖమున డిందుపోయి "యుద్ధ మేల? సంధి నొనర్పు" మని పల్క, శ్రీకృష్ణుఁడు నవ్వి వానిని పరిహాసించి యిట్లనెను:—

"......నీ వసం,
బద్ధము లైన వాక్యములు పల్కుట యొప్పునె కీచకాంతకా"

తరువాత సంధివిషయమై అర్జునుఁడు కృష్ణునితోఁ బల్కినప్పు డాతఁ డిట్లు ప్రత్యుత్తర మిచ్చెను:—

"కావున సంధికిం బురుషకార మొనర్చెద నోపినంతయుఁ
దైవముచేఁత యెట్లగునొ? దాని నెఱుంగ......"

'నాచేత నైనవఱకు సంధి పొసఁగునట్లొనర్చెద. కాని దైవచిత్త మెట్లున్నదో. నీవాఁడను. కాన నీవు చెప్పినట్లు నాచేత నైన పనిని గావించెద. కాని దేవునికోర్కె యెట్లున్నదో.' శ్రీకృష్ణుఁడు భగవంతుఁ డని అర్జునునకుఁ దెలియ దనుటకు సందియము లేదు. వారిరువురు పూర్వజన్మమున నరనారాయణు లనియు సఖ్యమైత్రి కలవా రనియుఁ దెలియుచున్నది. పూర్వజన్మవృత్తాంతమును మఱచిపోయి అజ్ఞానముననో, ఆడినమాటలను విని వానికిఁ దనయుద్దేశము తెలియుటకై కృష్ణుఁ డట్లనె నని తెలియఁగలయును. అటుపిమ్మట ద్రౌపది దీనవాక్యముల నాలించి యామెతో నాతఁ డిట్లనెను:

"ముచ్చిర నేల నేఁ గలుగ మున్దియు నాకు వృకోదరుండు వి
వ్వచ్చుఁడు దోడు గాఁగ జనవంద్యుఁడు ధర్మసుతుండు పంప నీ
మెచ్చుగ శత్రుసంక్షయము మేకొని సేసెదఁ గాక వేఱొకం
డచ్చుపడంగ నేర్చునె? దురాత్ములు కౌరవు లుర్వి నిత్తురే?"

ఆమెతోఁ దెల్లముగా సంధి కానేర దనియు, కౌరవు లుర్వి నీయ రనియు, యుద్ధమునం దా దుష్టులు చత్తు రనియుఁ జెప్పియున్నాఁడు. "ముచ్చిర నేల నేఁ గలుగ" 'నే నుండ నింక విచార మేల? వారిఁ బరిమార్తు' నని యన్నాఁడు. ఇచ్చటఁ దాను పాండవుల కంటె నత్యధికబలాఢ్యుఁడని కాదు. (ఐనను గావచ్చును) కౌరవులు తనకుఁ బాండవుల కన్న నధికవిరోధు లని కాదు. తా నుండ యుద్ధమును, కౌరవనాశనమును తక్క వేఱొకటి కానేర దనుచున్నాఁడు. అనఁగా, కౌరవులు 'దురాత్ము'లగుటచే వారినిఁ బరిమార్చుట దైవవిధి యను భావముఁ గనఁబఱచుచున్నాఁడు.

శ్రీకృష్ణుని పై వాక్యములవలన నాతఁడు తొలుతనుండియును యుద్ధమునకు కొందఱితో ముచ్చటించి మఱికొందఱఁ బురికొల్పి, వేఱొకకొందఱి నూరార్చి యెట్లయినను రణమే స్థిరమైనట్లు చేసె నని రూఢి యగును. ఇఁక నాతఁడు రాయబారము నెట్లు నడపియున్నాఁడో యించుక పరీక్షింపవలయును.

ధర్మరాజు సంధిప్రయత్నముఁ జేయు మని చెప్పెఁ గాన నట్లు చేయనిచో దోషము. గనుక నాతఁడు సంధి యొడఁగూడు మాటలనే యాడవలెను. పాండవులకడ నిజభావము నెఱింగించెనే గాని యెదిరికడ నట్లు చేయలేదు. వాచాదోషము నెచ్చట నాతఁడు గావింపలేదు. అయినను, కరిపురంబునకుఁ జని, "ఇచ్చట నీవు మంచివాఁడవు. నీయింట భోజనము దోషము గా" దని చెప్పి విదురునింటికిఁ బోయెను. అచ్చట నాతఁడే మంచివాఁ డన నితరులు మంచివారు కా రని యర్థము. దుష్టు లనియు దోషాకరు లనియు భావము. దాననే రాజకుటుంబములోనివారికి మనస్పర్థలు పుట్టెను. దుర్యోధనాది యువజనులకు శ్రీకృష్ణునిపైఁ గల ద్వేష మధిక మయ్యెను. దానికి తోడు కృష్ణుఁడు పాండవులు తనకుఁ బ్రాణములుగ నుండుటచేతను, పాండవులకుఁ గౌరవులు శత్రువు లగుటచేతను కౌరవులు తనకును శత్రువులే కనుకను వారియింట భుజించుట రాజనీతివిరుద్ధ మని చెప్పెను. సంధి నొనర్పువాఁ డిట్టిమాటలఁ దొలుతనే యాడుట తగదు. కాన వారికి రోష మధికము కావలయు ననియే యన్నట్లు తోఁచుచున్నది.

పశ్చాత్తప్తమనస్కులు దోషరహితులుగాఁ బరిగణింపఁబడుచున్నారు. దోషులు పశ్చాత్తప్తులైనచో సాధారణమానవులు సైతము వారిని క్షమించి విడుచుచున్నారు. కావున సాక్షాద్భగవంతుఁడే యట్టివారి కట్టిదారిని జూపకుండుట యసంభవముగా నుండును. కనుక కౌరవులు పశ్చాత్తాపము నొందుట కవకాశముఁ గలుగఁజేయుటకు కృష్ణునికి బుద్ధి పుట్టవచ్చును. అట్టి యవకాశము వారికి గలుగఁజేసినను తత్ఫలముమాత్ర మాతనికిఁ దెలియక పోలే దని యీ క్రిందిపద్యమువలన స్పష్ట మగుచున్నది.

"ఎఱుఁగుదు నేను సుయోధను
కోఱగామియు, శకునితోడఁ గూడిన నృపు లం
దఱుఁ బగ మనమున నిడికొని
యఱమటయును, సంధి పొసఁగ దనియు, మహాత్మా."

ధృతరాష్ట్ర మందిరమున నాతఁ డాడినపల్కులు మాత్రము ప్రపంచచరిత్రమునం దసమానములై యున్నవి. బంధుధర్మము రాజధర్మము అచ్చుపడునట్లు సభలో నాతఁ డుపన్యసించెను. తాను భగవంతుఁ డగుటయుఁ బాండవపక్షపాతియగుటయుఁ గూడఁ దెల్లముఁ జేసియున్నాఁడు. తుదకు వారి మనోభీష్టముల నెఱింగి సంధికొఱకు రాజుతో నిట్లు చెప్పియున్నాఁడు :

ఉ. "కౌరవపాండవుల్ తెఱఁగు గైకొని శాంతిఁబొందియున్కి మే
లారయ నాకు, నీకు, కుల మంతకు, నీనృపకోటికి, కుర్వికిన్
బోరితమైన నింతకును పుట్టు మహాపద, కావునన్ ధరి
త్రీరమణాగ్రగణ్య! గణుతించి యవశ్యము పొం దొనర్పవే."

రాయబారపు నేర్పరితన మంతయు నిందుఁ గన్పడుచున్నది. సంధి సమకూడినచోఁ దొలుతఁ దనకు, తరువాత రాజునకు, పిమ్మట కులమువారికిని మే లని చెప్పెను. తొలుత మేలు వాని కేల గలుగవలయు ? పాండవులఁగూర్చి యీతఁ డేల ఇందు వచింపఁడాయె? సంధి యైనచోఁ బాండవులకు లభింపని ఘనలాభ మాతని కేది వచ్చును ? కానిచో నాతనికి సంభవించు "మహాపద" యేది? పాండవుల చుట్టము గనుక వారికిఁ గలుగు లాభనష్టములఁ గూర్చి ఇతనికి సంతోషవిచారములు గలుగవచ్చును. గాని వారికి రాని సంపద గాని యాపద గాని యీతని కేది సంభవించును ? దీని కర్థ మొక్కటియె గావలయు. తాను లోకనాయకుఁడును, లోకబాంధవుండును గాన యుద్ధమువలన వచ్చు లోకారిష్టము తనదే యని భావించి ఆభావము వారికి తెలియుటకై యాతఁ డట్లని యుండవలయును. నష్టము "ఇంతకును" అనఁగా పైఁ జెప్పినవారి కందఱకును సంభవించును. కాని పాండవులకుఁ గాదని సూచించెను. యుద్ధమే యైనచో నష్టము కౌరవులకేగాని పాండవులకు గాదు. ఇది వారిని భయభ్రాంతులఁ జేయుటకై యుండును.

రాయబారము ముగిసినది. అన్నివిధముల నాతఁడు సంధి యొనర్పుమని బోధించెను. కాని కార్యము లే దయ్యెను. రాయబారమువలన దుర్యోధనాదిదుష్టబుద్ధులకుఁ బుట్టిన దుష్టబుద్ధి తప్ప వేఱొక ఫలము కానరాలేదు. శ్రీ కృష్ణునిఁ జెఱఁబట్టవలె నని వారికి ఉద్దేశము గలిగెను. అది వానికిఁ దెలిసెను. పెద్దలుకూడ దాని నెఱింగి భయపడఁజొచ్చిరి. అప్పుడు శ్రీ కృష్ణుఁడు దరహాసంబు సేయుచు విశ్వరూపవిజృంభణముఁ గావించెను. దాన నాదుష్టులు భయభ్రాంతులై మనోనిశ్చితము వదలినవారైరి. శ్రీ కృష్ణుని విశ్వరూపంబు దర్శించియు, నాతని భగవంతునిఁగా నెఱింగియుఁ, గౌరవులకు యుద్ధముపై నాస వదలలేదు. తన నిజచరిత్రము నెఱింగినచో వారు పశ్చాత్తప్తులై యుద్ధమును మానుదు రేమో యని కాఁబోలు నాతఁడు విశ్వరూపమును జూపించెను. ఇంతకు, సంధి కాఁదగు నవకాశము లేమి నాతఁడు తిరిగి ఉపప్లావ్యంబునకుఁ జని యుద్ధనిశ్చయముఁ గావించెను.

ఇచ్చట నొక్కమాట చెప్పక తప్పదు. కౌరవసభయందు కృష్ణుఁడు శాంతిదము లగు మాటలనే యాడినను తన చెయిదముల వలన వారిని రోషావిష్టులఁ జేసె నని రూఢి యగుచున్నది.

ఇంక నొకవిషయము చర్చింపవలసి యున్నది. శ్రీ కృష్ణుఁడు భగవంతుఁడై యున్నాడు. భగవదంశము ప్రతిమానవునియందును కలదు; దుర్యోధనాదులయందును గలదు. అట్లయినచో వారు చచ్చు విధ మాలోచించుట దేవునికి సరియగునా ? చంపుట యనఁగా శరీరమును గాని యాత్మను గాదు. ఆత్మ—అనఁగా నిజాంశము—జరామరణరహితము. కావున వారిని చంప నెంచుటలో నాత్మహింస యేమాత్రమును లేదు. అదియుఁగాక అన్నదమ్ములయెడలఁ గ్రూరవృత్తిని సంచరించినవారిని శిక్షించుటకు భగవంతుఁడే పూనకున్న నట్టి కార్యముఁ జేయువాఁ డిం కెవ్వఁడు ఉండును ?

శ్రీ కృష్ణుఁడే కేవలమానవుఁడై ఉండినచోఁ దొలుతనే భీమార్జునులను యుద్ధమునకుఁ బురికొల్పి యుండఁడు. జయాపజయములను ముందుగనే స్థిరముగ నెంచుకొనుట సామాన్యమానవుని కశక్యము. అదియునుఁ గాక పాండవు లప్పటికే దీర్ఘవనవాసక్లేశమునఁ గుందియున్నారు. అట్టివారి కొక విధమున సంధి నొనర్చుమార్గము సంజయరాయబారమునఁ జూపఁబడియున్నది. శ్రీ కృష్ణుఁడే మనుష్యమాత్రుఁడైనయెడల, పాండవపక్షము వహించి సంధియైనచోఁ దనవారికి వనక్లేశమును, ఘోరసంగ్రామ మొనర్చు నవసరమునుఁ దొలఁగించుటకు నిజముగ సంధి సమకూడు ప్రయత్నములనే చేసియుండును. కానిసంధి యసంభవమని వక్కాణించి యుద్ధప్రయత్నములను చేసియుండఁడు. పాండవబాంధవుఁడై పాండవులకుఁ జేయు కూర్మి గాక, లోకబాంధవుఁడై లోకమునకుఁ జేయు నుపకార మొకటి గలదు. పాండవులకు అర్ధరాజ్య మావశ్యకము గాని కౌరవరాజకుటుంబవినాశన మావశ్యకము కాదు. కాని, భగవంతుఁడగు శ్రీ కృష్ణునికి దుష్టజనసంహారము ఆచరణీయము. అల్పు లగు దుష్టజనులను శిక్షించుటకు భగవంతుఁడు రా నక్కఱ లేదు. కాని, "బలవంతులను బ్రహ్మదేవుఁడుపట్టు" నను సామెతరీతిని బలవంతులును దురాత్ములు నగు కౌరవులఁ బరిమార్చుటకు శ్రీ కృష్ణుఁడే రావలసియుండెను. వారిని వధింపఁ బాండవు లశక్తులు కాకపోయినను, కేవలధర్మపరు లగు వా రా కార్యమునకుఁ బూనకుందు రేమో ? అట్లు వారు పూనకుండినచో నా దుష్టులు భూమియందు మఱికొంతకాల ముండవలసియుండును. దుష్టసంహార మాతని విధి. గనుక సంధి పొసఁగక యుద్ధమే నిశ్చయమగునట్లు చేసి దుష్టాధములను క్షమించి విడిచిపుచ్చుటకంటె దండించుటయే ధర్మ్య మని లోకమునకు శ్రీ కృష్ణుఁడు నిరూపించియున్నాఁడు.

మోహినీతైలము వెంట్రుకలను పెంచి నిగనిగలాడించును

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తులములు నూనె గల సీసా 1-కి రూ. 0-12-0

నెం. 6, తంబుశెట్టి వీధి, మద్రాసు అమృతాంజనం డిపో, నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి

ఆంధ్రోత్కలసమస్య

గాడె జగన్నాథస్వామి గారు

ఉ. భాషలఁ బట్టి దేశము విభాగముఁ జేయుటె కాక, బ్రాహ్మణ - ద్వేషముఁ బూనకుండఁదగు స్వేచ్ఛనొసంగుచు భారత ప్రజన్
పోషణఁ జేయుటొప్పు, సమబుద్ధి దొరల్ చరియింతు రేని యే - ఘోషయుఁబుట్టఁబోదు. సమకూడు సుఖస్థితి యెల్లవారికిన్.

సింహావలోకనము:—నర్మదామహానదుల కుత్తరదిగ్భాగమును ఉత్తరహిందూస్థాన మనియు, తద్దేశస్థులు ఔత్తరాహు లనియు, వారిభాషలు ప్రాకృతభాష లనియు, నిల్లే యా నదీద్వయమునకు దక్షిణదిగ్భాగము దక్షిణహిందూస్థానము, లేక దక్కను అనియు, తద్దేశస్థులు దాక్షిణాత్యు లనియు, వారి భాషలు ద్రవిడ భాష లనియు, నిదివఱకే తెలిసికొని యుంటిమి గదా! ఉత్కళులు లేక యోఢ్రులు, ఔత్తరాహు లని వారి భాషయే ధ్రువపఱచుచున్నది. ఇది కాక, ఉత్తర అను పదమే క్రమముగా ఉత్ర,ఉట్ర,తదుపరి ఓఢ్రపదముగా మాఱిన దని చరిత్రకారుల యభిప్రాయము.

The sanskrit name of Orissa or Odissa was probable used to signify the northern portion of Kalinga, being derived from prakruti form Utra (Northernly) from Utra, Oddra......................

Hunter's Orissa History.

దీని కుపబలముగ, కుమారిలభట్టు జన్మస్థలము జయమంగళగ్రామ మనియు, నాంధ్రోత్కలసంయోగము గల మహానదీతీరమునం దది యున్న దనియు, నొక జైనశ్లోకమువలనఁ దెలియుచున్నది. నే నింతవఱకు సంశయించుచుండఁ ఋషికుల్య, ఉపనది యగు మహానది కాక, అంగ్యా... టకముకడ నున్న మహానదియే యని యు నిటీవల యూఢిగాఁ దెలిసికొంటిని.

ఓఢ్రదేశములో గజపతు లగు గాంగుల ప్రభుత్వము వెలయకపూర్వమే ఓఢ్రులు దక్షిణమునకు దిగఁబడి ఋషికుల్యానదిదనుక, ఆచ్ఛాదించినట్లు, "ఋషికుల్యాం సమాసాద్య," యను స్కాందపురాణశ్లోకము వలన మనకు స్పష్టపడుచున్నది. కళింగనగరమును రాజధానిగాఁ జేసికొని కళింగాంధ్రమును పాలించిన యాంధ్రగాంగులే చోళచాళుక్యుల ధాటి కాగఁ జాలక 12-వ శతాబ్దారంభమున కటకము రాజధానిగా మార్చుకొని గజపతిబిరుదముతో వెలసి, పదంపడి యుత్కళగాంగులై తమరాజ్యము 13, 14, 15 వ శతాబ్దుల విస్తరింపఁ జేసి రన్నసంగతి, నా లోఁగడవ్యాసములను గమనించినవారికిఁ దెలిసియే యుండును. కపిలేంద్రగజపతి యనువాఁడు 15-వ శతాబ్దిమధ్యమున రాజమహేంద్రపుర, కొండవీటి, రెడ్డిరాజ్యములను కబళించుటయే గాక నెల్లూరికి దాపున నుండిన ఉదయగిరిరాజ్యముఁ గూడ నాక్రమించెను. ఈతని వెనుక నితనిపుత్త్రుఁడు పురుషోత్తమగజపతి ఇంచుమించుగా యావదాంధ్రదేశమును జయించి పాలించెనఁట. కాని తదనంతరమున నచిరకాలములోనే విజయనగరమహారాజులు కృష్ణానదికి దక్షిణభాగమున నున్న కర్ణాటాంధ్రమును, గోల్కొండ సుల్తానులు త్రిలింగాంధ్రమును, ఆక్రమించుటవలన గజపతులు కళింగాంధ్రమున మాత్రము మట్టుపడి కొంత కాలము స్థిరపరిపాలనముఁ గొనసాగించుకొనుట కవకాశము కలిగినది. ఈ కారణములఁ జూపి కొందఱు ఓఢ్రనాయకులు తమ యోఢ్రరాజ్యమునకు గోదావరి నది, దక్షిణపు టెల్లగాఁ దొల్లింటినుండి యుండె ననియు రమారమి గోదావరివఱకు వ్యాపించియున్న జయపుర సంస్థానముతోఁ బాటు ఓఢ్రసంస్థానము లన్నియు, నుత్కళము (ఓఢ్రదేశము) తోఁ గల్పవలసిన దనియు సర్కారువారిని హెచ్చరించుచున్నారు. వీరి యాశయ మెంత వఱకు యుక్తముగా నున్నదో తెలియవలసి యున్నది.

ఒకకాలమున (15-వ శతాబ్ద్యారంభమున) రాజమహేంద్రపురిపు రెడ్డిప్రభువులు 'చీకటియున్ కళింగమును చిక్కసముద్రము సింహశైలమున్' అను శ్రీనాథకవివర్యుని పద్యము ప్రకారము చిలకసముద్రముదనుక జయించి పాలించినట్లు కనఁబడుచున్నది. తరువాత కృష్ణదేవరాయలు (కటకపురిఁ గాల్చి గజపతిగర్వ మడఁచె) కటకమువఱకు దండయాత్రలు సాగించినాఁడు గదా! ఈమాటల నటుండనిండు. నిన్నటిమొన్నటివారగు కళింగవిజయనగరరాజులు 18-వ శతాబ్దిమధ్యమున బందరు మొదలుకొని కటకమువఱకుఁ గల ప్రదేశముల జయించి కొంతకాలము పరిపాలించినట్లును, అప్పటిలో నారాజులు ఆంగ్లేయులతోఁ జేసికొన్న సంధిపత్రములలోఁ గూడ, తా మీ తూర్పుదేశమునకు ప్రభువుల మనియు, గంజాము విశాఖపట్టణము, మున్నగు కొన్ని రేవుపట్టణములు ఆంగ్లేయులకు వారు విడిచిపెట్టుటకు నొడంబడికను చేసికొన్నట్లును, నావ్యాసములపై నభిప్రాయము దయచేసిన ఆనరబుల్ భూపతిరాజు వేంకటపతిరాజుగారు వ్యక్తీకరించిరి. ఈ కారణములు చూపి ఎవ్వరేని యాంధ్రదేశములో మహానదివఱకుఁ గల ప్రదేశముఁ గల్పివేయవలసిన దని వాదించిన, నోఢ్రనాయకు లేమందురో తెలిసికొన వలయును. కర్ణాటాంధ్ర రాజుల పాలనమున ద్రవిడదేశ మెల్ల తెలుఁగునాయకుల యధీన మైనది. ఇప్పటికిని ద్రవిడదేశములో భూస్వాములు పెక్కండ్రు తెలుఁగువారుగా నున్నారు. ఇట్లని చెప్పి యచ్చటి జమీందారు లాంధ్రదేశముతోఁ దమ సంస్థానములను చేర్పవలసిన దని వాదించిన నెవ్వరు హర్షింతురు? కావున లేనిపోని వాదములు పెంచుకొనక గంజాం మండలమునఁ గల ఆంధ్రోత్కళ నాయకులు తాము భారతీయుల మనుటను జ్ఞప్తి నుంచుకొని త్వరలో నొక సమాధానమునకు వచ్చుట సమంజసము.

ఎజన్సీ ప్రదేశముల విభజనము: మహానదీగోదావరి నదులకు నడుమ నున్న తూర్పుదేశము కళింగదేశ మనియు, దానికిఁబడమట నున్న మహాకాంతారప్రదేశమును కొండఱు కళింగదేశ మనియు వ్యవహరింతురు. ప్రస్తుత మీదేశము కొంతభాగము మధ్యపరగణాలలోను, కొంత ఒడిస్సాలోను మఱికొంత చెన్నరాష్ట్రమునందలి గంజాంవిశాఖపట్నము జిల్లాలలోను, విడఁబడి యున్నది. ఈ మహాకాంతారప్రదేశమునందు ఉత్తరభాగమున విశేషించి కోదులును దక్షిణమున విశేషించి సవరలును వసించుచున్నారు. ఇట్లు కొండజాతులకు ఆటపట్టయిన మన్యపుప్రదేశము లెల్ల నొక్కరాష్ట్రము క్రిందఁ జేర్చి ఇదివఱకే బిస్తరు మున్నగు మధ్యపరగణాలలోఁ బ్రచారముగా నున్న హిందీభాషను ఆటవికులగు కోదులకు సవరలకు నేర్పి వారి ప్రదేశము లాంధ్రోత్కళసీమలనుండి వేర్పఱచుటయే భావ్యము. ఈ యేర్పాటునకుఁ దమ రాష్ట్రము నెట్లైనను పెద్దదిగాఁ జేసికొను తలంపుతో నున్న యోఢ్రసోదరు లిష్టపడరను సంగతి నాకుఁ దెలియును. ఇట్టిపేరాసతో నోఢ్రు లుంటవలననే ఆ ఓఢ్రోత్కళసమస్య యు నానాఁటికి మఱింత క్లిష్ట మగుచున్నది. తగు హేతువులు చూపించునపుడు వారిలోని బుద్ధిమంతులు నామతమునకు సమ్మతింతురని విశ్వసించుచున్నాను. ఋషికుల్యా సువర్ణ రేఖా నదులకు నడిమిభూభాగము నిజ మగు నుత్కళదేశ మని పలుసారు లుగ్గడించియున్నాను. ఇందులకు పురాణ శ్లోకములును చరిత్రాంశములును నిదివఱకే చూపి రుజువుచేసి యున్నాను. గజపతిప్రభువుల వర్ధమాన కాలమున నోఢ్రులు దక్షిణపశ్చిమభాగములనాక్రమించి యధినివేశనములఁ గల్పించుకొన్నంత మాత్రమున నాప్రదేశము లెల్ల నోఢ్రరాష్ట్రముతోఁ జేర్పవలసిన దని కోరుట యుత్కళనాయకుల కుచితము కాదు. ఏలయన అస్సాముదేశములో అస్సామీలకంటెను ప్రస్తుతము బంగాళీలు విశేషించి యున్నారు. అయినప్పటికి నస్సాము ప్రత్యేకరాష్ట్రముగా నున్నది. దానిని విభజింప నింతవఱ కెట్టిప్రయత్నములు జరిగి యుండలేదు. రాష్ట్రములు విభజించుపట్ల భాషలతోపాటు నైసర్గికపు హద్దు లగు కొండలు నదులను గూడఁ గొంతవఱకు గమనింపవలసి యున్నది. విశాఖపట్టణము జిల్లాలోని జయపురసంస్థానమును, గంజాం జిల్లాలోని బల్లిగుడా డివిజనును ఏజన్సీప్రదేశము లై యున్నవి. అవి దక్కను

పీఠభూమితో సంబంధించి యున్నంతగ, తూర్పు పల్లపు మాగాణములతో సంబంధించినట్లు కన్పట్టదు. అక్కడి ప్రజలకు దక్కను ప్రజలకు రాకపోకల కిమ్మగుమార్గము లుంటయే కాక వా రేకజాతీయులుగా నున్నారు. ఈ కారణములఁ బట్టియే మహాకాంతార ప్రదేశము మధ్య పరగణాలతోఁ జేర్చుట సమంజస మని చెప్పవలసివచ్చినది. ఆప్రాంతములలో సధినివేశనములను కల్పించుకొని యున్న, ఒడ్డివారిని, కోదులను, సవరలను, ఎట్లు మోస పుచ్చి అణఁగఁద్రొక్కుచున్నారో, ఈక్రింది ఇంగ్లీషు చదివిన, బోధపడఁగలదు.

It had, however, one beneficial effect for the Khonds, which was to draw the attention of Government to the necessity that existed for stationing European officers in the heart of Hill-tracts, and thus, securing the rude inhabitants from the oppression of their alien naighbours, the Oria paiks, and the Sundis or Liquor-sellers who live in their midst.

ఇట్టి విషయములను కనిపెట్టి సర్కారువారు ఉదారులై మాళువాప్రాంతభూములను కోదులనుండి, తదితరులు క్రయమునకు దీసికొనరా దని యొకచట్ట మేర్పాటు చేసినారు. ఇంతటితో వారి యిబ్బందులు తీరునవికావు. వారి ప్రదేశములను ప్రత్యేకించి, వారికి హిందీభాష నేర్పి సక్రమమైన ప్రభుత్వపద్ధతుల నచ్చోట పాదుకొల్పిన గాని, వారు అభివృద్ధికి రాఁజాలరు. ఓఢ్రభాషకు మాఱు ఆ కిరాతులకు హిందీ భాష ఏల నేర్పవలె నని యడుగుదు రేమో ! హిందీ భాష మాట్లాడువారే, 30 కోట్ల జనసంఖ్య గల భరత ఖండములో 10 కోట్లజను లున్నారు. ఆభాష ఇంగ్లీషు కంటె హిందూదేశములోనే గాక ఆసియాఖండములో పలుచోట్ల పలువురచే వ్యవహరింపబడుచున్నది. ఇప్పటి ఇంగ్లీషుభాష రాజకీయభాషగా చెల్లుచున్నను, కొలఁది కాలములో తప్పక హిందీభాష తత్సమానస్థాన మాక్రమింపఁగలదు. ఇందుకై తగినన్ని ప్రయత్నములు జరుగుచున్న వని తెలియఁజేయుట కెంతయు సంతసించుచున్నాను. లిపిసంస్కారములు గల్గిన ఆంధ్ర ద్రవిడాది భాషలవారే హిందీభాష నేర్చుకొనవలసిన యవసరము గలుగుచున్నపుడు, ఆటవికభాషలనే మాటాడువారు, ఒక కోటిజనము మాటలాడు ఓఢ్రభాషను నేర్చుకొనుట లాభమో, 10 కోట్లజనము మాట్లాడు హిందీ భాషను నేర్చుకొనుట యుక్తమో, ప్రాజ్ఞులునిర్ణయింతురు గాక. దక్కనులోఁ జేరిన ఆటవికులకు ఓఢ్రము నేర్చుకంటె దక్కను ద్రవిడభాషలలో నధికవ్యాప్తి గాంచిన తెలుఁగుభాషనే వారికి నేర్పుట యుక్త మని కొందఱు తమ అభిప్రాయమును వెల్లడిపఱచి యున్నారు. దీని కనుగుణముగా వారి భాషలకు నొడ్డెలిపిని ముడిఁబెట్టుటకంటె తెలుఁగులిపిని జతపఱచుట యుక్త మని ఇట్లు స్పష్టపరుపబడినది.

Both the Khonda and Savara languges are unwritten and have no character, Captan Trye, who was a very good linguist took great interest in the Khonds and wrote a grammar and dialogues adopting for them the Uriya character, but this seems to have been a mistake. The language Turanian or Nomadic and the Telugu character would have been more suitable. [Ganjam Manual]

ఇట్లుండ, సర్కారువారు ఇటీవల ఏ హేతువుననో గాని ఓఢ్రజనాశయముల కనుగుణముగ, కోదులకు సవరలకు ఓఢ్ర పాఠశాలల నేర్పఱచి ఓఢ్రము నేర్ప మొదలుపెట్టినారు. సవరభాషకు తెలుఁగు లిపిఁ గల్పించిన రావుసాహెబ్ గిడుగు రామమూర్తి పంతులు మున్నగు వారు పైయేర్పాటునకు నెట్లు సహించి యూరకుండిరో, తెలియ కున్నది. భోగరాజు పట్టాభిసీతారామయ్య గారు బ్యారిష్టరు మొదలగు (మధ్యపరగణాలలోని)దక్కను హిందీ పరగణాలను బీహారుతోఁ జేర్పవలసిన దని తమ భాషాప్రయుక్తరాష్ట్రవిభజనవ్యాసమున నిరూపించిరి. ఇదియు సంతసమంజసముగా నున్నట్లు కన్పట్టదు. దీనివలన బీహారు రాష్ట్రపు వైశాల్యము హెచ్చుపెరిగినదై పాలనసౌకర్యమున కిమ్ముగా నుండదు. కాఁబట్టి తొలుత నిరూపింపఁ బడినచొప్పున దక్కను

ఒకకాలమున (15-వ శతాబ్ద్యారంభమున) రాజమహేంద్రపురిపు రెడ్డిప్రభువులు 'చీకటియున్ కళింగమును చిక్కసముద్రము సింహాశైలమున్' అను శ్రీనాథకవివర్ణ్యుని పద్యము ప్రకారము చిలకసముద్రముదనుక జయించి పాలించినట్లు కనంబడుచున్నది. తరువాత కృష్ణదేవరాయలు (కటకపురిం గాల్చి గజపతిగర్వ మడంచె) కటకమువఱకు దండయాత్రలు సాగించినాడు గదా! ఈమాటల నటుండనిండు. నిన్నటిమొన్నటివారగు కళింగ విజయనగరరాజులు 18-వ శతాబ్దిమధ్యమున బంగరు మొదలుకొని కటకమువఱకుంగల ప్రదేశముల జయించి కొంతకాలము పరిపాలించినట్లును, అప్పటిలో నారాజులు ఆంగ్లేయులతోం జేసికొన్న సంధిపత్రములలోం గూడ, తా మీ పూర్వదేశమునకు ప్రభువుల మనియు, గంజాము విశాఖపట్టణము, మున్నగు కొన్ని రేవుపట్టణములు ఆంగ్లేయులకు వారు విడిచిపెట్టుటకు నొడంబడికను చేసికొన్నట్లును, నావ్యాసములపై నభిప్రాయము దయచేసిన ఆనరబుల్ భూపతిరాజు వేంకటపతిరాజుగారు వ్యక్తకరించిరి. ఈ కారణములు చూపి ఎవ్వరేని యాంధ్రదేశముతో మహానదివఱకుం గల ప్రదేశముం గల్పివేయవలసిన దని వాదించిన, నోఢ్రనాయకు లేమందురో తెలిసికొన వలయును. కర్ణాటాంధ్ర రాజుల పాలనమున ద్రవిడదేశ మెల్ల తెలుంగునాయకుల యధీన మైనది. ఇప్పటికిని ద్రవిడదేశములో భూస్వాములు పెక్కండ్రు తెలుంగువారుగా నున్నారు. ఇట్లని చెప్పి యచ్చటి జమీందారు లాంధ్రదేశముతోం దమ సంస్థానములను చేర్పవలసిన దని వాదించిన నెవ్వరు హర్షింతురు? కావున లేనిపోని వాదములు పెంచుకొనక గంజాం మండలమునం గల ఆంధ్రోత్కళనాయకులు తాము భారతీయుల మనుటను జ్ఞప్తి నుంచుకొని త్వరలో నొక సమాధానమునకు వచ్చుట సమంజసము.

ఎజన్సీ ప్రదేశముల విభజనము: మహానదీగోదావరి నదులకు నడుమ నున్న తూర్పుదేశము కళింగదేశ మనియు, దానికిం బడమట నున్న మహాకాంతార ప్రదేశమును గొండలు కళింగదేశ మనియు వ్యవహరింతురు. ప్రస్తుత మీదేశము కొంతభాగము మధ్యపరగణాలలోను, కొంత ఒడిస్సాలోను మఱికొంత చెన్నరాష్ట్రమునందలి గంజాంవిశాఖపట్నము జిల్లాలలోను, విడంబడియున్నది. ఈ మహాకాంతార ప్రదేశమునందు ఉత్తరభాగమున విశేషించి కోదులును దక్షిణమున విశేషించి సవరలును వసించుచున్నారు. ఇట్లు కొండజాతులకు ఆటపట్టయిన మన్యప్రదేశము నెల్ల నొక్కరాష్ట్రము క్రిందం జేర్చి ఇదివఱకే బస్తరు మున్నగు మధ్యపరగణాలలోం బ్రచారముగా నున్న హిందీభాషను ఆటవికు లగు కోదులకు సవరలకు నేర్పి వారి ప్రదేశము లాంధ్రోత్కళసీమలనుండి వేర్పఱచుటయే భావ్యము. ఈ యేర్పాటునకుం దమరాష్ట్రము నెల్లైనను పెద్దదిగాం జేసికొను తలంపుతో నున్న యోఢ్రసోదరు లిష్టపడరను సంగతి నాకుం దెలియును. ఇట్టిపేరాసతో నోఢ్రు లుంటవలననే ఆంధ్రోత్కళసమస్యయు నానాటికి మఱింత క్లిష్ట మగుచున్నది. తగు హేతువులు చూపించునపుడు వారిలోని బుద్ధిమంతులు నామతమునకు సమ్మతింతురని విశ్వసించుచున్నాను. ఋషికుల్యా సువర్ణరేఖానదులకు నడిమిభూభాగము నిజ మగు నుత్కళదేశ మని పలుసారు లుగ్గడించియున్నాను. ఇందులకు పురాణశ్లోకములును చరిత్రాంశములును నిదివఱకే చూపి ఋజువుచేసి యున్నాను. గజపతిప్రభువుల వర్ధమానకాలమున నోఢ్రులు దక్షిణపశ్చిమభాగములనాక్రమించి యధినివేశనములం గల్పించుకొన్నంత మాత్రమున నాప్రదేశము నెల్ల నోఢ్రరాష్ట్రముతోం జేర్పవలసిన దని కోరుట యుత్కళనాయకుల కుచితము కాదు. ఏలయన అస్సాముదేశములో అస్సామీలకంటెను ప్రస్తుతము బంగాళీలు విశేషించి యున్నారు. అయినప్పటికి నస్సాము ప్రత్యేకరాష్ట్రముగా నున్నది. దానిని విభజింప నింతవఱ కెట్టిప్రయత్నములు జరిగి యుండలేదు. రాష్ట్రములు విభజించుపట్ల భాషలతోపాటు నైసర్గికపు హద్దు లగు కొండలు నదులను గూడం గొంతవఱకు గమనింపవలసి యున్నది. విశాఖపట్టణము జిల్లాలోని జయపుర సంస్థానమును, గంజాం జిల్లాలోని బల్లిగుడా డివిజనును ఏజన్సీ ప్రదేశము లై యున్నవి. అవి దక్కను

పీఠభూమితో సంబంధించి యున్నంతగ, తూర్పు పల్లపు మాగాణములతో సంబంధించినట్లు కన్పట్టవు. అక్కడి ప్రజలకు దక్కను ప్రజలకు రాకపోకల కిమ్ముగుమార్గము లుంటయే కాక వా రేకజాతీయులుగా నున్నారు. ఈ కారణములఁ బట్టియే మహాకాంతార ప్రదేశము మధ్య పరగణాలతోఁ జేర్చుట సమంజస మని చెప్పవలసివచ్చినది. ఆప్రాంతములలో నధినివేశనములను కల్పించుకొని యున్న, ఒడ్డివారిని, కోదులను, సవరలను, ఎట్లు మోస పుచ్చి అణఁగఁద్రొక్కుచున్నారో, ఈక్రింది ఇంగ్లీషు చదివిన, బోధపడఁగలదు.

It had, however, one beneficial effect for the Khonds, which was to draw the attentioa of Government to the necessity that existed for stationing European officers in the heart of Hill-tracts, and thus, securing the rude inhabitants from the oppression of their alien naighbours, the Oria paiks, and the Sundis or Liquor-sellers who live in their midst.

ఇట్టి విషయములను కనిపెట్టి సర్కారువారు ఉదారులై మాళువాప్రాంతభూములను కోదులనుండి, తదితరులు క్రయమునకు దీసికొనరా దని యొకచట్ట మేర్పాటు చేసినారు. ఇంతటితో వారి యిబ్బందులు తీరునవికావు. వారి ప్రదేశములను ప్రత్యేకించి, వారికి హిందీభాష నేర్పి సక్రమమైన ప్రభుత్వపద్ధతుల నచ్చోట పాదుకొల్పిన గాని, వారు అభివృద్ధికి రాఁజాలరు. ఓఢ్రభాషకు మాఱు ఆ కిరాతులకు హిందీ భాష ఏల నేర్పవలె నని యడుగుదు రేమో! హిందీ భాష మాట్లాడువారే, 30 కోట్ల జనసంఖ్య గల భరత ఖండములో 10 కోట్లజను లున్నారు. ఆభాష ఇంగ్లీషు కంటె హిందూదేశములోనే గాక ఆసియాఖండములో పలుచోట్ల పలువురచే వ్యవహరింపబడుచున్నది. ఇప్పటి ఇంగ్లీషుభాష రాజకీయభాషగా చెల్లుచున్నను, కొలఁది కాలములో తప్పక హిందీభాష తత్సమానస్థాన మాక్రమింపఁగలదు. ఇందులకై తగినన్ని ప్రయత్నములు జరుగుచున్న వని తెలియఁజేయుట కెంతయు సంతసించుచున్నాను. లిపిసంస్కారాదులు గల్గిన ఆంధ్ర ద్రవిడాది భాషలవారికే హిందీభాష నేర్చుకొనవలసిన యవసరము గలుగుచున్నపుడు, ఆటవికభాషలనే మాటాడువారు, ఒక కోటిజనము మాటలాడు ఓఢ్రభాషను నేర్చుకొనుట లాభమో, 10 కోట్లజనము మాట్లాడు హిందీ భాషను నేర్చుకొనుట యుక్తమో, ప్రాజ్ఞులునిర్ణయింతురు గాక. దక్కనులోఁ జేరిన ఆటవికులకు ఓఢ్రము నేర్పుకంటె దక్కను ద్రవిడభాషలో నధికవ్యాప్తి గాంచిన తెలుఁగుభాషనే వారికి నేర్పుట యుక్త మని కొందఱు తమ అభిప్రాయమును వెల్లడిపఱచి యున్నారు. దీని కనుగుణముగా వారి భాషలకు నొడ్డెలిపిని ముడిఁబెట్టుటకంటె తెలుఁగులిపిని జతపఱచుట యుక్త మని ఇట్లు స్పష్టపరుపబడినది.

Both the Khonda and Savara languges are unwritten and have no character, Captan Trye, who was a very good linguist took great inte:est in the Khonds and wrote a grammar and dialogues adopting for them the Uriya character, but this seems to have been a mistake. The language Turanian or Nomadic and the Telugu character would have been more suitable. [Ganjam Manual]

ఇట్లుండ, సర్కారువారు ఇటీవల ఏ హేతువునో గాని ఓఢ్రజనాశయముల కనుగుణముగ, కోదులకు సవరలకు ఓఢ్ర పాఠశాలల నేర్పఱచి ఓఢ్రము నేర్ప మొదలుపెట్టినారు. సవరభాషకు తెలుఁగు లిపిఁ గల్పించిన రావుసాహెబ్ గిడుగు రామమూర్తి పంతులు మున్నగు వారు పైయేర్పాటునకు నెట్లు సహించి యూరకుండిరో, తెలియకున్నది. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు బస్తరు మొదలగు (మధ్యపరగణాలలోని)దక్కను హిందీ పరగణాలను బీహారుతోఁ జేర్పవలసిన దని తమ భాషాప్రయుక్తరాష్ట్రవిభజనవ్యాసమున నిరూపించిరి. ఇదియు నంతసమంజసముగా నున్నట్లు కన్పట్టదు. దీనివలన బీహారు రాష్ట్రపు వైశాల్యము హెచ్చుపెరిగినదై పాలనసౌకర్యమున కిమ్ముగా నుండదు. కాఁబట్టి తొలుత నిరూపింపఁ బడినచొప్పున దక్కను

హిందీ పరగణాలతో, ఏజన్సీ భాగములు అగు మహా కాంతార ప్రదేశములను కలిపి మధ్యపరగణాల నొక్కింత మార్పుతో దక్కను హిందీరాష్ట్రముగా నేర్పరచుట ఎల్లవిధముల నొప్పిద మని నాయెన్నిక.

ప్రస్తుతము విశాఖపట్టణముజిల్లాలోని జయపుర సంస్థానమును, గంజాము మాళువా ప్రదేశములగు బల్లిగుడ డివిజను, బస్తరు కలహండిసంస్థానములతోఁబాటు దక్కను హిందీపరగణాలతో కలిపి యొక ప్రత్యేకరాష్ట్రముగా నేర్పఱచినఁ గాని, యాటవికు లగు కోదులు సవరలు మున్నగు వారు తగు నభివృద్ధికి రాఁజాల రని పాలకులు గమనింపవలసి యున్నది. ఈ నడుమ జమీందారీపద్ధులోఁ జేర్పబడిన జయపురసంస్థానమును దానికి లోగడనుండుహక్కుల నొసంగి బస్తరునకువలె స్వదేశ సంస్థానముక్రింద నింకనుండి పరిగణించుట భావ్య మని దొరతనమువారికి విన్నవించుచున్నాను.

గంజాంమండల విభజనము:—ఏజన్సీ ప్రదేశములు నాచెప్పినట్లు ప్రత్యేకింపఁబడె నేని, మిగిలినగంజాం జిల్లాను ఆంధ్రోత్కళదేశములనుండి విడఁదీసి సులువుగా పంచిపెట్టవచ్చును. ఋషికుల్యానదిని సరిహద్దుగాఁ జేసి విభజించుట యుక్త మని ఇదివఱకే నిర్ధారణ చేసి యుంటిని. అయినను దీనిని గూర్చిమఱియొకసారి నాయభిప్రాయమును విశదీకరించుచున్నందులకు నన్ను పాఠకులు మన్నింత్రుగాక.

1911-వ సంవత్సరము. జనాభా లెక్కలను జూచిన చో గంజాంమండలములో నించుమించుగా నొడ్డివారు తెలుఁగువారు సమానముగా నున్నట్లు కనఁబడుచున్నది. ఈజనాభా నిజస్థితి విషయమునఁ గొందఱ కంతగా విశ్వాసము లే కున్నను, ఋషికుల్యానదికి దక్షిణదిగ్భాగమునఁగలగంజాంజిల్లాలో, మొత్తముమీఁద ఓఢ్రులకంటె తెలుఁగువారే విశేషించి యున్నా రనుట నిజము. అల్ల ఋషికుల్యకు దక్షిణమున నున్న కొన్ని జమీందారీతాలూకాలలో అస్సాములోని బంగాళీలకువలె, ఒడ్డివారు విశేషించి యున్నారు. ఇందు ముఖ్యముగా ఋషికుల్యాతదుపనదీప్రాంతములలో (In the Rushikulya basin) నిమిడియున్న సురడా బొడగడ ధారాకోట సేరుగడ తాలూకా లెల్ల నోఢ్రమయములుగా నున్నవి. ఇప్పు డవి గుంసూరుడివిజనులోఁ జేర్పఁబడి యున్నవి. కాఁబట్టి ఋషికుల్య కుత్తర ప్రదేశము తోఁబాటు గుంసూరు డివిజను ఉత్కళదేశమునకు విడిచి పెట్టి, ఛత్రపురము తిరస్తానిపరగణా బరంపురం డివిజను శ్రీకాకులం డివిజను, ఆంధ్రదేశములోఁ జేర్పవలసిన దని సర్కారువారికి మనవిచేసికొనుచున్నాను. పైఁజెప్పిన రీతిగా, నెంత త్వరలో గంజాంజిల్లా విభజింపఁబడిన నంత మంచిది. దాన నాంధ్రోత్కళు లుభయులు పరస్పర వైషమ్యములను విడచి వర్ధిల్లుట కవకాశ మేర్పడును. ఇట్టి యేర్పాటునకు ఓఢ్రనాయకుల ప్రోత్సాహమునకు మందసా పర్లాకిమిడి రాజులు అడ్డు తగులకుందురుగాక.

తామరతైలము

తామర, తీట, గజ్జి, దురదలను తొలగించును

రాజా రాణి గుర్తు గల డబ్బి 1-కి అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ. 3-8-0

నెం. 8, తంబుశెట్టి వీథి, మద్రాసు. అమృతాంజనం డిపో, నెం. 109, ఫ్రేరరోడ్డు, ఫోర్టు, బొంబాయి

గోపాలుని రామకవి నన్నయభట్టువంశకవి కాఁడు

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి గారు

గడచిన వత్సరపు టాంధ్రపత్రికా సంవత్సరాది సంచికలో బారిస్టరు ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు "నన్నయభట్టువంశకవి - గోపాలుని రామకవి." అను నొక వ్యాసమును ప్రచురించిరి. గోపాలుని రామకవి యను నియోగి చిత్రాంగదాపరిణయ మను ప్రబంధమును వ్రాసి యందు నన్నపాచార్యునిఁ దన వంశస్థునిగా వర్ణించుకొనినట్లు కొన్ని పద్యములను తమవ్యాసములోఁ బ్రచురించి నన్నయభట్టారకుఁడును గోపాలునిరామకవియు నేక వంశస్థు లని తేల్చిరి. ఇది వ్రాయఁ బ్రారంభించినది మొదలు దీనిపై ననేకములగు మండనఖండనములు ప్రచురింపఁబడుచున్నవి. ఆంధ్రపత్రికవా రీయంశము నింకను బాగుగఁ జర్చింపవలసియున్న దని వ్రాసిరి కాఁబట్టియును, నే నిదివఱకు నన్నయభట్టారకచరిత్రమును వ్రాసియున్నాఁడను కావునను, లక్ష్మీనారాయణ పంతులవారు తమ వ్యాసములో నాపేరెత్తి నావాదమును త్రోసివేయఁ జూచిరి గనుకను, సత్యనిర్ధారణార్థమై నేనుగూడ నీవిషయమై చర్చ గావింపవలసినవాఁడ నైతిని. ఈసందర్భములో బహువిషయములు విపులముగాఁ జర్చింపవలసియున్నది. అయినను సంవత్సరాదిసంచికలోఁ బెద్దవ్యాసములఁ బ్రకటించుటకు వలనుకాదు. కాన నిందుఁ బ్రధానాంశముల సంగ్రహముగాఁ జర్చించి విడుచుచున్నాను.

గోపాలునిరామకవిగ్రంథకాలము

పూర్వుఁడగు నన్నయభట్టోపాధ్యాయసార్వభౌముని సంబంధముఁ దెలుపుకొను రామకవి నన్నపార్యునితరువాత నెంతపూర్వుఁడయిన నంత ప్రమాణ మగును. కాన ముందుగాఁ జర్చింపవలసిన దతని కాలము. కాననే లక్ష్మీనారాయణగారు ప్రప్రథమముననే రామకవి కాలనిర్ణయమును గావింప నుద్యమించిరి. "మహాపరివర్తన" మను వ్యాసములో నాంధ్రపత్రికాసంపాదకులు "గ్రంథకర్త కేవలము గౌరవముకొఱకు నన్నయభట్టారకునివంశము ననుసంధానముఁ జేసికొనెనో నన్నయభట్టారకునివంశజుఁడో పండితులు గ్రంథకాలమును బట్టి విమర్శించి నిర్ణయించుట సమంజసము." అని వ్రాసిరి. కానఁ గవి కాలనిర్ణయము మొదటిపని.

కవికాలము

కవికాలనిర్ణయమును చేయుటకుఁ దగిన యాధారము లేవియుఁ గాన్పించుట లేదని తేలినది. అందుచే లక్ష్మీనారాయణపంతులుగారు "కాలమును నిర్ణయించుటకు సరియైన యాధారములు కనఁబడవు. గ్రంథములోనివిషయములను బట్టి కవి మిక్కిలి ప్రాచీనుఁడు కానట్లు తోఁచుచున్నది." అని వ్రాసిరి. ఇంక గ్రంథమందలి విషయముంబట్టి దీని కెంత యవకాశమున్నదో కనుఁగొందము. రామకవి తన గ్రంథమున శ్రీనాథుని పోతనను స్తుతించె. గాన నితఁడు 15-వ శతాబ్దికిఁ దరువాతివాఁ డని వ్రాసిరి. అది బాగుగనే యున్నది. తరువాత నెప్పటివాఁడో తెలిసికొనుటకై భంగ్యంతర మవలంబించి కవితాధోరణినిబట్టి కాలనిర్ణయమును జేయ నిర్ణయించిరి. ఇతరాధారములు లేనపు డిదియును సరస మగు మార్గమే!

చ. అటఁ జని కాంచె పాండుసుతుఁ డభ్రనటీవరతానమానవి
స్ఫుటకలమజ్జగానభవభూరిభయార్తివిలీనగూఢపా
త్పటలఝుఘృత్కకేకికలధర్షణహేతుతరంగరంగదా
ర్భటపటునిర్ఝరీవిశదభవ్యవిశాలము శీతశైలమున్॥

అని రామకవి తన గ్రంథములో వ్రాసికొనె నఁట. ఇది పెద్దనార్యుని మనుచరిత్రములోని యీ క్రింది పద్యమును విశేషముగాఁ బోలియున్నది.

చ. "అటఁ జని కాంచె భూమిసురుఁ డంబరచుంబిశిరస్సరజ్ఝరీ
పటలముహుర్ముహుర్లుఠదభంగతరంగమృదంగనిస్స్వన
స్ఫుటనటనానురూపపరిఫుల్లకలాపకలాపిజాలముఙ్
గటకచరత్కరేణుకరకంపితసాలము శీతశైలమున్.

ఈకవులలో నొకరిని రెండవవా రనుకరించి యుందు రని యూహించి పంతులవారు:-"మనకవి పెద్దన ననుకరించినయెడల పెద్దనకు తరువాతివాఁడు. అనఁగా, 16-వ శతాబ్దిలోనివాఁడో తరువాతివాఁడో అయిన నెంచవలసియున్నది." అని వ్రాసిరి. దీనింబట్టి పెద్దనయే రామకవి ననుకరించెనేమో ? యను నూహ పంతులుగారి కున్నట్లు తేలుచున్నది! పెద్దన రామకవి ననుకరించె ననుట మహాసాహస మని నాతలంపు. పెద్దనకవిత్వ మెక్కడ! రామకవి కవిత్వ మెక్కడ! ప్రకటితములయిన పద్యములనుబట్టి చూడ రామకవి మంచిపాండిత్యము కలవాఁడుగాఁ గాని, స్వతంత్రముగా నించుకయు నూహించుశక్తి గలవాఁడుగాఁ గాని, ధారాశుద్ధికలవాఁడుగాఁ గాని, కాన్పింపఁడు. ఇట్టి కవిసామాన్యుని పెద్దన యనుకరించె ననుట యుచితము కాదు. పెద్దనపద్యమును గని రామకవి తనపద్యము నల్లుకొనె ననుట యుచితము. ఇంకను పెద్దన పెద్దసమాసములను తనపద్దెమునఁ బెట్టినను కొంచెము విఱుపులనే పెట్టినాఁడు. రామకవి యాతని మించి పద్యమునం దంతటను దీర్ఘాతిదీర్ఘ మగు సమాసమును పెట్టినాఁడు. "ఒకపద్దెములోనే యిన్ని విఱుపులా?" యనెడు పెద్దన, రామకవి పద్దెమును గని తనపద్దె మల్లుకొని యుండునెడలఁ బద్దెమునం దెచటను విఱుపు లేకుండఁజేసియొక్కటియే సమాసము కూర్చియుండును.

అదిగాక రామకవిపద్యములోఁ బెద్దనపద్యానుకరణమే కాక మఱి కొంత క్రొత్తవిశేషముకూడఁ జేర్పఁబడినది. అదియైనఁ గవి స్వతంత్రించి చెప్పినదికాదు. రామాభ్యుదయమునందలి "సింహనఖాంకుర" అనుపద్యములోని "పృథులషడ్జస్వరోద్గీతభిల్లపల్లవాధరాగీతికాకర్ణనాతిభీతిపరవశాత్మపక్షీరకోటరకుటీరలీనఫణి" అను భాగానుకరణము నిందుఁ గలదు. కావున, రామకవి పెద్దనపద్యమును రామభద్రుని పద్యమును జూచి తనపద్యమును వ్రాసికొనినట్లు కాన్పించుచున్నది. కాఁబట్టి రామభద్రునికిఁ గూడ రామకవి తరువాతివాఁడని తలంచుట ధర్మము. అనుకరణముచుబట్టి కాలనిర్ణయమునకుఁ బూనుకొనిన లక్ష్మీనారాయణపంతులుగారేకారణముననో యావిమర్శనమును నడుమ హఠాత్తుగాఁ ద్రుంచివైచి "కవికాలనిర్ణయము నింతటితో విరమింతము" అని వ్రాసివేసిరి. ఇట్లేల విరమింపవలె? అనుకరణములింకను గాన్పించుచున్నవే. అవి యేవి యనఁ బ్రచురితపద్యములలో రామకవి తనవంశమును వర్ణించుకొనినది ఇట్లున్నది:-

సీ. "సకలరాజస్థాన జనమనోరంజన
ప్రచురశేఖరులు గోపాల్నివారు
ప్రత్యక్షబాహాట పాంచాలనటసాధ్య
పాఠకచణులు గోపాల్నివారు
హితజనపాలనోచితవాక్యకృత్యకృపా
పారీణమతులు గోపాల్నివారు
ప్రకటయోగానుభవులు గోపాల్నివారు
అట్టి గోపాల్నివారిలో నలఘువిభవ
దిక్ప్రభుస్థానపాళి సందీప్తహేళి
రమ్యగుణహేళి సూరపరాజమౌళి."

ఈపద్యము కంకంటివారి యుత్తరరామాయణములోని యీ క్రిందిపద్యమును సర్వవిధములఁ బోలియున్నది.

సీ. "అఖిలరాజాధిరాజాస్థానజనహృద్య
విద్యావిహారు లార్వేలవారు
కల్పకబలికర్ణకలశార్ణవోదీర్ణ
వితరణోదారు లార్వేలవారు
సజ్జనస్తవనీయసతతనిర్వ్యాజహి
తపరోపకారు లార్వేలవారు
ఘనదుర్ఘట స్వామికార్యనిర్వాహప్ర
వీణతాధారు లార్వేలవారు
విమతగర్వాపహారు లార్వేలవారు
లట్టి యార్వేలవారిలో నలఘుకీర్తి
వెలయ శ్రీవత్సగోత్రాగవింశహేళి
మహితగుణశాలి వల్లభామాత్యమౌళి".

వీనిం గన నొకనిని మఱియొక రనుకరించినట్లె కాన్పించుచున్నది. పద్యము మొదలిడుట యెత్తుగీతము నెత్తుకొనుట, 'హేళి', 'మౌళి' యని పద్యమును బూర్తిచేయుట మున్నగునవి యొకవిధముగా నుండుటయే కాక మొదటిపాద మించుమించుగా రెండిట సమముగా నున్నది. దీనింబట్టి చూడ నఖిలాదులకు 'సకలా'దులు పెట్టి రామకవి యుత్తరరామాయణపద్యము ననుకరించినట్లు స్పష్టమగుచున్నది. ప్రౌఢతమమైన కవితావిశేషము గల యుత్తరరామాయణకర్త మిక్కిలి నిస్సారమై పేలవముగా నున్న రామకవికవిత్వము ననుకరించె ననుట తగదు. ఉత్తరరామాయణము 18-వ శతాబ్దినిబుట్టినది. కాన రామకవి యాశతాబ్దమునకుం దరువాతివాఁడుగాఁ గాన్పించుచున్నాఁడు. ఉత్తరరామాయణములోని పద్య మాఱువేలనియోగులను వర్ణించుచున్నది. కాన దానిని వీరేశలింగముగారు కవుల చరిత్రములోఁ బ్రచురించిరి. శ్రీరామమూర్తిగారు కవిజీవితములలోఁ బ్రకటించిరి. తఱచుగా నియోగులు దాని నుదాహరించుచున్నారు. ఇట్టి సుప్రసిద్ధపద్యరాజమును సర్వావిధంబులఁ బోలియున్న రామకవి పద్యము నుదాహరించి దానిం బట్టి యుత్తరరామాయణకర్తకుఁ దరువాతివాఁడైనఁ గావచ్చునని శ్రీలక్ష్మీనారాయణపంతులుగారేల వ్రాయలేదో?

మఱియును రామకవిగ్రంథమునందలి కవిస్తుతి ఫణిభట్టుకవిస్తుతి ననుకరించుచున్నది. చదువరుల యుపయోగార్థమై యాపద్యముల నిట నిచ్చుచున్నాను.

రామకవిపద్యము

సీ. రామాయణార్థపూర్ణవివేకి వాల్మీకి
విశ్రుతాశుకవిప్రవీణు బాణు
విమలసాలంకారవిఖ్యాతి భవభూతి
మానితశబ్దసమాజు భోజు
మూర్ఖవిత్సన్నుతమోరవి భారవి
కవితాచణోల్లాసు కాళిదాసు
సహజోపమానని స్తంద్రుఁ జోరకవీంద్రు
సుశ్రావ్యకవితామయూఖు మాఘు
నామనంబునఁ దలపోసి నన్నపార్య
సోమభాస్కరభీమాదిసుకవిజనులఁ
బ్రణుతిగావించి శ్రీనాథు రంగనాథు
పోతనార్యుల స్మరియించి పూజచేసి.

ఫణిభట్టుపద్యము

సీ. ప్రథమకవిత్వహేవాకిని వాల్మీకి
భారతాదికథావిభాసు వ్యాసుఁ
గావ్యత్రయీప్రవికాసుఁ గాళిదాసు
హారికథాదళితమహోఘు మాఘు
వివిధప్రబంధవాగ్విశ్రాణు బాణుని
సారార్థవిజ్ఞానధీరుఁ జోరు
నఖిలవిద్యామనోహరుని మయూరుని
సన్నుతకవివర్యు నన్నపార్యుఁ

Mr. P. Ayyanna Chettiy's Choultry, Ongole



పుత్తూరు అయ్యన్న సెట్టి గారి సత్రము, ఒంగోలు

The All-India Libraries' Conference, Madras

అఖిల భారత గ్రంథాలయ మహాసభ, మద్రాసు

The Municipal Councillors, Ongole



ఒంగోలు మ్యూనిసిపాలిటీ సభ్యులు

The Indian Jail Commission



హైందవ కారాగార విచారణసంఘము

దిక్క యజ్వాదిపూర్వప్రథితకవుల ను
తించి యేతత్కవీంద్రుల నెంచి భావి
కావ్యకరుల బహుక్రియాకలన నుంచి
పూని చేసెద నొకకృతి పుణ్యనియతి.

ఈఫణిభట్టుపద్యమును రామకవిపద్య మనుకరించుచున్నట్లు బాలునికైనను బోధపడకపోదు. మనవారు ఫణిభట్టు నాదికవులలోఁ దిక్కనకుఁ దరువాతివానినిగా నెంచుచున్నారు. అదియే నిజమగుచో రామకవి తప్పక ఫణిభట్టు ననుకరించె నని చెప్పక తప్పదుగదా? మఱియు నన్నయతిక్కనలనుమాత్రమే ఫణిభట్టు స్తుతించెను. రామకవి శ్రీనాథుఁ బోతనను గూడ స్తుతించె. అదియటుండ ఫణిభట్టెప్పటివాఁ డైనను నిప్పటివఱకును బయల్పడక ఈ ఇరువదవ శతాబ్దమునఁ బయల్పడినాఁడు. ఈశతాబ్దమునఁ బైకి వచ్చిన ఫణిభట్టుపద్యమును రామకవి యనుకరించెను. కాన నీతఁ డీ ఇరువదవ శతాబ్దములోనివాఁడే యగుచున్నాఁడు. ఫణిభట్టు కవిత్వము రసవంతమై పండితజనశ్లాఘాపాత్రముగా నున్నదని రసజ్ఞులు వ్రాయుచున్నారు.

[రామకవికవిత్వ మన్ననో యప్రౌఢ మని నుడువుచున్నారు. కాఁబట్టి ఫణిభట్టు రామకవి ననుకరించె ననుటకంటె రామకవి ఫణిభట్టు ననుకరించె ననుట లెస్స. 'హేవాకి'కి 'వివేకి' లోనగుపదములు పెట్టుకొని రామకవి ఫణిభట్టు ననుకరించె.]

ఈవిధముగా రామకవి పల్వురకవిత్వము ననుసరించినట్లు కాన్పించుచున్నది. ఈతని నే యితరకవు లనుకరించి రనరాదా యని యందురేని నీతని నాదికాలపుకవి యగు ఫణిభట్టును, మధ్యకాలములోని పెద్దనార్యుఁడును రామభద్రుఁడును, ఆధునికవులలోని యుత్తరరామాయణకర్త మున్నగువారును, అనుకరించిరేని నీతఁడు చాల సుప్రసిద్ధకవియై యీతనిగ్రంథము విశేషవ్యాప్తి నందినది యై యుండవలెను గదా? అట్లు లేదు. నేఁడు * మనవారు పైకిఁ దీయువఱకు నీకవిని గూర్చి గాని, గ్రంథమును గూర్చి కాని, ఎవ్వరును నెఱుంగరు. ఇంకను రామకవి యనుకరించిన రామభద్రుని పద్యపాదము (పృథులషడ్జస్వరేత్యాదిది) చాల వివాదముపాలై ప్రసిద్ధికి వచ్చినది. సంగీతమును విని ఫణులు ఫణములెత్తి యాడుట లోకమునఁ గాన్పించుచుండఁగా నిందు విరుద్ధముగా నవి తలలు వంచుకొనె నను వర్ణనము కాన్పించుచున్న దను పెద్దయాక్షేపణము దీనిపై వచ్చినది. రామభద్రునికల్పనమునకుఁ బూర్వమే రామకవిపద్యము షడ్జస్వరముతోఁ బాడెడు సంగీతమును విని ఫణులు భీతిచేఁ దలలు వంచుకొనుచున్న వనునది సుప్రసిద్ధముగా నుండుచోఁ బైయాక్షేపణము తరువాతఁ బుట్టిన రామాభ్యుదయముపై రాకుండునుగదా? ఇంత యేల? ఇప్పటివఱకును నీరామకవిని గాని ఈతని కవిత్వమును గాని యెవ్వరును నెఱుంగరు. తుదకు పేరులైన వినవచ్చినవి కావు. ఏలక్షణకారుఁడును వీరి పద్యముల నెత్తికొనలేదు. కవిత్వము బహునిస్సారమై యున్న దని యిదివఱకె వ్రాసియుంటిని గదా. ఆధునికకవులలోఁ గూచిమంచి తిమ్మకవ్యాదుల కవిత్వమునందున్న పటుత్వమైన నిందు లేదు. అపశబ్దప్రయోగములతో నిండియున్న దని తప్పతులు వారే చెప్పుచున్నారు. ఇది యీదినములలోని కవిత్వము గాని పూర్వకవిత్వము కాదు. లక్ష్మీనారాయణపంతులుగారు తాము భ్రమపడి లోకమును భ్రమలో ముంచిరి. అనుకరణము లనేకము లుండినను ఒక్క పెద్దన్న పద్యానుకరణమును మాత్రమే గ్రహించి పెద్దన్నయే రామకవి ననుకరించె నేమో యనునూహనుగూడఁ బుట్టింప యత్నించి వాదమును నశుమఁ ద్రుంచివైచిరి. అంతగాఁ బ్రాచీనుఁడు కాఁడని తోఁచుచున్న దని నిపుణముగా వ్రాసి కొంత ప్రాచీనతను గల్పింపఁజూచిరి. వీరివ్రాత లోకమును భ్రమలో ముంచుచున్న దను మాటకు అవటపల్లి నారాయణరావు గారి వ్రాతయే నిదర్శనము. లక్ష్మీనారాయణపంతులు గారి వ్యాసము సంవత్సరాదిసంచికలోఁ బ్రచురింపఁబడుటకై యాంధ్రపత్త్రికాకార్యస్థానమునకు రాఁగాఁ దత్పత్త్రికోపసంపాదకులగు నారాయణరావుగారు ఆవ్యాసముం గని యది ప్రకటిత మగుటకు ముందె దానిపై వ్యాఖ్యానవ్యాసముల వ్రాసి యాంధ్రపత్త్రికలోఁ బ్రచురింప మొదలిడిరి! వా రిట్లు వ్రాసిరి:—

"ఈ రామకవి 15-వ శతాబ్దమువాఁడో 16-వ శతాబ్దమువాఁడో యని" లక్ష్మీనారాయణగా రూహించుచున్నారు. లక్ష్మీనారాయణగా రట్లూహించిరా? అట్లూహించుట కవకాశ మున్నదా? యన రెండును గూడ సరిపడవు. పంతులు గారు "ఏ కాలమువాఁడో నిశ్చయముగఁ జెప్ప వీలు లేదు" అనియు "మన కవి పెద్దన ననుకరించినయెడల పెద్దనకుఁ దరువాతివాఁ డనగా 16 వ శతాబ్దిలోనివాఁడో తరువాతివాఁడో అయిన నెంచవలసి యున్నది" అనియు వ్రాసిరి. ఈ వ్రాఁతనుబట్టి చూడఁ గవి దేకాలమో చెప్ప నవకాశము కాన్పించుట లే దని లక్ష్మీనారాయణ గారు వ్రాసినట్లు తేలుచున్నది. గాని 15 వ శతాబ్దమువాఁడో 16 వ శతాబ్దమువాఁడో యని యూహించుచున్నటులు తేలుటలేదు. లక్ష్మీనారాయణగారి కట్లు చెప్పుట కవకాశమును లేదు. వీరు మొదట రామకవిచేసిన కవిస్తుతిని బట్టి కాలనిర్ణయముఁ జేయఁ బ్రయత్నించిరి. అది సరియగు ప్రయత్నము కాదు. గ్రంథకర్త యేకవులను స్తుతించెనో, ఆ కవులకుమాత్రమే తరువాతివాఁ డన వలనుపడదు. ఎన్నఁబడని కవులకుఁ బూర్వుఁ డనుటయు నుచితము కాదు. ఫణిభట్టునుగూర్చి వ్రాయుచు వీరేశలింగముగా రిట్లు లిఖించిరి.

కవి నన్నయతిక్కనలను మాత్రమే స్తుతించినందున మిక్కిలి ప్రాచీనుఁ డనియు తిక్కయజ్వాదిపూర్వప్రథితకవు లనుటచేతఁ దిక్కనాదులకుఁ దరువాతఁ గొంతకాలమున నుండె ననియుఁ జెప్పుదురు. కర్తృకాలమును నిర్ణయించుట కిట్టివే యాధారము లైన

* [మ॥రా॥శ్రీ, 1. వంగూరి సుబ్బారావుగారు, 2. ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగారు, 3. అవటపల్లి నారాయణరావుగారు.]

యెడలఁ దమ పుస్తకములలోఁ గవి స్తుతులను జేయనివా రందఱును నన్నయాదులకుఁ బూర్వు లని చెప్పవలసివచ్చును."

వీరేశలింగముగారు పైని వ్రాసినది యుచితముగనె యున్నది. రామకవి చేసిన కవిస్తుతినిబట్టి యాతఁడు శ్రీనాథ పోతనలకుఁ బూర్వుఁడు మాత్రము కాఁడని తేలినది. తరువాత నెప్పటివాఁడో తేలుట లేదు. ఇఁకఁ బెద్దనపద్యానుకరణవిషయముఁ జూతము. పెద్దన కవిత్వమును రామకవి యనుకరించె ననుట యుచితము. కాన పెద్దనకుఁ దరువాతివాఁడు. పంతులుగారు "పెద్దనకుఁ దరువాతివాఁడనగా 16 వ శతాబ్దిలోనివాఁడో తరువాతివాఁడో" యని కదా వ్రాసిరి. 'తరువాతివాఁడ'నసెంతవఱకు గ్రహింపవలసియుండును? 16 వ శతాబ్దము మొదలు నేటివఱకుఁ గల కాలమంతయు, దరువాతి కాలమే గదా? 16-వ శతాబ్దాది నన్న కవిని 16 వ శతాబ్దాంతము నందలివాఁడు గాని, 17 నందలివాఁడు గాని, 18 లోనివాఁడు గాని, 19 నుండువాఁడు గాని, ఇరువదవ శతాబ్దము వాఁడు గాని యనుకరింపవచ్చును గదా! ఇప్పటి కొప్పరపుకవులు పెద్దన ననుకరించి 'నీల మేఘముడాలు డీలుసేయఁగఁజాలు' నని పద్యము నల్లిరి. ఆకారణము చేత వారు 16 వ శతాబ్దమువా రగుదురా? కారు. అట్లే రామకవియునుఁ గావచ్చును. కాన, తరువాతివాఁడన నేటివాఁడైనను గావచ్చును. ఆహేతువుచేతనే పంతులుగారు 15, 16 శతాబ్దములమాట నెత్తి యప్పటివాఁడై యుండు నని వ్రాసియును, దానిని సిద్ధాంతీకరింపఁజాలక, తరువాతివాఁడో యనికూడ వ్రాసిరి. వస్తుతత్త్వముచేఁ బంతులుగారికి రామకవికాలము తెలిసినది కాదు. పూర్వుఁ డనుట కవకాశము చిక్కలేదు. కాన నారాయణరావుగారు వ్రాసినది యసత్యము. చదువరుల హృదయములందు రామకవినిగూర్చి కొంత పూర్వుఁడను భ్రాంతిని మూల వ్యాసము బయలువెడలుటకు ముందే నాటుటకై వీ రీవ్రాఁతను మూలవ్యాసమునకు ముందే వ్రాసిరి. అట్లు కాదందురేని మూలవ్యాసము ప్రకటిత మగుటకుఁ బూర్వమే తద్వ్యాఖ్యానముఁ బ్రకటింప నేమి తొందర కలిగినది? అట్లు చేయుట యుచిత మెట్లగును? ఇట్లు రామకవిని బూర్వునిఁ జేయుటకై ఒకించుక యసత్యప్రయత్నము జరిగిన దనక తప్పదు. గ్రంథ మిప్పటికిని బయల్పడుట లేదు. ఇదియును, గొంత సందేహమును కలిగించుచున్నది.

అది యటు లుండఁ బూర్వుఁ డనుట కాధారములు లేవు. గాని నవీనుఁ డనుట కవకాశములు చాల గన్పించుచున్నవి. (1) 18-వ శతాబ్దములోని కంకంటివారి యుత్తరరామాయణములోని సుప్రసిద్ధ పద్యముయొక్క యనుకరణము రామకవి కావ్యమునందు గాన్పించుచున్నది. మఱియుఁ బూర్వకవితలం దుండు జిగి యిందు లేదు (3) పూర్వుల కుండురీతి భాషాజ్ఞాన మీ కవి కున్నట్లు కాన్పించుట లేదు. (4) నిస్సార మగు ననుకరణము మెండుగా నున్నది. (5) ఇది యటు లుండ నీతఁడు చేసికొనిన వంశవర్ణనమును పట్టి చూచినను నీతఁడు చాల నవీనుఁడుగాఁ గన్పించుచున్నాఁడు. ఈతఁడు నన్నయను దనవంశకవిగా వర్ణించుకొనె ననునదియే నిజమగుచో నాతనిని మిక్కిలి పూర్వునిగ వర్ణించె ననక తప్పదు. మౌద్గల్యఋషిని చెప్పి, ఆగోత్రమున నన్నయ పుట్టె ననియు, నాతని తరువాతఁ గొన్ని పురుషాంతరములు గతించిపోయిన పిమ్మట, ఆవంశమునఁ దమమూల పురుషుఁ డగు గోపాలుఁడు పుట్టె ననియు, నటుతరువాత నెప్పుడో యోగానందుఁడు పుట్టె ననియును, నాతని నందనుఁడు తా ననియును చెప్పుకొనినట్లు కాన్పించుచున్నది. పెద్దపెద్ద గర్తము లనేకములు నడుమనడుమ గలవు. గోపాలుఁడు నన్నయకు మనుమఁడు గాని మునిమనుమఁడు గాని యారీతి దగ్గఱ బాంధవము గలవాఁడు గాని యగుచో, నాబంధుత్వమును రామకవి తెల్పియే యుండును. అట్లు తెల్పక ఆ నన్నపార్యవంశాంభోధిని గోపాలుఁడు పుట్టె ననుటచేత నుభయులకును నెడము విశేషముగాఁ గల దని తేలుచున్నది. మఱియును మఱల గోపాలునివంశములో ననేకులు జన్మించి గోపాలుని వారై కీర్తిఁ జెంది గతించిరి. వారిసంఖ్య లెక్కింపఁ దరము గాదు. ఇట్లనేకులు చనినతరువాత సూరపరాజు పుట్టె. సూరపరాజు తరువాత నెందఱు గతింతురో తెలియదు. పిమ్మట నావంశమున యోగానందుఁడు పుట్టె. ఆతనికొడుకు రామకవి. దీనినంతను బట్టి చూచిన విశేష మగు నెడము రామకవికిని నన్నయకును ఉన్నట్లు తేలుచున్నది. అది నాలుగైదువందలతోఁ బోవునదిగా లేదు. గోపాలుని వా రగుటకుఁ బూర్వ మింటిపే రేమో చెప్పలేకపోయినాఁడు. నడుమనడుమ నెంద ఱెందఱు పురుషులు కలరో యెఱుంగఁడు. కాన నీతఁడు పెద్దనాదులకంటెఁ బూర్వుఁ డనుట భావ్యముగాఁ గాన్పించుట లేదు. సూరపరాజునకును యోగానందునకునుఁ గల సంబంధము తేటపడుట లేదు. అన్వయక్రమవర్ణనము సమన్వయశూన్యముగ నున్నది. లోకములో నున్న వాడుకలకంటె నన్నయను గూర్చి ఇతఁడు చెప్పఁగలిగినది లేదు. (6) ఆంధ్రశబ్దచింతామణి నొనరించె నని చెప్పలేదా యందు రేని నది యిప్పటివాఁడైనను జెప్పవచ్చును. ఇంక నొక విశేషము. ఆంధ్రశబ్దచింతామణి నన్నయ విరచించినది కా దనువాదము ప్రబలముగాఁ గలదు. కొంద ఱతఁడు చేసినదే యనుచున్నారు. ఎవ రెట్లు వాదించినను, అయ్యది 17-వ శతాబ్దమునందలి ఎలకూచి బాలసరస్వతివఱకును నెవ్వరికిని దెలియదనియును, ఆతఁడే దైవ చోదితంబై ప్రాప్తం బైన యా వ్యాకరణమును లోకమునఁ బ్రకటించె ననియు, నంద ఱంగీకరించుచున్నారు. కాన నాంధ్రశబ్దచింతామణిం గూర్చి ప్రశంసించిన రామకవి బాలసరస్వతికిఁ దరువాతిఁ డనుట ధర్మము.

ఈరీతిగా నిన్న మొన్నటివాఁ డగు రామకవి నన్నపార్యుని తనవంశమువానినిగ నెన్నుకొనినమాత్రమున దానిని బ్రమాణముగా నెంచుకొన నవసర ముండదు. నన్నపార్యుని పూర్వోత్తరము లెఱింగియుండి కవి ఇట్లు వ్రాసికొని యుండలేదు. నన్నయ తాత తండ్రులఁ గాని, పుత్రపౌత్త్రాదులఁ గాని తెలుపలేదు. తమగోత్రకర్త యగు మౌద్గల్యునికడనుండి నన్నయకడకుఁ దుమికి యక్కడనుండి తమ గోపాలునివారికి మూలపురుషుఁ డగు గోపాలునికడ కొక దాఁటు దాఁటినాఁడు.

నన్నయగోత్రము, రామకవిగోత్రము నొక్కటియా?

రామకవి తాను నన్నయవంశస్థుఁడ నని తలంచుటకుఁ గారణ మేమన, తనది మౌద్గల్యగోత్ర మగుటచే నన్నయ భారతపీఠికలో ముద్గలగోత్రజాతుఁడ నని వ్రాసికొనినదానిం గని భ్రమపడి తమ యుభయులదియు నొక్కటియే గోత్ర మనుకొని నన్నయను తనవంశస్థునిగా వ్రాసికొనినాఁడు. అవకాశము లభించిన గొప్పవారలఁ దమవంశస్థులనుగాఁ జెప్పుకొన లోకులు పాటుపడుచుండుట క్రొత్తది కాదు. కాని ముద్గలగోత్రము వేఱు, మౌద్గల్యగోత్రము వేఱునై యున్నవి. ముద్గలాపత్యమే మౌద్గల్యుఁ డయి యుండినను నీయుభు లిద్దరును గూడ గోత్రకర్తలే యై యున్నారు. ఈవిషయమై శబ్దకల్పద్రుమముఁ జూచిన సంశయము విడిపోవును. అం దిట్లున్నది—

"ముద్గలః = గోత్రకారకమునివిశేషః" "మౌద్గల్యః = ముద్గలమునిపుత్రః సచ గోత్రకారః"

దీనింబట్టి చూడ ముద్గలగోత్రము వేఱు మౌద్గల్యగోత్రము వేఱు నని తేలుచున్నది. ధర్మప్రవృత్తి లోనగు ధర్మశాస్త్రములందుఁ గూడ ముద్గలగోత్రములు వేఱుగఁ జెప్పఁబడియున్నవి. ఇట్లే వసిష్ఠగోత్రము వేఱుగను, వాసిష్ఠగోత్రము వేఱుగను, గాన్పించుచున్నది. నన్నపాచార్యుఁడు తాను ముద్గలగోత్రజాతుఁడ నని వ్రాసికొనియున్నాఁడు. రామకవియన్ననో తనగోత్రకారకుఁడు మౌద్గల్యుఁ డని వ్రాసికొనియెను. చూడుఁడు.

"వ. మద్వంశక్రమం బభివర్ణించెద."

"మ॥ వివిధామ్నాయపురాణశాస్త్రపటిమావిర్భూతుఁ డధ్యాత్మమా
ర్గవిశేషప్రతిపాదమానసుఁడు సాంఖ్యస్థైర్యనిష్ఠానుయో
గవినోదానుభవప్రమోదుఁడు తపోగ్రజ్వాలి మౌద్గల్యమా
నివరేణ్యుండు ప్రకాశమందె ధరణిన్ విజ్ఞానపారీణుఁడై"

కిరాతార్జునీయమును తెనిఁగించిన గోపాలునిసింగయకవియుఁ దనది మౌద్గల్యగోత్ర మని వ్రాసె. ఇట్టి మౌద్గల్యగోత్రోద్భవుండు ముద్గలగోత్రజాతునివంశమువాఁ డెట్లు కాఁగలఁడు? ముద్గలగోత్ర మౌద్గల్యగోత్రములకుఁ గల భేదమును కవి తెలిసికొనకపోయినాఁడు. నన్నయోపాధ్యాయునిగోత్రము వేఱు. రామకవిగోత్రము వేఱు. ఇంటిపే రొకటి గా దనుట స్పష్టమే. నన్నయయింటిపేరు గోపాలునివారు కారు కదా. కాన నిద్దఱును నేకవంశస్థులు కారు.

గోపాలునివారు నన్నయవంశస్థుల మని చెప్పుకొనుచున్నారా?

"గోపాలునివారు ఇప్పటికిని నన్నయసంతతివార మని చెప్పుకొందురు." అని పంతులువారు వ్రాసిరి. ఇప్పుడు చెప్పుకొనఁ బ్రారంభించిరేమో కాని, ఇంతకుఁ బూర్వము చెప్పుకొనుట యున్నట్లు కాన్పింపదు. గోపాలునిసింగయకవి తనకిరాతార్జునీయములోఁ దాను నన్నయవంశమువాఁడ నని చెప్పుకొని యుండలేదు. ఈసింగయకవి చరిత్రమును వీరేశలింగముగారు తమకవులచరిత్రములో వ్రాసిరి. అందులకై గోపాలునివారిఁ గూర్చి యేరని యాపైఁ జరిత్ర వ్రాసిరి. వారు వ్రాయునప్పటి గోపాలునివారు నన్నయసంతతివార మని చెప్పుకొనుటయే యుండినచో వా రాసంగతి వ్రాసియే యుందురు. ఆంధ్రదేశపు పూర్వచరిత్రలోఁ జక్కనియభినివేశముగలవా రని పంతులవారిచే నూహింపఁబడిన చిలకా కృష్ణయ్యపంతులుగారును నన్నయభట్టు మహారాష్ట్రుఁ డనేవాదమును గా దనిరే కాని, వైదికుఁ డను వాదమును కొట్టివేసి, వారియింటిపేరు గోపాలునివా రని చెప్పియుండలేరు. సుప్రసిద్ధకవివరులగు తిరుపతివేంకటేశ్వరకవులు మనయాంధ్రదేశమును గాలవఱకుఁ జూచిరి. కొందఱు గోపాలునివారికిని దమకును జాల పరిచయము కల దనియు, వారితో ననేకపర్యాయములు కవులంగూర్చిన ప్రసంగములు వచ్చుచునే యుండె ననియు, వా రెప్పుడును నన్నయసంతతివార మని చెప్పుకొనలే దనియు, తిరుపతికవిగారు నాతోఁ జెప్పిరి. మఱియును ముప్పాళలో నొక గోపాలునివారియింట బసచేసి యాగ్రామమున నవధాన మొనర్చితి మనియు, ఆ గోపాలునివారితో బహువిద్యావిషయములంగూర్చి ముచ్చటించితి మనియు, వా రెన్నఁడును తాము నన్నయసంతతివార మని చెప్పుకొనలే దనియు, కవిరాజబిరుదాంకితు లగు వత్సవాయి వెంకటనీలాద్రిరాజుగారు నాతో ముచ్చటించిరి. మఱియును నన్నయ వైదికుఁ డను వాదము బహుకాలమునుండి వచ్చుచున్నది. ఆంధ్రదేశమునం దంతటను వ్యాపించిన కవులచరిత్రములోఁ జిరకాలముక్రిందటనే వీరేశలింగము గారు నన్నయ వైదికశాఖవాఁ డని వ్రాసిరి. అంతకుఁ బూర్వమందే కొవెల గోపరాజు తన విక్రమార్కచరిత్రములో నన్నయను తాను నియోగికవు లని యిచ్చినవారిలో నీయన వేఱుగా నిచ్చియున్నాఁడు. ఈతఁడు నన్నయను వైదికునిగా నిచ్చియున్నాఁ డని వంగూరి సుబ్బారావుగారు వ్రాసియుండిరి. కొమర్రాజు లక్ష్మణరావుగారు నన్నయను వైదికుఁ డనుటయే కాక, ఆ కవి వైదికుఁ డగుట వైదికశాఖ కొక గొప్పఖ్యాతి యని వ్రాసిరి. ఇట్లే పల్వురు చరిత్రాభిజ్ఞులు బహుకాలమునుండి వ్రాయుచున్నారు. గురజాడ శ్రీరామమూర్తి గారొక్కరుమాత్ర మిటీవల నన్నయ నియోగి యనువాదమును తెచ్చిరి. వారయినను గోపాలునివారు నన్నయవంశమువా రని వ్రాయలేదు. నేను నన్నయభట్టారకచరిత్రములో శ్రీరామమూర్తి గారివాదమును ఖండించి, అతఁడు వైదికుఁ డని వ్రాసియుంటిని. బహుకాలమునుండి యీరీతి వాదము జరుగుచుండినను, గోపాలునివారు గాని, వారిమిత్రబాంధవులు గాని, నేఁటివఱకును నన్నయ వైదికుఁడు కాఁ డనియుఁ దమవంశకవి యనియు వ్రాసియుండలేదు. కాన గోపాలునివా రిదివఱకు తాము నన్నయసంతతివార మని చెప్పుకొనుచున్నా రను వార్త నమ్ముటకు వలనుకాకున్నది. ఒకవేళఁ గొందఱు గోపాలునివా రెవరైన నిటీవల అట్లు చెప్పుకొందురుగాక! అంతమాత్రముచేతఁ బంతులవారి వాదమున కేమాత్రమును బలము కలుగదు. రామకవివలెనే వారు భ్రమపడి చెప్పుకొనియుండిరి. వైష్ణవమతస్థు లగు నెల్లుట్లవారు తాము స్మార్తుఁ డగు పోతనసంతతివార మనుచున్నా రనియు నది సత్యము కా దనియు వీరేశలింగముగారు

వ్రాసిరి. భారద్వాజగోత్రోద్భవుఁ డగు వెనుమళ్లసోమకవి కాశ్యపగోత్రోద్భవుఁ డగు పిల్లలమఱ్ఱిపినవీరనను తనవంశస్థునిగా వ్రాసికొనియె. అది భ్రమయని చరిత్రజ్ఞులు చెప్పుచున్నారు. ఇట్టిభ్రమ లనేకములు గలవు. వానిలో నిదియు నొకటి కావచ్చును.

నన్నయభట్టుశాఖయు గోపాలునివారిశాఖయు నొకటియా?

ఇంటిపే రొక్కటి కాకున్నను, గోత్ర మొక్కటి కాకున్నను శాఖయైన నొక్కటియా? యన నదియునుఁ గాదు. గోపాలునివారు నియోగులు. రామకవిగ్రంథములోని :—

శా. నానాయుక్తిబలప్రవీణతల విన్నాణంబుగా రాజసం
స్థానామాత్యవిదుల్ రచించి బుధసౌమ్యస్థాప్యసంపాదనా
హీనస్థాపన నేర్పరించి వికటించేవారి నుగ్గాడె యో
గానందుండు. నియోగినైపుణత లాహా చెప్ప నాశ్చర్యముల్.

అనుచానింబట్టి రామకవి నియోగి యని తేలుచున్నది. నన్నయభట్టారకుఁ డన్ననో వైదికబ్రాహ్మణుఁడు. రాజనరేంద్రునిపురోహితుఁడు. భారతపీఠికలో "తనకులబ్రాహ్మణు" నని కల దని లక్ష్మీనారాయణపంతులువారే యంగీకరించిరి. కులబ్రాహ్మణుఁ డనఁ బురోహితుఁ డని యర్థము. కొందఱు శబ్దరత్నాకరాదులలో నీయర్థములే దనిరి. వానియం దీపదమే లేదు. కాని, ఆపై నిఘంటువు శబ్దకల్పద్రుమము మున్నగు సద్గ్రంథములం దీయర్థము కలదు. స్వామికృతామరటీక మున్నగువానియందును కల దని వానిమూలముగాఁ దెలియవచ్చుచున్నది. ఈరీతిగా నిఘంటువులు మున్నగువానియందుఁ గులబ్రాహ్మణుఁ డనఁ బురోహితుఁ డనునర్థము కలదు. కావుననే వీరేశలింగముగారు నన్నయ్య నియోగి యనువాదమును ఖండించివైచి వైదికుఁ డని యీక్రిందిరీతిగా వ్రాసియుండిరి.

"ఇతఁడు ముద్గలగోత్రజాతుఁ డగు వైదికబ్రాహ్మణుఁడు ......నన్నయభట్టు తాను రాజుయొక్కకులబ్రాహ్మణుఁ డయినట్టు "తనకులబ్రాహ్మణు ననురక్తు నవిరళజపహోమతత్పరు...... నన్నపార్యుఁ జూచి పరమధర్మవిదుఁడు వరచళుక్యాన్వయాభరణుఁ డిట్టు లనియెఁ గరుణతోడ" నని యాదిపర్వములోఁ జెప్పుకొనియుండుటచేత నన్నయ వైదికశిఖామణి యనియే నిశ్చయింపవలసియున్నది. కులబ్రాహ్మణులై వంశపరంపరగా రాజపురోహితత్వము నిర్వర్తించుచుండుట వైదికులలోనే కాని నియోగులలో లేదు."

ఇట్లు వ్రాసిన వీరేశలింగంపంతులుగారు స్వశాఖాభిమానము లేనివారు కారు. అది యతిమాత్రముగాఁ గలవారని వంగూరి సుబ్బారావుగారుకూడ ఎత్తిపొడిచిరి. ఇట్లు స్వశాఖాభిమాని యగు చరిత్రకారుఁడు ప్రక్కనుండి వంగూరి సుబ్బారావుగారు గోపాలునిరామకవి దగు నపూర్వగ్రంథముఁ గూర్చి చెప్పుచుండినను దానిం ద్రోసి రాజన్ని, నన్నయ వైదికుఁ డని సిద్ధాంతీకరించిరి. ఏల? సత్య మది గావునను నంతకు మించి వ్రాయ నవకాశము చిక్కలేదు గావునను.

ఒకరు, తను కులబ్రాహ్మణు ననుపారముఁ జూచితి వనియును "కాన తనున్ గులబ్రాహ్మణున్" అని యర్థము చెప్పుకొనవలయు ననియు వ్రాసిరి. కాని యది యన్వయశూన్యము. నన్నపార్యునిపద్యము 'నన్నపార్యుఁ జూచి చళుక్యాన్వయాభరణుఁ డిట్టులనియె, నని చెప్పుచున్నది. కాన తనున్ అని విడఁదీసినఁ దనున్, గులబ్రాహ్మణున్ నన్నపార్యున్ జూచి చళుక్యాన్వయాభరణుఁ డిట్టు లనియె, నని చెప్పవలెను. అప్పుడు 'తనున్' అనునది చళుక్యాన్వయాభరణునితో నన్వయించును గాని, కులబ్రాహ్మణునితో నన్వయింపక చళుక్యాన్వయాభరణుఁడు తనున్ నన్నపార్యున్ జూచి యిట్టు లనియె ననఁ దన్నుఁ దాను జూచుకొని నన్నపార్యునిఁ జూచి యీరీతిగాఁ బలికినాఁ డని యర్థమగును. కాన రామకవిపక్షమువారలకు దాన లాభ మేమియు లేదు. పురోహితుఁ డను రూఢ్యర్థము గల కులబ్రాహ్మణశబ్దముయొక్క యవయవార్థమును దీసి కులక్రమాగతుఁ డగు బ్రాహ్మణు డని యర్థము చెప్పఁబోవుటలో సారస్యము లేదు. కులక్రమాగతుఁ డని అర్థము చెప్పుటచేఁ బురోహితుఁ డను నర్థమునకు భంగము లేకపోఁగాఁ బైఁగా నాయర్థమే మంచి దను భావము కూడఁ దేలుచున్నది. కానఁ దనకులబ్రాహ్మణున్ నన్నపార్యున్ అనినప్పుడు తనపురోహితుఁడగు నన్నపార్యుని అని యర్థము చెప్పుకొనుట సర్వవిధముల నుచితముగను సహజముగను నున్నది.

వైదికనియోగిభేద మప్పటికిఁ గలదా ?

ఈభేద మప్పటికిఁ గలదా యని కొందఱు శంకించుచున్నారు. ఆంధ్రపత్రికవారును ఈ భేద మప్పటికిఁ గలదో లేదో నిర్ధారణము చేయవలసి యున్న దనిరి. విషయపరిశోధన మొనరించి యావఱకే కల దని వీరేశలింగముగా రిట్లు వ్రాసియున్నారు. "నన్నయభట్టారకుని కాలము నాఁటికే యాంధ్రస్మార్తబ్రాహ్మణులలో వైదికనియోగిభేద మేర్పడియుండినను" దీనింబట్టి యప్పటికే యీభేద మున్నట్లు తేలుచున్నది. మఱియును కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు విమలాదిత్యునిశాసనములలోనే నియోగు లుగ్గడింపఁబడుటఁ గనిపెట్టితి మనియు, నప్పటికే యీభేదము కల దనియు లిఖించిరి. ఇట్లు శాసనాధారము లుండఁగా మనము మఱియొకలాగున నెంచ నేల? అది గాక యీభేదము చాలకాలమునుండి కల దనుట కనేకనిదర్శనములు కలవు. వాని నన్నిటి నీచిన్నవ్యాసమునఁ జర్చింపఁ దావు చాలదు. ఈభేదము నన్నయనాఁటికే కలదు.

ఆచార్య భట్టాద్యుపపదములు.

మఱియును నన్నపాచార్యుఁ డను పదమే యాతఁడు వైదికుఁ డని తెలుపుచున్నది. ఆచార్యపదమును నామాంతమునఁ జేర్చుకొనుట వైదికులందుఁ గలదు. కాని నియోగులందు లేదు. శ్రీనాథుఁ డాచార్యపదమును వాడుకొనె నని లక్ష్మీనారాయణపంతులుగారు వ్రాసిరి కాని యది తప్పు. శ్రీనాథుఁ డెచ్చటను నామాంతమున నాచార్యపదమును వాడుకొని యుండలేదు. ఇంకను నన్నయభట్టనునదియే

యాతఁడు వైదికుఁడని తెలుపుచున్నది. భట్టబిరుదమును వైదికులు మాత్రమే వాడుకొనుచున్నారు గాని నియోగులు వాడుకొనుటలేదు. శ్రీనాథుఁ డొక్కఁడు యతికై భట్టశబ్దమును వాడుకొనినాఁడు. అంతమాత్రముచేత భట్టబిరుదము వైదికులకును నియోగులకును సమముగా వర్తించుననుట ధర్మము కాదు. కావుననే వీరేశలింగముగారు హుళక్కి భాస్కరునిగూర్చి వ్రాయుచు "మల్లికార్జునభట్టు భట్టునామమును కలవాఁడగుటను బట్టి వైదికబ్రాహ్మణుఁడని యూహింపఁదగియున్నది." అని వ్రాసిరి. నేఁటివఱకును కాశీభట్టవారు,రుద్రాభట్టవారు, పుల్లంభట్టవారు, వీరుభట్టవారు, పెద్దిభట్టవారు మున్నగురీతిగా భట్టపదకలితత్వము వైదికులందుమాత్రమే కాన్పించుచున్నది. భట్టపదకలితమైన గృహనామములు నియోగులందేల కాన్పించుటలేదు? నియోగులా బిరుదమును తొల్లి వాడుకొనుట లేదు. కావుననే యట్టియింటి పేరు కాన్పించుటలేదు. భట్టనామము గల యింటిపేళ్లు వైదికులందనేకములు కలవు. వందలకొలఁదనవచ్చును. గోపాలునియింటివారలు గోపాలునివారయినట్లే భట్టనామములయింటివారలు భట్లవారైరి. భట్టనాములెల్లరును శ్రోత్రియులని దీనివల్లనే తేలుచున్నది. ఇంటిపేరునందు భట్టశబ్ద ముండుటయేకాక ఇప్పటికిని పేరులందు వైదికులలో భట్టనామములు పల్వురకుఁగలవు. ఫణిభట్టు, మణిమంచిభట్టు, హరిభట్టు, వెల్లంకి తాతంభట్టు, రామావఝ్ఝల కొండుభట్టు మున్నగు నాంధ్రకవులందు శ్రోత్రియత్వమే కాన్పించుచున్నది. వారలు వైదికులుగానే యెన్నఁబడుచున్నారు. మనదేశమునందలి వారణాశిధర్మాభట్టు, లింగాభట్టు, గరిగిపాటియన్నంభట్టులోనగు సంస్కృతకవులు వైదికులు. వైదికులు వాడుకొను నుపపదములే నన్నయయందున్నవి. కాని నియోగులు వాడుకొను నుపపదములు లేవు. పురోహితత్వము కలదు. అది యటులుండ భట్టశబ్దమును వాడుకొనిన శ్రీనాథుఁడు రూఢిగా నియోగి యని తలంచుటకుఁ గతమేమి? అతఁడు తాను నియోగి నని వ్రాసికొనెనా? లేదు. అమాత్యపదకలితుండగుటనా? ఆపదముచే నొప్పువార లితరులు లేరా? కలరు. శ్రీనాథుఁడు నియోగియా? వైదికుఁడా? యను శంకనుకూడ శ్రీరామమూర్తిగారు చేసికొనిరి. రామకవివలె నియోగి యని యతఁడు వ్రాసికొనలేదు. ఇఁక నియోగియే యని యెట్లు రూఢిచేయఁగలము? అట్లు, కాదనియు శ్రీనాథుఁడు నియోగియే యనియుఁ తలంపవలె నందురా? అయినను నొకరిద్దఱు నియోగులు యతికొఱకో మఱెందులకో భట్టశబ్దమును సకృత్తుగా వాడుకొనునంతమాత్రమున నాబిరుద ముభయులకును సమముగాఁ జెల్లు ననవచ్చునా? కాఁడదు. అల్లమరాజువారు, ఆదిరాజువారు, మున్నగు వైదికులందు గృహనామాంతమున రాజపద మున్నను నయ్యది వైదికులందరు దనియు నా కారణమున నాచిరాజువారిని నియోగులనవలె ననియు వంగూరి సుబ్బారావుగారు శాసించిరి. ఆరీతినె యొకానొకచో నెచ్చటనైన నెప్పుడైన నెందులకైన నొకనియోగిచే భట్టశబ్దము వాడుకొనఁబడినను నంతమాత్రముచే నయ్యది యుభయులకును సమానముగాఁ జెల్లు ననరాదు. భట్టశబ్దకలితత్వముంబట్టి వైదికుఁ డనుటయే యుచితము. కాన నన్నయను వైదికుఁ డనియే చెప్పనొప్పును. 27 నియోగములలోఁ బురోహితత్వమును గలదు. గాన రాజనరేంద్రుని పురోహితుఁడగు నన్నయయును నియోగియే యని వంగూరి సుబ్బారావుగారు వ్రాసిరి. ఈ 27 నియోగములలోనివారు నియోగులేయగుచో, చాకలి మంగలి మున్నగువారున్నుకూడ నియోగులే యగుదురు. అది యనుచితము. ఈనియోగమునకును నియోగిశాఖాబ్రాహ్మణులందు రూఢమగు నియోగిపదమునకును సంబంధము లేదు. నన్నయ వైదికుఁ డను వాడుక చిరకాలమునుండి కలదు. ఆకటుపల్లి నారాయణరావు గారు తలఁచినట్లు వైదికులుమాత్రమే యట్లు తలఁచుట లేదు. నియోగులును నట్లే తలంచుచుండిరి. దానిని గొట్టివేయఁదగిన దేదియును నేఁడు కలుగలేదు.

కాన రాజనరేంద్రుని కులబ్రాహ్మణుఁడును, నాచార్యపదకలితుండును, ముద్గలగోత్రజాతుఁడును నగు నన్నయభట్టారకునకును, నియోగియు మౌద్గల్యగోత్రుండును, యోగానందామాత్యనందనుఁడును నగు గోపాలునిరామకవికిని శాఖాసంబంధముగాని, గోత్రసంబంధముగాని, గృహనామసంబంధముగాని యెంతమాత్రమును లేవు. పాపము! రామకవి గోత్రైక్య మున్నదనుకొని తనగ్రంథమున నన్నయను మౌద్గల్యగోత్రలలామునిగా వర్ణించుకొనినాఁడు. మౌద్గల్యగోత్రలలామత్వమును జెప్పి, ఆవంశమున గోపాలుఁడు పుట్టె ననుటచే నిచట వంశశబ్దమునకు గోత్ర మర్థము చెప్పుకొనవలె నని గొల్లపూడి వెంకటప్పయ్యశర్మగారు వ్రాసినది సరసముగనే యున్నది. కాని గోత్రైక్యముకూడ నిచ్చట లేదు. ఏవిధమునం జూచినను నన్నయభట్టు వంశమునకును రామకవివంశమునకును సంబంధము కాన్పించుటలేదు. నన్నయభట్టువంశకవి కాఁడు గోపాలునిరామకవి. రామకవిగ్రంథమపూర్వము. దీనింగూర్చి యనేకచమత్కారములు కలవు. అవన్నియు వేఱొకగ్రంథమునఁ జర్చింపఁబడును.

అమృతాంజనము సకలవ్యాధులకును సంజీవివంటిది

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 0-10-0 మాత్రమే

అమృతాంజనం డిపో, బొంబయి - మద్రాసు

పురాతనాంధ్రవార్తాపత్రికలు

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి గారు

నాగరకత నభివృద్ధి చేయు సాధనములలో వార్తాపత్రికలు మొదటివి. కాన వాని యుత్పత్తి వ్యాప్తి మున్నగు నంశములు తెలిసికొనుట దేశాభిమానుల మొదటిపని. కాని మన దేశమును ప్రప్రథమమున నలంకరించిన పురాతనాంధ్రవార్తాపత్రికలం గూర్చి యిటీవల మనవా రనేకులు చాల తప్పుటూహలపా లగుచున్నారు. కొందఱు మొదటి పత్రిక యాంధ్రభాషా సంజీవని యని తలంచుచున్నారు. మఱికొందఱు పురుషార్థప్రదాయినిఁ బ్రథమపత్రికగా భావించుచున్నారు. ఇఁకఁ గొందఱు వివేకవర్ధనియే తొలి పత్రిక యని యూహించుచున్నారు. మొత్తముమీఁద వివేకవర్ధని పత్రికాధిపతియే మార్గదర్శి యని యాంధ్రపత్రికా సంపాదకులు కూడ 1910 లోఁ దమ సంవత్సరాదిసంచికలో వ్రాసిరి. ఇట్టి వ్రాతలం గని పూర్వపు సంగతుల నన్నింటిని మఱచిపోయి వివేకవర్ధనీపత్రికాధిపతిగారును తాము సంస్కరణ మారంభించుటకుఁ బూర్వ మున్న యాంధ్రపత్రికలం గూర్చి తమ కడపటి విజ్ఞాపనములో నిట్లు వ్రాసికొనిరి:—

> "అప్పు డాంధ్రవార్తాపత్రిక లంతగా లేకయు ఉండిన నొకటి రెండును చదువువారు లేకయు దివానక్షత్రములవలె తేజరిల్లుచుండెను."

ఈ రీతిగా ననేకులు పలుసారులు పురాతనాంధ్రవార్తాపత్రికలం గూర్చి వ్రాయుచు వివేకవర్ధనిని మొదటికి లాగఁ బ్రయత్నించుచువచ్చిరి. తదభిమానము కలవా రెట్లు వ్రాసికొనినను వ్రాసికొనవచ్చును గాని యది సత్యము మాత్రము కాదు. సత్యరతుల యుపయోగార్థమై నేను పురాతనాంధ్రవార్తాపత్రికల చరిత్రము నిందు నాకుఁ దెలిసినంతవఱకు వ్రాయుచున్నాను. తెలిసియో తెలియకయో మనవారు కొందఱు వివేకవర్ధనిని మార్గదర్శక మగు పత్రికగాఁ బెట్టుకొనిరి. కావున దాని పూర్వపు పత్రికలను దాని సమకాలపు పత్రికలను నా యెఱింగినంతవఱకుఁ బ్రచురించుచున్నాను. ఇం దేవైనఁ బ్రమాదము లుండిన విజ్ఞులు సవరింతురు గాక!

మన దేశమున నాంధ్రవార్తాపత్రికల ప్రచారము వివేకవర్ధనీపత్రికాధిపతి జన్మించుట కొకింత పూర్వమునుండియుఁ గల దని తలంపవచ్చును. ముద్రాక్షరశాలలు లేకుండిన వార్తాపత్రికల ప్రచారమే యుండ నేరదు కదా. ముద్రాక్షరశాలలు ద్రవిడదేశమున ముందుగా స్థాపింపఁబడినట్లును తరువాత మన యాంధ్రదేశమున 1806 లోనే స్థాపింపఁబడినను 1830 వఱకును మంచి స్థితిలోనికి రానట్లును 1835 మొద లభివృద్ధి నందినట్లును దెలియవచ్చుచున్నది. మన దేశమునందలి మొదటి యచ్చుకూటములం ర్చియు మొదటి యాంధ్రవార్తాపత్రికలం ర్చియు సి. పి. బ్రౌనుదొర గారు తమ నిఘంటువులో నిట్లు వ్రాసిరి:

"Printing has been used among the Tarmsil of more than a century. Among the Telugus it commenced about the year 1806 but made little progress until 1830. About 1835 some of the Telugu and Sanskrit poems were printed at Madras At present many volumes continually issue from Telugu presses managed by Hindus alone. There are at least eight such presses at work besides those which are under the management of Englishmen. Native newspapers both Telugu and Tamil exist : but are ill supported unless they deal in vituperation regarding points of religion or caste."

1852 లో నచ్చుపడిన బ్రౌణ్యనిఘంటువులోఁ బై వాక్యములు కాన్పించుచున్నవి. కాన నా సంవత్స

రము నాఁటికే యాంధ్రదేశమున నాంధ్రులచే నడుపఁబడు నాంధ్రవార్తాపత్త్రికలు కల వని రూఢిపడుచున్నది. 1806 లోనే తెలుఁగున నచ్చుకూటములు స్థాపింపఁబడినను 1830 వఱకును నయ్యవి మంచి స్థితిలోనికి రాలేదనియు 1835 లో మంచి వ్యాప్తి కలిగె ననియు దొరవారు వ్రాసిరి. కావున 1830 నుండియో 1825 నుండియో మన యాంధ్రవార్తాపత్త్రికలు ప్రారంభ మై యుండును. వివేకవర్ధనీపత్త్రికాధిపతి 1848 లో జన్మించెనఁట. కాన నాతని జన్మమునకుఁ బూర్వమునుండియుఁ దెలుంగు వార్తాపత్త్రికలు కల వని నమ్ముట యుచితము కాకపోలేదు.

ఇఁక నా పత్త్రికల నామము లేమి యందురేని వానిని సరిగాఁ దెలిసికొనుటకు నొక్కచో నున్న నా వంటివాని కంతగా నవకాశము లేదుగాని చెన్నపురివంటి రాజధానియం దున్నవారి కది సులభసాధ్య మగును. అయినను, నా శక్తి కొలఁది వాని నామములఁ గూడఁ దెలిపెదను. పురుషార్థప్రదాయినియొక్క జన్మమును వివేకవర్ధని పుట్టుకయును శ్రీమదాంధ్రభాషాసంజీవనిలోఁ బ్రకటింపఁబడియె. కాన సంజీవని వాని రెండిటి కంటెను మొదటిది. సంజీవనికంటె ముందు పుట్టిన పత్త్రికలఁ గొన్నింటిని వివేకవర్ధనీపత్త్రికాధిపతియే యీ క్రింది సందర్భమునఁ బేర్కొనియుండె. సంజీవని మొదటి పత్త్రిక యని యొకప్పుడు శివశంకరపాండ్యాజీ గారు వ్రాసిరఁట. అందుల కీసు పూని యంతకుఁ బూర్వ మున్న పత్త్రికల పాతరను వివేకవర్ధనీపత్త్రికాధిపతి గారే త్రవ్విరి. వారి వాక్యముల నీ క్రింద నిచ్చుచున్నాను:—

"సంజీవని తలయెత్తుటకు ముం దెన్ని సంవత్సరముల క్రిందనో బళ్లారిలో "శ్రీయక్షిణి" యను పక్షపత్రిక తెలుఁగునఁ బ్రకటింపఁబడుచుండ లేదా? అద్దాని శైలి యెంత మనోహర మైనదిగా నుండునో పెక్కండ్రెఱింగియుందురు. ఏమీ! నా మాటకుం గినుక పూని పుట్టఁబోవు తమ పత్రికఁ జూచియే శ్రీయక్షిణీవిలేఖకులు తమ శైలి ని ట్లలవరించుకొని రందు రేమో! అననీ ఆ మాట నా కేటికి? మఱియుఁ బంతులవారి పత్రిక తలచూపక ముందే చెన్నపురిలోఁ బ్రకటింపఁబడుచు వచ్చిన తత్త్వబోధిని యను తెనుఁగు పత్రిక యెంత చక్కఁగా వ్రాయఁబడుచువచ్చినది! దానిలో రుచిరఫణితిని వ్రాయఁబడిన యుపన్యాసములఁ జూచి పంతులవారు తమ శైలి నెంత బాగుచేసికొనియుందురు? ఇదియుఁ బంతులవారి పత్రికను జూచి వ్రాసినదే! ఒక కాలమునం దాంధ్రదేశమున మిక్కిలిగా వ్యాపించిన వర్తమానతరంగిణియు, చెన్నపురిలోనే ప్రచురింపఁబడుచు వచ్చిన సుజనరంజనియు, రాజమహేంద్రవరమునఁ బ్రసిద్ధిపడుచు వచ్చిన గోదావరీవిద్యాప్రబోధినియు పాండ్యా గారి యభిప్రాయానుసారముగా సంజీవనికిం దరువాతఁ బుట్టినవే కాఁబోలు."

దీనిం బట్టి చూడ నీ క్రింది పత్త్రికలు సంజీవనికంటెను బురాతనము లని తెలియవచ్చుచున్నది:

పత్త్రికపేరు	ప్రచురింపఁబడుతావు
1. శ్రీయక్షిణి	బళ్లారి
2. తత్త్వబోధిని	చెన్నపురి
3 వర్తమానతరంగిణి	చెన్నపురి
4. సుజనరంజని	చెన్నపురి
5. గోదావరీవిద్యాప్రబోధిని	రాజమహేంద్రవరము

ఈ యైదు పత్త్రికలును చాల పురాతన మైనవి. వీనికంటెను బూర్వపత్త్రిక లేవ్వో తెలియవచ్చినది కాదు.

యక్షిణి శైలి "మనోహర" మైన దనియు తత్త్వబోధిని "రుచిరఫణితి" నున్న దనియు వివేకవర్ధనీపత్త్రికాధిపతి గారే పై వ్రాఁతలో నంగీకరించిరి.

వీనియందు లోకోపకారకము లగు విషయము లనేకములు చర్చింపఁబడుచువచ్చినవి. మొదటి పత్త్రికలు నీతిజాతిమతాచారములం గూర్చి ముచ్చటించినం గాని వ్యాప్తి లేకుండెడి దని బ్రౌనుదొరగారు వ్రాసిరి. క్రైస్తవపత్త్రికల వ్యాప్తి లేకపోవుటచేతఁ గాఁబోలు వీ రిట్లు వ్రాసిరి. హిందువులు మతప్రధానులు కాన నీతిజాతిమతాచారములం గూర్చి ముచ్చటించు పత్త్రికల నాదరముతోఁ జూచెడివా రనుట సమంజసముగానే యున్నది. గాని పూర్వపత్త్రికలు సంఘసంస్కారాదివిషయములఁ గూడఁ జర్చించుచువచ్చినవి. ఇంతయేల వితంతూద్వాహవిషయమునఁ గూడ వివేకవర్ధనీపత్త్రికాధిపతి గారికిఁ బత్రికలు చాల సాయ మొనరించినవి. ఈ విషయమై వారే యిట్లు వ్రాసికొనిరి:—

"అప్పుడు నాకు స్త్రీపునర్వివాహవిషయమై యేమేమి గ్రంథము లున్నవో తెలియదు. ......ఈ విషయమై తత్త్వబోధినిలోఁ బ్రకటింపఁబడిన యుపన్యాస మొకటియు, పురుషార్థప్రదాయినిలోఁ

ప్రకటింపఁబడిన యుపన్యాస మొకటియు నాకు లభ్యము లయినవి. ఈ గ్రంథసాహాయ్యములో నా బుద్ధికిఁ దోఁచిన యుక్తులను శాస్త్ర ప్రమాణములను గూర్చి యుపన్యాసము నిమిత్త మేర్పఱుపఁబడిన దినముసాఁటికి నా శక్తి కొలఁది నొక యుపన్యాసము వ్రాసి 1879 సంవత్సరము ఆగస్టు నెల 9 తేదీని మొట్టమొదటఁ జదివితిని."

యక్షిణి శైలి పెక్కండ్రెఱుంగుదు రనుటచే నయ్యది మంచి వ్యాప్తి కలది యని తేలుచున్నది. వర్తమానతరంగిణి యాంధ్రదేశమున మిక్కిలిగా వ్యాపించిన దని వివేకవర్ధనీపత్రికాధిపతి గారే యంగీకరించిరి.

ఇఁక సంజీవనిం బట్టి చూడ సంజీవనికిని వివేకవర్ధనికిని నడుమ పది పత్రిక లున్నట్లు తెలియవచ్చుచున్నది. చదువరుల యుపయోగార్థమై సంజీవనికిఁ బూర్వపువానివి గలిపి యీ క్రింద నిచ్చుచున్నాను:

1. శ్రీయక్షిణి	9. వ్యవహారతరంగిణి
2. తత్త్వబోధిని	10. హితవాది
3. వర్తమానతరంగిణి	11. సుధీరంజని
4. సుజనరంజని	12. స్వధర్మప్రకాశిని
5. గోదావరీవిద్యాప్రబోధిని	13. సకలవిద్యాప్రబోధిని
6. ఆంధ్రభాషాసంజీవని	14. బ్రహ్మాండరంజని
7. పురుషార్థప్రదాయిని	15. విద్వన్మనోహారిణి
8. దినవర్తమాని	16. లోకరంజని

ఈ పదునాఱు పత్రికలును గూడ వివేకవర్ధనికి పూర్వమునందుఁ బుట్టినవే. ఈ పత్రిక లన్నియు బహువిషయములఁ జక్కఁగా మృదుమధురశైలిలోఁ జర్చించి యాంధ్రదేశమునకు మహోపకార మొనరించినవి. వీనిం జదివి చదివి వివేకవర్ధనీపత్రికాధిపతి శైలిని కుదుర్చుకొనుటయే కాక బహువిషయపరిజ్ఞానమును గూడ సంపాదించుకొనిరి. విశాఖపట్టణమునఁ బ్రచురింపఁబడుచు వచ్చిన సకలవిద్యాప్రబోధిని ప్రకృతిశాస్త్ర విషయాదికముల ననేకములఁ బ్రకటింపఁ జొచ్చినది. సంస్కృతనాటకాదుల నాంధ్రీకరింపఁ బ్రారంభించిన పత్రికయు నిదియే. పారిభాషికపదాదుల గ్రహించుటలో నాంధ్రభాషాసంజీవని సాయమును బొందితిమని వివేకవర్ధనీపత్రికాధిపతిగారే వ్రాసియుండిరి. లోకరంజని చేసిన ప్రతిజ్ఞ నీ క్రింద నిచ్చుచున్నాను. దానిం బట్టి వివేకవర్ధనికిఁ బూర్వమునం దుండు పత్రిక లెట్లుండెడివో చదువరులు గ్రహించుకొనవచ్చును.

లోకరంజని — "ఈ పత్రికయందు రాచటీకము, భూగోళశాస్త్రములు, ఆంధ్రకవుల చరిత్రములు, నవరసపోషకము లగు కథలు మఱియుఁ బుణ్యకథలు, దోహదక్రమము, క్రమశిక్షాపద్ధతి, పరీక్షకుఁ గావలసిన టిప్పణములు .... ముద్రింపఁబడును."

ఇంత మేల పూర్వపు పత్రికలు చర్చింపక విడిచిన సాంఘికరాజకీయనీతిమతాచారవిషయములు లేవు. అప్పటి పత్రికలు చదువువారు లేక దివానక్షత్రముల వలె నుండెడి వను మాట కల్ల. విశేషవ్యాప్తి కలిగి యుండెడి వని వివేకవర్ధనీపత్రికాధిపతియే యంగీకరించి యుండెఁ గదా!

ఇఁక వివేకవర్ధనికి సమకాలమునఁ బ్రచురింపఁబడుచు లోకోపకార మొనరించిన పత్రికారాజముల నా యెఱింగినంతవఱకు నీ క్రింద నిచ్చుచున్నాను:

1. వివేకవర్ధని	11. హిందూజనసంస్కారిణి
2. జనవినోదిని	12. హాస్యవర్ధని
3. స్వదేశిని	13. హాస్యసంజీవని
4. మందారమంజరి	14. సతీహితబోధిని
5. ప్రబంధకల్పవల్లి	15. సత్యసంవర్ధని
6. ఆంధ్రప్రకాశిక	16. చింతామణి
7. రాజయోగి	17. ధీరంజని
8. చింతామణి	18. ప్రబంధకల్పవల్లరి
9. అముద్రితగ్రంథచింతామణి	19. కల్పలత
10. కళానిధి	

ఇట్టి పత్రికారాజము లనేకములు కలవు. సత్యమగు దేశాభిమానము కలవా రెల్లరును వీనిం బ్రచురించినవారియెడలఁ గృతజ్ఞులై యుండవలెను. దైవకృపచే పత్రికాప్రచారము మన యాంధ్రదేశమున సర్వవిధములఁ దృప్తికర మగు స్థితికి వచ్చుంగాక. ఇతరదేశములీ విషయములోఁ జాల ముందుకు వచ్చియున్నవి. మన దేశముననే వార్తాపత్రికాప్రచార మింకను దృప్తికర మగు నభివృద్ధి నందియుండలేదు. పరమేశ్వరుఁడు పూర్ణాభివృద్ధిఁ గలిగించుఁగాక!

Andhra Students of the Calcutta University Regiment :
C. Hanumantha Rao Garu. M. Bapineedu Garu. K. Ramayya Garu

కలకత్తా విశ్వవిద్యాలయ పటాలము ఆంధ్రవిద్యార్థులు

M. Kesava Rao Garu, S. Pranavamoorthi Garu
Interned Andhras, Rangoon

ఎం. కేశవరావుగారు, ఎస్. ప్రణవమూర్తిగారు, నిర్బంధప్రవాసులు

Ch. Pattabhiramayya Chowdari Garu

చెలుకూరి పట్టాభిరామయ్యచౌదరి గారు

Mr. A. Seerboji Row, Journalists

ఏ. ఎస్. రావు గారు

Grandhalaya Sabha, Anantapur



అనంతపురము గ్రంథాలయసభ

P. Subba Rao Garu

పి. సుబ్బారావు గారు

Kamma Students Maha Sabha, Guntur



కమ్మవిద్యార్థిమహాసభ, గుంటూరు

భావముల ప్రభావము

పారనంది జగన్నాథస్వామి గారు బి. ఏ., ఎల్. టీ.

భావములకును భావలింగములకును గల సంబంధము అన్యోన్యానుక్రమమే కాక కార్యకారణత్వ మని కూడ శాస్త్రజ్ఞులు చెప్పుచుందురు. భావజనకవస్తువు శారీరకవికారములను మొదట నుద్రేకించును; ఆవికారములు నాడీనిర్మాణములపై ప్రభవించి భావములను ప్రేరేచును. ఆభావములు తిరిగి శరీరముపై ప్రభవించి శరీరవికారములను పుట్టించును. ఇవి తిరిగి ఆభావోద్రేకమునకు కారణము లగుచుండును. ఇట్టి వలయాకార ప్రవాహసంబంధము, భావములకును తత్సంబంధి శారీరక వికారములకును గల దని శాస్త్రజ్ఞుల యభిప్రాయము. ఎట్లన-ఒకపులినో యొక పామునో చూడఁగ నాచూపువలన కొన్ని యాంతరవికారము లుద్భవించును. పారిపోవుట యనెడు శరీరవ్యాపారము ప్రవర్తించును. ఆ వ్యాపారముతోడనే కలుగు నాడీనిర్మాణవికారములకు సరియైన మనోవృత్తియే భీతి యనెడుభావము. సంతోషమునకు ముఖోల్లాసము, భీతికి శరీరకంపము, ఖేదమునకు రోదనము మున్నగునవి మఱికొన్ని ఉదాహరణములు.

ఈ వృత్తాంతమువలన నొక సంగతిని గమనింపఁగలము. ఈ భావశరీర వ్యాపారముల ప్రవాహములో మొదటిపాతమునే నిరోధించినచో, భావోద్రేకమునే నిరోధింప సాధ్య మగును. పులిని జూడఁగాఁ గలిగిన పారిపోవుట యనెడు శరీరవ్యాపారమును నిరోధించినచో భీతి యనెడు భావము నిరుద్ధ మగును. ఆలాగుననే విలపించుటను ఆపగలిగినవానిలో ఖేదము మాసిపోవును. కోపమును అరికట్టుటకు ముఖ్యసాధనము శరీరవికారములను నిరోధించుటయే! ఇట్టి సంబంధమును నిశ్చయించినపుడు ఈ క్రింది వాక్యములు విపరీతములుగ తోఁచకూడదు. రోదనము చేయుచుండుటచేతనే ఖేదించుటయు పరుగెత్తుటచేతనే భీతిల్లుటయు ఉల్లాసముగ నుండుటచేతనే సంతోషించుటయు సంభవించుచుండును. ఈసంబంధములు పామరాభిప్రాయమున కెంత విపరీతములుగ తోఁచినను, శాస్త్రవేత్తలచే నంగీకరింపబడినవే. సాధారణముగ నైనను ఇందలి తథ్యము అనుభవమునకు వచ్చుచుండును. ఈసంబంధమును శాస్త్రచర్చలకే కాక సాధారణ ప్రవృత్తికిఁ గూడ నుపయోగించినచో గొప్పలాభము లబ్బు నని తోఁచుచున్నది. అట్టి లాభములలోఁ గొన్నిఁటిని సంక్షేపముగఁ జర్చించెదను.

మన వ్యాపారములలో, ననేకములు—అన్నియు అని చెప్పినను తప్పు కాదు—భావప్రేరితములైనవే! ఆ వ్యాపారముల ఫలములు మంచివి యగునప్పటికంటె చెడ్డవియగునపుడే ఆవ్యాపారములను గురించి తీవ్రముగ నాలోచించుట తటస్థించుచుండును. అట్టి యాలోచన సాధారణముగ పశ్చాత్తాపరూపమున మనుజుని వ్యాపారముల నన్నిఁటిని వ్యపదేశించును. "అయ్యో! ఆలాగున జరిగినది కదా! ఆలాగున చేసితిని కదా! కొంచెమైనను ధైర్యమును చూపలేకుంటిని గదా! కొంచమైనను ఆగ్రహమును పట్టలేకపోతిని! ఆయొక్కమాట నాడకపోయినచో ఇగ యంతయు జరిగి యుండదు కదా!" అని మనుజుఁడు పరితపించుటయును తనను తాను పరీక్షించుకొనుటయును జరుగుచుండును. ఇట్టి పరితాపము స్వపరీక్ష, మనుజుని ఇంకను క్రుంగదీసి దాని ప్రభావమున్నంతవఱకైనను నతనిని తేజోహీనునిగ జేయును. ఈవ్యథను, ఈనష్టమును, తొలగించుటకు తగిన సాధనమును మీఁద చర్చించిన సంబంధసూత్రము వలన కనుగొనఁగలము. ఈ భావోద్రేకము లన్నిఁటిలోను భావోత్తేజకకారణ మనఁదగు మొదటి శరీరవ్యాపారమును నిరోధించుట యట్టి సాధన మగును.

భావ ముదయించిన తరువాత భావనిరోధముఁ జేయుట కంటె, భావోద్రేకసమయమందు జేయు వ్యాపారమును నిరోధించుట సంభావ్యము. మనోవృత్తి యైన భావమును అణచుటకంటె బాహ్యమైన శరీరవ్యాపారమును అణచుట సులభము. ఒకక్షణమందు గలుగు పిరికితనపు టుద్రేకమును అణచినయెడల గాని, ఒకక్షణమందు పుట్టెడి ఆగ్రహజనకమైన కొట్టుటయనెడు శరీరవ్యాపారమును ఆపగలిగిన యెడల గాని, ఒకక్షణమందు పెదవుల చివఱకు వచ్చిన మాటను చేరనీయక మ్రింగివేసినయెడల గాని, అనేకసహస్రక్షణములు పరితపించుట తప్పిపోవును. మనభావము లుద్రేకించి, మన సర్వవ్యాపారములను ముంచివేయుట తప్పిపోవును. మనస్థైర్యము కలిగి ఉత్కృష్టమనోవృత్తుల వ్యాపారమునకు సదుపాయము కలుగును.

భావవ్యాపారముల సంబంధసూత్రజ్ఞానమువలన దుష్టభావముల నిరోధనమునకే కాక సద్భావముల సంపాదనకుఁ గూడ సాధనములను తెలిసికొనవచ్చును. స్వాభావికమైన యుల్లాసము మనలను వీడనాడినపుడు ఉల్లాసమును సృజించుకొన నుద్దేశించుకొని ఉల్లాసమున్నటులఁ గూర్చొని మాటలలోను పనులలోను ఉల్లాస మున్నటుల నటించినచో తిరిగి ఉల్లాసవంతులగుట సిద్ధించును. ఆలాగుననే ధైర్యావలంబనకు ధైర్యనటనమే సాధన మగును. శత్రువు లని భావించుచుండినవారియెడల దయ జూపుట సాధ్యము. చిరునవ్వు నవ్వుచు, యోగక్షేమములను కనుగొనుచు మంచి మాటలను జెప్ప నారంభించినచో శత్రుభావము పోయి మిత్రభావ మంకురించును. నిష్కపట మైన యొక నవ్వే యెట్టి శత్రువుల నైనను కలపగలుగు; కాని వారు దీర్ఘముగ వారి శత్రుభావమును గురించి తర్కించిన కొలదిని అది స్థిరపడుచుండును. ఏభావమును మాప నుద్దేశించి విచారింతుమో, అది యావిచారణ దోహదమునఁ బెరుగుచుండును. దానికి బదులుగ నొక్కమారు మంచిపనిని చేసినయెడల పూర్వముండిన చెడుభావము చల్లగ నంతరించి పోవును. అందుచేతనే వ్యాపారమునకు గల ప్రాముఖ్యము "తిననిది కుడువనిది బాంధవ మెక్కడ?" అనెడు లోకోక్తికి నిట్టి దానిని సార్థకముగ జెప్పనోపును. ఇట్టి వ్యాపారముల నుండి లేక వ్యాపారముల విన్యాసముల నుండి యుద్భవించు అంతర్మనోవృత్తితరంగములు మన భావప్రపంచస్థితికి హేతువు లగుచుండుటచేతనే బాహ్యవ్యాపారముల ముఖ్యతను గమనింపవలసియున్నది.

బాహ్యచేష్టలలోఁ గలుగు మార్పులు అంతరవృత్తులపై ప్రభవించి నూతన మనఃప్రపంచసృష్టికి కర్తలగుచుండు నను నది మనము గ్రహింపవలసిన మూఁడవ సంగతి. శరీరవ్యాపారములు శరీరారోగ్యమునకే ఆవశ్యకము లని భావింపఁగూడదు. శరీరారోగ్యమును శాస్త్రములు సంపాదించు సాధనముల సాహాయ్యమున సంపాదింపగలము. దంతములు చేయవలసిన భక్షణాది వ్యాపారమునకు బదులుగా పెప్సిన్ మొదలైన కొన్ని కరణముల ప్రభావమున ఆహారమును బాహ్యముననే సగము జీర్ణింపఁజేసి అన్నకోశములలోనికి పంపవచ్చును. దంతములదార్ఢ్యము శరీరస్థితి కంనుచేత నావశ్యకము కాదుగదా! ఆలాగుననే శాస్త్రములు కనిపెట్టిన యంత్రములు శరీరాంగముల దార్ఢ్యముయొక్క విలువను తగ్గించుచున్న వని చెప్పవచ్చును. ఒక్క యుదాహరణము:—స్వరక్షణకై పూర్వు లుపయోగించవలసిన శారీరబలము తుపాకులు వచ్చినతరువాత నిరర్థక మాయెను గదా! ఇట్టి వెన్నియో వివరింప సాధ్యములు. శరీర సంపదకొఱకెంత యవసరమో అంతకు పదిరెట్లుగ మానసికారోగ్యమునకు శరీరవ్యాపారములు ఆవశ్యకములు ముఖ్యముగ భావములపై వ్యాపారములకు గల భావమును మరువకూడదు. చేష్టల ప్రారంభకాలమున వాటి ఫలితములను సూటిగ లెక్కింపలేక పోవచ్చును. అందులో నూతనచేష్టల యారంభకాలమందు వాటి ప్రభావము లెటు లుండునో ఇద మిత్థ మని చెప్పలేకున్నను చేష్టల మంచిచెడ్డలను బట్టి వాటి ఫలితములను చాలవఱకు నూహింప సాధ్యము. శరీరారోగ్యమునకుపయుక్తము లగు చేష్టలు కార్యక్షమతాసామర్థ్య

ముల జ్ఞానమును సృజించు నని చెప్పుటలో పొరపాటుండదు. ఇందు కుదాహరణములు మెండుగనే కనఁబడును. నార్వేస్త్రీ లెట్లు శరీరచేష్టల ప్రభావమున మారినారో తెలుసుకొనవచ్చును. సుమారు ఇరువది సంవత్సరములకు పూర్వము ఈ నార్వేదేశపు స్త్రీలు స్త్రీసామాన్యమును బోలి 'గృహలక్ష్మికుటుంబమునకు వన్నెఁ దెచ్చునది. చల్లనిభావములకు నిలయము' అని వర్ణితలై యుండిరి. కాని యిటీవల వారి కబ్బిన స్కై యనెడు ఆటలవలన ఈవంటఇంటికుందేళ్లు చాకచక్యముగల నారీమణులుగ మారినారు. స్త్రీసంప్రదాయ మనఁదగు అబలతాదిగుణముల వీడనాడి దేశసంఘసంబంధ సంస్కరణములలో జోక్యముఁ గలుగఁ జేసికొనుచు మానుష సాధారణ ధర్మములను జూప నారంభించినారు. అలాగుననే అమెరికాదేశపు స్త్రీల కబ్బుచున్న బైసికిల్ త్రొక్కుట, బండియాట మున్నగు శరీరచేష్టలు, వారి మనఃప్రపంచమం దొక నూతన కల్పనను నిర్మించి వారిని దేశసేవాతత్పరులుగ మార్చుచున్నవి. శరీరచేష్టలకు మనఃప్రపంచముపైఁ గల యీ ప్రభావమును దేశోద్ధారకులు మరువకూడదు. పాఠశాలలలో గఱపబడు విధ్యావిధానములో నిర్మితము లగు మార్పుల గురించియే కాక, పాఠశాలలను విడచియున్న అనేకవేల యువకుల యౌన్నత్యమునకు సహకారము లగు శరీరచేష్టల నిర్మితిఁ గురించికూడ దేశోద్ధారకులు ఆలోచింపవలయును. వ్యాయామ క్రీడలవలన శరీర సంపద సమకూడు ననియే సంతుష్టిఁ జెందెడు సంకుచితదృష్టి నటుంచి, వాటిఫలములు మనస్సుపైని, నీతి ప్రవర్తనముపైని సద్భావసృష్టిపైని గల వని విశాల దృక్పథమున జూడ సాధ్య మగుచున్నది. అప్పుడు ప్రతి పట్టణమందును ఒక నగరవ్యాయామస్థలము ఆవశ్యకము. ఇట్టి యేర్పాటులు పురుషుల కొఱకే కాక స్త్రీలకొఱకును ముఖ్యముగ నావశ్యకములు. స్త్రీలు ముందుకు వచ్చి పురుషులతోఁ బోరాడి తమ కావశ్యకములైన యేర్పాటులను గల్పించుకొన లేనప్పుడు దేశాభ్యుదయమును కోరువా రందఱు సమకట్టి వెనుక నుండు స్త్రీబృందమును అన్ని విషయములలోను ముందుకు దేఁ బ్రయత్నింపవలసినదే కదా ! నూతన మనఃప్రపంచమును గల్పింప సాధ్యము కాకున్నను సాక్షాత్తుగఁ బ్రవేశ పెట్టఁగలుగు శరీరచేష్టలద్వారా ఆకార్యమును సాధింప వీ లగును.

ఇంక నొకసంగతిని ఈభావ వ్యాపారసంబంధము వలన మనము నేర్వఁగలము. చాలమంది భావములను వారి ముఖములలో నెల్లప్పుడును వ్యక్తపరచుచుందురు వారు అల్పవిషయములను కూడ పెద్దవిగ భావించుచుందురు. నిలువలోనుంచవలసిన సైనికులను గూఢరణ భూమియందలి సైనికునివలె ప్రవర్తింపఁ జేతురు. వీరికంటె బుద్ధిమంతులు వారి నాడిశక్తిని నిలువలో నుంచి, తమ ముఖములో చురుకుదనము లేమిని కనఁబరచుచుందురు. తమ భావశక్తిని గర్భీకృతముగ నణచి వేయుదురు. సాధారణముగ నందఱును శ్లాఘించు చురుకుదనము ఉత్కర్ష, త్వర, ఉత్సాహము మున్నగు గుణములు సంతాపకస్వభావమును చిత్తోద్వేగమును తెలియబరచును. అట్టి ముఖవిలాసముల ఇంద్రియానుభవములు మెదడుపై ప్రభవించి ఎల్లప్పుడును, బిగిసి యుండు ఉద్వేగచిత్తవృత్తిని సిద్ధపరచుచుండును. కుర్చీలో కూర్చున్నది మొదలు లేచిపోవ సిద్ధముగ నున్న వానిరీతిని కాళ్లను చేతులను ఉంచినచో, నిమేషమునకు పదునెనిమిదిసారులకంటె నధికముగ శ్వాసవిడుచుచుండినచో, మనస్సు చీదర నొందక నిశ్చలముగ నెట్లుండగలదు? కనుబొమ్మలు చీదరించుకొనక శ్వాస తులుక్కుపడకుండ మాంసకండలు బిగిసి యుండక ప్రవర్తించు వానికి మనోవికలత యెట్లు రాఁగలదు? ఒకస్థితి బలహైన్యమనియు మఱియొకటి బల మనియు రుజువు చేయవలెనా? అందుచేతనే చీదరించుకొనకయు, తొందరపడకయు నుండువాఁడు యెక్కువ పనిని చేయఁగలఁడు; వాఁడు చేయు పనిని వాఁడు తిరిగి విమర్శించుకొన నవసర ముండదు. క్షోభపడి పని చేసిన త్వరలో విచ్ఛిన్నుఁడగును. వాని కప్పుడప్పుడు ఉద్విగ్నావస్థలు సంభవించును. పనిచేసివిచ్ఛిన్నులై విశ్రాంతికొఱకు దుఃఖించు

వారి ఖేదమునకు గారణము పనియొక్క తప్పు గాదు. ఊపిరిదీయుట కైనను వేళ చాల దని తొందరపడు చుండు స్వభావము, ఆతురతతోఁ గూడుకొనిన స్థితి, చేయఁబోవు కార్యముల ఫలము లెవ్వి యగునో యనెడు ఔత్సుక్యము, ఆంతరస్థైర్యము లేమి, అందుకు గారణములు. ఉద్వేగ, క్షోభ, దీర్ఘాలోచనాదు లగు మనోదశలు నిశ్చితకార్యసిద్ధికి భంగకరములు. అందు చేత శాంతమును తమ ఆదర్శముగ నుంచుకొని సంచరించుచుండు వారికి మనశ్శాంతి యుండును. వారి మనోవ్యాపారములు పుష్కలముగను అమోఘ ములుగను, ఉండవలె నన్న వాటినిగురించి విచారించు అలవాటును తొలగించుకొనవలయును. ఒక యభిప్రా యము ఒకకార్యము నిశ్చితము కాఁగానే, దానిని గురించి పునరాలోచనమును దాని లాభాలాభములను గురించి విమర్శనము నుండరాదు. మనోవృత్తుల ప్రభా వము నిరాటంకముగ ప్రవహింపనీయవలెను. ఎవరు విశేషముగ నాలోచింతురో వారే యెక్కువగ తొట్రు పడుదురు. జరుగఁబోవు పోటీపరీక్షలో తా నెట్లు ప్రవర్తించెదనో యని యధికముగ నాలోచించువాఁడు తప్పక ప్రదర్శనమును చెడగొట్టును; దానికొఱకై యాలోచించక తటస్థునివలె నుండిన వానికి గెలుపు సాధ్య మగును. రాబోవు పరీక్షాదినమును గురించి ఆతు రత నెక్కువగఁ జూపు విద్యార్థియొక్క బుద్ధి, పరీక్షా కాలమునకు ముకుళించుకొని పోయి విషయములను జ్ఞప్తికి తేలేకపోవును. ఇట్టివి యందఱకు ననుభవవేద్య ములే! అతిజాగ్రత్త అతిశ్రద్ధ భావసమ్మేళనములను తీవ్రపఱచి మనోబుద్ధులను అరికట్టి సరలముగఁ బ్రవ హింపనీయవు. కార్యసిద్ధికి ప్రయత్నమెంత యావశ్య కమో, మనోనిశ్చలత యంతకంటెఁ బదిరెట్లు ఆవశ్యకము. ఈ మనోనిశ్చలత నైజముగ లేనివారు తమవశమం దున్న శరీరచేష్టలను నియమించి శాసించియైనను పొంద సాధ్య మగును.

శరీరచేష్టలకును, భావములకును గల సంబంధ మును చర్చించు మనశ్శాస్త్రసూత్రమును లెస్సగ గ్రహించినచో నింక ననేకవిషయములను అనుభవము నకు ఉపయుక్త మగు తీరున నేర్వఁగలము.

మాతృసంబోధనము

కవికొండల వేంకటరావు గారు

మంచులో నే ముంది మాయమ్మ కాన!
        రతనాలరాసులు రారా కుమార!
సంద్రాన నే ముంది మాతల్లి కాన!
ముత్యాల ముల్లెలు ముద్దుల సుతుఁడ!
నదులలో నే ముంది మాయమ్మ కాన!
మధురాంబులహారి రా నా కన్నసుతుఁడ!
నీసుతు నెమ్మది, నెయ్యది కలదు?
నూత్నవికాసంబు నాతండ్రి కాన!
అన్నలారా! రండు అమ్మ చెప్పెనుగ
రతనాలరాశికై గని త్రవ్వవలెను
గడ్డపారలతోడఁ గడు వడి రండు
ముతియాల ముల్లకై మునుగంగవలెను
వలల తట్టలతోడ వడివడి రండు
మంచినీళ్లను మోయ ముగువలు వలయు.
మీతోడివారల వేఁగొని రండు
నూత్నవికాస ప్రయత్నంబు లెల్ల
సఫలంబు లౌ నట్లు సాధింపవలయు.
మన మందఱం బైకమత్యంబు గలిగి
మాతకు మనికి సమర్పణ మిడుచు
పాటున కోరిచి ఫలము లందుదము.

గుంటుపల్లి గోపాలకృష్ణ కవి

కొణిదెన బాలకృష్ణయ్య గారు

గోపాలకృష్ణకవి వర్తమానశతాబ్దపు ప్రబంధకవులలో నొక్కఁడు. ఈయన నందవరీక బ్రాహ్మణుఁడు. ఇంటిపేరు గుంటుపల్లివారు. నివాసస్థలము గుంటూరు మండలమునందలి నర్సారావుపేట తాలూకాలోని చెన్నుపల్లి గ్రామము. వసిష్ఠగోత్రము. తండ్రి కోటిలింగము. తల్లి అనంతలక్ష్మమ్మ. సోమమంత్రికిని వేంకమాంబకును పౌత్రుఁడు. సుప్రసిద్ధుఁడును, విద్యలభాస్కరుని తండ్రియు, నగు గుంటుపల్లి ముత్తనామాత్యుని వంశమునకుఁ జేరినవాఁడు. ఈముత్తనామాత్యుని శౌర్యాదుల నీ క్రిందిపద్యములు తెలుపుచున్నవి.

క. నాలుగు దుర్గంబులు పదునా
లుగు దేశముల ప్రజల నయమార్గమునన్
లాలింపుచుఁ జిరకాలము
పాలించెను ముత్తమంత్రి ప్రభుమాత్రుండే!

సీ. దుమ్ము ధూళిగఁ జేసి తూర్పారఁ బట్టఁడే
కోపాగ్నిచే బొమ్మలాపురంబు
నుగ్గునూచంబుగా నుర్విఁడిఁ జేయఁడే
ధాటి మీరఁగ నెల్లుపాటికోట
ఖండతుండములుగాఁ జెండి చెక్కఁడఁడే
దండిబోయలపేట చుండికోట
కుటిలవైరుల ద్రుంచి కొల్లఁ బెట్టించఁడే
శ్రీలు మీరఁగఁ దోరణాలకోట

గీ. ఫాదుషాదత్త ఘనరాజ్య పదనిరూఢిఁ
జెంది శ్రీగుంటుపల్లికులశేఖరుండ
టంచు నీవైరిమంత్రు లిట్లండ్రు భువిని
మంత్రికులహేళి ముత్తనామాత్యమౌళి.

మఱియు నీముత్తనామాత్యుని వంశజులు,

"ఉ. రాజితకీర్తిశాలి యగు రాయనిబాచ! భవద్యశంబు ది
క్పూజిత మౌచు మించె సురభూధరభూధరభూధరేంద్రకాం
తాజనుగోత్రసుగ్విధురధాంగరథాంగరథాంగశేషభా
షాజలజాహితాఽహితతుషారతుషారతుషారధాములన్."

అని నుతింపబడిన రాయనమంత్రిభాస్కరుని వంశమువారికి సమీపబంధువులును, భాస్కరసముపార్జిత భూమ్యాది వసతులందు వంశముఁ గొన్నవారును నై యున్నారు. (కీ॥ శే॥ గుంటుపల్లి సోమయరచితం బగు భాస్కరచరిత్రము చూడుము.) అహోబలపతి కడచన్న యనంతరము వినికొండసీమయందు గోపాలకృష్ణకవి తప్ప ఉభయభాషాభూషణుఁ డగు పండితకవి యొక్కఁడును జనించి యుండలేదు. ఈతఁడు దాదాపుగ నఱువదేండ్లకాలము నించి క్రీ॥ శ॥ 1917 సంవత్సరప్రారంభమునఁ బరలోకమున కరిగెను. ఈకవి నిరతాన్నప్రదాత యని పే రెన్నికఁ గన్నవాఁడు. అసాధారణ లౌకిక వ్యవహారదక్షుఁడు. సంస్కృతాంధ్రసాహితీ ధురంధరుఁడు.

రంగావఝ్ఝల రామకృష్ణయ్య కడ నితఁడు కావ్యపాఠ మొనర్చినట్లు తన బుధజనహృదయాహ్లాదమున నిట్లు వ్రాసియున్నాఁడు.

క. "శృంగారకావ్యపాఠం
బంగీకృతిఁ బరచినట్టి యమలు మహాత్మున్
రంగావఝ్ఝలకులజుఁ బొ
సంగ శ్రీరామకృష్ణసభ్యు నుతింతున్."

గురుభక్తిపరాయణుం డగు నీయన తనకుఁ దత్త్వోపదేశ మొనర్చిన గురుల నిట్లు పొగడియున్నాఁడు.

సీ. "ఏసామి తారకాహిత వర్ధనక్రియా
శక్తి లీలాశయవ్యక్తిఁ దనరె
ఏమేటి షణ్ముఖశ్రీమహిమాధార
పరశివాకృతి సమాదరతఁ బొసరె
ఏకృతి స్వకుమారతా కేళికాకృత
బ్రహ్మబద్ధప్రభావమున నెసఁగె
ఏగుణి నిజధర్మ యోగకదంబవి
దారితగిరిపృథరాధరతఁ బొసఁగె
నట్టి పికుపాటి వంశదుగ్ధాంబురాశి
చంద్రుఁడై మజ్జనుఃపుణ్య సఫల దివ్య
తత్త్వ మిడి ముక్తిపథకారణత్వ గరిమ
బరఁగుచుండు సుబ్రహ్మణ్యగురునిఁ దలఁతు."

బుధజనహృదయాహ్లాదము.

క. "మీరున్ శిష్యుఁడ నజ్ఞుఁడ
వ్యాకరణాదుల నెరుంగ వరకృపశతమున్
జేకొను సుమమాలికఁ గా
శ్రీకృతిజనవినుతిశామ శ్రీశివరామ." శివరామశతకము.

చ. "సిరియును బిడ్డలు న్గలిగి శ్రేయము జెందుటె కాక, సభ్యులం
దఱుఁ గొనియాడ న్యాయసభఁ దాను వకీలుగ నుండి సత్యమే
శరణ మటంచు నీతులను చాటుచు లోకుల బోధసేయు మ
ద్గురు (వీరి గురువు వెలగపూడి దక్షిణామూర్తి గారు) నిధనంబు
నేటివఱకు న్దెలుప న్వలసె న్గదా! కటా!"

గోపాలకృష్ణకవికి శ్రీగిరిపల్లికార్జునుఁ డిష్టదైవము. ఈతఁడు సకల వేదాంతార్థ రహస్యము లెఱింగిన ప్రౌఢ. తన గ్రంథములలో శివరామశతకము, చమత్కారనిదానము తప్ప తక్కినవాటి నన్నిఁటిని భగవత్పరముగ నంకిత మిచ్చియున్నాఁడు. పూర్వకవులు కొందఱువలె నీయనయుఁ దనకు భగవత్సాన్నిధ్య మొదవి నట్లును తదనుజ్ఞచేఁ గావ్యరచనాక్రమంబునకు నుపక్రమించినట్లును జెప్పియున్నాఁడు. వీరింటఁ బురాతనమునుండి ప్రతితరమువారిచేతను పూజింపఁబడుచున్న "శ్రీమన్మరకతేశ్వర దివ్య జ్యోతిర్లింగము" కలదు. గోపాలకృష్ణకవి "మరకతలింగా" యను మకుటముతో నీ లింగమున కొక శతకము నంకిత మిచ్చి యున్నాఁడు.

గోపాలకృష్ణకవికి పూర్వకవుల కవిత్వముపై నభిమానము మెండు. ఈయన చతుర్విధ కవిత్వ రచనా విచక్షణుఁడు. తన గ్రంథములయం దందందు బంధ, గర్భ, కవిత్వము నుపయోగించి యున్నాఁడు. ఆధునికులలోఁ గూచిమంచి తిమ్మన - ఏనుఁగు లక్ష్మణకవి - వీరి కవిత్వముపై నీతనికిఁ బక్షపాత మతిశయము.

పూర్వకవికృతాంధ్రకావ్యంబులఁ గొన్నిఁటిఁ బ్రకటించుటకును, నేఁటికిని భాషాంతరీకరింపఁబడకున్న సంస్కృతమునందలి కొన్ని యుత్తమ గ్రంథములఁ దెలిగించుటకును, నీతఁడు సంకల్పించె. కాని యవిలంఘ్యమగు విధివిధాన మట్లు సాగనిచ్చినది కాదు.

ఈకవి రచించిన గ్రంథములు: (1) బుధజనహృదయాహ్లాదము. (ప్రబంధము). (2) చమత్కారనిదానము. (ఏకాశ్వాసము). (3) పార్వతీపరిణయము. (నాటకము) (4) వైశాఖమాహాత్మ్యము. (భాషాంతరీకరణము) (5) శివరామశతకము. (6) మరకతలింగశతకము. శైలిని పరిశీలించుటకు ఈతని గ్రంథములలోని కొన్ని పద్యముల నిచ్చుచున్నాను.

మ. కరిణీరాజము పద్మరేణుపటలీ గంధాఢ్య గండూష పు
 ష్కర మాత్మాధిప దంతినాథునకు వేడ్కం బ్రావఁగా నిచ్చె, నం
 త రథాంగంబు సమార్థ జగ్ధబిసఖండశ్రీ స్వజాయా స్వమా
 ధరత న్మన్ననఁ జేసె నప్పుడు మధూద్యత్రావైభవం బెట్టిదో!

ఉ. "ఓసఖి! వింటె, వర్షసమయోదిత నీరద దర్శనాసమో
 ల్లాస విలాస లాలస కలాప నటత్పటు కేకిలోక కే
 కాసమవాయమిశ్రమృదు కాకలి కాకుల కోకిలారవ
 శ్రీ సుఖకృత్సుధామధుర శీతలగాననినాదవైఖరుల్."
 బుధజనహృదయాహ్లాదము

ఉ. "దీప్ర చతుశ్శిఖాగ్ర సమధిష్ఠిత వీరభటాగ్రగణ్య హ
 స్తప్రకటాంగుళీనఖవిదారిత నందనకల్పసూనదా
 మప్రియ ధారణాగతసమంచితయోషిదుపేత తత్పురీ
 వప్రము, రాజహంసబహువారగమాగమమై రహిం దగున్"
 చమత్కారనిదానము.

మ. "నముచి న్వృత్రు బలు న్హరించి యవల న్నాకౌకలక్ష్మాధరో
 త్తమపక్షంబులఁ ద్రుంచి ధర్మనిరతిన్ త్రైలోక్యరక్షాసము
 ద్యమదక్షుం డగు నాకు తారకుని యందజ్ఞాతసూతిప్రసా
 దమువిఘ్నంబని యెంచెదో కొ! కనుమింతన్నా భుజాటోపమున్"
 పార్వతీపరిణయము.

ఉ. "పోకయు మంచిగందమును పొందుగ నారికెడంబు నెవ్వఁడే
 వీఁక ద్వితీయమాసమున విప్రున కిచ్చిన, వాఁడు సప్తజ
 న్మాకలితద్విజుండును ధనాఢ్యుఁడు నై శ్రుతిపారగుండు నై
 యాకడ సప్తగోత్రముల నందఱతోఁ గనుఁ దా వికుంఠమున్"
 వైశాఖమాహాత్మ్యము.

ఈకవివంశమువారు, దాతలు మాత్రమే గాక, కవులును కవిగణపోషకులును నై గణుతికెక్కి యున్నారు. వీరిపూర్వుఁడు కాచేపల్లి తిప్పనమంత్రికి కొటికెలపూడి సోమనాథుని విష్ణుమిత్రోపాఖ్యాన మంకితము చేయఁబడినది. గుంటుపల్లి ముత్తమంత్రి సౌగంధికాపహరణ మను పద్యకావ్యమును కృతిగఁ గైకొనెను. గుంటుపల్లి ఎల్లప్ప నిగమార్థమననము, అద్వైతమకరందము నను గ్రంథములను, పెదరామన్న దాశార్హచరిత్రమును, గుంటుపల్లి సోమయ్యారాయన భాస్కరచరిత్రము ముత్తనామాత్యచరిత్రము విశ్వకర్మాన్వయప్రదీపికావిమర్శనము కథాసారము నను వాక్యగ్రంథములను, గోపాలకృష్ణకవి రెండవకుమారుఁడు శివానందము శశికళాసుదర్శనీయ మను గ్రంథమును రచించిరి.

తామర తైలము

తామర, తీట, గజ్జి, దురదలను తొలగించును

రాజా రాణి గుర్తు గల డబ్బి 1-కి అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ.3-8-0

నెం. 6, తంబుశెట్టి వీధి, మద్రాసు. అమృతాంజనం డిపో, నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి

విగ్రహారాధన

రాయవరపు మహాలక్ష్మమ్మ గారు

విగ్రహ మనఁగా మనస్సుచేతఁ గల్పింపఁబడినది. మనస్సు అనగా పంచేంద్రియముల సముదాయము. పంచేంద్రియములకుఁ శబ్ద స్పర్శ రూప రస గంధములు విషయములు. శబ్దస్పర్శరూపరస గంధములు లేనిచో మనకు కనఁబడనట్టియు దూరమం దున్నట్టియు గోడనుగాని కొలువునుగాని ఆలోచింపలేము. బాహ్యప్రపంచమంతయు మనోవికారమే. అనఁగా మనస్సుచేతనే కల్పింపఁబడినది. విశేషించి కలలోని క్రొత్త ప్రపంచము మనస్సుచేతఁ గల్పింపఁబడుచున్నది. మృచ్ఛిలాతామ్రకాష్ఠనిర్మితము లైన విగ్రహములును, మనుజుని రూపముతో నున్నట్టియు సత్వగుణ ప్రధానమై తేజోరూపముతో నున్న విగ్రహములును, నిరాకార నిరంజన పదార్థము లైన విగ్రహములును, మనస్సుచేతఁ గల్పింపఁబడిన విగ్రహములే గాని వేరు గావు. అనగా బాహ్య ప్రపంచమం దున్న విగ్రహములును, కన్నులు మూసికొని భావింపఁబడెడు తేజోవిగ్రహములును, నిరాకార నిరంజన విగ్రహమును మనస్సుచేతఁ గల్పింపబడినవే! మనస్సునుండి ఉద్భూతములైనట్టియు మనస్సుచేతఁ గల్పింపఁబడినట్టియు విగ్రహములను పూజించుటే విగ్రహారాధన మనఁబడును. మతశాస్త్ర సంబంధ మైన యీ స్వల్పవిషయమును మఱచినవారై కొందఱు "మేము విగ్రహారాధకులము కాము. మీరు విగ్రహారాధకులు" అని అనుచున్నారు. కన్నులను మూసికొని మనస్సుచేతఁ గల్పింపఁబడిన విగ్రహమును పూజించుచు విగ్రహారాధకులము కా మనుకొనుచున్నారు. అట్టివారు, బాహ్యవిగ్రహములను పూజించువారిని స్వల్పులని భావించుచున్నారు. గాఢనిద్రలో మనస్సు లీనమైనప్పుడు మనః ప్రకల్పిత తేజోమయ విగ్రహారాధనఁ జేయువారు నిరాకార నిరంజన వస్తువును ఆరాధించువారు ఏలాగున పూజఁ జేయఁగలరో చెప్పఁజాలము. కాఁబట్టి ఈ ప్రపంచములో నున్న అందఱును రమారమి విగ్రహారాధకులే! ఏమనస్సుచేత విగ్రహములు కల్పింపఁబడినవో ఆమనస్సును దాని మాతృకలోఁ జేర్చి అనఁగా, ఆత్మయందుఁ జేర్చి బాహ్యేంద్రియ ప్రపంచమును మఱచువారు మాత్రము విగ్రహారాధకులు గారు. ఇట్టివారు మిగుల కొలది మందియే యుందురు. క్రైస్తవమతస్థులు, మహమ్మదీయులు, బ్రహ్మసమాజమతస్థులును విగ్రహారాధకులే. హిందువులును విగ్రహారాధకులే. విగ్రహారాధకులకు ఆత్మసంధానపరులకు ముక్తి ఏలాగున లభించుననఁగా—ఈ రెండు శాఖలవారు అహంకారమును విడువవలెను. అనఁగా, తమ దేహము మనస్సు ఆత్మ స్వామివే అని తలంపవలెను. ఇట్టి గొప్ప భావననే ప్రపత్తి యని వైష్ణవులును అపరోక్షానుభూతి యని అద్వైతులును అనుచున్నారు. ప్రపత్తి అనఁగా స్వప్రవృత్తినివృత్తి అని పిళ్లై లోకాచార్యులు వారు ముముక్షుప్పడి అనెడు వైష్ణవగ్రంథములో వ్రాసియున్నారు. ప్రపత్తిభావన భక్తి కంటెను కర్మకంటెను గొప్పది. సదానందయోగిగారు ఇటుల వ్రాయుచున్నారు. "గీ॥ చేయు క్రియ లెల్ల శివుఁడయై చేయవలయు, తనకుఁ గర్తృత్వ మెన్నఁడుఁ దలపరాదు । మనుజుఁ డపరోక్షమును బొందు మార్గ మిదియె । సత్యతరభోగి శ్రీ సదానందయోగి॥" నలుగురు మోసినఁ గాని పడిన మృతకళేబరము స్మశానవాటికి వెళ్లజాలదు. అట్టి కళేబరమును చైతన్యమును గలుగఁజేసి భగవంతుం డంతర్యామియై మోయుచున్నాఁడు. కాఁబట్టి అహంకారమును వదలి కోరిక లేకుండ ధ్యానతంత్రు లైన విగ్రహారాధకులకు ఆత్మోపాసకులకు మోక్షము దొరకును. విశేషించి పైని చెప్పఁబడిన రెండు లక్షణములు గలవారు ఏ యే దేవత నుపాసించువారు ఆ యా లోకమునకుఁ బోవుదురు. ఆలోకమునకు ప్రళయము సంభవించినప్పుడు జ్ఞానోపదేశమును పొంది ముక్తిని బొందుచున్నారు. ఆత్మజ్ఞానోపదేశమును పొందినవారు ఈ లోకమందే ముక్తిని చెందుచున్నారు. కాఁబట్టి ఇరువురకును మోక్షము కలదు.

శ్రీభగవద్గీతలో విగ్రహారాధన పథము మనియును ఋషులు హృదయమం దున్న పురుషుని ఉపాసించుచున్నా రనియును అంతటను నిండియున్న పురుషుని జ్ఞానులు ఉపాసించుచున్నా రనియును వ్రాయఁబడి యున్నది. ఈ శ్లోకము కేవలమును తర్కవిరుద్ధము లైన సంగతులను చెప్పుచున్నది. ఎందుచేత ననఁగా—జ్ఞానులు అంతటను నిండి యున్నవానిని ఉపాసించుచుండగా విగ్రహములలోను హృదయములోను ఉన్న జ్యోతిలో నంతటను నిండియున్నవాఁడు లేఁడా? పంచదార చక్కియొక్క అడుగుభాగమును గిల్లి నోటిలో వేసికొనినను శిరోభాగమును గిల్లి నోటిలో వేసికొనినను తీపి యొక్కటే. ఈ తీపి చక్కిలో అంతటను వ్యాపించినట్టుగ సమస్తబ్రహ్మాండమును వ్యాపించిన పరాత్పరుఁడు ఒక్కఁడే! కాఁబట్టి హృదయస్థుఁడైనవాఁడు, విగ్రహములం దుండువాఁడు, బ్రహ్మాండ మంతట నిండి యున్నవాఁడు, ఒక్కఁడే! అనంతకోటి బ్రహ్మాండములను నిండి వానిని మించి హద్దు లేకుండ వ్యాపించిన పురుషుని మన తాలూకు ఖండ మైన మనస్సు ఊహింపఁజాలదు. ఖండ మైన మనస్సు ఖండ మైన పదార్థమునే యూహింపఁగల్గును. అఖండమును ఊహింపఁజాలదు. కాఁబట్టి అంతటను నిండియున్నవాఁడు ఖండము లైన విగ్రహములలోను ఖండ మైన జ్యోతిలోను ఉన్నాఁడు. వానిని యుపాసించుటచేతఁ బ్రమాదము లేదు. వానియొక్క ఏ భాగమును ఉపాసించినను అధమ మధ్యమోత్తమము లగు నుపాసన లని అనిపించు

కొనవు. (1) "సర్వదేవనమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి" (2) "వాసుదేవ స్సర్వ మితి" అనెడు రెండు వాక్యములకు భంగము సిద్ధించును. విశేషించి హృదయమం దున్న జ్యోతియొక్క కెరటమే మనస్సు అయియున్నది. అట్టి మనస్సుచేతనే బాహ్యమం దున్న విగ్రహములును నిరాకార నిరంజన వస్తువును కల్పింపఁబడుచున్నవి. మనతెలివి అనే సున్నకు మనము మధ్యస్థబిందువు అయి యున్నాము. అట్టి తెలివి యనెడు వలలో సూర్యచంద్రాది గ్రహములు తారలు గోడా మున్నగునవి పడుచున్నవి. మన తెలివి యనెడు వస్తువు ఒక్కటియే. అదియే వేదము. కాఁబట్టి సమస్తము మననే ఆశ్రయించి యున్నది. కాఁబట్టి హృదయమం దున్న జ్యోతిని ఆశ్రయించిన ఋషులను రెండవతరగతివారినిగా శ్రీకృష్ణుఁడు నిర్ణయించుట అనుచితము. ఇట్టి తర్కదోషములతో నిండియున్న శ్లోకము ఇతరులచేత శ్రీభగవద్గీతలో చొనుపఁబడినది. విశేషించి మంటిలోను కట్టెలోను షూరాదులలోను లోహములలోను ఉన్న పరమాణువులు అనేకకోట్ల స్వల్పపరమాణువులు. అనఁగా ఎలక్ట్రన్సుతోఁ గలిసియున్నవనియు ఆ యెలక్ట్రన్సు వెలుఁగుచుండును అనియు రేడియము అను వెలిఁగెడు పదార్థము ప్రజలకు దొరికినతరువాత తెలిసికొనిరి. ఈ యెలక్ట్రన్సు గల దని శ్రీకృష్ణమూర్తివారు శ్రీభగవద్గీతలోఁ జెప్పియున్నారు. ఈసంగతిని శంకర రామానుజ మధ్వాచార్యులవారు తెలిసికొనరైరి. తాము ఊహించిన పదార్థమును నమ్మికొని జ్ఞానులమని వేషములు వేసికొనినవారిచేతనే ఎలక్ట్రన్సు తెలియఁబడకుండ నుండఁగా వాటికి అంతర్యామిని వారు ఎట్లు తెలిసికొని ఉపాసించుచున్నారో తోఁచదు. కాఁబట్టి అంతటను నిండియున్న వానిని యుపాసించుచున్న వారికి యీ నిచెప్పఁబడిన చిక్కులు గలవు. "సూత్రే మణిగణా ఇవ" అని భగవద్గీతలో వెలుఁగుచున్న అనేకకోట్ల యెలక్ట్రన్సుతోఁ గూడిన ప్రతి పరమాణువులోను మణులలోను ఉన్న దారములాగున నున్నాను అని వ్రాయఁబడినది.

భూమిమీఁద నున్న వాయువులో నీరు ధూమాకారముగా నున్నది. అందుచేత కాగితము మెత్తగా నున్నది. మేఘమండలమును దాటి నీరు లేని ప్రదేశములో కాగితముమీఁద వ్రాయుటకుఁ బూనినచో కాగితము పిండి యగుచున్నది. మనకు దప్పి కలిగినప్పుడు వాయువులో నున్న నీటిని త్రాగలేము. చెరువులు, నూతులు, నదులు, కాలువలు వీటిలోని నీటిని మాత్రమే త్రాగఁగలము. అలాగుననే నిరాకార నిరంజనుఁడై నిష్క్రియుఁడై సర్వవ్యాపకుఁడైన భగవంతుని ఆశ్రయించి కార్యసిద్ధినిఁ గాంచలేము. విగ్రహములును పెద్దలును, చెరువులు నూతులు నదులు కాలువలు వంటివారు. అనేకకోట్ల ప్రజలచేత అనేకయుగములనుంచి వాఙ్మనోదృష్టులచేత విగ్రహములలో పూజింపఁబడిన సాత్వికశక్తి విగ్రహములందు లేదనుట ప్రకృతిసూత్రములకు కేవలమును విరుద్ధము. దొంగసాక్ష్యములు చెప్పువాఁడు దొంగదస్తావేజులు వ్రాయువాఁడు నరహత్యఁ జేయువాఁడు తన పాతకముల మూటను వీపునకు కట్టుకొని తనలోని సాత్వికశక్తిని విగ్రహములో ప్రార్థనరూపముగాఁ బూరించుచున్నాడు. వర్షములు కురియనప్పుడు సహస్రఘటాభిషేకముఁ జేసి ఆసాత్వికశక్తిని విగ్రహములనుంచి తీసి వాడుకొనుచున్నాము. కాఁబట్టి విగ్రహారాధనమును ఎంతమాత్రమును నిరసింపఁదగదు.

జానకీయౌవనము

అధికారుల సూర్యనారాయణరావు గారు బి. ఏ. బి. ఎల్.

బాలసూర్యుని పైడి - బాణాల బొదలు
చదలేటి బంగారు - సుదతిజవ్వనము
పూసపూసను రాగ - ముల నోలలాడు
సెలయేటి నురగలే - చెలియజవ్వనము
నింగిపైఁ గుంకుమము - నెరపిన ట్లుండు
సంజెకాంతుల శోభ - సతిజవ్వనంబు
చివురుచివురున లేఁత - చెల్వంబు లొలయ
పూతపూచిన తీవ - పొలతిజవ్వనము
వెండినీరము జల్లి - పిండారఁబోయు
చల్లని వెన్నెలలె - సఖియజవ్వనము
కేరు కేరునఁ బ్రణయ - రేఖ జీరాడు
నిత్యమల్లెసుమంబు - నెలతజవ్వనము
కిసలయంబుల మేసి - గీతికలఁ బాడు
కోయిలల గానమే - కొమ్మజవ్వనము
పాలదారులజాడఁ - బర్వఁగాఁ జేయు
లేతపిట్టలరెక్క - లేమజవ్వనము
వలపుఁదేనెల రుచుల్ - మరపింపఁ జాలు
అపుడు పిదికిన పాలె - అబలజవ్వనము
సహజమా భావాల - సరసమై మదిని
ముద్దాడుపద్యమే - ముదితజవ్వనము
మాయవలె జనియించి - మది వెల్లివిరియు
క్రొత్తవలపులహాయి - కొమిరెజవ్వనము
చల్లఁగా నా మన - స్సరసినీఁదాడు
రాయంచ జానకీ - రమణిజవ్వనము.

All-India Library Exhibition, Andhra Grandhalaya Branch



అఖిలభారతగ్రంథాలయప్రదర్శనము, ఆంధ్రగ్రంథాలయశాఖ

All-India Library Exhibition



అఖిలభారతగ్రంథాలయప్రదర్శనము

Srimati Subbalakshmamma, B.A., L.T.

శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ, బి. ఏ., ఎల్. టి.,

Srimati Thiruvengadacharamma Garu



శ్రీమతి తిరువేంగడాచారమ్మ గారు

Thoorupati Sanyasamma Garu, Golaja

తూరుపాటి సన్న్యాసమ్మ గారు, గొలజా

Sree Saradamba Samajam, Anantapur శ్రీ శారదాంబా సమాజము, అనంతపురము



Ladies who passed in the Madras University Examinations, 1919 1919 సం॥రం పట్టపరీక్షలందు నెగ్గిన స్త్రీలు

Ladies Athletic Association యువతీ వ్యాయామ సంఘము

గర్భిణీ స్త్రీలు

పూఁడిపెద్ది భాస్కరరావు గారు, ఎల్. ఎమ్. పి.

ఈ విషయమును గూర్చి, తెలియవలసిన అంశములు అనేకములు గలవు. సాధారణముగ అబలలు ఎప్పుడును దయకు పాత్రులు. అందునను గర్భవతు లగునప్పుడు విశేషించి, సంతోషప్రదము అగు జీవనమునకు అర్హులు. గర్భము ధరించినది మొదలు, తల్లియుఁ బిడ్డయును వేరుపడువఱకును, గర్భవతి జీవితము అసౌఖ్యభూయిష్ఠముగ నుండును. చాలవఱకును, ఆ అపాయములు దైవకల్పితము లైయుండును. దైవకల్పితములు మాత్రమే గాక, అతి బాల్యవివాహములు అత్తల అజ్ఞానము మున్నగు ననర్థము లధికముగఁ గలవు. అతిబాల్యవివాహమువలన (ప్రకృతి మిచ్చుట, వివాహ మగఁగా భర్తతో కాపురము చేయుట.) అత్యల్పవయస్కలగు స్త్రీలు గర్భిణు లగుచున్నారు. దీనఁ దల్లికిని పిల్లకును కూడ సంభవించు హానికి మేరలేదు. కావున ఈ విషయమున తెలియఁదగినవానిలో ముఖ్యమగునని ఇవి:-(1) క్లిష్టతర మగు ప్రసవము. (2) గర్భిణీస్త్రీ ప్రవర్తనము (౩) మలమూత్ర రక్షణము. (౪) దుస్తులు, వ్యాయామములు, విహారములు (౫) శస్త్రచికిత్స మున్నగునవి.

క్లిష్టతరమగు ప్రసవము

ఆరోగ్యవతియును, పూర్ణయౌవనవతియు నగు స్త్రీకి, ప్రసవవేదన మిక్కిలి తక్కువ. ఏలయన, అవయవములు అన్నియు, సరిగా ఎదిగియుండుటచేత, సుఖప్రసవము కలుగును. అటుగాక, మిక్కిలి చిన్నవయస్సుననే గర్భవతియగు స్త్రీకి, ప్రసవమునకు సంబంధించిన అవయవములు, సరిగా ఎదిగియుండకపోవుటచేత, ప్రసవసమయమున, శిశువునకో తల్లికో కొన్నివేళల ప్రాణహానియును సంభవించును, ఇంతియేకాక, దైవకృపవలననో, పురాకృతమువలననో ప్రసవించినను తనమంచి నే తాను ఎఱుఁగని స్త్రీ తనశిశువు నెట్లు సంరక్షింపఁ గలుగును? కావున బాల్యవివాహ పరిత్యాగ మను సంస్కారము సంఘమునకు కలుగువఱకు గాని, అథవా బహిష్కారభీతిచేత బాల్యవివాహముల నొనర్చినను, శరీరావయవములు (అస్థిపంజరము లోనగునవి) గట్టిపడువఱకు గాని, ప్రతీక్షింపకయే గర్భాదానము చేయుట, స్త్రీలవిషయమునను, శిశువులవిషయమునను, మహాపరాధము నొనర్చుటయే యగునని విన్నవించెదను.

గర్భిణీస్త్రీ ప్రవర్తనము

గర్భిణులకుఁ గల ఆహారవిహారముల నియమములను విచారింతము. ఆహారము:—గర్భవతి పుచ్చుకొనెడి ఆహారము, పరిశుభ్రమై, బలవర్ధకమై సులువుగా జీర్ణించునదై యుండవలెను. ఆహారబలము వలన కేవలము తానే గాక, లోని శిశువునుకూడ పోషింపవలెను. గనుక, కొంచెము అధికముగనే భుజింపవలెను. ఇట్లనుటచేత, అజీర్ణము చేయువఱకును తినుమని కాదు. కాని, నీరసము లేకుండునట్లు భుజింపవలెనని భావము. ఈ విషయములో, మన దేశములోని ఆచారములు—(అనాచారము లనిన బాగుండును) మిక్కిలి చెడ్డవి. గర్భిణికి నెల మసలుట నట్లుండ నిచ్చిన నింటిలో ఈఁగలు ముసురుట మాత్రము నిశ్చయము. సదుద్దేశముతో నైనను, గర్భవతికి "సూడిద" గా తెచ్చు వస్తువులకు మితిలేదు. చూచిపోవచ్చిన అమ్మలక్కలు, ఏకో ఒక పిండివంట తీసికొనిరాక మానరు. తెచ్చినవారి మనసు చిన్నబోవు నని యైనను, గర్భవతి తినకమానదు. వెంటనే, అజీర్ణము, వాంతులు మున్నగునవియును, రాకమానవు. కావున, మొహమోటపడి ఆహారవిషయమున అశ్రద్ధఁ గైకొనినచో ఆపదలకు బద్ధులుకావలసి వచ్చును.

ఆహారము వేళకు, మితముగ భుజింపవలెను. అందునను, "కంది గుండ, మినపసున్ని" ఇత్యాదు లగు గురుపదార్థములకంటె, పాల ఓళ్లిలు, క్షీరాన్నము, పాలు మొదలగు ద్రవపదార్థములనే ఎక్కువగ భుజింపవలెను. కాఫీ, టీ, మొదలగు నిషావస్తువులు సాధ్యమగువఱకు వదలిపెట్టవలెను. కాని, ఇప్పటి మన నాగరకస్త్రీలు, ఇవి లేనిచో బొత్తిగ, శయ్యనుండి లేవజాలరుగదా! కావున, తగుమాత్రముగ సేవించినను హానిలేదు. విస్కీ (Wisky) బ్రాందీ (Brandy) మొదలగు మద్యముల అలవాటులు మన స్త్రీలకు లేకున్నను, రాను రాను సహవాసదోషమువలన పట్టుబడుచున్నవి. వీనిని, ప్రసవించువఱకైనను బొత్తిగా విడిచిపెట్టవలెను. పోర్టువైను (Portw ne) మొదలగునవి ఎట్లున్నను మన కనావశ్యకములే! ఇది శరీరములోనికి ప్రవేశించు ఆహారమును గూర్చిన విషయము. ఇఁకను శరీరమునుండి బయలుకు పోవువానిఁ గూర్చి చర్చింతము. శరీరమునుండి పోవు వ్యర్థపదార్థములలో, మలమూత్రస్వేదములు ముఖ్యములు. కావున, ఇవి ప్రవహించు మార్గములను జాగ్రత్తగా కాపాడవలెను.

మలవిసర్జనము:—మనము భుజించు పదార్థములలో చాల భాగము వ్యర్థమై, మలరూపమున దేహమునుండి వెలువడుచున్నది. ఆ యాహారము ఆమిషము అనామిషము అని ద్వివిధము. శాకాహారము (అనామిషము) దేహమునకు బలము కలిగించు సారము తక్కువ గలిగి, ఎక్కువభాగము, విశేషమార్పు చెందకయే, మలరూపమున వెలువడుచున్నది. కాని, మాంసాహారము (ఆమిషము) "మాంసం మాంసేన వర్ధతి" అన్నట్లు చాలభాగము జీర్ణమై, కొంచెముమాత్రమే పైకిపోవును. అనఁగా, శాకభుక్కులకంటెను మాంసభుక్కులకు, మలము తక్కువ. మలబద్ధకము ఎక్కువ. అందునను పురుషులకంటె స్త్రీలకు

మెందు. దీనికి కారణములు వారి దేహ తదవయవ నిర్మాణములే! గర్భవతికి విశేషించి మలబద్ధము కలుగుటకు ఒక కారణము కలదు. గర్భము దినదిన ప్రవర్ధమానమై పిల్లతిత్తిని నొక్కి, ప్రవాహము నాపి కదలికను ఆటంకపఱచి, మలబద్ధముఁ గలిగించును. పాశ్చాత్త్యసంఘ సంస్కర్తలును, స్త్రీ స్వాతంత్ర్యవాదులును, ఎట్లు వాదించినను స్త్రీ పురుషుల దేహతత్త్వములో విశేషభేద మున్నదనుట నిస్సందేహము. మఱియును, గర్భధారణమువలన స్త్రీతత్త్వము, అనేకములగు మార్పులను పొందుచుండును. ఇట్టిస్థితిలో గర్భిణీస్త్రీల మలబద్ధమును వారించుటకై ఔషధములను ఈయకూడదు. కాని భోజనమునందే కొలదిపాటి మార్పులను చేసినఁ జాలును. మాంసాహారలగు స్త్రీలు, ఆకుకూరలు మొదలగువానిని తినిన సుఖముగ సకాలమునకు విరేచనము అగును. ప్రతిదినము, పరుండబోవునపుడు, ఒక పెద్ద గళాసు (సుమారు. ¼ శేరు) — నీళ్లు త్రాగినను మంచిదే. ఈ సాధనములు ఉపయోగింపనిచో సుమారు చిన్న ఉగ్గుగిన్నెడు చిట్టాముదమును పరుండునప్పుడు సేవించుట యుక్తము. ఆముదము ఇష్టములేనివారు పారలీన్ అను ఇంగ్లీషు ఔషధమును ఒక ఔన్సు తీసుకొనవచ్చును "కాస్కారా సాగ్రడ" "కసాగ్రా" "అక్వాపీరియా" మొదలగునవి కూడ తగిన మోతాదులుగా పుచ్చుకొనవచ్చును. కాని ఎప్పుడైనను సరియే నేపాళం లాంటివానిని సేవింపరాదు.

మూత్ర విసర్జనము:— గర్భవతికి మూత్ర విసర్జనము సరిగా నున్నదియును లేనిదియును, జాగ్రత్తగ గమనింపవలెను. గర్భస్థ శిశువునందలి మల పదార్థములు కూడ, తల్లి మూత్రము ద్వారముననే పోవలెను. కాబట్టి, ఒకొక్కప్పుడు, శక్తిలేని కతన, మూత్రావయవములకు జబ్బుచేయును. మూత్రము తగ్గుచున్నదని తోచినయెడల, వెంటనే మూత్రమును వృద్ధిచేయఁ బ్రయత్నింపవలెను మూత్రవృద్ధికై 2 లేక, 3 శేర్ల నీళ్లు త్రాగించవలయును. లేక సోడానుగాని, బార్లీ నీళ్లనుగాని, ఇవ్వవచ్చును, ఈ చికిత్సవలన ప్రయోజనములేనిచో ఆలస్యము చేయక, వైద్యునికి చూపవలెను. నీరు పరీక్ష చేయించవలెను. మూత్రములో "అల్బ్యుమిను" అను పదార్థము ఉన్నట్లు పరీక్షకులు చెప్పినచో తగిన చికిత్స చేయించవలెను. ఇట్టి స్థితిలో ఔషధముకన్న పథ్యము ముఖ్యము. గనుక అన్నము పెట్టుట మాని, పాలు బార్లీ నీళ్లను మాత్రమే ఈయవలయును. లేనిచో గర్భిణీస్త్రీలకు సంభవించు మహోపద్రవములలో నొకటియగు "Eclampsia" వ్యాధి రావచ్చును. ఈ జబ్బువచ్చిన యెడల తల్లికిని పిల్లకును కూడ, విశేషహాని. నూటికి, 30 మంది స్త్రీలును, 70 పిల్లలును చనిపోవుట వాడుక. ఇంతటి భయంకర వ్యాధిని సృష్టించినను, దయామయుఁడగు సర్వేశ్వరుఁడు, "గ్రుడ్డిలో మెల్ల" అన్నట్లు, ముందుగ జాగ్రత్త వహించుటకు మనకు కొన్ని ఆధారములను కల్పించి యున్నాడు. ముఖ్యముగ మూత్ర పరీక్ష జేసి, అందు అల్బ్యుమిన్, గుర్తించిన తోడనే, తగిన చికిత్సను చేయించిన ఈ జబ్బురాదు. కావున, 7 వ మాసము దాటిన వెనుక, అనుమాన మున్నను, లేకపోయినను, 15 దినముల కొకసారి, గర్భిణీస్త్రీలమూత్రమును పరీక్ష చేయుట వైద్యునికి విధి. అట్లుచేయని యెడల ఆ వైద్యుడును, ఆమె బంధువులును, అపరాధులనుటకు సందియములేదు. ఈ పరీక్షవలన కష్టములేదు. పరీక్షయన్ననో మిక్కిలి సులభమైనది. వలయు సామగ్రియును బహుతక్కువ. రెండునిమిషములకంటె ఎక్కువ కాలమవసరములేదు. పరీక్షవలన వైద్యునికిని, స్త్రీకిని గలుగు మనోవిశ్రాంతికి మేఱలేదు. ఇంతపాటి ప్రయత్నముచేత, వందలకొలది స్త్రీలను, వేలకొలది శిశువులను, మృత్యువు బారినుండి తొలగింపవచ్చును. స్వేదమును గూర్చి ఒక్కింతవ్రాసి ఈ భాగమును ముగించెదను. రక్తము శుభ్రపడుటకు ఇది యొక ముఖ్యమార్గము. కావున దినమును స్నానమును అవశ్యము చేయవలయును. ఉష్ణోదకము ప్రధానము. శీతోదకమైనను సరియే. దుస్తులు:— ఈవిషయమునందు ప్రాచీనమునుండి వచ్చుచున్న మన స్త్రీల వస్త్రధారణ పద్ధతి చాల యుక్తముగానున్నది. గర్భముఁదాల్చిన స్త్రీకి నడుముచుట్టును ఏదియు బిగువుగా నుండకూడదు. వడ్డాణములు, బెల్టులు (Belto) బిగించి కట్టుగాగరాలు, గొంతుక నడుము మొదలగువానిని నొక్కివేయు జాకెట్టులును శ్రేయస్కరములు కావు.

వ్యాయామములు

గర్భవతికి భుజించినది జీర్ణమై దేహమునకు దార్ఢ్యము నిచ్చుటకు తగుమాత్రము వ్యాయామము ఉండవలెను. వ్యాయామములలో, గృహకృత్యములలో, ఆయాసము లేనిపనులఁజేయుట, సాయంకాలము 1 గంట చల్లగాలిలో మెల్లగానడచుట మొదలగునవి మంచివి యగును. కాని గర్భవతిని, "కుంది"వలె నొకచూల కూర్చుండబెట్టుట మంచిదికాదు. జనసమ్మర్దముకలిగి, బొగ్గుపులుసు వాయువుతో నిండియుండెడు నాటకములకు, సినిమాలకు, స్వామి కల్యాణమహోత్సవము మొదలగువానికి, పోరాదు. ఏలయనఁగా సాధారణముగా— కోవెల గర్భ గుడిలోనుండుగాలి భక్తులకు తత్క్షణమే ముక్తి నొసఁగజాలియుండును ఈ సందర్భమునందు గర్భవతికి సంయోగము గర్హ్యమనుట ముఖ్యముగా జ్ఞప్తినుంచుకొనవలయును. శస్త్రచికిత్స గర్భవతికి కూడునా కూడదా? యనిన, వీలైనయెడల ప్రసవమగు తరువాతి వఱకును, నిలుపుట శ్రేయస్కరము. చికిత్స తప్పనిచో, మత్తుమందును (Anes thesia) ఇచ్చియే చేయవలెను. మత్తుమందు యొక్క చెడుగుణములు శిశువునకు సోకినను, జాగ్రత్తగా చికిత్సను నడపినచో హాని వాటిల్లగు.

తల్లియొక్క మనోవికారములు, పిల్లలయందు పరిణమించు ననుటకు కొన్ని ఆధారములు గలవు. కాని నిశ్చయముగా జెప్పుట కష్టము. సంతోషము, దుఃఖము, కోపము, మోహము, మొదలగు నవస్థలకును మనుజుని, ఆకలి, నిద్ర, మొదలగు నవస్థలకును కొంతవఱకు సంబంధము కలిగియుండుట యెల్లరకును తెల్లమే! నిశ్చయము తెలియని యంశమును గూర్చి యోచించినపుడు, లేదను కొనుటకంటె, ఉన్నదనుకొని, ప్రవర్తించుట మేలు. కావున గర్భవతి యగు స్త్రీకి, విషాదము లేకుండ జేసి, మనస్సునకు ఆనందము కలుగునట్లు నడచి, దేహారోగ్యముఁ గాపాడిన, ఆ తల్లియొక్కయు, ఆవెనుక నవతరించు అర్భకుని యొక్కయు కృతజ్ఞతకు, అమ్మలును, అత్తలును, అర్హులని ఆలోచించుచున్నాను. ఇప్పుడిప్పుడు దొరతనమువారి ప్రోత్సాహము వలన, మన దేశమందంతటను, గర్భవతులకును, శిశువులకును సంరక్షక సంఘములు ఏర్పడుచున్నవి. సర్వేశ్వరుడు ఆ సంఘములకును, ప్రోత్సాహకులకును, అభ్యుదయము నొసంగుగాక"

నియోజకగణ గుణ నిర్ణయము

గోవిందరాజు వేంకటకృష్ణరావు గారు

నూతన భారత రాజ్యాంగ సంస్కరణముల ఆక్టు ననుసరించి శాసనసభలకు ఎన్నిక లీ సంవత్సరము నవంబరు నెలలో జరుపుటకు ప్రభుత్వమువారు నిశ్చయించినట్లు ప్రకటింపఁబడెను. శాసనసభలందు సభ్యు లెంతమంది యుండవలయునో, ఏవిధముగ ప్రాతినిధ్యములను విభజింపవలయునో మున్నగు ముఖ్యవిషయములు సౌతుబరో సంఘమువారి చర్చతో ముగియలేదు. సంయుక్త సంఘమువారు కొన్ని మార్పులను సూచించి రని తెలియుచున్నది. ప్రాతినిధ్యనిర్ణయము ఇండియా ప్రభుత్వమువారికి విడిచిపెట్టితి మనియు, దానిని వారు విస్తరింపవలయునే గాని సంకోచింపఁగూడ దనియు సంయుక్తసంఘమువారు సూచించిరి. ఇట్టి తరుణమున ప్రజలు తమ వాంఛితములను బహిరంగముగఁ దెల్పవలయును.

మాంటాగూ నివేదికయందు రెండు ముఖ్యసూత్రములు ప్రతిపాదింపఁబడెను. ఆ సూత్రముల గురించి ప్రజలలో నెక్కువ భిన్నాభిప్రాయములు లే వని చెప్పవచ్చును. ఆ సూత్రము లెవ్వి యనః—

(1) ప్రత్యక్షపు టెన్నికలపద్ధతి నెలకొల్పుట.

(2) నియోజక గణ నిర్మాణమును సాధ్యమైనంతవఱకు విశాలముఁ జేయుట.

ఈ సూత్రములను ఏదేశమునకు గాని, ఏదేశపు భాగముల కైనను గాని వర్తింపఁ జేయునపుడు, ఆయా దేశములయొక్కయు, ఆయా దేశపు భాగములయొక్కయు వివిధపరిస్థితులఁ గూడ నాలోచింపవలయును. నియోజకగణనిర్మాణము ఎక్కువ విశాలముగ నుండవలయు ననియు, వివిధజాతులవారికి ప్రత్యేకప్రాతినిధ్యము నొసంగవలయు ననియు, ఇట్టి స్థితిలో ఇప్పుడు హైందవులకు బాధ్యతాయుతప్రభుత్వము నొసంగుట అసంభవ మనియు కొందఱు విమర్శకులు వాక్రుచ్చిరి. ప్రథమమున నియోజకగణ నిర్మాణ మంత విశాలముగ నుండకున్నను కొంతకాల మయినతరువాత నెంతయో విపుల మగు నని చరిత్ర స్పష్టపఱచినది. యాకొసక్ గారు చెప్పినటులు మొట్టమొదట బాధ్యతాయుతప్రభుత్వ మాంగ్లదేశమున 1830వ సంవత్సరమున నెలకొల్పఁబడినది. కాని విశాల మగు నియోజకగణ నిర్మాణమునకు 1832 వ సంవత్సరమున ఆంగ్లదేశమునఁ బునాది వేయఁబడెను. మధ్యతరగతులవారి అధికారసంపత్తి 1832 వ సంవత్సరపు ఆక్టువలన నెక్కువగఁ బెరిగెను. అప్పుడు భూస్వాములే ప్రజల సభానియోజనములను తమ యధీనమం దుంచుకొనిరి. 1867 1883, 1884 సంవత్సరముల సంస్కరణపు ఆక్టులవలన కార్మికుల కందఱకును నియోజకబాధ్యత లియ్యఁబడెను. కాని 1918 వ సం[illegible]త్సరపు ప్రజాప్రాతినిధ్యపు ఆక్టు ప్రకారము 80 లక్షలమంది [illegible]లకు (స్త్రీలతో సహా) ఎన్నికహక్కు లొసగఁబడెను. 1918 [illegible] సంవత్సరమునకు ముందు యునైటెడ్ కింగ్డమ్‌లోని నియో[illegible] సంఖ్య 1,370,793 కన్న నెక్కువ లేదు. 1910 వ సంవత్స[illegible] 80 లక్షలమంది నియోజకు లుండిరి. గడచిన సంవత్సరము [illegible] ప్రజల సభానియోజనలకు స్త్రీలతోసహా 180 లక్షల మంది [illegible] 1831 వ సంవత్సరమున నాంగ్లదేశమున జనసంఖ్య 330. లక్షలు, ఇప్పుడు 450 లక్షలు. పైవిషయములను బాగుగ పరిశీలించిన, [illegible] నెమ్మదిగ జరిగిన దని తేలుచున్నది. ఆ విధముగనే భారతదేశ[illegible] కూడ ప్రథమమున విశాలమయిన నియోజకగణము నేర్పఱచుట దుర్లభము. కాని నియోజకగణము తక్కువగను విశాలముగను [illegible] నుండుటచే బాధ్యతాయుతప్రభుత్వమును త్వరలో నెలకొల్పుట యసంభవ మని కొంద ఱనవచ్చును. అట్లనుట తెలివిలేమివేఁ గాని వేఱు కాదు. దేశస్థితుల ననుసరించి నియోజకగణనిర్ణయము విశాలముగ నేర్పఱుపవలయును.

కాంగ్రెసులీగు విధానము చెన్నరాజధాని శాసనసభాసభ్యుల సంఖ్య 125 అని యేర్పఱచినది. సౌతుబరో సంఘమువారు 120 అని సూచించిరి. చెన్నరాజధాని శాసనసభాసభ్యుల సంఖ్య నిర్ణయింపక మునుపు ఈ క్రింది పట్టీలో నుదాహరించిన అన్యదేశముల ప్రాతినిధ్యసభలలో సభ్యులసంఖ్య యె ట్లున్నదియుఁ దెలిసికొనుట యుక్తము. ఇది చాలవఱకు మనకుఁ దోడ్పడును.

క్రింద నుదాహరించిన శాసనసభ లన్నియు సాధారణముగ మన రాష్ట్రీయసభలను పోలియుండును. బ్రిటిషు సామ్రాజ్యములోని స్వపరిపాలనముగల దేశములలో ప్రతి 4000 మంది ప్రజ లొక ప్రతినిధిని ఎన్నుకొనుట మొదలు ప్రతి 28,000 మంది ప్రజ లొక ప్రతినిధి నెన్నుకొను ప్రజాప్రాతినిధ్యపు పద్ధతులు గలవు. చెన్నరాజధానిలోనంత ప్రజాసంఖ్య గల యునైటెడ్ కింగ్డములో ప్రజల సభకు ప్రతి 67,000 మంది ప్రజలు ఒక ప్రతినిధి నెన్నుకొనెదరు. కావున నా పద్ధతి ననుసరించిన చెన్నరాజధానికి 600 మంది సభ్యులు గల శాసనసభ ఉండవలె నని కోరుట అనుచితము కాదు. కాని, ప్రస్తుతపు మార్పునందు చెన్నరాజధాని నూతనశాసనసభాసభ్యుల మొత్తము 200 మందికన్న తక్కువయుండగూడదు. ప్రత్యేకప్రయోజనములకును మహమ్మదీయసోదరులకును ప్రత్యేకప్రాతినిధ్య మిచ్చునపుడు, శాసనసభయందు 200 కన్న తక్కువ యున్న

యెడల విశాల మగు నియోజకగణ ముండకపోవుటయే గాక నియోజకసమస్య యంతయు క్లిష్టమై సంకుచిత మగును. ప్రజలలో నశాంతి యుద్భవించును.

దేశము	జనసంఖ్య	సభ్యులసంఖ్య	ఒక సభ్యునికి ప్రాతినిధ్యము కొంద ప్రజలసంఖ్య
యునైటెడ్ కింగ్డమ్	45,370,580 (1911 సంIIలో)	670	67,000
క్విబెకు	2,316,417 (1915-16 సంIIలో)	83	28,000
విక్టోరియా	1,399,779 (1916 సంIIలో)	65	21,500
నేటాలు	98,144 (1911 సం లో తెల్లవారు)	25	4,000
ట్రాన్స్వాలు	420,562 (1911 సంIIలో తెల్లవారు)	36	11,000
ప్రష్యియా	40,165,2.9 (1910 సంIIలో)	443	96,000
బవేరియా	6,887,291 (1910 సంIIలో)	163	38,000
జపాను	55,965 292 (1916 సంIIలో)	381	135,000
వాషింగ్టన్	15,341 (1916 సంIIలో)	96 (1918 సంIIలో)	137
అయోవా	2,220,321 (1916 సంIIలో)	108	20,558
ఓహియో	5,008,627 (1916 సంIIలో)	128	39,997
న్యూయార్కు	10,273,375 (1916 సంIIలో)	150	68,489

శాసనసభయందు కాంగ్రెసులీగు విధానము ననుసరించి 4/5 వంతులు ప్రజాప్రతినిధు లుండవలయును. కావున 200 మంది శాసన సభ్యులలో 160 మంది ప్రజాప్రతినిధులై యుండవలెను. మిగిలిన 40 మందియు నుద్యోగులును దొరతనపు నియామకసభ్యులు నైయుండ వలెను.

దొరతనమువారికి విడువబడిన 40 ప్రాతినిధ్యస్థానములలో 10 అధికారులకు చెందియుండును. ఆ స్థానములకు దొరతనమువారు అధికారులను నియమింపవలయును. ఈ సంఖ్య సరిపోవును. ఏలయన చాలవఱకు శాఖలన్నియు మంత్రుల యధీనము చేయఁబడును. మిగిలిన స్థానములకు ప్రభుత్వమువారు అనధికారసభ్యులఁ జేర్కొన వలయును. ఈ విషయమునఁ బ్రస్తుత మవలంబించు పద్ధతి అసంతృప్తికరముగ నున్నది. వెనుక బడిన జాతులవారికి సరియగు ప్రాతినిధ్యము లేకున్న నట్టి సమయములందు దొరతనమువారు సభ్యులను ఆయాజాతులనుండి నియామకముఁ జేయవలయును. అంతియగాని నిరంకుశత్వముతో తమ యిష్టము వచ్చినట్లు గావించుట అవ్యక్తము.

ప్రజాప్రాతినిధ్యస్థానముల నీక్రింద సూచించిన పద్ధతిని విభజింపవలయును.

(1) పురపాలక సంఘపు టావరణములలో నున్న ప్రజలచే నెన్నుకొనబడిన ప్రతినిధుల మొత్తము 26 (2) పురపాలక సంఘపు టావరణములలో లేని ప్రజలచే నెన్నుకొనబడిన సభ్యుల మొII 68 (3) మహమ్మదీయ ప్రతినిధులు 27. (4) స్వల్పసంఖ్యాకులచేతను వెనుకఁబడిన జాతులవారిచేత నెన్నుకొనబడినసభ్యులు9. (5) యూరోపియను వర్తకవ్యాపారపరిశ్రమలవారి ప్రతినిధులు 8. (6) హైందవ వర్తక వ్యాపారపరిశ్రమలవారి ప్రతినిధులు 3. (7) జమీందారీ ప్రతినిధులు 2. (8) చెన్నపట్టణ విశ్వవిద్యాలయ ప్రతినిధులు 2. మొత్తము 160.

సామాన్యప్రజలచేఁ బంపఁబడు ప్రతినిధుల మొత్తము 114 కన్న తక్కువ యుండఁగూడదు. చెన్నరాజధాని ఆఱు దేశభాగములుగను న్యాచురల్ డివిజన్సు 25 జిల్లాలుగను (ఆర్ జెంగో యను చిన్న జిల్లాను మలబారుతోఁ గలుపవచ్చును), 3 మన్యములుగను భాగింపఁబడి యున్నది. రాజధానిలోని ప్రజల నందఱిని రెండు భాగములుగ విడఁదీయవచ్చును. ఒక భాగమువారు పురపాలకసంఘపు టావరణములలో నున్నవారు. రెండవభాగమువారు గ్రామములలోను పురపాలకసంఘములు లేని చిన్నచిన్న పట్టణములందును నివసించుచుండిరి. విద్యావంతులును, ఉద్యోగులును పురపాలకసంఘములు గల స్థలములందు నివసించుచుండుటచేత వారి ప్రాతినిధ్యము ప్రత్యేకముగ నుండుట సమంజసము. అట్లొనర్చుట ప్రస్తుతపద్ధతి ననుసరించి యుండుటయే గాక ఆంగ్లదేశపు ప్రాతినిధ్యపద్ధతి ననుసరించియు నుండును.

చెన్నరాజధానిలో పురపాలక సంఘపు టావరణములలో నున్న ప్రజలసంఖ్య 2,661,073. వీరికి ప్రాతినిధ్య మిచ్చు పద్ధతి యెట్లుండవలయు ననిన ప్రతి లక్షమంది ప్రజలును నొక సభ్యుని నెన్నుకొనునట్లును, (60,000 సంఖ్యకు తక్కువగా నున్న ప్రజల లెక్కలోనికి తీసికొన నవసరము లేదు) ప్రతి దేశభాగములోని పురపాలక సంఘపు టావరణము లన్నియుఁ గలిసి యొక నియోజనస్థానముగను (Constituency); అందు చెన్ననగరము ప్రత్యేకనియోజన ప్రదేశముగను నిర్ణయించుట సమంజసము. అట్లు గావించినచో నిర్విఘ్నమున నుండును.

(1) తూర్పుకోన (ఉత్తరము) 5; (2) దక్కను 1; (3) చెన్నపట్టణము 5; (4) తూర్పుకోన (మధ్యము) 5; (5) తూర్పుకోన (దక్షిణము) 7; (6) పడమటి కోన 3; మొత్తము 26.

కావున పురపాలకసంఘపు టావరణములలో నున్న ప్రజలు 26 గురిని పంపెదరు. సభ్యుల సంఖ్య యెక్కువ యని కొందఱనవచ్చును. గాని రాజధానిలోని ప్రజాహిత జీవనముఁ జేయువారును విద్యావంతులును ఉద్యోగులును నున్నగువారి ప్రతినిధు లగుటచే అంత యెక్కువ యని తలపోయుట మంచిది కాదు.

ఇంకను పారిశుద్ధ్యసంఘపు టావరణములలో లేని ప్రజల ప్రాతినిధ్యమును గుఱించి యోచించెదము. చెన్నరాజధాని 3 మన్యములుగను (ఏజెన్సీస్) 24 జిల్లాలుగను (చిన్నజిల్లా యగు ఆర్ జెంగోను మలబారుతోను కలుపవచ్చును), భాగింపఁబడినది. చెన్నపట్టణము ఈనిర్ణయములోనికి రాదు. ప్రతినిధుల విషయములో ప్రతి జిల్లాయును ప్రత్యేకప్రాతినిధ్యము నొందుట శ్రేయస్కరము. సౌతుబరో సంఘమువా రెందువల్లనో మన్యములకు ప్రాతినిధ్య మీయ లేదు. అట్లు గావించుట అన్యాయ్యము. వానికికూడ ప్రాతినిధ్యస్థానముల నొసంగవలయును. ఈ తరగతి ప్రజలకు ప్రాతినిధ్యపద్ధతి, ప్రతి 5 లక్షలమంది కొక ప్రతినిధి యుండునట్లేర్పరుపవలయును. (60,000 మంది ప్రజలకు తక్కువగల సంఖ్య లెక్కగొనుట అనవసరము). ఈ విధముగ ప్రాతినిధ్య మొసంగినయెడల ప్రతి జిల్లాకును నీ క్రిందఁ బొందుపఱచిన ప్రాతినిధ్యస్థానములు లభించును.

జిల్లా పేరు	జనసంఖ్య	ప్రతినిధులసంఖ్య
గంజాముమన్యం	580,466	1
విశాఖపట్టణంమన్యం	1,020,151	2
గోదావరిమన్యం	206,902	1
గంజాము	1,803,148	4
విశాఖపట్టణము	2,058,768	4
గోదావరి	1,348,430	3
కృష్ణా	1,884,725	4
గుంటూరు	1,625,541	4
నెల్లూరు	1,294,906	3
కడప	876,[illegible]91	2
కర్నూలు	892,929	2
బళ్లారి	902,835	2
అనంతపురము	954,766	2
చిత్తూరు	1,222,041	3
చెంగల్పట్టు	1,340,5 8	3
దక్షిణ ఆర్కాటు	2,284,665	5
ఉత్తర ఆర్కాటు	1,766,589	4
సేలం	1,707,537	4
కోయంబత్తూరు	2,052,856	4
తంజావూరు	2,129,014	5
తిరుచనాపల్లి	1,940 194	4
మధుర	1,738,818	4
రామ్నాడు	1,629,867	4
తిరునల్వేలి	1,650,725	4
నీలగిరి	89,856	1
మలబారు	2,814,145	6
దక్షిణ కనరా	1,146,8'5	3

కాంగ్రెసు-లీగు విధానము ననుసరించి మన మహమ్మదీయ సోదరులకు ప్రత్యేకప్రాతినిధ్యము నొసంగవలయును. సంయోగ సంఘమువారును సౌతుబరో సంఘమువారును కాంగ్రెసు-లీగు విధానము నీ విషయమం దామోదించిరి. మహమ్మదీయసోదరులకు 27 ప్రాతినిధ్య స్థానముల నొసంగవలయును. వారి ప్రాతినిధ్య పద్ధతి యెట్లుండవలయు ననిన ప్రతి లక్షమంది ప్రజల కొక ప్రతినిధియు (60,000 లకు తక్కువయగు జనసంఖ్య లెక్కలోనికిఁ దీసికొనుట అనవసరము) ప్రతి దేశభాగమును నొక నియోజనప్రదేశముగను ఏర్పఱుపవలయును, అట్లు చేసిన ఈ క్రిందివిధముగ నుండును.

తూర్పుకొన (ఉత్తరము) 3; దక్కను 4; తూర్పుకొన (మధ్యము) 4; (దక్షిణము) 5; పడమటి కొన 11; మొత్తము 27.

మన్యములలో మహమ్మదీయులు చాల తక్కువగ నుండుటచే వారిని తూర్పుకొన (ఉత్తరము) భాగము వారితోఁ గలిపి సభ్యుల నెన్నుకొను స్వాతంత్ర్య మొసంగవలయును.

యూరోపియను వర్తకపరిశ్రమలవారికి మూఁడు ప్రాతినిధ్య స్థానముల నీయవలయును. కాని ప్రస్తుతపద్ధతి ననుసరించి ఎన్నిక స్వాతంత్ర్యము నొసంగఁగూడదు. దీనివలన నెన్నియో నష్టములు సంభవించుచున్నవి. ఎన్నికహక్కు సంఘముల కొసంగఁగూడదు. కొంత ఆదాయపుపన్ను నిచ్చుచు, ఏపరిశ్రమకైనను, వ్యాపారమునకైనను జెందిన యూరోపియను లందఱు ఎన్నికహక్కు కల్గియుండవలయును. ఎంత ఆదాయపుపన్ను నిచ్చువారికి ఎన్నికహక్కును ఈయవలయునో వారే నిశ్చయించుకొనవలయును. యూరోపియను వర్తకపరిశ్రమలవా రెవ్విధమున ప్రతినిధుల నెన్నుకొనెదరో అట్లే హైందవవర్తకపరిశ్రమలవారు కూడఁ జేయవలయును.

భూస్వాములకు ప్రత్యేకప్రాతినిధ్య మొసఁగ నక్కఱ లేదు. ఏలయన, వారు సామాన్యప్రజలతో కలిసి సభ్యుల నెన్నుకొనవచ్చును. జమీందారులకు రెండు ప్రాతినిధ్యస్థానముల నొసంగవలయును. చెన్నరాజధాని ఉత్తరభాగములోని జమీందారు లందఱు నొకనిని, దక్షిణభాగమువా రొకనిని ఎన్నుకొనవలయును.

చెన్నపట్టణము విశ్వవిద్యాలయమువా రిద్దఱుసభ్యుల నెన్నుకొనెదరు. అనధికార యూరోపియనుజాతివా రందఱు (Non-official European Community) ముఖ్యముగ వర్తకమందును పరిశ్రమలందును కృషిని సల్పువారై యున్నారు. వీరికి ప్రత్యేకప్రాతినిధ్య మొసంగఁబడినది. కాని వీరిలో నింక నితరవృత్తులందు కృషిసల్పువారు సామాన్యప్రజలతోఁబాటు ఎన్నికలలో పాల్గొనవచ్చును. ప్రత్యేకప్రాతినిధ్య మిమ్మని వీరును కోరవచ్చును. కాని ఒకజాతివారికి రెండు పర్యాయములు ప్రత్యేకప్రాతినిధ్య మిచ్చుట అసమంజసము, అన్యాయ్యము.

పండలకొలఁది బ్రాహ్మణబ్రాహ్మణేతర సంఘము లు గలవు. ఈ సంఘము లన్నిటికిని ప్రత్యేకప్రాతినిధ్యముఁ గల్పించుట దుస్తరమగు పని యని వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. ఈవ్యాసమం దింకొకస్థలమునఁ జెప్పబడిన యెన్నికస్వాతంత్ర్యలక్షణములఁ బరిశీలించిన నియోజకగణ మంతయు బ్రాహ్మణేతరమయమై యుండు నని స్పష్టపడును. కనుక అధికసంఖ్యాకులు వారి హక్కులను సులభముగఁ గాపాడుకొనవచ్చును. కాని వివాదపరిష్కారమునకు సంయుక్తసంఘ

మువారు బ్రాహ్మణేతరులకు ప్రత్యేకప్రాతినిధ్య మొసంగ నిశ్చయించిరి. ఇందుకొఱకు కొన్ని స్థానములు ప్రత్యేకించి యుంచఁబడును. స్థానముల సంఖ్యను గుఱించియు, ప్రత్యేకింపవలసిన పద్ధతిని గుఱించియు బ్రాహ్మణబ్రాహ్మణేతరులు తమలోఁ దాము సంప్రతించుకొని నిర్ణయించుకొనవలసిన దనియు, నట్లు వారిలోవారికి సమాధానము కుదురనియెడల హైందవకేంద్రప్రభుత్వమువారిచే నియమింపఁబడెడి మధ్యవర్తిమూలమునఁ బరిష్కృతము గావింపఁబడు ననియు సంయుక్త సంఘమువారు సూచించిరి. మూఁడవవారెవ్వరు లేకుండ బ్రాహ్మణులును బ్రాహ్మణేతరులును గలిసి స్నేహభావముతో సమాధానమును గుదుర్చుకొనుట శ్రేయస్కరము. అందులకుగాను శాసనసభకు ప్రతిజిల్లా నుండియు ఒక్క బ్రాహ్మణుని ప్రతినిధిగ నెన్నుకొనుపద్ధతి నేర్పఱచిన యుక్తమని నాకుఁ దోఁచెడిని. అప్పుడు శాసనసభలో 25 గురు బ్రాహ్మణప్రతినిధు లుందురు. మిగిలినవారు బ్రాహ్మణేతరులై యుందురు. ఈపద్ధతిని బ్రాహ్మణేతరసోదరు లామోదించెద రని తలంచెద.

అల్పసంఖ్యాకులకును, వెనుకఁబడిన జాతులవారికిని తొమ్మిది ప్రాతినిధ్యస్థానము లీయఁబడును. అందు నాల్గుస్థానములు హిందూదేశ క్రైస్తవులకును, ఒకస్థానము ఆంగ్లోహైందవులకును నీయఁబడును. వెనుకఁబడినజాతులనుండి ప్రతినిధులను దొరతనమువారు నియమింపవలయు నని మాంటాగూనివేదికము సూచించెను. అట్లే చేయుట యుక్తమని సౌతుబరోసంఘమువారును, సంయుక్తసంఘమువారును సూచించిరి. అట్లొనర్చుట బాధ్యతాయుతప్రభుత్వమూలబీజమును నిర్మూలమొనర్చుట యనియే చెప్పవలయును. దొరతనమువారిచే నియమింపఁబడుసభ్యులందు ప్రజలకు నమ్మక ముండకపోవుటయేగాక, కొన్ని సంవత్సరములకు ఆజాతులవారు క్షీణదశలోనికివచ్చెదరని చరిత్ర అనంతముఖముల నుద్ఘోషించుచున్నది. కావున శాసననిర్మాణసభ్యుల నెన్నుకొను స్వాతంత్ర్యము నీయవలయును. అందు ముఖ్యముగా నిమ్నజాతులవారికి 4 ప్రత్యేకప్రాతినిధ్యస్థానము లొసంగవలయును. వారికి ఆస్తియు, చదువును లేకుండుటచే నెట్లు ఎన్నికహక్కును గల్గఁజేయుట అని కొందఱు వితర్కింపవచ్చును. ఈ సందిగ్ధస్థితినుండి తప్పించుకొనుటకు, నిమ్నజాతుల ప్రతినిధులను ఆయాజాతులనుండి నియుక్తసభ్యులు నియమింపవలయునని నిర్ణయించినచో సమంజసముగ నుండును. సరియైన ప్రాతినిధ్యము ప్రస్తుతము లేకున్నను, అట్లొనర్చినచో, మార్గాంతరము లేవియుఁ గలుగ వని తోఁచెడిని.

ప్రతినిధుల నెన్నుకొనుట కెవ్వరికి హక్కు నొసంగవలయు నో యోజించెదము. అందఱికిని ఎన్నికహక్కు నొసంగుట Universal Suffrage) భావ్యమని తలంచెదను. కాని కొందఱది అసంభవ మని తలంపవచ్చును. అది అసంభవము కా దని నొక్కి చెప్పఁగలను. డెన్మార్కు, రష్యాదేశములందు అందఱికిని వోటిచ్చు అధికారము గలదు అందఱును వోటు గల్గియున్నపుడే ప్రజాస్వామ్యపు నామము సార్థకమగును. కాని ప్రస్తుతపరిస్థితులందు దానిని మన మొక ఆదర్శముగ నుంచుకొని కృషి సల్పుట పురోభివృద్ధిసూచకము. అక్షరజ్ఞు లందఱికిని ఎన్నికస్వాతంత్ర్య మిచ్చిన మంచి దని కొందఱు విమర్శకులు వాకొనిరి. అట్లొనర్చిన 20 లక్షలమందికి నియోజకస్వాతంత్ర్యము ఇయ్యఁబడును. అట్లుచేయుట చాల అసాధ్యమని వేఱుగఁ జెప్ప నక్కఱలేదు. కావున, ఆస్తిని పన్నును ఎన్నికస్వాతంత్ర్యలక్షణము లుగఁ బరిగణింపవలయును.

21 సంవత్సరములవయస్సుగల్గిన ప్రతివ్యక్తియు (పురపాల సంఘపు టావరణములలో నివసించుచుండి గాని, లేక, పురపాల సంఘపు టావరణములో నొక వసతిగృహము గల్గియుండి గాని)

(1) సంవత్సరమునకు 5 రూప్యములకు తక్కువలేకుండ గృహయజమానిగఁ గాని, లేక అద్దెయింటి నుండి పురపాలకసంఘపుపన్ను నిచ్చుచుండినను గాని లేక, (2) 10 రూప్యములకు తక్కువగాని లైసెన్సుపన్ను చెల్లించుచుండినను లేక, (3 సంవత్సరమునకు 500 రూప్యములకు తక్కువగాని ఆదాయముగల్గియున్నను, లేక, (4) శాసననియుక్తము లగుభారతదేశములోని లేక, యునైటెడ్ కింగ్డమ్ లోని విశ్వవిద్యాలయములందు పట్టపరీక్షలలో నుత్తీర్ణులయినను లేక (5) లా, వైద్యము, ఇంజనీరింగు మున్నగు పరీక్షలలో నుత్తీర్ణులయినను లేక, (6) వార్తాపత్రికల, మాసపత్రికల సంపాదకు లయినను లేక, (7) రిజిష్టరు కాఁబడిన కంపెనీల మేనేజరు లయినను, లేక, (8) బారిష్టర్లు అయినను లేక, (9) అటర్నీ లయినను, వోటిచ్చుటకు హక్కు గలవారై యుండవలయును. పైని జెప్పిన లక్షణములలో నొకటికంటె నెక్కువ నియోజకమున నున్నను అట్టి నియోజకవ్యక్తి ఒకవోటుకంటె నెక్కువ నీయఁగూడదు. కాని పైని జేర్కొనిన ఆవశ్యకలక్షణముల నొకటికంటె నెక్కువ గల్గియున్న వ్యక్తి యితర నియోజకప్రదేశముల నియోజకహక్కును పొందవచ్చును. చెన్నపట్టణ పురపాలక సంఘపు టావరణములో నివసించువారికి పైఁ జెప్పిన మొదటి మూఁడు లక్షణములును వర్తింపదగవు. వానికి బదులుగ నీ క్రింది లక్షణములను వర్తింపజేయవలయును :—

(1) సంవత్సరమునకు 40 రూప్యములు పురపాలక సంఘపు పన్ను నిచ్చుచుండినను లేక, (2) 25 రూప్యములు లైసెన్సు పన్ను చెల్లించుచుండినను లేక, (3) ఆదాయపు పన్ను చెల్లించుచుండినను, వోటిచ్చుటకు అధికారము గల్గి యుండవలయును.

పురపాలకసంఘపు టావరణలో లేని ప్రజలకు నియోజకహక్కు నిచ్చు విషయమున ఆంధ్రరాష్ట్రోపసంఘమువారి తీర్మానము ననుసరించుట సమంజసము. ఆతీర్మాన మెద్ది యనఁ:—

10 రూప్యములకు పైగా శిస్తు చెల్లించు ఈనాందారులును, 10 రూప్యములకు పైగా శిస్తు చెల్లించు రైతువారిపట్టాదారులును, జమీందారురైతులును, వృత్తిపన్ను చెల్లించువా రందఱును, 5 రూప్యములకు పైగా ఇంటిఅద్దె నిచ్చువా రందఱును, శాసననియుక్తము లగు విశ్వవిద్యాలయములందు పట్టపరీక్షయం దుత్తీర్ణు లయినవారును వోటిచ్చుటకు అధికారము గలవారై యుండవలయును.

ఆంధ్రరాష్ట్రోపసంఘమువారు వ్రాసిచ్చిన 10 రూప్యముల శిస్తుమొత్తమును 5 రూప్యములకు తగ్గించిన బాగుండును. న్యాయ

ఫైనలులో గాని మెట్రిక్యులేషన్ పరీక్షలో గాని జయము పొందిన వారు కూడ వోటును గల్గియుండునట్లు చేయుట యుక్తము. ప్రతి నియోజకుఁడు ఒక్కొక్క నియోజకప్రదేశమున నొక్కొక్కవోటిచ్చుటకే యధికారము కలదు. పెన్షను పుచ్చుకొనినగాని ఉద్యోగమును చాలించుకొనినగాని (Retired) కమిషన్డు లేక నాన్‌కమిషన్డు భారతసేనోద్యోగులుకూడ వోటును గల్గియుండవలెను. ప్రత్యేక ప్రాతినిధ్యపు ఎన్నికహక్కు గలవారు సామాన్య ప్రజలతో, పైనుదాహరించిన లక్షణము లున్నయెడల, సామాన్యపు ఎన్నికలలో పాల్గొనవచ్చును. కాని అట్లు రెండువిధముల యెన్నికహక్కు గల వ్యక్తి శాసనసభలో సభ్యత్వము నొందవలయునన్న తన జాతియొక్క ప్రత్యేకప్రాతినిధ్యస్థానమునకే నియుక్తసభ్యత్వము నొందవలయును. ఇట్లొనర్చిన జాతివైషమ్యములు తొలగి సమస్తజాతులును, కులములును, సఖ్యముతో నుండుటయే గాక యెన్నికసమయములం దేజాతియు నితరజాతులకంటె నెక్కువ లాభమును పొందనేరదు. ప్రత్యేక ప్రాతినిధ్యస్థానములు జాతీయతాభావమును పెంపొందఁజేయవు ప్రత్యేకప్రాతినిధ్యము తప్పించుకొనుటకు వీలులేని కత్తువగుటచే ఇప్పుడొప్పుకొనవలసివచ్చెను. దీనిని శాసనసభయెన్నికలు రెండుసార్లు అయినతోడనే నిర్మూలమొనర్చుట యుక్తమును, శ్రేయోదాయకమును అయియున్నది

స్త్రీలకు నియోజకహక్కు నిచ్చువిషయమున సౌతుబరో సంఘమువారు ప్రతికూలాభిప్రాయమును వెలిబుచ్చిరి. కాని సంయుక్తసంఘమువారీవిషయము నూతన శాసనసభాసభ్యులు తీర్మానింపవలయు ననిసూచించిరి. కావున నూతన శాసనసభలు సమావేశమయినతోడనే స్త్రీలకు నియోజక హక్కు నిచ్చు తీర్మానములు తీర్మానింపవలయును. జాతీయమహాసభవారు స్త్రీలకు నియోజక హక్కు నొసంగవలయు నని తీర్మానించిరి. స్త్రీలు ఎన్నికలలో పాల్గొనుటకు ఘోషాపద్ధతి ఆటంకదాయక మని కొందఱు చెప్పవచ్చును. స్త్రీలకును పురుషులకును సమానము లగు హక్కులు పరిగణింపవలయును. వోటుగల ప్రతివ్యక్తియు వోటియ్యవలయు నని నిర్బంధము చేయు శాసనముల విధింపబోవుట లేదు. కావున ఘోషా స్త్రీలు తమపద్ధతి నతిక్రమింప నవసరము లేదు. వారి కిష్టమున్నచో వచ్చి యెన్నికలలో పాల్గొనవచ్చును. ఘోషా లేని స్త్రీలు వచ్చి వోటిచ్చుటకు అవకాశమును గల్పింపవలయును. అంతియ గాని స్వల్పసంఖ్యాక లగు ఘోషాస్త్రీలకొఱకు మిగిలిన స్త్రీజనమునకు నియోజక హక్కు నొసంగకుండుట అన్యాయ్యము, అక్రమము హ్రస్వదృష్టి మున్నగువానిని వ్యక్తపఱచుటయే.

సామ్రాజ్యశాసనసభ

మాంటాగూ సంస్కరణవిధానమున సామ్రాజ్యశాసనసభా సభ్యుల మొత్తపు సంఖ్య 100 కన్న నెక్కువ యుండ నక్కఱ లేదనియు, అందు 2/3భాగములు ప్రజా ప్రతినిధులే యుండవలయు ననియు సూచింపబడెను. సౌతుబరోసంఘమువారు 120 మంది సభ్యులుగల శాసనసభ చాలు నని సెల విచ్చిరి. కాంగ్రెసులీగు ప్రణాళిక 150 మంది సభ్యులు గల శాసనసభ నెలకొల్పవలయు నని కోరెను. భూలోకములోని దేశము లన్నిటికంటె చిన్నదై, స్వతంత్రరాజ్య మగు దేశము లన్నిటికంటె చిన్నదగు, స్వతంత్రరాజ్య మగు స్విట్జర్లాండు ప్రజాసంఖ్య 3,877,210. అట్టిదేశపు "నేషనల్ కౌన్సిలు"లో 187 గురు ప్రజాప్రతినిధులు గలరు 4. 875, 325 మంది ప్రజలుగల ఆస్ట్రేలియాదేశపు ప్రాతినిధ్యపుసభలో 75మంది ప్రజాప్రతినిధులు గలరు 46, 513, 431, మంది ప్రజలు గల యునైటెడ్ కింగ్డమ్‌లోని ప్రజలసభలో 707 మంది ప్రజాప్రతినిధు లున్నారు. ఇట్టిపరిస్థితులలో భారతదేశమునకు 100 మంది గాని, 150మంది గాని సభ్యులున్న శాసనసభ చాలునని నుడువుట వెఱ్ఱితనము కాదా!

సామ్రాజ్యశాసన సభాసభ్యుల మొత్తపుసంఖ్య అధమము 350 యైన నుండవలయును. ఇదియొక గొప్పసంఖ్య యని తలంప నవసరము లేదు. అందు 6,7 భాగములు (అనఁగా 300 మంది) ప్రజాప్రతినిధులై యుండవలయును. అప్పుడు ప్రజాప్రతినిధియు సుమారు 800,000 మంది ప్రజలపక్షమున సభ్యత్వము నొందును. ఇట్టి నియోజకగణము వైశాల్యము గాకపోయి నను సంకుచితము గాదు.

300 మంది ప్రజాప్రతినిధుల స్థానములు పోఁగా మిగిలిన 50 ప్రాతినిధ్యస్థానములు దొరతనమువారికి వదలివేయవలయును. అందు 9మంది దొరతనపుసభ్యులును (Exofficio members), 28 మంది దొరతనమువారినియామకాధికారసభ్యులును(Nominate dofficial) members), 13 మంది దొరతనమువారి నియామకానధికారసభ్యులును అయి యుండవలెను.

ప్రజాప్రాతినిధ్యస్థానముల భారతదేశములోని వివిధరాష్ట్రములవారి కెవ్విధమున విభజింపవలయునో ఇప్పుడు యోజింతము. మాంటాగూ చెమ్సుఫర్డు నివేదికమున 274 వ పేరాలో నీక్రిందివిధముగ ప్రజాప్రాతినిధ్యస్థానములు విభజింపఁబడెను:—

వంగదేశము 11, బొంబాయి 11, చెన్నరాజధాని 11, సంయుక్తరాష్ట్రములు 10, పాంచాలదేశము 7, బీహారు - ఒరిస్సా దేశములు 7, మధ్యరాష్ట్రములు 5, బర్మా 3, అస్సాము 2, ఢిల్లీ 1. మొత్తము 68.

ఈనిర్ణయ మేసూత్రము ననుసరించి చేయఁబడెనో తెలియకున్నది. రాష్ట్రముల ప్రాముఖ్యమును గాని లేక, వాని జనసంఖ్య గాని ఈవిషయము ననుసరించినటులు చెప్పఁబడలేదు, ఎట్లు ఆలోచించినను ఈనిర్ణయ మవ్యక్త మని చెప్పక తప్పదు. కేంద్రప్రభుత్వమున నిరంకుశాధికారమును స్థిరపఱుపవలయు నను దృఢాభిప్రాయముతో నెంతయో బహుజాగ్రత్తతో ఇట్టి అక్రమపు నిర్ణయ మొనరించినటులు కనఁబడుచున్నది. తగినలెక్కలు సమయమునకు దొరకలేదనియు, అందుచే రాష్ట్రీయశాసనసభల విషయమును గురించి ఆలోచించుటకు వీలు లేకపోయె ననియు నుడివిన హైందవకార్యదర్శిగారికి క్లిష్ట మగు సామ్రాజ్యశాసనసభావిషయమును గుఱించి చర్చించుట కెట్లు అలవి యయ్యెనో యగ్రాహ్యము. ఈవిషయముపైఁ దమ యభిప్రాయ మేల దెల్పవలసి వచ్చెనో?

సౌతుబరో సంఘమువారు ప్రజాప్రాతినిధ్యస్థానముల నీక్రింది విధమున భాగింపవలయు నని సూచించిరి:— వంగదేశము 13, బొంబాయి 12, చెన్నరాజధాని 12, సంయుక్తరాష్ట్రములు 12, పాంచాలదేశము 9, బీహారు ఒరిస్సా 9, మధ్యరాష్ట్రములు 5, అస్సాము 3, బర్మా 4, ఢిల్లీ 1. మొత్తము 80. సౌతుబరో సంఘమువారు మాంటాగూవిధానము సూచించినపద్ధతి ననుసరించుచు శాసనసభ్యుల సంఖ్యను కొద్దిగ నెక్కువఁ జేసిరే గాని ఈసమస్యను విశాలభావములతో గుర్తింపలేకపోయిరి.

ప్రజాప్రాతినిధ్యస్థానముల రాష్ట్రముల కెట్లు భాగింపవలయును? రాష్ట్రములు హైందవకేంద్రప్రభుత్వమువారికి తమ సంవత్సరపురాబడి (ఆదాయము)లో కొంతభాగ మిచ్చున ట్లేర్పఱుపవలయు నని మాంటాగూగారు తమవిధానమున నుడివిరి. అట్లు చేయుటవలన చెన్నరాజధానియు, సంయుక్తరాష్ట్రములు నెక్కువగ నష్టమును పొందును. అట్టి అసంబద్ధపు నిర్ణయము అన్యాయ్య మని వార్తాపత్రికలలో నిదివఱకే ప్రకటించి ప్రజల యసమ్మతి తెల్పబడెను. ఆవిషయమును గుఱించి నేను చర్చింపఁ దలచలేదు. కాని అట్టి నిర్ణయమే విధింపఁబడినచో సామ్రాజ్యశాసనసభలోని ప్రజాప్రాతినిధ్యస్థానమున నిండియా దొరతనమునకు రాష్ట్రము లిచ్చు చందా ననుసరించి విభజించుట శ్రేయోదాయకము. అట్లుచేసినచో ఈ క్రింది విధముగ నుండును:—వంగదేశము 50, బొంబాయి 43, చెన్నరాజధాని 61, సంయుక్తరాష్ట్రములు 53, పాంచాలదేశము 29, మధ్యరాష్ట్రములు 13 బీహారు-ఒరిస్సాదేశములు 22, బర్మా 22, అస్సాము 6, ఢిల్లీ 1-మొత్తము 300.

నేను సూచించిన విభజనము న్యాయ్యము గా దని కొందఱు విమర్శకులు చెప్పవచ్చును. కాని మాంటాగూవిధానములోని నిరంకుశవిభజనముకన్నను, సౌతుబరోసంఘమువారి సూచనకన్నను వేయిరెట్లు బాగుగ నున్న దని చదువరులకుఁ దోఁపక మానదు.

చెన్నరాజధానివారి కిచ్చు 61 ప్రాతినిధ్యస్థానము లీక్రిందఁ బొందుపఱచిన విధముగ విభజించుట సమంజసము:—1. మహమ్మదీయులు 8, 2 జమీందారులు 1, 3. యూరోపియనువర్తకపరిశ్రమలవారు 2, 4. హైందవవర్తక పరిశ్రమలవారు 2, 5. హైందవక్రైస్తవులు 2, 6. చెన్ననగరము 1. 7. గంజాము, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు, దక్షిణ ఆర్కాటు, సేలం, కోయంబత్తూరు, తంజావూరు, తిరుచినాపల్లి, మధుర, రామ్నాడు, తిరునెల్వేలి, మలబారు, దక్షిణకనరా—వైఁజేర్కొనిన ప్రతిజిల్లాకును ఇద్దరు ప్రతినిధుల చొప్పున పంపవలయును. 38. 8. కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురము, నీలగిరి-ఈజిల్లాలు ఒక్కొక్క ప్రతినిధిని పంపవలయును. 5 9. గంజాము, విశాఖపట్టణము, గోదావరి మన్యములు కలిసి మొప్ప ప్రతినిధులు 2. మొత్తము. 61. (అంజెంగోను మలబారుతో కలుపవలయును.)

మాంటాగూ నివేదికమును, సౌతుబరో సంఘ నివేదికమును సామ్రాజ్యశాసనసభానియోజనలు ప్రస్తుతము అప్రత్యక్ష (indi, rect) పద్ధతి ననుసరించి యుండుట మంచి దనియు, ప్రత్యక్షపద్ధతి నెలకొల్పుట చాల కష్ట మనియు వ్యక్తపఱచెను. కానిదూరదృష్టితో నీసమస్యను చర్చించినట్టు గన్పట్టదు. నవీనప్రజాస్వామ్యప్రఆదర్శమునకు అప్రత్యక్షపద్ధతి అటంకమై యున్నది. లంచము మున్నగు దౌర్జన్యపద్ధతుల నెక్కువచేసి ప్రజాహితజీవనము దుర్భరము గావించును. నిజమగు బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పవలయు ననిన ప్రజలకు ఎన్నికలు చేసికొనుపద్ధతిని నేర్పవలయును ప్రజ లప్పుడు రాజ్యాంగవిషయములందు శ్రద్ధను దీసికొనుట కుత్సాహముఁ జూపెదరు. కాన సామ్రాజ్యశాసనసభానియోజనములు ప్రత్యక్షపద్ధతి ననుసరించియే యుండవలయును. లేకున్న కీడును, నష్టమును వాటిల్లు నని వేఱుగ నుడువ నక్కఱలేదు.

మహమ్మదీయసోదరులకును, హైందవక్రైస్తవులకును తప్ప నితరుల కెవ్వరికిని ప్రత్యేకప్రాతినిధ్య మొసంగఁగూడదు. ఉత్తరభాగపు జమీందారులును దక్షిణభాగమువారును గలిసి యొక ప్రతినిధిని ఎన్నుకొనవలయును. పైని సూచించిన నియోజకలక్షణములనే ఈవిషయమునఁ గూడ వర్తింపజేయవలయును. క్లిష్ట మగు నీవిషయముపై రాజ్యాంగనిర్మాణ మంతయు నాధారపడి యున్నది. కావున చెన్నరాష్ట్రీయు లెల్లరు నీసమస్యను సమదృష్టితో నవలోకించి నిర్ణయించెదరు గాక.

తామరతైలము
తామర, తీట, గజ్జి, దురదలను తొలగించును
రాజా రాణి గుర్తు గల డబ్బి 1-కి అణాలు 0-6-0 మాత్రమే డజను 1-కి రూ. 3-8-0
నెం. 6, తంబుశెట్టి వీథి, మద్రాసు. అమృతాంజనం డిపో, నెం. 109, ప్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబయి

Infant's Nursing Association, Madras

శిశుపోషణ సంఘము, చెన్నపురి



The Telugu Medical Students, Royapuram

ఆంధ్ర వైద్యవిద్యార్థులు, రాయపురము

Ram Mohan Grandhalayam, Anantapur

రామమోహన గ్రంథాలయము, అనంతపురము

Grandhalaya Sabha, Baruva

గ్రంథాలయసభ, బారువ

Vaisya Students Association, Triplicane



వైశ్యవిద్యార్థుల సంఘము, తిరువల్లిక్కేణి

ఛందోవిమర్శనము

పారనంది రామశాస్త్రి గారు

ఛందస్సులు వర్ణసంఖ్యానియమము గలవానికై చెప్పఁబడినవి. ఉక్తాఽత్యుక్తాదులు ఛందస్సు లిరువదాఱు. వీనిలో అనుష్టుప్ గాయత్రీ, జగతీ, మొదలగునవి వేదమంత్రములకును గలవు. అట్లే సంస్కృతరచనలందును పద్యములకుఁ గలవు. ఇవి పద్యరచనలకు మాత్రమే లోకమందు లక్షణములు. వ్యాకరణాలంకారశాస్త్రములు గద్యపద్యోభయరచనలకును లక్షణములు. కావున వ్యాకరణాలంకారములు వ్యాపకములు. ఛందస్సు వ్యాప్యము. వ్యాప్యమునకు సంకోచ ముండును. కాని వ్యాపకమునకు వ్యాప్యముకొఱకై సంకోచముండదు. వ్యాకరణాలంకారములలోను, అలంకార మైచ్ఛికము గావున నది లేనిచోట నైనను, వ్యాకరణము తప్పక యుండును. కావున వ్యాకరణమునకు విరోధించి యలంకారము గాని, ఆ రెంటికిని విరోధించి ఛందస్సు గాని ప్రమాణము కాఁజాలదు. ఇఁక సామాన్యవిశేషభావము, లేక ఉత్సర్గాపవాదభావము, అనునవి ఏకశాస్త్రమందే కాని భిన్నశాస్త్రములందు కావు. న్యాయ వ్యాకరణ మీమాంసాది శాస్త్రము లొకదానిచే మఱియొకటి పరాహతము కావు. వీనిలో నొకదానిలో మఱియొకశాస్త్రపు విషయమును గ్రహించునపుడా శాస్త్రసమయమును దప్పకయే గ్రహించును. కాని యాసమయమునకు విరోధించి గ్రహింపవు. ఒక్కశాస్త్రమే తనచేతనే సామాన్యముగా నిషేధింపఁబడినదానిని గ్రహింపవలసి వచ్చినప్పుడు వ్యవస్థాపూర్వకముగఁ దానే యంగీకరించును. చూడుఁడు. ప్రకృతమున ఛందశ్శాస్త్రమందే ఇంద్రవజ్రావృత్తలక్షణము "స్యాదింద్రవజ్రా యది తౌజగౌగ ఉపేంద్రవజ్రా జతజా స్తతో గౌ" అనుదానిలో నింద్రవజ్రకు మొదల రెండు తగణములు, పిమ్మట నొక జగణము, ఆపైని రెండు గురువులు నుండవలయు నని చెప్పఁబడినది. కాని యాలక్షణలక్ష్యవాక్యమంటే తుదిగకారము గురువు కాలేదు. కావున నట్టిచోట "వా పాదాన్తే గురుస్స్యాత్" అనియాశాస్త్రమే పాదాన్తవర్ణమునకు గురుత్వము కావలసినచోఁ జేసికొనవచ్చు. అనఁగా భావింపవచ్చు నని చెప్పుచున్నది. శాస్త్రాంతరము కాదు. ఇట్లే నూత్నసృష్టి నెల్లకార్యములను దెలిసికొనవలయును.

ప్రకృతము తెనుఁగురచనలకు సంస్కృతతుల్యవిషయములలో ఛందోఽలంకారవ్యాకరణములు సంస్కృతమునందలివే కాని వేఱు లేవు. ఛందస్సు లుక్తాఽత్యుక్తాదులే. అలంకారము లుపమోత్ప్రేక్షాదులే. గుణవృద్ధిహ్రస్వదీర్ఘాదులు సంస్కృతమునందుఁ జెప్పఁబడినవే. గురులఘుత్వాదులు భాదిగణములు ఛందఃప్రస్తారము గీత్యుపగీతి చంపకమాలాదివృత్తములు - వానిలక్షణములును సంస్కృతమునందుఁ జెప్పఁబడినవే. యతిప్రాసములు నట్టివే. వీనివిషయమై "యతిప్రాసతత్త్వవిచార"మనుదానిలో విస్తరించిచర్చింపఁబడి యుండుటచేత నిచట నుపేక్షింపఁబడినది. యతి యనునది విరతి విరామాదిపర్యాయము. అది వృత్తములలో దానిగతికినిఁ జదువరులకును, విశ్రాంతి నిచ్చునట్టిదిగా నున్నది. ప్రాస మనునది యనుప్రాసపర్యాయమే కాని వేఱు కాదు. ఈ రెండును సంస్కృతరచనలనుండి గ్రహింపఁబడినవే. ఈ తెనుఁగు భాషలో గ్రంథరచన మారంభించినప్పుడు ప్రథమాచార్యుఁ డగు నన్నయభట్టారకుఁడు తనభారతారంభముతోడనే యీరచనకుఁ గావలసిన వ్యాకరణచ్ఛందోఽలంకారములను మూఁటిని సంగ్రహించి వానిలో వ్యాకరణవిషయము లధికము లగుటను వానింగూర్చి కొంత యధికముగను ఛందోఽలంకారములు సంస్కృత సంకేతసిద్ధములే యగుటను వానిని విస్తరింపక కావలసిన విశేషసంజ్ఞలను మాత్రమే, "ఇంద్రాద్యా అపిచ గణా వళిరాద్య మనన్తరాక్షరం ప్రాసః" అని మాత్రమే అతిగభీరాశయముతో నతిసంక్షిప్తముగఁ జెప్పి విడిచినాఁడు. అతనియభిప్రాయ మతనిభారతప్రయోగములను బట్టియు, ఆంధ్రశబ్దచిన్తామణి యను వ్యాకరణ శిరోమణిని బట్టియు స్పష్టమగును. గణముల కింద్రాదిసంజ్ఞలఫలము మాత్రము పిమ్మటి లాక్షణికులచే వివరింపఁబడియే యున్నది. వళిప్రాససంజ్ఞలకు ఫలము చెప్పఁబడలేదు. వాని నాలోచింప వళు లంగనల కుదరమందుండు చర్మపు ముడతలు. అవి వారికి శోభావహములు గా సహృదయు లగు సంస్కృత మహాకవులచే నంగీకరింపఁబడినవి. అవి భంగులని కాని, విచ్ఛేదము లని కాని చెప్పఁదగి యున్నవి. అవి యనేకములు గాని యొక్కటి కావు. అనేకములే శోభావహములు. అట్టి సమయము నెఱిఁగినవాఁడే కావున నీ మహాకవి యాద్యక్షరమందు "వళిత్వారోపణముఁ జేసి దాని కాసంజ్ఞను బెట్టినాఁడు. ఆ సంజ్ఞచేతనే వళికి బహుత్వము సిద్ధించుచున్నది. 'వళి' యనునది యత్యాదుల పర్యాయమే. కావున యతు లనేకములు గాని యొక్కటి కావు. ఇవి సంస్కృతవృత్తములందునుఁ గలవు. ఈ యతినియమము గలచోట్ల నెల్ల సంఖ్యానియమ మున్నది. వానిలో పద్యచరణాన్తవర్ణముచేత నొక విరామము తప్పక యుండును. చరణమధ్యమం దక్షరసంఖ్యయును దాని కనురూపముగనే నిర్ణయింపఁబడి యున్నది.

యతినిర్ణయము లేనిచోట్ల వృత్తగతిలో విరామములను మనము యథోచితముగఁ గల్పించుకొనవచ్చును. ఇఁకఁ బ్రాస మనునది అనుప్రాసపర్యాయమే కాని ఇతరము కాదు. కావున, అనుప్రాసమందు వ్యంజనమున కసకృదావృత్తి యలంకారశాస్త్రముచే సిద్ధ

పూర్వమే. కావున, దానికిని బహుత్వము సిద్ధించునట్లా రెంటికిని 'వళి' 'ప్రాస' సంజ్ఞలచే నతిసంక్షిప్తముగ నలంకారవిషయమును గూడ సంగ్రహించి తన నిబంధన మగు నాంధ్రశబ్దచింతామణిలోఁ జెప్పిన "వళిరాద్య మనన్తరాక్షరం ప్రాసః" అనుదానిలో నాద్యాక్షర మనఁగా వర్ణసమామ్నాయములో నాద్యము లచ్చులు కావున విరామాది పర్యాయ మగు 'వళి' యచ్చుచేతనే యగు ననియు, ప్రాసము హల్లుచేతనే యగు ననియు నివి శబ్దాలంకారములే కాని వేఱు కా వనియు, నామహాకవి యభిప్రాయ మైనట్లు కానవచ్చుచున్నది. ఈ 'వళి'విషయమున నక్షరసంఖ్యానియమము సంస్కృత వృత్తములందువలెనే ఈ తెనుఁగువృత్తములందును చెప్పఁబడినది. ఇది విరామమును జెప్పునదే కాని యొక యక్షరమును చెప్పునది కాదు. యతివిరామాదులు ధర్మములు. అక్షరములు ధర్ములు. కావున 'విశ్రమ' 'యతి'; అనునవి యక్షరము లెట్లగును? ఈ తెనుఁగు లక్షణములు పూర్వపు మహాకవుల యభిప్రాయమునకుఁ గొంత వేఱుపడుచు, ఆ లక్షణముల యభిప్రాయముకన్, పిమ్మటి లాక్షణికులు గొంత వేఱుపడుచును, క్రమమున నన్నయభట్టారకుని యభిప్రాయమునకుఁ బిమ్మటికవులును, లాక్షణికులు, నతిదూర మయినట్లు గాన్పించుచున్నారు. నన్నయభట్టునకుఁ దరువాత ద్వితీయాచార్యుఁ డగు నథర్వణాచార్యుఁడు 'వళి రాద్య మనన్తరాక్షరం ప్రాసః' అను లక్షణవాక్యాభిప్రాయమును వివరించునట్లు దన వికృతివివేకమందు స్వస్వచరణేషు పూర్వః ప్రాస స్సర్వత్ర చైకఏవ స్యాత్ అనుదానిలోఁ దాను గొంత వేఱుపడుచుఁ దనయభిప్రాయమును దెలిపినట్లున్నది. దీనిలోఁ స్వపూర్వపదగ్రాహ్యము లెవ్వియో? 'ఏక' 'ఏవ' అనఁగా నేమో? స్పష్టము కాదు. కాని సందర్భమును బట్టి పూర్వ మనఁగా వళిప్రాసములలోఁ బూర్వ మగు 'వళి' పద్యచరణములలో వేర్వేఱ నొక్కొకదానిలోనే, అనేకముగా నుండవలయు ననియును, ప్రాసము మాత్రము చరణములో నొక్కటియే కాని, యనేకములు గా వనియును, ప్రథమాచార్యుని వాక్యమందు స్త్రీలింగముచే గ్రహింపఁబడిన 'వళి' యనునది, విరామపదమే కాని వేఱు కాదు. కావున దానిని తెలుపుటకే తాను 'పూర్వః' అని పుంలింగముచే గ్రహించి చెప్పినట్లును దెలియఁబడును. పూర్వులు సంక్షిప్తముగాఁ జెప్పినవానికి వివరణములలోఁ బిమ్మటివారు కొంత తమయభిప్రాయమును చేర్చుచు వేఱుపడుటయును కలదు. అది యావికృతివివేకమందే స్థలాన్తరములలో స్పష్టము. కాని ప్రకృతము కాదు. కావున దాని వివరణ మనవసరము. ఈ తెనుఁగుపద్యములలోఁ జెప్పఁబడిన యతిప్రాసములు వీనిలోని కాకస్మికముగా వచ్చినవి కావు. వీనికి ముందే సంస్కృతపద్యములందును, అంతకుముందే, వేదమంత్రములందును నిట్టివి కానవచ్చుచునే యున్నవి. చూడుఁడు కొన్ని మంత్రములు:—

అగ్న ఆయూగ్ంషి పవస, ఆసువోర్జ మిషంచనః, ఆరే బాధస్వ దుచ్ఛునాం: అగ్నే పవస్వస్వపా, అస్మె వర్చస్సు వీర్యం॥ (2) గణానాం త్వా గణపతిగ్ం హవామహే, కవిం కవీనా ముపమశ్రవ స్తమం (3) ఇమ మగ్న ఆయుషే వర్చసే, కృధి ప్రియగ్ం రేతో వరుణసోమ (4) ఇమం మే వరుణ, శృధీహవ మద్యాచ మృడయ (5) ఉద్యన్త మస్తంయన్త, మాదిత్య మభిధ్యాయన్. ఇంతయేల? ఛందస్సన నేమో యెఱుఁగని పసులకాపుల పాటలందును ఆఁడువారి-మాటలందును, ఇట్టి సంఘటనమున్నది. చూడుఁడు పాటలు (1) ఎర్రన్న ఎర్రన్న, ఏపూరియెర్రన్న, జేగూరుఎర్రన్న, గులివిందయెర్రన్న గుడ్డుయెర్రన్న (2) చలిచలి చామక్క, కుంపటి పెట్టె కూర్మక్క (3) తెగ మంటె తెగ వేమి నిగమాని కొనమా (4, జిగురిగు నాగన్న, దివ్యసుందరనాగ— ఇట్టి వనేకములు గలవు. ఇకను ఆఁడువారిమాటలు చూడుఁడు. ఆకు, అలము; అల్లము, బెల్లము; ఇల్లు, పొల్లు; ఊత మోత; ఊసు గూను; ఎంతో కొంత; ఓరు, పోరు; కర్ర కంప, గొడ్డు గోద 'గాదె, గంప' చల్ల, పుల్ల' 'చాప, చట్ర' చీకటి చిట్టి, చెట్టు, చేమ' 'జాతి, నీతి' 'జీతము, నాతము, డబ్బ, డవాలు' 'తట్ట, బుట్ట, 'తిండి, తిప్పలు' 'దాత, దైవము 'బట్ట, పాత, బీద సాద బుగ్గి బూడిద 'మన్ను, మిన్ను 'మందు, మాకు' 'మేడలు మిద్దెలు' ఈమొదలగునవి అనేకములు లోకమందును వాడుకలోఁ గాన్పించుచున్నవి. అనాది యగు శబ్దబ్రహ్మమందు రెండు విధముల నాహ్లాదకత్వముండును. అందు మొదటిది శ్రోతలకు వినినతోడనే శ్రవణరంజన మొనర్చును. దీనినే శబ్దరంజన మందురు. శబ్దాలంకార మని యాలంకారికు లిట్టిదానినే చెప్పినారు. రెండవది యర్థముయొక్క పర్యాలోచనవలన సహృదయులకు హృదయరంజన మొనర్చునది. ఇది యర్థాలంకారము. ఇట్టి యాహ్లాదకత్వము వాఙ్మయమునకు స్వాభావికమగు ధర్మము. కావుననే వేదములనుండియు నవి సహజములై వచ్చుచున్నవి. అట్టిదానినిఁ జూచియే రచనలకు సొంపుగాఁ గవులును బెట్టికొనినారు. లాక్షణికులు యతిప్రాసము లని చెప్పినారు. ఇట్టి వర్ణావృత్తి, నిర్ణీతస్థలమందే కాదు. ఎచ్చటవచ్చినను రంజకమే! ఇట్లుండ వీనిని గుఱించిన లక్షణములను కొంత విచారింపవలసినదిగా నున్నది. కవిజనాశ్రయము. సంజ్ఞాధికారము:— క. అనవద్యకావ్య లక్షణ, మొనరంగాఁ గవిజనాశ్రయుఁడు మల్లియ రే, చన సుకవి కవిజనాశ్రయ, మనుఛందముఁ దెనుఁగుబాస నరుదుగ జెప్పెన్. అని మల్లియ రేచనకవి, ఈ ఛందస్సును జెప్పినట్లున్నది. ఇంక ననేక పద్యములలో మల్లియరేచనను సంబోధించి చెప్పఁబడియున్నది. దీనివలన నీకృతికర్త తన్నుఁ దానే కృతిపతిఁ గాఁ జేసికొని తన గుణోత్కర్షమును తానే పొగడికొనుచుఁ దనపేరనే యీకృతిని రచియించియుండునా? లేక ఇంక నొక మల్లియ రేచన కలఁడా? అని సందేహము. బీజాక్షరప్రసంగము:— దీనిలో అకారాదులు హ్రస్వములైదు, దీర్ఘము లైదు, ఏకారాదు లైదును, నొక్కొకవర్గముగాఁ జేసి వ్రాయు మని చెప్పెను గదా! ఇది సంస్కృతమునందలి వర్ణసమామ్నాయములోనా? తెనుఁగునందా? సంస్కృతమున దీర్ఘ ఎకారము లేదు. తెనుఁగున ఏకారాదు లాఱు గాని యైదు గావు. దానిలో దేనిని విడువవలయునో చెప్పలేదు. వళ్లు క. 'విశ్రాన్తి' 'విరతి' 'విశ్రమ' 'విశ్రామ' 'విరామ' విరమ, విరమణ, యతి, అని మాత్రము చెపి

క. చరణాద్యక్షరమే వడి, అని చెప్పెనుగదా! మీఁదిపర్యాయములలో, వడిని చెప్పకయే, దానికి లక్షణమును జెప్పుట సంగత, మెట్లగును? మఱియును 'చరణాద్యక్షరమే' అనుదానిలో ఏవకారార్థ్యగ్ధక మగు ఏకారముచే వ్యవచ్ఛేద్య మెద్ది? ముందుఁ దానే చెప్పఁబోవు పద్మ, చంద్రశ్రీ, మదనదర్పాది వృత్తచరణములలో పదవ, పదునొకండవ, తొమ్మిదవ యక్షరము మొదలగునవి యతులుగాఁ జెప్పుచు దానినే, నిషేధించినాఁడా? అయినచో వక్తవ్యనిషేధము, నిషిద్ధవిధానము సంగత మగునా? వ్యవచ్ఛేద్యము లేదన్న పక్షమున నేకారము నిరర్థకము కాదా? ఛందస్సిద్ధియే ప్రయోజన మన్నచో ఛందశ్శాస్త్ర కర్తకే ఛందస్సు కుదురక నిరర్థకపదములు పెట్టుకొనవలసినచో నట్టి లక్షణము, లక్ష్యముల కెంతవఱకు ప్రమాణ మగును?

యతిభేదములు

౭౨-వ పద్యములో స్వర, వర్గ, అఖండ, ప్రాసి, బిందు, ప్లుత, ప్రయుక్తాక్షర, ఎక్కటి, పోలిక, సరస, అని యతులు పది చెప్పఁబడినవి కదా. వీనిలో అఖండ, ప్లుతములు స్వరములే కావా ? వానిని వేఱుగఁ జెప్ప నేల? వర్గయతి స్వరప్రాధాన్యమే కావలసినప్పుడు అది స్వరయతి యేల కాదు? వర్గాక్షరముల కన్నిటికిని పరస్పరము ప్రాప్తించుచుండ నంతిమాక్షరముల నిషేధింప నేల? పూర్వపు మహాకవులు వానికి విశ్రమమును చేయలేదా? ఇతఁడు వానినిఁ జూడనిచో నవి లేకపోవునా? తానే గీ. జాను వడి చెల్లు రత్నకంకణ మనంగ, ఞాను వడి చెల్లు బర్హిపింఛం బనంగ, ణాను వడి చెల్లుఁ గనక మంటప మనంగ, నాను వడి చెల్లు దివ్యగంధం బనంగ, మాను వడి చెల్లు విజితశంబరుఁడనంగ. అని చెప్పియున్నదానిలో ఙ, ఞ, ణ, న, మ, లకు (క, చ, ట, త, బ, లతో విశ్రమము లేదా? సంయుక్తాసంయుక్తముల విశ్రమముచేతనే ఇదియును సిద్ధించుచుండ దానిని నిషేధింప నేల? మఱల దీని కొక లక్షణమును చెప్పికొన నేల? అచ్చటి యనుస్వారమునకు, అనుస్వారస్య యయి పరసవర్ణః ("పా. సూ. ౮-౪-౫౮") అఙ్కితః, అఞ్చితః, కుణ్ఠితః, శాన్తః, గుమ్ఫితః అని యున్నట్టి పాణిని శాస్త్రవిధానముచేత ఙ, ఞ, ణ, న, మ, లే సంధికాలమున నిత్యముగఁ బ్రాప్తింపఁగా నవి సంయుక్తాక్షరములే యగుచున్నవి. అప్పుడు 'ఙ్క'లోని కేవల 'క' కారమునకు, 'ఙ్క' సంయుక్తముతోను, 'చ' కారమునకు 'ఞ్చ' సంయుక్తముతోను, అట్లే కేవల ఠకారమునకు 'ణ్ఠ' సంయుక్తముతోను, 'తకారమునకు' 'న్త' సంయుక్తముతోను, ఫకారమునకు 'మ్ఫ' తోను, విశ్రమము సిద్ధించును. అట్లు సిద్ధించుచుండఁగ, పాణినీయమర్యాద నెఱిఁగియో యెఱుఁగకయో దాని నతిక్రమించి లక్షణాన్తరమును కల్పించుట శాస్త్రమునకు శరీరకృతగౌరవదోషావహమే కాని లాభకరముగాదు. ఈ 'ఙ్క' వడిని గూర్చి లక్షణకర్త లందఱు నిట్లే భ్రమించినట్లున్నది.

అఖండయతి—

ఉ. మానుగ విశ్రమాక్షర సమన్వితమై స్వర మూఁదినన్ దదీయానుగుణాక్షరంబె కొనినైనను జెప్పఁగ నొప్పు నీక్రియన్, భాను సహస్రభాసి వృషభాధిపుఁ డన్నటు లర్థయుక్తమై, —పూనినచో నఖండయతి పొల్పగు నాదికవిప్రసిద్ధమై — అని యున్నది కదా? ఇచట విశ్రమాక్షర మనఁగా విశ్రమయుక్తమైన యక్షరమా? విశ్రమమైన యక్షరమా? ఎట్లు చెప్పినను చరణాద్యక్షరము సిద్ధించునా? దానియందు స్వర మూఁదినదా? లేదు కదా? ఇఁక నాద్యక్షరము కాక 'వృషభాధిపుఁడు' అనుదానిలో 'భా' అయినచో నుత్పలమాలకుఁ దొమ్మిదింటను గదా విశ్రమము? అప్పుడు తొమ్మిదవది 'ష' కాని 'భా' యెట్లగును? విశ్రమము తొమ్మిదింటనే చెప్పి యతు రావృత్తి పదింట నన్నచో నాయర్థము దేనివలన సిద్ధించును? విశ్రమపద మొక్కటియే రెంటినిఁ జెప్పునా ? అది యెట్లయినను పదవయక్షరము చరణాద్య మెట్లగును ? దానికి చరణాద్యత్వము లేక విశ్రమత్వ మెట్లు సిద్ధించును? అట్లుకాక చరణాద్యక్షరత్వ మనఁగా, చరణాదిస్థితాక్షర సదృశాక్షరత్వ మని చెప్పి విశ్రమత్వము సంపాదించినచో 'భాసి' అనుచోట నాఱవ 'భా' కును విశ్రమత్వ మెట్లు తప్పించుకొన నగును? తదీయానుగుణాక్షరంబె—అనుచోట తదీయ మనఁగా విశ్రమాక్షరీయమా? స్వరీయమా? ఎట్లయినను మఱల 'ననుగుణ' అను విశేషణ మేల ? తదీయము తదనుగుణము కాదా? తదీయానుగుణాక్షరంబె కొనినైనను జెప్పఁగ నొప్పు, అనుటచేత, అనుగుణము కాని యక్షరము నైనను కొని చెప్పవచ్చు ననియే కదా! అప్పుడు రెండు ప్రకారములు సిద్ధించుచుండ నొకదానికే యుదాహరణ మిచ్చి రెండవదానికి ఊరకుండవచ్చునా? 'ఇటు లర్థయుక్తమై' అనుచోట నీ యఖండయతిలో మాత్రమే పద మర్థయుక్తము కావలయును గాని తక్కినచోట్ల నక్కఱలేదా?

మఱియు, ౭౧ క. చరణంబు ద్వితీయవర్ణ సమితియె ప్రాసం। బరయఁగఁ బ్రాసం బొక్కటి' అని చెప్పెను గదా! దీనిలో చరణముల ద్వితీయవర్ణము లన్నియు నొక్కటై యుండవలయు నని కదా యభిప్రాయము. ౭౩ క. అ ఆ ఐ ఔ లకు మఱి, ఇ ఈలు ఋకారసహితమై ఏలకు నా, ఉ ఊ ల్తములో నొడఁబడి, ఒ ఓలకు వళ్లగు। న్నయోన్నతచరితా. అను దీనిలో చరణములలోని ద్వితీయాక్షరములు 'ఆ, ఈ, ఊ, ఓ, ఇవియే కదా! అవి యొక్కటి యెట్లగును? కాక ప్రాసము లెట్లగును? వాని కొకప్పుడు స్వరత్వముచే నైక్యమైన పక్షమున వ్యంజనములకు నట్లే వ్యంజనత్వముచేత నన్నిటికి నైక్యసిద్ధిచేత ప్రాసత్వము సిద్ధింపరాదా? మఱియు నిచటి 'ఆ, ఈ, ఊ, ఓ'లకు ప్రాసముకొఱ కైక్యము సిద్ధింపఁగ నట్లు విశ్రమముకొఱకు నైక్య మేల సిద్ధింపదు? ఈ పద్యమందు ప్రాసము వివక్షింపఁబడ దన్నచోఁ దక్కిన మఱికొన్నిచోట్ల నట్లే యేల యంగీకరింపరాదు ? లక్షణకర్తలకు లక్షణము తప్పుట దోషము కాదా? లేక వారికి స్వవిరోధమే లక్షణమా? ఇఁకఁ బ్రాసములు :—

౮౦ క. స్వఃకాన్తా సమయోషిదు। రఃకృతరక్షిచిహ్న దుష్కర ప్రాసం బా, విఃకృతమగు నిట్లు సుపుత్రః కులదీపక యనంగఁ దగు చు మహాత్మా అని చెప్పెను. దీనిలో కకారము ప్రాసాక్షరము. దీని రెండవ చరణములో దుష్కర, అనుచోట వచ్చిన షత్వము మూఁడవ చరణములో 'అవిఃకృత' అనుచోట నేల రాలేదు ? దీని

వీ లక్షణకర్త తెలిసియుండునా? తెలియఁడా? తెలిసియుఁ జేయని చో వంచన మగును. తెలియక చేయనిచో నది మన కెట్లు ప్రమాణ మగును? ఈతనికిఁ దెలిసినను, దెలియకున్నను నది యేల రాకుండును? ఈతనికి సంయుక్తా ఽ సంయుక్త ప్రాసాంగీకారభీతి కలిగినట్లే యీ ఋకారమునకును గలిగి రాలేదా? ఇట్లే మఱికొందఱు లక్షణకర్తలు తమ మనస్సులలో నుండు భీతిచే కొన్ని వర్ణములకు మైత్రివిరోధములను గల్పించియున్నారు. వీ రందఱు నొప్పులలోఁ దక్క, తప్పులలో నొక్కత్రోవనే త్రొక్కియున్నారు. ఇది మిగుల నాశ్చర్యము. ఈ కవి మీఁది 'స్వఃకాన్తా' అను పద్యములో దుష్కర ప్రాస మని చెప్పియున్నారు. అతఁ డెట్టి యభిప్రాయముతోఁ జెప్పెనో కాని, ఆవిఃకృప అను రూపమును దుష్కరమైన దానినిఁ దాను చేసినవాఁడు కావున నది దుష్కరప్రాసము కావచ్చును.

౧౪౦ క. ఇప్పాటఁ దొల్లి పింగళు । చెప్పిన క్రియఁ దప్పకుండఁ జెలు వలరంగాఁ। జెప్పఁబడె వళ్లు ప్రాసలు । తప్పక యర్థసమవృత్తతతి విదితము గాన్ అని యున్నది. పింగళుఁ డనఁగాఁ బింగళ నాగాచార్యుఁడేనా? కాడా? అయినచో నాతఁడు తెనుఁగున ఛందస్సును జెప్పెనా? కానిచో నెవ్వడు? ఆతని ఛంద స్సెద్ది? (అన్యోన్య విరుద్ధభాషణము లాడిన॥" (భా. ఉ. ౧ ఆ.) అనుచోట) న్యోలాఁల లోని ఓకారాఽకారములకు విశ్రమము చేయఁబడియున్నది కదా! అది యీతనికిఁ దెలియునా? తెలియదా? తెలిసినచో దానికి లక్షణ మేచ్చటఁ జెప్పినాఁడు? తెలియక చెప్పినచో నంతమాత్రమున, ఆ విశ్రమము తప్పగునా?

౭౬ క. దీనిలో 'సుకరప్రాస, అనుప్రాస, దుష్కరప్రాస, అంత్యప్రాస, ద్విప్రాస, త్రిప్రాస' లని యాఱువిధములను జెప్పినాఁడు. చతుః ప్రాస మనునది యిం కొకటి కానవచ్చుచున్నది కదా! అది యితనికి సమ్మతమా? కాదా? అయినచో నేల చెప్పలేదు? కానిచో నది తప్పగునా? మఱియుఁ దక్కిన భేదముల, కుదాహరణ మిచ్చుచు, రెండవదే యగు ననుప్రాసమున కుదాహరణ మేల యియ్యలేదు? ఇట్లు మొదటివా రొకదానిని చెప్పక విడువఁగాఁ బిమ్మటివారు చెప్పినప్పుడది మొదటివారికి విరుద్ధ మగునా? కవిజనాశ్రయ మి ట్లున్నది.

తాతంభట్టు సులక్షణసారము:— క. లక్షణ శాస్త్రము లెల్లఁ బ। రీక్షించుటఁ గొంతకొంత యెఱిఁగినవాఁడన్ । లాక్షణికాను గ్రహాత సు । లక్షణసారము రచింతు లక్ష్యము లమరన్ దీని మూఁడవ చరణములో ధర్మార్థక మగు 'అనుగ్రహ' పదముపైని మఱల నొక ధర్మార్థకము 'త' చెప్పినాడు గదా! అది ప్రమాద మనవలయునా? ఎట్లయిన సమర్థింపవలయునా? టీక—అనుగ్రహాతన్=దయ చేత, అని. ఇతని యభిప్రాయ మెట్లు? ౪౨ పుట.

సీ. క్షాకువు కఖగఘల్ చఛజఝల్ శవసలు,' విశ్రమస్థానాక్షరమైత్రి అని చెప్పెను. కవిజనాశ్రయుఁ డీమైత్రిని చెప్పలేదు. ఆతని తప్పిదమా? ఇతని తప్పిదమా? మైత్రి సావర్ణ్యమేనా? కాదా? అయినచో సవర్ణముల కెల్ల విశ్రమము చెల్లు నని లఘుతర లక్షణముఁ జెప్పక గురుతర మగు ప్రత్యేకలక్షణ మేల చెప్పవలయును? సావర్ణ్యము కానిచో వానికి మైత్రి దేనినిబట్టి? మఱియు దీనిలో యతుల కివి లక్షణము లగునా? ఇతనికి లక్షణస్వరూపము లకు భేదము లేదా? ఇది సంయుక్తాక్షరవిశ్రమమే అయ్యుండ వేఱుగఁ జెప్ప నేల? చెప్పవలసినచో 'క్య, క్ర' మొదలగువాని కెల్ల నేల చెప్ప లేదు? యతిభేదములు. ౪౪ పుట. సీసపద్యము రెండవ చరణములోఁ చక్కటియతి, అనుస్వరయతి' అని చెప్పెను. అను స్వరమా? అనుస్వారమా? అది సంజ్ఞ కాదా? హ్రస్వములను దీర్ఘములుగను, దీర్ఘములను హ్రస్వములుగను జేయుట ఛందోలక్షణమా? కాక పద్యమునకు ఛందస్సు కుదురక చెప్పుటా? కవిజనాశ్రయుఁడు యతులు పది యనియే చెప్పెను. ఇతఁడు ముప్పదియొక్కటి చెప్పెను. ఇంక నప్పకవి 3 ఆశ్వా. లో ౬,౭, పద్యములలో 'భీమన పది, అనంతుఁ డిరువదినాలుగు, మఱికొంద ఱిరువదియేడును జెప్పియుండఁ దాను నలువదియొకటిఁ జెప్పుచున్నా' నని చెప్పెను గదా! అట్లే పూర్వకవుల లక్ష్యములను బట్టి మఱికొన్నిఁ జెప్పువారికిఁ దప్పిద మెట్లగును? అట్లే అ, ఆలకు, ఏ, ఔలతో వలెనె, మఱికొన్ని యచ్చులతో విశ్రమమును, ప్రాచీనమహాకవులు చేసియుండ వానినిఁ జూచియో, చూడకయో ఈ లక్షణకర్తలు చెప్పకుండుట యది లక్షణముల లోప మగునే కాని విద్వన్మహాకవుల ప్రయోగముల తప్పిదము గాదు. (౫౦ పుట) క. పోలున్ పుఫుబుభులకు మఱి । పోలిక యతి శీల ముల్లమున కెన యనఁగా । శీలం బుల్లం బనఁగా । భూలోకం బమరలోకమున కెన యనఁగన్ అని చెప్పెను. పుఫుబుభులకు 'ము'తో పోలిక అయినట్లు పఫబభలకు 'మ'తో పోలిక యేల కాదు? ౫౨ పుట. తే. స్వరము తుదనుండి లుప్త విసర్గకోత్వ మైన స్వరవిరామంబు దాసోఽహ మనఁగ నచ్యుతాశ్రితు లుర్వి నన్యోన్యమిత్రులన ముకుందుఁడు విమలయశోర్థి యనఁగ. దీనిలో 'దా, సోఽహం. అ, న్యోన్య య, శోర్థి, అను వానిలో 'ఓకారముతో ఐ అకారముల కయినది లుప్తవిసర్గకోత్వవిరామ మని చెప్పెను గదా? అచ్చట విసర్గలోప మెట్లు? దానికే లోప మయినచో, దానింబట్టియే 'విసర్జనీయస్యసః, అను పాణినివిధానముచే రావలసిన 'స' కారము దేనికి వచ్చును? నిమిత్తమే లోపింప నైమిత్తిక కార్యము లె ట్లగును? ఇది పాణిని సమ్మత మేనా? సకారమునకే ప్రాప్తి లేక దానికి 'రు' ఎట్లు? 'రు' లేక దానికి, 'ఉ' ఎట్లు? ఆద్గుణః అను పాణిని సూత్రముచేనైన గుణ మెట్లు? గుణములేక ఓత్వ మెట్లు? అట్లే వచ్చినచో "హే రామ అత్రాఽగచ్ఛ" అనుచోట 'రామ' అను సంబుద్ధికి 'సు'లోపము వచ్చినను, బిమ్మటికార్యము లన్నియును కాఁగా 'హే రామో అత్రాఽగచ్ఛ' అని కావలయును. అట్లగునా? కాదు. కావున నిది 'లుప్త విసర్గకోత్వము' కాదు. లుప్త విసర్గకోత్వ మనఁదగును. అది గుణయతి యని చెప్పక యిట్లేల శ్రమపడవలయునో తెలియదు. పడినను ఫలము లేదు. ఇట్టివి అ ఆలకు ఏఐలతోను, ఒఓలతోను జేయఁబడినవి గుణయతులు. ఇ, ఈల తోను, ఉఊలతోను జేయఁబడినవి గుణావయవయతులు. అట్టివి భారతాది ప్రాచీనగ్రంథములలో ననేకములు గలవు. అట్టిచోట్ల

పిమ్మటి కేవలకవు లవి తప్పులని భ్రమసి యాచోట్ల నశాస్త్రీయములు ననర్థకములు నప్రసిద్ధములు నగు పదములను బెట్టి ప్రాచీన విద్వన్మహాకవుల సమయమును భ్రంశము నొందించుచు వారి గ్రంథముల కప్రామాణ్యము నాపాదించుచున్నారు. ప్రాచీనకవుల ప్రయోగములు వానికిఁ జేసిన దిద్దుపాట్లు వాని కీ సంస్కర్తల చారిఁ బడక యెట్లో తప్పియున్న మహాకవిప్రయోగముల సాక్ష్యము ముందుఁ జూపఁబడును. అ, ఆ,లకు కంఠ్యతాలవ్యములగు ఏ, ఐ,లలో మొదటిదానిని విడిచి రెండవ దగు 'ఐ'తోను, కంఠ్యోష్ఠ్యములగు ఓ ఔ, లలో మొదటిదానిని విడిచి పై ఔతోను విశ్రమము కావచ్చునఁట! మొదటి వానితోఁ గారాదఁట!

అప్పకవీయము. 3 ఆశ్వా. ౧౨3 పుట. యతిభేదములు. క. స్వరయతులు వ్యంజనాక్షర, విరతు లుభయవళులు ప్రాసవిశ్రాంతులు నాఁ, బరికింప నాల్గుదెఱఁగుల, విరమణములు వఱలుచుండు విహగతురంగా. అని యతిసామాన్యము నాల్గువిధము లని చెప్పినాఁడు. కాని యతిసామాన్యవిభాజకములు స్వరములు, వ్యంజనములు రెండే కావున స్వరయతులు, వ్యంజనయతులు, అని రెండు విధములే యగును. అవాన్తరభేదములు విశేషములలోఁ గాని సామాన్యములలో గణనీయములు కావు. అట్లు చెప్పుట ప్రమాదము. [3 ఆశ్వా. ౧౮౮.] సీ. విజ్ఞానమునకు భావింప విన్నాణంబు విజ్ఞాపనమునకు విన్నపంబు, సంజ్ఞకు సన్న యజ్ఞమునకు జన్నంబు నాజ్ఞప్తి కానతి యాజ్ఞ కాన, అని యిటు సంస్కృత వ్యవహార మధ్యావసానంబుల ద్వితీయ సరళమునకు, నడుగునఁ గల తాలుజానునాసికములు తద్భవంబున ద్రుతత్వంబుఁ గాంచి తే. వెలయుటను తద్భవవ్యాజ విశ్రమమున, జరిగి నణలకు రెంటికి జ్ఞా తనర్చు, జ్ఞాని చేతోంబుజాతశ్రో, ణకర యనఁగ, జ్ఞాతి విద్వేషినృపనాశ, నకర యనఁగ. ఇచట నొక పెద్ద ప్రమాదము గాన్పించుచున్నది. మీఁది పద్యములోని విన్నాణ, విన్నప, సన్న, జన్న, ఆనతి, ఆన, అను నీపదములు తద్భవములగును. గాన. వానిలో నకారమును తద్భవమే. అట్టిదానితో 'జ్ఞ'కుఁ జేసినది తద్భవవ్యాజవిశ్రమ మన్నచో నగునేమో? కాని యప్పుడైనను నవి తద్భవములే యయ్యుండ వ్యాజమేల? ఉదాహరణములో జ్ఞాని, జ్ఞాతి, పదములలోని, 'జ్ఞ'యు,శోణ, నాశన, పదములలోని 'ణ నలును, సంస్కృతీయములే కాని, తద్భవీయములు కావుకదా! కాక వాని కా పే రెట్లు సంగత మగును? దీనిని 'తద్భవ' అనక కేవలము వ్యాజవిశ్రమ మన్న బాగేమో? ఏదో యొక వ్యాజముచేఁ జేయఁబడిన దని. మఱియు "జ్ఞ" ఇది కచ, వర్గముల యనునాసికల సంయోగము. దీనిలో మొదటిదగు 'జ' లేఖకుల ప్రమాదముచే వ్రాతలలో దాని కంఠస్థానమం దుండు అడ్డుగీత క్రమక్రమమునఁ గొంచెము వంకరగాఁ గ్రిందికిని మీఁదికిని వ్రాయుచు రాఁగా తుద కప్పకవినాఁటికే యది 'జ'గా మాఱి యుండును. దానియాకారముఁ జూచి 'జ' కారముగాఁ దలఁచి లక్షణ మట్లు చెప్పినట్లున్నది. లాక్షణికు లందఱు నట్లే 'జ్ఞా' వడి యనియే చెప్పుచున్నారు. కాని 'దీనిని వేఱుగఁ జెప్పనేల? సంయుక్తాక్షర యతియే యగు, నని ఎవ్వరును తలంపరు. ఇది ఘంటాకర్ణుని ప్రభను బోలి యున్నది. ఈకల్పనకుఁ గారణ మాలోచింప వర్గాన్త్యానునాసికములు తమలోఁ దామే కాని తమవర్గపు పూర్వాక్షరములతో విశ్రమము కారాదని యొకచోట లక్షణముఁ జెప్పుకొనుటచే మఱల దీనిని వేఱుగా విశేషవిధిగాఁ జెప్పుకొనవలసినట్లున్నది. 'జ్ఞ'కు, కవర్గీయములతోడను, చవర్గీయములతోడను గూడ విశ్రమములను పూర్వకవులు చేసియున్నారుగదా. భారతము శాంతి. 3-వ ఆశ్వా. ౨౬౯. ఉ. జ్ఞాతుల నమ్మి తోడుకొని శత్రుల నోర్చి- "శవర్ణముతో" క. నానాత్వైకత్వమ్ముల జ్ఞానాజ్ఞానజముల నపచయమంద్రు బుధుల్ [ర ఆశ్వా.౨౨౮.] దీనిలోఁ జకారముతోను, క. జ్ఞానము గేవలకృప నజ్ఞానికి నుపదేశ విధి ప్రకారము. [౨౧౧.] దీనిలో కాతోను. క. జ్ఞానంబు వడయుటకు నా జ్ఞానసములు సునియతములు గావింతురు. విజ్ఞానంబున నాత్మనియతి సల్పుదురు బుధుల్. "దీనిలో 'గా'తోను, 'స'తోను జేయఁబడినదిగదా? అవి బిందుపూర్వములును గావు. 'జ్ఞ'లోని మొదటిది కవర్గీయముఁ 'జ' కాని 'జ, కాదు. అయినచో రెండును చవర్గీయములే. కావునఁ కవర్గీయముతో విశ్రమ మంగీకరించినట్లు చెప్పక తప్పదు. వర్గాన్తరీయముతోనే యంగీకరించినప్పుడు స్వవర్గపూర్వాక్షరములతోఁ గూడ దనుట యసంగతము. అనుస్వారపూర్వకమైనది యనునాసికమునకు విశ్రమ మగు ననునది, స్వరూపముగాని లక్షణము గాదు. అనుస్వారపూర్వకములు గానివియు, అయ్యున్నవియు భారతమందుఁ జూపఁబడియే యున్నవి. అయిననిట్లు చెప్పుట కభిప్రాయ మాలోచింతము. వాని కనునాసికత్వము సంపాదింపవలయు నన్నట్లు గానవచ్చుచున్నది. అనుస్వారవిసర్గములు పూర్వాక్షరముల కన్త్యావయములు గాని పరాక్షరమునకు పూర్వావయములు గావు. అనుస్వారవిసర్గల పూర్వవర్ణములు గురువులుగాని పరవర్ణములు కావు. కావున ననుస్వారము దేని కవయవమో దానికే యనునాసికత్వమును సంపాదింపఁగలదు గాని పైదానికిఁ గాదు. ఇది యును 'విశ్రమస్థాన మొకటి, విశ్రమాక్షరము మఱి యొకటి' యని చెప్పినట్లే యున్నది. ఒకప్పు డనుస్వారము ద్రుత మగు నన్నచో నది పరవర్ణముతో సంశ్లేషము నొందును. అప్పుడు సంయుక్తమే యగును. సంయుక్త యతి చెప్పఁబడియే యున్నది. దీనిని వేఱుగఁ జెప్పనవసరము గానరాదు. అనునాసికాఽనను నాసికములకు విశ్రమము లేదన్నచో [అరణ్య ౫ ఆశ్వా. ౨౨3.] అని కలదు. ఉ. పుట్టినయాలు నాళులకు పాంపారివోయి-ఈ తెనుఁగు ఛందోగ్రంథములు ప్రాచీన విద్వత్కవుల యభిప్రాయములను బూర్తిగాఁ గనిపెట్టి చెప్పఁబడినట్లు గానరాదు. చెప్పినవానిలో నైనను, వాని యభిప్రాయములను కేవలకవులు గుర్తెఱింగినట్లు గానరాదు. విద్వత్కవు లగు భారతాదికర్తలు రసపోషణము, గాంభీర్యము, సంగతి, యౌచిత్యము, శాస్త్రసమయముఁ దప్పక ప్రసిద్ధపదములలోనే యతిప్రాసముల నంగీకరించినవారు కేవలకవులకు మీఁదివానితో సాంకర్యము పనికిరాదు. కేవలము యతిప్రాసములే వీరికి సర్వస్వ మైనట్లు గానవచ్చుచున్నది. వీరే గ్రంథములకు సంస్కర్తలై చేసిన పాఠవ్యత్యాసములను జూడుఁడు. భారత

ము ఆది. ౧౬ ౭౭. ఉ. ఇంబుగ—ఇమ్ముగ, ప్రాచీనపాఠము.

౧౨౯. ఉ. బోదన, బోధన ౨ ఆశ్వా. ౧౭౭ ఉ. మాంధాత్ర ధాత్ర, ప్రా. పా. ఇది సంయుతాఽసంయుత ప్రాసము. ౩-వ ఆశ్వా. ౧౧౨. ఉ. వాఁడిమయూఖముల్ - సూర్యుఁడు వేఁడిమయూఖములు గలవాఁడు గాని వాఁడివి గలవాఁడు కాఁడు ఆశ్వా. చ. అగ్నిసాక్షికంబున 'సాక్షికంబుగ' - అని కాని 'బున' కాదు. 'అగ్నిసాక్షిక' విశేషణరూపము గాని నామవాచకము కాదు. నామవాచకము కాక యారూపము సాధువు కాదు. ప్రాస మనుప్రాసము. శబ్దాలంకారము. కావుననే విద్వత్కవు లది యొకచోటఁ దప్పినను తప్పిదము గా దనియు, నశాస్త్రీయములను బెట్టుటయే తప్పిద మనియు, నెంచి కవితలఁ జేసిరి. కాని యతిప్రాసములకొఱకు తప్పు రూపములను జేసినవారు కారు. ౨౯౪. మధ్యాక్కఱ—తవినయున్నవ తగిన, అని కాని 'తవిన' కాదు. అది ధాతుజవిశేషణము. ధాతువు 'తగు, గాని 'తవు' లేదు. తగు, అహార్హార్థకము. ౨౭౩. క. ప్రియంబున, ప్రియంబుగ, అని. అదియు విశేషణమే. నామముకాదు. ౯ ఆశ్వా. నందొఱు,-నందఱు, కాని 'దొఱు' కాదు. అప్రసిద్ధము. ౨౨౯ అభ్యసించు నిట్టియెడ — 'అభ్యసించునట్టియెడ' అని కాని 'ఇట్టి, కాదు అది సమస్తపదము. ౬ ఆ ౮౩. క. కువలు వడన్ - 'కుపలని కాని 'కువలు, కాదు. కుప లనఁగా కుప్ప లని. 'కూలునట్లు' యర్థముఁ జెప్పుదురు. అట్లయినచో కువలఁ బడన్, అని కావలెను. ఆశ్వా ౯౭. ఉ. శక్తి యుడివింపఁగ - ఉడిగింప, అని" క్వచిద్గకారో వా, యతిప్రాసస్థలములందుఁ గొన్నిచోట్ల గకారమే వకారముగా భావింపఁబడు నని తన యభిప్రాయమును దన యాంధ్రశబ్దచింతామణియందుఁ జెప్పుచు భారతమం దట్టిప్రయోగములను జేసినట్లు స్పష్టము ౧౨౯ చ. బ్రాహ్మణుల కవజ్ఞ సేయక శమత్వము సేకొనుము - శమిత్వము, కాని శమత్వముగాదు. అకార, ఇకారములకు విశ్రమాంగీకారభీతి చేత నైన దిద్దుబాటు. 'శమ' ధర్మము, దానిపైని మఱలఁ ధర్మార్థ 'త్వ' ప్రత్యయ మశాస్త్రీయము. ఈ సంస్కర్తలకు కేవల యతిప్రాసవిరోధ భ్రాన్తిభీతియే కాని శాస్త్రవిరోధభీతి లేన ట్లున్నది. [ఆది ౭ ఆశ్వా. ౨౩౨] క. ఇవ్వైహాయసలక్ష్యం బివ్విలు మోపెట్టి నెట్టనేసిన వీరుం। డివ్వనితకు వరుఁడగునని। నెవ్వగ మీరాజులకు నియమము సేసెన్. నవ్వగ. అని ధర్మరాజు పరిహాసవచన మది అట్టివరునిఁ గోరిన ద్రుపదునకు సంతోషమే కాని వగ లేదు. పలికిన ధర్మరాజునకు లేదు. ఆ పద్యముఁ జెప్పిన నన్నయభట్టున కందురా? అది మంత్రసానిగండ మట్టి దగును. ఇఁక నాలోచింపఁగ అకార, ఇకారములకు విశ్రమ మొప్పుకొనవలసివచ్చు నని యీలాక్షణికులకే కాని యీనెవ్వగ మఱి యెవ్వరికిని గానరాదు. [సభాపర్వము ౧. ఆశ్వా. ౨౩౯.] క. యుతుల స్తర్గిరిబహిర్గిరోపగిరుల భూపతుల గిర, రూప మసిద్ధము. తక్కిన రెండుచోట్ల వలెనే యచ్చటను 'గిరి' అనియే కావలయును. విశ్రమభీతిచేఁ జేయఁబడినవ్యత్యాసమగును. అరణ్య ౩ ఆశ్వా. 'నావాశ్రమమునకు, — నావ్యాశ్రమము' సంస్కృతభారతమును జూడవలయును. సంయుక్తాఽసంయుక్తములకు ప్రాస మొప్పవలయు నని చేసిన వ్యత్యాసము. ౨౯౬. క. ఆ స్థత. 'అస్థ'యే, ధర్మము. దానిపైని ధర్మార్థ'త' అశాస్త్రీయము. తకారప్రాసము కొఱకు వ్యత్యాసము చేయఁబడినది.

ఎఱ్ఱాప్రెగడ అరణ్య ౯ ఆశ్వా. ౨౨౩ ఉ. దట్టుడు" అనర్థకము. ఉకారప్రాసమే యర్థమైయుండును. దక్షుఁడు, అని కానోపును. అచ్చట ష, ట్లలకు స్థానసామ్యమును బట్టి కృతికర్త చెప్పియుండును. ౬ ఆశ్వా ౯౨. ఉ. సమ్యగ్యశశాలి, యశశాలి, కానేరదు యశశ్శాలి, అని కావలయును. అట్లు చేయుట కవకాశము లేదు 'శ' గురువు కారాదు. ఛందస్సు చెడును. కావున 'సమ్యగ్గుణశాలి, అని కవిపాఠము కానోపును. సంయోగములో నచ్చటఁ గకారము మాత్రమే స్వీకరింపఁబడినది.

విరాట ౧ ఆశ్వా ౧౯౬. క. కొండొక, నేతున్, నేర్తున్; అని సంయుతా ఽ సంయుతప్రాస మది. కేవల 'త' కారముకొఱకు 'రేఫఃక్వగః' అనఁగాఁ 'త్వయాఽపహృతః' అనిపూర్వము నప్పః, అన్నవారినిఁ గూర్చి యొకరు పలికిరఁట. ఇది యట్టిదే! [ఉద్యోగ. ౧ ఆశ్వా ౧౪౨.] క. శ్రీవాలింప - పాలింప కాని వాలింపకాదు. వ్యాకరణనిషిద్ధము. అచ్చట వాదేశము రాదు. ౨౮౬ చ. ఎం। తగుమతులు, 'కుమతులని' గాదేశము నిషిద్ధము. ౩౧౯, క. న। మ్మిగ. నమ్మిక. ఇకాన్తపదము. 'గ' కాదు. క, గ లకు వర్గత్వమును బట్టి సోమయాజి ప్రాసమును జేసియుండును గాని యప్రసిద్ధరూపముఁ బెట్టఁడు. ౨ ఆశ్వా, ౧౧. చ. చక్కగ-" చిక్కగ, అని కాని 'చక్క' గాదు ౪ ఆశ్వా ౧౪౦. చ. పదునొకొంటికి-' నొకంటికి, అని విశ్రమభయముచేత కంటిరూపమును బోఁగొట్టు కొంటిరూపముఁ బెట్టికొనవలసివచ్చినది. ఇది కొంటివిశ్రమమే. భీష్మ. ౧ ఆశ్వా. ౨౯౯. సీ. తే. కైకయాధీశుఁడు-" కేకయ, కాని 'కైకయ' కాదు. ఏ, అ, ల విశ్రమాంగీకారభీతిచేతనయిన 'కైకయ' కాని వేఱు కాదు.] శల్య. ౨ ఆశ్వా. ౧౯౯ ఆ.] జ్యోతిషాధిపత్య, 'జ్యౌతిష కాని, జ్యోతిష' కాదు. ఔ, ఓ,లకు విశ్రమమును లక్షణము చెప్పలే దని చేసిన ఓకారముకాని వేఱు కాదు. ఔకారము, తన యోష్ఠ్యత్వభాగమును విడుచుకొని యొక్క కంఠ్యత్వముచేతనే, అ, ఆ, లతో నెట్లు విశ్రమ మగునో యిచ్చటను నట్లే తెలియవలయు. ౩౩౩. క. ఏన పిదప, ఏను విదప" అని యీరెండును గావు. ఏను పిదప" అని. శాంతి. ౨ ఆశ్వా. ౩౦౮. క. 'నవళులలో' కాదు 'నగళులలో'అని ఇతఁడును నన్నయభట్టుసమయ మెఱిఁగినవాఁడే కావున వకారప్రాసస్థలములో నొకచోట వలసినప్పుడు గకారముఁ బెట్టుకొన నగు నని పెట్టినాఁడు. కాని నిరర్థకపదమును బెట్టఁడు ౯ ఆశ్వా. ౧౬౨. క. నివిశించు నిగించు, అని, ౬ ఆశ్వా. ౮౨. క. ఏవనికిన్, 'ఏపనికిన్'అని కాని వనికి కాదు.

[అనుశాసనిక. ౧ ఆశ్వా. ౨౩౨] క. ఒకొక్కట. ఒక్కట, కాని కొట కాదు [౩ ఆశ్వా. ౨౨౧. క.] లోకము సేరుటయు నమ్మెలుత' 'మెలత' కాని 'మెలుత' కాదు. మౌసల. ౨౧౯. క. నానేచిన, 'నేర్చిన' కాని 'నేచిన' కాదు. సంయుతాఽసంయుత ప్రాసాంగీకారభీతిచేఁ జేయఁబడిన యపలాపము గాని వేఱు కాదు.

ఇఁక నీ సంస్కర్తలబారిఁబడక యెట్లో తప్పియున్న ప్రాచీన మహాకవుల సాక్ష్యమును జూడుఁడు.

భాగవతము, ౧ స్కంధము, పూర్వముద్రితపుస్తకము.

మ త్త. ఆర్యసన్నుతసాహసుండు మురారి యొత్తె యదూత్తముల్ ।
ధన్యులై వినఁ బాంచజన్యము దారితాఖిలజన్తుచై ।
తన్యము న్భవనైకమాన్యము దారుణస్వనభీతరా ।
జన్యము న్భరియార్చితాఖిలశత్రుదానవసైన్యమున్ ॥

దీనిలో సంయుక్తములోని యొక్క యకారమే ప్రాసముగా గ్రహింపఁబడినది. [3 స్కం. ౧౬౬] మ. అని సజ్జనభో। రున గోవర్ధనశైలమున్ దటచరద్రమ్యాపరీజాలమున్. దీనిలో ఉ, ఆ,లకు విశ్రమము. ౨ స్కం. ౧౨౬. శా. పుత్రున్ లోకపవిత్రుఁ దండ్రి మిగులన్ బాధింప నెట్లోర్చెనో. [ఉ. ఆలకుఁ ౮ స్కం. ౧౮౬] శా. కంటి న్నేటికి—మింటం బోయెద నీచరిత్ర మమరుల్మర్త్యుల్సుఖాసీనులై, మింట న్నేఁడిని సన్నుతింపఁగల రీమీఁద న్నరేంద్రాగ్రణీ. దీనిలో, ఇ, ఆ,లకు ఇచట మంటం బోయెద, అని క్రొత్తపుస్తకము. దీని యర్థౌచిత్య మాలోచింపవలయు. "ఇంతదాఁక నీచరిత్రము భూలోకమున మర్త్యులుమాత్రము సన్నుతించుచున్నారు. నేనిప్పుడు మింటికిఁ బోయి చెప్పఁగా నచ్చట దేవతలు నిచ్చట మర్త్యులు నీక నుతింపఁగలరు" అని.

పిమ్మట, క. అని చెప్పి దుర్వాసుఁడంబరీషుని దీవించి కీర్తించి మింటితెరువున బ్రహ్మలోకంబునకుం జని అని కలదు. [౧౦ స్కం. ఉత్తరభాగము ౨౨౨.] శా. ఎన్నే భంగుల యోగమార్గముల బ్రహ్మేంద్రాదు లీక్షించుచున్ । ము న్నే దేవునిఁ జూడఁ గానక తుదినోమ్మహింతు రామేటి కే। విన్నాణంబుననో సతుల్గృహిణులై విఖ్యాతి సేవించిర। చ్చిన్నాఽలోకన హాస్యభావణ రతిశ్లాఘానురాగంబులన్. ఇ, ఆ, లకు. ౨౧౭౨. చ. నినుఁ—భోఁ। రునఁ బళుకోటిఁ దోలు మృగరాజు ౭౯ వ. క. అనవుడు పాలధరుఁ డచ్చటి। జనపాలకసుతులఁ జూచి సత్యము పలుకుం। డని యడిగిన వారలు ర। క్మికి హితులై పలుక రైరి మొగమాటమునన్. రుక్మని, అని క్రొత్త, రుక్మిణియన్న 'రుక్మి కాని 'రుక్మ' కాఁడు. అది సంజ్ఞ ౩౧౭. మ. వికచాంభోరుహానందకచక్రాబ్జగదాదిచిహ్నములఁజేత న్వాసుదేవాఖ్య ను। త్సుకుఁడై యెప్పుడు నుచ్చరించుచు మదిన్ గృష్ణుండన న్మెటిపాం। డ్రకుఁ గాశీశసఖుం గనుంగొనుము వేడ్కం జంద్రబింబాననా. ఉ, బులకు.

ఇట్టి వింక ననేకములు పూర్వప్రయోగము లున్నవి. పూర్వులు విద్వత్కవులు. వారు రసాదివిశేషములను గ్రహించి కవితలను జేసినవారే కాని కేవలకవులవలె యతిప్రాసములకొఱకు నిర్బంధపడినవారు కారు ఏయక్షరమున కాయక్షరమే యుండవలయు నని ఛందస్సుల యభిప్రాయము గాదు. అట్లే యయినచో సావర్ణ్యము నే యంగీకరింపవు. మఱియు స్వయముగా సావర్ణ్యములేని మఱికొన్ని వర్ణములకును సావర్ణ్యకల్పనమును నిరర్థక, నిషిద్ధ, అసంగతార్థాదు లగు పదములను బెట్టుకొనకుండుట కనియే శాస్త్రాభిప్రాయము. దాని నాలోచింపక యథాశ్రుతగ్రాహులచేఁ జేయఁబడిన వ్యత్యాసములను భాషాకోవిదులుపేక్షించుట ప్రాచీనభాషాగౌరవము నుపేక్షించుటయే యని తలంచెదను.

శకుంతల నంపు వేళ

అధికారుల సూర్యనారాయణరావు గారు, బి. ఏ., బి. ఎల్.

వనమాలికలు లేత - పల్లవము లిచ్చె,
హరిచందనావళుల్ - విరుల నం దిచ్చె,
వనతరు లెల్ల చ-ల్లని నీడ లిచ్చె,
చెలువు నరసకు శకుం-తల నంపు వేళ.

కమ్మ తెమ్మెరలు సు-గంధముల్ దెచ్చె,
ఆకసము బంగారు-రేకలం దాల్చె,
వృక్షశాఖలనుండి - పికము నెల విచ్చె,
చెలువు నరసకు శకుం-తల నంపు వేళ.

హరిణకుమారి వె-న్నాడఁ గాఁ జొచ్చె,
కాంతాసమూహంబు - కన్నీరు రాల్చె,
హాయి యూ నని జనకుఁ - డాశీర్వదించె,
చెలువు నరసకు శకుం-తల నంపు వేళ.

విభక్తాఽవిభక్త కుటుంబస్థితులు

రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహదూర్ గారు

హైందవులము సార్వభౌమప్రదత్తస్వరాజ్యానుభవోన్ముఖుల మై యుండుటచే నిఁక మన సాంఘిక నైతికార్థికవిషయముల మనమే చక్కఁబెట్టుకొనవలసినవార మై యుంటిమి. ఆర్థిక విషయముల విచారించునప్పుడు పూర్వపరిస్థితుల కానుగుణ్యముగ నప్పటి మహర్షులచేఁ గూర్పఁబడిన ధర్మశాస్త్రముల కాలానుగతికముగ నీ కాలమున కవసరము లగు పరిణామములఁ గావింపక యథాస్థితంబుగ ననువర్తింప నెంచుటచే వైపరీత్యములు తటస్థించుచున్నవి. కావున నట్టివానినే ప్రకృతధర్మశాస్త్రవేత్తలు దూరదృష్టితో నారసి వలయు మార్పులఁ గావింపవలయును. అట్టివానిలో సమష్టివ్యష్టికుటుంబాదాయముల నీ వ్యాసమున విమర్శించెదను.

ప్రస్తుతకాలమునఁ బ్రపంచమునందలి సమస్తపదార్థములకు నెవరో యొకరు ప్రభువు లేర్పడియున్నారు. ఆస్తి నెట్లనుభవింప వలసినదియు, పరు లా యాస్తి విషయమున నెట్లు ప్రవర్తింపవలసినదియు, చరస్థిరాస్తుల యాజమాన్యమును గూర్చి విమర్శింపవలసివచ్చినప్పుడు న్యాయమూర్తు లేయే విధానముల నవలంబింపవలసినదియు మున్నగు విషయము లన్నియు శాసనములుగ నిర్మింపఁబడినవి. ఆస్తి ననుభవించు విషయమును మన హిందూధర్మశాస్త్రంబులు ద్వివిధంబుల వక్కాణించినవి. విభక్తావిభక్త కుటుంబస్వాస్థ్యము లీ యంశద్వయమున నెట్లు న్యాయస్థానముల విచారింపఁబడుచున్నదియు మీ రెల్ల రెఱిఁగిన విషయమే.

అవిభక్తకుటుంబమునకుఁ జెందిన పురుషు లందఱు జాతముచేతనే కుటుంబాస్తియందు హక్కు గలిగియుందు రనియు వీ రందఱా యాస్తివలనఁ బోషింపఁబడవలయు ననియు నీ సొత్తు నంతను కుటుంబయజమానుఁడు తన స్వాధీనమునం దుంచుకొని కాపాడుచుండవలె ననియు లోనుగాఁ గల విధులు ధర్మశాస్త్రముల నియమించియుండిరి. అవిభక్తవిధానముచే నా కుటుంబములోనివా రందఱు సౌఖ్యము నందుచుండిరా లేదా యని మనము విచారింపవలసియున్నది.

ఈ విషయమును చర్చించుటకు మున్ను ఆస్తివిభజన యేరీతిని జేయఁబడి ప్రస్తుతావస్థను జెందినదో విమర్శింపవలసియున్నది. ఈ విమర్శవలనఁ బ్రస్తుతస్థితియందు మార్పు లెట్లు గావింపవలనుపడునో కూడ తేలఁగలదు.

భగవంతుఁ డీ ప్రపంచమును సృజించినప్పుడు ప్రత్యేకవ్యక్తులు ప్రత్యేకాస్తులు భిన్నభిన్నముగ ననుభవింపవలయు నని నియమింపలేదనియు సృష్ట్యనంతరము కాలక్రమమున మానవులకుఁ దటస్థించు నవస్థాంతరములచేఁ బ్రత్యేకాస్తుల నేర్పాటు చేసికొని రనియు ఆదిని సమస్తపదార్థములు సకలజనానుభవముకై యేర్పడిన వనియు నట్లగుటచే నందఱి కనుభవనీయము లనియుఁ బాశ్చాత్యధర్మశాస్త్రజ్ఞు లభిప్రాయపడుచున్నారు. ఇటులు ప్రత్యేకనాథవంతములు గాని పదార్థము లెట్లు సనాథము లయినదియు వారు విశేషముగ వివరించియుండిరి.

సృష్ట్యాదిని మానవు లందఱు స్వభావజన్యము లైన గుణములు గలిగియుండిరి. అట్లగుటచే వా రా కాలమున నాచరించిన కార్యము లన్నియు నైసర్గికములై యుండెను. కాలానుగతికముగ నూహాపోహాలు మెండై యత్యంతపరిణామమును జెంది వారి చేష్టలు వక్రగతిని స్వాభావికములు గాఁజొచ్చెను. మన దేశమున నిప్పటికి నిట్టి విపరీతరీతులఁ బట్టక ప్రప్రథమావస్థలనే యవలంబించియుండు కొన్ని తెగలవారు కల రనుట పైవాక్యములకు నిదర్శనము. అట్టివారికిని నాగరకదశను సంపాదించిన మనకును గల తారతమ్యము లెల్లరకును విశదమే. మనము నాగరకులము. వా రనాగరకులు. కావుననే వారి వ్యావహారికాదర్శములు మనకు మొరటుగఁ గాన్పించును. మనవి వారికి రుచింపవు. వారు ప్రపంచోత్పత్తికాలమున నేర్పడిన పద్ధతులనే యవలంబించుచుండిరి. వారిలో మార్పేమియుఁ గలుగలేదు. మనము గూడ నొకప్పు డట్టి స్థితియం దున్నవారమే. మన పూర్వులు బుద్ధికుశలతచే నప్పటి స్థితిగతులయందు పెక్కు మార్పులను గలిగించి ప్రస్తుతావస్థను గల్పించిరి. అనేక విషయములలో మనము మార్పును జెందితిమి. అందు నాస్తివిషయ మొకటి. మతవిషయము రెండవది. కావున నాదిపురుషులు స్వభావసిద్ధముగ స్ఫురించిన యూహాల తోడనే స్వాస్థ్యముల సంపాదించిరి. ఈ కాలమునఁ బ్రబలుచుండిన యూహాలు వారి కుదయించియుండవు. కావున వారి విధానములు స్వభావజన్యములు. అం దాక్రమణ మనునది ప్రధానవిధానము.

ఆక్రమణము

ఆక్రమణమువలననే ప్రప్రథమమున నాస్తులు ప్రాదుర్భవించినవని కొందఱి మతము. భూమియు నందలి పదార్థము లన్నియు నొకప్పుడు సకలమానవకోటికి ననుభవనీయములై యుండెను. అటుల సమస్తజనోపయోగార్హ మైనవానిలో నే మానవుఁ డైనఁ బ్రథమమున దేని నాక్రమించునో యది వాని సొత్తుగఁ బరిణమించెను. అతఁడు చేయి విడువక యనుభవించునంత కాల మది యతని సొత్తు. వాఁడు విడిచినప్పుడు వస్తుసముదాయమునఁ జేరి మఱియొకరి యాక్రమణమున కర్హమైన దగును. ఒకని స్వాధీనమునం దుండునంతదనుక దదితరులు దాని నాకర్షించుట కర్హత లేదు.

ఇట్లు కొంత కాలము గతించిన వెనుక నొకఁ డట్లాక్రమించిన స్థిరాస్థిరపదార్థములు వాని కుపయోగించినను లేకున్నను, వాని

సొత్తుగనే నిలిచియుండు ననియు వాని యనుమతి ననుసరించినఁ గాని పరు లాక్రమింప వీలు లే దనియు నొకరీతి యేర్పడినది. ఈ మతము సరియైనది కాదు. పూర్వము ప్రత్యేకమానవవ్యక్తులకు స్వాతంత్ర్యపు హక్కుభుక్తములే లేవు. ఏకవిధాభ్యాసములు గల కొందఱు మానవు లొక్కొక్క తెగగ నేర్పడి కొంత దేశము నాక్రమించి వస్తుసముదాయమును సేకరించెడివారు. వా రార్జించిన ధనకనకవస్తువాహనాదికములు వారిలోని ప్రత్యేకవ్యక్తులకుఁ జెందక సాంఘికాస్తిగాఁ బరిగణింపఁబడుచు వచ్చినది. ఒక్కరి స్వాధీనమునం దుండినదాని నింకొక రాకర్షింపఁగూడ దను నిబంధనము గూడఁ బూర్వ మున్నట్టు దోఁపదు. ఈ విషయము లిప్పటి మన యూహాలకు సరిపోవుచున్నవి. ఈ పరిణామమునకు రోమను తత్త్వవేత్తలే కారకులు. ఈ యూహాల నుండియే ధర్మశాస్త్రబాహుళ్య ముత్పన్న మైనది.

జనసంఖ్య విస్తరించిన కొలఁది తెగలు తెగలుగఁ జేరి భూప్రదేశమున నచ్చటచ్చటఁ దత్తత్స్వేచ్ఛావిహారోచితభాగముల నాక్రమించి వ్యాపించిరని మున్నె వక్కాణించియుంటిమి. హిందూదేశమునందలి గ్రామపద్ధతులే తార్కాణము. అట్టి గ్రామపద్ధతు లింకను పంజాబు (పాంచాల) దేశమునందు కలవు. ఆ గ్రామములోని యాస్తి యంతయు గ్రామస్థుల కందఱికిని సమష్టిని జెందియుండును. తత్తద్గ్రామవాస్తవ్యు లందఱు రక్తసంబంధులై యుందురు. కొన్నికొన్ని గ్రామములలోఁ దమ సౌకర్యముకొఱ కితరులను గూడఁ దమలోఁ జేర్చుకొనుటయుఁ గలదు. వీనిని కులపతిసంఘము లందురు. ఒక మూలపురుషుఁ డుండును. తక్కుంగలవా రందఱు వాని యాధిపత్యము క్రింద నుందురు. అట్లు లయ్యును, ప్రతివ్యక్తికి నా యాస్తిలో హక్కు గలిగియుండును. ఇది పురాతనసంఘాచారము. అధునాతను లెంత ప్రయత్నించిన నది యంతరించుట లేదు.

మన దేశమునఁ బుత్రోత్పత్తి యైనతోడనే శిశువునకుఁ గూడ పిత్రార్జితమునఁ గొంత భాగమునకు హక్కు సంక్రమించును. వయస్సునం దా బాలుఁడు పెరిఁగినకొలంది కుటుంబాస్తియెడ వాని కధికారము పెరుఁగుచుండును. ఇచ్ఛగించినఁ దండ్రి యాస్తిని బంచుకొనుటకు శక్తి కలవాఁ డగును. ఇట్టి యధికారము యౌవనాంకురమునందే ప్రతిపురుషునకుఁ గలుగుచున్నను గారణాంతరములచేఁ గొన్ని తరముల దనుకఁ గూడ సమష్టికుటుంబముగనే గడపుకొనుచుందురు. అవిభక్తకుటుంబస్వాస్థ్యమునఁ బాల్గొనుటతోడనే తృప్తి నంది కాలక్షేపము గావింతురు.

పంజాబు దేశమునం దీ గ్రామపద్ధతు లింకను బూర్వోక్త విధానంబున నిలిచియుండుటచే వానిం బరికించిన వ్యక్త మగును. కుటుంబమునఁ గలుగఁదగిన త్రివిధము లగు మార్పుల కనుగుణమగు విధానత్రయము నచ్చటఁ గాంచనగును. సంపూర్ణైకమత్యమును బొంది యుండు విధానము సంఘీభూతమై జమీందారీ గ్రామమున నెలకొనియున్నది. గ్రామములోని భాగస్వాము లందఱును దమతమ భాగముల కనుగుణములగు హక్కులఁ గలిగియుందురు. కాని యాస్తి యంతయు సమష్టిగనే యుండును. ప్రత్యేకభాగములుగ విభజింపఁబడగు. సేద్యగాండ్రు చెల్లించు సిస్తు లన్నియుఁ గలిపి వారి యాస్తుల వలనఁ గలుగు లాభము లన్నియు నేకము చేసి దానినుండి తత్తత్కార్యోచితవ్యయములఁ దీసివైచి మిగిలిన సొమ్మును గ్రామస్థు లందఱుఁ దమతమ వంతుల వరుసను బంచుకొనియెదరు. మన దేశములోని యవిభక్తకుటుంబముల స్థితియు నిట్టిదే.

పట్టాదారీ గ్రామవిధానమే రెండవది. ఇందు గ్రామస్థు లందఱును దమతమ భాగములను ప్రత్యేకముగ ననుభవింతురు. ప్రతి భాగస్వామియుఁ దనవంతు భూమిని తన చిత్తవృత్తి నమరకపఱచుకొనుచు వాని భాగము పిత్ర్యము లగు హక్కులనుబట్టి యేర్పడును. ఇయ్యదియే బంగాళాదేశమునందలి సమష్టికుటుంబవిధానమును బోలియుండును. సమష్టివ్యష్టి విధానములకు నడుమ సంధికాలమున నుండు రీతిఁ గొంతకాలమున కొకొక్కపరి గ్రామవసతి నంతను తిరిగి పంచుకొనుటయై యున్నది. పెషావరునందలి పఠాను లను శాఖవారిలో నిది యిప్పటికిని బొడగట్టును. ఒకప్పు డా భూముల నన్ని కుటుంబములవారును సమభాగములుగాఁ బంచుకొనిరి. కాలానుగతికముగ నీ వసతులు న్యూనాధిక్యములఁ జెందుటచే నట్టి తరుణముల నప్పుడప్పుడు తిరిగి పంచుకొనెదరు. ప్రతి మనుజవ్యక్తియుఁ దన సొత్తును బ్రత్యేకముగ నుంచుకొను జ్ఞానమును పొందిన కొలఁది నీ విధానము మాఱిపోవును.

భైచారీ గ్రామ విధాన మనునదియే తృతీయము. ప్రతి యజమానుఁడును దన భాగమును బ్రత్యేకముగ ననుభవించుటచేఁ బట్టాదారును బోలియుండును. కాని యతని వశమునం దుండిన భూమి యొక్క నికర మగు పరిమితమే వాని పేర నుండును. పూర్వుల హక్కు లన్నియు నశించును. తనలోని భాగస్వాముల సంఖ్య పెరుఁగుటచేతఁ గాని తఱుఁగుటచేతఁ గాని తన భూమికిఁ బెరుఁగుతఱుఁగులు కల్గ నేరవు. వాని హక్కులు మార్పున కర్హములు గాక స్థిరము లయ్యెను. గ్రామము మొత్తమునకుఁ గల పట్టాదారుల సంఖ్యను బట్టి గాని గ్రామపు గుడికట్టును బట్టి గాని నిర్ధరింపఁబడదు. సమష్టికుటుంబమువారు పంచుకొనిన వెనుక వారి స్థితి నిది పోలియుండును.

రష్యా మున్నగు నితరస్థలములయం దిట్టి రీతులు పొడగట్టఁ గలవు. దక్షిణహిందూస్థానము నందలి మిరాసిదారులు మున్నగు వారిలోఁ గూడ నీ రీతులు గాన్పించును.

ఆక్రమణవిధానమున భూవసతుల నార్జించు పద్ధతులను స్వభావజన్యము లగు ధర్మశాస్త్రములను రోమీయతత్త్వవేత్తలే కల్పించిరి. ఆదిని మూఁడు విధములఁ బూర్వులు భూవసతుల నార్జించియుందు రని రోమకప్రాడ్వివాకులు వాదించెదరు.

1. పూర్వోక్తవిధానంబున నాక్రమించుట.
2. స్వభావాభివృద్ధి. ఇది ద్వివిధము.
   (క) పశుగణము సంతానాదికముల నభివృద్ధిం జెందుట, నదులు మొదలగువానిచేఁ బొలముల ప్రాంతమున లంకలు పెట్టుట.

(చ) ఇరువురి గేస్తుల సరకులు చేరి వాని ఫలితము శాస్త్రోక్తముగ నేరికైన సంక్రమించుట.

3. వర్తకవ్యాపారాదులచేతఁగాని పొలముల బలపఱచుకొనుటచేతఁ గాని విశేషధనార్జనము గావించుట.

ఆస్తి మానవవ్యక్తులకుఁ బ్రత్యేకముగ సంక్రమించు ననుదురభిప్రాయము కలుగుటచే నీ శాస్త్రకారు లిట్లు నుడివిరి. ఇట్టి విషయముల పూర్వవిధానముల నారయఁ గోరువారు తమ మనంబుల నావరించియుండు నభిప్రాయముల నవలఁ ద్రోచి నిష్పాక్షికముగ విమర్శింపవలయును. అట్లు గావింపనిచోఁ దమ మనోగతాభిప్రాయములు సత్యగ్రాహ్యత కడ్డు దగులును. పాశ్చాత్యదేశములయందు అందును నింగ్లాండునందు యాజమాన్య మొక పురుషునియందే సంక్రమించి నిరంకుశముగ స్వేచ్ఛ నొసంగును. ఒకప్పు డందు సమష్టి కలుగవచ్చును గాని, అట్లు రుజువు గావించు దనుక వ్యష్టిగనే భావింపఁబడును. హిందూదేశమున నందునకు భిన్నముగ సమష్టి యాజమాన్యమే విధి. అట్లు కా దని నిదర్శనములచే నిర్ధరించు దనుకఁ బ్రతి విషయమున సమష్టిగనే భావింపఁబడును! ఒక పురుషుఁడు సర్వస్వాతంత్ర్యములు గల స్వార్జితమున సముపార్జించినను వాని యనంతరము రెండవ తరమువారి కది సమష్టికుటుంబాస్తియే యగును. ఒకని కిష్టము వచ్చినట్లు వినియోగించు సకలస్వాతంత్ర్యములతో వసతిని గలిగియుండుట మన దేశమున సహజము కాదు. ఉపాయాంతరములచే నట్టి వసతిని బ్రత్యేకముగ నార్జించుకొనవలయును. ఇంగ్లాండునం దిది సర్వసామాన్యము. పలువురికి సంబంధము గల స్వామ్యము లుండుటయే మన దేశమున సర్వసామాన్యము. ప్రాక్పాశ్చాత్యవిధానంబు లిట్లు విరుద్ధధర్మములఁ బ్రవర్తించుచున్నను రెంటికిని మూలసూత్ర మొక్కటియే. మన దేశమునఁ బూర్వవిధానము ననుసరించియే ప్రకృత మనువర్తింపఁబడుచున్నది. ఇంగ్లాండునందుఁ బూర్వాపరములకు సంబంధ మేమియు లేదు.

మూలకారణము

భూవలయంబున నే ప్రదేశమున నైన సమావేశ మైన యొక తెగవారు, ఆ ప్రదేశము తమ సొత్తని భావింతురు. ఆ ప్రదేశమునఁ దామే నివసించి దాని ననుభవింప నగు ననియు, మఱి యే యితర తెగవారికైన నం దడుగిడుట కర్హత లే దనియు భావింతురు. కాని తమ తెగలలో నే ప్రత్యేకవ్యక్తి యైన మఱియొక వ్యక్తిని నా ప్రదేశమునందలి యే భూభాగమునందుండియైనఁ దొలఁగించి తన దనుట కవకాశము కలదా యని యైన విచారింపరు. తత్ప్రాంతారణ్యముల వేఁటాడి జీవింతురు. తమ పశువుల నందఱు పచ్చికబయళ్ల మేపుకొందురు. వ్యవసాయము చేయు తఱుణమునఁ బ్రతివాఁడు తన శక్త్యనుసారము కొంత భూమిని దున్నుకొనును. కర్షకాదాయమున నతఁడు తన కుటుంబరక్షణమునే గావించుకొనినను దాను దున్నుకొనిన భూమి మాత్ర మా తెగకుఁ జేరియుండును. ఆ తెగలోని జనమునకును వారి స్వాధీనమునం దుండిన భూవసతికిని గల పరస్పర సంబంధము తెగలోనివా రందఱును సేద్య మొనరింపఁదగినంత కలిగియున్నంత కాలము ప్రతివాఁడును నిరంతరకర్షణముచే నిస్సార మైన పొలమును వదలి మఱియొక సారవంత మగు పొలమును దున్నుకొనఁ గలిగినంత కాలము నొకరి నొక రడ్డుదగులవలసిన యవసర ముండదు. ఒకని నాతంకపఱుపవలసిన కారణ మేరికిని లేనంతదనుకఁ బ్రతివానికి నన్నిటిపై నిరంకుశాధికారము గలిగియున్నట్లే తోఁపఁజేయును. కుటుంబములలోఁ గూడ నిట్లే కొంత కాలము సమష్టిగ నుండుట కాతంకములు గాన్పింపవు. ప్రప్రథమమునఁ బరస్పరసహాయార్థమై యొకని నొకఁడు హత్తుకొనియుండినను, అందొక్కొక్కరు స్వసంరక్షణసామర్థ్యమును బడసిన కొలఁదిని తమ పశుగణంబున కింకను నెక్కుడుగ శాద్వలప్రదేశముల నార్జింపవలయు ననియు నిందనుక నెవ్వరు దున్నని సుక్షేత్రంబు సేద్య మొనరింపవలయు ననియు నూహించి యించించుక దూరప్రదేశములఁ బ్రవేశింతురు. మన హిందూదేశమునఁ బర్వతప్రాంతముల నివసించు కోయలు చెంచులు యానాదులు మున్నగువారీ గతినే యిప్పటికి నవలంబించుచున్నారు.

చుట్టునున్న తెగల యొరపిడి గలిగినప్పుడును స్వశాఖాబాహుళ్యము కలిగినప్పుడును, స్థితిగతులు మాఱఁగలవు. అప్పు డొకని నిరాఘాటప్రచార మింకొకని సంకుచితప్రచారహేతు వగును. ఒక పురుషుఁడు గాని కుటుంబము గాని తా ననుభవించుచున్న ప్రదేశము నితరుఁ డాక్రమింపకుండ నాపు చేయవచ్చును గాని ప్రతివాఁడును తన పొరుగువాని పొలము నాక్రమింప నేరఁడు. అప్పు డా తెగలోని ప్రతివాని పొలమునకును హద్దు లేర్పఱుపఁబడును. అట్టి తఱుణముల నా తెగలోని ప్రతి కుటుంబముయొక్క యావశ్యకత ననుసరించి సమముగ భూభాగముల నియమింతురు. పంట నంత నేక ప్రదేశమునఁ జేర్చి దానిని పూర్వోక్తవిధానంబునఁ బంచుకొనుట గాని లేక ప్రతి కుటుంబమున నున్న జనసంఖ్య ననుసరించి తత్తదుచితభూభాగంబుల విభజించి యిచ్చుట గాని జరుగఁగలదు. కడపటి పద్ధతి నవలంబించినప్పుడు కొంత కాలమున కొక్కొకసారి యప్పటి కుటుంబపరిస్థితుల ననుసరించి వారివారి భూభాగముల న్యూనాధిక్యములను సవరించుచుందురు. ఇంకను కొంత కాలము గడచిన వెనుక నీ పరిణామావస్థ గూడఁ దొలఁగింపఁబడును. ప్రతి కుటుంబమును తమతమ స్వాస్థ్యముల నభివృద్ధిపఱచుకొనఁగలిగినప్పు డిట్టి మార్పుల కంగీకరింపరు. కాలక్రమమున నీ భూభాగ మంతయుఁ దమ తెగకుఁ జేరిన దను మాట విస్మరింపఁబడి, యెవని స్వాధీనమునం దుండిన భూమి వాని కుటుంబాస్తిగాఁ బరిగణింపఁబడును. అప్పు డా తెగవారి కందఱును సమానము లగు హక్కులు కలవి గ్రామకంఠములు పుంతలు మందబయళ్లు మున్నగు ప్రదేశములు మాత్రమే యగును.

మన హిందూదేశమున నిది త్రివిధంబున నెలకొనెను: (1) అవిభాజ్యకుటుంబము (2) అవిభక్తకుటుంబము, (3) గ్రామసంవిధానము.

ఇందు గ్రామసంవిధానమును గూర్చి యిదివఱకే వివరించియుంటిమి. ఇప్పుడు మన హిందూదేశమున మొదటి రెండు తరగతులే విశేషముగ నెల్లెడ వ్యాప్తములై యున్నవి.

(1) అవిభాజ్యకుటుంబస్థితి: స్వభావజన్యముగఁ గాని పాలక విధానమునఁ గాని యేకవంశజు లెల్లరుఁ దనలోఁ బెద్దవానికి లోఁబడియుందురు. అతఁడు పితృవర్గమునఁ గాని పితామహవర్గమునఁ గాని చేరియుండవచ్చును. అట్టి కుటుంబయజమానుఁడు నిరంకుశాధికారము కలవాఁడై యుండును. అతఁడు వారి ప్రేమ కాస్పదుఁడు కాకున్నను గౌరవప్రపత్తుల కాస్పదుఁడై యుండును.

(2) అవిభక్తకుటుంబస్థితి: ఒక కుటుంబమునఁ జేరిన జ్ఞాతివర్గ మంతయు నేకభాండాశనులై యింట నిమిడియుందురు. దైవారాధనమునఁ బితృకార్యముల నంద నైకీభావమున నాచరింతురు. వారి యాస్తి యంతయు సమష్టిగ నుండును. కొన్ని తరములనుండియు నావంశమువా రందఱు గాని కొందఱు గాని యత్యంతైకమత్యమున మెలంగుచుండుటచే నీ స్థితి ప్రాప్తించును. అవిభాజ్యకుటుంబయజమానునివలె నిరంకుశాధికారము కలిగియుండకపోయినను కుటుంబజ్యేష్ఠానుక్రమశాఖాప్రధానుఁడే యగును. యజమానుఁడుగా నుండును. మాఱుమాటలలో నవిభాజ్యయజమానుని స్థానమునే యాక్రమించును.

ఇంకను మఱికొన్ని పద్ధతులు కలవు. వానిని గూడ వివరించెదను:

(3) గృహసమ్మేళనము: ఇది వెనుకటిదానిపై నించుక మార్పు గలిగియుండును. అవిభక్తకుటుంబస్థితి కొన్నితరముల దనుకఁ బ్రవర్తించిన గృహసమ్మేళనముగఁ బరిగణింపఁబడును. ఇందు స్థిరవసతి వారి కందఱికిని సమానపు హక్కు కలదిగానే నిలిచియుండును గాని చరాస్తిని మాత్ర మెవరిది వారు ప్రత్యేకముగ జాగ్రత్తపెట్టుకొనెదరు. పశుధనము నట్లే విడివిడిగ నేర్పఱచుకొనెదరు.

(4) గ్రామసమ్మేళనము: ఇందు కలిసి నివసించుట కలిసి పని సేయుట పశ్వాదికములఁ గలిసి యుంచుకొనుట మున్నగున వన్నియు నంతరించును. ప్రత్యేకవసతుల నేర్పఱచుకొనుట కిది యొక మార్గము. ప్రపంచమునం దెల్లెడల నీ పరిణామము లేకవిధమునఁ బ్రబలును. భూమి పశువులు చరము అంతయుఁ బ్రతికుటుంబమును బ్రత్యేకముగా నార్జించి యుంచుకొనెదరు. బంజరు ప్రదేశము మాత్ర మెల్లరకును సంక్రమించియుండును. ఇదియే పూర్వావస్థను స్మరణకుఁ దెచ్చు చిహ్నముగ నిలిచియుండును. అందఱును దీనిపై హక్కు కలిగియుందురు.

(5) ప్రత్యేకస్వాస్థ్యములు: రోమీయుల పూర్వదశను విచారించినఁ జిరకాలము క్రిందటనే ప్రత్యేకస్వాస్థ్యములు గల యొక తెగవా రున్నట్లు పొడకట్టును. ఈ తెగలోఁ బ్రతికుటుంబయజమానుఁడును బ్రత్యేకవసతులు కలవారే. కాని ప్రాయికముగా రోమీయుల ధర్మశాస్త్రముల ప్రాతిపదికమునఁ బ్రత్యేకవసతు లెచ్చట నుదాహరింపఁబడలేదు. రోమీయుల బారింప బడక నిలిచిన సంఘములలోఁ గలదు.

సంఘాభివృద్ధి క్రమక్రమముగ జరుగుట సహజము. అట్టి సమయముల పరిస్థితులు క్రమక్రమముగా మాఱుచుండును. అవిభాజ్యకుటుంబస్థితి తదంతర్జనితజనబాహుళ్యముచే నసంభావ్య మైనప్పుడు జ్ఞాతివర్గము మాత్రమే కుటుంబముగ నెన్నఁబడెను. జ్ఞాతిసముదాయము బహుళ మైనప్పు డందలి శాఖలే విడివిడిగ నెంచఁబడెను. రాను రాను అవిభక్తకుటుంబములుగఁ బరిణమించెను. అపిదప విభక్తకుటుంబములు తుదకుఁ బ్రత్యేకవ్యక్తులు ధనాదికములకు యజమానులుగ నెంచఁబడిరి. తుదకుఁ గుటుంబములు గూడఁ బ్రత్యేకవ్యక్తులుగ విడిపోయినవి.

హిందూదేశమునఁ గులము పెద్దలచే నిరంకుశాధికారము వహింపఁబడుచుండుపరిస్థితు లవిభక్తకుటుంబములుగ మాఱినవి. వంశమువారి నందఱి నాకర్షించి తన చెప్పుచేతల నడిపించుకొను సామర్థ్యము గల మూలపురుషుఁడు గతించినకొడనే యందు సమావేశమై యుండిన కుటుంబములన్నియు విడిపోవును. వారట్లె యుండఁదలంచిన జ్యేష్ఠుఁడే కులము పెద్ద కాఁగలఁడు. క్రమక్రమముగ వాని నిరంకుశాధికారము తఱిఁగిపోవును. వంశమున నంతర్భాగముగ నున్నవా రందఱు నతనిని కార్యనిర్వహణమున కేర్పడిన పెద్దగ మాత్రమే యెంతురు. ఇట్టి రీతులు పూర్వులలోఁ బ్రబలియుండుటచేతనే మన ధర్మశాస్త్రకారులలో ననేకు లనేకమార్గములను ద్రొక్కిరి. కులము పెద్దనే యందఱికిని తండ్రిగ నెంచువా రతనికి సర్వాధికారము నారోపించిరి. కేవలము కార్యములఁ జక్కఁబెట్టు నంద అంగీకరించిన పురుషునిఁగ మాత్రమే యెంచినవా రతని యధికారముల కంత యాధిక్యము కల్పింపరు.

కొన్ని సంఘములలో నవిభాజ్యస్థితినుండి యవిభక్తస్థితికి మాఱు విధానములే లభింపవు. అవిభక్తకుటుంబము లన్నియు నవిభాజ్యవంశమునుండి విడివడినవే కావలసిన యావశ్యకత లేదు. దక్షిణదేశమునఁ గల నాయరుల విధానమును విమర్శించినఁ గులము పెద్దల రీతి సుబోధ మగును. వీరిలోఁ బురుషులకు బదులు స్త్రీలే యాజమాన్యమును వహింతురు. ఇదియే వారికిని వీరికిని కల భేదము. వంశయాజమాన్యవిధానమునకు నాయరుల పద్ధతి మార్గదర్శిగ నుండునని పెద్ద లనిరి. ఈ యూహను బట్టి చూడ స్త్రీపురుషులకుఁ గల వైవాహికబంధము అవిచ్ఛిన్నము గాక యైచ్ఛికమై యుండును. కావున బహుపురుషసాంగత్యము వారిలో ననువర్తనీయము. ఆజన్మము నొక భర్త నాశ్రయించుకొనక చిత్తవృత్తిని సంచరించు నధికారము స్త్రీకిఁ గలిగియున్నపుడు గృహయాజమాన్యము పురుషునిది గాక స్త్రీదే యై తీరవలయును. అట్టి స్థితిలో వారి సత్వము స్త్రీసంతతికే సంక్రమించును. ఇద్దియే నాయరుల విధానము. ఆ దేశమునం దిప్పటికి నీ విధానమే యాచరణమం దున్నది.

మన సంస్కృతధర్మకర్తలు గ్రంథరచనకు దొరఁకొను నాఁటికి గ్రామవంశయాజమాన్యముల నతిక్రమించి ప్రతికుటుంబమును బ్రత్యేకవ్యక్తిగాఁ బరిగణింపఁబడుచుండెను. కుటుంబములోని ప్రత్యేకపురుషుల స్వాతంత్ర్యము వేఱుగఁ బరిగణింపఁబడలేదు. అవిభక్తకుటుంబపరిస్థితులనే వా రందఱును విశేషముగ వర్ణించిరి. అవిభక్తకుటుంబముల వ్యష్టి నందు నను భావిసూచనలు వారికి దృగ్గోచరములు కాఁజొచ్చెను. ఇందులకు వారు తలంచిన మార్గములు

(1) స్వార్జితము (2) పంచుకొనుట (3) శాసనముల మూలమునఁ బరులకు సంక్రమింపఁజేయుట యై యున్నవి.

(1) స్వార్జితము: హిందువుల ప్రాథమికావస్థయం దిది యెచ్చటను బొడసూపదు. నిరంకుశావిభాజ్యయాజమాన్యము క్రింద నున్న వారి స్వామ్యముల కా యజమానుఁడే స్వతంత్రాధికారి కావున నందెవ్వరే యాస్తిని సంపాదించిన నది యజమానునికే చెల్లును. పిదప నవిభక్తకుటుంబవిధాన మలవడినప్పుడు స్వార్జితమున కించుకయవకాశ మలవడినది గాని యదియుఁ గుటుంబాస్తిగనే పరిగణింపఁబడుచుండెను. కుటుంబమునం దందఱును కలిసియుండి సమూహద్రవ్యముచేఁ బోషింపఁబడుచున్నంత కాలము నా కుటుంబములోని యెవఁడును దనకై ప్రత్యేకముగ నాస్తిని సంపాదింప వలనుపడదు. అం దెవ్వరు శ్రమపడి సంపాదించినను కుటుంబాస్తిలోఁ గలిసిపోవును. ఆ కుటుంబము వారిలో బట్టలనేత వడ్రంగము మున్నగు పనులఁ జేయు సామర్థ్యము గలవా రుండిన వారి శక్తియుఁ గుటుంబసంరక్షణకే వినియోగింపఁబడవలయును. నాగరకతయు లోకజ్ఞానము నతిశయించిన కొలఁది దూరదేశములతో వర్తకవ్యాపారము లతిశయించిన కొలఁదిఁ బారిశ్రామికవిధానము లనేకమార్గములఁబట్టి యభివృద్ధి నందిన కొలఁది నవిభక్తకుటుంబవిధానమున కంతరాయమును గలిగించినవి.

కుటుంబములోనివారికిఁ దమకుఁ గల పొలమును సేద్యము సేయుటకును గృహకృత్యనిర్వహణమునకును మాత్రమే బాధ్యత కలదు. కాని తదితరవిధంబుల ధనార్జనము గావించు బాధ్యత లేదు అట్లొనర్చువారికిఁ బ్రత్యేకప్రతిఫలము నొసంగవలసియుండును. కుటుంబాస్తియందుఁ దనకుఁ గల హక్కును వదలుకొనఁ దలంచిన యెడల నట్లు గావింపవచ్చును. అట్లు గావించిన వెనుకఁ దన యిచ్చ వచ్చిన వృత్తి నవలంబించి యథాశక్తిని ద్రవ్య మార్జించుకొనవచ్చును. అప్పు డట్టి స్వార్జితముపై కుటుంబములోనివారి కేవిధమైన యధికారము నుండదు. కాని యిట్టి స్వాతంత్ర్యవ్యక్తి గల పురుషుని స్వార్జితము నతనికే విడిచి యైన నవిభక్తకుటుంబములోనివానిగ నుంచుకొనుట కుటుంబికులకుఁ గర్తవ్యము కుటుంబాస్తివలన జీవించుచు స్వార్జితము నందుఁ జేర్పనిచోఁ గుటుంబమునకు నష్టము కలుగును. అట్టివాని ప్రత్యేకవ్యాపారోపాధికై కూడఁ గుటుంబద్రవ్యము వెచ్చించిన మఱియు నన్యాయముగ నుండఁగలదు. ఈ విధమగు చిక్కుల నివారించుకొనుటకొఱకే స్వార్జితము నిర్ధరించు ధర్మశాస్త్రము లేర్పడినవి.

శాస్త్రజ్ఞానమువలనను బాహువిక్రమమువలనను గావింపఁబడు ధనార్జనము స్వార్జితముగఁ జిరకాలము క్రిందటనే పరిగణింపఁబడినది. భార్యామూలమున సంక్రమించెడి ధనమును బంధుమిత్రాదు లొసంగు బహుమతులును చిరకాలము క్రిందటనే కారణాంతరముచే నవిభక్తకుటుంబము పోఁగొట్టుకొనిన వసతి నాకుటుంబములో నొకఁడు తనప్రత్యేకశక్తియుక్తులచేఁ దిరిగి సంపాదించిన నదియు స్వార్జితముగనే లెక్కించిరి.

(2) విభక్తము: గ్రామమునకుఁ గాని సంఘమునకుఁ గాని యే విధమైన సంబంధమును లేక కుటుంబమునకు సంపూర్ణస్వాతంత్ర్యము గల భూవసతియే విభక్తార్హమైనది. అవిభక్తకుటుంబమునకుఁ గల యాస్తి భూరూపముననే విశేషముగ నుండినపుడు విభాగమున కంత యావసరము కలుగదు. దానిని పెక్కు భాగములుగ విభజించినప్పటికంటె సమష్టి నేకముగ నున్నపుడే విశేషలాభకారిగనుండును. విశేషానురక్తి కవకాశము లేని గ్రామసమష్టివిధాన మంతరించినది గాని గృహయజమానుఁడు పలుకుబడి గలవాఁడుగఁ బరిణమించుచుండుట వలనను మన దేశమునకు స్వభావసిద్ధ మగు కుటుంబైకమత్యము ప్రబలముగ నుండుటవలనను సమష్టికుటుంబవిధాన మంతగ నంతరించుట కవకాశము చిక్కదు. మలబారు (మళయాళము) కనారా (కన్నడము) మున్నగు దేశములలో నిప్పటికిని పంచుకొనుట కధికారమే లేదు. కుటుంబము మిక్కిలి విశేషముగఁ బెరిగినప్పుడు వారి వసతులొక్క చోఁ గాక విడివిడిగ వేఱువేఱు జిల్లాలలో నున్నప్పుడును ఏ జిల్లాలోఁ గాపురము సేయుచున్నవారి కా జిల్లాలోని భూముల ప్రత్యేకాస్తులుగఁ బరిణమించును. ఇట్టి పరిణామమైన నందఱి యిష్టమువిూఁదఁ గాని జరుగదు. కుటుంబమున నొక్కఁ డడ్డుపెట్టి నట్టి విభజనమునకు నవకాశము లేదు.

స్వార్జితము సర్వసామాన్యమును నిశ్చితము నైనపుడే పంచుకొను తలంపులు కలుగును. ఒక పురుషుఁడు తన సమష్టికుటుంబములోని యితరులకంటె నెక్కుడు ధనము నార్జించుచున్నపుడు తా నార్జించు ధనమును వారికి సంక్రమింపఁ జేయుట కిచ్చగింపక విభక్తుఁడై వారి పీడ వదల్చుకొని తన కష్టార్జితమును దన సంతతికి మాత్రమే చెందింప సంకల్పించును. ఈ కాలమునఁ బెక్కండ్రు పంచుకొనుట కిదియే ప్రబలకారణము. కాని యిట్టి విభజనములు కుటుంబాహ్లాదకరములు కావు.

బహుమందగమనంబునఁ గాని యిప్పు డేర్పడిన విభాగాధికారము కలుగలేదు. ప్రప్రథమమునఁ గుటుంబమునుండి విభాగము నందఁదలఁచినవానికి మిగిలినవా రందఱు నేకీభవించి వారికిఁ దోఁచిన స్వల్పభాగము నొసంగుటయు వాఁ డందులకే సంతసింపవలసియుండుటయుఁ దటస్థించెను. వంశప్రధానిసో నిరంకుశాధికారము గల వాఁడై యుండునప్పుడు వాని పుత్త్రుఁ డైనను దండ్రిని బంధిపెట్టుమని నిర్బంధింపఁ జాలఁడు. అంతకంటె నిది మెఱుఁగు గదా!

ప్రతికుమారుఁడును దండ్రికి సముఁడగుటచే నతని ధనమును సమముగఁ బంచుకొనవలసినవా రను సూత్ర మప్పటికి లేదు. అప్పటికి పుత్త్రుఁడు తండ్రి ననుసరింపఁ దగినవాఁడుగఁ బరిగణింపఁబడుటచే నతని యనుగ్రహమునఁ దప్ప వాని సొత్తు ననుభవించుట కర్హుఁడు కాఁడు. మలబారునందలి (తారువాడ్డు) ఇప్పు డెట్లుండినో యప్పటి కుటుంబము లట్లుండెడివి కుటుంబాస్తిని గాపాడువాఁడుగఁ గాని భాగస్వాములలో నొకఁడుగఁ గాని కాక దానవిక్రయార్హత గల స్వతంత్రాధికారిగాఁ గులముపెద్ద పరిగణింపఁబడెను. పోషింపఁదగిన స్వాస్థ్యము కలిగినంత కాలము పోషింపఁబడుటయే మిగిలిన కుటుం

బములోనివారికిఁ గల యధికారము. అంతకు మించిన దేమియు లేదు. పితరులు జీవించియున్నంత కాలము పుత్త్రులకు విభాగార్హత లేదని యుఁ దండ్రి గతించిన వెనుకఁ గొడుకులు పంచుకొనవచ్చు ననియు మానవధర్మశాస్త్రము చెప్పుచున్నది.

మనువు తన సొత్తును పుత్త్రులకుఁ దానే పంచిపెట్టెను. ఇది యే యట్టి విభాగముల కధికారముగా గ్రహింతురు. ఇంకను కొంత కాలము గడచినవెనుకఁ దండ్రి కిష్ట మున్నను లేకున్నను బంచుకొను హక్కేర్పడినది. పిత్రార్జితమునఁ దండ్రికినిఁ బుత్త్రులకును సమమైన హక్కులు కలవని నిర్ధారణ సేయుటతో సంపూర్ణమైనది. అంతటి తో సమష్టికుటుంబము తరతరములదనుక నిర్వహింపఁబడఁదగినది గాఁ గాక పెక్కండ్రు భాగస్వాములు గలిగి సంకల్పమాత్రమున నంతరింపఁ గల సమావేశము క్రిందఁ బరిణమించినది.

కొన్ని తావులఁ దండ్రియే గాక తల్లి కూడ నంతరించు దనుక భాగార్హత లేకుండు వాడుక గలదు. అదియుఁ గాలక్రమ మున నంతరించినది.

పైని వ్రాసిన చరిత్ర నంతటిని సావధానముగఁ బరికించిన నెన్నియెన్ని విధముల మాఱి తుద కీ కుటుంబావస్థ చిత్తవృత్తిని విడఁగొట్టకొనఁగల భాగస్వాముల గల వ్యాపారసమ్మేళనముగ నెంచఁబడినదో విశదము కాఁగలదు. బంగాళా ధర్మశాస్త్రము మాత్రము దండ్రియుఁ బుత్త్రులును సమభాగస్వాము లని యొప్పు కొనుట లేదు. తక్కుంగల వన్నియు న ట్లంగీకరించినవి.

(౩) సంక్రమణము: ఆస్తి సంఘమునకు సంక్రమించుట మాని ప్రత్యేకవ్యక్తుల కలవడినతోడనే దాని నైచ్ఛికముగ నేరికైన సంక్ర మింపఁజేయు నధికారము కూడ కావలసివచ్చినది. వైశ్యధర్మము నందిన బంధుజనుల భూములు వారికి సంపూర్ణమైన హక్కులతో సంక్రమిం పని కాలమును గాంచియుంటిమి. నారదుని కాలమునుండియు నీ వ్యవస్థ లన్నియు నంతరించినవి. ఒకప్పుడు పుత్త్రులు తమ స్వార్జితమును దానము చేయుటకుఁ గాని విక్రయించుటకు గాని హక్కు లేనివారై యుండిరి. మితాక్షరధర్మశాస్త్రానుగుణముగఁ దండ్రి తన స్వార్జిత ముపై సంపూర్ణస్వాతంత్ర్యము కలిగియుండునా లేదా యని మొన్న మొన్నటివఱకు సంశయాకులమై యుండెను. తండ్రియొక్క పురాతన నిరంకుశాధికారపు సూచనగఁ బిత్రార్జితమైన చరాస్తియం దతనికిఁ బూర్ణమైన హక్కిప్పటికిని గలదు. తండ్రి చేసిన ఋణములను బుత్త్రులు తీర్పవలయు నను విధియు నందులకుఁ దార్కాణమే.

సమష్టికుటుంబాస్తికిఁ దత్కుటుంబస్థు లందఱును హక్కుగల వారనుటచేతనే యంతను గాని కొంతను గాని యందఱి యనుమతి లేక వారిలో నొక్కఁడు గాని పెక్కండ్రు గాని విక్రయింపఁజాల రని సూచించుచున్నది. ఒక యాస్తికి సమష్టి హక్కుదారు లెవ్వ రనియు నందుఁ బ్రతిమనుజుఁడును దన దన భాగముపై నెట్టి య కారము గలిగియుండు ననియు విశేషముగ వితర్కింపఁబడినది.

ఈ సమష్టికుటుంబము నిరంకుశజ్యేష్ఠాధికారమునుండి విపుల మైన దగుచో నొక విధముగను, కుటుంబములోని పెద్దవాఁడు భాగ స్వామియై యుండి చక్కఁబెట్టువాఁడైనచో నింకొక విధముగను బరిణమించును. మొదటి పద్ధతి నంగీకరించిన స్మృతికర్తలు కుటుంబ యజమానునికిఁ బెక్కు హక్కుల నాపాదించిరి. తద్వ్యతిరిక్తాభిప్రాయ ము కలవారు సంకుచితపఱచిరి. ఎట్టి కాలమునఁ గల గ్రంథకర్త లైనను తమ సమకాలికధర్మములఁ బొందుపఱచునప్పుడు నిస్సంశయ ముగను విస్పష్టముగను వ్రాసిరి. మఱికొంత కాలమున కిట్లు వివిధ ధర్మములఁ బొందుపఱచిన పెక్కు ధర్మశాస్త్రముల సమన్వయింపఁ గోరఁ గొనినప్పుడు పూర్వు లందఱుఁ బ్రామాణికు లను గౌరవస్థానము నాక్ర మించినవా రగుటచేఁ గర్తవ్యనిర్ధారణమున వాదప్రతివాదములు విశేషముగ జరుగుచువచ్చెను.

పుత్త్రునకుఁ దండ్రితోఁ బంచుకొనుటవలన సొత్తు సంక్ర మించునో లేక తండ్రి యనంతరము సంక్రమించునా లేక పుట్టుక తోనే సంక్రమించునా యను విషయము మితాక్షరధర్మశాస్త్రమున నెక్కుడుగ విమర్శింపఁబడినది. వాని యభిప్రాయముల నిట్లు వివరించెను.

కుటుంబసంరక్షణార్థమై సమయాసమయముల ననుసరించి చరాస్తిని వ్యయ మొనర్చుటకుఁ దండ్రి సంపూర్ణస్వాతంత్ర్య మల వడియున్నను జన్మమువలననే ప్రతిపురుషవ్యక్తికిని బిత్రార్జితమున నధికార మలవడు నని నిశ్చయింపఁబడినది. స్థిరాస్తిని తండ్రి తన పుత్త్రులయొక్కయు నితర భాగస్వాములయొక్కయు ననుమతికి లోఁబడి గాని కొనియు మొనర్ప నధికారము లేదు. స్వార్జితమునందుఁ గూడ తండ్రికి స్వాతంత్ర్యము లేదు. ఒక పురుషుఁడు స్థిరవసత్తిని పశ్వాదిగణంబును దాను స్వయముగ సంపాదించినను సమష్టికుటుంబ మున నున్నంత కాలము పుత్త్రులు మున్నగువారి యభిమతమును బడ యక యే వ్యయ మొనర్ప నధికారము లేదు. ఇట్లేల విధింపఁబడిన దన జనించినవారును, ముందు జనింపఁబోవువారును గర్భస్థులై యున్న వారును గూడ స్వపోషణార్థమై స్వాస్థ్యమును గలిగి యుండ వలెను. కావునఁ గలదానిని విక్రయింపరాదు. దాన మొసంగఁగూడదు. పితృదేవకార్యాచరణమునను మహాపద తటస్థించినపుడును గుటుంబ పోషణము కొఱకును ద్రవ్యము వలయునప్పుడు తక్కుంగలవారి యనుజ్ఞను బడయకున్నను స్థిరాస్తిని గూడ విక్రయింపనగును.

ఇట్లు స్థిరచరరూపక పదార్థముల వన్యాక్రాంత మొనర్చుట కవ కాశములు గల్పించుటలో బ్రాహ్మణులే ముఖ్యకారకు లని చెప్ప నగును. మనునిర్మితమైనతిక ధర్మశాస్త్ర మంతయు బ్రాహ్మణులకు దాన ధర్మములఁ జేయుట కవకాశములఁ గల్పించుటయే యని చెప్పనగును. ఆజన్మాంతము నడుగడుగున బ్రాహ్మణులకు దానము లొసర్చుచుండ వలయును. చేసిన ప్రతిపాపమును బ్రాహ్మణులకు దాన మొసర్చుటచే నశింపఁగలదు. హిందూదేశమున నే మూలఁ జూచిన విపరీతముగఁ గా న్పించు మతవిషయిక ధర్మకార్యము వల్ల నీ ధర్మశాస్త్రములఁ బ్రజ లామోదించి రనుటకు నిదర్శనములుగ నుండును. ఉదయమున లేచినది మొదలు రాత్రి శయనించు దనుక భారతీయు లాచరించు కార్య ముల విమర్శించిన నిట్టి దానధర్మములు మోక్షదాయకము లను నమ్మిక వారి హృత్ఫలకముల నె ట్లాకర్షించియుండెనో గ్రహింపనగును.

దనవిషయమున మన హిందూధర్మశాస్త్రము లెట్టులెట్టు లనాదినుండియు మార్పుఁ జెంది తుద కప్పటి కెట్టి స్థితిలోనికి వచ్చినదియు వివరించియుంటిమి. ఉపసంఘములలో సంపూర్ణైకమత్యము గూడ భారతవర్షమున నత్యంతము ప్రబలియున్న దని కూడఁ దెలిసికొనఁగలము. అట్టి భావములు రానురాను వినిమయము నంది తుదకుఁ బ్రత్యేక వ్యక్తులుగఁ దమతమ స్వలాభమునే యపేక్షించు స్థితికి వచ్చినవి. ఇంక నీ ధర్మశాస్త్రమునఁ గొన్ని మార్పులు కలుగవలసియున్నవి. ఇప్పటికిని సమిష్టికుటుంబాచారము విశేషముగఁ బ్రబలియున్నవి. ఈ విషయమున మన హిందూధర్మశాస్త్రము కాలము ననుసరింపక వెనుబడియున్నది. హిందూధర్మశాస్త్రమున నేమార్పులైనను న్యాయస్థానాధికారులే కావింపవలసియున్నది. మన మందఱము బూర్తిగ నెఱింగిన కారణములచేతనే మన శాసననిర్మాణసభల మూలమున నిట్టి మార్పులు లభింపవు. ఈ కష్టమునే న్యాయమూర్తు లగు సదాశివయ్యరుగారొక తీర్పునం దుదాహరించిరి.

“సంఘసంస్కరణాభిలాషచే న్యాయమూర్తులు ప్రచారమునం దున్న ధర్మశాస్త్రముల నెట్టి మార్పుల గలిగింపఁగూడదని గణపతయ్యరు గారొక పురాతన మగు తీర్పునుండి చదివి చూపిరి. నేను వారి వాదముతో నేకీభవించితిని. కాని యొక పురాతన ధర్మసూత్ర మీ కాలమున నెంత మాత్రమును బ్రచారమునందు లేక వ్యర్థవాక్యప్రాయ మైనప్పుడు న్యాయాధిపతి దానిని గమనింపక ప్రకృతము ననుసరించి నూతన ధర్మ ప్రతిష్ఠాపనమును గావింపఁగూడదని నేననుకొనను. ప్రజానువర్తనీయము గాక చిరకాలము క్రిందటనే మూలఁబట్టిన యొక ధర్మసూత్రమునకు విరుద్ధముగ నున్నంత మాత్రమున, న్యాయ ప్రతిష్ఠాపనాదక్షమును, సాంఘిక దురాచార నివారకము నగు నవీనసూత్ర మనువర్తనీయము కాకపోదు. న్యాయాధికారులును, మనుష్యమాత్రులే యగుటచే వారి యభిప్రాయములలోఁ బొరపాటులు కలుగవచ్చును. సాంఘిక రాజకీయ విషయముల నట్టి ధర్మాధికారులు పూర్వాచార పరాయణులు గాని, సంస్కర్తలు గాని యగుటచేఁ గూడ నించించుక భిన్నాభిప్రాయములు కలుగఁగలవు. కావున మతాంతరు లగు న్యాయమూర్తులకే యభిప్రాయములుండవు. వాది ప్రతివాదుల జాతిమత కులాచారముల తత్వము నెఱింగిన స్వదేశధర్మాధికారుల కొక విధమగు సౌకర్యమును, నింకొక విధమగు ప్రతిబంధమును గూడ కలుగుచుండును. ఆంగ్లేయ దేశమునఁ గల ధర్మశాస్త్రము లిట్లే పురాతనమై కాలానుగుణముగ నుండక పోయినప్పుడు సహజ జ్ఞానమును గూడ వినియోగించి యోజించి తదనుగుణము లగు మార్పులఁ గావింపవచ్చునని ధర్మాధికారులు నిర్ధరించిరి. వా రేర్పరచిన యా మార్పు లసమంజసము లని చెప్పవచ్చునా? సహజజ్ఞానమును ధర్మశాస్త్రమును సమావేశపరచవలసి వచ్చుటచే నెప్పటి కప్పుడు తటస్థించు ధర్మాధికారుల చిత్తవృత్తుల యందలి భేదములచేఁ గాలక్రమమున ధర్మవిధానంబులు మారుచున్నవి. కావున హిందూధర్మశాస్త్రముల విషయమునఁ గూడ నట్లే యొనర్పనగును.” అని తీర్పులో వ్రాసిరి.

కావున నిప్పటికిని జేయవలసిన మార్పులను న్యాయమూర్తులు యోజించి కావించుటయే సమంజసము.

మార్పు జెందఁదగిన విషయము

సమిష్టికుటుంబములోనివారందఱును బెద్దవారైనను మంచిచెడ్డలను విచారించుకొని విభాగమును బూర్తిగఁ గావించుకొనునంతదనుక నా యాస్తి కుటుంబాస్తిగనే పరిగణింపఁబడుచున్నది. కాలవశంబున నొక కుటుంబమునఁ దండ్రి చనిపోవుసరికి నలుగురు పుత్రులుండి రనుకొందము. వారిలో జ్యేష్ఠుఁడు యుక్తవయస్సు వచ్చియుండిన కుటుంబ యజమాని యగును. అతనికి భార్యయుఁ బిల్లలును గలిగియుండవచ్చును. మిగిలిన మువ్వురు సోదరులును చిన్న వయస్సు వారై యుండవచ్చును. అట్టి తరుణమునఁ గుటుంబ ద్రవ్యమునవిశేష భాగము జ్యేష్ఠుని దారపుత్రాదుల సంరక్షణకే వినియోగపడుచుండును. అన్నగారికిఁ దమ్ములపైఁ బ్రేమ గలిగినఁ గలుగవచ్చును గాని వదినెగారికి మరఁదులపై నంతగ దయ యుండ నవసరము కాన్పింపదు వీలగునంతవఱకు నామె తన సంతానమునకే విశేష ధనమును సేకరింపఁ గోరుచుండును. అన్నగారికిఁ గూడ నిట్టి దుర్బుద్ధియే కలుగునెడలఁ దక్కుంగల సోదరుల యవస్థ వేఱుగఁ జెప్పవలయునా?

పిత్రార్జిత మంతయు నేదో మిషమీఁదఁ గుటుంబ వ్యయము క్రింద లెక్క వ్రాయును. తన సహోదరులు పెద్దవారై పాలుపంచుకొనఁ బ్రయత్నించు సరికి జమాఖర్చులే మిగిలియుండును. మిగిలినను స్వల్పభాగము లభించును. జ్యేష్ఠుని స్వోపయోగమున కెక్కుడు ధనము వ్యయ మగుచుండునంత కాల మాతఁడు పంచుకొనుట కంగీకరింపఁడు. తనకును దన సంతానమునకును వలయు ఖర్చు లన్నియు దీరి తన సోదరుల కుటుంబములు పెరుగు తరుణమున నాతఁడే విభాగమునకుఁ బ్రయత్నించును.

మఱియొక కష్టమును జూడుఁడు అవిభక్త కుటుంబములోని యే పురుషుఁడైన మరణించిన వా రెక్కువ యాస్తిగలవారే యైనను చచ్చినవాని భార్య మనోవర్తికి వీరిని యాచించవలసినదే. తన భర్త భాగము ననుభవించుట కా విధవ కర్హత లేదు. వానికై యావజ్జీవము వైధవ్యక్లేశము నామె యనుభవింపవలయును గాని ద్రవ్యమును గాదఁట. ఇదియెంత ఘోరము!! భర్త జీవించిన నంతయు నామెదే. వానితోపాటు వాని ధనము నెగిరిపోవును.

పంచుకొనుట యనినఁ గడు ముష్కరత్వముమీఁదఁ గాని జరుగు పని గాదు. ఈ చిక్కుల నాలోచించియె యిటీవల నేఁటి నుండి పంచికొనినట్లు భావింపవలయును.’ అని లిఖితరూపమునఁ దెలియఁబఱచినఁ జాలు ననియు, నంతటితో విభక్తుఁడుగనే పరిగణింపఁబడు ననియు న్యాయమూర్తులు నిర్ణయించిరి. ఇదియును జాలదు.

జాతమువలననే ప్రతిపురుషునకును బిత్రార్జితము విషయమునఁ బంచుకొనినవానికిఁ గలుగు హక్కులే వాని భాగముపైఁ గలిగియుండు నని తీర్మానించిన నీ చిక్కు లన్నియుఁ దీఱును. కుటుంబమున జనించిన పురుషు లందఱును పలువురు కలిసి పెట్టిన వ్యాపారమున భాగస్వాము లందఱికిఁ గలుగు హక్కులనే కలిగియుందు రని తీర్మానింపనగును. అప్పుడు పెద్దవాఁడు తక్కుంగలవారికి సంరక్షణకర్తగా నుండినను వానికిఁ గల స్వాతంత్ర్యములు సంకుచితములై సమష్టివ్యాపారనాయకుని స్థితియందే యుండును. అప్పుడు బాలురకన్యాయము జరుగ నవకాశ ముండదు. పెద్ద పూర్తిగ లెక్క చెప్పుటకు బద్ధుఁడై యుండును. మరణించినవారి భాగములు వారి భార్యలకు సంక్రమించుట రూపముల విశ్వస్థల యవస్థఁ దొలంపఁబడును.

నాకుఁ దోఁచిన యీ కొద్ది మార్పును సూచించితిని. ఇంతకంటె సుకర మైన విధాన మున్న దానినే యవలంబింపవచ్చును. ఎటులైన నీ లోపమును గూడదీయుట కర్తవ్యము.

స్వరాజ్యోన్ముఖులమై యుండుటచే సంఘసంస్కరణములతోపాటు ధర్మశాస్త్రసంస్కరణములు గూడ జరిగిన, దేశ మచిరకాలమున బాగుపడఁగల దని విన్నవించుచున్నాఁడను.

ఆంధ్రదేశపు ద్రవిడులు

అద్దంకి సీతారామయ్యగారు

ప్రస్తుతము భాషాభివృద్ధి దేశాభివృద్ధి జాత్యభివృద్ధి సంఘసంస్కరణము అనుమాటలు తఱుచుగా వినవచ్చుటయే గాక కొందఱు హితైషులు చారిత్రికులు పండితులు నగు పెద్దలు పలువిధములఁ దత్ప్రచారమునకు యుపన్యాసముల నెఱపుచున్నారు. నేను ఈపేర్కొనినవారిలో చేర నర్హుఁడను గాకున్నను ఆంధ్ర దేశ ద్రవిడకుటుంబములలో నొకదానిలో జన్మించినవాఁడ నగుటచేతను దేశము సర్వతోముఖముగ నభివృద్ధ్యున్ముఖ మైన యీకాలమందుఁ గూడ ఆంధ్రదేశైకదేశవాసు లగు మాశాఖవారు అవనతియం దుండుటచేతను ఈసంఘమును గుఱించి కొన్ని విషయములను ఇచ్చట తెలుపఁదలఁచితిని. సహృదయులు అగు నాయకు లిందలి లోపములను మన్నించి యింతకన్నను విశేషము లున్నయెడలఁ దెలియఁబఱుపఁ బ్రార్థితులు.

ద్రవిడులు గూడ నార్యకుటుంబములోఁ జేరినవారలే! పూర్వము ఆర్యులు హిమవద్వింధ్య మధ్య ప్రదేశములను నివాసస్థానముగాఁ జేసికొని కొంతకాలము వసించుటచేత దానికి నార్యావర్త మని పేరు వచ్చినది గదా! కుటుంబములు వృద్ధి యైనకొలఁదిని పూర్వనివాసస్థానము చాల కుండుటయు దాన నన్యస్థానములకు వలసపోయి వసింపవలసి వచ్చుటయును జరుగుచుండును. పైనిఁ బేర్కొనిన యార్య్యులలో కొందఱు క్రమముగా నార్యావర్తము వదలి దక్షిణహిందూస్థానమును నివాసభూమిగా నేర్పఱచుకొనిరి. వారు అప్పటినుండియు నార్య్య లను మూలనామముఁ దొలఁగి గౌడద్రావిడశబ్దములచే వ్యవహృతు లైరి. దేశకాలపరిస్థితులును, ఆచారవ్యవహారములును వేషభాషలును క్రమముగా మార్పుఁ జెందుటనుబట్టి కాఁబోలుఁ బైని బేర్కొనిన యిరుతెగలవారికిని భేదము కన్పట్టుచుండుటయే గాక కొంతకాలమునకుఁ దరువాత వీ రార్య్యసంతతివారలేనా ? యన్ని యనుమానించునంతటి స్థితి వచ్చినది. ప్రబలముగు నిట్టి మార్పు నొందిన యార్య్యులలో నుత్తరదేశమువారిని గౌడు లనియు దక్షిణదేశమువారిని ద్రావిడు లనియును బిలువఁ దొడఁగిరి. కొందఱు ఆర్య్యజనగర్హితము లగు కళింగోత్కళాది జనపదములకు స్మృత్యాది నిషేధములను త్యజించి జీవితార్థు లై పోవుటవలన ద్రవిడు లైరనియు, శత్రురాజుల ధాటి కాఁగంజాలక పరుగెత్తుటచేత ద్రవిడు లైరని మఱికొందఱును చెప్పెదరు. కాని యిం దేదియు దృఢముగ నిర్ణయింపఁదగియుండలేదు. ఈ గౌడద్రావిడులలోఁ గూడఁ గ్రమముగా నైదేసి తెగలుగ చీలి పంచగౌడులుగను పంచద్రావిడులుగను అయిరి. అంగ వంగ కళింగ పారసీకాది స్థానముల నుండువారు పంచగౌడులు అని కర్ణాటాంధ్రద్రావిడఘూర్జరమహారాష్ట్రులు పంచద్రావిడులు అనిస్మృత్యాదులవలన తెలియుచున్నది. పరదేశజు లగు ముసల్మానులు మున్నగువారి ఎడతెగని దండయాత్రలవలనను, పురాణకాలము నుండియును బరంపరగా వచ్చిన మతముల మార్పులవలనను అనివార్యము లగు నితరకారణముల వలనను ఉత్తరదేశము నందలి గౌడులలో ననేక భేదములు కలుగుటవింత కాదు. కాని, యెచ్చటనో మాఱుమూలకుఁ జేరి ఏవిధమైన శత్రువుల బాధ గాని లేక, చోళపాండ్యమహీపతుల పాలనమునఁ బరమసౌఖ్యముల నంద గలిగిన ద్రవిడకుటుంబ మిట్లనేకవిధములఁ జీలిపోవుటకు కారణమేమో నిర్ణయింపవలసియున్నది.

ఆంధ్రద్రవిడులపూర్వస్థితి:— ఆంధ్రదేశమునకు వేఁగినాఁ డని రాజనరేంద్రుని నాఁటినుండియు పే రున్నట్లు శాసనోదాహరణములవలనను భారతమువలనను తెలియుచున్నది. ఈవేఁగిదేశమునకే దగ్ధరాష్ట్రము అని మఱియొక పేరు. దీనిఁ బట్టి అంతకు ముందు శత్రురాజులవలన నాంధ్రరాష్ట్రము ఏవియో కొన్ని కారణములవలన తగులఁబెట్టఁబడగా నప్పటినుండి ఈపేరు వచ్చుటయును తరువాత చోళరాజుల పాలనమునందును ఆపేరే వ్యవహృతమగుటయును మన మెఱిఁగినదే. ఈ వేఁగిదేశమునకు రా జగు విష్ణువర్ధనుని కాలమునం దాతనితోఁగలసి ద్రవిడదేశమునుండి వచ్చినచోళమండ

లములోని కొన్ని బ్రాహ్మణకుటుంబములు ఆంధ్రదేశము నందు నివసించుటవలన నీకుటుంబములకు ఆంధ్రద్రవిడ కుటుంబము లని పేరు వచ్చియుండును. ఆంధ్రదేశము నందు ప్రస్తుతము కనిపించుచున్న ద్రవిడకుటుంబముల వారు అందఱును బ్రాహ్మణులే యై యుండుటచేతను ఆబ్రాహ్మణులలోఁగూడ తెలుఁగుగా నాంధ్రబ్రాహ్మణులకు వలెనింటిపేరులవిషయమున గ్రామముపేర్లే యింటిపేర్లుగా కలిగియుండక పప్పువారు కత్తావారు మున్నగు విలక్షణము లగు నింటిపేర్లు కలిగియుండుటచేతను రాజే ఆ కాలమునఁ దాను పండితప్రియుఁడును బ్రాహ్మణభక్తుఁడు నగుటచేత తనతోఁగూడ తనరాజధానికి కొందఱఁ గొనివచ్చి వారి కగ్రహారాదికముల నిచ్చి వసతులఁ గల్పించి పోషించుటచేత నీ రాంధ్రదేశముననే యుండి యుండవచ్చును. ఇట్లు కాదేని ఆ కాలమున నాంధ్రదేశమునందు వేలేశ్వరోపాధ్యాయులు మున్నగు పెక్కండ్రు సుప్రసిద్ధపండితులు లాంధ్రదేశోత్పన్ను లున్నను వారి కేరికి నీయక కేవల మొకనారాయణభట్టునకు మాత్రమే సప్తగోదావరమున నగ్రహారముగ "నందంపూడి" నొసఁగుట సంభవింపదు. నాయూహ సత్య మేని ప్రస్తుతము మనవారు అనుకొనునట్లు నన్నయభట్టు నియోగివైదికులలో నెవ్వఁడును గాక దక్షిణదేశమునుండి రాజనరేంద్రునితో వచ్చి యాంధ్రదేశమునందు నివసించి యాంధ్రమును ఆంధ్రాచారవ్యవహారములను కొంతవఱకు గౌరవించి యవలంబించిన యాంధ్రద్రవిడుఁడై యుండవచ్చును. నన్నయ్యవంటి పేరులు ఆంధ్రదేశమునందు నివసించు ఆంధ్రులలో నెవ్వరికిని లేకపోవుట యట్లుండ చోళదేశీయులలో నన్నూల్ నన్ని మొదలగు సజాతీయనామములుండుటను బట్టి కూడ చూచినచో పై యంశముకొంతవఱకు స్పష్టమగును. అయినను చారిత్రకులు ఈవిషయమును గుఱించి యాలోచింపవలెను. ప్రసక్తానుప్రసక్తముగా వచ్చిన ఈ నన్నయ్యచర్చను ఇంతతో చాలించి ప్రకృతమునకు వచ్చెదను.

ఆంధ్రద్రవిడుల యాచారాదులు:— ద్రవిడదేశపు ద్రావిడులకును ఆంధ్రదేశపు ద్రావిడులకును చాల భేదములు కన్పించును. ఆంధ్రద్రావిడులు అఱవదేశపువారి వగు తెల్లబొట్టు, గుండారుపోయుట పర్యుషితాన్న భక్షణము (చల్దియన్నము దినుట) పర్యుషిత వస్త్రధారణము మొదలగువానిని వదలి ఆంధ్ర సాంప్రదాయముల ననుసరించి అక్షతలు, పింజబోసి ధోవతి కట్టుట చల్దిదినకుండుట గతదినమున నాఱవైచిన వస్త్రములను ధరింపక అప్పటికప్పుడెండవైచిన గుడ్డలను కట్టుకొనుట మొదలగు ఆచారములను స్వీకరించిరి. మఱియును స్మృతివిరుద్ధ మని ధర్మశాస్త్రజ్ఞులచే చాలకాలమునుండియు నిషేధింపఁబడిన మాతులకన్యాపరిణయము గూడ వీరిలో కొన్నిచోటుల నున్నది. ఇంతకంటెను ప్రబలమైన మార్పు వీరిలో మఱియొకటి కలదు. అది యేదనఁగ వీరు ఆంధ్రదేశపువాసమును స్వీకరించినది మొదలు స్వదేశభాష యగు ద్రవిడమును గ్రమముగా మఱచి పేరునకు మాత్రము ద్రావిడుల మనుకొందురు. పరదేశములో నున్నప్పుడు వ్యవహారార్థమై ఆదేశభాషను నేర్చుకొని వాడుకకు దెచ్చుకొనుట యుక్తమే గాని ఎన్నితరములు గతించినను స్వస్వపూర్వికుల జన్మభాషను వీడనాడుట మిక్కిలి యనుచితము. నిజమును పరికించినచో ఈ యభిమాన గౌరవము ఆంధ్రదేశీయులలో పరిస్ఫుటమైన ట్లేదేశపు వారిలోను నగుట లేదు. ఆంధ్రరాజులు చోళదేశము పాలింపఁ బోయినప్పుడు వారివెంటఁ జనిన ఆంధ్రకుటుంబములవా రిప్పటికిని అనఁగా ఇన్నితరములు గడచుచున్నను చోళమండలములలో గృహకృత్యసంభాషణములలో నాంధ్రమునే యుపయోగించి మాతృభాషాభిమానమును చూపుచున్నారు. పీష్వాల కాలమున మహారాష్ట్రదేశమునను, మహమ్మదీయుల కాలమున పాంచాలదేశమునను, స్థిరవాసులైన యాంధ్రులు మాతృభాష నింతకాలముగడచున్నను, ఇప్పటికిని మఱవక స్మరించుచున్నారు. కాని ఆంధ్రద్రవిడులు మాత్రమ ట్లేలొకో చేయరైరి. ఆంధ్రదేశపు ద్రవిడులలో చాలవఱకు పెక్కురు వైదికవృత్తి నవలంబించి వేదశాస్త్రాదులనుచదువుట దానప్రతిగ్రహములను జేయుట మున్నగు పనులవలన జీవితమును నిర్వహించుచున్నారు. కొందఱు గ్రామాధిపతులుగను మఱికొందఱు కరణములుగను ఇంకను గొందఱు కర్షకవృత్తి గలవారుగను ఉన్నారు. కానియీరకమునఁజేరినవారుచాల తక్కువ. ఆంధ్రదేశమునందలివైదికకుటుంబములవారు చేయుచున్న వివిధవృత్తులును ఆంధ్రద్రవిడులలోఁ గూడ గలవు. ఇది పూర్వకాలపు వృత్తాంతము. ప్రస్తుతము సర్వత్ర బ్రాహ్మణులలో నున్నట్లే వీరిలోను న్యాయవాదులు ఉద్యోగులు కరణములు లేఖకులు మున్నగు

Training College, Rajahmundry



ట్రైయినింగు కాలేజి, రాజమహేంద్రవరము

Representatives of Village Officers in Deputation to H E the Governor



శ్రీ గవర్నరు గారిని సందర్శించిన గ్రామోద్యోగుల ప్రతినిధులు

The All-India Libraries Conference, Madras



అఖిలభారతగ్రంథాలయమహాసభ, మదరాసు

Bukkapatnam Ramanujiah Garu



బుక్కపట్టణము రామానుజయ్య గారు

Rangoon Andhra Mahajana Sangham, Andhra Institute,



ఆంధ్రపాఠశాల : ఆంధ్రమహాజనసంఘము, రంగూను

వివిధవృత్తులవారు నున్నారు. తమంతట దామే పేరుచెప్పి 'ద్రవిడుల'మనినఁగాని వీరి నిప్పుడు మనము ద్రవిడులనుగా పోల్చలేము.

ఆంధ్ర ద్రవిడులలోని కొన్ని భేదములు:—ఇప్పుడు ఈయాంధ్ర ద్రవిడులను ఉత్తరజిల్లాలలో నున్నవారిని ఉత్తరాది అంధ్ర ద్రావిడు లని దక్షిణమున నున్నవారిని దక్షిణాది ఆంధ్ర ద్రావిడు లని మనము విభజించి పరిశీలింతము. కృష్ణానదికి ఉత్తరపుగట్టు అనఁగా బెజవాడకు ఉత్తరమున నున్నవా రుత్తరాదివారు, కృష్ణకు దక్షిణమున పెన్నవఱకు నిటునటు వ్యాపించి యున్నవారు దక్షిణాదివారు. దక్షిణాదివారు నెల్లూరను, దానిచుట్టు ప్రక్కల నున్న తుమ్మగుంట పుదూరు అల్లూరు కొడవలూరు, గూడూరు మున్నగు గ్రామములలోను నివసించుచున్నారు. వీరిలో కొలఁదిపాటి [అనఁగా వచ్చియును రాని] మిశ్రమ ద్రవిడభాషయును ఒప్పిదమయ్యును గాని గుండారుపోసికొనుటయును ఉండియును లేని తెల్లని గంధపుబొట్టును ఆడువారిలో కంచుకవిసర్జన విభూతిధారణములును తప్పవు. వేదము, అల్లాడి, వావిళ్ల, దండిగుంట, సరస్వతుల, కాళిదాసుని మున్నగు సుప్రసిద్ధకుటుంబములవా రందఱును ఈశాఖలోఁ జేరిన వారలే! వీరు ద్రవిడదేశమునకు కేవలమును సన్నిహితులుగా నుండుటచేతఁ గాఁబోలు పూర్తిగ ద్రావిడ సంస్కారమును వదలిపెట్టఁ జాలకయును, తెలుఁగు తెలుఁగుదేశము, తెలుఁగుజాతుల సంబంధము లధికముగా నుండుటఁచేత తెలుఁగువారిలోఁ బూర్ణముగ కలియక తప్పకయును ఉన్నారు. ఇఁక నుత్తరాది ఆంధ్రద్రవిడులలో చాలవఱకు పూర్ణముగఁ మార్పు కలిగి యాంధ్రులను పోలి యున్నను, స్త్రీలలో మాత్రము పైట అవిక మున్నగువానిలో నేమియు మార్పు లేదు. కాని భాష (తమిళము) బొత్తుగా మఱచిపోయిరి.

అనఁగా ఉత్తరాది ఆంధ్రద్రవిడులలో నీ క్రింది "చిలకమర్తి, అద్దంకి చెళ్లపిళ్ల, అక్కాపంతుల, ఆకొండి, పూరారు, బొమ్మిడి, కంచి, పంతులు, కారలగంటి, చామర్తి, పొన్నపల్లి, పొదిలె, నళీరావు, బుడంబి, చింతలచెరువు, మదనపంతులు, రాఘవభట్లు, చెర్ల, కూచిభట్లు, ఓలేటి, పెరుమాళ్ల, వేదులు, కాకరపర్తి, నృసింహదేవర, తాతపూడి, దుడ్డు, పప్పు, గంటి, కస్తా, పేరి, తాతా, కూచిమంచి, వఝులు, ద్వివేదులు, కస్త్రీ, ఆదిభట్ల, బండ్లమూడి, అయ్యలసోమయాజులు, ఆర్య సోమయాజులు, కామవరపు, సరస్వతులు, రాజు, మగరాజు, అప్పావఝులు, వీరావఝులు, అనంతపిళ్ల, ఉపాధ్యాయుల, పరిమల" మున్నగు నింటిపేర్లు గలవారున్నారు.

ఇందులోని కొన్ని కుటుంబములు అనఁగా అద్దంకి, అక్కాపంతుల, రావూరు, బొమ్మిడి, చామర్తి, పొదిలె, చింతలచెఱువు, పంతుల, కూచిమంచి, యింటిపేరుల వారు ఆంధ్ర నియోగిబ్రాహ్మణులలోను, కంచివారు పొన్నపల్లివారు ఆంధ్ర మధ్యకుటుంబములలోను నుండుటచేతను, కరణికము మొదలగు వృత్తులు సమముగా నుండుటచేతను, వీరిని ఆంధ్ర ద్రావిడు లని పోల్చుకొనలేకున్నాము. మఱియును కొందఱు తరముల మార్పువలన రెండేసి మూఁడేసి యింటిపేర్లు కలిగినవారు కూడ కలరు. అక్కాపంతులవారు పెరుమాళ్లవారు మొదలగువా రిట్టివారే. ఉత్తరాదిద్రవిడకుటుంబములవారు చాలవఱకు కోనసీమయందలి యూళ్లలోను (అనఁగా నిప్పటి అమలాపురము తాలూకాలోను) కాకరపఱ్ఱు మున్నగు చోట్లను అనేకులు వసించుచున్నారు. చిలకమర్తి, చెర్ల, ఆకొండి, చెళ్లపిళ్ల వారలలో చక్కని సంస్కృతాంధ్రపాండిత్యమును; వేదులు, పప్పు, కస్తా, తాతా, కూచిభట్లవారలలో శ్రౌతస్మార్తకర్మతత్పరత్వమును వేదాధ్యయనశాస్త్రసంస్కారములును; పురాణపండా, రావూరు, చిలకమర్తి, అద్దంకి, పంతులవారలలో నుద్యోగగౌరవమును ప్రాయికముగానింతవఱకు నున్నవి. కాని ఇప్పుడివి తక్కినవారిలోవలెనే వీరిలోను అదృశ్యమగుచున్నవి.

ఆంధ్రద్రవిడుల మతము :—భరతఖండమందలి తక్కిన భాగములలో కంటె ఆంధ్రద్రవిడదేశములలో అత్యధికముగ శైవ వైష్ణవములు తాండవ మాడినవి. ఈకారణమువల్ల నాంధ్రదేశమునందును ద్రవిడదేశమునందును మతవిషయికములగు మార్పులు అనేకములు సంఘమునకు సంభవించి తాఱుమాఱులు కలిగినవి. ఆంధ్రదేశమందలి పూర్వపు ఆంధ్రులు చిరకాలమునుండి తాము స్మార్తులై స్మార్తాచారపరాయణులు నద్వైతులును శివభక్తులు నై యున్నను, మధ్యకాలములో పరిపాలకుల పట్టుదలవలననో లేక మఱి యెందువలననో చెప్పలేము గాని, లౌక్యవృత్తియం దున్న కొందఱు డెబ్బదిపాళ్లు వైష్ణవమతాంగీకారమును తన్మత చిహ్నధారణము నొనర్చుచున్నారు. ఇట్టి స్థితిలో ఆంధ్ర ద్రావి

డుల మతము శైవ వైష్ణవములలో దేనికి సంబంధించి యున్నదని స్థితిగతుల నరసినచో, కేవల సాత్త్వికగుణ ప్రధాన మగు నద్వైత మనియే స్పష్ట మగును.

ఆంధ్రద్రవిడుల సంబంధములు:—ఆంధ్రదేశములో నున్న ద్రవిడులు పరిమితసంఖ్యాకు లగుటచేత వీరిలో సంబంధబాంధవములు ఎట్లు జరుగుచున్నవి యని విచారింతము. వీరిపిల్లలను అఱవదేశమువారి కిచ్చుటగాని అరవదేశమువారి పిల్లలను వీరు చేసికొనుట గాని జరిగినట్లింతవఱకు నే నెంత విచారించినను కనుగొనఁజాలకున్నాను. దేశము, భాష, ఆచారము మొదలగునవి మాఱుటచేత దూరభారమున కోర్వఁజాలక తమిళదేశపు ద్రావిడులును వీరును సంబంధములను చేసికొనలే దని అనవచ్చును. కాని తెలుఁగుదేశములో నున్న దాక్షిణాత్యోత్తరాహ ద్రవిడులు పరస్పర సంబంధములను చేసికొనఁగూడదా? ఆంధ్రదేశములోని తక్కినవారిలోవలెనే వీరిలోఁగూడ సంఘోన్నతికి వలసిన విశాలదృష్టి సంకోచము నొందవలసియుండుట తప్పదా?

ఆంధ్రద్రవిడులలోని కొన్ని లోపములు:—ఇంతవఱకు వ్రాసినదానినిబట్టి ఈసంఘము ఆంధ్రదేశము నందలి ప్రాచీనజాతులలో నొకటి యనియును తొలుత నుండియు రాజాశ్రయాదులు కలది యనియును నూత్న సంస్కారము లనిన నుత్సాహముతో నాదరించునది యనియును దెలియుచున్నది. ఇట్టిసంఘము ప్రస్తుతము మిగుల నవనతియం దుండుట ప్రత్యక్షమే! ఏల యవనతి నొందెను? తగిన నాయకులు లేరా? యనిన నన్నివిధము లగువారు నున్నారు. ఈ సంఘమువారిలో నెచ్చటనో తప్ప తఱుచు విద్యావిభవము లున్నను సాధారణముగా జీవికను నిర్వహించుకొను స్వతంత్ర విద్య గాని విభవము గాని నూటికి తొంబదిమందికి లేదనవచ్చును. కొందఱు చదువఁగలిగినను చదువునకు దగునట్లు సంపాదించుకొనఁ గల్గుట గాని సంబంధ బాంధవములను నెఱపుకొనుట గాని సంభవింపలేదు. కనుక ఏదో యొకపనిని జేసి కుక్షింభరత్వమున దిన సములు గడపవలసి వచ్చుచున్నది. అయోమయావస్థలో నున్న యీసంఘములో కన్యావిక్రయములు దాంభికాచారములు మున్నగు దుర్గుణము లెన్నెన్నియో మూర్తీభవించు చున్నవి. చిలకమర్తివారి సాంఘిక గ్రంథములలోని కథలు ఈ సంఘపు ప్రతిబింబములే యనినను అతిశయోక్తి కాదు.

ప్రస్తుతము వలయు సంస్కరణములు:—అభ్యున్నత్యవనతులలో, అవనతులను బుద్ధిబలము కొలఁదిని తప్పించుకొనుటయును ఉన్నతుల నార్జించుకొనుటయును నావశ్యకము. కావున ప్రస్తుతము మనము మూఁడు విధము లగు సంస్కరణముల నవలంబింపవలయును.

(1) ఆర్థికసంస్కరణము :— ప్రస్తుత మియ్యది మనలో కృషివైద్యములపై నెక్కువగ నాధారపడి యున్నది. కావున మన మీవిషయములందుఁ గృతార్థుల మగునట్లు కృషి చేయవలయును.

(2) సాంఘిక సంస్కరణములు: — ఈశాఖవారు మిగుల కొలఁదిమంది మాత్రమే కలరు. మనము శాఖాంతరవివాహములను అనఁగా దక్షిణాదిద్రవిడులతోఁగాని, ఆంధ్రదేశపుస్మార్తబ్రాహ్మణులతోఁ గాని యిచ్చిపుచ్చుకొనుటలను చేసికొనవలయును. ఇట్లు చేయఁగలిగినచో వేదశాస్త్రములకుఁ గాని ఆచారవ్యవహారములకుఁ గాని భంగము లేకుండుటయే గాక మనకు యుక్తసంబంధములు కుదిరి ఉన్నతి చేకూరును.

3 నైతిక సంస్కరణములు:— నీతిబాహ్యము లయిన యాచారములను తొలఁగించు సాధనముల గ్రహించి ఆచరించుటయే ఇందలి ముఖ్యకార్యము. మనవారిలో నున్న కన్యావిక్రయాదిదురాచారములు తప్పక సంస్కరింపఁబడవలయును. విద్యానిధులు పారిశ్రామికములు మనలో వ్యాప్తి గాంచునట్లు చేయవలయును. కావున బుద్ధిమంతు లగు పెద్దలు ఈ విషయములను గుర్తించి సంఘమును వృద్ధిలోనికివచ్చునట్లు ప్రయత్నింపఁ బ్రార్థించుచున్నాను.

తామర తైలము

రాజా రాణీ గుర్తు గల డబ్బి 1-కి అణాలు 0-6-0 మాత్రమే. డజన్ 1-కి రూ. 3-8-0

అమృతాంజనం డిపో, నెం. 6, తంబుశెట్టి వీథి, మద్రాసు; నెం. 109, ప్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబయి

జాతీయ విద్యాస్వరూపము

కొండిపర్తి వీరభద్రాచార్యులు గారు

నరునం దనేకశక్తులు గలవు. కొన్ని ప్రస్ఫుటములుగ నున్నవి. మఱికొన్ని యదృశ్యరూపమున లోనడఁగి యున్నవి. ఈ శక్తుల నన్నిటిని బ్రకాశమునకుఁ దెచ్చునదే విద్య. అన్ని శక్తులను బలపఱచి యేది కావలసి యున్నప్పుడు దానిని బ్రవృత్తియందుఁ బెట్టుట కనువగు రీతి నాయత్తపఱచుటే విద్యయొక్క ఫలము.

మానవునందు త్రివిధశక్తులు గలవు: బాహ్యావయవశక్తి, మనశ్శక్తి, రసజ్ఞశక్తి. ఈ శక్తులకు వాహనములుగ స్థూలశరీరము మెదడు హృదయము నొప్పునని చెప్పఁదగును. అయినను, నీ శక్తులు గాని వాని వాహనములు గాని పూర్ణముగ విడిపోయి వేఱువేఱుగ వఱలునవి గావు. ఆ శక్తులు మిశ్రములై పరస్పరబంధములతో నొప్పును; అటులే వాని వాహనములును నొండొంటితోఁ గలిసియుండును. దేనిని గాని పూర్తిగ విడఁదీసిచూపుటకు వలనుపడదు. కావున వీనిని బ్రత్యేకము ప్రత్యేకముగ వృద్ధికి తెచ్చుటయు పొసఁగదు. అన్నింటిని బలపఱచుచు నం దొక్కొక్కదానిని విశేషసత్త్వసమన్వితముగ నొనర్పవచ్చును. అటు గాక మానవునందలి యీ శక్తులను భిన్నములుగ నెంచి, యొక్కొక దానిని మాత్రమె ప్రబోధింప నెంచి, దాని వాహనమును మాత్రమె బలపఱచు యత్నముల చేయుటచేతనే ప్రస్తుతము మన దేశమునం దాచరణములో నున్న విద్యావిధానము నిష్ఫలమైనది; మఱియు ననర్థదాయకము నైనది.

ఇంతవఱకును మన పాఠశాలలందు కఱపుచున్న విద్య మనశ్శక్తులను మాత్రమే బలపఱచుటకై మెదడునకు తగిన యాహారమును సమకూర్చుచుండెను. ఈ విద్యావిధానము శారీరకదార్ఢ్యమును గాని రసజ్ఞతానైపుణిని గాని పోషింప యత్నించియుండలేదు. రథమునకు రెండు గుఱ్ఱములను బూన్చి యం దొక తురగమును మాత్రము నడిపింపఁజూచిన ట్లయినది. శరీరము మనస్సు ననుసరించి నడువవలయును. ఇవి రెండును హృదయముయొక్క పరిపాలనమున్న నుండవలయును. మనస్సు విలువిద్యను గఱవ నభిలషించుచుండ, శరీరమును మల్లయుద్ధమున కాయత్తము చేయుట నిష్ఫలము. హృదయము నవరసశోభిత మగు గ్రంథరాజమును రచింపఁగోరుచుండ, మనస్సును యుద్ధమున శత్రుమథనమునకై సిద్ధపఱచుట యసంభవము. ఈ మూటికిని సామరస్యము చేకూర్చు విద్యావిధానమే పూర్ణఫలము నొసఁగఁగలదు. హృదయమున నెట్టి యాప్సితముల ప్రబోధింపవలయునో మున్ముందు నిర్ణయింపవలయును. వాని కనువగు భావములను మనస్సున ప్రవేశపెట్టవలయును. వాని కనువగు లీల శరీరమునకు వ్యాయామమును కల్పింపవలయును. ఇట్లనుటచే నరుఁ డొక్కవాంఛను గ్రహించి, దాని కనువగు తలఁపులను మాత్రమే పురికొల్పుచు, వానికి మాత్ర మవశ్య మగు నవయవములను దృఢపఱచుట పొసఁగు నని యర్థము గాదు. అన్నిటికిని సామాన్యవ్యాయామమును జేకూర్చి వానినారోగ్యదశకుఁ దెచ్చి యనంతరము ప్రత్యేకప్రయత్నములను సాగించి ప్రత్యేకఫలములు పడయవచ్చును. చిత్రపటముల రచించు నభిలాష గలవాఁ డొకఁ డుండె ననుకొనుఁడు. వాని కీ వాహనములు మూడును నారోగ్యస్థితియం దుండవలెను. హృదయప్రవృత్తి యందత్యధికముగ నుండవలెను. తాను రచింపనెంచు పటమున నే రసమును బ్రదర్శింప నెంచునో, దానిని చిత్రకారుఁడు హృదయమున ముందుగ ప్రచరింపఁజేయును. తరువాత మెదడునకు వ్యాయామము నిచ్చి యా రసప్రచారమున కనువగు నూహలను సమావేశపఱచును. వాని హృదయము రసపూరిత మగుటకు వాని మనస్సు గూడ నిశ్చలముగ నుండవలెను. అందున కది యారోగ్యస్థితియం దుండితీరవలెను. ఈ రెండును సమకూడి శరీరము రోగపీడిత మయిన దనుకొనుఁడు. అప్పుడును కార్యసిద్ధి కలుగదు. మల్లుని శరీరమువలె మహాబలసమన్వితముగ నుండనక్కఱ లేదు గాని, యారోగ్య మత్యావశ్యకమే.

వ్యష్టి మానవునట్లే జాతియు పరఁగును. జాతి

యన మానవసంఘము. జాతికిని శరీరము మెదడు హృదయము గలవని చెప్పవచ్చును. జాతిహృదయము జాతీయరాగమును పాడవలయు నన్న వ్యష్టిమానవుల హృదయము లందున కనుగుణ మగు స్వరముల ప్రచరించుచు, తమతమ వ్యష్టికర్తవ్యముల నెఱవేర్చుచుండవలయును. మెదడు కావలయు తంతుజాలముల సమకూర్చు నుపాయముల నాలోచించుచుండవలయును. శరీరము తక్కిన రెండింటి ననుసరించి వాని పనుపును చెల్లించుచుండవలయును. అప్పుడే జాతీయగీతము కుస్వరములు లేకుండ చక్కఁగ సాగఁగలదు. వీనిలో వీనికి సామరస్యము కుదుటఁబడనియెడల, దేనివలన వక్రగతి యేర్పడుచుండునో లేక యేది యసమర్థమై కలిసిరాదో, అది తాను చెడుటే గాక తక్కినవానిని కూడ చెఱచును. అపమార్గమున కఱచిన విద్య నిష్ఫలమగుటే గాక మఱియు విద్యార్థుల వ్యర్థులుగ నొనర్చుటే గాక జాతికి ననర్థమును కలిగించును. మఱియు సక్రమము గాని విద్యయు సాగిరాదు.

జాతీయహృదయముతో సామరస్యమున పరఁగని విద్య నిర్జీవమగును. ఉదాహరణమునకు భూగోళశాస్త్రమును విచారింపుఁడు. హృదయమును ప్రచలింపని భూగోళశాస్త్రపఠనము భూమి యొక్క నిర్జీవ మృత్పిండమని తెలుపును. దానిని గూర్చి కొన్ని మంచి సంగతులనే నేర్పవచ్చును. అవన్నియు మన జ్ఞాపకశక్తిని పీడించునే కాని మన హృద్గతరసములను ప్రకాశమునకు తేఁజాలవు. ఆ స్థలముల పేర్లు నదుల నామములు జాతుల పేర్లు మనయందు దేశాభిమానమును గాని సాటి దేశీయులతోడి భ్రాతృభావమును గాని యితర దేశీయులతోడి సానుభూతిని గాని పురికొలుపవు. మన దేశీయులకును నితరదేశీయులకును మాతృదేశస్వరూపస్థితిగతు లెంతవఱకు సమానధర్మముల కుదిర్చినవో, ఎంతవఱకు భిన్నలక్షణములను వైరము లేకుండ సామరస్యమున వఱలునట్లు గావించు మార్గముల సంభవముగ నొనర్చుచున్నవో కేవలపుస్తకపఠనము నేర్పఁజాలదు. ఒకదేశమునుగూర్చి యభిమానముచే నిండిన హృదయముతో భూగోళశాస్త్రమును చదివినఁ గాని యా జ్ఞానమువలన ప్రయోజన ముండదు కావున భూగోళశాస్త్రపఠనము పాఠశాలలందు నెలకొలిపిన యెడల, దానివలన దేశాభిమానము మాతృదేశారాధనాభిలాష పరదేశీయసానుభూతి వొడమునట్లు బోధింపవలయును.

చరిత్రపఠన మనఁగా కొన్ని నరసంఘముల పోరులు జయములు అపజయములు వాని కాలములు మాత్రముగ నుండఁదగదు. బజారునందు జరుగు పుక్కిటి పురాణముగ నుండఁదగదు. మనస్సునకు పీడాకరముగఁ గాని వ్యర్థప్రసంగముగఁ గాని యుండఁదగదు. చరిత్రయందు మనము పఠించు చరితలు జ్ఞానదాయకములుగను స్వీయవర్తనమును సంస్కరించునవిగను దేశసేవ కుపకరించునవిగను నుండవలయును. చరిత్రయందు కాన్పించు రాజకీయపరివర్తనములు మన బాలుర జీవితములకు సంబంధము లేనివిగను ప్రస్తుతరాజకీయపరిస్థితులతో పోల్పఁదగనివిగను వాని జ్ఞానమువలన దేశసమస్యలు పరిష్కృతములు చేయఁగూడనివిగను నున్నచో వాని నెవఁడును మనస్సున ధారణచేయనొల్లఁడు. తన చరితల సంస్కరించుట కనువు గాని యుదంతములను బుద్ధిమంతుఁ డెవఁడును పాటింపడు. ఒక బానిసవాఁడుండె ననుకొనుఁడు. వానికి స్వీయజీవితముమీఁదఁ గాని సాంఘికజీవితముమీఁద గాని చివరకుఁ దన ప్రాణముమీఁదఁ గాని యధికారము లేదు. వానికి జీవితచరిత్రలను దేశచరిత్రలను పఠింపవలయు నను నిచ్ఛ యుండునా? విద్యార్థులు రాజకీయపరివర్తనములందు నిమగ్ను లగుట తగదు గాని వారి భావిజీవితమున చరిత్రజ్ఞాన ముపకరించు నను ధైర్య ముండితీరవలయును. సాంఘికజీవితమున తాము ప్రముఖుల మగుదు మను జ్ఞానము వారి కుండవలెను. తాము పఠించు చరితలను విమర్శించి వానివలన కలిగిన లాభాలాభముల గ్రహింపవలయును. జాతి పరిణామమున తనకు పా లుండు నని తెలిసికొనవలయును. అప్పుడు దేశసేవం గూర్చిన వాని యాప్సితములకు తగిన మనోభావములు చరిత్రపఠనము వలన వానికి లభించును. వాని కనుగుణ్యాముగ నతఁడు శరీరపోషణమును చేసికొనును.

విద్యార్థుల భావిజీవితసరణి కనుకూలము లగు నభిమానవిద్యలను గఱపవలయునే కాని మానసీయములను భావముతో సకలవిషయముల నందఱకుఁ గఱపఁదగదు. సేద్యమునం దభిలాష గల విద్యార్థికి వృక్షశాస్త్రమును సస్యశాస్త్రమ్మును బాగుగ బోధింపవలయును. వాని మాతృదేశభూజములకును అన్యదేశవృక్షములకును పంటలకును గల భేద మేమో, అందులకు కారణము లగు శీతోష్ణాదిపరిస్థితు లెవ్వియో, ఏ మా

ర్పులు వాని మాతృదేశసస్యసంపదను వృద్ధి చేయునో
వానికి తెలుపవలయును. అట్టి బాలుఁడు చరిత్రపఠన
మున నరుచి చూపినయెడల వానికి విద్యయే లేకుండఁ
జేయఁదగదు. వానికి బహుభాషాభ్యసనమున నయిష్టము
వొడమినయెడల వానిని నిరంతరాజ్ఞానాంధకారమున
బడఁద్రోయరాదు. వాని యభిమానవిద్యను పెంపొం
దించి యతని సేవ దేశాభ్యుదయమున కెట్లుపకరించు
నో వ్యక్తపఱచి వాని జన్మమును సార్థకము చేయవల
యును. జాతీయాభ్యుదయమునకు కర్షకు లెట్లు మహోప
కారము చేయువారో, వా రెంత పూజనీయులో
వానికి బోధింపవలయును. వానికి తగిన దేశారాధన
కుతూహలమును తదనుగుణ మగు బుద్ధివికాసమును
వాని జీవితవిధానమునకు వలయు దేహపటవమును
వానికి సులభములు చేయవలయును.

జాతియందొక బాలుఁడుగాని బాలికగాని వ్యర్థ
జీవి కాఁగూడదు. ప్రతి వ్యష్టియు తన జాతి కుపకృతి
యొనర్పవలయును. అప్పుడే యా వ్యష్టియొక్క జీవితము
సఫల మగును. అందుకొఱకే తా నీ ప్రపంచమున జన
నము గాంచుట. ఈ గమ్యార్థము నెఱింగి తత్సాధనము
నకు వలయు శిక్షణము నందుటె విద్య యనంబడును.
కావున ప్రతివిద్యార్థియు తాను స్వజాతికి సేవ సేయ
వలసియున్నట్టు గ్రహింపవలయును. ఆ సేవయం దత్యం
తము నానందము గాంచవలయును. ఆ సేవ యనుల్లంఘ
నీయముగ నొప్పుకొనవలయును. ఆ సేవాధర్మనిర్వహణ
మును గూర్చి గర్వ మందవలయును. ఈ విషయమును
జపానుదేశీయులు పసిబిడ్డలకు కూడ చక్కఁగ నేర్పు
దురు మొదటి తరగతులందే విద్యార్థులు "జపాను
దేశము నాది" యనుటను నేర్చుకొందురు. అచ్చటి బాల
బాలికలు "ఈ దేశము మాది" యని చెప్పరు; "నాది"
యందురు. 'మాది' యనునప్పటికంటె 'నాది' యనుట
చేత దేశసేవానురక్తికి దృఢతరమైన పునాది యేర్పడు
చున్నది. 'మాది' యని యందఱితోపాటు దేశసేవ
చేయఁబూనునప్పుడు "చాలమంది యున్నారు గదా, నే
నొక్కఁడ నుపేక్షించిన నేమి" యని యేమఱవచ్చును.
"నాది" యనునప్పుడు స్వధర్మమై దేశసేవ యనుల్లంఘ
నీయ మగుచున్నది. నిండు మనస్సుతో పూనుకొనిన
స్వధర్మమునం దానందమ్ము గలదు. అది మహాపావన
తరమును ప్రియతరము నగుచున్నది. అందుకొఱకగు
శిక్షను సంతోషపూర్వకముగ పడయుచు స్వవిమర్శన

మును పూని తనయందున్న శక్తులను ప్రకాశమునకుఁ
దెచ్చి వాని సహాయమున నుత్తమదేశసేవ నతఁడు
చేయగలఁడు. అప్పుడు విద్య సుసంకల్పయుతమై మహ
నీయఫలముల నొసంగఁగలదు. ప్రతివాఁడును జీవితమున
తన స్థితిగతులఁ గూర్చి పరితపింపక దైవమును దూఱక
తనకు తగిన కర్తవ్యములనే పూనుకొని వానిని నిరసిం
పక సమస్తవిధజీవితధర్మములును పావనతరములను
జ్ఞానముతో మెలంగఁగలఁడు. అప్పుడు సింహాసనాసీనుఁ
డగు రాజు స్వధర్మమును యుద్ధములో శత్రుసంహా
రము చేయు యోధుని స్వధర్మమును పొలములలో
కూలిపని చేయు సేవకుని స్వధర్మమును రోడ్డుమీఁద
పెంట నూడ్చువాని స్వధర్మమును గౌరవమున సమాన
మగును. అప్పుడొకని దేశసేవ హెచ్చును మఱొకనిది
తక్కువయు నను భ్రమ వీడును. వృత్తుల కన్నిటికిని
గౌరవము లభించును. కులద్వేషములు వృత్తివైషమ్య
ములు స్వదేశసేవావ్రతపావనాగ్నిచే భస్మీపటలము
గావింపఁబడును. అప్పుడు ప్రతివాఁడును మహానందము
తో తానే పనిని నిర్వహింపఁగలఁడో యందుల కను
వగు శిక్షణమును పొంది, యాత్మగౌరవము కొఱవడు
నేమో యను శంక లేక జనసామాన్యము పూర్ణముగ
కృతకృత్యు లగుట చేకూఱును.

ప్రతివానికిని మున్ముందు సామాన్యవిద్యను, అనఁ
గా స్వభాషలో వ్రాయుట చదువుట చిన్నచిన్న లెక్క
లను వేయుట సాధారణచిత్రలేఖనము నేర్పుచు, వాని
కే విషయమునం దుత్సాహము గలుగునో కనిపెట్టవల
యును. వాని యుత్సాహమును పురికొల్పు విషయము
ననుసరించి వాని మనోబలమును దృఢపఱుపవలయును.
దీనినే యభిమానవిద్యగా పరిణమింపఁజేయవలయును.
ప్రత్యేకమానవులకు ప్రత్యేకాభిమానవిషయము లేల
పడునటులే ప్రత్యేకజాతులకు ప్రత్యేకాభిమానవిషయ
ములు పఱలుచున్నవి. పాశ్చాత్యజాతులును ప్రాచ్య
జాతులును గుణకర్మములందును జీవితపరమావధులం
దును భేదము గలవారుగ నున్నారు. ఆంగ్లేయులును
హైందవులును సర్వత్ర యేకగమ్యార్థము గలవా రెన్నఁ
డును కాఁజాలరు. ఆంగ్లేయులు జగమునఁ గల ప్రకృతి
పదార్థములను శక్తులను వశము చేసికొని వాని నన్నిం
టిని నరుని యైహికసౌఖ్యమును పెంపొందించు లీల నుప
యోగించుకొనఁ జూతురు. జగమున సర్వమును నరుని
సౌఖ్యముకొఱకీశ్వరునిచే సృజింపఁబడె నని వారి యభి

ప్రాయము. పంచభూతములచేతను సేవలు చేయించుకొనుట వారి గమ్యార్థము. ఇట్టి గమ్యార్థముతో వారు ప్రకృతిపదార్థములను ప్రకృతిశక్తులను స్వాధీనము చేసికొని, వానితో నవ్యతరవస్తుజాలమును నిర్మించి యా వస్తుజాలము నంతటిని సామాన్యనరునికి నుపయోగపడునట్లు గావింపఁజూచుచున్నారు. నేఁడు విశేష మగు కష్టముతోడను వ్యయముతోడను చాకచక్యముతోడను నిర్మిత మగు మహాయంత్రము రేపు సులభముగను చవుకగను నితరయాంత్రికసాహాయ్యమునను తయారగుచున్నది. రైలుబండ్లు ద్విచక్రులు విమానములు నేఁతయంత్రములు మున్నగున వెన్నెన్నియో జనసామాన్యమునకు ననుదినావశ్యకము లై స్వల్పపు వ్యయముతో ననుభవనీయము లగుచున్నవి. దీని ఫలిత మేమి? నేఁడు జయశీలుఁ డగువాఁడు రేపు బానిస యగుచున్నాఁడు. నేఁడు తన ధీశక్తివలన నిర్జించి వశపఱచుకొనిన ప్రకృతిపదార్థములు జీవితావశ్యకము లై వానిని లోఁబఱచుకొనుచున్నవి. అవి లేకుండ నిమిషము జీవింపఁజాలఁడు. వాని కతఁడు దాసుఁడై పోయినాఁడు.

ఎంతయో కష్టపడి యెంత బుద్ధిబలమునో వ్యయము చేసి మిగుల చేఁదును నోటి కసహ్యము నగు తేయాకు నెన్నెన్నియో యుపాయములచే మార్చి నీటిలో గాచి పాలను పంచదారను చేర్చి పానయోగ్య పదార్థమును తయారు చేయుచున్నాము. ఈ పానీయము దేహదార్ఢ్యమున కనువగునదా? కాదు. ఆధ్యాత్మికసాధనమా? కాదు. బుద్ధిబలమును పెంపొందించునదా? కాదు. దానికి దాసు లైనవారు దానిని విడువఁగలరా? లేరు. పట్టణవాసులై తీవ్రప్రవృత్తి కలవడి మోటారుబండ్లు ట్రాంబండ్లు వైద్యుతదీపములు జీవితావశ్యకపదార్థజాలములోనికిఁ జొన్పినవారు వానిని విడిచి నిమిషము బ్రతుకఁగలరా? లేరు. అటులైన, వీరి సౌఖ్యమవి లేక పల్లెలలో నివసించువారి సౌఖ్యమును మించియున్నదా? లేదు. నిష్పక్షపాతబుద్ధితో చూచిన ప్రకృతిని వశముచేసికొని దానికి దాసు లైన నగరవాసులకంటె నితరులె యెక్కువ సుఖముల ననుభవించుచున్నారు. నగరవాసి కేది యొకింత కొఱవడినను తీరని దుఃఖమే.

ప్రాచ్యుల స్థితి యెట్లున్నది? వారి పరమావధి యేమి? వీరును ప్రకృతిశక్తులను పంచభూతములను మాలిమి చేయఁజూతురు. వాని సహాయమున నూతన వస్తువులను సృజించెదరు. కాని, యీ వస్తుజాలమును జీవితావశ్యకములలోనికి రానీయరు. జనసామాన్యమునకు వీనితో పని లేదు. ముతకయన్నము ముతకబట్ట పర్ణశాల మృణ్మయపాత్రలు వీరికి చాలును. కడుపు నిండ నన్నము ఒడలు నిండ వలువలు నున్న చాలును. ఏదేని తనకు రాఁదగినది రాలే దనుకొనినఁ గాని దుఃఖము కలుగదు. సామాన్యనరుఁ డెవఁడును రాజుగారి కొమార్తె తనకు భార్య గావలె నని కోరఁడు. ఆ వియ్యము కుదురలే దని దుఃఖింపఁడు. పేద యెన్నఁడును మోటారుబండిపై స్వారి చేయ నభిలషింపఁడు. తన కది లేదని యేడ్వఁడు. ఇతఁడు తనకుఁ గావలయు కూడు గుడ్డ యున్న భూతలస్వర్గము ననుభవించును.

అటులైన, ప్రాచ్యులు నాగరికము నెఱుంగక మోటువారలై మనుచుండిరా? తాజమహాలు పూర్వపు డక్కా మజిలినులు కాశ్మీరశాలువులు అత్తరులు అజంతాగుహాంతరచిత్రశిల్పములు వారి నాగరికమును చెప్పకయే చెప్పుచున్నవి. అట్లయిన భేద మెక్కడ? తాజమహాలును నిర్మించిన శిల్పాచార్యులు దానిని చక్రవర్తుల కర్పించిరే కాని తాము నట్టిదానిని నిర్మించుకొన యత్నించి యభావముచే దుఃఖితులు గాలేదు. మజిలినుల నేసిన సాలీలు వానిని శ్రీమంతుల కిడి తాము సామాన్యవసనములనే ధరించిరి. మన జమీందారులయొద్దను మహారాజులయొద్దను నుండు శిల్పులు చిత్రకరులు సేవకులు ఎట్లుందురో చూడుఁడు. తమ నిపుణతను రాజులకొఱకె వినియోగించి తాము స్వాధీనముచేసికొనిన ప్రకృతిశక్తికి దాసులు గాక వారు స్వతంత్రజీవులై సుఖింతురు. పాశ్చాత్యప్రాచ్యజీవితాదర్శములం దుండు భేద మిదియే. ఒకరు ప్రకృతిని జయించి నిర్జితప్రకృతికి తామే దాసు లగుదురు; మఱొకరు ప్రకృతిని జయించి దానికి దాసులు గాక దాని నెల్లెడల దాసిగానె యుపయోగింతురు. రాజులు శ్రీమంతులు సైతము వర్ణాశ్రమనియమములఁ బాటించుచు నాడంబరరహితజీవితములందు చాల కాలము గడపుచుందురు. భోగములను త్యజించి వైచుట ధర్మరక్షణమున కవశ్య మగునేని కన్నీరు విడువక యానందముతో వాని నావలఁ ద్రోయ సంసిద్ధులై యుందురు.

పాశ్చాత్యభూములందు ప్రతివాఁడును నాగరికతాగ్రము నధిష్ఠించి భోగముల నందఁగోరుచుండును. నేఁడు రాజసేవకుఁడుగా నున్నవాఁడు రేపు రాజుగానో లేక గొప్ప యుద్యోగిగానో కాఁజూచుచుండును. నేఁడు

కూలిపని చేయువాఁడు రేపు శ్రీమంతుఁడై యంత్రాలయాధికారిగాఁ గాఁజూచుచుండును. అందఱికిని ధనార్జనము భోగపరాయణత సామాన్యధర్మము లైపోయినవి. హిందూదేశమును గూర్చి ముఖ్యముగ విచారింతము. మన కట్టి సమస్తజనులకు నుపకరించునట్టి గమ్యార్థ మొక్కటిగ లేదు. నరులు భిన్నశక్తులతో వఱలుటను గ్రహించితిమి వారివారి స్థితులలోని భేదములను సహజములని గ్రహించితిమి. మనము భోగములను పరమావధిగ నెన్నఁడును గ్రహింపలేదు. స్వధర్మపరిపాలనమే గమ్యార్థ మని గ్రహించియుంటిమి. ప్రతివానికిని స్వధర్మమేమియో తెలుపుట వాని కా ధర్మమునం దభిమానమును కల్గించుట దాని నిర్వాహణమునకనువగు సమర్థతను చేకూర్చుట స్వధర్మనిర్వాహణము నానందముగ నొనర్చుట హిందూవిద్యావిధానమై యున్నది. ధనముచే కొనఁగల సమస్తవస్తువులవలనను లభించు నానందము, భావమును మార్చి మనస్సును సుశిక్షితముగ నొనర్చితిమేని, స్వధర్మనిర్వాహణమువలన లభింపఁగలదు. మఱియు సుఖతరముగ లభింపఁగలదు. స్వశక్తులను తన యిచ్ఛానుసార ముపయోగించుటచేతనే లభింపఁగలదు. దానిని సమకూర్చునదే స్వాభావిక మగు విద్యావిధానము.

ఐహికసుఖవాంఛలు లేనివానికి స్పర్థ యుండదు. మత్సర ముండదు. అసూయ యుండదు. ఇతరులతోడి వైరము పొసఁగదు. నిరంకుశవాంఛాతత్పరులు గాక, స్వశక్తుల ననుసరించి స్వధర్మమును నిర్ణయించుకొని తదనుగుణ్య మగు జీవితాదర్శముల నెలకొలుపుకొని వర్తించుట ప్రాచ్యుల సాంప్రదాయము. ప్రజాసామాన్యము స్వధర్మనిర్వాహణమున లభించు సౌఖ్యము ననుభవింపవచ్చును. కాని, కేవలము సౌఖ్యముకొఱకై స్వధర్మమును నిర్ణయించుకొనరాదు. స్వధర్మము మానసిక శారీరక శక్తులను నాధ్యాత్మికాదర్శములను ననుసరించియుండును. కావున స్వధర్మనిర్వాహణమున కాయత్తపఱచు విద్య వారివారి యాదర్శముల కనుకూలముగ నుండవలయును. ఒక జాతివారి విద్యావిధానము వేఱొకజాతి కనుకూలింపదు. స్వసౌఖ్యమో స్వజాతిసౌఖ్యమో గరిష్ఠసంఖ్యాకుల సౌఖ్యమో నరుని ధర్మమునకు పరమావధిగ నంగీకరించు పాశ్చాత్య సాంప్రదాయములును వాని ననుసరించు విద్యావిధానమును మనకు సరిపడవు.

కావున భారత జాతీయవిద్య భారత సాంప్రదాయానుగుణ్యముగ నుండవలయును. ఆధ్యాత్మికాదర్శములకు ప్రాముఖ్యము నిచ్చునదిగ నుండవలయును. జాతిని పారమార్థికచింతనుండి తొలఁగించునదిగ నుండఁదగదు. స్వధర్మానుసరణివలన వచ్చు సౌఖ్యము నంగీకరించినను సుఖమే జీవితపరమావధిగ నెంచునదిగ నుండఁదగదు. ఇతరులు తమతమ స్వధర్మములచే నెక్కుడు సుఖవంతులుగ చూపట్టినను, అందఱికి నా యాదర్శమును గ్రాహ్యముగ బోధింపరాదు. మఱియు నైహికసంపదలందు మన జాతిలో జనసామాన్యము పేదలుగ నుందురు. వారికి ధనార్జనమె పరమావధిగ చూపరాదు. పేదఱికమునం దానందము నందఁగల శక్తి నొసఁగవలయును. విద్యాభ్యాసకాలమున శ్రీమంతులు సయితము సామాన్యజనుల జీవితముల కలవడవలయును. శ్రీరామచంద్రాదులు పర్ణశాలలందు పేదలగు గురువుల పాదారవిందములయొద్ద విద్య గఱచి రను మాట మఱువఁదగదు. విద్యాలయములను ఘనతరభవనములుగను ధనవ్యయమునకు మూలములుగను నొనర్చుట తప్పు. విద్యాలయములందును భోగవాంఛలు పెంపొందుట కవకాశముల కల్పించుట గొప్ప లోపము. పేదలగు జనసామాన్యమునకు విద్య సులభముగ నుండవలయును. చవుకగ నుత్తమవిద్యను లభింపఁజేయుట విద్యయం దలసభావమును కల్పించుట యను సిద్ధాంతమును నిరసింపవలయును. స్వధర్మము మొదటను పిమ్మట సుఖమును గ్రాహ్యము లని తెలియవలయును. ఇట్టి లక్షణముల వెలయు విధానమే భారతీయులకు శరణ్యము.

మోహినీతైలము వెండ్రుకలను పెంచి నిగనిగలాడించును
స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తులములు నూనె గల సీసా 1-కి రూ. 0-12-0
అమృతాంజనం డిపో, నెం. 6, తంబుశెట్టివీథి, మద్రాసు; నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబయి

సారస్వతము

కవికొండల వేంకటరావు గారు, బి. ఏ., బి. ఎల్.

i సారస్వత విభేదము

సారస్వత మొక మహాసముద్రమువంటిది. వలలతోఁ దెట్టలతో నట్టడుగునకు మునిఁగి నెమకి నెమకి మంచి ముత్తెములఁ గొనునట్టొకఁడు మేలైన తలఁపులను గ్రహించుకొనుచున్నాఁడు. భంగఫేనసంకులచిత్తుఁ డగుచుఁ బైపై నీఁదులాడు వాని భంగి మఱియొక్కఁడు కించిదవగాహనాసంభావమున విఫలమనోరథుఁ డగుచున్నాఁడు. ఉప్పును దిగవిడిచి తీయని మంచినీటి నావిరి రూపమున గ్రహించి చల్లని మొయిళ్ల మూలమున లోకమంతకు వాన చినుకుల వెదఁజల్లు సూర్యకిరణప్రసారంబువోలె వేఱొక్కఁడు విశేషార్థముల నాకలించుచుఁ బ్రపంచమునకుఁ బ్రచురపఱచుచున్నాఁడు. సారస్వతమహాసముద్ర మనాదిప్రసిద్ధమైనది. అనంతశోభను విలసిల్లుచున్నది. దిఙ్మండలాకాంక్ష నోలలాడుచున్నది. నదీనదసంచయంబువోలె వేవేల విధంబులఁ గవిగణంబులు విచ్చలవిడి దానికిఁ బోషణ మొసంగుచున్నారు. తత్సాంగత్య సన్నిధానంబునఁ బవిత్రు లగుచున్నారు. మహాసముద్రమునకుఁ బ్రత్యేకనామముల వహించి ఉపసముద్రములు అఖాతములు శాఖలు చొప్పడు చొప్పున సారస్వతమునకు నాంధ్రసారస్వతము సంస్కృతసారస్వతము ఆంగ్లసారస్వతము మున్నగు విభేదములు కన్పట్టుచున్నవి.

మానవున కితరజంతుసంతానములపైఁ గల యాధిక్య మతనికిఁ గల విపులమైన యనుభవమును బట్టి, అతనికిఁ గల విచిత్రమైన రసజ్ఞతను బట్టి, అతనికిఁ గల విమలభావనాశక్తిని బట్టి, అతనికిఁ గల విశేషమైన యాశయోన్నతిని బట్టి అతనికిఁ గల పలుకుబడిని బట్టి అతనికిఁ గల రహస్యస్ఫురణను బట్టి గదా కలిగినది! అమ్మానవుని యనుభవోద్రేకమునకుఁ గాని, అమ్మానవుని రసోద్దీపనమునకుఁ గాని, అమ్మానవుని భావోదయమునకుఁ గాని, అమ్మానవుఁ డుచితంపుఁ బలుకుబడి నమర్చి తత్సమ్మేళనము నొక్క యవ్యక్తస్థాయి నునిచి ఆనందస్ఫురణము గొల్పించినప్పుడె కాని, వేఱుపఱచి వ్యక్తిస్థాయి నునిచి విజ్ఞానస్ఫురణఁ బ్రసాదించినప్పుడె కాని, సారస్వత ముప్పతిల్లుచున్నది. అదియే సరస్వతీప్రత్యక్షము. అదియే ధార. అదియే దివ్యప్రసన్నత. అదియే ప్రజ్ఞ.

అనుభవోద్రేకము పంచేంద్రియసంబంధమైనది. మన చుట్టును గల జడాజడరూపాత్మకమైన ప్రపంచమునం దా యనుభవము వలన మనము అన్యోన్యసుప్రతిష్ఠ నందుచున్నాము. ఈయది సంకల్పమువల్లఁ బ్రబలుచున్నది. అనుభవము నిసర్గానుభవ మని విరుద్ధానుభవ మని రెండు తెఱంగులు. నిసర్గానుభవము లోకాతీతమైనది కాదు. విరుద్ధానుభవము లోకాతీతమైనది. ఉదాహరణము: మనుచరిత్రమందు ప్రవరాఖ్యుఁడు హిమాలయసందర్శన మొనర్చుట, అచ్చో నొక రమ్యకాంతారవీథి నొక్క నారీరత్నమును గాంచుట, దాని నిల్లు సేరు నుపాయ మడుగుట, అది వానిపై మనసు గొనుట మున్నగు ననుభవ మెల్ల నిసర్గానుభవము. అకలంకౌషధసత్త్వము, నారికేళవిటపీ కాంతారవీథి, మరున్నారీరత్నము, స్వాహావధూవల్లభుని సన్నిహితత్వము మున్నగు ననుభవ మెల్ల విరుద్ధానుభవము. రసోద్దీపనము హృదయసంబంధమైనది. మన చుట్టును గల జడాజడరూపాత్మకమైన ప్రపంచమునం దా రసోద్దీపనమువలన మనము సామరస్యము నొందుచున్నాము. ఈయది యుత్కంఠవల్ల ప్రబలుచున్నది. రసము సభ్యరసము అసభ్యరసము అని రెండు తెఱంగులు. సభ్యరస మన ముచ్చటించుకొనఁదగిన రసము, అసభ్యరస మన నసుకొనఁదగనిది. ఉదాహరణము: పింగళి సూరనామాత్యుని ప్రభావతీప్రద్యుమ్న మందలి యీ పద్యమును గమనింపుఁడు.

చ. కలకల నవ్వినట్లు తెలిగన్నుల నిక్కుచు చూచినట్లు తోఁ
బలుకఁగడంగినట్లు కడు భావగభీరత లబ్బినట్లు పెం
పొలయ రచించి జీవకళ యుట్టిపడన్ శివ వ్రాసినట్టి యా
చెలువున కాభిముఖ్యము భజింపఁ దలంకెను దాను బోటియున్.

దీనియందు కమ్మని రస ముట్టిపడుచున్నది. మానుషౌచిత్యము ముప్పిరిగొనుచున్నది.—ఇదియే సభ్యరసము.

ఆ కవియొక్క కళాపూర్ణోదయమందలి యీ పద్యమును జూడుఁడు.

సీ. బెరు కెఱుంగని గాఢపరిరంభమున నల్లి
బిల్లి గొంచుఁ బెనంగు పెనఁకువలను
బెరిఁగెడి పేరాస పేర్మి ననర్గళ
లీలఁ బర్వెడు కుచాస్ఫాలనముల
నడ్డమాఁకలు లేక యబ్బినయుల్లల్ల
నమరించు నఖరరేఖాంకములను
గొదగొన్న తమిఁ గొంకు కొసరు లే కొసఁగుచు
వివిధదంతక్షతవిభ్రమములు
మన్మథావేశవిలసనమహిమ నెఱపు
తపసిఁ గని సాదు రేగిన దల పొలాన
నిలువ దను మాట నిజమయ్యెఁ నేఁ డటంచు
మగువ నవ్వుచుఁ జేతకు మాఱు సేసె.

ఇందు రతివర్ణనము పచ్చిగఁ జేయబడినది. తేటతెనుఁగున చెప్పుచో ననాచ్యము గదా! ఈదృశంపు రసము అసభ్యరసము.

P. Veerabhadrudu Garu, పా. వీరభద్రుడు గారు



K. Thammiah Garu, కం. తమ్మయ్యగారు

Duvvuri Rami Reddi Garu, దువ్వూరి రామిరెడ్డిగారు



Kothamasu Venkatarungam Chetti Garu

కొత్తమాసు వెంకటరంగంశెట్టి గారు

Sivalenka Amrithalingam Garu, శివలెంక అమృతలింగం గారు

Durvasula Sankaraiah Garu, దూర్వాసుల శంకరయ్య గారు



Vuppula Venkateswara Rao Garu, ఉప్పల వేంకటేశ్వరరావు గారు

M. Subba Rao Garu, ఎం. సుబ్బారావు గారు, చోడవరం

Suryanarayana Pakayaji



సూర్యనారాయణ పాకయాజి

Sri Nitalambakam Sivananda Saraswathi Swami

శ్రీ నిటలాంబకం శివానంద సరస్వతీస్వామి

Mahanandiah Garu

మహానందయ్యగారు

Rayavarapu Kondala Rao Garu

రాయవరపు కొండలరావు గారు

Yajna Narayana Sastri Garu

యజ్ఞనారాయణ శాస్త్రిగారు

Parvatham Nrisimha Dikshithulavaru

పర్వతం నృసింహ దీక్షితులవారు

Sri Vijnana Pracharini Sangham, Rajamundry

శ్రీ విజ్ఞానప్రచారిణీసంఘము, రాజమండ్రి

పాళ్యము వెంకటాచల పండితులవారి

లోకామయహార కస్తూరిమాత్రలు

శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు





ఈ మాత్రలు ఉత్తమ మైన కస్తూరి, కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, మున్నగు హెచ్చు వెలగల పదార్థములచేతను, వీర్యవంతములు, శుద్ధములు, గుణకారులగు మూలికలచేతను, చేయబడుచున్నవి. ఆక్షేపకరమగు ఏ వస్తువ కాని చేరలేదు. ప్రతిదినము ఈ మాత్రలు 2, 4, తాంబూలముతో గాని, వట్టినోటిలో గాని, సేవించుచు వచ్చిన నిండాసేపు వాసనగ నుండి ఎట్టి కఠినమగు నాహారములైన జీర్ణింపజేసి, ఆహారము, నీళ్లు, గాలి వ్యత్యాసమువలన గలుగు విరోధములను తొలగించి, ఏజబ్బుకు ప్రోవనియ్యక రక్తమును శుద్ధపరచి శుద్ధరక్తమును వృద్ధిచేయును. మరియు, మాత్రలు సీసాతో పంపబడు అనుపాన పత్రము మేరకు ఉపయోగించిన, దగ్గు, పడిశము, తలనొప్పి, కడుపునొప్పి, మలబద్ధము, నడుమునొప్పి మాంసఖండములందు కలుగు నొప్పి అకస్మాత్తుగ కలుగు సందులవేదన, శీతవాతముల బాధ, కీళ్లనొప్పి, బలహీనము, చలిజ్వరములు, జ్వరములు శ్లేషజ్వరం, ఇన్ఫ్లూయంజా, కాలరా మొదలగు ఇంక ననేక రోగములు సందేహములేక గుణమగును.

సాంక్రామిక రోగులతో నుండవలసినవారు అగ్గిలో మాడ్చిన రెండు తమలపాకులలో ఈ మాత్రలు 2-7 లు ఉదయాస్తమయములందు సేవించుచూరాగ ఆ రోగములు అంటవు. పిల్లల జ్వరములు, ఈడ్పు, దగ్గు, అజీర్ణం, నుందము, వీటికి ఈ మాత్రలు సంజీవివంటివి. బాలింతలకు కస్తూరి నిచ్చుటకు మారుగ ఈ మాత్రలనే యియ్యవచ్చును.

ఘోషాస్త్రీలు, కూర్చుండి పనిచేయవలసిన గుమస్తాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్నగువారికి ఈ మాత్రలు అమృతము. తెనుగు అనుపానపత్రము ప్రతిసీసాతోను చుట్టియుండును. 250 మాత్రలు గల సీసా 1-కి 4 అణాలు. 1 నుండి 6 వరకు తపాలఖర్చు 4 అణాలు. ఒకేతూరి 6 సీసాలు తెప్పించుకొనువారికి తపాలుఖర్చు లోబడి 1-8-0 12 సీసాలు రప్పించిన 2-13-0. 25 సీసాలు రప్పించిన 5-3-0. 50 సీసాలు రప్పించిన 9-4 0.

అన్ని దుకాణములలోను దొరకును.

:o:

యోగ్యతాపత్రములు

మ. డాక్టరు ప్రభాకర్ ఫెలో ఆయుర్వేదిక్ యూనివర్సిటి గ్రాడ్యుయేట్ ఎన్. వై ఇన్స్టిట్యూటు ఆఫ్ సైన్సు యునైటెడు స్టేట్సు ఆఫ్ అమెరికా వి. ఎల్. ఆఫ్ది శానిటరీ ఇన్స్టిట్యూటు లండను కన్సల్టింగు కెమిస్టు, ఎగిఁరిలేన్, నెం 2, బొంబయి, వీరు వ్రాసియుంచునది. తమ లోకామయహార కస్తూరిమాత్రలను. ఉపయోగించినదానిలో క్రమక్రమముగ శ్వాసోచ్ఛ్వాసముల వ్యత్యాసము, అజీర్ణము, మలబద్ధము, ప్రక్కలనొప్పి, కడుపునొప్పి దినజ్వరములు, పిల్లల యీడ్పు, వాయువులన్నియు గుణమై యున్నవి.

2. మ. వి. ఎన్. అచ్యుతరావు సీనియరు, సర్జను, మరియు శానిటరి కమిషనరు మైసూరు గవర్నమెంటు, వీరు వ్రాసియుండునది. తమచే తయారుచేయబడిన లోకామయహార

కస్తూరిమాత్రలను, నే నుపయోగించి యున్నాను. ఈ మాత్రలు చాల గుణకరముగ నున్నవి.

3. మ. కే. కే. విస్వాసు కవిరాజ్, విష్ణుచక్ర డిస్పెన్సరి, 9-41 వీధి, బొక్లేబజారు, రంగూన్, బర్మా వీరు వ్రాసినది. తమ లోకామయహార కస్తూరిమాత్రలు నాకును నాయందు రాగల రోగులకును సంపూర్ణమైన తృప్తి కలిగించినది.

4. ఎస్. అనంతపద్మనాభాచార్లు, తిరువనంతపురం కొచ్చిజిల్లా వీరు. ఎన్నియో ఔషధములకు లొంగని గుణముకాక 12 సం॥నుండి పీడించుచుండిన నా సహోదరియొక్క శ్వాసకాసము (గూరలు) తమ లోకామయహార కస్తూరిమాత్రలను 2 నెలలు విడువక ఉపయోగించుటవలన సంపూర్ణముగ గుణ మాయెను. నాయొక్క స్నేహితు లనేకులకు ఈ మాత్రలు నానా రోగములను గుణపరచినవి. సులభక్రయము, మహత్తరమగు గుణముగల తమరు ఈ మాత్రలను మావక్క ఉపయోగించినవా రెందరో స్తోత్రము చేయుచున్నారు.

5. మ. ఎ సి. మిత్తరు, హెడుమాస్టరు, డ్రామిక్ పర ఎం. ఇ. స్కూలు, మాండు, హజారా: జిల్లా వీరు వ్రాసియుండినది. బహుదినములుగ మలబద్ధము నన్ను బాధించుచుండెను. అలోప్యాతిక్, హోమోప్యాతిక్ కవిరాజ్ సంబంధములగు అనే కౌషధములను బహుకాలము ఉపయోగించినను ఫలకారి కాలేదు. నాయొక్క స్నేహితులయిన అసిస్టెంటుసర్జను, లోకామయహార కస్తూరిమాత్రల నుపయోగించు నటుల చెప్పినారు. తెప్పించి నిత్యము ఉపయోగించుచు వచ్చినదానిలో నాయొక్క జబ్బులంతయు సంపూర్ణముగ గుణ మాయెనని సంతోషముతో మీకు తెలుపుతున్నాను. అగ్నిమాంద్యము మలబద్ధము ఈ మాత్రలవలన గుణమైనవి.

6. మ. ఎన్. జి. బాలసుబ్రహ్మణ్య అయ్యర్, సన్నధి వీధి, శియ్యాళి తంజావూరుజిల్లా వీరు వ్రాసినది. తమరు లోకామయహార కస్తూరిమాత్రల విషయముగ ప్రకటించియుండు గుణములన్నియును ఈ మాత్రలు గలిగించిన వని సంతోషముతో తమకు తెలియజేసెదను. పునః 12 సీసాలను వి. పి. చేయవలెను.

7. మ. బసవలింగస్వామి, రావుసాహెబు ఆప్‌గోవే శ్వర్, పింజమోలిజిల్లా, ఘుర్వాల్, హిమాలయము, వీరు వ్రాయునది. తమ వైద్యశాలనుండి అనేకపర్యాయములు లోకామయహార కస్తూరిమాత్రలను రప్పించి సేవించియు ఇతరులకు యిచ్చియు ఉన్నాను. అన్ని రోగములకు రామబాణము గావున తోడనే పండ్రెండు సీసాలను బంప కోరుచున్నాను.

8. మ. లాల్‌సింగు, మీఘే సబు అసిస్టెంటు సర్జను, సిరోహి, రాజపుటానా. వీరు వ్రాసినది. లోకామయహార కస్తూరిమాత్రలను నేను ఉపయోగించుచున్నాను. చాలగుణకరముగ నున్నది. మరి 12 సీసాలను పంపవేడెద.

9. మ. పరశురామ మహాదేవ జోషి, ప్లీడరు, అమరావతి, బీరార్, వీరు వ్రాసినది. లోకామయహార కస్తూరిమాత్రలు బాలింతలకు చాల మేలుచేసియున్నది. తోడనే 25 సీసాలను పంపవలయును.

10. మ. సి. ఎన్. మాధవరావు అసిస్టెంటు సూపరింటెండెంటు పలమనేరుపోస్టు, చిత్తూరుజిల్లా లోకామయహార కస్తూరిమాత్రలచే సంపూర్ణమైన గుణములన్నియున్నవని తమకు సంతోషముతో తెలియజేసెదను.

11. మ. లక్ష్మణదేవు సింహపార, సెంట్రలు ప్రావిన్సు వీరు వ్రాసినది. తమ కస్తూరిమాత్రలు రోగములపైన తృప్తికరముగ పనిచేయుచున్నది. కావున సంతోషించవలెను. ఇంక 12 సీసాలను పంపవలయును.

12. మ. ఎం. నజురుద్దౌల బార్క్ మర్చెంటు గిద్దలూరుపోస్టు, కర్నూలుజిల్లా వీరు వ్రాసినవి. తమ లోకామయహార కస్తూరిమాత్రల అద్భుత గుణమును చూచి యందరు ఆశ్చర్యపడుచున్నారు. ఇంకను 12 సీసాలను బంపుడు.

13. మ. ఎం. కొర్నెలియస్, హెడ్‌పాదర్. ఎం. ఇ. మిషన్, కోలారుజిల్లా వీరు వ్రాసినది. తమవద్దనుండి రప్పించిన లోకామయహార కస్తూరిమాత్రలనుంచి చలిజ్వరములు దగ్గు మున్నగు అనేక రోగములు గుణమైయున్నవి. పునః 6 సీసాలను బంపుడు.

14. మ. పి. అచ్యుతన్ నాయరు, మర్చెంటు, సీరమంగలం, మేలర్కాడు పోస్టు వీరు వ్రాసినది: పత్రికలలో ప్రకటించియుండు అన్ని గుణములు తమ లోకామయహార కస్తూరిమాత్రలలో నిండియున్నవి. ఇంకను 25 సీసాలను బంపుడు.

15. మ. ఎన్. పార్థసారథి అయ్యంగారు, ఏజంటు, బెస్టు అండు కో, సైదాపురము, నెల్లూరుజిల్లా వీరు వ్రాసినది. తమ లోకామయహార కస్తూరిమాత్రలు ప్రతి పెకరికి చాలమంచివని చెప్పుచున్నాను. తమలపాకులో సేవించినయెడల బహుకాలమునుండి గల మలబద్ధరోగము గుణమగును. ఇక 6 సీసాలను పంపకోరుతాను.

N. B. పొగడడముకాదు. వేలకొలది ఆరోగ్యతాపత్రములున్నవి. లోకామయహార కస్తూరిమాత్రలు అన్ని దుకాణములందును దొరకును. ట్రేడుమార్కు చూచికొనవలెను.

పాళ్యపు వెంకటాచలపండితులు,

శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు.

తంతివిలాసము:—

"పండిట్" మైసూరు.

Palyam Venkatachala Pandit,

Sree Seetharaghava Vaidyasala, Mysore.

Telegraph Address:—

"PANDIT" Mysore.

ప్రపంచములో యంతట ప్రసిద్ధిచెందిన ఆభరణద్వయములు

ఓటో కేసరి | ఓటో కేసరి | కేసరి తైలము | కేసరి తైలము

ఓటో కేసరి - కేసరి తైలము

ప్రపంచములో యుండు పరిమళము లన్నిటికిని మిక్కిలి ప్రఖ్యాతి వహించినది.

ఒక బొట్టు యుపయోగించిన నాలుగు రోజులవరకు పరిమళముమానదు. ఒకతూరి యుపయోగించిన తెలియును.

ధర ¼ ఔన్సు బుడ్డి రూ 2—0—0.
1 డ్రాము 0—12—0. ½ డ్రాము 0—8—0.

స్త్రీలకు సౌందర్యము అవశ్యకము. శిరోభూషణము అత్యావశ్యకము.

మా కేసరితైలమును విమవక యుపయోగించుటచే, వెంట్రుకలు నల్లబడుటయే గాక, శిరస్సునకు, మెదడునకు చల్లదనమును కలుగచేయును. ప్రతియింటియందును అవశ్యముగ యుండవలసినది. ధర బుడ్డి 1-కి రూ 1—0—0.

పూర్తిగ గుణము కనుపించును.

మా యొక్క నూతనముగ కనిపెట్టబడిన

బి. సి.
కారనేషను
లోషన్

యుపయోగించిన అనావశ్యకమైన రోమములను ఒకే నిమిషములో నివర్తిచేయును. ఏలాటి దుర్గంధము లేదు. ధర స్వల్పము. గుణ మధికము. బుడ్డి 1-కి 0—8—0.

రూ 100 ఇనాము

తేలుకాటువల్ల ఏలాటి భయము అక్కరలేదు. మా యొక్క విషహారి అను సర్వవృశ్చికసంహారిణి ఒకపాకెట్టు ప్రతియింటి యందును యుంచుకొనిన తేలులవల్ల భయము యుండదు.

అనేకయోగ్యతాపత్రములు పొంది యున్నది. విషహారి గుణములేదని రూపించువార్లకు 100 రూపాయలు బహుమానముగ యివ్వబడును.

పాకెట్టు 1-కి 0—8—0.
,, 12-కి 5—0—0.

విలాసము:— షా. భగవాన్ దాసు చునిలాలు అండ్ కంపెనీ,
ఓటో కేసరి డిపో,
259, చైనాబజారు, మదరాసు.

Sen's Advertisting Service, Madaras.

Bank of Madras.

Capital (fully paid-up) ... Rs. 75,00,000.

Reserved Fund ... ,, 45,00,000.

HEAD OFFICE MADRAS.

BRANCH OFFICE—MOUNT ROAD, MADRAS.

BRANCHES.

Alleppey	Colombo
Bangalore	Guntur
Bellary	Outstation—
Vizianagaram	Bezwada
Out Station—	Madura
Bimlipatam	Outstation—Kodai-
Calicut	Mangalore [kanal
Cocanada	Masulipatam
Outstation—	Negapatam
Narasapur and	Ootacamund
Rajahmundry	Salem
Cochin Outstation	Trichinopoly
Coimbatore (Trichur	Trivandrum
Outstation —	Tellicherry
Erode	Tuticorin

CURRENT ACCOUNTS opened on terms which may be ascertained on application.

FIXED DEPOSITS: —The Bank allows interest at the rate of 5 per cent. per annum on Fixed Deposits for 12 months. Interest for shorter terms may be ascertained on application.

SAVING BANK: —Small deposits received and interest allowed. Rules on application.

LETTERS OF CREDIT AND DRAFTS:—Issued on the principal towns in India, Burma, and Ceylon.

STERLING DRAFTS Procured for constituents and remitted free of charge to any given address.

GOVERNMENT and other Securities received for safe custody, purchases and sales effected and interest and dividends collected and credited to account, or remitted according to instructions.

LOANS AND CASH CREDITS GRANTED on Government Securities, Municipal and Port Trust Debentures, Shares in Guaranteed Railway, and Goods, and Bullion.

APPROVED MERCANTILE BILLS— discounted and Bills of Exchange negotiated.

COPIES OF RULES, POWERS OF ATTORNEY, & etc., may be had on application at Head Office and at any of the Branches.

(By Order of the Directors)

W. B. HUNTER,

Secy. and Treasurer.

మద్రాసు బ్యాంకు (5)

మూలధనము (పూర్తిగ చెల్లింపబడినది) రు. 75,00,000

నిలువధనము ... ... ,, 45,00,000

హెడ్డాఫీసు, మద్రాసు.

బ్రాంచిఆఫీసు, మౌంటురోడ్డు, మద్రాసు.

బ్రాంచీలు.

అలెప్పే	కొళంబు
బెంగుళూరు	గుంటూరు
బళ్లారి	చిన్నబ్రాంచి
విజయనగరము	బెజవాడ
చిన్నబ్రాంచి —	మధుర
భీమునిపట్టణము	చిన్నబ్రాంచి—కొడైకెనాలు
కళ్లికోట	మంగుళూరు
కాకినాడ	మచిలీబందరు
చిన్నబ్రాంచీలు	నాగపట్టణము
నరసాపురము	ఉదకమండలము
రాజమండ్రి	సేలం
కొచ్చి, చిన్నబ్రాంచి,త్రిచూరు	తిరుచునాపల్లి
కోయంబత్తూరు	తిరువాన్కూరు
చిన్నబ్రాంచీ.—	తెలచ్చేరి
ఈరోడ్డు	తూత్తుకుడి

దరఖాస్తు పెట్టుకొని షరతులు నిర్ధారణ చేసికొనిన తరువాత కరెంటు అక్కౌంట్లు పెట్టబడును.

ఫిక్సెడ్ డిపాజిట్లు:—బాంకువారు 12 మాసములవరకు స్థిరముగనుండెడు మొత్తములపైన సాలుకు నూటికి 5 చొ॥ వడ్డీనిత్తురు. ఇంతకు తక్కువ కాలమునకు నిలువయుండెడి సొమ్ముపై నిచ్చెడి వడ్డీ దరఖాస్తు పెట్టి తెలిసికొనవలెను.

సేవింగ్సుబ్యాంకు:— కొద్ది మొత్తములు తీసికొనబడి వడ్డీ యివ్వబడును. రూల్సు దరఖాస్తుపైని పంపబడును. ఇండియా బర్మా సిలోనులలోని ముఖ్యమైన పట్టణములకు హుండీలు, డ్రాఫ్టులు ఇవ్వబడును.

ఖాతాదార్లకు, వారిచ్చిన అడ్రసునకైనను సరే, చార్జి లేకుండా సీమహుండీలు సమకూర్చబడి పంపబడును.

గవర్నమెంటు సెక్యూరిటీలు, ఇతర సెక్యూరిటీలు భద్రపరచబడును, కొనబడును, అమ్మబడును. వడ్డీ డివిడెంట్లు వసూలుచేసి, ఖాతాలో జమకట్టబడును. లేక చెప్పినప్రకారం పంపివేయబడును.

గవర్నమెంటు సెక్యూరిటీలపైనను, మ్యునిసిపల్, పోర్టు ట్రస్టు డిబెంచర్లపైనను, గారంటీడ్ రైల్వేలలోని షేర్లపైనను, సరకులపైనను, భాండాగారముపైనను, అప్పులుగాని, క్యాష్‌క్రెడిట్లుగాని యివ్వబడును.

పాత ఖాతాదార్ల బిల్లులు డిస్కౌంటు చేయబడును బిల్సు ఆఫ్ ఎక్ఛేంజి మార్చబడును.

రూల్సుయొక్క కాపీలు పవర్ ఆఫ్ అటర్నీ మున్నగునవి హెడ్ ఆఫీసునకుగాని ఏ బ్రాంచి ఆఫీసునకుగాని దరఖాస్తుపైని దొరకగలవు.

భావోదయము మనస్సంబంధ మైనది. మన చుట్టునుం గల జడాజడరూపాత్మక మైన ప్రపంచమందు భావోదయమువల్ల మనము ఐకమత్యము నందుచున్నాము. ఈయది యుద్బోధవల్ల ప్రబలుచున్నది. భావము పాఠ్యము అని స్మర్యము అని రెండు తెఱంగులు. పాఠ్యమగు భావము చదువునప్పుడు మాత్రము మేల్కొనియుండును. స్మర్యమగు భావము మనసును విడిచిపెట్టక సారెకు స్ఫూర్తి గొల్పుచుండును. ఉదాహరణముగ ఈ రెండు పద్యములను జదివి చూడుఁడు :

క. మాయమ్మ నను నీవే
రాయలవై కావ రావరాజే జేజే
మాయాతుమ లానినయది
పాయక సంతోష మున్న ఫల మిల సామీ.

ఉ. కొండల మందె డెందము శకుంతల తా నిపు డేగు నం చయో!
క్రందుగ బాష్పరోధమునఁ గంఠమునుం జెడె బుద్ధిమాంద్యమున్
బొందె; నొకింత పెంచిన తపోనిధులే యిటు గుంద, నెంతగాఁ
గుందుదురో తమంత గను కూఁతులఁ బాయు గృహస్థు లక్కటా!

ఇందు మొదటిదానియందలి భావము ఊరక పఠనీయ మగుచున్నది. రెండవదానియందలి భావము ప్రపంచహృదయసంస్తవనీయమై స్ఫూర్తి గొల్పుచున్నది. కావున మొదటిదానియందలి భావము పఠనీయభావము. రెండవ దానియందలి భావము స్మరణీయభావము. మొదటిది కళాపూర్ణోదయమునుండియు రెండవది శాకుంతలమునుండియు ఎత్తి చూపఁబడినవి. ఆశయోద్ధరణము సంశయాత్మసంబంధ మైనది. మన చుట్టునుం గల జడాజడాత్మక మైన ప్రపంచమం దాయాశయోద్ధరణమువలన మనము సాఫల్యము గనుచున్నాము. ఈయది పరమాత్మసాంప్రదాయమువల్ల ప్రబలుచున్నది. ఆశయములు లౌకికము లని ప్రాకృతము లని పారమార్థికము లని మూఁడు తెఱఁగులు. లౌకికము లన లోకవ్యవహారసంబంధము లైనవి. ప్రాకృతము లన సృష్టిసంబంధము లైనవి. పారమార్థికము లన పరమాత్మపరమపద, భగవత్సంబంధము లైనవి.

ఉదాహరణములు: పోతనామాత్యుని భాగవతమందు రుక్మిణీకల్యాణమున—

మ. ఘనుఁ డా భూసురుఁ డేగెనో నడుమ మార్గశ్రాంతుఁడై చిక్కెనో
విని కృష్ణుం డది తప్పుగాఁ దలఁచెనో విచ్చేసెనో యీశ్వరుం
డనుకూలింపఁ దలంచునో తలఁపడో యార్యామహాదేవియున్
నను రక్షింప నెఱుంగునో యెఱుఁగదో నా భాగ్య మె ట్లున్నదో?

అను పద్యమందలి యాశయము కల్యాణాత్మక మైన లౌకికాశయము. కృష్ణావతారసందర్భమున

శా. ఎండన్ వ్రగ్గితి రాఁకటం బడితి రీ రేలా విలంబింపఁ గా
రం డో బాలకులార! చల్దిఁ గుడువన్ రమ్యస్థలం బిక్కడి
దండన్ లేఁగలు నీరు ద్రావి యిరుపొంతన్ బచ్చిక ల్మేయుచున్
దండంబై విహరించుచుండఁగ నమందప్రీతి బోనేఁతమే.

అను పద్యమందలి యాశయము ప్రాకృతము. గజేంద్రమోక్షము నందు :

క. కలఁ డందురు దీనుల యెడఁ
గలఁ డందురు పరమయోగిగణముల పాలన్
గలఁ డందు రన్నిదిశలను
గలఁడు కలం డనెడువాఁడు కలఁడో లేఁడో?

అను పద్యమందలి యాశయము పారమార్థికము.

పలుకుబడి భాషాసంబంధ మైనది. మనచుట్టునుం గల జడాజడాత్మక మైన ప్రపంచమునందు పలుకుబడివలన మనము అర్థజ్ఞుల మగుచున్నాము. ఈయది కృషివలనఁ బ్రబలుచున్నది. పలుకుబడి రెండు విధములు. స్వతస్సిద్ధమైన పలుకుబడి, అనుశ్రుత మైన పలుకుబడి అని. స్వతస్సిద్ధ మనఁగా, చిన్నెలు వన్నెలు రెం డర్థములు నాలుగర్థములు లేని దగు మాట. అనుశ్రుత మైన దన, చిన్నెలు వన్నెలు మున్నగునవి కలిగియున్న దన్నమాట. చాలభాగము ముక్కు తిమ్మనార్యుని పారిజాతాపహరణమందలి ప్రథమాశ్వాసము స్వతస్సిద్ధ మైన పలుకుబడి గలదియు. ఒక్క తార్కాణము:

సీ. కనకపంజరశారికలకుఁ జక్కెర వెట్టి
చదివింప రేలొకో సకియ లిపుడు?
కరతాళగతుల మందిరమయూరంబుల
నాడింప రేలొకో యతివ లిపుడు?
క్రొవ్వాఁడిగోళ్లఁ దంత్రులు మీటి వీణియ
ల్వాలికింప రేలొకో భామ లిపుడు?
కలికిరాయంచబోదల నెల్ల నెలయించి
నడిపింప రేలొకో పడఁతు లిపుడు?
ఇన్ని దినములవలె నుండ దేమి నేఁడు
చిన్నవోయిన దీ మేడ చెన్ను దఱఁగి
పద్మముఖితోడ నెవ్వరేఁ బారిజాత
పుష్పవృత్తాంత మెఱిఁగింపఁ బోలునొక్కొ?

ఇఁక ననుశ్రుత మైన దాని కుదాహరణము: శృంగారనైషధమునఁ గల యీ పద్య మొండు చదువుఁడు.

సీ. జగము లొక్కుమ్మడి సాధింప నెత్తిన
రతిమన్మథుల విండ్లు రమణి బొమలు
కాంతినిర్ఝర మీఁదు కామయౌవనముల
కుంభప్లవము లింతి కుచయుగంబు
నడు మింత యని కేలఁ దొడికి పట్టిన ధాత
యంగుళిరేఖ లబ్జాస్య వళులు
యువమనోమృగరాజిఁ దవిలింపఁ దీర్చిన
మదనవాగుర లిందువదన కురులు
బాల్యతారుణ్యసీమావిభాగమునకు
నజుఁడు వ్రాసిన రేఖ తన్వంగి యారు
భానుపరమునఁ బడసిన పంకజముల
యపరజన్మంబు పూఁబోడి యడుగు లధిప.

స్థాయీస్ఫురణ తన్మాత్రసంబంధ మైనది. మన చుట్టునుం గల జడాజడరూపాత్మక మైన ప్రపంచమందు స్థాయీస్ఫురణ కతన

మనము తన్మయత్వము నందుచున్నాము. ఈయది తనంతన ప్రబలుచున్నది. అవ్యక్తస్థాయి నియ్యది యానంద మొసఁగుచున్నది. వ్యక్తిస్థాయిని విజ్ఞాన మొసంగుచున్నది. అవ్యక్తస్థాయిసంబంధ మైన యానందస్ఫురణ నాలుగు తెఱంగులు: (1) సౌందర్యవికారములు, (2) సంయోగవియోగములు, (3) విచారసంతోషములు, (4) విషాదవినోదములు. వ్యక్తిస్థాయిసంబంధ మైన విజ్ఞానస్ఫురణము నాలుగు తెఱంగులు: (1) నిర్దేశము, (2) నియుక్తము, (3) నిరూఢము, (4) నిబద్ధము. ఉదాహరణములు: జగన్మోహినీవేష మవ్యక్తస్థాయి నానందస్ఫురణ గొల్పు సౌందర్యము. బాహుకరూప మవ్యక్తస్థాయి నానందస్ఫురణ గొల్పు వికారము. అశోకవృక్షము క్రింద శోకించు సీతావియోగము అవ్యక్తస్థాయి నానందస్ఫురణ గొల్పు వియోగము. మాయ రంభ మాయ నలకూబరుఁడు, వీరల సంయోగ మవ్యక్తస్థాయి నానందస్ఫురణఁ గొల్పు సంయోగము. అజ్ఞాతవాసమందు పాండవు లొందిన విచారము అవ్యక్తస్థాయి నానందస్ఫురణఁ గొల్పు విచారము. ద్రౌపదీస్వయంవరంబున పాండవులు ద్రౌపదిని బడసిన సంతోష మవ్యక్తస్థాయి నానందస్ఫురణఁ గొల్పు సంతోషము. ఉత్తరరామాయణమున లక్ష్మణునిచే సీతాపరిత్యాగ సమయమున నైన సీతావిషాదము అవ్యక్తస్థాయి నానందస్ఫురణఁ గొల్పు విషాదము. వ్రేపల్లెయందు శ్రీకృష్ణుఁడు గోపబాలుఁడై చరించినది అవ్యక్తస్థాయి నానందస్ఫురణఁ గొలుపు వినోదము. వ్యక్తిస్థాయిని నిర్దేశించునవి ప్రకృతిశాస్త్రములు రసాయనశాస్త్రములు మున్నగునవి. నియుక్తములు సంగీతశాస్త్రములు మున్నగునవి. నిరూఢములు వేమన పద్యములు మొదలగు నైతికగ్రంథములు. నిబద్ధములు వేదాంతములు మొదలగు మతవిషయకగ్రంథములు.

వరుసగఁ జూచిన సారస్వతమున కనుభవము రూపమువంటిది. రసము కళవంటిది. భావము జీవాత్మవంటిది. ఆశయము పరమాత్మవంటిది. పలుకుబడి జీవమువంటిది. స్థాయీస్ఫురణము జీవనాధారము వంటిది.

సారస్వత విభేదం బెట్టి దనిన: సారస్వతము సాధ్యసారస్వతము సిద్ధసారస్వతము నని రెండు తెఱంగులు. సాధ్యసారస్వతమందు అనుభవరసభావాశయములు ఒకటి రెండు మూఁడు కొఱఁతవడి, పలుకుబడిని గొని వ్యక్తిస్థాయిని విజ్ఞానస్ఫురణ గల్గించుచున్నవి. సిద్ధసారస్వతమందు అనుభవరసభావాశయములు సమ్మిళితము లై పలుకుబడి గొని అవ్యక్తస్థాయిని నిలిచి ఆనందస్ఫురణము గొలుపుచున్నవి. మనము సర్వసాధారణముగ సారస్వత మన వర్తించునది సిద్ధసారస్వతమే.

ఉదాహరణములు: కేవలానుభవమును బోధించు ప్రకృతిశాస్త్రాదులు, కేవల రసమును బోధించు సంగీతశాస్త్రములు, కేవల భావమును బోధించు నైతికగ్రంథములు, కేవలాశయమును బోధించు మతవిషయకములు, రసమును విడిచి భావమును అనుభవమును బోధించు వేమనపద్యములు, భావమును విడిచి రసమును ఆశయమును బోధించు భజనకీర్తనాదులు — ఈ మున్నగునవి యెల్లను సాధ్యసారస్వతములు.

అట్లు గాక అనుభవరసభావాశయముల నాల్గింట సమ్మిళితము లగుచు వానివాని ప్రాముఖ్యమును బట్టి ఔచిత్యానౌచిత్యముల వహించు ఆంధ్రప్రబంధములు కొన్ని శతకములు నాటకములు నవలలు మున్నగునవి సిద్ధసారస్వతము.

[(గమనిక) ముందు వ్రాయు నభిరుచి ప్రమాణాదులు సిద్ధసారస్వతవిషయమునఁ జెప్పఁబడు ఉపమానసందర్భమున సాధ్యసారస్వతమునకు వలసినచో పాఠకు లనువర్తించుకొనఁజెల్లు]

ii సారస్వతాభిరుచి

ద్వైవిధంబుగ నుప్పతిల్లిన సిద్ధసారస్వతము నానాఁటికి పెంపొందుటకు, నొకానొక పోకడఁ జనుటకు ననువొసంగునది యెద్ది? అభిరుచి. అంతటి వివిధగుణాలవాల మైన సారస్వతమును పెంపొందించు నభిరుచి యిట్టి దని చెప్పుట కష్టము. అందువలనఁ గొందఱు కేవల భావప్రియులుగ కన్పట్టుచున్నారు. కొందఱు కేవల భాషాప్రియులుగ కన్పట్టుచున్నారు. కొంద ఱలంకారవికారు లగుచున్నారు. కొందఱు యతిప్రాసయమకములకై తమకపడుచున్నారు. కొంద ఱున్న దున్నట్టు చెప్పు నెడ నానుచున్నారు. కొంద ఱుత్ప్రేక్షలఁ దల లెత్తుచున్నారు. కొందఱు భగవన్నామశతకకృతులఁ దన్మయమతు లగుచున్నారు. కొందఱు శృంగారప్రబంధబంధబంధురరతిబంధనముల నంధు లగుచున్నారు. కొందఱు వేమన నీతిపద్యముల వేనోళ్లఁ బొగడుచున్నారు. కొందఱు కోలాటకీర్తనములను లంకాయాగములను కుచ్చెలకతలను (కుశలవకథ) చదివి యానందమున మేను మఱచుచున్నారు. కొందఱే యభిరుచియు లేక చేతికి వచ్చిన ప్రతి పొత్తమును చదువుచున్నారు. ఇట్లే వ్రాయుచున్నారు. “లోకో భిన్నరుచిః” అను సామెత సర్వవిధముల సారస్వతసందర్భమున సార్థక మగుచున్నది. ఇట్టి యభిరుచి నా కేల యని యొకళ్లొకళ్లఁ బ్రశ్నించునంత ప్రతివారును నా యిష్టమనుట కవకాశము కనఁబడుచున్నది. ఎంత యవకాశ మున్నను ఇష్టమునకు హద్దుపద్దు లున్నవి.

అభిరుచి నైజమై అభ్యాసప్రాంత మగుచున్నది. మంచిది కా దని తోఁచినప్పు డయ్యది మఱలింపఁబడుచున్నది. మంచి దని తెలిసినప్పు డయ్యది యవలంబింపఁబడుచున్నది. సంపర్కమున మార్పులు గొనుచున్నది. అభిరుచులు వేర్వేఱు. ఎంత వేర్వేఱైనను ప్రతియభిరుచికిని అనుభవము రసము భావము ఆశయము ఉండును. ఎట్లన, భోజనసమయమందు సర్వసామాన్యము.షడ్రుచుల నే రుచి కలవారైనను పదార్థమును భుజించి దాని రసమున నూట లూరి అది జీర్ణ పఱచుకొని దానివల్ల శరీరమునకు పుష్టి ఆనందము ఆరోగ్యము కలుగవలెనను ఆశయము కలిగియుందురు గదా! భుజించుటకు పదార్థము లేకపోయినను, పదార్థము నవసరము లే కున్నను, పదార్థము జీర్ణము కాకపోయినను, జీర్ణమయ్యు నొడలి కుపకరింపకపోయినను, ఆ భోజనము నిష్ప్రయోజనము. అట్లే వస్త్రధారణాదులందును. జీవితమందు అభిరుచి గలవారికిని ననుభవము రసజ్ఞత భావము ఆశయము ఉండితీరును. అభిరుచి లేనివాని కనుభవము రసజ్ఞత భావము ఆశ

యమో యుండవా యని యడుగవచ్చును. వానికిని నుండును. కాని సామాన్యుని యనుభవరసభావాశయములందు మితి లేదు. అభిరుచి గలవాని యనుభవరసభావాశయములందు వరుసగా వస్తుమితి కార్యమితి విరామమితి సాఫల్యమితి కానవచ్చుచున్నవి. అభిరుచి గలవా రొకదక్షిణాదంచు కండువాను వల్లెవాటుగ పింజె వోసికొని మీఁద వైచుకొని కులుకుచున్నారు. అభిరుచి లేనివాఁ డే ముదుక గుడ్డనో అవతకతవకగ నలిపి నేల నీడ్చుకొనుచు అవసరమును గడపుకొనుచున్నాఁడు. సారస్వతమున మనము గాంచు వస్తుమితి కార్యమితి, విరామమితి సాఫల్యమితు లెల్ల అభిరుచుల కతంబుననే. ఈ యభిరుచుల కతంబుననే సారస్వతము పెం పొందుచున్నది. ఆయభిరుచియే సార్వస్వతాభిరుచి. విశాలవిభజన మొనర్చునెడ సారస్వతాభిరుచులు రెండు తెఱంగులు, చిన్మయములు మృగమయములు. చిన్మయాభిరుచిని మానుషైక దైవికసరళానుభవరసభావాశయములు వెల్లడిపఱుపఁబడుచున్నవి. మృగమయాభిరుచిని మానుషైకపశుపరుషానుభవరసభావాశయములు వెల్లడిపఱుపఁబడుచున్నవి. ఉదాహరణము:

మాయాప్రవరుని వర్ణనసందర్భమున వరూధినిని వర్ణించిన యీ పద్యమునందు చిన్మయాభిరుచి వెల్లడియగుచున్నది.

సీ. తొలుదొల్త వానిఁ గన్నులఁ గాంచినప్పుడ
పల్లవాధర గుండె జల్లుమనియె
నటు రెండు మూఁ డంజ లరుగునప్పుడ కాళ్లఁ
బంకజాక్షికిఁ దొట్రుపాటు గదిరె
డాయంగఁ జనునప్పుడ ముఖాంబుజంబునఁ
గంబుకంధరకు దైన్యంబు దోఁచెఁ
గదిసి నిల్చినయప్డ కనుదోయి ఱెప్పల
లలనకు మిగులఁ జంచలత బెరసెఁ
గటకటా యనునపుడ గద్గదిక వొడమెఁ
జెఱఁగు పట్టినయపుడ లేఁజెమట గ్రమ్మె
సొలసి మాటాడ నుంకింపఁ దలఁచి మోము
దెరకొనఁ జూచునపుడ కన్నీరు వొడమె.

ఆ సందర్భముననే మఱికొంత ముందునకుఁ బోవ నీ క్రింది పద్యమున మృగమయాభిరుచి కనఁబడుచున్నది.

సీ. సహసానఖంపచ స్తనదత్తపరిరంభ
మామూలపరిచుంబితాధరోష్ఠ
మతిశయప్రేమకల్పితదంతసంబాధ
మగణితగ్లానిశయ్యానిపాత
మతివేలఘణితయాచ్ఞార్థగల్లచపేట
మతిదీనవాక్సూచితాత్మవిరహ
మంకురత్పులకజాలావిద్ధసర్వాంగ
మానందకృతహారవానవాబ్జ
మాక్రమక్షీణనుతివర్ణ మానిమీలి
తాక్ష మాస్విన్నగండ మాయత్తచేష్ట
మాస్తిమితభూషణారవ మా వధూటి
ప్రథమసురతంబు గంధర్వపతిఁ గరంచె.

iii సారస్వతప్రమాణము

అభిరుచిమర్యాదను బెంపు గన్న యీ సారస్వతమునకుఁ బ్రమాణ మెయ్యది? మన జీవనప్రమాణమే సారస్వతప్రమాణము. జీవనప్రమాణ మేమి? మనచుట్టునుంగల అణువులు మొదలు బ్రహ్మాండము పర్యంతము గల వస్తువులయందు జంతువులయందు మానవులయందు అన్నిటియందును గల నిజసౌందర్య మెఱుంగుట, ప్రతి యాకారము నందలి సురూపమును తీసికొని దానికిని మనకును నన్యోన్యసుప్రతిష్ఠ కలిగించుకొనుట — తద్ద్వారా లోక మున్న దనుకొనుట — ఆపైని వానితో నన్యోన్యచేతనముఁ గల్పించుకొని సామరస్యము నొందుట, ప్రతియాకారముతోడను కార్యదక్షత్వ మూనుట — తద్ద్వారా లోక ముండుటయే గాక జీవనప్రపూర్ణమై యున్న దనుకొనుట — ఆపైని వానియందు బుద్ధిని లయ మొనర్చుచు నైక్యభావ మందుట, ప్రతి యాకారమందును మనము విరామస్మృతిఁ గనుట — తద్ద్వారా లోక ముండుటయే గాక, జీవనప్రపూర్ణమై యుండుటయే కాక, శాంతి దాయకముగ నున్న దనుకొనుట — ఆపైని వానియం దాశయము నెలకొల్పి సఫలీకృతుల మగుట, ప్రతియాకారమందును మనము విముక్తిమార్గముఁ గనుట—తద్ద్వారా లోక ముండుటయే గాక, జీవనప్రపూర్ణమై యుండుటయే కాక, శాంతిదాయకముగ నుండుటయే గాక అనంతప్రసిద్ధ మని యనుకొనుట—తొలుతనుండి తుదవఱకు నవ్యక్తానందస్థాయి నోలలాడుట — ఈ నడవడి యుత్తమజీవనప్రమాణము. అట్లు కాక చూచువస్తువునెడ నసహ్యపడుచు మాంద్యము వహించి క్షోభఁగొనుచు వినాశమును పురికొల్పుకొనుచు దుఃఖ మూను జీవన మొక జీవనమే? కావున ఉత్తమజీవనప్రమాణసూత్రము సుప్రతిష్ఠ, కార్యదక్షత్వము, విరామప్రశాంతి, అనంతసాఫల్యవిముక్తి, అవ్యక్తానందస్థాయితోఁ గూడియున్నది. అందు కొన్ని కొఱఁతపడిన జీవనము మధ్యమజీవనము. బొత్తిగా లేనిది అధమజీవనము.

ఈ యేనింటి నేసారస్వత మేయభిరుచి వహించి, ఏయనుభవరసభావాశయముల నెంతవఱకు నుప్పతిల్లుచున్నదో, ఆసారస్వత ముత్తమసారస్వతము. ఆసారస్వతాభిరుచి యుత్తమసారస్వతాభిరుచి. ఆ యనుభవరసభావాశయము లుత్తమానుభవరసభావాశయములు. ఉత్తమసారస్వత మెందును ఉత్తమవస్తుప్రదర్శనముఁ గూర్చి ఉత్తమానుభవజ్ఞులఁ జేయుచున్నది. ఉత్తమకార్యసంఘట్టన మమర్చి యుత్తమరసజ్ఞులఁ జేయుచున్నది. ఉత్తమవిరామప్రశాంతి సమకూర్చి ఉత్తమభావజ్ఞులఁ జేయుచున్నది. ఉత్తమసాఫల్యవిముక్తి నొసంగి ఉత్తమాశయులఁ జేయుచున్నది. కొట్టకొసకంట నవ్యక్తానందచిరంజీవులఁ జేయుచున్నది. ఎంతవఱకు నెయ్యవి పైని వివరించినవానికి తోడ్పడునో పాఠకులే యూహింపఁ జెల్లు. లోకమందు సుప్రతిష్ఠ వహించుటకు నిసర్గానుభవము కాలెను గాని విరుద్ధానుభవము పనికిరాదు. అనుకూలకార్యసంఘట్టనమునకు సభ్యరసములు మేలు గాని అసభ్యరసములు గానేరవు. విరామప్రశాంతికి స్మరణీయభావము లవసరములు గాని పాఠనీయములు గావు. సాఫల్యవిముక్తికి ఆశయములు అనంతములై యుండవలయును. అవ్యక్తానందస్థాయికి

అవ్యక్తతన్మయత్వ ముండవలయును. అందుచేతనే రవీంద్రనాథ్, వర్డ్సువర్తు, కాళిదాసు, షేక్సుపియర్ మున్నగువారు ప్రపంచప్రఖ్యాతిని బడసియున్నారు. రవీంద్రనాథ్ తన గీతాంజలియందలి ఆఱువది రెండవ పద్యమున నేమి చేసినాఁడు? రంగులు గల యాటవస్తువులను పాటను తీయనివస్తువులను ముద్దు ముచ్చటలఁ గూర్చు పిల్లవాని మోమును సుప్రతిష్ఠఁ జేసి, తాన కార్యదక్షత్వ మూని తెచ్చియిచ్చి పాటపాడి వినిపించి ముద్దాడి విరామప్రశాంతిని బాలు నూహించి ఆశయమున మేఘములను నీళ్లను పువ్వులను ఆడుల కలరవమును పువ్వుఁదేనెను ప్రొద్దుపొడుపును నెలకొల్పి అవ్యక్తానందస్థాయి నందఁ జేయుచున్నాఁడు. ఆ గీతిక ఎంతటి యమాయకమైన మనోహర సుగీతిక! ప్రేమపూరితపరబ్రహ్మము గాదే! ఇం దాటవస్తువులు మున్నగువానియందు అనుభవ మున్నది. తనయంద రస మున్నది. బాలునియంద భావ మున్నది. మేఘములు మొదలగువానియందు ఆశయ మున్నది. అవ్యక్తస్థాయీస్ఫురితానందతన్మయత్వము పిల్లవానికి ఆటవస్తువులు మొదలగునవి సూచించు వాక్యములు మఱలమఱల పల్లవిగ చేర్చుటయం దున్నది. ఈ చిన్నిగీతికవల్ల ప్రపంచమం దెల్లెడ మన మొక పిల్లవానిపోలిక నొప్పుచు నానందపడుచుంటిమి. వర్డ్స్వర్తు యొక్క 'చేనుకోఁతపడుచు' అను గీతికయందు చేను కోయుచున్న మన్నెపుఁ బడుచుకు సుప్రతిష్ఠ నిచ్చి కార్యదక్షత్వ మావిడ పాటయందుఁ జూపి, విరామప్రశాంతి నేమిపాటో యని యూహించి ఆశయమున ఆపాటను తన హృదయమును బూరించుకొనియె. అవ్యక్తస్థాయీస్ఫురితానందతన్మయత్వము "కోయుచున్నది పాడుచున్నది తనయంతనే" ఒంటరిగ కోయుచున్నది. మోపులు కట్టుచున్నది. ఆలాపము చేయుచున్నది. ఏమి పాడుచున్నది? ఆమె పాట కంత్యము లేదు. పనిచేయుచు పాడుచున్నది, కొడవలిపై వంగియున్నది. చిరకాల మామె పాట నాయంద యున్నది. అను శైలి నైపుణ్యమం దున్నది. కాళిదాసు శాకుంతలమందు గనుఁడు: అనుభవము దుష్యంతునియందు, రసము శకుంతలయందు, భావము కణ్వునియందు, ఆశయము అభిజ్ఞానమందు నిలిపి, దుష్యంతుని సుప్రతిష్ఠఁ జేసినాఁడు; శకుంతలయందు కార్యదక్షత్వ మగపఱచినాఁడు. కణ్వునియందు విరామప్రశాంతిని నెలకొల్పినాఁడు. అభిజ్ఞానమందు అనంతసాఫల్యముఁ జూపినాఁడు. అవ్యక్తస్థాయీస్ఫురితానందతన్మయత్వము నాయకడల వెల్లిగొలిపినాఁడు. దుష్యంతుఁడు కణ్వాశ్రమముం జేరి శకుంతలను వరించుటలో తన పౌరకులప్రతిష్ఠ యొక మునికన్నియపైఁ బోనేరదను నవ్యక్తస్థాయీస్ఫురణము, మఱి శకుంతలయొక్క మధురముగ్ధావ్యక్తగాంధర్వవివాహసంగమాంగీకారము, మఱి విజ్ఞానియయ్యు శకుంతల నత్తింటి కనుపుటలోఁ గణ్వుఁడు పొందిన గేస్తుని విచారము, తుదను కశ్యపాశ్రమమున సింగపుఁబిల్లతో నాడుకొను భరతబాలకునిపట్ల వియోగియైన దుష్యంతుఁ డగపఱచిన అవ్యక్తపుపితృవాత్సల్యము ఆనాటకకృతి నవ్యక్తానందము మొదటినుండి తుదవఱకు నిచ్చెడిని కదా! ఇఁక షేక్సుపియరు హేమ్లెట్టు కథ ననుసరించి చూడుఁడు. అనుభవమునందు హేమ్లెట్టు తండ్రియొక్క పరమాత్మకు సుప్రతిష్ఠఁ గూర్చినాఁడు. రసమునందు హేమ్లెట్టు తల్లిని పినతండ్రిని నిలిపి కార్యదక్షత్వ మగపఱచినాఁడు. భావము ఒఫీలియాయందు నిలిపి విరామ మిచ్చినాఁడు. ఆశయము హేమ్లెట్టునం దుంచి కార్యసాఫల్యముఁ జూపినాఁడు. అవ్యక్తానందస్థాయీస్ఫురితానందతన్మయత్వము పరమాత్మవికారగద్గదికవాక్యములందు, హేమ్లెట్టు తల్లి పినతండ్రుల గొంకుజంకులయందు, ఒఫీలియా పాడిన 'విల్లో' పాటయందు, అన్నిటికంటెను కర్తృత్వమునందు హేమ్లెట్టు వితర్కించిన "ఉండుటా, పోవుటా" యను వాక్యరత్నములందును వెల్లడియగుచు షేక్సుపియరు కీర్తిని నిరంతరముగ ప్రతిష్ఠించుచున్నది.

ఆహా! ఉత్తమసారస్వత ముత్తమేంద్రియానుభవప్రేరేపితము. ఉత్తమహృదయరసప్రదీపితము. ఉత్తమమనోభావప్రబోధితము, ఉత్తమాత్మాశయసమున్నతము. అట్లే ప్రేరేపణము ప్రదీపనము ప్రబోధనము ఔన్నత్యము నొసంగుచున్నది. ఏమన, సారస్వతము దాతను ప్రతిగ్రహీతను సమానముగ సంతోషపెట్టుచున్నది. ఎంతవఱకు కొకానొకని యనుభవము రసగ్రహణము భావవికాసము ఆత్మోద్ధరణము పెంపొందుచున్నవో, అంతవఱకు వాతని మహానుభావుఁడని సరసుఁడని సంబుద్ధుఁడని మహాత్ముఁడని కొనియాడుచున్నాము. అట్టిచో ఉత్తమోత్తముఁ డెవ్వఁడు? ఉత్తమసారస్వతము నొసంగు సుకవి యొండె; దానిని గ్రహించు పాఠకసత్తముఁ డొండె.

ఆ సుకవియెదుట శబ్దజాలములు దొరలిపడుచు ఉత్తమవస్తుప్రదర్శనము గావించుచుండును. అతనియెదుట అమితవృత్తములు నృత్యము సేయుచు ఉత్తమరసము లొలికించుచున్నవి. అతని ముందు మనోవికాసము అమల మగుచు ఉత్తమభావముల వెల్లిగొలుపుచున్నది. అతనిముందు ఆత్మకేళీవిభవము తాండవమాడుచు ఉత్తమాశయములఁ దేటపఱచుచున్నది. అతఁడు సర్వస్వాతంత్ర్యముల ననుభవించుచున్నాడు. ఆతనివలననే భూతవర్తమానభవిష్యత్కాలములు కాలమానమెఱుంగక వెలయుచున్నవి, ఆతనివలననే భూమ్యాకాశపాతాళములవకాశభేదము లేక చరించుచున్నవి. ఆతనివలననే నరకిన్నరఖేచరగరుడోరగులు జాతిమతవిభేదము లేక ఒక్కటగుచున్నారు, విరోధులై యుద్ధ మొనర్చుచున్నారు. ఆతఁడే ప్రతిపదార్థమునందలి సౌందర్యవిభూతిని వెల్లివిరియఁజేసి దాన తాత్కాలికరసమును బోషించి అందుపై సద్భావముల నాటి అంతర్భాగమున నాశయముల నిమిడ్చి లోకము నుద్ధరించుచున్నాఁడు; త నుద్ధరించుకొనుచున్నాఁడు. చదువువాని నుద్ధరించుచున్నాఁడు.

iv సారస్వతప్రదర్శనము

ఇది యెల్ల నెందుఁ బ్రదర్శింపఁబడుచున్నది? కవియందును పాఠకునియందును. ఈ కవి శాశ్వతమా? పాఠకుఁడు శాశ్వతమా? కారు. శాశ్వత మెయ్యది? ఆ యిరువురకు సమానరంగస్థలం బగు కావ్యము శాశ్వతము ఈ కావ్యమే చిరకాలము క్రిందట చనిపోయిన యొకానొక పురాతనకవిపుంగవునకు ఆధునికపాఠకునకు నన్యోన్యాకర్షణసానుభూతులఁ గల్పించుచున్నది. ఈ కావ్యమే భవిష్యదర్థముల నూ

చింపుచున్నది. ఈ కావ్యమే లేని దాని నున్నట్టు ఉన్నది లేనట్టు చెప్పుచున్నది. మనల నానందాబ్ధిని దేల్చుచున్నది. (ప్రపంచమును) మఱపించుచున్నది. ప్రపంచమును నిలిపించుచున్నది. అది యెల్ల నెట్లు? వస్తుప్రదర్శన మెట్లు నిర్మింపఁబడెనో ఆట్లెనిలిచెనా ? తాత్కాలిక రస మెట్లింతవట్టు పోషింపఁబడుచున్నది? భావము కలఁక గనదా? ఆళయ మడుగంట దన్నే? యనెడు సందియములు తోపఁకమానవు. అవ్యక్తానంద మేమి యని యనకపోయ. కాని కావ్యమున వస్తుప్రదర్శనము వర్ణనములవల్లను పదములవల్లను రసములు వృత్తాంతశీర్షికలవల్లను, భావములు విరామములవల్లను, ఆశయములు పద్యములయందలి మాధుగానలహరివలనను, అవ్యక్తానందము అవ్యక్తరహస్యమువలనను చిరంజీవులుగ నొనర్పఁబడి కవిశోఁబోక పాఠకునితో రాక స్వయం నిర్ణయసూత్రమున నగ్రస్థాన మధిష్ఠించుచున్నవి.

ఆ ప్రదర్శన సమున్నత సందర్శనమున చూపఱు వెలుఁగం దుచు వివిధదృక్పథముల వీక్షించుచున్నారు. అనుభవాదిదృక్పథమునఁ జూచి చూచి, ఉత్తమానుభవసభావాశయములఁ గనుచున్నారు. అభిరుచిదృక్పథమునఁ జూచి ఉత్తమాభిరుచిని గ్రహించుచున్నారు. ప్రమాణదృక్పథమునఁ జూచి ఉత్తమజీవనము గడపుచున్నారు. ప్రదర్శనదృక్పథమునఁ జూచి ఉత్తమభావను బడయుచున్నారు. ఎల్లెడలను అవ్యక్తరహస్యతన్మయు లగుచు నవ్యక్తానందచిరంజీవు లగుచున్నారు.

సామాన్యులే యిట్లగుచుండ సారస్వతాభిమాని మాట వేఱ చెప్పనేల? అతఁడు దాని పుట్టుకను తన పుట్టువుగను చూచుకొనుచున్నాఁడు. దాని గుణాగుణములఁ దన గుణాగుణములు పరిగణించుకొనుచున్నాఁడు. దాని జీవకళలఁ దనజీవకళలు వహించుచున్నాఁడు. దాని జీవనమున తన జీవనమును సాగించుచున్నాఁడు. వేయేల? అతనికి సారస్వతము జాతీయనిసర్గనిధినిక్షేపము గాదే? అతనికి సారస్వతము ఆకాశగంగాతరంగశీకరప్రశీతలము గాదే ? అతనికి సారస్వతము మలయపవనమోహనసుకుమారము గాదే ? దాని విలువ దానినిరంతరధురి దాని మనోహరభావము అమూల్యము అఖాతము అనంతము.

మాలలు

బ్రహ్మభట్ల పట్టాభిరామశర్మ గారు

కట్టను గుడ్డ లేక కలకాలము నుండుట కిల్లు లేక చే
    పట్టెడుదాత లేక పలుపాటులనందిన గూడు లేక యే
పట్టు తిరంబు లేక సడిబాటల నేగుట కాజ్ఞ లేక యి
ట్టట్టుజరించు మాలలకు నక్కట యెయ్యది దిక్కు
    [దైవమా.

ఉ. మాలలు మాలలా! భరత
    మాతృగళస్థ చిరత్నరత్న సం
లాలితమాల లాంధ్రమహి
    శాకచకల్పిత నవ్య మల్లికా
మాల లనార్య సంతతి వి
    మాన శిరోగ్ర లసత్పతాకినీ
మాలలు గాని, వట్టి కసు
    మాలపు మాలలు గారు కారిలన్. 2

చ. పొలములు దున్ను టాలగుమిఁ
    బోషణ జేయుట మంచి దుక్కిటె
ద్దుల సమకూర్చుటల్, తరిని
    తోరపువిత్తులు జల్లి పైరుపం
టల నెగి పెంపుసేయుట హు
    టాహుటి నూరిచి ధాన్యమెల్లగా
సులగ నొనర్చి జీవనము
    నూపెడి మాలల నోలి నూరికిన్
వెలుపల నుండఁజేయుట వి
    వేకమె? హైందవలోకధర్మమే? 3

సీ. కడుపులోఁ బసిబిడ్డ గదల కున్నను మంచి
    చప్పిడి మాలఁడే సంతరించు
చూపునోషము పాల పాప లందిన తోలు
    జందెంబు మాలఁడే సంగ్రహించు
బాలగ్రహము పసి పాపలఁ బీడింప
    దిగదుష్ప మాలఁడే తెలిపి మాన్పు
ప్రాణమూడిన ప్రతి మానవునకును సం
    స్కారము మాలఁడే సంఘటించు.

గీ. పుట్టుటాదిగ ప్రాణికి గిట్టువఱకు
మాలఁడే తోడునీడౌచు హాలుజూప
నూరిచివఱకు గెంటుట నుచితమొకో
పుణ్యతములార హైందవ పురుషులార ! 4

పంచముల ప్రాచీనత

మల్యాల సాంబశివరావు గారు, బి. ఏ.

ప్రపంచమునందలి యన్ని జాతులును కాలవశమున మార్పుఁ జెందుచుండుట సహజము. కాలప్రభావమున కతీత మగు పదార్థ మేదియు నీ సృష్టియందుఁ గానరాదు. అందుచే నొకకాలమున సర్వవిషయములందును అత్యున్నతస్థితి నంది నాగరకాగ్రగణ్యతను గాంచిన జాతులును సంఘములును ఈకాలమున నామమాత్రావశిష్టములై యుండుట తటస్థించుచున్నది. పూర్వము మిగుల దుర్దశయందుండి వన్యమృగములవలె సంచరించుచుండిన జాతు లిప్పుడు తలలెత్తి నాగరకసంపన్నములై విలసిల్లుచున్నవి. ఇట్టి విపరీత మగు మార్పు కలుగుటకు కాలమే కారణ మనుటకంటె వేఱుమార్గము గాన్పింపదు. ఏజాతికైనను మంచిదశ వచ్చుసరికి దానియందలి యంతశ్శక్తు లన్నియు సంపూర్ణవికాసము నొంది నిరోధముల నలక్ష్యము చేసి విజృంభింపఁగలవు. కాని ఇట్టి శక్తి సంపూర్ణముగ నుద్భవించి నప్పుడే యట్టి సుసమయ మాసన్న మగు నని కొంద ఱాక్షేపింప వచ్చును. ఈ వాదము సారహీనము. మానవునియందుఁ గాని సంఘము నందుఁ గాని యిట్టి శక్తు లొక్కపర్యాయము ఆకసమునుండి పడినట్లు జనింపఁజాలవు. సర్వశక్తులును వానియందే యెల్లపుడును నిబిడీకృతములై యున్నవి. జాతి యుత్కృష్టదశ నందఁబోవునప్పటి కవి యన్నియు పూర్తిగ వికసించును. కాని ఆసమయమునకు లేని శక్తు లేవియు బయలుదేరవు. ఇది ప్రకృతివిరుద్ధము. ఇంతియ గాక కేవలము సర్వతోముఖ మగు నభివృద్ధియే జాత్యున్నతికి మూలకారణ మనియు, అదృష్ట మనునది లే దనియు వాదించునెడల సర్వవిషయములయందును రాజకీయ, ఆర్థిక, సాంగ్రామిక, వైజ్ఞానిక, ఆధ్యాత్మికాదివిషయములయందు ప్రపంచమునఁ బేరెన్నికఁ గన్న జర్మనీదేశ మేల యధోగతికిఁ బోవలయు ననుసందియ మెల్లరకు స్ఫురింపకమానదు. కాలము లేక దైవము—ఇంతకంటె వేఱుకారణము చెప్పుటకు వలనుపడదు మానవచారిత్ర మంతయు నిందులకు నిదర్శనము. మన భారతదేశము — ప్రాచీనకాలమున సమస్తసంపదలతోఁ దులతూఁగుచు ప్రపంచమున కంతకును నాయకమణియైన మన మాతృభూమి—ఈసూత్రమందలి సత్యమును మఱింత ప్రస్ఫుటము గావించుచున్నది. ఈ దేశమున నివసించు జాతులచరిత్రము నించుక విమర్శకదృష్టితో తిలకించినయెడల నీయభిప్రాయము బలపడుచున్నది. మనదేశమున ననేకజాతులు నివసించి తుదకు భారతదేశమునే మాతృదేశముగ భావించి భారతీయు లగుచున్నారు. ఆర్యులు మహమ్మదీయులు పారసీకులు తుదకు ఐరోపీయనులు వీరందఱును భారతీయులైరి. చారిత్రకదృక్పథముతో నీక్షించినయెడల వీరిలో నొకరినొకరు విదేశీయు లని పిలుచుట కట్టిసందర్భమును లేదు. వీరు వరుసవెంబడిని దేశము నాక్రమించి కొంతకాలము పాలకులుగ నుండి కాలవశమున పాలితు లగుచువచ్చిరి. కాని వీరందఱకును పూర్వ మీదేశమున నివసించుచు నిజమగు "స్వదేశజు" లను నామమున కర్హులగువారి సంగతి యేమి? పెక్కువేల శతాబ్దులకుఁ బూర్వము వారును నాగరకత గలిగియుండి, దురదృష్టవశమున నేఁడు ఎల్లరచే నేహ్యులని పరిగణింపబడుచు పంచము లను హీనజాతికిఁ జెందియున్నారు.

ఆధారములు

వీరి ప్రాచీనచరిత్రముఁ గూర్చి తెలుపు ఆధారము లేవియు నంతగా లేవు. అందునను చరిత్రమువలన సత్యములని నిరూపింపఁబడిన ఆధారములు బొత్తుగా లేవు. ఇందులకు రెండు కారణములు గలవు. (1) ప్రస్తుతము పంచము లని పిలువఁబడు ఆదిద్రావిడులు ఉన్నతస్థితి నందియుండిన కాలమున తమ జీవితాదివిషయములను గ్రంథరూపమున తెలియబఱచు పద్ధతి లేకపోవచ్చును. ఇది వారి ప్రాచీనత కొక ప్రబలనిదర్శనము. (2) తరువాత వారిని జయించిన ఆర్యులు ఆజాతి చరిత్రమును లిఖింపవలసియుండెను. కాని ప్రస్తుతాభిప్రాయానుగుణ్యముగ దేశచరిత్రల వ్రాయుపద్ధతి వారికాలమునఁగూడ లేదు. పురాణయుగమువఱకును ఆ విషయములు గ్రంథస్థములు కాలే దని చెప్పవచ్చును. పురాణములలోని విషయములఁబట్టి ద్రావిడులు మిగుల ననాగరకు లని అజ్ఞాను లని పశుతుల్యు లని నీచు లని తేలుచున్నది. ఈరీతిగ ఆర్యులు వారికి ప్రతికక్షులై వారి చారిత్రమును మిగుల పాక్షికబుద్ధితో వ్రాయుటచే దక్షిణదేశపు ఆదిమనివాసుల ప్రతిభయు ఔన్నత్యమును వెల్లడికాక యున్నవి. తనశత్రువుయొక్క సుగుణములను ఆధిక్యమును కీర్తించుట మానవస్వభావము కాదు. ఇది వ్యక్తులందువలెనే జాతులందుఁగూడఁ గానఁబడుచున్నది. ప్రపంచచరిత్రమును చూచినయెడల క్రొత్తజాతులు ప్రాఁతజాతులను జయించుటకీ మార్గమునే అనాదినుండియు నవలంబించుచుండె నని వ్యక్తము కాఁగలదు. ఏజాతినైనను జయించి సంపూర్ణముగ స్వాధీనపఱచుటకు రెండుమార్గములు కలవు (1) సంగ్రామమున జయించి లోఁబఱచుకొనవలయును. ఇంకను, పశుబలప్రయోగమువలన మారణోపాయముల ననుసరించి జాతిక్షయముఁ గావింపవలెను. కాని యిందు మూలమున సంపూర్ణవిజయమ్ము చేకూఱఁజాలదు. (2) నాగరకవ్యాప్తివలన నేజాతి నైనను లోఁబఱచుకొనవచ్చును. స్వీయనాగరకమును గోల్పోయిన జాతి యుండియు లేనట్లే! ఏలయన, జాతీయాత్మప్రతిబింబ మగు నాగరకముతోపాటు ఆత్మ కూడ నశించును. దానితో

వ్యక్తిత్వము పోయి జాతి నశించును. లేదా ఉత్కృష్టనాగరకము గల జాతులతో సమ్మిళితమై పేరులేకుండ నశించును. ఈవిధమగు ఉద్యమమునకు స్వీయనాగరకకీర్తనమును పరనాగరకనిరసనమును అత్యవసరములు. ఆర్యు లవలంబించిన పద్ధతు లివియే! ఆదిమనివాసుల నాగరకమును వారు తృణీకరించిరి. తమ నాగరకమును విజృంభింపఁజేసిరి. ఈ ప్రయత్నములమూలమున నార్యలిఖితగ్రంథములయందు ఆదిమనివాసులయెడలఁ గల అసహ్యత యంతయు వెడల గ్రక్కబడినది. అందుచే నాగ్రంథములు సత్యనిరూపణమునకు మన కంతఁ సహాకారములు కాఁజాలవు. ఇంతియగాక యీవిషయమున పరిశోధకులగు పండితులు ఎట్టికృషిని సలిపియుండలేదు. ఇఁక మనకు మిగిలిన యాధారములు సాంప్రదాయములును ఐతిహాసికకథలును కలవు. సాంప్రదాయములు చాలవఱకు జాతియొక్క ప్రాచీనచారిత్రమును తెలుపఁగలవు. మానవజాతి స్వీయౌన్నత్యము నీవిధముగనే మఱపుఁజెందక పతితస్థితియందును జ్ఞప్తి నుంచుకొనుచున్నది. మఱియు కథలు వంశపరంపరగ చిరకాలచరిత్రములును మఱపుఁజెందకుండుటకు మంచిసాధనములు. కాని వీనియందు కాలక్రమమునఁ గ్రొత్తవిషయము లనేకములు చేర్పఁబడి సత్యము మఱుఁగుపడు నను భయముమాత్రము కలుగుచున్నది. కాని సాధనాంతరము లేనప్పుడు వీనినే ఆధారముగ గైకొనుట అవశ్యకము. విన్సెంటు స్మిత్తుగారీ విషయమునుగూర్చి యిట్లు వ్రాయుచున్నారు:—"ఏ జాతియొక్క ప్రాచీనతర చారిత్రము నైనను వ్రాయఁబూనిన చరిత్రకారుఁడు సారస్వతమునను, సాంప్రదాయములమీఁదను ఆధారపడక తప్పదు. కాని యిట్టిసాధనసామగ్రినిబట్టి చేయఁబడిన యాతని పరిశోధన ఫలితములు ఆసమకాలికుల వ్రాఁతలంతటి విలువ గలిగి యుండఁజాలవు. మఱియు ప్రాచీన భారతదేశచరిత్రమున చాలభాగము ఇంకను రూఢికాని ఊహాజనిత భావములపైనే యాధారపడి యున్నది. ఈయూహలను విమర్శక దృష్టిచే సంస్కరింపవలెను; చరిత్రాంశములను రూఢిపఱుపవలెను. పరిశోధనలను సమర్థింపవలెను. కావున నే నిటఁ దెలుపఁబోవు విషయములను పండితులు సాదరభావముతో తిలకించి, సత్యాన్వేషణమునకు యత్నించినయెడల కృతకృత్యుఁడ నయ్యెదను.

దక్షిణదేశము : ఆదిమనివాసులు

దక్షిణదేశపు ఆదిమనివాసులను గూర్చి వ్రాయునప్పుడు ప్రస్తుత మున్న వారిసంతతివారి శరీరలక్షణములను, ఆచారములను, భావములను తెలిసికొనుట అవసరము. కాని యీ యత్నము కూడ సంపూర్ణముగ నెఱవేఱుట కాటంకములు కలుగుచున్నవి. వీరిజీవితాచారాదివిషయములందు ఆధునికనాగరకతవలన ననేకములగు మార్పులు కలుగుచున్నవి. అతిప్రాచీను లగు ఇట్టిజాతివారియందు కాల మెన్ని మార్పులఁ గావించెనో ఎవరి కెఱుక? అయినను వీరియందలి ప్రధాన లక్షణములు మాత్రము మాఱకుండుటవలన మనపని కొంత సుకరమైనది. క్రీ. పె. 900-వ సంవత్సరమునకు పూర్వపురాజకీయచారిత్రము దెలుపు విషయము లేవియు లేవని విన్సెంటు స్మిత్తుగారు నుడువుచున్నారు. ఇందులకు కారణమును వా రీవిధముగ సూచించియుండిరి "దక్షిణదేశమందలి ప్రాచీనరాజ్యములు జనాకీర్ణములుగను, ఐశ్వర్యసుశోభితములుగను ఉండినవి. వానియందు నివసించు ద్రావిడజాతులు తమ ఆర్యప్రతికక్షులకు నాగరకవిషయమున నెంతమాత్రమును తీసిపోవు. కాని వారు నాగరకప్రపంచమునుండి మఱుఁగుపడి యుండుటచే ఇతరజాతులు వారిఘనతను గుర్తెరుంగుటకవకాశము లేకపోయినది. ఆ కాలమున వీరియందు చరిత్రకారులు లేకపోవుటచే క్రీ. పె. 900వ సంవత్సరమునకు పూర్వమున్న వీరి చరిత్రాంశములు నశించినవి. ఎప్పుడో ఉత్తరదిశనుండి యేరాజో వచ్చినప్పుడు గాని ఈ దక్షిణదేశము ప్రపంచపుదృష్టికి గోచరింపలే దనియే చెప్పవచ్చును." ఇది యొక కారణము. క్రీ. పె. 900-వ సంవత్సరమునాఁటికి ద్రావిడజాతి మిగుల మార్పుఁజెందినది. వారిలో నార్యసంసర్గ మెక్కుడైనది. వీరే ఈ దక్షిణఖండపు ఆదిమనివాసు లనుటకు ఆధారములను ముందు చూపెదను. మన మింకను అనేక శతాబ్దులకు పూర్వపుచరిత్రము నరయవలయును. ప్రజలయందు ఆర్యులకుఁ బూర్వమును లక్షణములను భావను సాంఘికప్రతిష్ఠాపనములను ఇప్పటికిని గాంచుచున్నాము. వీనిని గూర్చి ముందు చర్చింతము. ప్రస్తుతము వారి ఆదిమనివాసముఁ గూర్చి యించుక యోచింపవలయును.

భూగోళస్థితి

ఆర్యద్రావిడసమ్మిళిత మగు పాలనవిధానము ననుసరించు హిందూరాజ్యములకుఁ బూర్వ మీదేశచారిత్రమును మూఁడుభాగములుగ విభజింపనగును. (1) ప్రథమాంతరమున ద్రావిడులకుఁ బూర్వమున్న జాతులస్థితి. (2) ఆర్యులు తమమతాచారములను వీరియందుఁ జొనుపుకాలము. (3) మొదటిరాజ్యములకాలము. చాలకాలము క్రిందట దక్షిణదేశము ఆసియాఖండమునందుఁ జేరలే దని ఖగోళశాస్త్రజ్ఞు లంగీకరించిరి. సంస్కృతపురాణములు సింహళపుబౌద్ధులు పశ్చిమతీరమందు ప్రచారమున నున్న కథలు, వీనిని పరికించిన నీ స్థితి యిటీవలనే మాఱినట్లు తోఁచును. ఈదేశద్వారముననే మధ్యధరాసముద్రప్రాంతములయందును, ఉత్తరదేశములయందును నివసించు జనులు ఇప్పుడు కాఁపురమున్న దేశములకు పోయియుండి రని పాశ్చాత్యుల యభిప్రాయము. ఈ విషయమై హెకేలుగారిట్లు వ్రాసియుండిరి:—"హిందూమహాసముద్రము పూర్వ మొక మహాఖండము. ఇది సుంద్రాదీవులనుండి ఆశియాఖండపు దక్షిణభాగము ననుసరించి ఆఫ్రికాఖండపు తూర్పుదిశవఱకును వ్యాపించియుండెను. దీనికి 'లిమూరియా' యని పేరు. కోఁతులఁ బోలిన జంతువు లిచ్చట నివసించుచుండుటచే దీని కీ పేరు వచ్చినది. ప్రస్తుత మున్న మలెయాదీవులు ఆకాలమున రెండుభాగములుగ విభజింపఁబడి యుండెడివి. అందు పశ్చిమభాగమున బోర్నియో, జావా, సుమిత్రాదీవులు ఆసియాఖండముతోడను లిమూరియాతోడను కలసియుండెడివి. తూర్పుభాగమున సెలిబిసు, మొలక్కాసు, న్యూగినియా, సోలమనుదీవులు ఆస్ట్రేలియాతోఁ జేరియుండెడివి" ఇందుచే ప్రస్తుత మాపేరులం బరఁగు

జాతులయందును దేశములందును సమానాంశము లనేకములు గన్పట్టుచున్నవి. భూగోళ మీస్థితియం దున్నప్పుడే ద్రావిడులు ప్రస్తుతము దక్షిణదేశ మను ప్రదేశమునకు వచ్చియున్నటులు తెలియుచున్నది. వీరికిఁ బూర్వము మానవు లెవరును ఇచ్చట నివసించియుండుట దుర్లభము. డాక్టరు మెక్లీనుగారు కూడ ఈ యభిప్రాయమునే వ్యక్తీకరించియుండిరి. ఏల యన, ఆకాలమున నిచ్చట కోఁతులవంటిజంతువు లుండెడి వని హెకెలుగారు తెలిపియుండిరి. వానిని బట్టియే యీ ప్రదేశమున కింతకును లిమూలియా యను నామ మన్వర్థమైనది. కావున డార్విను సిద్ధాంతప్రకారము కోఁతులలోనుండి మానవు డుద్భవించుకాలమునకు తరువాతనే ద్రావిడులు ఈదేశమునకుఁ వచ్చియుండి రని యూహింపవలసియున్నది. అప్పటినుండియు వీరిని ద్రావిడులనియే యెల్లవారును పిలుచుచుండిరి. పాశ్చాత్యచారిత్రకులును పరిశోధకులును ఈనామమునే వాడియుండిరి. ఈ విషయములను విశ్వసించునెడల ద్రావిడులు ఆఫ్రికాఖండమునుండి వచ్చి రని డబ్ల్యు. క్రూకుగారు చెప్పిన వాక్యములు సత్యములుగ తోఁపకపోవు. ఆకాలమున నీ మహాఖండమం దంతటను జనులు విచ్చలవిడిగ వచ్చుచుపోవుచుండిరి. ఆస్ట్రేలియా దేశవాసులకును దక్షిణఇండియా ద్రావిడులకును గల సంబంధమును ప్రొఫెసరు ఆర్. సీవానుగా రిట్లు తెలుపుచున్నారు:—"ఆస్ట్రేలియనులకు పోలికగల జాతి ఆఖండపు సమీపమున నెచ్చటను లేదు. కాని న్యూగినీలోని పాపుయనులును సుండాదీవులలోని మలయాలును, న్యూజీలాండులోని మాక్రీసు వారికి సన్నిహితసంబంధులుగ తోఁచుచున్నది. మఱియు, భారతదేశపు ఆద్యనివాసు లగు ద్రావిడులకును ఆస్ట్రేలియనులకును చాల సంబంధము కల దనియు వా రిరువురకును అనేకవిషయములలో సామ్యము కల దనియు నిశ్చయముగ చెప్పనగును." వీ రిరువురి పుఱ్ఱెలును, ఆకారములును ఉంగరములవంటిజుట్లును బిరుసుగడ్డములును ఈ సిద్ధాంతమును బలపఱచుచున్నవి. మఱియు నోరిసు, బ్లీకు, కాల్డువెల్ మున్నగువారు చేసిన పరిశోధనల బట్టి ఆస్ట్రేలియను ద్రావిడభాషలకు చాల పోలికయు సంబంధమును కల వని తేటపడఁగలదు. వీ రిరువురును నివసించుప్రదేశములును అతిదూరమున నున్నను, ఇంతటి సంబంధము గలిగియుండుటచే వీ రిరువురు నేకజాతివా రని యూహింపవలసియున్నది. ప్రస్తుతము నామమాత్రమైన టాస్మేనియనులు దక్షిణభారతదేశమునుండి వచ్చిన జాతివలననే స్థానభ్రష్టులైరి. "ఆస్ట్రేలియను లింకను అనాగరకస్థితిలోనే యున్నను, భారతదేశపు ద్రావిడులు అనేకశతాబ్దుల క్రిందటనే నాగరకసంపన్నులై మహాసారస్వతముఁ గలిగియుండిరి. ఈ రెండుజాతులకును సాంఘికాది విషయములలో చాల నైక్యము కలదు. ఆస్ట్రేలియను లుపయోగించు భూమిరంగులు (దక్షిణ) భారతదేశమునుండి వచ్చినవే?' యని డాక్టరు కీనుగారు వ్రాసియున్నారు. దక్షిణఇండియా వ్యాకరణము ద్రావిడముగనే యున్నది. కొండజాతులును అడవిజాతులును పరయాలును ఈ వ్యాకరణ శబ్దములను రూపభేదములను ఉపయోగించుచున్నారు. ఇఁక నాఫ్రికాఖండపతనమున మనగాస్కరు సమీపములోను ఏడెను వద్దను ద్రావిడజాతులవంటి నల్లజాతు లుండెడి వని టోపినార్డుగారు తెలుపుచున్నారు. వీరికిని ద్రవిడజాతివారికిని చాలవిషయములలో సామ్యము కలదు. వీరు నీగ్రోసంతతికిఁ జెందినవా రని కూడ బ్రోకాగారు వ్రాయుచున్నారు. ఆకాలమున నీప్రదేశము లన్నియు నేకమై యుండుటచే వీరందఱకును పరస్పరము సంబంధ ముండియుండవలయును. పైని బేర్కొనఁబడిన విషయములనుబట్టి ద్రావిడజాతివారు పెక్కువేల యేండ్లకుఁ బూర్వమే దక్షిణదేశమునకు వచ్చియుండిరనియు వారికిఁ బూర్వ మిచట జనసంచారము లేకుండెననియు వారే ఆద్యనివాసు లనియు ప్రస్తుతపు ద్రావిడులు వారి సంతతివారే యనియు స్పష్టము కాఁగలదు.

చరిత్రాంశములు

ద్రావిడసంతతికి 'టామిలికు' అని మొదటిపేరు. దీనినిబట్టి వారిభాష మనకు తెలియుచున్నది. ఈపేరును భాషకు ప్రత్యేకించిన బాగుండు నని బిషపు కాల్డువెల్ గారు వీరిని ద్రావిడు లని పిలువఁజొచ్చిరి. ద్రావిడు లనఁగా దక్షిణదేశమున నివసించువా రని యర్థము. క్రైస్తవశకారంభమునాఁటికే వీ రత్యున్నతస్థితి నందియుండి రని చరిత్రాంశములవలన స్పష్ట మగుచున్నది. గ్రీకుచరిత్రకారుఁడగు టాలమీ క్రీ. వె. 140 వ సంవత్సరమున తన గ్రంథమును వ్రాయుచు దక్షిణ హిందూదేశమును 'డమిరికీ' యని పేర్కొనెను. దీనికిని 'తమిళకము'నకును భేదము లేదు. ఈప్రదేశమం దంతటను తమిళభాషయే వాడుకయం దుండెను. మలయాళభాష యప్పటికింకను ఉద్భవింప లేదు. ప్రజలలో భిల్లులు పల్లెలు మున్నగువారు కలరని ఆతఁడు వ్రాయుచున్నాఁడు. ఆకాలపు తమిళసారస్వతమును బట్టి ద్రవిడులు అత్యున్నత నాగరకమును పెంపొందించిరని తేలుచున్నది. వారియం దాకాలమున బానిసతనము పేరునకైనను లేకపోవుటచే నాజాతి యెంతటి ఉత్కృష్టదశ నందియుండెనో స్వాతంత్ర్య మెంతవఱకు ప్రబలియుండెనో తేటఁపడఁగలదు. వారియందు జాతిభేదములు లేవు. ఉత్తరదేశమునుండి వచ్చి మధురయొద్ద నివాసమేర్పరచుకొనినవారు తమ హిందూమతమును జాతివిభేదములను వారియందు వ్యాపింపఁజేయవలె నని ప్రయత్నించినప్పుడు వారు ప్రబల నిరోధమును జూపి వారి ప్రయత్నములను విఘ్నము గావించిరి. మెగాస్థనీసు వీరిని గూర్చి వ్రాయుచు వీరియందు వేదాంతులు వ్యవసాయదారులు పసులకాపరులు వర్తకులు సైనికులు పరీక్షకులు సలహా నిచ్చువారు అని విభజించి తెలిపిరి. దీనినిబట్టి హిందూమతానుగుణ్యమగు జాతిభేదము లెంతమాత్రమును లే వనియు, ఇవి ఆ ప్రజలవలంబించు వృత్తులే యనియు తేటపడఁగలదు. ఆర్యసంతతివారు పెక్కువేలయేండ్లు వీరిని లోఁబఱచుకొని తమమతమును వ్యాపింపఁజేయవలె నని ప్రయత్నించినను అవి క్రీ. వె. 7 వ శతాబ్దమువఱకును జయావహములు కా లే దని విన్సెంటు స్మిత్తు గారు వ్రాయుచున్నారు. వారి వాక్యముల నిటఁ బొందుపఱచుచున్నాను. 'క్రీస్తుశకము 7 వ శతాబ్దములో అది (బౌద్ధమతము) క్షీణించుచుండెను.

జైనమతమును హిందూమతమును అన్యోన్యాధిక్యమునకై పరస్పరము ద్వేషభావములతో కృషి సలిపినవి. ప్రథమమున దక్షిణహిందూస్థానమున బౌద్ధమతము జాతిభేదములను విసర్జించినది. కాని బ్రాహ్మణుల కృత్రిమమతాధిక్యము తుదకు హెచ్చినది. ఇప్పు డితరప్రదేశములందుకంటె దక్షిణహిందూదేశముననే జాతిభేదము హెచ్చుగ నున్నవి.

పంచము లన నెవ్వరు?

పంచము లనఁగా నెవరు? వారిలోనిజాతు లేవి? ఈవిషయమై సంపూర్ణముగ తృప్తికర మగు సమాధానము నిచ్చుట కష్టము. కాని వారియందలి మూఁడు ప్రధానజాతులను మాత్రము మనము తీసికొని పరిశీలింతము. ఆంధ్రదేశమున నున్న మాదిగలు మాలవారును అరవదేశమున నున్న పరయాలును పంచములయందు ముఖ్యజాతులవారు. వీరు పంచము లను పేరులో నెల్లెడల వ్యవహరింపఁబడుచున్నారు. వీరు ద్రావిడు లని నిర్ధారణచేయుటకు మంచి ఆధారములు గన్పట్టుచున్నవి. కాని దొరకినంతలో ఈ నిదర్శనములు ప్రయోజనకారకము లన వచ్చును. వీరు ద్రావిడసంతతివారే యని పరిశోధకశాస్త్రజ్ఞుల యభిప్రాయము. నల్లని శరీరచ్ఛాయ ఉంగరములవంటి వెండ్రుకలు నల్లని కండ్లు పొడవైనతల మిగులవెడల్పు గల ముక్కు అను నీ లక్షణములు మాల, మాదిగ పరయలయందు ప్రస్ఫుటముగ నిప్పటికిని గానవచ్చుచున్నవి. రిస్లీ దొరగారు వ్రాసినదానిఁబట్టి ఆంధ్రపంచములును అరవపరయాలును ఏకజాతికి సంబంధించినవారే యని స్పష్టమగుచున్నది. ఈ సంబంధమును మఱింత బలవత్తరము చేయు నిదర్శనములు కొన్ని కానవచ్చుచున్నవి. ప్రాచీనము నుండియును శక్తిపూజ వీరియందును నిప్పటికిని చెక్కుచెదరక నడచుచున్నది. ఇతరులు శక్తిపూజను చేయుచున్నను, పంచములవలె చేయువారు లేరు. గ్రామదేవతలకు పంచములే పూజారులు. ఎల్లమ్మ యను దేవతను పరయాలును, మాలమాదిగలును పూజింతురు. పరపాతమ్మ మొదలగు దేవతలు పశురోగముల నివారించు నను భావము ఈ యిరువురకును కలదు. కలరా, మశూచిరోగముల కిరువురియందును ప్రత్యేక దేవతలు కలరు. భూతములను పాఱద్రోలుటకు అరవదేశమందున్న పరయాలు తమ పిల్లలకు రాగితో చేయఁబడిన యొకరక్షరేకును గట్టెదరు. దానియందు తెలుఁగు అంకెలును తెలుఁగు అక్షరములును గానఁబడుచున్నవి. దీనిని బట్టి దక్షిణదేశపు ద్రావిడులే ఆంధ్రదేశమున పంచములైనట్లును, ఎన్ని శతాబ్దములు గడచినను వీ రిరువురకును గల సంబంధము నశింపకుండ నిలిచియుండినట్లును యూహింపవలసి యున్నది. భావలు భిన్నములైనను వీరి హృదయములుమాత్ర మొక్కటే యనియు, వీరిజాతీయాత్మ నామావశిష్టము కాలేదనియు నంగీకరింపక తప్పదు.

నిమ్నస్థితి

చరిత్రయుగమువఱకును జాతిభేదములులేని ద్రవిడజాతియం దిప్పుడు తీవ్రముగ జాతిభేదము లుద్భవించుటకు కతం బేమి? ఏకజాతివా రయ్యును ద్రావిడసంతతియందు కొందఱు బ్రాహ్మణులుగను మఱికొందఱు పంచములుగను ఏల యుండవలయును? ఈ సాంఘికజాతివిభేదములకు ఆర్యులు కారణభూతు లని చరిత్రకారు లెల్లరు నేకగ్రీవముగ నంగీకరించిరి. ఆర్యులు నిరంతర ప్రయత్నములచే ద్రావిడులను తమ నాగరకతకు లోఁబఱచుకొనిరి. తమ ఆధిక్యమును వర్ణభేదములును శాశ్వతముగ నిలిచియుండుటకు ద్రావిడులలో కొందఱ నగ్రవర్ణములలో చేర్చికొనిరి. ద్రావిడులలో నతివాద పక్షపాతులతో రాజీ చేసికొనుటకు వారియందలి రాక్షసపూజ, అమ్మవారియర్చన మొదలగు మతవిషయములను, కట్టుబాట్లను తాము స్వీకరించి, కొన్నివిషయములలో వారి కాధిక్యము నొసంగి వారిని సంతృప్తిపఱచిరి. ఈరీతిగ నార్యులు ద్రావిడులను జయించినను, తాము కొంతవఱకు ద్రావిడులకును, వారినాగరకతకును లోఁబడిరి. దానివలన ద్రావిడనాగరకతయందలి కొన్నిగుణము తేటపడఁగలదు. బ్రాహ్మణేతరులు లక్షలకొలఁది పైకమిచ్చి బ్రాహ్మణవర్ణమున చేర్చుకొనఁబడినట్లు ప్రబలనిదర్శనము లనేకములు కలవు. ప్రజలయందు వ్యాప్తి గాంచిన కథలను బట్టి రాజులు తమ పాపపరిహారార్థము లక్షబ్రాహ్మణుల కన్నదానము చేయు మందు టాచారము. కాని వర్ణవివక్షత లేని ఆకాలమున దక్షిణదేశమందు లక్షబ్రాహ్మణులు లొక్కపర్యాయ మెచ్చట లభింతురు? కావున రాజుల యనుమతిపై బ్రాహ్మణేతరులు బ్రాహ్మణులుగ మాఱుచుండిరి. ఇప్పటికిని ఉత్తమబ్రాహ్మణులు కొన్ని బ్రాహ్మణశాఖలను హీనదృష్టిఁ జూచుట గలదు. మారవులును మళయాళదేశపునంబూద్రీలును ఇందులకు నిదర్శనములు. వీరు నేఁటికిని నాయరుకన్యకల నుంచుకొనుట సాంఘికాచారములఁ బట్టి అత్యవసరము. కాఁబట్టి యీవిధమగు మార్పులను ఆర్యులు తప్పనిసరియగుటచేఁ గావించిరి. గాని ద్రావిడులయందలి ప్రేమాతిరేకముచేఁ గాదని స్పష్టము కాఁగలదు. ఈ విషయముఁగూర్చి 1891 సంవత్సరమున హెచ్. ఏ. స్టూఅర్టుగారును సర్ ఆల్ ఫ్రెడు లయాలుగారును వ్రాసియున్నారు.

ఆర్య లోకపర్యాయము ద్రావిడులయందు వర్ణవిభేదముల నెలకొల్పి రని తలంచుటకు వీలు లేదు. అది దుర్లభము ఈ వ్యవస్థలు క్రమక్రమముగ వృద్ధి నొందింపబడినవి. ఆర్యుల నైపుణ్య మంతయు నీ సాంఘికవిజయమును సాధించుటయందే వినియోగింపఁబడినది. ప్రథమమున నీ విభేదములను గాఢముగ నుంచినయెడల ప్రజలయందు విశ్వాసము పోయి వీరిప్రయత్నములు విఫలత నొందును. అందుచే వారు వర్ణసంకరమున కాకాలమున నంగీకరించిరి. కావుననే బ్రాహ్మణుఁడగు వసిష్ఠుఁడు చండాలస్త్రీ యగు అరుంధతిని పరిణయ మయ్యెను. జమదగ్ని కూడ మాతంగిని భార్యగ స్వీకరించె నని యొక పురాణగాథ కలదు. మాల, మాదిగ, పరయాల ప్రాచీనచరిత్రములఁ దెలుపు కథలను చూచినయెడల, వా రెల్లరును బ్రాహ్మణవంశసంజాతుల మని చెప్పుకొనుచుండి రనియు బ్రాహ్మణులకును వీరికిని అన్యోన్యసంబంధ బాంధవ్యము లుండెడివనియు తెల్లము కాఁగలదు. ఈ సంబంధములవలని ఫలితములు నేఁటికిని కనఁబడుచున్నవి. ఈ విషయమై థర్ స్టను గారు తెలిపినవాక్యము లెంతయు ఆదరణీయములు.

మాదిగలు

వీ రాంధ్రదేశమున చెప్పులు కుట్టు వృత్తియం దున్నవారు. అరవదేశమున వీరిని చక్కిలియను లని పిలుతురు. వీరిని పూర్వకాలమున మాతంగు లని వ్యవహరించుచుండిరి. గాథను బట్టి వీరు రాజవంశసంజాతు లని యూహింపవలసి యున్నది. ఒకానొక రాజు చిరకాలము సంతానము లేక పుత్రికకొఱకు దేవతల నారాధించెను. దేవత లాతని కొక బంగరుచిలుక నిచ్చిరి. ఆచిలుక వెంటనే యొక పర్వతాగ్రముపై కెగసి మాయ మయ్యెను. భగ్నమనోరథుఁ డగు నా రాజాపర్వతమునంతను ద్రవ్వింపఁగా అప్సరసలను తలదన్ను సౌందర్యముఁ గల ఒక పిల్లను గాంచెను. ఈమెయే ప్రజలచే మాతంగి యనుపేర నారాధింపఁబడుచుండె నఁట! థర్‌స్టను గారీవిషయమును గుఱించి వ్రాయుచు మాతంగులు ప్రాచీనకాలమున దక్షిణదేశములో నొక ప్రదేశము నేలు రాచవంశపువారు. మాదిగలు తాము మాతంగ సుక్కల మని చెప్పుకొనుచుందురు. ఈమాతంగికి కర్నూలు జిల్లాలోని తూడివల్లె గ్రామమున ఒక ఆలయము కూడ కలదు. ఈమె నీ రీతిగ పూజించుటకు ఒక కథను చెప్పెదరు. జమదగ్నికి రేణుకవలన నైదుగురు పుత్రులు గలిగిరఁట. కడపటివాఁడే పరశురాముఁడు. జమదగ్ని ఒకనాఁడు ఆమెశీలమును శంకించి చంప నాజ్ఞ నొసంగఁగా పరశురాముఁడు మాతృశిరమును ఖండింపఁబోయెను. ఆమెతో నొక మతంగస్త్రీ సేవకురా లుండెను. పరశురాముడు వదలిన తీవ్రబాణము రేణుకశిరమును ఖండించి యామె వెంటనున్న సేవకురాలిని గూడ గతజీవినిగ నొనరించెను. జమదగ్ని కుమారునికిం గల పితృభక్తికి ఆనందించి వరమును కోరుకొమ్మనెను. పరశురాముఁడు ఆమె మఱల జీవించునట్లు ప్రసాదింపు మనియెను. జమదగ్ని పవిత్రము నొక పాత్రమం దుంచి కుమారున కిచ్చి ఖండితశిరమును ఎప్పటియట్లు శరీరమునకు చేర్చి, ఆనీటిని జల్లుమని యాజ్ఞాపించెను. ఆతడు సంతోషాతిరేకమున మాతంగస్త్రీశిరమును తన తల్లి దేహమునకును తనతల్లిశిరమును మాతంగస్త్రీ దేహమునకును జేర్చెను. తరువాత జమదగ్నియును శిరము ప్రధాన మని యెంచి మాతంగస్త్రీదేహము గలయామెను తనభార్యగ స్వీకరించెను. తనభార్యదేహమును మతంగస్త్రీశిరమును గలయామెను చిన్న దేవతగ నుండున ట్లనుగ్రహించెను అని వ్రాసెను. ఈకథనునిజమని భావించినయెడల పరశురాముని కాలమునాఁటికే ఆర్యకృతవర్ణవిభేదము లున్నవనియు కాని ఇప్పుడున్న మాదిగలు పంచమవర్ణమువారుగ పరిగణింపబడుట లే దనియు రామాయణకాలమునాటికే మిగుల నౌన్నత్యము నందిన జాతివా రనియు, బ్రాహ్మణులతో సమానముగ తిలకింపఁబడెడివారనియును తేటపడుచున్నది.

రామరావణుల యుద్ధకాలమునాఁటికే పెద్దవాఁడై యున్న జాంబవంతుని వంశస్థుల మని వీరు తలంచుటచే మాదిగల అతిప్రాచీనతయు నాకాలమున వీరికిఁగల ఉత్కృష్టదశయు వ్యక్తమగుచున్నది. వీరు జాంబవఋషి సంతతివా రని 1891 సంవత్సరపు మైసూరు జనాభా నివేదికమునఁ దెలుపఁబడి యున్నది. ఏవ్యక్తి యైనను, ఏ సంఘము నైనను ఒకఋషిసంతతికిఁ జెందినట్లు పరిగణించుట హిందూమతాచారము. దీనిని బట్టి వీ రాకాలపు హిందూసంఘమున బ్రాహ్మణులతో తుల్యులుగ నుండి రనుటకు సందియము లేదు. ఈశ్వరుని శాపమువలన మాదిగలు చెప్పులు కుట్టు వృత్తి నవలంబించి రని కూడ కొందఱనుచున్నారు. దీనినిబట్టి, వీరు కాలవశమున పతితులై రని యూహింపవలసి యున్నది. స్టూఅర్టు ఫ్లీటుగారల వాక్యములవలన ఏడవ శతాబ్దమువఱకు వారి యాధిక్యము తగ్గలేదని తేలుచున్నది.

మాలలు

మాలలు ద్రావిడు లనుట కెట్టి సందేహమును లేదు. వీరియందు పెక్కుతెగ లున్నవి. వీనిని గూర్చి ప్రచారములో నున్న యొక కథ నిటఁ దెలుపుట అవసరము. ఒక మాలవాఁడు ఒక్కొక్క కులమునుండి యొక్కొక స్త్రీవంతున 18 గురిని వివాహ మాడెను. పోలేరమ్మ గొఱ్ఱెలను మేఁకలను తనకు బలి యియ్యవల దనియు వానికి బదు లొకస్త్రీని శిశువును తన కర్పింపవలసిన దనియు తెలిపినదఁట. ఈ సంగతి వీని భార్యలకు తెలిసినది. వారిలో నొకతె ఒక రెడ్డియువకునితో పాఱిపోయెను. వారిసంతతివా రందుచే రెడ్డిభూము లని పిలువంబడుచున్నారు. ఇక నొకతెగ దేశాంతరమునకుఁ బోయెను. ఆమె సంతతివారు పాకనాటు లని పిలువఁబడుచున్నారు. ఇఁక నొకతె యొకరికిని తెలియకుండఁగ నొకచోట దాఁగుకొని యుండెను. ఈమె సంతతివారిని దైండ్లలు అని పిలుచుచుందురు. ఈరీతిగ వీరిలో ననేకము లంతశ్శాఖ లేర్పడినవి. మాలలు అరవదేశజు లనుటకు థర్‌స్టనుగారు వ్రాసిన యీవాక్యములు నిదర్శనములు:

"The Daindlas are said to be one Tamil Paraiyans who settled down in the Telugu Country and adopted the custerns and iamanners of the Malas some call themselves Arava Mas,"

మాలలు మాదిగలంత ప్రాచీనులుగఁ దోఁచుట లేదు. నే నిదివఱకు వ్రాసినటులు ప్రథమమున వర్ణవిభేదమే లేదు. తరువాత ఇప్పుడు పంచము లనఁబడువారు నాల్గవజాతియందే యుండిరి. కాలక్రమమున నిది యేర్పడి వారియందు శాఖోపశాఖలు పెరిఁగినవి. మాలలు దేవవంశసంభూతుల మని చెప్పుకొనుచున్నారు. పార్వతి మాసిన (మైల) తన వస్త్రమును పాఱవేయఁగా, అందుండి ఒక మగశిశువు జనించి పెరిఁగి పెద్దవాఁడైనప్పుడు పరమేశ్వరుఁడు వీనిని పసులకాపరిగ నియోగించెను. ఒకనాఁడు వీఁడు వెన్నను రుచిచూచి ఇంకను తినవలె నని తలంచి పాఁడియావును చంపి వెన్న నంతను ఒక్కపర్యాయమే చేకొనఁ బ్రయత్నించెను. పరమేశ్వరుఁడు కోపించి వీనిని వీనిసంతతివారిని మాలలుగ నుండునట్లు శపించెను. మాలలును, మాదిగలును ఒకకాలముననే ఒకకారణముచేతనే నిమ్నస్థితికి వచ్చినట్లు ఈకథనుబట్టి యూహింపవచ్చును. ఈస్థితికిఁ బూర్వము వీరు క్షత్రియకార్యములను నిర్వహించుచుండి రనియు తమకు జీతముల నిచ్చి పోషించువారికి వీరు సైనికులై యుండి రని తెలియుచున్నది. వీరి గృహనామము లనేకములు యుద్ధపరికరముల పేళ్లై యుండుటవలన ఈయూహ స్థిరపడుచున్నది. మాదిగలలో వలె గాక వీరియందు

మతాధిక్యము కూడ కలదు. మాదిగలతో కూడ తమ తమ దేవతలకు పూజారులుగ నున్నవారు కలరు. కాని కేవలము మతప్రచారమే వృత్తిగా గొనిన మాలదాసరులవంటివారు మాత్రము లేరు. అనంతపురముజిల్లాలో వనవోలుగ్రామముననున్న రంగస్వామి దేవాలయమునకు పూజారి మాలవాడు. బ్రాహ్మణులుకూడ ఆదేవాలయమునకు బోయి దేవు నారాధించుచుందురు. గౌరీ విగ్రహమును నగలను మాలలే సంరక్షించుచుందురు. కాపులును బలిజలును ఆవిగ్రహములు గావలసినప్పుడు వారివద్దనుండి తెచ్చుకొనుచుందురు. ఇందులకు కారణముగ మహమ్మదీయులకును బలిజలకును జరిగిన నొక కథ కూడ కలదు.

పరయానులు

వీరిని గురించి సత్యము తెలిసికొనుటకు మనకనేకాధారములు కనబడుచున్నవి. వీరు చాల ప్రాచీనమగు జాతివారనియు మిగుల గౌరవముగ చూడబడుచుండెడివారనియు మనము నిశ్చయముగ చెప్పవచ్చును. దక్షిణదేశమున నిప్పటికిని కేవలము పరయనులే నివసించు గ్రామములు గానబడుచున్నవి. పండలూరు అను గ్రామములో పరయనులే గాని యితరులు లేరు. దక్షిణార్కాటు జిల్లాలోని గోవిందనల్లూరు అంకుపేట అను గ్రామములలో పరయనులుమాత్రమే నివసించుచున్నారు. దీనియందు మునసబును గ్రామనాయకుడును కూడ పరయనులే! అనేకభూములు వీరివశమున నుండుటచే వీరీ ప్రదేశపు ఆదిమనివాసు లనియు వారు చాలకాలము స్వాతంత్ర్యము నంది యుండిరనియు స్పష్టమగుచున్నది. మాలమాదిగలవలె వీరును సుమారు 7 వ శతాబ్దాంతమున పతితులైరనుటకు థర్‌స్టను గారి వాక్యములే తార్కాణములు:

మఱియు క్రీ. వె. 11 వ శతాబ్దియందలి తమిళ నిఘంటువు (దివాకరము) నందు పరయాను అనుమాట లేదు. క్రీస్తు శతాబ్దారంభమున నున్న తమిళపద్యములయందు పరయనునామము లేదని డబ్ల్యు ఫ్రాన్సిసు గారు 18 వ శతాబ్దమున తామువ్రాసిన గ్రంథము నందు తెలిపిరి.

తిరువళ్లువరు అను తమిళమహాకవి పరయనుజాతివాడు ఆకాలమున (క్రీ. వె. 10 శతాబ్దము) పరయానులు మిగుల గౌరవస్థానమునందుండనిచో ఆతని కింతటి గౌరవ మబ్బియుండెడిది కాదు. ఈతడొక వెల్లాలస్త్రీని వివాహ మాడెననుట మనయూహను మరింత దృఢపరచుచున్నది. హేమంగ్వే గారును పరయానుల ఆధిక్యముం గూర్చి చక్కగా వ్రాసియున్నారు.

ఈతని వ్రాతనుబట్టి పరయానులును బ్రాహ్మణులు నేకోదరు లని తెలియుచున్నది గ్రామములో కొందఱార్యులచే బ్రాహ్మణులుగ జేయబడిరను యూహ స్థిరపడుచున్నది. ఇప్పుడు తాము పంచముల కంటె నధికుల మని మురియుచు, వారు తమదరికి వచ్చినయెడల శరీర మపవిత్ర మను భ్రమతో స్నానము చేయువఱకు దృష్టిం జెందని బ్రాహ్మణసామాన్యులు తమ నిరసనముబొందువారు తమకు రక్తసంబంధము గల యేకోదరులే యని గుర్తించుట ధర్మము. పవిత్రమైన మగు జందెమును కొన్ని సమయములయందైనను ధరించుటకు పరయానుల కధికార ముండుటయే వారి బ్రాహ్మణజననమునకు ప్రబలతార్కాణము. స్వీయదేశమందుండుటచే పరయానులకు గలిగిన గౌరవాధిక్యము పరప్రదేశములకు బోయి నివసించు మాల, మాదిగల కుండజాలదు. అందుచే పరయానులకు జూపబడు గౌరవాదికములు ఆంధ్రదేశమున నివసించు మాల మాదిగలయందంతగా గానరాకున్నవి. మఱియు తంజావూరిలో నుత్సవము జరుగునప్పుడు పరయనుల నాయకుని దేవునితోడబాటు తెల్లయేనుగుపై యూరేగింతురు అని ఎమ్. జె. వాల్హేసుగారు వ్రాయుచున్నారు. మదరాసు జార్జిటవును దేవతయగు ఎగట్టీయొక్క యుత్సవమున విగ్రహమునకు తాళిని కట్టునప్పుడు పరయనుడే పెండ్లికుమారుడై వర్తించును. రామానుజాచార్యుని మతస్థుల ప్రధానస్థానమగు మేల్కోట మైసూరులో నున్నది. లోను, బేయరులో నున్న బ్రాహ్మణదేవళములోను పరయనులును మాదిగలును సంవత్సరమునకు మూడుదినములు యథేచ్ఛగా రావచ్చును పోవచ్చును. కంజీవరము కుంభకోణము శ్రీవిల్లిపుత్తూరు పట్టణములయందు దేవునిరథమును పరయనులు కూడ లాగుదురు. ఇంతేగాక పంచముల దేవతలగు అమ్మవార్లయందు బ్రాహ్మణులు మొదలగువారి కున్నతభక్తికల దనియు ఆ దేవతలు హిందూదేవతలతోడి సమానగౌరవము నందుచున్నారనియు ఇదివఱకే తెలిపియుంటిని. పంచము లెంతటి శోచనీయస్థితి ననుభవించుచున్నను పారంపర్యముగ వచ్చు నీయాచారమువలన వారి పురాతనగౌరవాధిక్యతలు వెల్లడి యగుటచే యున్నవను యుద్దేశముతో నీ ఉదాహరణముల నిట బొందుపరచితిని. హిందువుడు తన మతముతో సంబంధించిన విషయములతో ఎవరికిని సంపర్క ముండుట కిష్టపడడు. అట్టి హిందూమతముననే వీరికి గౌరవ మొసంగబడుటవలన వారును ఆర్యులచే సమానులుగ ఎట్లు గణింపబడుచుండిరో సువ్యక్తము కాగలదు.

అమృతాంజనము

చక్కని డబ్బీలో సహా సీసా 1-కి అణాలు 0-10-0 మాత్రమే

అమృతాంజనం డిపో, బొంబయి - మద్రాసు

స్వాభావిక జీవనము

పుచ్చా వెంకట్రామయ్య గారు

ప్రకృతి స్వేచ్ఛాప్రియమైనది. స్వేచ్ఛఁగోరని జాతులు మృగములు విహంగములు తుదకు క్రిమికీటకాదులైనను లేవు. స్వాతంత్ర్యముఁగోరని జాతు లధోగతిపాలగుచున్నవి. కనుకనే స్వాతంత్ర్యమునందున్న జాతులు ప్రచండవేగముతో స్వతంత్రతకై ప్రయత్నించుచున్నవి. పరిమితమైన స్వేచ్ఛగలవారు అపరిమితస్వేచ్ఛకై పెనఁగులాడి, దురాశాపాశబద్ధులు పొందదగిన ఫలితము నందుచున్నారు. అపరిమితస్వేచ్ఛాపాశబద్ధుఁడగు జార్మణ్య చక్రవర్తి దేశాంతరగతుఁడు కావలసివచ్చెను. జారు వినాశనము నందెను. నహుషాదు లధోగతికి పాల్పడిరి. కనుకనే వెనుక నొక మహాపురుషుఁడు "ప్రకృతిసిద్ధములైన కేయిబంధములచే కట్టబడినను పరిమితమైన స్వేచ్ఛఁ గోరుదు" నని వచించెను.

ఈ వ్యాసమున ప్రకృతిసూత్రములపై ఆధారపడు జీవనస్వాతంత్ర్యమునందు మార్గములు సాధ్యమైనంతవఱకు సహేతుకములుగ వర్ణింపఁబూని 'స్వాభావికజీవన' మను పేరు పెట్టితిని. మనుజుఁడెట్టి జీవనమార్గ మవలంబించినను కోరఁదగినది అసాధ్యమగు మరణరాహిత్యము కాదు. మరేమనిన సుఖజీవనమును, అనాయాసమరణమును కోరఁదగినదియును పొందనగునదియును.

ఇహమునకు సంబంధించినంతవఱకు మానవుఁడు జీవితమునందు త్రివిధములైన స్థితులను పొందుచున్నాఁడు. ఆకలిని శాంతింపఁజేయుటకై వాయువు ఆహారము పానీయము గోరుచున్నాఁడు. ఇందు ఒక్కొక్కటి సహజము అసహజము అని రెండు తెఱఁగులు. సహజములు ప్రకృతి సిద్ధములును దేహపరిపోషకములును ఆరోగ్యదములునై యున్నవి. అసహజములు ప్రకృతినిషిద్ధములు దేహవినాశకరములు ఆమయప్రదములు. ఇందు వాయువునుగూర్చి చర్చింతము.

ఘ్రాణేంద్రియము పటువుగా నుండినచో తన కావశ్యకమగు వాయువులోని అసహజమును బహిష్కార్యమును గ్రహింపఁగలదు. కాని యింద్రియము లన్నియును అభ్యాసమున లొంగునవి. పరతంత్రము లగు జాతులు స్వరాజ్యమును నిషేధించినట్లు, ఘ్రాణేంద్రియము అపరిశుద్ధవాయువును గమనింపఁజాలక ఎట్టి గాలి నైనను పరిజ్ఞానశూన్యముగ స్వీకరించుచున్నది. ఘ్రాణేంద్రియము దేహమును దుర్వాయువు బారినుండి కాపాడుటకు కోటకావలివంటిది. కావలియును తొలుత యజమానునకు వాయువులోని మంచిచెడ్డలను ప్రదర్శింపఁ బ్రయత్నించును. నిరోధించును. కాని యా నిరోధములను అనుసరింపకున్నఁ గ్రమముగ నా యింద్రియము మొద్దువారి సహజశక్తిని సయితము గోలుపోయి యపరిశుభ్రవాయువు నైనను ఆనందముతో స్వీకరించును. అప్పుడు దేహమునకుఁ గిట్టిన దండుము. కాని విషవాయుప్రభావముమాత్రము మానక దేహమునందు కాలికముగఁ బని జేయుచునే యుండును. కనుకనే పొగఁ ద్రాగ నారంభించువారు వంశపరంపరగ నలవాటు పడియుండరేని ప్రథమమున వాంతులను జేసికొందురు. క్రమముగా పొగ కలవాటు పడినకొలఁది అది లేనిచో ఆహారము జీర్ణింపదనునంతటి దుస్థితికి వచ్చెదరు.

పరిశుద్ధవాయు వనగ నేయది? బహిరంగప్రదేశములందును, సముద్రతీరములను, పర్వతాగ్రములందును, ఆరామములందును నుండెడి వాయువే పరిశుద్ధవాయు వని మన కవిరాజులును, పాశ్చాత్య వైద్యులును, ప్రకృతిపరిశీలకులును వివరించిరి. కాని మనలో అనుకొనునట్లు ఘుమఘుమ లాడునది పరిశుద్ధము కాదు. పరిమళవాయువులు, ఘ్రాణేంద్రియముయొక్క వాయుపరిజ్ఞానమును నశింపఁ జేయును. ఆకాలమున నసహజము అగు సంగమేచ్ఛను గలిగించును. ఈ విషయమును నమ్మనివారలు ప్రకృతిని పరిశీలించుట యొప్పు. సామాన్యముగ మృగాదులు కూడ నిర్మలవాయువు నాఘ్రాణించి పరమప్రీతిఁ గాంచుట మన మెఱిఁగినదియే. కాన సుఖజీవనముఁ గోరువారందఱు నిర్మలవాయువును సేవింపదగును.

అన్నపానములు:—వీనినిగూర్చి చర్చించునప్పుడు మనుష్యకోటికి సమజాతు లగు జరాయుజవర్గమును పరిశీలించిన తృణభక్షకజంతువులు ఫలభక్షకజంతువులు మాంసభక్షకజంతువులు సర్వభక్షకజంతువులు నని నాలుగు తెఱఁగులు కన్పట్టును, వీటిని ఏర్పఱుచుటకు పండ్లు ఆంత్రనిర్మాణము జీర్ణాశయము జ్ఞానేంద్రియములు అను నీ నాల్గింటిని పరిశీలించినఁ జాలును.

1 పండ్లు.—మాంసభక్షక జంతువులకు పై వరుసయుఁ గ్రింది వరుసయును ఆనుకొని యుండక యెలుకలబోనువలె ఇమిడియుండును. అవి మొనలు తేలి చీల్చుటకు ఉపయోగించును. ఉదా.—కుక్కపండ్లు. తృణభక్షక జంతువులకు మొద్దువారి గడ్డిని కత్తిరించి తినుటకే ఉపయోగించును. ఉ॥ గోవులు మొ॥ సర్వభక్షక జంతువులకు నుభయకార్యములకును వనరుగా నుండును. ఉ. ఎలుఁగు. ఫలభక్షక జంతువులకు మునిపండ్లు కొఱుకుటకు నములుటకును వీలుగ నుండును. ఉ॥ కోతి. ఫలభక్షకజంతువులవంటి దంతములు ఉన్నందున మానవుఁడు ఫలభక్షకజాతివాఁడు.

2 ఆంత్రనిర్మాణము.—ఈ మూఁడు జాతుల జంతువులకు పేగులు క్రమముగ నాల్గైదురెట్లును 20-28 రెట్లును, 10-18. రెట్లు నుండును. మానవుఁడు ఆంత్రమునుబట్టి ఫలభక్షకకోటిలోనివాఁడు.

3 జీర్ణాశయము.— మాంసభక్షక జంతువులకు చిన్నదిగను గుండ్రముగను, తృణభక్షక జంతువులకు జీర్ణాశయము కొళ

రూపమునను నుండును. అందొకటి యపక్వ పదార్థమునకును రెండవది పక్వ పదార్థమునకును స్థానమై, విశాలమైన ప్రధాన జీర్ణాశయమును గలిగియుండును. ఫలభక్షక జంతువుల జీర్ణాశయము మధ్యమపరిమాణమున నుండును. ఆంత్రమూలము జీర్ణాశయమునకు ఉపకోశముగా నుండును. ఇందువలన మానవుఁడు ఫలభక్షకజాతి వాఁడు.

4 జ్ఞానేంద్రియములు.—ఇందు నేత్ర నాసికారసనేంద్రియములు ముఖ్యములు. మాంసభక్షక జంతువులు ఆహారమును పసిపట్ట గలవు. శాకాహారు లన్ననో యాహారమును వాసనచూచి సంతోషింతురు. మాంసభక్షణ సేయు మానవుఁడును పోపు వేయని పచ్చి మాంసమును వాసనచూచిన కంటగించుకొనును గదా! పచ్చిమాంసము నొకవంక పండిన ఫలము నొకవంక నుంచిన, సువాసనయే గదా మన జిహ్వ నుద్రేకింపఁ జేయునది. కాన మానవుఁడు ప్రకృతిసిద్ధమైన యాహారము ననఁగా శాకాహారమునే భుజింపవలయు ననియు నందువలన సుఖజీవన మవలంబింపవచ్చుననియు ప్రాకృతవాదుల వాదన. అస్వాభావిక పదార్థముల కలవాటుపడిన సర్కసులోని వానరములు మొ. కొద్ది రోజులలోనే తేజోవిహీనములై క్షయాదులచే బాధితము లగుచుండును. మఱియు శాకాహారము విషయమున మాంసాహారులు చెప్పెడి మాటలు పాటింప రాదని ప్రకృతిశాస్త్రవేత్త ప్రచురించెను.

ఉద్రేకము తాపము గలిగించు ఆవ, నూనె, మొదలగు పదార్థములను మన వైద్యు లనేకులు నిషేధించియే యున్నారు. అవి అసహజముగ సంగమేచ్ఛను అతిమాత్రముగ రగుల్కొలుపు నని కొందఱి యభిప్రాయము. శ్రీ కృష్ణభగవానులు చెప్పినట్లు తాపజనకము లగు చేఁదు, పులుసు, ఉప్పు, ఉష్ణము, కారము, నిస్స్నేహము అగు పదార్థమును రాజసాహారము. ఇది శోకామయప్రదము.

అంబలి త్రాగెడి కూలివానికిమాత్రమైనను, రాజసాహారములగు పక్వాన్నము మొ॥ పదార్థములను భుజించినను సంతృప్తి గలుగదు.

రుచి యనఁగా వాసనవలన జిహ్వకు గలుగు నుద్దీపనమే. సాత్త్వికాహారులకు ఈ యుద్దీపనము పరిమితముగను అంతకంటెను ఎక్కువగ రాజసాహారులకునుఁ గలుగును. ఉద్దీపననుబట్టియే రుచిగా నున్నదందుము. ఇట్టి పదార్థములు అలవాటైన కొలఁది నుద్దీపనతరపదార్థములను కోరుచు పోనుపోనుఁ 'మనోరథానామ తటాః ప్రవాహః' అన్నట్టు లగును. కనుక రసనేంద్రియమును సాత్త్వికాహారములవైపు మరల్చి స్వాభావికజీవనమును తద్ద్వారా సత్యమై, పరిమితమై సహజమైన ప్రపంచసుఖములను అనుభవింపఁ బ్రయత్నింపవలెను. వానవిశేషములలో ప్రవాహోదకమును, ఫలరసములునుఁ దక్క తక్కిన వన్నియు దేహమునకు గిట్టని పదార్థము లని అమెరికను వెజ్జు లిది వఱకే విశదీకరించిరి. ఈ విషయమై నాగరికతలో మిన్నలగు హైందవులు శక్తికొలఁది మాదకపదార్థసేవనము నిషేధించిరి.

నిద్ర:—పగటిపూట నిద్దురయు రేల జాగరణంబును, సర్వదా నిద్రించుటయును బొత్తుగ నిద్దుర లేమియు వ్యాధికి మూలములు. ఆరోగ్యవంతునికి నిద్దుర నూతనోజ్జీవమును గలిగించుటకు తాత్కాలిక మైన విశ్రాంతి. కలలను గాంచక అతఁడు యోగ్యమగు విశ్రాంతి నందును. కాని దురదృష్టవంతులు పలువరించుచుందురు. ఇది వ్యాధిఫలితము. రాత్రి ౧౧ గంటలకు నిద్దురయు వేకువను మేల్కాంచుటయును కొందఱిమతమునందును, రాత్రి ౭౹౼ గంటల నిద్దురయు వేకువను మేల్కాంచి మధ్యందినమందు విశ్రాంతి నందుట కొందఱిమతము నందును, నిద్దురకు పరిమితి అని తేలినది. నస్యమును పీల్చి నిద్దుర మాన్పుకొనుటయు, టీ, త్రాగి వేకువఁ జాడఁబోవుటయు ప్రాకృతమార్గావలంబకులకు హేయ మగు నలవాటు.

సంగమము:—ప్రస్తుతము మనవారిలో ప్రబలియున్న హేయము లగు నభ్యాసములును, భావములును దేహమును కంపింపఁజేయును. సంగమ మనునది ప్రకృతిసిద్ధ మైన నియమము. ఈ విషయమై క్లుప్తముగా నివేదించెదను. (1) సంతానముకొఱకే సంగమము కోరవలెను. (2) ప్రసన్నహృదయులకును, నీరోగులకును మాత్రమే సంగమము కలుగవలెను. (3) అకాలమును, అతిమాత్రమును నగు సంగమేచ్ఛ కలుగరాదు. (4) గర్భధారణ మైన తరువాత సంగమము విధిగా మానవలెను. ఈ నియమములు ప్రకృతిసూత్రానుసారము లగు మృగములయందు కలవు. కాని దురదృష్టవంతమగు మానవజాతిలో లేవు. మానవజాతికి ఇదియే వ్యాధికారణములు. ఇట్లే డాక్టరు ట్రాలు ఎం డి. గారును చెప్పిరి. చూడుఁడు. "ఉద్దీపకపదార్థములఁ దినుటయు, ఉద్దీపకము లగు పానీయములఁ గ్రోలుటయు వ్యభిచారమునకును, అకాలమును నతిమాత్రమును నగు సంగమేచ్ఛకును ప్రధానకారణములు. మద్యసారమును మద్యమును ద్రాగుటయు, పొగ త్రాగుటయు కామజ్వరమును పుట్టించు ననుట నిస్సందిగ్ధము. మద్యమును మద్యసారమును ద్రాగకున్నను తీవ్రము లగు నుద్దీపకపదార్థములు మద్యసారము చేయు నంతపనిని జేయును. ఈ తప్పిదమున కంతకును తల్లిదండ్రు లుత్తరవాదులు. కుఱ్ఱవాండ్రకు దృఢ మగు శరీర మేర్పడుటకు సమృద్ధి యగు నాహార మవసరమే గాని పరిమళద్రవ్యములతోఁ గూడిన ఆహారమును, తేయాకు, కాఫీ మొదలగు నుద్దీపకపదార్థములును స్త్రీపురుషుల యొక్కయు బాలురయొక్కయు గుహ్యాంగములకు నకాలపరిపాకమును, అకాలవికాసమును గలుగజేయును. వయసువారికైనను ఈ పదార్థము లనవసరములు. పిల్లవాండ్రకు శారీరకశాస్త్రానుసారముగా విద్యాభ్యాసమునకు తగిన యేర్పాటు లున్నచో వ్యభిచారాదులు వారిమనములనుండి తొలఁగిపోవుననుటకు సందియము లేదు. కాన సర్వేశ్వరుఁడు ప్రకృతిమార్గావలంబులను గాఁ జేయఁ బ్రార్థించెదను.

ఆంధ్రవాఙ్మయమున

నాచన సోమనాథుని స్థానము

నడకుదిటి వీరరాజుపంతులు గారు

ఉపోద్ఘాతము

కొన్నిమాసముల క్రిందట (29-11-19) నేను, నా బంధువు లగు బాలాంత్రపు వేంకటరావుపంతులుగారి యింట "ఆంధ్ర సాహిత్యపరిషత్పత్త్రికా సంచిక" నొకదానిని గాంచితిని. 'పరిషత్పత్త్రిక' యను పేరు వినుటయే కాని దాని నెన్నఁడును జూచి యుండలేదు. అప్పుడు నేను జూచిన సంచిక స్వరూపముచేఁ (ముఖపత్త్రాదులులేమిఁ) బ్రాఁతదే యైనను విషయములచే నాకుఁ గ్రొత్తదే యగుటచే దానిని బ్రీతిమెయిఁ జదువఁ దొడంగితిని. క్రమముగాఁ జదువను 251 వ పుటయందు, "ఆంధ్రవాఙ్మయమున నాచనసోమనాథున కీయఁదగిన స్థానము" అను శీర్షిక గాననయ్యెను. ఇట్టి మహత్తరవిషయములతో నిండియుండు పరిషత్పత్త్రికకు సభ్యుఁడుగా నుండకపోయితినిగదా యని అప్పుడు పశ్చాత్తప్తుఁడ నైతిని. పిమ్మట నా శీర్షిక గల వ్యాసమును జదివితిని. దానిని జదువఁగానే 'ఆంధ్రభాషాదేవి' దుర్గతింగూర్చి నాకుఁ జింత హెచ్చెను. ఏమన,

ఆ వ్యాసమునందు నాచనసోమనాథుని దుర్గుణములు, దోషములు ననేకములు పేర్కొనఁబడినవి. అదుష్కృతులచే నాతఁడు 'ఆంధ్రవాఙ్మయసామ్రాజ్యమునఁ దనకుఁ గల యున్నతస్థానము' నుండి యమాత్యపదమునకుఁ ద్రోయఁబడెను. దోషి యగు వాఁడు మంత్రిపదమునకు మాత్ర మర్హుఁ డెట్లగును? మంత్రి సమర్థుఁ డగు నేని సార్వభౌముఁ డెట్టివాఁ డైనను బాధ లేదుగాని, అమాత్యుఁడే దోషభూయిష్ఠుఁ డైనచోఁ బ్రభువు సమర్థుఁ డైననేమి, అతని సామ్రాజ్యము చెటోందదా? వ్యాసమున గణింపఁబడిన దోషశతంబులు గల సోమునికి నమాత్యపద మిచ్చుట 'ఆంధ్రవాఙ్మయసామ్రాజ్యమును' నాశముపాలు చేయుట గాదా?—అని చింతించితిని.

మఱియు, ఆ వ్యాసమును 'ఆంధ్రభాషాభివర్ధనీసమాజము' మెచ్చుకొనినట్లు దానిభూమిక తెలుపుచుండెను. 1895 వ సంవత్సరమున శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు వ్రాసిన 'ఆంధ్రభాషను గూర్చిన యుపన్యాసమును' మెచ్చుకొనిన యా సమాజము వారే యందలి—"నాచనసోమనాథుఁడు కొన్ని విషయములలోఁ దిక్కనసోమయాజిని మించుచున్నాఁడు...ఇతనికవిత్వమునందే మహాకవికి వలయు గుణము లన్నియుఁ బొసఁగియున్నవి..." ఇత్యాది వాక్యములను మఱచి యాతనిఁ గ్రిందికిఁ ద్రొక్కు వ్రాఁతలు గల యీ వ్యాసము నెట్లు మెచ్చుకోఁగలిగి రనియు నేను విచారించితిని.

పై వ్యాసముపై విమర్శనమును వ్రాయు మని నా మిత్త్రులు పలువురు నన్నుఁ బ్రేరేపటంజేసి నా శక్తికొలఁది నే నొక విమర్శనము వ్రాసితిని. ఆవిమర్శనము గొప్పదిగ నుండుటచే 'నాంధ్రసంవత్సరాదిసంచిక' కనుపుపనట్లు, అందలి ముఖ్యవిషయముల విమర్శనముమాత్రము సంగ్రహపఱిచి వ్రాసితిని. భాషాభిమానులు తమ యమూల్యమైన కాలమునందలి యల్పాంశమును దీనిం బరిశీలించుటకై వ్యయపఱుప వేఁడు నన్ను మన్నింతురుగాక!

"భూమిక"

"ఆంధ్రవాఙ్మయమున నాచన సోమనాథున కీయఁదగిన స్థానము" అను పేరుగల వ్యాసమును వ్రాసిన 'రా. అనంతకృష్ణశర్మ' గారు దానికి 'భూమిక' ను వ్రాసి యున్నారు. అందలి వాక్యముల నెల్ల విమర్శించుట ప్రస్తుతకార్యము గాదు. దానిలోని యొండు రెండు వాక్యములీ విమర్శనమునకు సంబంధించునవి యగుటచే వాని వైచిత్రిని పాఠకులకు విన్నవించెద.

I "నే నీవ్యాసమును వ్రాసి మూఁడేండ్లు గడచినవి...ప్రకృతము నాచనసోముఁ డెఱ్ఱనకన్నఁ బ్రాచీనుఁ డను సిద్ధాంత మొకటి బయలువెడలుచు నీవ్యాసమును దలక్రిందుగాఁ జేయుచున్నది."

కాలము విపరీత మైనప్పుడు మూఁడేండ్లవఱకు నూరకున్నవారట్లే యుండవలసినది. ప్రకటించు కోర్కి గలిగినప్పుడు కాలముచే బాధింపఁబడు భాగములనైనఁ దీసివేయవలసినది.

II "ఈ సిద్ధాంతముప్రకారము నాచనసోముఁ డెఱ్ఱనకన్నఁ బ్రాచీనుఁ డైనను సోముఁ డెఱ్ఱనకన్న నుత్తమకవి యను సిద్ధాంతమున కేమియు బాధ లేదు."

లేకుండుఁగాక! 'కా దనువాఁడు ఘనుఁ డనిపించుకొనును' అను దానింబట్టి లోక మంతయు 'ఔ' నను విషయమును దాము 'కా' దనిరే కాని నిశ్చయముగా వీరి యాంతరంగికదృష్టి సోముని మీఁదనే యున్నది. కావుననే సత్యవాణి సరస్వతి 'న్యాయము పాదునఁ బడు' నన్న లోకోక్తి వ్యర్థము గాకుండ నెఱ్ఱనకన్న సోముఁడే యుత్తమకవి యని వీరిచే వ్రాయించినది.

వ్యాసనామము

ఆంధ్రభాషాభివర్ధనీసమాజము వారు "ఆంధ్రవాఙ్మయమున నాచనసోమనాథుని స్థానము" అనియే కాని "...... సోమనాథున కీయఁదగిన స్థానము" అని ప్రకటించి యుండలే దని నా మిత్త్రు

లొకర్తు నాకుఁ జెప్పి తత్సమాజప్రకటనపత్త్రిక నొక దానిని నాకుఁ జూపిరి. "ఈరెంటికిని భేద మేమి?" యని సామిత్త్రుఁ డొకఁ డనెను. నే నిట్లంటిని. "మిత్త్రమా! 'రాముని యిల్లు'—'రామున కీయఁదగిన యిల్లు'—ఈ రెంటిభేదము నారయుము!"—నా చెలికాఁ డూరకుండెను. అప్పుడు నా కీ శ్లోకము జ్ఞప్తికి వచ్చెను:-
"హైహో సఖి! చతురో మే భర్తా పరలిఖితం వాచయితు మసమర్థః
సఖి చతురతరో మే భర్తా । స్వలిఖిత మపి వాచయితు మసమర్థః."

వ్యాసములోనివాక్యములు

"మన యాంధ్రభాషావధూటికి లేఁబ్రాయంబుఁ దప్పించి పరివారిలోఁ దలయెత్తఁజేసిన మహనీయులు కవిత్రయమువా రనుట యెవ రెఱుంగరు?"

ఈ వాక్యము నవతృణలతాపరివృత మగు గర్తము. ఇది పాఠక కుంజరులను భ్రమపెట్టి లోఁబఱుచుకొను స్వభావము గలది. దీనిని విమర్శించి చూతము. 'కవిత్రయమువారు తలయెత్తఁజేసి' రనుట యందలి యాశయ మేమి? మొదట నన్నయ్య, పిమ్మట నిన్నూఱేండ్లకుఁ దిక్కన్న, తరువాతఁ గొంత కాలమునకు నెఱ్ఱన్న—ఇట్లొక్కరొక్కరుగా నెత్తఁజేసి రనియే కదా? నన్నయతిక్కనలకు నెఱ్ఱనకు నడుమ నుండు కవు లేమి చేసిరి? మొదటి యిద్దఱి దయచేత నెత్తుచు నెత్తుచు నున్న యవ్వధూటి శిరమును వారు మఱల వంచిరా? పిమ్మట నెఱ్ఱన్న తిరిగి యెత్తించినాఁడా? ఏమి యీవాక్యము నర్థము? నన్నయతిక్కనలు గాక యెఱ్ఱన్నకుఁ బూర్వ మెందఱు కవిసింహు లుండెడివారో యారయుఁడు! నన్నెచోడమహాకవి, అథర్వణాచార్యుఁడు కేతన, బద్దెన, మారన, మంచన, పాల్కురికి సోమనాథుఁడు, నాచన సోమనాథుఁడు, రంగనాథుఁడు, కాచవిభుఁడు—విట్ఠలరాజు, చిన్నకోట పెద్దన, భాస్కరుఁడు, భీమన—(ఇ ట్లెందఱను వ్రాయఁగలము?) మొదలగు మహాకవు లాంధ్రభాషావధూటి నెట్టి సమర్థతతోఁ బోషించినారు? ఎట్టి వరవర్ణినిగా నామెను దిద్దినారు? ఎన్నెన్ని విహారస్థానముల నామెకుఁ జూపినారు? ఇందఱుమహనీయుల ముందునకు దూఁకి యెఱ్ఱన యామెచేఁ దలయెత్తించినాఁ డనుట యేటి న్యాయము? పైపై వన్నెలు గల యీవాక్యరత్న మెట్లు వెలుంగుచున్నదో పరికింపుఁడు!

II "వారికిఁ దరువాతఁ గూడ వారి త్రోవయే త్రొక్కియట్టిపనికిఁ బ్రయత్నించిన కవు లనేకులు గల రనుట సర్వవిదితము."

"అట్టిపని" యనఁగా నేమి? ఇంకను తలయెత్తించుటయే? అప్పుడు సంపూర్ణముగ నెత్తలేదా యేమి?—ఎఱ్ఱన్న కన్న ముందున్న వారిమాట యటుండ నిత్తము. తరువాతి వారు మాత్రము 'కవిత్రయమువారి త్రోవనే త్రొక్కిరా? పలుత్రోవలఁ ద్రొక్కిరి. స్వతంత్రమార్గముల మెట్టిరి. నూతనపథములఁ గనుఁగొనిరి. చూ. శ్రీనాథుఁడు, అనంతామాత్యుఁడు, పెద్దన, రాఘవరాజభూషణుఁడు, సూరన—మొ.

III "యోగ్యతానిర్ణయమునకుఁ గాలనిర్ణయ మత్యావశ్యకము గాదు."

ఏల కాదు? సోముని [illegible] బెట్టినది కాలమే కాదా? చూడుఁడు. "సోముఁ డెఱ్ఱన మాటలనే మార్చి తన గ్రంథమున వ్రాసికొనెను—వీరల యస్త్రశస్త్రములను సయితము మార్పుఁ డయ్యెను—ఎఱ్ఱన విపులముగ వర్ణించినఁ దాను [illegible] దాటును.—ఎఱ్ఱన యొకచోటైన మిగుల మనోహరముగ వర్ణించి యుండెనేని దానును నాచోటనే యామాటలనే కొంచెము మార్చి వ్రాయఁ బ్రయత్నించును.—ఎఱ్ఱన మస్తకమే సోముని [illegible] వెలసినది—"

ఇత్యాది వాక్యరాజముల కాదరువు కాలమే కాదా? సోముఁ డెఱ్ఱన్న కన్నఁ బూర్వుఁ డగుటచేఁ [illegible] సోముఁడు కాఁగా, సోముఁ డెఱ్ఱన యయ్యెనుగదా! కాలవైచిత్ర్యము!

(ఎఱ్ఱాప్రెగ్గడపుస్తకమును జూచి సోమనాథుఁడు గ్రంథమును వ్రాసికొనె ననుట [illegible] నేర్చుకొనె ననుటయే!)

ఇప్పటికి మూఁడువాక్యముల విమర్శన ముగిసెను. వీరివ్యాసము నందలి వాక్యము లన్నియు నిట్టి పరిహాస్యములే యున్నవి. వాని నెల్ల విమర్శించుచో నెఱ్ఱన రామాయణమువంటి గ్రంథ మగును. కావున నట్టివాక్యముల విమర్శనము నిట్టె పెట్టి యెఱ్ఱనసోమనల తారతమ్యమును నిర్ణయించిన భాగములను విమర్శించెదను. ఇవ్విమర్శనమునకు ముందు, "ఎఱ్ఱనకన్నఁ బూర్వ మనేకులు కవిచంద్రు లున్నను నాతఁడు కవిత్రయమున నేల చేర్పఁబడెను?" అను విషయము విమర్శింపఁబడవలసి యున్నది. (ఇది వ్యాసలేఖకు లగు శర్మగారికిఁ గల ముఖ్యసంశయములలో నొకటియై యున్నది.)

ఎఱ్ఱాప్రెగ్గడ కవిత్రయములో నొక్కఁడుగాఁ బరిగణింపఁబడుటకుఁ గల కారణము, నాంధ్రవిద్యార్థులలో 'నాలవఫారముఁ' జదువు బాలుఁడు సయితము చెప్పఁగలఁడు. ఎఱ్ఱనకంటెఁ బూర్వ మున్న యే కవియైనను, ఆరణ్యపర్వశేషమును బూరించి యుండెనేని, కవిత్రయపదపీఠమున నాకవివర్యునకే కాని యెఱ్ఱనకుఁ జోటు లేకపోయియే యుండును.

సంస్కృతవాఙ్మయమున వేదమున కెంత గౌరవము గలదో యాంధ్రమున భారతమున కంత గౌరవము గలదు. అది పంచమవేద మనఁ దెలుఁగు. కావుననే దాని కంత యుత్కృష్టత్వము గలిగె. అట్టి మహాగ్రంథమును సలక్షణముగఁ దెలుఁగునకుఁ దెచ్చిన యమ్మహాత్ములను గవిత్రయమువా రనుట కేమి సందియము?

నిష్పక్షపాతబుద్ధితో నారయువారు, ఆరణ్యపర్వశేషమును బూరించుటచేతనే యెఱ్ఱాప్రెగ్గడ కవిత్రయములో నొక్కఁ డయ్యెననియు, నాతని హరివంశాది గ్రంథమును భాస్కర రంగనాథరామాయణాదులకంటె నెక్కుడుకవిత్వము గలవి కావనియు వానిఁ బట్టి యతని కా కీర్తి రాలే దనియుఁ దలంపక మానరు. భాస్కరాదుల కవిత్వముకంటె నెఱ్ఱన కవితయే రసవంతమైనదై యుండునేని వారి రామాయణములయెదుట నాతని రామాయణ మణఁగిపోయి యుండునా?

కవిద్వయతారతమ్యనిర్ణయవిమర్శకమునకు ము న్నొక విజ్ఞాపనము చేసెదను:—శర్మగారు పలుచోట్ల సోమునిపై—ఎగతాళి, యెత్తిపొడుపు, కట్టెవిఱుపు, అశాంతి, అసూయ, అమర్షము మొదలగు భావములను సూచించు వాక్యములఁ బ్రయోగించి యున్నారు. అతనిపైఁ గల కోపముచే వానిం బ్రయోగించి రని తలఁపరాదు. ఏల యన,

పవిత్ర మైన తన జన్మ మెల్ల, విద్యావ్యవసాయమునందును, హరిహరనాథనిత్యసమారాధనమునందును గడపి, యనంతయశశ్శ్రేయముల నుపార్జించి, నిరుపమానమును నమూల్యమును నగు తన నిసర్గకవితానిధిని స్వదేశస్థుల చేతులయందుఁ బెట్టి యిప్పటి కాఱు వందలయేండ్ల క్రిందటనే యుభయకవిమిత్త్రునితో ముచ్చటలాడ శాశ్వతపదంబున కేఁగి యున్నవానిని—తాము కవిత్రయేతరకవుల కెల్ల నుత్తముఁ డని మంత్రిబిరుదము నిచ్చినవానిని—(తమయీవిని గణించుకొనక)—వీ రింత నీచునిఁగా నెంతు రని నేఁ దలంపఁజాలను. అట్టి దూఱుల నాతఁడు వినఁ డను జ్ఞానము నుండదా? ఇఁక నెవ్వరిపైఁ బ్రయోగించి రన, 'ఇంచుక కన్నువిచ్చి చూడక' యాతని మెచ్చుకొనిన పండితమండలిమీఁద నే వీరు ప్రయోగించి రని తలంప నగును.

కవిద్వయతారతమ్యనిరూపణమునకు ముందు తలమానికముగా వీ రొక వాక్యమును వ్రాసియున్నారు. అద్దెద్ది యన, "ప్రకృతము సోముని విలువను దూఁచుట కెట్టినయే తూనికఱాయి."

లోకములోఁ దూనికఱాతివిలువ, తూఁపఁబడు పదార్థము విలువఁ దగ్గిరేయుండు నని వీరెఱింగియుండిరేని దీని నా శంభుదాసునిమెడ కంటఁగట్టి యుండక పోవుదురు.

ఇఁక సోమునియెడ వీరి యాక్షేపములను వినుఁడు:—

ఆక్షే. శ్రీకృష్ణుని సభకు నెట్టిన 'సుధర్మ' యని పేరిడఁగా సోముఁడు 'దాశార్హి' యని పేరిడెను. ప్రత్యుత్తరము. 'సుధర్మ' ఇంద్రునిది. 'స్యాత్సుధర్మా దేవసభా' అని యమరము. సోముఁడు 'దాశార్హి' యని వ్రాయుటకుఁ గారణమును బరికింపుఁడు:—

యాదవులు దాశార్హులు. దాశార్హసంబంధిని యైన సభ దాశార్హి. దీనిని సంప్రదాయజ్ఞులు, పురాణవేత్తలు నెఱుంగుదురు.

శ్లో. తస్యాం దేవపురాభాయాం, సభా కాఞ్చనతోరణా ।
సా దాశార్హీతి విఖ్యాతా, యోజనాయామవిస్తృతా॥

హరి. విష్ణు. 63 అ. 23.

ఇట్టివే చిల్లరశంకలు. ప్రత్యుత్తర మనవసరము. (సోమనాథుఁ డష్టాదశపురాణజ్ఞుఁడు. పురాణముల పేరులను మాత్రము మన మెఱుఁగుదుమేమో!) పండితు లందఱొక్కటిగ సోమనాథున కున్నతస్థానము నీఁదలఁచినను, నది యేమి గ్రహచారమో, నా యభిప్రాయము మాత్రము దీనికి విరోధించుచున్నది." అని శర్మగారు వ్రాసిరి.

నిక్కముగ నిది గ్రహచారమే! అనేక పండిత విమర్శక కవిశిఖామణులు 'సర్వజ్ఞకవి' యని పొగడియుండఁగా, వీరు విరోధించుట గ్రహచారము గాక మఱియేమి?

శ్రీ వీరేశలింగము గారు 'ఒక్క యెఱ్ఱాప్రెగ్గడ కవిత్వమే కాదు, కవిత్రయమువారిలో ననేకుల కవిత్వమును గొన్ని విషయములలో సోమునికవనముతో సరిరా దని నా యభిప్రాయము' అని వ్రాసినదానియందు అనంతకృష్ణశర్మగారికిఁ గొంత సందేహ మఁట! ఎట్లన,

"ఎఱ్ఱన మొదలే నిగ్రహింపఁబడియెనే! ఇఁకఁ గవిత్రయములో ననేకు లెవరు? నన్నయ తిక్కనలే కదా! నన్నయను—విశేషించి తిక్కనను, సోముఁడు కవనపాటవమున మించినాఁ డనుటకన్న వైపరీత్యము వేఱొకటి యుండఁబోదు." అని శర్మగారు వ్రాసిరి.

ఏమి! సోముని కవన మంతవిపరీతముగాఁ దోఁచుచున్నదా వీరికి? వీరికిఁ దోఁచినఁ దోఁచుఁగాక! వీరికి బహుమాన మిచ్చిన 'ఆం. భా. వ' సమాజమువారికిఁ దొల్లి యిట్టివ్రాఁత విపరీతమై యుండలేదే! చూడుఁడు! ఈసమాజమువారు, తాము మెచ్చుకొనిన (బహుభాషాగ్రంథపరిశోధకులును విమర్శకాగ్రగణ్యులును నగు శ్రీ మానవిల్లి రామకృష్ణకవి గారి) యాంధ్రభాషను గూర్చిన యుపన్యాసము నందలి వాక్యములను మఱచి రోటు!

(1) "అథర్వణభారతము తిక్కనభారతముతోఁ బోల్పఁదగినది కాకున్నను నన్నయకవిత్వముకంటె రసవంతము గానుండును.

(2) "శబ్దశాసనుని లాక్షణికుఁ డనియు, నాదికవి యనియు గౌరవింపవలయును. ఆతనికవిత్వము మిక్కిలి రసవంత మైనది కాదు.

(3) "నన్నయభట్టారకుని భాషాంతరీకరణ మెంతమాత్రము తృప్తికరముగా లేదు. కొన్నియెడల సంస్కృతభారతమునకుఁ దీసిపోవుచున్న దని నా యభిప్రాయము.

(4) "సర్వజ్ఞుఁ డైన నాచన సోమన్న తిక్కనసమకాలికుఁ డని చెప్పియుంటినిగదా! (ఈవ్యాస మిప్పటిది గాదు! 1895 వ సంవత్సరమునాఁటిది!) ఆతని బుద్ధివైశద్యమును, గల్పనాకౌశలమును, ప్రతిభావిశేషమును నద్భుత మైనవి. ఇతఁడు కొన్ని విషయములలోఁ దిక్కనసోమయాజికిఁ దీసిపోవుచున్నను, గొన్ని విషయములలో మించుచున్నాఁడు. ఇతనిశైలి తిక్కనశైలికి మించుచున్నది.

(5) "తిక్కనసోమనలను గొన్నిచోటులను బోల్చి చూడఁగా నిద్దఱును సమానశక్తి గలవా రని తోఁచుచున్నది. సోమయాజివలెనే సోమనయు మూలగ్రంథమును దెలిఁగించునప్పుడు వన్నెవెట్టు భావములను గలుపును.

(6) "సోమనగారి కద్భుత మైన కల్పనాశక్తి గలదు. ఆతఁడు గద్యమందుఁ బ్రయోగించుకొనిన 'నవీనగుణసనాథ' యన్నపలుకు సమన్వయ మగుచున్నది.

(7) "కథాసరణియందే కాక వర్ణనాంశములయందును, వాక్యరచనయందును చమత్కృతిని జూపియున్నాఁడు.

(8) "సోమునివర్ణనలు కాళిదాసుని సంగ్రహనైపుణి గల్గినవిగా నుండును.

(9) "వే యేల? ఇతనికవిత్వమునందే మహాకవికి వలయు గుణము లన్నియుఁ బొసఁగి యున్నవి. ఆంధ్రకవులలో నెల్ల నీతఁ

డొక్కఁడే భావశాక్తికి దర్శకసత్వరముగాఁ దోఁచునట్లు పదములఁ బ్రయోగింప నేర్చినవాఁడు.

(10) "సోమనాథునకు వెనుక సోమరాజికిఁ గాని, సోమన్నకుఁ గాని సమానముగాఁ గవిత్వము చెప్పువారు లేకున్నను, వారికవిత్వముల నపారగౌరవ ముంచి తచ్ఛైలి ననుకరించుచుఁ గావ్యముల వ్రాసినవా రనేకులు గలరు. అందులో ముఖ్యు లగువారు—ఎఱ్ఱాప్రెగ్గడ, శ్రీనాథుఁడు మెు.

(పదివిషయములు చాలును. ఉపన్యాస మంతయు నెక్కడ వ్రాయఁగలము?)

పైవాక్యములఁ జిత్తగింపుఁడు. ఈ వర్ధనీసమాజమువారు పైవాక్యరత్నములతో నిండియున్న యుపన్యాసమును దొల్లి మెచ్చుకొనియుండియు మఱల నేల యీవ్యాసమును బహూకరించిరో!

శ్రీవీరేశలింగముగారు 'కవిత్రయములో నసేకు' లనుట తిక్కనపైఁ గల గౌరవముచే నాతనిఁ జేర్కొనలేమి. ('కొన్ని విషయములలో' అను దానిని మఱవకుఁడు!)

ఆక్షే. "ఇఁక దీర్ఘసమాసము లన్ననో తెలుఁగుకవితకు వికారములే యని నామతము. కోమలములై మనోహరములై యలఁతి తెలుఁగుపలుకు లుండ...దీర్ఘసమాసమును బ్రయోగించినఁ దెచుఁగున కేమి గౌరవము? ఈసోముని పద్యముం దిలకింపుఁడు.

"గాండీవా రావఘుష్మాఘటితభయ........" ఉత్తరహ. ద్వితీ. 27 ప.

అయ్యలారా! దీర్ఘసమాసయుక్తమైన యీపద్యము నుదాహరించి సోముని వీ రతిమాత్రము దూషించినారు. అచ్చటనే యెఱ్ఱనను వీ రిట్లు పొగడినారు. "నన్నయతిక్కనలకుంబోలె నెఱ్ఱనకును బ్రాయికముగఁ బిచ్చిపిచ్చి యలంకారములయందును దీర్ఘసమాసములయందును నాశ లేదు. అతనిపద్యము లన్నియు స్వభావోక్తిమధురములై 'యలఁతియలఁతితునియలుగఁ' గూర్పఁబడి సుకుమారములై చదువరులచెవుల కమృతంపుఁదుంపురులఁ జిలుకు చుండును.—" ఔరా! నిష్పక్షపాతబుద్ధి! ఎఱ్ఱన 'యలఁతి యలఁతి తునియలుగఁ' గూర్చిన యీపద్యముం గనుఁడు!

"మహాస్ర. కని రుగ్రగ్రాహనక్రగ్రహణఘుమఘుమా
కారకల్లోలడోలా
స్వనన ప్రక్షోభిత కేళీసరభసఫణభృ
చ్చారు జూటాగ్ర జాగ్ర
ద్ఘవరత్నోద్దంచితోద్యత్కట కుటిల మయూ
ఖచ్ఛటాటోపమిథ్యా
జనితార్ద్వారంభశుంభత్సలిలనివహాని
స్తంద్రు రత్నాకరేంద్రున్." నృసిం. తృ. 8 ప.

మఱియు నీ సుకుమారపద్యముం గనుఁడు.—

"మ. స్ర. కని రాపాతాళమూలక్షుతశిఖరిశిఖాకల్పితోత్తుంగ..."
హరి. ఉ. 7. ఆ.

స్వభావోక్తిమధురపద్యముం గనుఁడు!

"స్రగ్ధర. క్షేపిష్ఠప్రేష్ఠశార్కోత్థిత రుచిరసరక్తిష్టసప్తాశ్వదీప్తి..."
హ. ఉ. 8. ఆ.

ఇట్టి అలఁతియలఁతి తునియలు! ప్రబంధపరమేశ్వరుని కవనములో ననేకములు!

మిశ్రకావ్యములయందు మహాకవులు తత్తద్రసోద్బోధకములై యుచితములై యొప్పు పలుపోకలఁ బోవుచుందురు. వారివ్రాఁతలను దెలియనేరని 'ఇంగ్లీష్ తెలుంగు' పండితులు వారిని దూఱుదురు. మఱియు నిరక్షరకుక్షులు నిందింతురు. పూర్వు లేస్థలముల నెట్టిపదములఁ బ్రయోగింపవలయునో యా నిబంధనలను నిండుగ నెఱింగినవారు. అట్టివారి వ్రాఁతలను దెలిసికొనఁ బ్రయత్నించుటనే నేర్వవలసిన మనము వారిని దూఱుటకుఁ దగుదుమా? అవసరము వచ్చినప్పు డేకవి దీర్ఘసమాసమును మానును? చూడుఁడు! తిక్కనసోమయాజి దుర్యోధను నెట్లు వర్ణించియున్నాఁడో! అలఁతితునియ!

స్రగ్ధర. మాళిస్రక్సంగరంగన్మధకరపటలీ మానసాకృష్టివిద్యా
శాలిస్ఫారాబ్జరేఖాంజలిపుటఘటనాచారుఫాలస్థలశ్మా
పాలశ్రేణీ విశాలాంబక కుముదవనీ బాంధవాయత్తచంద్ర
శ్రీలీలాగాఢకాంతిస్మితవదనరుచిస్ఫీతు నాగేంద్రకేతున్."
విరాట. తృ. 78

మఱియు, అఁట జయగు ద్రౌపది, కీచకునిఁ దా నదలించుటను భీమునితో,

"శా. దుర్వారోద్యమ బాహువిక్రమ రసాస్తోక ప్రతాపస్ఫుర
ద్గర్వాంధ ప్రతివీర నిర్మథన విద్యాపారగుల్ మత్పతుల్."

ఇత్యాదిగఁ జెప్పినట్లు కవిబ్రహ్మ వ్రాసియుండ, ద్రౌపదికిని, మగలకును మగఁడగు నర్జునుఁడు, తాను యుద్ధభటుల నధిగించుటను భీష్మాదియోధవీరులతో 'గాండీవా రా' వేత్యాదిగఁ బలికినట్లు సర్వజ్ఞకవి వ్రాసియుండుట ప్రకరణోచితము కాదా?

ఈపద్యమునకును, ముందున్న 'అనుమ ననుచారియై...' అను పద్యమునకును గల భావసందర్భమును గూర్చియుఁ బ్రకరణౌచిత్యముంగూర్చియు మఱియొకప్పుడు ప్రస్తావించెదను. (సావధానముగ సరయువా రవి ప్రకరణోచితములై సోముని సర్వజ్ఞతను దెలుపుచున్నవని తలంపక మానరు.)

ఆక్షే. "ప్రాసముపైన నే దృష్టియుంచి పాండిత్యమును జూపఁ గోరెంచినవానికి రసముపైఁ గన్నుండదు."

(ఇందలి 'పైన' శబ్దజ్ఞానము నటుండనిండు! ఈక్రింది యాక్షేపములయందలి యర్థజ్ఞానము, రసజ్ఞానము, ఔచిత్యజ్ఞానమును గనుఁగొనుఁడు!)

ఆక్షే. "తాను వ్రాయుమాట లనర్థకము లని తలంపఁడు. సోమునియం దీదుర్గుణము ప్రబలిన దనుటకుఁ బై నిదర్శనములే చాలియున్నను మఱి యొండు రెండు చూపెదను.

(1) "కం. ఫాల్గున మాసము మొదలుగ
ఫల్గునసఖుఁ డతులతరతపశ్చరణమునన్

*మృతంపుఁదుంపురులఁ దప్పక చిలుకు నీ

వల్గదరివర్గ హాయఖుర
ఫల్గువు గానీక మనసు పదిలము చేసెన్." (ఉ. హ. ద్వితీ.)

"ఎట్లయిన నుపక్రమించిన 'ల్గ' ప్రాసమును బూర్తిసేయవలయును. కావుననే నిష్ప్రయోజనముగ మూఁడవపాదమున నంత 'పొడవు' సమాసము వేయవలసి వచ్చినది. లేకున్న 'ఫల్గువు' అను పదమే చాంచల్యమును దెలుపుచుండ 'వల్గదరివల్గ హాయఖుర' యను వాక్య న్యాసమున కేమిఫలము?"

మిత్రులారా! 'ఫల్గు' వనఁగాఁ జాంచల్యమఁట! 'మనసు పదిలముచేసెన్' అన్నాఁడు గావున 'ఫల్గు' వనఁ జాంచల్యమై యుండు నని వీరర్థము చేసికొనిరో? లేక ఏ నిఘంటువునం దైన వీరు చూచి యున్నారో, వర్ధనీసమాజపండితులును 'కాఁబోలు' ననుకొనిరి. కాఁబోలు?

'ఫల్గు' శబ్దమున కసార మని యర్థము. 'అసారం ఫల్గు' అని యమరము. అచిరమునైనఁ జూడని వీరు సకలభాషాభూషణుఁ డగు మహాకవి నాక్షేపింపఁ దొడంగుట యక్రమము.

(పరవసించుచున్న కామక్రోధాద్యరిషడ్వర్గము లనియెడు గుఱ్ఱముల డెక్కలత్రొక్కుడుచే నసారము గానీక మనసును గుదురు పఱచుకొనె నని భావము.)

'ల్గ' కారప్రాసముకొఱకు సర్వజ్ఞకవి నిరర్థకపదన్యాస మొనర్చినా? ఇక్కవిసింహునకు 'ల్గ' కార ప్రాసమును బూర్తిసేయుట యొక దొడ్డకార్యమా? చూడుఁడు!

శా. నాల్గుం జెల్లెడి......" ఉత్తరహరి, చతు 53. ప.

'ల్గ' ప్రాసముపై వీరికిఁ గల కోపమును దీర్చుకొన సోముని యెడ వీరు తప్పు నారోపించియున్నారు. గాని యది తప్పు గాక యొప్పే యైనది! కాని వీరు మెచ్చుకొన్న యెఱ్ఱన్నపద్యమును గనుఁడు—

"ఉ. శ్రీస్తనకుంకుమద్రవనిషిక్త భుజాంతరభాగవిస్ఫుర
త్కౌస్తుభరత్ననూత్నరుచిగర్వితనాభిసరోజసౌరభ
ప్రస్తుతమత్తభృంగరవరాగరసోల్బణభోగిభోగత
ల్పాస్తరణుం దలంచు సుకృతాత్ముల పాస్తసమస్తకల్మషుల్."

నృసిం. ద్వితీ. 87 ప.

"నాలవపాదమునకు నొకటియే సమాసము. సోముఁడు 'ల్గ' కొఱకు 'వల్గదరివర్గహాయఖుర' అనునంత 'పొడవు' సమాసము నే వేసినాఁడు గాని, 'స్త' కొఱకెఱ్ఱన యెంతపొడువు సమాసమును వ్రాసినాఁడో కనుఁగొనుఁడు! సమాసమున కేమి? పఱుపును బోధించు 'తల్ప' శబ్దముండఁగా నాయర్థమునే తెలుపు 'ఆస్తరణము'వలన నేమి ప్రయోజనము? ప్రాసలుబ్ధులగువారిబ్బరు కింతే!" అని మీ వలె నే నాక్షేపింపఁగలనా? మిత్రమా! మహాకవుల నాక్షేపింప మన మెంతవారము '(పొడవు? 'వ' కారము 'గ' కారము కాఁగా, పొడగు= దీర్ఘము?)

"క. ప్రాగ్జ్యోతిషంబు గదిసిన
దృగ్జ్యాటంకృతులు లేక దితిజులమీఁదన్
దృగ్జ్యోత్స్న జేవురింపఁగ
దిగ్జ్యాగగనాంతరంబు దివురఁగ నార్చెన్."

ఆక్షే. 'ప్రాగ్జ్యోతిషంబు' అని యుపక్రమించినాఁడు. కావున నిఁక మూఁడు 'గ్జ్యో'లు సంపాదించి వ్రాయకున్న సర్వజ్ఞత్వమునకు లోపము గలుగు నని సోముఁడు తలంచినాఁడు...

కలము నడచినట్లెల్ల వ్రాయువారికిని, ఇట్టి వ్రాఁతలకుఁ దల యూఁచువారికిని బ్రత్యుత్తరము వ్రాయుట వ్యర్థమే. అయినను విద్యార్థు లెవ్వరైనఁ బొరపడుదు రనియు, శ్రీవర్ధనీసమాజమువారికనైన మేలుకొందు రనియు నెంచి సదుత్తరము వ్రాసెదను.

ఇప్పు డాంధ్రదేశముయొక్క దౌర్భాగ్యము మితిమీఱి కవిత్వతత్త్వము క్షీణించియుండుటచేఁ గయితఁ జెప్పఁబూనునిప్పటివారిలో ననేకులు ప్రాసాక్షరములకొఱకుఁ దపస్సు చేయవలసిన దుర్యోగమునకుఁ బాల్పడుచున్నారు గాని,

"చ. వడియును, బ్రాసము న్వెదకువాఁడు కవిత్వముఁ బూని యేమి చెప్పెడి నగుఁబాటగున్..."

అని శంకరకవి చెప్పినట్లు పూర్వకవులకు యతిప్రాసములఁ దడవుకొనవలసిన కర్మ ముండెడిదా? భారతీదేవి వారి జిహ్వాగ్రముల నిలిచి వలసిన పదముల నందించుచుండఁగాఁ బ్రాసాక్షరములను సంపాదించునంతటిక్లేశము వారి కేల? (అ. గ్ర. చింతామణియందుఁ గాని, చాటుపద్యరత్నాకరమునందుఁ గాని మోచర్ల వెంకనామాత్యుని చరితముం గనుఁడు; పూర్వుల కవిత్వమహిమ దెలియును.)

ఆక్షే. "పద్యము ముగిసినఁ జాలునని వ్రాసినాఁడు. కావుననే యౌచిత్య విమర్శనము వెనుకఁ బడినది చూడుఁడు. నరకాసురుని జంప వచ్చి సింహనాద మొనర్చి యుద్ధసన్నద్ధుఁ డగు శ్రీకృష్ణుని మహాక్రూర మగుచూపును జ్యోత్స్నతోఁ బోల్చుటకన్న వేఱ యనుచితము గలదా?"

ఆహాహా! విమర్శన మన్న నిట్లే యుండవలయును! పాఠకమహాశయులారా! పూర్వ మింద్రజాల ముండెడి దని వినుటయే కాని మన మెన్నఁడును జూచి యెఱుంగము. ఇప్పుడు వీరు మహేంద్రజాలమును గనఁబఱచుచున్నారు. ఈజాలమున సమాజపండితులు పడినారు చూడుఁడు? కృష్ణుఁ డంతకుమున్నే సింహనాద మొనర్చిన ట్లెచ్చట నున్నది? అట్లున్నచో 'దిగ్జ్యా గగనాంతరంబు దివురఁగ నార్చెన్!' అను నాలవపాద మేగంగలోఁ గలియును? ఏల యిట్టి వ్రాఁతలు! ఇదే కాదా సోముని దుర్గుణము! పరమపదమున నున్న ఋషివంటి మహానుభావుని నిట్టి యనృతకల్పనములతో నిందింప మన కెట్లొప్పెనో! పద్యమునకే యర్థము దెలిసికొననేరని వీరు తదౌచిత్యవిమర్శనమునకుఁ బూనుట దేశదౌర్భాగ్యము.

మురాదిరాక్షసులను చంపిన పిమ్మట శ్రీకృష్ణుఁడు 'ప్రాగ్జ్యోతిషము'ను గదిసి, యచ్చట 'సదృగ్జ్యాటంకృతులు' లేక, తాను సమరమునకు వచ్చినట్లు దెలియ, దితిజులమీఁద, భక్తత్రాణపరాయణమై ఎప్పుడును వెన్నెలవలెఁ జల్లనై యుండుచూపు (ఆ సమయమున) జేవురింప దిగ్జ్యాగగనాంతరంబు దివురఁగ సింహనాదము చేసె నని

పద్యభావము.

వీరి విమర్శన మనుచితమో, పద్య మనుచితమో యూరయుఁడు. వీరు పొగడిన యెఱ్ఱనగారి యీ క్రింది ప్రయోగముం గనుఁడు—

"వ. అయ్యుగ్ర పశువుల...నవ్వీరుండు ఘోరంబుగా నదల్చి,

"క. నాపిడికిటి కడిఁది పిడుగు
నాపగిదియ దీనఁ దగిలి యంతకుఁ డైనన్
రూపు సెడకుండఁ బోవునె
యీ పాపాత్మకుల మిమ్ము నేల సహింతున్?

"మ, అని యావిష్కృతతీవ్రముష్టి యగుచున్
హాసోజ్జ్వలాస్యంబునన్
కన లుప్పొంగఁగ..................." హరి. పూ. 6 ఆశ్వా.

"చూడుఁడు! ఘోరంబుగా నదల్చి 'ఆవిష్కృతతీవ్రముష్టి యైన శ్రీకృష్ణునకు' యతికొఱకుఁ గాక 'హాసోజ్జ్వలాస్య' మెచ్చట నుండి వచ్చినది?" అని యెఱ్ఱనను నే ననఁగలనా?

పిమ్మట సోముని వచనములనుగూర్చి కొంత వ్రాఁతను వెద లించినారు. పద్యముల విమర్శనము పైరీతిని దేలినదిగదా! వచనముల విమర్శనము నట్టిదే! సోముని వచనములు గతిభేదము గలవై తత్త దుచితస్థలములలో నెక్కొల్పఁబడి యున్నవి. తద్వివరణ మిచట నిరుపయోగము. మఱియు సోముని వచనము లంతసేసి—ఇంకను నంత కంటెఁ బెద్దవియు నగువచనము లెఱ్ఱన హరివంశ నృసింహపురాణము లలోను నున్నవి. ఆయాచోటుల వానిం జూచికొనునది.

"సోముఁడు సమానార్థకము లగుమాటల ననేకములఁ గూర్చె' నని వీ రాక్షేపించుచు, కృష్ణనరకాసురయుద్ధవర్ణనవచనములోని "చలంబుకొని పోరిలోఁ దునుక లయ్యును, దుమురయ్యును...రూపు చెడినం, దిరుగుడుపడి వాహిని చిక్కువడి, చిందఱవందరై మడిసి మల్లామట్టియై,...ఇత్యాదిగాఁ గల కొన్ని వాక్యముల నుదాహరించి, సమానార్థకము లని మొదట వ్రాసినదానిని మఱచి, 'ఇంచుమించుగ నేకార్థకము' లని వ్రాసినారు. 'ఏకార్థకములు' అనుచు మఱల 'ఇంచుమించు' ఏల? మొదటి 'సమానార్థకములు' అనునది యే మయ్యెను! ఈవ్రాఁత కర్థ మేమి?

ఈవచనముఁ జదివినవారు సర్వజ్ఞకవి రచనాసామర్థ్య మనన్య సాధ్య మని తలఁపక మానరు. వీరి కసహ్యముగా నుండిన నుండుఁ గాక! తిక్కనయు నిట్టి వ్రాఁతల వ్రాసియుండెను. ఎఱ్ఱన సోమన ననుకరించెను. శ్రీనాథుఁడు సోముని వచనముఁబట్టి పద్యము నే వ్రాసి కొనెను. ఇట్లే పలువురుకవులు సోముని యీరచన ననుకరించిరి. చూడుఁడు—శంభుదాసుఁడు,

"పోటువడియును, వ్రేటువడియును, ద్రొక్కువడియును, జిక్కువడియును, నలిగులియై, లావుచెడి, చేవ దఱిఁగి, కడంకలు గుడుసు వడి, కడిమి పెంపు వోనాడి..." హరి. పూ. 6 ఆ.

శ్రీనాథుఁడు—సీ. ఫ్రా, అనువుదప్పిరి నొచ్చిరలసి కాపద నొంది రదవద లైరి... హరవి. 3 ఆ. 10 ప.

సారంగు తమ్మయ్య వైజయంతీవిలాసములోని 'శా. ఆవిప్రో త్తము వజ్రపంజరనిభం బై..." అను పద్యమున నెంత పారస్యము గలదో దానికంటె నెక్కుడు సరసత దీనియందుఁ గలదు.

ఆక్షే. 'ఇట్టివానిం గూర్చిన నేమి వ్రాఁత? గోఁత కాక."

అనుప్రాసముల సేవగించుకొను వీరి 'వ్రాఁతగోఁత' ల నేల వ్రాసికొన్నారో! అనుటయే కాని యెవఁడు మానఁగలఁడయ్యా!

సోమునియెడ ననేకము లనౌచిత్యములు గల వని వీరు కొన్నిటిఁ జూపినారు. కనుఁడు!

ఆక్షే. (1)—'నరకాసురుఁడు స్వర్గమునఁ బ్రవేశింపఁగా నందు 'కాశ్మీరనికరంబు కహ్లారపుష్పోపహారంబు లేని గృహాంగణములు' గానవచ్చిన వఁట! సరియే కాని స్వర్గమునకుఁ గాశ్మీరమునకు నాకాలమున నేమి వ్యాపారము నడచుచుండెనో! ఈలోకపుఁజందన మాలోకమునఁ గానవచ్చుటకు!'

విమర్శకునకు దూరదృష్టి, గ్రంథపఠనానుభవము, (వీనికిఁ దగిన) శేముషీవిశేషము ముఖ్యముగా నుండవలయును. ఇవి లేకయే చూచినదానిని దోఁచినట్లెల్ల వ్రాయుచువచ్చుట నవ్వులపా లగుటకే! పైపాదముగల పద్యమును లేకరులు (నష్టభాగములఁ బూరించి) పాడొనరించినారు. దీనిం గూర్చిన విశేషవాదమున కింపుఁ జోటు లేదు. కావున నిప్పు డున్నదానినిబట్టి యైన వీరి యాక్షేప మెంతవఱకు నిలుచునో చూతము:— ('కాశ్మీరనికరంబు' అనుదానిలోని 'నికరము' మాట యటుండనిండు.) 'కాశ్మీర' మనఁగా 'చందన' మఁట! ఈ యర్థ మేలోకమున నున్నదో! (వెనుక నొక 'మేజస్ట్రేటు' గారు 'అలాయము'నకు 'స్పెల్లింగ్' ఏలాగు? 'జాన్సన్సు డిక్షనెరీ' ఏదీ? అనఁగా, 'గుమాస్తా'గారు 'అయ్యా! అది మనుష్యుని పేరువలె నున్నది? అన్నాఁ డఁట!) సరియే, వాదముకొఱకు కాయర్థము నే యంగీకరింతము. ఇఁక స్వర్గకాశ్మీరముల కక్కాలమున వ్యాపారము నడచెనేమో కనుఁగొందము.

స్వర్గమున నుండు దేవతావధూటులు, పసుపు, కుంకుమము (చందనము) మొదలగుమంగళద్రవ్యముల నలంకరించుకొందు రనియా? లేక పూర్వసువాసినులవలె నద్దపుబిళ్లలవంటి మోములతో నుండెడివా రనియా వీరియాశయము? 'ఇంద్రకులవధూటీలలాటికాకుంకుమంబు' ఇత్యాదులను వీ రాక్షేపింపలేదు. కావున స్వర్గమున నవ్వానియునికిని వీ రొప్పినట్లే కదా! పసుపు మొదలగు వానిని నిర్జరులు స్వర్గమునఁ బైరుపెట్టి, నీరుగట్టి, పిమ్మట నెత్తిపెట్టి, యెండఁబెట్టి, ఱోళ్లను బెట్టి, ఱోకళ్లనుగొట్టి, సిద్ధపెట్టుకొను చుందు రందురా? అట్లందురేని కుంకుమము (చందనము) మొదలగు వానిని వా రేల సిద్ధపఱచుకొనరు? ఒండుచోనుండి తెప్పించుకొందు రందురేని వీనినిమాత్రము నట్లేల తెప్పించుకొని యుండరాదు? ఇంతకును వీరిని బాధించినది 'కాశ్మీర' పదము. (కశ్మీరదేశభవము.) దీనింగూర్చి యాలోచింతము.

ఆంగ్లేయప్రభువుల చల్లని పరిపాలనమున నిప్పుడు నానాదేశములనుండి చిత్రవిచిత్రపదార్థంబులతోఁబాటు నానావిధము లగు ఫలవృక్షములు, పువ్వులమొక్కలు, లతలు మొదలగునవి మనదేశమునకు వచ్చుచున్నవి కదా! అట్లే మనదేశమునుండియు నితరదేశము

గడకంటి చూపులఁ గప్పువారు...,
... చతురతర విహారంబును జలుపువారుఁ,
ప్రథమజన్మంబునం దెంతభాగ్యవతులొ,
మగలు మన్నింపఁ జెంపారు మానవతులు."

ఉత్తరహరి. 5 ఆశ్వా.

అని తియ్యనియాలోచనముఁ జేసి తన తలంపును జెలికత్తెలతో వెడల నాడిన దఁట! ఎట్లో పార్వతి యీమాటలను విన్న దఁట! ఎట్లు విన్నదో ఎఱుఁగము!" అని శర్మగారి యాక్షేపము.

ప్రత్యు. ఉషాకన్య పార్వతిచెంతనే యున్నది. పైపద్యమునకు వెనుక నున్న వచనముం గనుఁడు! పార్వతికిఁ జెవు డనుకొంటిరా? ఆక్షేపించుతలం పున్నప్పుడు సమీపమున నున్న వ్రాఁత లగపడవు! ఉషాకన్య యాలోచనమును, ప్రాణసఖులతో నామె తన తలంపుఁ జెప్పుటయు, పార్వతి వినుటయు వీరికిఁ దప్పు లయ్యెనుగదా! ఇప్పట్టున నెఱ్ఱన్న వ్రాఁతను, వీరి మెచ్చును పరికింపుఁడు!

"ఉద్యానవనవిహారానంతరము పార్వతీపరమేశ్వరు లేకాంతవిహారముఁ గోరి స్థలాంతరమున కేఁగిరి. అచ్చట,

ఎత్తుగీ. కడఁకఁ బరమేశ్వరుఁడు తన్నుఁ గౌఁగిలింప,
నతని దోర్మధ్యసరసి నోలాడుచున్న
ఘనతర స్తనచక్రవాకముల నలరు
నంబ నసురేంద్రుకూఁతు రింపారఁ గనియె.

ఉషాదేవి కింకను 'కన్నియతనము.' అందును ముగ్ధమానసము. కావుననే పొంచిచూడ సాహసించినది." అని శర్మగారివ్రాఁత.

సోమునికంటె నెఱ్ఱన నున్నతపీఠమున నెక్కింపఁ దలంపుఁ గొన్న వీరు, ఆరాక్షసకన్యచే నాతఁడు చేయించిన యాపాడుపనిని (తొంగిచూచుటను) ఎట్లు కప్పిపెట్టినారో చూడుఁడు! 'కన్నియతన' మఁట! వయసు వచ్చినతరువాత 'కన్నియ' యైన నేమి?—'పార్వతీపరమేశ్వరులు తలిదండ్రు' లఁట! తలిదండ్రులనుమాత్రము రహస్యక్రీడాసమయమున బిడ్డలు దొంగిచూడవచ్చునా? ఏల వీరి కింత పక్షపాతము? చల్లఁగ నూరకుండక వ్యాఖ్యాన మొనర్ప బయలుదేఱి సమర్థింపఁ బూనినారు! పిమ్మట నెఱ్ఱనయుషకుఁ గలిగిన శువకసంభ్రమమో! 'ఎంత బిగఁబట్టినను గోర్కు లంకురించిన' వఁట! 'పొఁగరొయ్యన నెక్కిన' దఁట!... యౌవనమా? మఱియొకటియా? ఇట్టినాయకురా లెచ్చటనైన నుండునా? ఏమి యౌచిత్యము! ఏమి ప్రదర్శనము!

"ఎఱ్ఱన, చిత్రరేఖ లిఖించి తెచ్చినవారి నెల్ల నుషాదేవితో విరివిగా వర్ణించి చెప్పుచున్నాఁడు. ఈ యప్రస్తుతప్రశంస మన కేల యని భరతఖండములో నున్నవియు, లేనివియుఁ బెక్కుదేశముల పేళ్లను సంగ్రహించి యొక సీసమునిండఁ గూర్చి తన సర్వజ్ఞబిరుదమును సార్థకపఱిచినాఁడు." అని శర్మగారివ్రాఁత.

(ఉపయోగము లేనిచోట నైన నెఱ్ఱన్న వర్ణించెనేని యది విరివిగ వర్ణించి చెప్పుట యగును! చూచితిరా?) ఇప్పు డుషాకన్యకుఁ గావలసినది యనిరుద్ధునిపటము. ఇతరరాజుల పటములను వర్ణించుచుఁ గూర్చున్నచోఁ బాఠకులకు విసువు జనించును. అప్రస్తుతవర్ణనము. తొలుదొల్తనే యనిరుద్ధుని పటము నెదుటఁ బెట్టినచో నౌచిత్యముండదు. ఈ విషయములఁ దలంచి, యాణిముత్యముల కోవవలె దేశముల పేళ్లనన్నిటిని సంక్షిప్తముగఁ గూర్చి తదధిపతులపటములఁ జూపెనని సోముఁడు వ్రాసినది వీరి కెంత వెగటయ్యెనో చిత్తగింపుఁడు! సోముని సీసములోని దేశముల పేళ్లు సంస్కృతాంధ్రగ్రంథములఁ జూపట్టునవియే. వివరణ మేల? "చిత్రపటప్రదర్శనము ప్రబంధపరమేశ్వరుఁ డెంత స్వాభావికముగా వర్ణించెనో కనుఁడు!" అని శర్మగారెఱ్ఱన్నను బొగడినారు. కనుఁడు! ఆస్వాభావవర్ణనము గల పద్యములోని మొదటిపాద మిది!

సీ. పా. "దేవతలను బూర్వదేవతలను జూచి
దేవయోనుల నెల్లఁ దెలియఁజూచి."

ఎఱ్ఱన సత్యఋషి. ఇరువదవ శతాబ్దిని బయలువెడలు విమర్శకులు తనకు నప్రతిష్ఠ దెత్తురని యెఱుంగఁడు. ఎఱిఁగెనేని పైపాదమునందలి యుత్తరదళము నట్లు వ్రాసియుండునా? "భూతోఽమీ దేవయోనయః, కృపీటయోనిర్జ్వలనః" ఇత్యాదులు లేవా యని యాతఁడు తలంచెనే కాని, ఈ 'చూచి-తెలియఁజూచుల' నడుమనే చేర్చినచో నది వికారముగ నుండునేమో యని యాతఁడు తలంపఁడయ్యెను. పాపము! ఈ సత్యకాలపుఁగవి, ఇప్పటి నాగరకాగ్రేసరుల సంగతుల నూహింపఁజాలకపోయెను. చూడుఁడు! బలరామకృష్ణులు నిండుజవ్వనముతో విలసిల్లుచున్న కాలమున నక్రూరుఁడు దేవకీదుఃఖమును దెల్పుచో,

సీ. పా. ... అక్కట! పుత్త్రు లెలమితోఁ గుడిచిన,
చన్నులే యాతల్లి చన్ను లనఘ" హరి. పూ. 8 ఆ.

అని పల్కినట్లు వ్రాసినాఁడు. పైవ్రాఁతలు సోమునివే యైయుండెనేని పట్టఁ బగ్గము లుండునా?

వీరి యుషాపరిణయవిమర్శన మంతయు నిట్లే నిష్పక్షపాతబుద్ధితో వెలుంగుచున్నది. ఈ ఘట్టమున, 'ఆం. భా. వ. స.' వారి పండితుల యఖండపాండిత్యమును దెలుపు విషయము నొకదానిని విన్నవించి యేతద్భాగవిమర్శనమును బ్రస్తుతము గట్టిపెట్టెదను. అనిరుద్ధునియవస్థ నెఱ్ఱన యిట్లు వర్ణించెను:—

సీ. "బలిమికోలున నవ్వ దళుకొత్తినను మొగం
బెల్లఁ దానై యున్న వెల్లఁదనము,
ధీరతఁ దెచ్చికోల్ పొందినఁ బలుకుల
యందు గద్గదిక వాయంగ లేదు,
గరువంపుఁజూపులఁ బురికొని యున్నను
రాగమే తెఱువున రాదు చేరఁ
జేతులు వేడుకచేఁతలకై చక్కఁ
బచరించినను నచ్చుపడదు చేష్ట..." హ. ఉ. 7 ఆ.

శర్మగారు వ్రాసినదానిని 'భళా, భళీ!' యనుటయే వ. స. పండితుల పని.

ఎఱ్ఱన యీ పద్యములోని మొదటిపాదము నిట్లే వ్రాసియున్నచో దాని కన్వయము దేనితో? పొగడుబుద్ధియే కాని యర్థా

న్వయములబుద్ధి యేది? ఇందు మొదటిపాద మెట్లున్నది? తక్కిన వెట్లున్నవి? ఎఱ్ఱన మొదటిపాదము నన్వయము లేకుండ నట్లే వ్రాసెనా? శర్మగారి పాండితి కేమి? మున్నే తెలిసినది! వర్ధనీ సమాజ మహాపండితుల ప్రాజ్ఞత మాత్ర మాచంద్రార్కము నిల్చునదియే! ఏమన, మొదటిపాదమున కన్వయముఁ దెలిసికొనిన శర్మగారు, "రెండవపాదమున యతిభంగము మాత్రమే కాక స్పష్టముగ నర్థమును ఆగుట లేదు." అని యధోభాగమున సూచికను వ్రాయఁగాఁ బై పండితులును 'కాలేదు' అనుకొన్నారు. వీరి కేల యర్థము కాలేదో! చిత్తగింపుఁడు!

ధీరత = ధైర్యము, తెచ్చికోల్ = తెచ్చికొనుటను, పొంది నక్......అని యర్థము. ధైర్యముఁ దెచ్చికొనినను బలుకులయందు గాద్గద్యము తొలంగలే దని భావము.

(ఎఱ్ఱనహరివంశమును బరిష్కరించి ముద్రింపించిన పండితులు, తమకు లభించిన వ్రాఁతప్రతులలో 'ధీరత పొందినఁ దెచ్చికోల్' అనియో, 'తెచ్చికోల్ పొందిన ధీరత' యనియో యుండఁగా, "ఈ 'తికమక' యన్వయ మేల? యతి దప్పినఁ దప్పుఁగాక!" యని స్పష్టార్థమునకై, 'ధీరత దెచ్చికోల్ బొందిన' అని పదములను మార్చిరి గాఁబోలు! పాపము! వా రట్లు మార్చినను వీ రర్థముఁ జేసికొనలేకపోయినారు! ఇట్టి వీరు సర్వజ్ఞుని గ్రంథము విమర్శించుట యనర్థకమే!

ఇఁకఁ గవనంపు సొంపు గనుఁడు! వెల్లఁదనము, పాయంగ లేదు, రాదు చేర, పడదు చేష్ట—ఇవి పాదాంతపదాదులు. "ఇట్టి పద్యమును దిక్కన దప్ప నితరు లెవ్వరును వ్రాయఁజాల రని చెప్ప సాహసించెద" రఁట వీరు! దీనితోఁ బోల్చుకొనుటకై వీ రిచ్చిన తిక్కన పద్య మిది!

సీ. ముదమున నెలమి సొంపొదవి నెమ్మొగమునఁ
దోఁపంగ వచ్చినఁ ద్రోచి త్రోచి
లలి నుల్లసిల్లుచు లలితలోచన దీప్తు
లడర నుంకించిన నాఁగి యాఁగి
సంతసంబున బాలికము లగు చేష్టల
దొడరఁ బూనినఁ జేయు కుడిగి యుడిగి
మనమున నుబ్బుపై మాట నాలుకకు రాఁ
గడఁగిన నాడక కడపి కడపి..."

పై యెఱ్ఱనతిక్కనల పద్యములఁ గనుఁగొన్నవారికి నాయాకవుల రచనాక్రమము విశద మగును. శర్మగారి కంత సాహసశ్రమ మేల? ఎఱ్ఱనపద్యమువంటి దానిని దిక్కనయుం వ్రాయలేఁడు!

వీరు సకలభాషాభూషణుని గ్రంథమున 'ఇతరవిషయకములగు ప్రమాదము లని మూఁడు దోషములఁ జూపిరి. వానిని సంగ్రహముగ విమర్శించెదను.

ఆక్షే. (1)—"శివజ్వరము వచ్చి, బలరామునితోఁ బోరనప్పుడు మాత్ర మితఁడు బలరాముని గదుఁ డను పేర వ్యవహరించుచున్నాఁడు...ఇది ప్రమాద మని చెప్ప నోరు రాదు. గాని సదుత్తరము విచార్యమే."

ప్రత్యు—(a) గదా అస్యాస్తీతి గదః = గదుఁడు = గదాయుధమును ధరించినవాఁడు. (b) గదః అస్య అస్తీతి గదః = రోగము గలవాఁడు (జ్వరము సోఁకినవాఁడు.) ("అర్శ ఆదిభ్యోఽచ్" అను సూత్రమును గ్రహింపునది.) పై వాని నాయా చోటుల ననుసంధించుకొనునది. భాషాభూషణుఁడు గావున శబ్దచమత్కృతిని రుచిమాపెను.

ఆక్షే. (2) "పరంధామపతి" (ప్రథ. 88 పద్య.) "సంస్కృతమున 'పరం, ధామ' యని వ్యస్తముగాఁ బ్రయుక్తమైన పదమును సమస్తముగా భ్రమించి యిట్లు వ్రాసె" నఁట! (వచ్చి కొన్నాళ్లు శుశ్రూష చేసిన ధన్యుఁ డగు నేమో!)

పరం ధామ యస్మిన్ సః పరంధామా—పరం = కేవలము, ధామ = సుఖము, యస్మిన్ సః = దేనియందుఁ గలదో యది, పరంధామా = వైకుంఠలోకము; పరంధామ్నః పతిః.....

పర మనునది కేవలార్థవాచక మగు నవ్యయము. కావున సమాసమందు మకారము లోపింపదు. "పరశ్చత్రావలిఙ్గం కేవలే" అని ఆమరశేషము; 'కేవలే పర మవ్యయమ్' అని నానార్థరత్న "ధామ జన్మ...సుఖ సద్మసు" నానా. మఱియు స్వరాదు లవ్యయములు. వానియందు దీనికి గణనము గలదు. 'పరం' అవ్యయ మనుటకుఁ బ్రయోగములు.

"రసప్రసరనిర్భరాః కవిగిరాం ప్రసారాః పరం ముదం విదధతే హృది ప్రదిమభాజికావ్యామృతైః"

పర మితి కేవలార్థవాచినః హ్యవీత్యనే నాన్వయః (సాహిత్యర. గ్రంథకర్త వ్యా.)

"పుష్పం పరం ధూర్వహామ్..." 'పరం కేవల' మని వ్యాఖ్యాత. (కువల. అతిశ.)

(పరంజ్యోతి, పరంధామశబ్దములు సంస్కృతమునందును, తెలుఁగునందును బ్రయోగింపఁబడి యున్నవి. ఉదా. గ్రంథవైపుల్యహేతువు.)

దీనిని 'ఆంధ్రభాషాభివర్ధనీసమాజము' తప్పని నమ్ముట న్యాయ్యమే!—'వర్ధనీ' ఏలింగము? 'సమాజః' ఏలింగము? రెంటికి సమాసఘటన మెట్లు?

ఆక్షే. (3) "కంటిం గంటి దయానిధిం గుణనిధిం గారుణ్యపాథోనిధిన్, (ఉ. హ. 4 ఆ. 179 ప. 3 పా.)

అనుపద్యమునఁ బునరుక్తిదోష మొండు గన్పట్టుచున్నది. ఇది కవిత్వవేగమునఁ గలిగిన ప్రమాద మనియే చెప్పవలయునుగదా!"

ప్రత్యు. శబ్దరత్నాకరాది సామాన్యనిఘంటువులం జూచి దయాకారుణ్యశబ్దము లేకార్థకము లని వీరు భ్రమపడినారు. ఫల్గుకాశ్మీర శబ్దముల యర్థమునందే పొరపడిన వీరు సూక్ష్మజ్ఞానమును గోరు నిట్టి వానియందు భ్రమఁ జెందుట యన్యాయ్యము గాదు. దయాకారుణ్యశబ్దములకుఁ గల భేదము వాచస్పత్యాది నిఘంటువులయందును, రసతరంగిణ్యాది గ్రంథములయందును వివరింపఁబడి యున్నది. వానిం జూచికొనునది. రెంటిభేదము సంగ్రహముగ వ్రాసెద.

(ఎ) దయ = (1) దుఃఖము నొందిన ప్రాణులవలని జాలి, (2) పరులదుఃఖమునకు నైఁపలేమి,......

(బి) కారుణ్యము = [కరుణస్య (= కరుణాయుక్తస్య, కరుణావిషయస్య వా) భావః] (1) పరదుఃఖప్రహరణేచ్ఛ = పరుల దుఃఖమును బోఁగొట్టవలయు ననుకోరిక,......(2)......

సర్వజ్ఞుఁడు వీని నెఱింగియే ప్రయోగించెను. కవిత్వవేగపుఁ బ్రమాద మిదియా? చూ.

క. "విషయేంద్రియప్రపంచము
  హృషీకమనఁబరఁగు నీ వతీతుఁడవై యు
  న్మిషితముగ నది ధరించుట
  హృషీకేశనామశోభి వైతివి కృష్ణా." ఎ. హ. ఉ. 6 ఆ.

శ్లో. హృషీకాణీన్ద్రియాణ్యాహు, స్తేషా మీశో యతో భవాన్।
  హృషీకేశ స్తతో విష్ణో!, ఖ్యాతో దేవేషు కేశవ!"
  సం. హ. విష్ణు. 88 అ.

అనుదానింబట్టి 'హృషీకేశ' శబ్దమును నిర్వచింప 'ష' కార ప్రాసముతోఁ బద్యము నారంభించెనే కాని కవిత్వవేగమున గణయతుల నెఱ్ఱన ప్రమాదపడె నను నన్ను నిప్పుడు మీరు నిందింపఁగలరా? పై శ్లోకమును సర్వజ్ఞుఁ డెల్లు తెలిఁగించెనో కనుఁడు;

"తే......ఇంద్రియము లగు హృషీకములు పదీశాఖ్య గలిగి, నది హృషీకేశపదము." ద్వి. 207 ప.

సోముఁడు సంగ్రహానైపుణియందుఁ గాళిదాసు!; తెలుఁగు రచనయందుఁ దిక్కనమనీషి!

సంస్కృతమున వ్యస్తముగా నున్న పదము సమస్త మని సర్వజ్ఞుఁడు భ్రమించునా? అతనికి మన కున్నంత సంస్కృతపాండిత్య మైన లేదా? ఏమి వ్రాఁత యిది? ఇట్టివారు మహాకవుల కవిత్వతత్త్వమును విచారించుట భాషాదేవిదౌర్భాగ్యము గాక మఱియేమి"

"ప్రత్యేకవర్ణనములందును సోముఁ డెఱ్ఱనను మించినాఁ డని చెప్ప వలనుపడదు." అని శర్మగారు రెండు పద్యముల నిచ్చిరి. ఆపద్యముల సంపూర్ణచర్చను మాని ప్రస్తుత మొక్కొక్క పాదము మాత్రము విమర్శించెదను.—

ఎఱ్ఱ. సీ. పా. "ఔఁదలఁ బదలేటి తేఁదరఁగలు బోలుఁ
  డగుచందమామ నుయ్యాలలూప.?

సోమ. సీ. పా. "తొలుకాఱు మెఱుఁగులతోఁటలో నాడెడు,
  రాయంచకొదమతో రాయఁజాలి."

(ఇది, పుత్త్రార్థియై తప మొనరించుచున్న శ్రీకృష్ణునకుఁ బ్రత్యక్షుఁ డగు శివునివర్ణనము)

ఎఱ్ఱనపద్యపాదము ముద్దులు గులుకుచున్నది. సోమునిదో! ఊహాతీతమై, ప్రకరణోచితమై, యత్యంతప్రౌఢి గల మహాకవికిఁ దక్క నితరులకు రచింప నలవి కానిదై యలరారుచున్నది. నిపుణముగాఁ బరిశీలింపుఁడు.

ఎవరైన క్షీరఘటమునో, జలకుంభమునో శిరమున నిడికొని యుండ, నందుఁ బ్రతిబింబించు చంద్రబింబమును జూడఁ దటస్థించునేకవియైనను శంభుదాసునిపద్యపాదమును గల్పించి వ్రాయఁగలఁడు. ఎఱ్ఱనగారి యిట్టిరచన నొకదానిని జూడుఁడు.

"చ. సురుచిరపానపాత్రమున సుందరి యొక్కతె కేల నిందుచం
  దురుఁడు ప్రకంపితాంగములతోఁ దిలకించె......" నృసింహ.
  తృ 97 ప.

ఈపద్యమును వ్రాసిన కవివర్యుఁడు పైపద్యము నూహింపఁ గలఁడు. ఇఁక సోమనాథుని పద్యపాదముం గనుఁడు.

ఛాయావిగ్రహప్రదర్శినీ (బయోగ్రాఫ్) యంత్రప్రదర్శనమును జూచినవారు, దాని యొక్కొకరంగమును బ్రదర్శింపఁబడునప్పు డందలి విద్యుచ్ఛకలప్రవాహమును బరీక్షించియుందురు. అట్టివారు తచ్ఛకలప్రవాహద్యుతులకు వేయిమడుంగు లెక్కుడు కాంతులు గల సోముని తొలుకాఱు మెఱుఁగులతోఁట యె ట్లుండునో యూహింపఁగలరు. అట్టి తోఁటలో 'నాడెడు రాయంచ' యఁట! చూడ శక్యము గాక, మనస్సుచేతనే యెఱుఁగఁదగిన యా మెఱుఁగులతోఁటలోఁ దనయాట సయితము దోఁచునట్లు ప్రకాశించు 'రాయంచ' యెట్లుండునో యూహించుట కెట్టిమనోనిశ్చలత యుండవలయునో కదా! ఆరాయంచయో! 'కొదమ' యఁట! ఆహా! సర్వజ్ఞకవీంద్రా! అట్టి 'రాయంచకొదమతో రాయఁజాలిన' వెల్పును పరంజ్యోతిని హరిహరనాథభక్తుఁడ వగు నీవును, అచ్చటి శ్రీకృష్ణభగవానుఁడును, ఆతనితో నున్న యనిమిషులును, దివ్యదృష్టి గల సంయమీంద్రులును తేఱి చూడఁగలరు గాని తక్కినవా రూహింట్లూహించుట కైన శక్తు లగుదురా?

శ్రీకృష్ణునంతటివాఁడు తప మొనర్చుచుండ వర మీయ నేఁగుదెంచు పరమేశ్వరుఁడు, 'నీలతోయదమధ్యస్థము' లగు 'విద్యుల్లేఖా' పరంపరల కాంతిపుంజములం దలపించుచు, "ఎవ్వని కాంతియుం దినూర్యచంద్రులు మెఱుఁగుఁడుబుడువుల ట్లెఱుఁగఁబడుదురు"

ఇత్యాదివాఙ్మనసాతీతము లగు మహిమలను వర్ణించుపద్యములను జ్ఞప్తికిఁ దెచ్చుచుఁ బ్రత్యక్షుఁ డయ్యె నని వర్ణించుట ప్రకరణోచిత మగును గాని, వీథులలోఁ బందిళులక్రింద నాడఁబడు పార్వతీపరిణయనాటకములోని

"గంగాధరుఁడు వచ్చెను— తలపై నెలవంక యొప్ప, గంగాధ—"

అని పాడుచు వచ్చు పాత్రము నెదుటఁ దోఁపించు వర్ణనము సమయోచితమా? అందు విశేష మేమి యున్నది? ఎట్టిచోట్ల నెట్టి వర్ణన మొనర్పవలయునో యెఱిఁగినవా రాంధ్రకవులలోఁ దిక్కన సోమన లిరువురే! నన్నయయు వారికి దీటు గాఁడు! చూడుఁడు! కశ్యపప్రనిభార్య లగు కద్రువయు, వినతయు సముద్రతీరమున కేఁగి సప్పు డచ్చటఁ గానవచ్చిన దేవతాశ్వమును నన్నయతిక్కన లిట్లు వర్ణించిరి:—

నన్నయ—

మ. "వివిధోత్తుంగతరంగఘట్టనచలద్వేలావనైలావలీ
  లవలీలుంగలవంగసంగతలతాలాస్యంబు లీక్షించుచున్
  ధవలాత్ముల్ సని కాంచి రంత నెదురం దత్తీరదేశంబులం

దవదాతాంబుజఫేనపుంజనిభ నద్యశ్వోత్తముం దవ్వులన్.

ఆదిప. ద్వి. 81 ప.

తిక్కన—

"చ కరువునఁ బోసిరో విధుని కాంతి, సుధాబ్ధితరంగఁ దెచ్చి గం
డరు వ్రసరించిరో, హరజటాస్థలికిం దొడ వైనయేటిపె
న్నురువునఁ జేసిరో యన మనోజ్ఞ సితచ్ఛవి నుల్లసిల్లు నుం
దరతురగోత్తమంబు దవుదవ్వులఁ గాంచిరి చారులోచనల్"

అను. ప్ర. 188 ప.

పై రెండుపద్యములం గనుఁడు! తిక్కనది యూహాతీత మగు వర్ణన మని తెలియవచ్చును!

బదరికాశ్రమవర్ణనము గల పద్యములు కైలాసయాత్రాఘట్ట విమర్శనమునఁ జేర్పఁబడినవి.

పిమ్మట వీరు సోమునికవిత్వమును గొంత పొగడినారు. అహా గడునందును దొల్లిటిప్రేమను విడువలేదు. అందలి యొకవిషయమును మాత్రము మీకు విన్నవించెదను.

"శ్రీకృష్ణునితో భూదేవి చెప్పుకొనువాక్యము లెంతయు మనసు కరఁగునట్లు వ్రాసినాఁడు. చూడుఁడు.

'అకట! యిచ్చినవాఁడు దశ్యంబ, కొన్న
వాఁడు దయ్యంబ దీనికి వగవ నేల?
కాలపాకంబుఁ దప్పింపఁ గమలనాభ!,
నా భయార్తప్రలాపంబునకుఁ దరంబె?"

ఆత్షే. "ఇట్టి రసపూర్ణఘట్టములఁగూడ నితఁడు సహజమగు ప్రాసలోభమును విడనాడు పుణ్యమునఁ బోఁడయ్యె." అని యద్ధో భాగమున సూచించినారు. (ఇది పొగడులోఁ దెగడు.)

చూచితిరా? ఒకశబ్దములోని యక్షరముల జతచెంత దాని వంటిది మఱి చేరరాదు. చేరనేని యది ప్రాసమే! ఆహా! ఏమి! నాగరకతాభివృద్ధి మిన్నంటుచున్నది!

"జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి నరం నరంజయతి"

భర్తృ. మూర్ఖప. 2 శ్లో.

ఇందలి యనుప్రాసము నీతి కేమి భంగమును దెచ్చినది!

ఘంటాకర్ణుఁ డెట్టివెన్నుఁడో దానియన్వయమేమో కైలాస యాత్రాఘట్టవిమర్శనమునఁ జూడవచ్చును.

(ఈ రీతిని వీరివ్యాస మంతయు ముక్కవోనిముక్కలతో వెలుఁగుచున్నది!)

ఎఱ్ఱనసోమనల హరివంశములయందలి నరకాసురకథ, సత్యభామా యుద్ధము, విప్రుఁడు పుత్త్రరక్షణమునకై కృష్ణునిఁ బ్రార్థించుట, రుక్మిణీపుత్త్రప్రార్థనాఘట్టము, ఘంటాకర్ణోపాఖ్యానము, హరిహరాభేదతత్త్వవర్ణనము మొదలగువానిం జదివి రసగ్రహణపారీణు లుభయ కవికవితాతారతమ్యమును నిర్ణయించుకొందురుగాక!

ఎఱ్ఱనహరివంశములోని "వలవంతసంతాపము......" అను పద్యము నుదాహరించి శ్రీశర్మగారు "సోముని గ్రంథ మంతయు వెదకి చూచినను నిట్టిసహజభావపోషణమును బ్రతిపాదించుపద్యరత్నము దొరక" దని వ్రాసియున్నారు.

ఎఱ్ఱనగ్రంథము రత్నఖని. దానిని త్రవ్వి వెదక నందు రత్నము లుండు టబ్బురమా? సోముని గ్రంథము రత్ననిధి. అందు రత్నములే కాని గులకరాలును, మంటిబెల్లలును గానరావు.

ఎఱ్ఱనపద్యరత్నము సోముని గ్రంథములో వెదకినను దొరకదు గాని సోమునిపద్యరత్నము లెఱ్ఱన గ్రంథములో వెదకకయే దొరకు చున్నవి! చూడుఁడు! బాణాసురుఁ డీశ్వరుని యుద్ధభిక్షముగ వేఁడు సందర్భమున సోముని గ్రంథములో నున్న

"సీ. నిండారఁ దెగఁగొని నిగిడించుతూపుల వైరిమర్మంబులు
వ్రచ్చివ్రచ్చి........" అను సీసమును,

"క. చేతులకసి వోఁ గయ్యము........" అనుకందమును ఎఱ్ఱన గ్రంథములో నున్నవి! సోముని యందలి గౌరవముచేతనో, ఆపద్యములమీఁది ప్రీతిచేతనో యెఱ్ఱన్న వానిని దనపొత్తమునఁ జేర్చుకొనెను. అట్లు కాదందురేని, చిత్రకళాకౌశలము చాలని యెఱ్ఱన్నపై జాలిఁగొని యేలేఖకమహాశయుఁడో సోముని గ్రంథమునుండి యెత్తి యీతని పొత్తమున ననుగ్రహించియుండును. దీనింగూర్చిన విశేష చర్చ మఱియొకప్పుడు చేసెదను. (శ్రీవీరేశలింగముగారి వ్రాఁత వ్రాఁతప్రతిని తంజావూరుప్రతిని కనఁగలిగినవారు పై విషయమును గూర్చి సంశయింపరు.)

ఈరీతిగాఁ దమవ్యాసమును జాఁగించి శర్మగారు "ఆంధ్రవాఙ్మయసామ్రాజ్యమున నాచనసోమనాథునకు నమాత్యపద మీఁదగు నని నా యాశయము." అని వ్రాసి, యంతతో నేమి తలంచిరో 'అనఁగా ద్వితీయస్థాన మనుట' అని వ్యాఖ్యానము నొనర్చుకొన్నారు. సోమనాథున కేస్థానము నిచ్చుట కైనను మన మెంతవారము? ఆతని కంటె నధికుఁడుగదా ఈయఁదగినవాఁడు! ఆతనికి నందుఁ గలస్థానమును దెలిసికొనఁగలుగుదుమేని యదియే పదివేలు! అతని కిచ్చుటమన మమాత్యస్థానము నిచ్చినను, 'బంట్రోతుపని' నిచ్చినను, అతనిహరిహరనాథస్థాన మాతని కెట్లును దప్పదు! అతఁ డీతుచ్ఛపదమును గైకొన మఱలిరాఁడు! అచ్చట నాతఁడు నిరతిశయసుఖము ననుభవించుచుండ, మన మిచ్చట నాతనింగూర్చి యేమేమో వ్రాసికొనుచున్నాము!

నాచన సోమనాథునిపైఁ జేయఁబడిన దోషారోపణము భ్రమప్రమాదకల్పిత మని మనము దెలిసికొంటిమి. ఇప్పుడు 'ఆంధ్రవాఙ్మయమున నాతనిస్థానము'ను దెలిసికొనఁ బ్రయత్నింతము. అట్లు ప్రయత్నించుటకు మున్నుగ నాతనిగుణములఁ గొన్నిటిఁ దెలిసికొనుట న్యాయ్యము. కావునఁ బైవిమర్శనము నంతయుఁ జిత్తగించిన పాఠక వర్యులను, సంగ్రహ మగు నీక్రింది విజ్ఞాపనము నయితము పరీక్షింప వేఁడుచున్నాను.

నాచనసోమనాథమహాకవి, 'ఆంధ్రవ్యాసమహర్షి' యగు తిక్కనసోమయాజికిఁ బ్రియశిష్యుఁ డనియు, 'ఆంధ్రకాళిదా' సని యుఁ జెప్పఁదగినవాఁడు. సకలవిద్యాపారంగతుఁడు. ఇతని గ్రంథము నందు భారతములోని కొన్నిభాగములను మించునవీనగుణము లనే

కము లున్నవి. "ఈతఁడు తిక్కనయం దపారగౌరవము నుంచి, యాతనివలెఁ గవిత్వము చెప్పనెంచి తత్ప్రయత్నమును బరిపూర్ణముగ నెఱవేర్చుకొనెను." అని శ్రీరామకృష్ణకవిగారు వ్రాసినది నిక్కము. మఱియుఁ గొన్ని విషయములలో నీతని 'గురువును మించినశిష్యుఁ' డనియుఁ జెప్పనొప్పును. అవి మృదుమధురపదప్రయోగములతోఁ గూడినశైలి లోనగునవి. ఈతనిపద్యములు, వినువారికి, భాషాదేవి విపంచీనినాదముంబోలె, మహదానందముఁ గూర్చుచుండును. ఏయే స్థానముల నేయేపదముల నేయేలోకోక్తులఁ బ్రయోగించిన, నాయా కథాభాగములలోని విషయములు చదువరులహృదయముల నచ్చొత్తింపఁబడినట్లుండి హాయిం గూర్చునో, ఆప్రయోగములను జక్కఁగ నెఱింగినవాఁడు. వేసవి తెరువరికి సెలయేఱుంబోలెఁ జదువరికి నీతని కవిత యెనలేనిసుఖము నొడఁగూర్చును. శంభుదాసుఁడును, శ్రీనాథుఁడును ననేకస్థలంబుల నీతనికల్పనలను, పదపద్యంబులను, భావంబులను ననుకరించి రన నీతనియౌత్కృష్ట్యము వేఱ నుడువ నేల? అందు "సీసమునకు శ్రీనాథుఁడు" అను శ్రీనాథునిప్రఖ్యాతిలతకు సోముని గ్రంథమే యాలవాలము. (దీనింగూర్చి వేఱొకగ్రంథమునఁ బ్రస్తావించెదను.) ఈతనింగూర్చి యెక్కుడుగ వ్రాయక, శ్రీమాన్ వన ప్పాకము అనంతాచార్యులవారిచేఁ బ్రకటింపఁబడుచువచ్చిన వైజయంతీపత్రికయందు 'ఉత్తరహరివంశము'నుగూర్చి వ్రాయఁబడిన విమర్శనములోని కొంతభాగము నిచ్చట నుదాహరించెదను.

"ఇట్టి యుద్గ్రంథమును...ముద్రించి లోకవ్యాపకముఁ జేసిన వీరేశలింగముపంతులుగా రిదివఱకు శతాధికగ్రంథములు వ్రాసి పొందిన గౌరవముకంటె దీని ముద్రించుటచే సంపాదింపఁగల కీర్తియ వేయిమడుంగు లెక్కువ యని మాయభిప్రాయము...ఈకవి సర్వజ్ఞుఁడైనను ఇతనికి వేదాంతమునందుఁ గలప్రజ్ఞ యపార మనియుఁ దోఁచుచున్నది. ఇతఁడు కేవలపుస్తకవిద్యలయందె కాక వాత్స్యాయనోక్తంబులగు చతుష్షష్టికళలయందును గుశలుఁ డని యితనిగ్రంథము వేయివిధంబులఁ జాటుచున్నది. ఇతఁడు పుట్టుకవి. లోకస్వభావము చక్కఁగా నెఱిఁగినవాఁడు. అపారమైన భావనాశక్తి గలవాఁడు. ఆంధ్రభాషయం దెల్లనితఁ డొక్కఁడే పదవాక్యప్రమాణజ్ఞుఁడు. ఏకవియు నూహింపని యనేకవిషయముల నీతఁడు పాటించియున్నాఁడు......"

(ఈపత్రిక నిన్న మొన్న పుట్టినది గాదు! ఇరువదేండ్లక్రిందటిది!)

అజ్ఞుఁడ నగు నాకుఁ దోఁచిన 'ఉత్తరహరివంశములోని రచనావిశేషముల'లో నొక్కపద్యమునందలి పదప్రయోగౌచిత్యమును గూర్చి యొండురెం డుదాహరణములు మాత్ర మిచ్చట నిచ్చి ప్రస్తుతవిషయమునకు వచ్చెదను.

1. (ఎ) "మ. ధనదాంతఃపుర తారహారములు, యాదఃపాలబాలాఘన
స్తనకాశ్మీరము, ధర్మరాట్కులవధూసంవ్యానకౌశేయమున్
దనుజేంద్రారివరావరోధదయితాధమ్మిల్లమాల్యంబులున్
గినుకం దెచ్చి ఘటింపఁజూచు జయలక్ష్మినిత్యునై పథ్యమున్"
ప్రథ. 16 ప.

నరకాసురుఁడు దిక్పతులసతులయలంకారములఁ దెచ్చి, వానితోఁ దనజయలక్ష్మిని గైసేయఁ జూచుచున్నాఁడు. కవి, వానిదృష్టి నప్పుడు దిక్పాలసతులకడకు నుత్తరమునుండి (ధనాధిపుని దిక్కునుండి) తూర్పునకుఁ (అప్రదక్షిణముగ) బోనిచ్చినాఁడు. ఏల? వాని దిగ్విజయము శాశ్వతము కాదు!—అనఁగా జయలక్ష్మి వానికడఁ దడవుండదు! ఈపద్యము మొదలుకొని, యాగభాగములకై మునీంద్రులను నరకుఁడు బాధించుపద్యమువఱకుఁ గలఘట్టమంతయు సోమనాథకవీంద్రుని రచనాసామర్థ్య మనన్యసాధ్య మని చాటుచున్నది.

(బి) నరకునితో దేవేంద్రుఁడు సమర మొనర్చుచుండ నాతనికిఁ దోడుగా వచ్చినలోకపాలుర రాక నప్రదక్షిణముగాఁ గవి దెలుపుచున్నాఁడు.

తే. "వచ్చె యక్షగుహ్యకులతో వైశ్రవణుఁడు.
దోఁచె దారుణభుజగయాదోబలముల
తోడ వరుణుండు, కాలమృత్యువులతోడ,
నడచె దండధరుండు దానవులమీఁద." 24 ప.

ఇందు దేవతలయపజయము సూచింపఁబడినది.

(సి) మఱియు నరకుని నోటనుండి వచ్చిన యీక్రిందిపద్యముల యందలి విశేషముల నరయుఁడు:

(ప్రదక్షిణ)

ఉ. "ఆలలితాంగిఁ జూచి నరకాసురుఁ డిట్లనుఁ బాకశాసనుం
డాలములో ననుం గదిసి యంతక పాశి కుబేర యుక్తుఁడై
తోలుపులం బడెన్..................." ప్రథ. 61 ప.

(అప్ర)

మ. "అవె సుత్రామరథంబు లల్లవె కుబేరానేకపశ్రేణు ల
ల్లవె వార్ధీంద్రతురంగమంబు లవె ప్రేతాధీశవీరావళుల్..."
ప్ర. 63 ప.

(ప్రద.)

చ. "అవు నిది వోలు వాసవుఁడు, నంతకుఁడు, న్వరుణుండు, పార్వతీ
ధవసఖుఁడుం బ్రతాపమునఁ దత్పద మేలుదుగ......" 80 ప.

(అప్ర.)

మ. "పాశిం బాఱఁగ దోలి, యంతకు దిశాపట్టంబుఁ గారించి, పూ
ర్వాశాధీశ్వరు వెన్నడిం జని ధనాధ్యక్షు న్విభాళించి..."
ప్ర 91 ప.

ఈఘట్టమున నెత్తినపద్యము లిట్లున్నవి.

మ. "వరుణుం దోలితి నర్థపుం జదిపితి న్వైవస్వతుం గెల్చితిన్
హరిఁ బోఁజోపితి సేన యీశ్వరుఁడ..."ఎ. హ. ఉ. 4. ఆ.

చ. "యముఁడు, కుబేరుఁ, డర్థపతి యాదిగఁ గల్గినదేవకోటితో
సమరవరేణ్యు నూర్జితభుజాతిశయంబున భగ్నుఁ జేసి..,"
ఎ. హ. ఉ. 4 ఆ.

ఇందు దిక్పాలురు గణయతిప్రాససంబద్ధు లయినట్లు మీరు గ్రహింపఁగలరు. మఱియు కుబేరుఁడు—అర్థపతి—వీ రెవ రెవరు? అగ్గినిప్పులవలె నున్నారు? (ఇది యెత్తినవ్రాఁత గాదు. శర్మగారి మెచ్చులోఁ బడిపోయినది. 'అధిపతి'అనియే యెత్తినవ్రాసెను.)

హిందీ భాష

కో. శఠకోపాచార్యులు గారు

ప్రస్తుతము మన హిందూదేశములో ననేకభాషలు వాడుకలో నున్నవి. వీనిలో నింగ్లీషు మొదలగు నొకటి రెండు తప్ప తక్కిన భాష లన్నియు దేశీయములే. అనఁగా నివి యీదేశపు భాషల నుండియే జనించి హిందూదేశపు జనుల గృహములందు తరతరములుగా వాడఁబడుచున్నవి. వీనిలో ముఖ్యమైనది హిందీభాష. హిందీని మాతృభాషగా నుపయోగించు జనులు మన దేశమందలి యితరభాషను మాటాడువారికన్న నధిక సంఖ్యాకులుగా నున్నారు. కొంతకాలమునుండి హిందీభాషను మన దేశమున సామాన్యభాషగాఁ జేయుటకుఁ బ్రయత్నములు సలుపఁబడుచున్నవి. మహాత్మాగాంధిగారి యాందోళనమునకు నాయకత్వము వహించినది మొదలీ యుద్యమమునకు నూతనశక్తియు ప్రాముఖ్యమును కల్గినవి. కాన హిందీభాషయొక్క యుత్పత్తిస్వరూపములను కొంతవరకు తెలిసికొనుట యుపయోగకరముగా నుండును.

ప్రతిభాషయును కాలక్రమమున శబ్దజాలమునందును ప్రకృతి ప్రత్యయ నిర్మాణమునందును మార్పులు కలుగుచుండుట స్వాభావికముగా నున్నది. ప్రస్తుతపు ఇంగ్లీషుభాష జర్మనీదేశమందలి ట్యూటానికుభాషనుండి ప్రాచీనాంగ్లభాషగా మారి తరువాత కొంతకాలమునకు మధ్యకాలపు ఆంగ్లరూపమును వహించి యిప్పు డాధునికాంగ్లమను పేరఁ బ్రసిద్ధమై యున్నది. పూర్వము యూరపుఖండమంతటను వ్యాప్తమై యుండిన లాటినుభాష క్రమముగా చాలమార్పును జెంది చివరకు ఇటాలియను ఫ్రెంచి మొదలగు భాషల రూపమున నిప్పుడు నిలిచియున్నది. ఇట్లే మనదేశమందలి యాద్యార్యభాష కొన్ని వందల సంవత్సరములకు తన ప్రథమస్థితిని మాని నూతనాకారమును వహించినది. ఈ భాష క్రమముగా భరతఖండ మంతటను వ్యాపించి వృద్ధినైన కొలంది నొక్కొక్క ప్రాంతమందలి భాషకు కొన్ని ప్రత్యేక లక్షణములు కలిగినందున నార్యభాషయందు కాలభేదమును బట్టియే కాక ప్రాంతభేదమును బట్టి కూడ వ్యత్యాసము కలిగెను. ఆర్యభాషకు మనదేశమున ప్రథమమున నుండిన స్థితి ఋగ్వేదమునందలి సంహితాభాగముయొక్క భాషాశైలిని బట్టి తెలియుచున్నది. ఈభాష కొన్ని శతాబ్దములకు కొంతవరకు మారిపోయెను. ఈద్వితీయస్థితి ఋగ్వేద బ్రాహ్మణములందును యజుస్సామసంహితలందును గానఁగును. తరువాత కొంతకాలమునకు రచింపఁబడిన యజుస్సామ బ్రాహ్మణములయొక్కయు నధర్వవేదముయొక్కయు వాఙ్మయనిర్మాణము ఋక్సంహితయందలి భాషాశైలికన్న నింకను మారిపోయెను. అందువలన వేదభాషాచరిత్రమునందే మూఁడు ప్రత్యేకపరిస్థితులు కానవచ్చుచున్నవి. వీనిలో నింతమార్పు కలుగుటకు కొన్ని శతాబ్దముల కాలము పట్టియుండవలెను. వేదముల కనంతరము ఋషులచే రచింపఁబడిన సూత్రముల శైలి వేదశైలికిని నాధునికసంస్కృతశైలికిని మధ్యస్థముగా నుండు నని చెప్పవచ్చును. సూత్రవాఙ్మయమున నాధునికసంస్కృత వ్యాకరణ విరుద్ధప్రయోగము లార్షము లను పేరఁ బరగుచున్నవి. ఆర్షప్రయోగములు శ్రీమద్రామాయణ మహాభారతములందుఁ గూడ నచ్చటచ్చట గాన్పించుచుండును. వేదకాలపు ఆర్యభాష క్రమముగా మార్పుఁ జెంది ప్రస్తుతకాలపు సంస్కృతముగా పరిణమించెను. ఈ మార్పు కలిగిన సమయమున సంస్కృతభాషకు వాఙ్మయమున నుండవలసిన నిబంధనలు పాణినిమహర్షిచే నిరూపింపఁబడెను. వీరు రచించిన యష్టాధ్యాయి యను సూత్రగ్రంథమందు వేదభాషకును కావ్యాదులభాషకును గల భేదము కూడ స్పష్టము కావింపబడెను. గ్రంథసముదాయమందలియార్యభాష శతాబ్దములు గతించినకొలఁది నూతనరూపమును వహించుచుండ నీభాషయే సామాన్యజనుల ముఖములందు మరియొకరూపముఁ దాల్చెను. గ్రాంథికభాషయందు క్లిష్టములును సామాన్యజనులకు దురవగాహములు నగు నిబంధన లధిక మయ్యెను. సామాన్యజనులు వ్యాకరణనియమములను కొంతవరకు విడిచియు కఠినము లగు నక్షరముల నుచ్చారణయందు సులభములుగఁ జేసికొనియు వాడుచుండిరి. ఇట్లు గ్రాంథికభాషకును గ్రామ్యభాషకును జనించిన భేదము రానురాను మిక్కిలి యధికమై తుదకు రెండును వేఱువేఱు భాష లయ్యెను. ఈ గ్రామ్యభాషయే ప్రాకృతము. ఒకమహాదేశమందు వివిధప్రాంతములందలి సామాన్యజనులు తమ భాషను ఏకరీతిగ నుచ్చరించుట సంభవింపదు. హైదరాబాద్ గంజాం గుంటూరు చెన్నపురి మొదలగు స్థలములందలి తెలుగుజనులు మాటలాడు స్వభాషయందు మాండలికభేదములు కలిగియున్న సంగతి మనకు తెలిసియే యున్నది. ఇట్లే ఆర్యావర్తమున నసంఖ్యాకు లగు జనుల స్వభాషగా నున్న ప్రాకృతమందును ఆ యా ప్రాంతములందలి శీతోష్ణపరిస్థితులను బట్టియు నచ్చటి యనాగరకజనులయొక్కయు ద్రావిడులయొక్కయు భాషల సంపర్కమును బట్టియు నార్యద్రావిడాదిజాతిమిశ్రణము వలన జనుల ముఖనిర్మాణమునందు మార్పులు కలుగుటవలనను ప్రాకృతభాషయందుఁ గూడ భేద మేర్పడెను. ఈభేదము కాలము గతించినకొలఁది నధిక మగుచుండెను. ఈప్రాకృతభాష లన్నియు నార్యభాషయొక్క పుత్రిక లని చెప్పవచ్చును. వీనిలో జ్యేష్ఠపుత్రిక యగు పాళీభాష క్రీస్తుకు పూర్వము ఆఱేడుశతాబ్దములనుండియు కాశీ ప్రయాగప్రాంతములందును మగధదేశమందును దేశభాషగా నుండెను. ప్రసిద్ధధార్మికసంస్కర్త యగు బుద్ధుఁడు పాళీయందు మతబోధఁ జేసినందునను తరువాత నశోకుఁడు మొదలగు బౌద్ధులు పాళీభాషను స్వధర్మవ్యాపనమున నుపయోగించుచుండినందునను ఇతరప్రాకృతముల కన్న నార్యభాష నధికముగఁ బోలియున్నందునను ప్రాకృతభాష

లన్నిటిలోను పాలీ ప్రాముఖ్యము వహించెను. శౌరసేని మాగధి మొదలగునవి ప్రాకృతముయొక్క యితరము లగు ప్రాంతిక భేదములు ఈభాషలందు క్రమముగా నెక్కువమార్పు కలుగుచు వచ్చెను. సంస్కృత నాటకములందలి పాత్రలలో సామాన్యజనులకు ప్రాకృతభాష లుపయోగింపఁబడుచువచ్చెను. కర్పూరమంజరి మొదలగు ప్రత్యేక ప్రాకృత గ్రంథములుకూడ నప్పుడప్పుడు లిఖింపఁబడుచువచ్చెను. వీనియర్థము గ్రహించుటకును శౌరసేని మహారాష్ట్రి మొదలగువాని పరస్పర భేదమును గమనించుటకును ప్రాకృతవ్యాకరణములు రచింపఁబడెను. సుమారు క్రీ॥ శ॥ పదవశతాబ్దమునకే ప్రాకృతభాషలయందు కలిగిన వ్యత్యాసము చాల నధికమై యవి నూతనభాషలుగా నెంచుకొనవలసివచ్చెను. ఇవియే హిందూదేశమందు ప్రస్తుత ముపయోగింపఁబడు నార్యభాషలు. ఇవి ఋగ్వేదకాలపు టార్యభాషకు మనుమరాండ్రని చెప్పవచ్చును. వీనిలోఁ గొన్ని మాండలిక భేదములు కలిగియున్నను ఏడు ముఖ్యభాషలుగ లెక్కవేయవచ్చును. పంజాబీ సింధీ మరాటీ గుజరాతీ హిందీ ఉరియా బెంగాలీ అస్సామీ భాషలాయా ప్రాంతములందు వాడుకలో నున్నవి. హిందూస్థానీ కూడ నార్యభాషలలో చేరిన దనుటకు సందేహము లేదు. దీనినే మహమ్మదీయులు ఉర్దు అను పేర నుపుచున్నారు. ఈభాషలో అరబ్బీ పారసీక పదములు వందలకొలఁది చేరియున్నందున కొందఱిది యార్యభాష కాదని పొరపడుచున్నారు. అయిన నిది హిందీయొక్క శాఖామాత్రమే కాని ప్రత్యేకభాష కానందున నిందు వేఱుగా చేర్కొనలేదు. దీని ప్రకృతిప్రత్యయనిర్మాణాది వ్యాకరణపద్ధతులును క్రియాసమూహమును సంఖ్యానామములును సర్వనామములును హిందీభాషలోనివే కాని వేఱు కావు. భాషాస్వభావమును కనుఁగొనుట కివియే ముఖ్యగమకములు. ఇట్లే ఆంగ్లభాషయం దధికభాగము లాటినుపదములతో నిండి యున్నను అది జర్మనుభాష (Tutonic) తో సంబంధించినదిగా నంగీకరింపఁబడినది. తెలుఁగు మళయాళము మొదలగు వాఙ్మయములలో సంస్కృతశబ్దము లనేకము లున్నంతమాత్రమున నవి యార్యభాషలు కాక వాని ప్రత్యయనిర్మాణసర్వనామసంఖ్యాపదములను ద్రావిడభాషలుగనే శబ్దశాస్త్రజ్ఞులచేత నిశ్చయింపఁబడినవి. తెలుఁగునకు సంస్కృతమాద్యప్రకృతి యనియుఁ బ్రాకృతము ద్వితీయప్రకృతి యనియుఁ గొందఱు వైయాకరణులు పడిన యభిప్రాయము ప్రమాదజనిత మనుటకు సందేహము లేదు. మనదేశపు పశ్చిమప్రాంతమునుండి వానివరుసను బట్టియు పరస్పరసాదృశ్యమును బట్టియు వాని క్రమము పైవిధముగా నేర్పఱుపఁబడినది.

ఈభాషలకు ప్రత్యేకలిపి కూడ నేర్పడియున్నది. అందువలన నీభాషలకు పరస్పరభేద మెక్కువ యగుచున్నది. ఇందొక భాష వారు మరియొక భాష నేర్చుకొనుట కెక్కువ కష్ట మగుచున్నది. వీనిలో హిందీకి మరాటికిని నాగరలిపి వాడఁబడుచున్నది. ఈభాషలన్నిటికి నన్యోన్యసంబంధము చాల కలదని వేఱుగ చెప్ప నక్కఱ లేదు. వీని కన్నిటికి మూలభాషవే యొక్కటియే. అదియుఁగాక వీనియందు సంస్కృతపదములు విరివిగా నుపయోగింపబడును. వీనిలో హిందీభాష ప్రధానమైన దనుటకు సందేహము లేదు. దీనికిఁ గల స్వాభావికసదుపాయములను బట్టి భరతఖండ మంతటను దీని సామాన్యభాషగాఁ జేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. దీని పరిస్థితులును అవి యెట్లు హిందీ సామాన్యభాష యగుటకు సహకారులగునదియు నందుల కేమైన బాధకము లున్నవా యనువిషయమును వాని నెట్లవలకు తొలఁగించుటకు వీలు కలుగునదియు పరిశీలింతము.

పధ్యస్థితి హిందీభాష ముఖ్యముగ నార్యావర్తమునందలి సంయుక్తప్రదేశమునందును విహారప్రాంతమున కొంతవఱకును మధ్యరాష్ట్రముయొక్క యుత్తరభాగమునను డిల్లీప్రాంతమునను గల జనులకు స్వభాషగా నున్నది. ఈభాగ ముత్తరహిందూదేశమునకు మధ్య నున్నది. అందువలన పంజాబీ గుజరాతీ మరాటీ ఉరియా బెంగాలీ భాషలు ఏదో యొక దిక్కున హిందీప్రాంతపు సరిహద్దునంటియున్నవి. ప్రాంతమందున్న భాషలకు పరస్పరసంబంధమును సాదృశ్యము నుండుట స్వాభావికము. అందువలన గుజరాతీపంజాబీలతోను ఉరియా బంగాళీలతోను హిందీభాష సమాన మగు సమీపసంబంధము కలిగియున్నది. అందువలన నార్యభాషికు లందఱును హిందీభాషను సమాన సౌలభ్యముతో నేర్చుకొనవచ్చును.

(2) జనసంఖ్య:—దీనిని గూర్చి మాట్లాడువారి సంఖ్యను బట్టి చూచిన హిందీభాష నిస్సందేహముగా నగ్రస్థానము నలంకరించును. 1911 సం॥ హిందూదేశపు జనసంఖ్య. $31\frac{1}{2}$ కోట్లు. అందు తెలుఁగు మొదలగు ద్రావిడభాషలను బర్మాభాష మొదలగువానిని మాటలాడు జనులు పోను సుమారు 2 కోట్లమంది ఆర్యభాషలను మాటాడువారు. వీరిలో 8 కోట్లకు పైఁబడిన జనులకు హిందీ మాతృభాషగా నున్నది. బంగాలీ రెండవదిగా నున్నది. జనసంఖ్యనుబట్టి తెలుఁగు మూఁడవదిగా నున్నది (సంఖ్య. 2. కోట్ల 30 లక్షలు) హిందీభాషతో చాలవఱకు పోలియుండి స్వల్పభేదమువలన వేఱుగా లెక్కవేయబడినను దాని శాఖాభాషలుగా నెంచదగినవి కొన్ని కలవు. వానిని మాట్లాడుజనులు 5 కోట్లవఱకు కలరు. హిందీభాషను ప్రయత్నపూర్వకముగ నేర్చుకొనకయే తెలిసికొనగలజనులు 13 కోట్లమంది కలరని తేలుచున్నది. మహమ్మదీయులలో చాలమంది ఉర్దును స్వభాషగా వాడుచున్నారు. ఇదియు హిందీభాషకు శాఖగా నెంచదగియున్నను జనాభా లెక్కలలో వీరాయాప్రాంతపుభాషల మాటాడువారుగా నెంచబడినందున వారిసంఖ్య యీ 13 కోట్లలో చేరలేదు.

వ్యాప్తి:—హిందీభాషను మాటలాడు జనులు ముఖ్యముగా నార్యావర్తమధ్యభాగమందే యున్నను ఇంచుమించుగా హిందూదేశమంతటను కలరు. వారు కొన్ని శతాబ్దముల క్రిందట కఱవువలననో వ్యాపారము మొదలగు వానివలననో యుత్తరహిందుస్థానమందలి స్వస్థలములను వదలి కుటుంబములతో నితరరాష్ట్రములందు నివాస మేర్పరచుకొనియున్నారు. వారు కాక మహమ్మదీయులు చాలమంది హిందీ యుపభాష యగు హిందుస్థానీని మాటలాడుదురు. వీరును దేశమంతట వ్యాపించియున్నారు. వీరిభాష తెలుగు మొదలగువానితో మిశ్రమముగ నున్నను వీరుత్తరహిందూస్థానజను లాడుమాటలను చాల

వఱకు గ్రహింపగలుగుదురు. (అరబదేశమందును మలయాళమునందును ప్రాచ్యవంగదేశమందును గల మహమ్మదీయులకు హిందుస్థానీ తెలియదు.

చారిత్రికసంబంధము:— హిందూదేశచరిత్రమును చదివిన వారికి హిందీభాషకు స్వస్థానమగు రాష్ట్రములు సుమారు మూడు వేలసంవత్సరములనుండియుఁ బ్రసిద్ధిగా నుండినట్లు తెలియగలదు. భారతీయుల నాగరకతకు పుట్టినిల్లుగా నుండిన పూర్వకాలపు మహానగరము లీభాగమున నున్నవి. కోసల, మగధ కురు పాంచాలాది రాజ్యము లీ ప్రాంతమున నుండినవి. అయోధ్య కాశీ ప్రయాగ మున్నగు పుణ్యక్షేత్రము లీరాష్ట్రమునందే యుండినందున వేలకొలఁది హిందువు లితరప్రాంతములనుండి యిచటకు తీర్థయాత్ర చేయుదురు. ఢిల్లీ ఆగ్రా కాశీ పాట్నా లక్నో మొదలగు మహానగరములు హిందూ మహమ్మదీయరాజ్యకాలములలో చిరకాలము రాజధానులుగా నుండినందున నివి చరిత్రప్రసిద్ధములై పవిత్రములుగా నెంచఁబడి జగత్ప్రసిద్ధము లగు సుందరభవనములతో విలసిల్లుచు ప్రపంచమునందలి యన్నిభాగముల నుండియు యాత్రికుల నాకర్షించుచున్నవి. బుద్ధుఁడును ఆయన ముఖ్యశిష్యులు నీప్రాంతమున జన్మించి తమ ధార్మిక జీవితమును గడపినందున బౌద్ధప్రపంచమున కంతకు కాశీ గయ మున్నగుస్థానములు పుణ్యక్షేత్రములుగా నుండుచున్నవి. ఢిల్లీ ఆగ్రా నగరములు మహమ్మదీయరాజులకును ముఖ్యముగ మొగలాయిచక్రవర్తులకును చిరకాలము రాజధానులుగా నుండినందున నీప్రాంతము మిక్కిలి ప్రసిద్ధ మగుటయే కాక నిచట వాడుకలో నుండిన వ్రజభాష నాగరకదేశభాషలలో ముఖ్యముగ నెంచఁబడి రాజకీయసంబంధము గల యన్నిప్రాంతములజనులచేత నేర్చుకొనఁబడుచు వచ్చెను మొగలుల కాలమునఁ బ్రభువులు పారసీకభాషను మాటాడుచుండినందున హిందువులు చాలమంది పారసీకమును నేర్చుకొనుచు వచ్చిరి. ప్రభువులకు తమభాషను సులభముగఁ దెలియఁజేయు తలంపుననో రాజకీయభాషాపదములకును వాడుటవలన దేశభాషకు గౌరవము హెచ్చునను తలఁపుననో హిందువులుకూడ నీభాషయందు అరబ్బీ, పారసీకపదములను విశేషముగ వాడఁజొచ్చిరి. ఈభాషకే హిందూస్థానీ లేక ఉర్దూ అని పేరు. చిరకాలమువఱకు ఉత్తరహిందూదేశపు దేశభాషా లౌకికగ్రంథములు హిందువులచే నీ హిందుస్థానీభాషయందు వ్రాయఁబడుచు వచ్చెను. అసలు హిందీభాషయందు ముఖ్యముగా ధార్మికగ్రంథములు మాత్రము లిఖింపఁబడుచు వచ్చెను. ఉర్దూభాషకు పారసీకలిపియే వాడఁబడుచున్నందున ఉర్దూనందు అరబ్బీ పారసీకముపదము లధిక మగుటయు హిందీభాషనుండి వ్యత్యాస మధిక మగుటయును సంభవించెను. ఇట్లు 16 వ శతాబ్దమున హిందూస్థానీ 19-వ శతాబ్దమువఱకును హిందూదేశభాషలలో ముఖ్యముగ నెంచఁబడి యన్నిప్రాంతములందును రాజకీయ సాంఘిక సాహిత్యకార్యములందు వాడఁబడుచుండెను. ఢిల్లీ రాజ్యమునుండి స్వతంత్రులైన ఇతర ప్రాంతపు మహమ్మదీయపాలకులు ఉర్దూను స్వభాషగా జేసికొనిరి. ఈ రాజ్యస్థానములనుండి యా ప్రాంతమంతటను మహమ్మదీయులలోను రాజకీయపరిచారకులలోను ఉర్దూభాషయే వాడుకొనఁబడుచుండెను. మహమ్మదీయరాజ్యము పూర్తిగా నశించినస్థలములందు ఉర్దూభాషావ్యాప్తి చాలవఱకు తగ్గిపోయి మతసంబంధమువలన అచ్చట మహమ్మదీయులలో మాత్రము వాడుకలో నున్నది. నిజాము రాజ్య మింకను మహమ్మదీయసంస్థానమే యైనందున రాజావలంబమువలన నచ్చట ఉర్దూభాషావ్యాప్తి యధిక మగుచున్నది. అరబమలయాళదేశముల లోను ప్రాచ్యవంగదేశములోని ముఖ్యభాగమునను మహమ్మదీయపాలనము కొంతకాలమైన నుండనందున నచ్చటి మహమ్మదీయులు కూడ ప్రాంతీయభాషలనే వాడుచున్నారు. ప్రస్తుతము నిజాంరాజ్యమున తప్ప తక్కినస్థలములందు ఉర్దూభాషావ్యాప్తి తగ్గి యితరదేశభాష లున్నతస్థితిలోనికి వచ్చుచున్నవి. ఉర్దూభాషావ్యాప్తి హిందీ సామాన్యభాష యగుటకు కొంత సహకారి యైనను ఉర్దూవాఙ్మయము అరబ్బీపారసీకపదములతో నిండియుండుటయుఁ బారసీకలిపి ప్రచారమున నుండుటయును హిందీభాషావ్యాప్తికి హానికరము లగుచున్నవి.

వాఙ్మయము:—ప్రాచీనహిందీభాషయందు, అనఁగా 10-వ శతాబ్దము మొదలు 17 వ శతాబ్దమువఱకు నితరార్యభాషలలో కన్న హిందీభాషయందు సారస్వతవృద్ధి యధికమై యుండెను. ఆ కాలమున రచింపఁబడిన ధార్మిక నైతిక గ్రంథములు హిందీభాషకు దేశభాషలలో నగ్రస్థానమును ఇచ్చినవి. తరువాత హిందీసాహిత్యము కొంచె మభివృద్ధి నొందినను దేశమం దశాంతి యధిక మగుటవలననో బుద్ధిమంతులు చాలమంది ఉర్దూనందు గ్రంథములను వ్రాయుటవలననో దాని యభివృద్ధి క్రమముగా తగ్గిపోయెను. ఈశతాబ్దములో మొదట హిందీ వాఙ్మయము బెంగాలీ గుజరాతీ మరాటీ మొదలగు తక్కిన యార్యభాషావాఙ్మయములకు వెనుకఁబడియుండెను. కొన్ని సంవత్సరముల నుండి హిందీలేఖకులయందు నూతనసంచలనము జనించి గ్రంథములు ప్రచురించుట ప్రతిసంవత్సర మధిక మగుచున్నది. ఒక్క బెంగాలీ భాష తప్ప తక్కినభాష లన్నింటిలోను ప్రస్తుతము హిందీభాషయందే ఎక్కువగ్రంథములు ప్రచురింపఁబడుచున్నవి హిందీని సామాన్యభాషగాఁ జేయుటకు జరుపబడు నుద్యమము కూడ దీనికి కొంతవఱకు కారణమై యున్నది. చాలభాగము బెంగాలీనుండి భాషాంతరీకరింపబడుచున్నవి. కొన్ని ఆంగ్లము నుండియును గుజరాతీ మరాటీ ఉర్దూల నుండియు పరివర్తితము లగుచున్నవి. గుజరాతీ మొదలగు వానితో హిందీకి సన్నిహితసంబంధ మున్నందునను, అన్నింటిలోను సాంకేతిక వైజ్ఞానికపదములు ఒకేరూపమున నుండుటచేతను వీనినుండి భాషాంతరీకరించుట సులభమగుచున్నది. స్వతంత్రగ్రంథములుకూడ నచ్చటచ్చట బయలువెడలుచున్నవి. కాని యవి ప్రతిభాసూచకములై హిందీవాఙ్మయమునకు గౌరవము తెచ్చునవిగా నుండుట లేదు. ప్రస్తుత మీవిషయమున బంగాళీయే కాక గుజరాతీ మరాటీ భాషలు కూడ హిందీకన్న నున్నతస్థితిలోనున్నట్లు కనఁబడుచున్నవి.

భాషాస్వభావము:-భాషాశాస్త్రజ్ఞులు భాషలను వాని నిర్మాణమును బట్టి నాలుగైదు తరగతులుగ విభజించియున్నారు. చీనా, బర్మా మొదలగు దేశభాషలు ఏకాక్షరశబ్దభాషలు. ఇందు

ప్రతియక్షరమును ప్రత్యేకశబ్దమై ప్రతిశబ్దమును దానిస్థానమును బట్టి నామముగను విశేషణముగను క్రియగను సందర్భానుసారముగ నర్థము చేసికొనఁ దగియుండును. ఈ భాషలందు వ్యాకరణ నిర్మాణమున కవకాశము చాల తక్కువ. ఇవి నాగరకభాషలుగా నుండుట కనుకూలములు కావని పండితుల యభిప్రాయము. తెలుఁగుభాష మఱియొకజాతిలోనిది. ఈ జాతిభాషలలో ప్రకృతి ప్రత్యయములును వ్యాకరణమును గలిగినను ప్రత్యయములు ప్రాతిపదికలతో మిశ్రితములు కాక వేఱుగాఁ గనఁబడుచుండును. ప్రత్యయము లొకప్పుడు ప్రత్యేకపదములుగా నుపయోగింపఁబడును. ఇవి సంసృష్టభాషలు.

ఇందలిశబ్దములలోని వేఱువేఱుభాగములకు సంసృష్టియే కాని సంకర ముండదు. సంస్కృతము మఱియొక జాతిభాష. ఇందు వ్యాకరణక్లిష్టతయుఁ బ్రత్యయసమాగమమువలన మూలశబ్దమునఁ గల్గు విచిత్రము లగు మార్పులును స్పష్టముగఁ గానవచ్చుచుండును. వీనిని సంయుక్తభాషలని పిలువవచ్చును. జర్మనుభాషయు మరాటీభాషయు నీజాతిలోనివే. ఇవి యన్నియు నాగరకజాతుల భాషలే యైనను వీనిలో మంచివాఙ్మయ మున్నను నాగరకతకు నత్యంతానుకూలము కాదని విద్వాంసు లభిప్రాయపడియున్నారు. వ్యాకరణక్లిష్టతవలనను సమాసముల జటిలతవలనను అందలి సాహిత్యము కష్టసాధ్యము. నాలుగవ జాతి వగు వియుక్తభాషలు అన్నివిధములను నాగరకవ్యవహారమునకు తగియుండు నని శబ్దశాస్త్రజ్ఞులు తలఁచుచున్నారు. సాధారణముగా వియుక్తభాష లన్నియు సంయుక్తభాషలనుండి కాలక్రమమున కలుగు మార్పువలన నేర్పడినవే. హిందీ, బెంగాలీ ఈ రెండును సంస్కృతమునుండి ప్రాకృతముద్వారా యేర్పడినవి. ఇంగ్లీషు ఫ్రెంచి భాషలు వియుక్తభాషలే! ఇవి జర్మనీదేశపు ట్యూటానికు ఇటలీదేశపు లాటినుభాషలనుండి యేర్పడినవి. వియుక్తభాషలందలి ప్రత్యయములు ప్రాతిపదికలతో మిశ్రితములై యుండక భిన్నములై యుండును. తెలుఁగులోఁ గొన్నిచోట్లవలె వానికి వాచకత్వశక్తి లేదు. వియుక్తభాష యగు హిందీని నేర్చుకొనుటయు నందలి వాక్యశైలిని గ్రహించుటయు మిక్కిలి సులభము. ఇట్టిభాష శీఘ్రముగ వ్యాపించును. ఉర్దూ కూడ హిందీభాషాశాఖ యైనందున నదియు వియుక్తమే. కాని పారసీకమువలె సంయుక్తముగాని టర్కిష్‌వలె సంసృష్టముగాని కానేరదు.

లిపి:—హిందీభాష వ్రాఁతయందును అచ్చునందును నాగరలిపి యుపయోగింపఁబడుచున్నది. దీనికే దేవనాగరి యని పేరు. ఈ లిపియును బెంగాలీ గుజరాతీ ఓఢ్రము తెలుగు మొదలగు లిపులును పూర్వపు అశోకలిపినుండి జన్మించినట్లు కాన్పించుచున్నది. వీనిలో నాగరకలిపి ప్రాచీన మని చెప్పుటకు వీలు లేదు. కాని సంస్కృతగ్రంథములు సాధారణముగా నాగరిలో వ్రాయఁబడి ముద్రింపఁబడుచుండుటచేత నీలిపి తక్కినవానికన్న పవిత్రతరముగ భావింపఁబడుచున్నది. సంస్కృతవిద్యాభ్యాసము చేసిన పండితులు చాలమంది ఈ లిపిని నేర్చుకొనుటవలనను సంస్కృతపుస్తకముల యచ్చునకై దేవనాగరీముద్రాలయములు దేశమంతటను స్థాపింపఁబడి యుండుటచేతను మద్రాసువిశ్వవిద్యాలయమువారి విద్యార్థిపరీక్షలందు సంస్కృతమునకు నాగరలిపినే యుపయోగింపవలె నని శాసించుటచేతను మన ప్రాంతమందు కూడ కొంచెముగా వ్యాపకము కలిగియున్నది. మహారాష్ట్రగ్రంథములు కూడ నాగరియందె ముద్రింపఁబడుచున్నవి. ఇదిగాక బెంగాలీగుజరాతీలిపులు చాలవఱకు నాగరీలిపిని పోలియున్నవి. కనుక ఈభాషలవారు నాగరిని నేర్చుకొనుట సులభమే. అందువలన నాగరీలిపి హిందీభాషావ్యాప్తికి కొంతవఱకు సహాయము చేయవచ్చును. గాని యందువలనఁ గొంత హానికూడ కలుగవచ్చును. దేవనాగరికి ధార్మికసంబంధమును పవిత్రతను హిందువు లారోపించుటవలన మహామ్మదీయులు దానికి విరోధము కనఁబఱచి ఉర్దూ ప్రత్యేక భాష యనియు దానికి పారసీకలిపియే కాని మఱియొకలిపిని వాడఁగూడ దని పట్టు పట్టి హిందీ ఉర్దూలకు కల్పితభేదము నధికము చేయుచున్నారు.

సామాన్యభాషాప్రయత్నములు:—సుమారు 45 సంవత్సరముల క్రింద హిందూదేశపు ప్రస్తుతార్యభాషల భాషాస్థితిని చర్చించుచు వీనికన్నిటికి సంబంధించునట్టు లాంగ్లమున మహావ్యాకరణమును వ్రాసిన జాన్ బీమ్సు దొరగారు బెంగాల్ గుజరాతీ ఉరియా మొదలగు నితరార్యభాష లన్నియుఁ గాలక్రమమున హిందీభాషలో కలసిపోవు ననియు నిట్లు జరుగుట కెంతకాలము పట్టునో యనున దొక్కటియే చర్చింపఁదగిన దనియు వ్రాసియుండిరి. బీమ్సుదొరగా రిప్పుడు జీవించి యుండినయెడల నిఁక నట్లే యభిప్రాయపడుదురా యని సందేహింపవలసియున్నది. ఈమధ్యకాలమున హిందీని సామాన్యభాషగా జేయుట కుద్యమము ప్రారంభింపఁబడినది. కాని యీ కాలమందే యన్ని ప్రాంతముల జనులును తమతమ భాషలను యథాశక్తిగా వృద్ధి చేయుటకు కృషిచేయ నారంభించినారు. బెంగాలీభాషయందలి ప్రస్తుతపు వాఙ్మయము ఇతరదేశభాషావాఙ్మయముకన్న నధికముగ పెంచఁబడి వానివాఙ్మయములవృద్ధి కాధార మగుటయే కాక యూరపుఖండపు వాఙ్మయములతో సమానమైన దని లండను టైమ్సు మొదలగువానియందు మెచ్చుకొనఁబడుచున్నది. మఱియుఁ గుజరాతీ, మరాటీ, అరవము ఈభాషలలో మంచి స్వతంత్రగ్రంథము లేఁటేటను వెలువడుచున్నట్లు తెలియుచున్నది. వీనికన్న హిందీభాషయందలి వాఙ్మయ మెక్కువ యున్నతస్థితికి రానియెడల హిందీభాషకు గౌరవము తగ్గుటయే కాక యీభాష నభ్యసించుటకు జనుల కభిలాష మధిక మగుటకు వీలుండదు. ఇతరభాషలనుండి యుత్తమగ్రంథములను భాషాంతరీకరించుటవలన హిందీవాఙ్మయము వృద్ధి కాఁగలదు. ఆ ప్రయత్న మిదివఱకే చేయఁబడుచున్నది. కాని స్వతంత్రగ్రంథముల వల్లనే భాషకు నిజమైన గౌరవమును ఆకర్షకతయుఁ గల్గును. హిందీభాష యితరరాష్ట్రములందు కొంతవఱకు వ్యాపించి జనులచే గ్రహింపఁబడుచున్న దనియు మద్రాసురాష్ట్రమునందే దీనివ్యాపనము మిక్కిలి హీనముగ నున్నందున నీరాష్ట్రమందు వ్యాపించినయెడల హిందీ సామాన్యభాష యగు ననియు గాంధిగారు మొదలగు నాయకు లభిప్రాయపడిన సమాచార మందఱకును తెలిసియుండవచ్చును. ఇది శ్లాఘనీయ

మగు కార్యమే! మద్రాసు రాజ్యమున ద్రావిడభాషలే మాట్లాడఁబడు చున్నందునను ద్రావిడభాషలకును హిందీకిని సంబంధము లేకుండ యగుటవలనను హిందీభాషాలిపి యగు నాగరి యీప్రాంతమున విశేషముగా వ్యాపించి యుండనందునను సామాన్యభాషాసమస్యకు మద్రాసు రాజ్యము ముఖ్యప్రతిబంధకముగా నుండుననుట సత్యమే. మద్రాసీయులకు ప్రతిసంవత్సరమును హిందీ నేర్పుతలంపుతో కాశీప్రయాగలందు హిందీవిద్యాలయములు స్థాపింపఁబడి మద్రాసీయులకు పరీక్షలును జీతములుగూడ నేర్పఱుపఁబడినవి. కాని నేర్చుకొనిన మద్రాసీయులు తమ ప్రాంతమున హిందీని వ్యాపింపఁజేయుటకు నంగీకరింపవలయును. తక్కిన దేశభాషలలోని యుద్గ్రంథములను హిందీలోనికి మార్పించి యాగ్రంథములను ప్రచురించుట కొక సంఘ మేర్పడవలయును. ఈ సంఘమున హిందీ తెలిసిన యితరప్రాంతములందలి విద్వాంసులుగూడ సభ్యులుగ నుండవలయును. ప్రస్తుతము ముఖ్యము లగు మన దేశభాష లన్నిటికిని నాయాప్రాంతములందు సాహిత్యపరిషత్తులు కలవు ప్రతిపరిషత్తునుండియుఁ గొందఱు ప్రతినిధులు కలసి ఒకసంఘముగాగూడి యీకార్యమును నెఱవేర్పవచ్చును. ఈపద్ధతివలన బెంగాలీవంటిభాషలందు ఉద్గ్రంథములు ప్రచురింపఁబడునప్పుడు గ్రంథకర్త సహాయమున హిందీయందుఁగూడ నాగ్రంథమును సకాలమునకు ప్రచురించుటకు యత్నము చేయవచ్చును. అందువలన దేశభాష లనేకములు నేర్చుకొనక యొక్కహిందీనే నేర్చుకొని ఇతరప్రాంతపు జనులు దేశభాషల యుద్గ్రంథముల సారమును గ్రహింపవచ్చును సాహిత్యపరిషత్తుల ప్రతినిధు లందఱును గలసి యామోదించి గ్రంథప్రచురణము చేయుటవలన సాంకేతిక వైజ్ఞానిక పదము లన్నిభాషలందు నేకరీతిగా నేకార్థకములుగ నుండుటకు వీలు. ప్రస్తుత మిట్టిభావము దెలియఁజేయుటకు దేశభాష లన్నిటియందు ముఖ్యముగ సంస్కృతపదములే వాడఁబడుచున్నను అరవములో నొకయర్థమునను తెలుఁగున మఱియొకయర్థమునను బెంగాలీలో వేఱొకయర్థమునను వాడఁబడుచున్నవి. ఇందువలన వాఙ్మయవృద్ధికి చాల హాని కలుగుచున్నది. బెంగాలీభాషయందువలె నున్నతశ్రేణి వగు మాస దినపత్రికలు హిందీభాషయందు లేవు. భారతమిత్ర యొక్కటియే యాకర్షకముగ నున్నది. పత్రికలు భాషావ్యాప్తికిని వాఙ్మయాభివృద్ధికిని ముఖ్యాంగములు. కనుక వీనికై ప్రత్యేకసంఘములను స్థాపింపవలయును. వెంటనే హిందీ సామాన్యభాష యగుట కష్టమే. కాని హిందూదేశములోని యన్నిభాషల ప్రతినిధులునుకలసి యీసమస్యను పరిష్కరించుట చాల నావశ్యకమై యున్నది. ఆప్రతినిధులు స్వభాషాభిమానమునే ముఖ్యముగా నెంచుకొనక దేశక్షేమమును మనసునందుంచి భాషల పరస్పరభేదములను సాధ్యమైనంతవఱకు తగ్గించి ముఖ్యముగా నేకవిధములగు పారిభాషికపదముల నన్నిభాషలందును వ్యాపింపఁజేయవలయును. యూరపుఖండములోని రాజ్యముల పాలనమును భాషలును వే ఱయినను వైజ్ఞానికపదము లొక్కరీతిగనే యుండును. వానిలిపియు చాలవఱ కొక్కటియే. మనదేశమున నిట్లు చేయుట మిక్కిలి యావశ్యకము. ఈ పనిని నెఱవేర్చుటకు నన్నిదేశభాషలకు నొకటే లిపిని వాడుకలోనికిఁ దెచ్చుటకీసంఘమువారు యత్నింపవలసియున్నది. నాగరీలిపి యిందుకు పనికివచ్చు నని కొందఱ యుద్దేశము. నాగరికన్న రోమను(ఇంగ్లీషు చిన్నయక్షరములు) కొలఁదిమార్పులతో నేకలిపిగా నుపయోగించుట మంచి దని నాయభిప్రాయము. అందులకు కొన్ని కారణములను క్రిందటి యాంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో "ఏకలిపి" యను శీర్షికతో వ్రాసియున్నాను. రోమనులిపి మూలమున హిందీ, ఉర్దూలకు గల భేదము చాలవఱకు తగ్గిపోవును. ఏకలిపి యేర్పడినయెడల స్వల్పకాలమునకే గుజరాతీ, బెంగాలీ మొదలగునవి వేఱుభాషలుగా నెంచఁబడక శాఖాభాషలుగా పరిగణింపబడును.

ఆశాబంధము

బసవరాజు వేంకటప్పారావు గారు, బి. ఏ.

తిరిగితి నెన్నో దేశమ్ములఁ బడి
 దొరకును చక్కని నెల వంచున్
రాగము లెన్నో హాయిగఁ బాడితి
రక్తి దేనఁ గల్గునో యంచున్.

ఎక్కితి నెన్నో పర్వతమ్ములన్
చుక్కలఁ బట్టుదునో యంచున్
వేవిధమ్ములా ప్రేమల సోలితి
ప్రేమగుట్టుఁ గాంతునో యంచున్.

ఇచ్చితి నెందఱికో హృదయపు ధన
మీవిపండు పండునో యంచున్
ఎన్నో పూవుల పూజల సల్పితి
నీశ్వరుకృపఁ గాంతునో యంచున్.

Dr. K. Pandalai Garu, డాక్టరు కె. పండలై గారు

Mr. W. Lone Ryan Garu, డబ్ల్యు. లోన్ రయాన్ గారు

Mir Mazar Uddin Garu, మీరు మజరుద్దీను గారు

Sheriff of Madras, మద్రాసు షెరీఫు

J. B. Raju Garu

జే. బి. రాజుగారు

Shahabuddin Garu, I.C.S. Candidate


షహాబుద్దీను గారు, ఐ.సి.ఎస్. అభ్యర్థి

Sir Robert stones

సర్ రాబర్టు స్టోన్సు

Mr. P. Ramanadhan, Solicitor

పి. రామనాథం గారు

K. Nar[illegible]a Naidu Garu

కే. నారాయణప్ప నాయుడు గారు

K. T. Bhashyam Naidu Garu

కె. టి. భాష్యం నాయుడు గారు

Dr. C. Natesam Garu, డాక్టరు సి. నటేశంగారు



Dr. T. R. Yathirajulu Naidu Garu

డాక్టరు టి. ఆర్. యతిరాజులునాయుడు గారు

Rao Sahib D. Venkataswamy Naidu Garu, Bangalore

రావు సాహేబు డి. వెంకటస్వామినాయుడు గారు, బెంగుళూరు

Rao Sahib Venkatapathi Naidu Garu

రావు సాహేబు వెంకటపతినాయుడు

Shanmugam Mudaliyar, Madras

షణ్ముఖము మొదలియారు గారు, మద్రాసు

Rao Bahadur G. Narayanaswamy Chetty Garu

రావు బహదూరు జి. నారాయణస్వామి శెట్టిగారు

పదిసంవత్సరముల కార్యక్రమము

డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య గారు, బి. ఏ. ఎమ్. బి. సి. ఎమ్.

పందొమ్మిదివందల పదునాఱవ సంవత్సరారంభమున మొదలుపెట్టఁబడిన రాజ్యాంగసంస్కరణము లిప్పటికొకదశను జేరి, ప్రస్తుతపు నిర్ణయము ప్రకారము 10 సంవత్సరములవఱకు మార్పులేకయే ఆచరణలో నుండునట్లు పార్లమెంటుచేఁ దీర్మానింపబడినది. భవిష్యన్నిర్ణయణము ప్రజల భాగ్యాధీనమునను భగవదధీనమునను నుండుటచే నేకాలమునకు నేపరివర్తనము సంక్రమించునో పొడగట్టుట సులభసాధ్యము కాదు. లాయిడ్ జార్జిమంత్రి చెప్పినట్లు ఈ ప్రపంచము కొంతకాలము మందగతిఁ జరించుచు, మఱికొంతకాలము పెక్కుశతాబ్దుల యభివృద్ధిని ఒక్కసంవత్సరమునందే పూర్తిజేయును. ఇప్పుడిట్టిశకము జరుగుచున్నది. ఇప్పటి సంస్కరణములు అచిరకాలములోనే తిరిగిమార్పుఁబొందియభివృద్ధిఁగాంచవచ్చును. ఇప్పటివి-అసంపూర్ణము లనియు, అసంతృప్తికరము లనియు, ఆశాభంగకరము లనియు, దేశీయ మహాసభ తీర్మానించియుండనవి - అయిదారుసంవత్సరములలోనే విపులము నొందు ననుటకు సందియము లేదు. విపులము నెప్పుడు నొందినను, ఈమధ్యకాలమునందు సంస్కరణములను వినియోగించుకొను బాధ్యత ప్రజలపై నున్నది. అట్టి బాధ్యతను తీర్చుకొనుటకు అవలంబింపవలసిన కార్యక్రమ మెద్దియో యోచించుట మనకు కర్తవ్యము.

పరిపాలనశాఖ లన్నియు ద్వివిధములుగ వర్గీకరింపఁబడినవి. సామ్రాజ్యప్రభుత్వమునకు చెందినవి మొదటివి. రాజధానీ ప్రభుత్వమునకు చెందినవి రెండవవి. ఇందులో రాజధానికి చెందినవి మఱల రెండు శాఖలుగ నున్నవి. ప్రజాయత్తము చేయబడినవి అధికారాయత్తము నందే యుంచబడినవి-అని. ఈశాఖల నెల్ల నొక్కొక్కదానిని మనము సూక్ష్మముగ విమర్శించి అందుల ప్రజాసౌఖ్యమునకు వలయు మార్పు లెవ్వియో అవి యెట్లు సిద్ధింపగలవో యోచింపవలసియున్నది. 1. సామ్రాజ్యశాఖకు చెందిన విషయములలో, సేనా నౌకాదళములు ముఖ్యములు. ఇందులో మనకు ననేకసంస్కరణములు గావలసియున్నవి. ఇండియాకు దేశీయులచే నడుపఁబడు టెరిటోరియల్ సేన ఉండవలెను. ఈ సేన నిరంతరముగ నుండ నావశ్యకము లేదు. తగు శిక్ష పొందినవా రెల్లరు తమతమ వ్యాపారములను చూచుకొనుచు అవసరము వచ్చినపుడు దేశరక్షణమునకు తోడ్పడగలరు. హాల్డేన్ ప్రభువు ఇట్టి మార్పు 1907 లో ఆంగ్లదేశమున గావించుటవలననే, ఆంగ్లదేశము 1914వ సంవత్సరమున గలిగిన ఒడుదుడుకును నివారింపగలిగినది. ఇందు మనము కోరవలసిన విషయము దేశీయనాయకత్వము. ఐరోపామహాసంగ్రామమున మన కీర్తిని నిలబెట్టుకొనుటయే కాక, పరాజితము కానున్న సామ్రాజ్యమును సంరక్షింప దగిన భారతీయసైన్యము పాశ్చాత్యనాయకత్వమున నుండవలెననుట మన కెంతయు నగౌరవము. పిమ్మట ప్రతికళాశాలయందును, 17-19 వయసుగల బాలురను 'కేడెట్లు'గ సైన్యశిక్ష గఱపవలెను. అంతకు పిన్నవయస్సు గల బాలురకు స్కౌట్ శిక్షను, సిటిజన్ ఆర్మీ అనుపద్ధతి ననుసరించి 12 సంవత్సరముల మొదలు 25 సంవత్సరముల వఱకు ఆస్ట్రేలియాలో గఱపబడు సైన్యశిక్షను బోలిన శిక్షను ఏడాదికి ఆఱువారముల చొప్పున నేర్పవలయును

మఱియొకశాఖ ఉప్పుపరిపాలనము. సభ్యత నొందిన దేశములం దెల్ల ఉప్పుపై పన్ను విధించు నాచారము లేదు. ఉప్పు సూర్యరశ్మి వాయువులఁ బోలిన ఈశ్వరదత్త మగు సామాన్యపదార్థము. అట్టిదానిపై సర్కారు సర్వాధికారమును వహించి దరిద్రులకు నుచితముగ ఉప్పు నందజేయక పన్నులను విధించు మార్గము ఆధునిక సిద్ధాంతములకు వ్యతిరిక్త మని మనము నొక్కి నిరూపింపవలెను. పోస్టు ఆఫీసులు సామ్రాజ్య పరిపాలనకు జెందియున్నవి. ఈ విషయములలో పరిపాలన చాల బాగుగ నున్నదని చెప్పక తప్పదు. కాని కృష్ణామండలమువంటి ప్రాంతమున రెండువేల గ్రామము లుండ, 150 పోస్టాఫీసు లుండుట మిక్కిలి హాస్యాస్పదము. కోవ

సీయము. లజ్జావహము. వెంటనే వేయి జనము గల ప్రతి గ్రామమునందును టపాకచేరీలు స్థాపించునటుల మనము కృషిసేయవలెను. వీనియొక్క ఉపయోగములను గూర్చి విస్తరింప నావశ్యకము లేదు. ఇప్పుడు జరుగబోవు శాసనసభల ఎన్నికల సందర్భములో టపాసౌకర్యము లేమి ఎంత యనర్థదాయకముగ నున్నదో గోచర మగుచున్నది. రైల్వేలు మరియొకశాఖ: ఇవి కేవలము సామ్రాజ్యపరిపాలనను జెందియుండుటచేతను రైల్వేలు ప్రైవేటు కంపెనీల క్రింద నుండుటచేతను వీరిపై రాజధాని అధికారులకు ఎంతమాత్రము అదుపుచేయుటకు నవకాశములు లేవు. మూడవతరగతి బాటసారుల దురవస్థ ఇంతంత అని చెప్ప నలవికాదు. తగినజాగా లేకపోవుట, పాయఖానాలలో నీటిసౌకర్య ముండకుండుట, అచ్చటచ్చట చక్కని పరిశుభ్రములగు ఆహారశాల లుండకుండుట, టిక్కెట్లు సుకరముగ నందకపోవుట, వేచియుండు స్థలము శుచిగను విశాలముగ నుండకుండుట, ఇవన్నియు వీరి కష్టములు. ఇవి వెంటనే తొలగింపబడవలెను. దేవాదాయము లు ధర్మాదాయములు ముఖ్య విషయములు. మనదేశములో నీయాదాయము లెట్లు దుర్వినియుక్తము లగుచున్నదియు నెల్లరకు దెలిసిన విషయమే. దేవాలయమునకు కొంత భూవసతి యున్నపుడు అది కేవలము పూజారులేయనుభవించుట న్యాయ్యము కాదు. దేవాలయము ఎచ్చట యున్నదో అచ్చట నెల్ల విద్యాలయము లుండవలెను. ఆవిద్య అన్ని శాఖలవారికి సమానముగ గఱపబడు నవకాశము లుండవలెను. అట్టి విద్యార్థులకు అన్నదానసౌకర్యము లుండవలెను కావున దేవాలయపు ఆస్తినుండి విద్యాలయమును అన్నాలయమును గూడ స్థాపించుట న్యాయ్యము. ఇట్టి సదుపాయములు ధర్మకర్తృత్వపు దస్తావేజులనుండి పొందుటకు దగురీతిని శాసనము మారవలెను.

మనదేశము నిజముగ బాగుపడవలె ననిన, ఇప్పుడుద్యోగుల కిచ్చు అమితమగు జీతములం దగ్గింపవలెను. వైస్రాయిగారి కౌన్సిల్‌మెంబరుయొక్క జీతము 5360 పౌన్లు. కాని స్టేటుసెక్రెటరీగారి జీతము 5000 పౌన్లు మాత్రమే. గవర్నరుగారి కౌన్సిలు మెంబరుయొక్క జీతము 4265 పౌన్లు. కాని ఇంగ్లండులో ఏశాఖయొక్క ఉన్నతాధికారికిని సాలుకు రెండువేల పౌన్లకు మించిన జీతము లేదు. సివిలియను ఉద్యోగులచే నింపబడు పైయుద్యోగముల జీతము దాదాపాను సాలుకు 2000పౌన్లయియుండ, సీమలోకొకశాఖాధ్యక్షునియొద్దనుండు ప్రధానోద్యోగికి 1200 పౌన్లు మాత్రమే ఇయ్యబడును. ఇండియాలో కాలేజి ఉపాధ్యాయులుగ నుండు నాంగ్లేయులకు కడపటకు 800 పౌన్లజీతము లభించును. కాని ఇట్టిపదవికి సీమలోని జీతము 200-500 పౌన్లకు మధ్య నుండును. ఐ. సి. ఎస్. శాఖలోని యుద్యోగులు చాలవఱకు భారతీయులే యుండునట్లు వీరి జీతములు క్రమముగ తగ్గించునట్లు మనము యత్నింపవలెను. సాలుకు పింఛన్లకు మాత్రమే 3½, 4 లక్షల పౌన్లు వ్యయ మగుచున్నవి. ఈ రెండు తరగతుల వ్యయములును వెంటనే తగ్గింపబడు మార్గములను మనము యోచింపవలయును.

సైనికవ్యయమంతయు భారతీయులే భరింప నావశ్యకము లేదు. ఇండియాను సంరక్షించు విధి సామ్రాజ్యమున కంతకును వర్తించు సామాన్యకర్తవ్య మని రాజుగారు తమ ప్రకటనమునందు నిర్వచించియున్నారు. అట్టి నిర్ణయమునుబట్టి మన కగు సైనికవ్యయములో నొకవంతు ఇంగ్లాండు భరించునట్లు మనము పోరాడవలెను.

2. ఇంక రాజధానిశాఖలను గూర్చి ఇంచుక విచారింతము. వీనిలో నధికారాయత్తముగ నున్న వానియందు ముఖ్య మయినవి ల్యాండు రెవిన్యూ పోలీసు న్యాయపరిపాలనశాఖలు. ల్యాండురివిన్యూ శాఖయందు గొప్ప మార్పులు గావలసి యున్నవి. జమీందారీ పద్ధతులలో నమలు జరుగుచున్న శాశ్వతపు సెటిల్‌మెంటు రద్దు కాదగిన స్థితి ఆసన్నమయిన దని మన యభిప్రాయము. ఏలయన, ఈజమీందారీల కంతకు శాశ్వతపు పేష్కస్ నిర్ణయింపబడినపుడు, జమీందారీఆదాయము 1 వంతు గాను; పేష్కసు రెండువంతులుగాను విభజింపబడి యుండెను. కాలక్రమమున, పంటల యభివృద్ధి నీటిపారుదల సౌకర్యముల పెంపు, ధరల హెచ్చుదనము మున్నగు కారణములచే పేష్కసు 1 వంతుగను, జమీందారీ ఆదాయము నాలుగు లేక మూడువంతులుగాను పరిణమించినది. కావున పేష్కసు కనీసము ఆదాయములో సగమయినను అయియుండవలెను. ఇట్టి పద్ధతివలననే గ్రామపారిశుద్ధ్యము ప్రాథమిక విద్యావ్యాపకము తగిన ధనసహాయమును పొంది అభివృద్ధిం జెందగలవు.

రైతువారీభూములను గూర్చి విశేషముగ చర్చ జరుపవలెను. ఇప్పుడు గవర్నమెంటువారు ఇష్టము వచ్చినపుడు ఇష్టమువచ్చినరీతిని రీసెటిల్‌మెంట్లు చేసి భూమి

పన్నును హెచ్చింపవచ్చును. భూమిపై పన్ను అధికమయిన దనియు, దుర్భర మయినదనియు మన నమ్మకము. అట్టిచో 30 సం॥ కొకసారి రీసెటిల్‌మెంటులుండవలెనో, దాని ఆధారము లెట్లుండవలెనో ప్రమాణము లెట్లుండవలెనో ప్రజాప్రతినిధులు శాసనసభయందు నిర్ణయించి అందుకుగాను శాసనమును గావింపవలెను. వీలయినచో 10 ఎకరములలోపు భూమి మీఁద పన్నును అసలే తీసివేయవలెను. వర్తకవ్యాపారములు చేసియు, ఉద్యోగము వడ్డీవ్యవహారములు చేసియు, సొమ్ము ఆర్జనచేయువారికి రెండువేలరూపాయలలోపు ఆదాయముపై పన్ను వేయబడుటలేదు. అట్టిచో ఎకరము భూమి ఉన్నవానికి కూడ 2 మొదలు 6-7 రూ. వఱకు పన్ను విధించుట న్యాయ్యము కాకున్నది. భూస్వామికి ముఖ్యముగ స్వల్పభూమి గల భూస్వామికి భూమిపన్నును తప్పింపవలెను. మఱియొక ఆలోచనతట్టుచున్నది. వ్యవసాయము స్వయముగ జేయు భూస్వామికి భూమిపన్నును తగ్గించుట యుక్తము. ఎప్పుడు భూమి మీఁద విధింపదగిన ఆదాయపుపన్ను లభించునో అప్పుడు ఆ యాదాయపు పన్నునే విధింపదగును.

నీటిపారుదలవిషయములో రైతుల ఇక్కట్లుఇన్ని అని చెప్ప నలవికాదు. నీటిపారుదల పంచాయితీలు పెట్టినగాని వానిలో కొన్నిఅయినను తొలగ చేరవు. అటవీ పంచాయితీలు ఎంతజయప్రదముగ జరుగుచున్నదియు నెల్లరకు విశదమే. అట్లే ఈపంచాయితీలు గూడ ప్రజల సౌఖ్యమును సుపరిపాలనమును పెంపొందింపగలవు. ఈ పంచాయితీలతోఁ బాటు గ్రామపంచాయితీలను స్థాపించి, న్యాయపరిపాలనమును సులభసాధ్యముగను, అధికవ్యయప్రయాస రహితముగను చేయించవలెను. ఎచ్చటి వ్యాజ్యము లచ్చటనే సాటివారి సలహాతో తీర్మాన మగునపుడు అబద్ధపు సాక్ష్యములును అప్రమాణములును తగ్గిపోవును. కాలక్రమమున న్యాయపరిపాలనము నామమాత్రమునవే కాక, ఆచరణయందు గూడ ప్రజలకు లభింపగలదు.

కార్యనిర్వాహణశాఖను (ఎగ్జిక్యూటివు) న్యాయపరిపాలన శాఖను ఒకదానినుండి రెండవదానిని విడదీయవలెను. అనఁగా తహశ్శీలుదార్లకును, డిప్యూటీ కలక్టర్లకును, కలక్టర్లకును, మేజస్ట్రేటు అధికారము తీసివేయవలెను. ఇప్పుడు పోలీసువారి అధికారి కలక్టరు. పోలీసువారే చార్జీ పెట్టెడివారు. వారి అధికారియే తీర్పుచెప్పెడివాఁడు. ఈసమిష్టిపద్ధతి అంతము కావలెను. మునసబులు, సబ్‌జడ్జీలు జిల్లాజడ్జీలు, మేజస్ట్రేటులు, వీరందఱు న్యాయపరిపాలనశాఖకు చెందియుండి రివెన్యూ ఇనస్పెక్టర్లు, తహశ్శీలుదార్లు, డిప్యూటీ కలక్టర్లు, జిల్లా కలక్టర్లు ఒకశాఖకు చెందియుండవలెను.

3. ప్రజాయత్తశాఖలు: వీనిలో ముఖ్యమయినది విద్య. విద్యకు వన్నె తెచ్చునది జాతీయత. దేశమునకు విద్యయొక్క ప్రయోజనము ఆవిద్య జాతీయతను నిలువబెట్టగలుగునపుడేలభింపగలుగును. స్వరాజ్యమును సంపాదించి, స్వవ్యక్తితను గోల్పోయినఁ బ్రయోజన మేమి ? అట్టి వ్యక్తితను గలిగించు విద్యయే జాతీయవిద్య యనంబడు. జాతీయవిద్యను గూర్చి ఈవ్యాసమునందుఁ వ్రాయబూనుట సాధ్యమును యుక్తమును కాదు. జాతీయావబోధమును గల్గించు విద్యను పెంపొందించుట నూతనమంత్రికి కర్తవ్యము. విద్య అందఱకు అందుబాటులో నుండవలెను. ప్రాథమికవిద్య బాలికాబాలకులకు నిర్బంధముగను ఉచితమయినదిగను ఉండవలెను. మాధ్యమికవిద్యయందు జీవనోపాధిని గల్గించు సాధకములను గఱపవలెను. ఉన్నతవిద్య దేశీయపరిజ్ఞానమును పరిశోధించి పెంపొందించునదిగ నుండవలెను. ఇందుకు వలయుధనమును మాత్రము నూతనముగ పన్నులను విధించుటవలన చేకూర్ప యత్నించినను, భూమిపై దుర్భరమగు పన్నును వేయరాదు. విద్యకు సంబంధించినది సహకారోద్యమము. అది కేవలము పరపతి యభివృద్ధికొఱకే ఇంతవఱకు యత్నించియున్నది. తదితర మగు సహకార వ్యాపకమునకు మనము యత్నింపవలెను. పేదవానికి పరపతిసహాయము అందుట లేదు. మన రాజధానియందు క్రయవిక్రయముల కుద్దేశింపబడిన సంఘములు 31 ఉత్పత్తిసంఘములు 89 మాత్రమే యుండి యున్నవి. సహకారోద్యమమునందు జేరిన 127,253 వ్యవసాయకులలో 4,111 మాత్రమే పొలముమీఁద పనిచేయు పాటకపు జాతి వారు. అనఁగా భూమిలేనివారిని సంఘములందు జేర్చికొనుట దుష్కర మగుచున్నది. ప్రతిగ్రామమునందు పరపతిసంఘములు స్థాపింపబడవలెను. భూమి తనఖా బ్యాంకులను స్థాపించుటకు వెంటనే యత్నములు జరుగవలెను. ఆంధ్రదేశమునకు ప్రత్యేకముగ రాజధాని బ్యాంకును పెట్టవలెను.

నిమ్నజాతులకు ప్రత్యేకముగ సహకారసంఘ

ములు పెట్టి వారిని పైకి లేవదీయవలెను. వారికి నివేశనస్థలములను ఇచ్చి, ఇండ్లు కట్టుకొనుటకు ప్రత్యేకపు గృహనిర్మాణ సహాకారసంఘములను స్థాపించుట యావశ్యకము. వారికి పాఠశాలలు ప్రత్యేకముగ నుండరాదు. తటాకములు మున్నగు సౌకర్యములను వృద్ధిచేయుచు వీలయినంతవఱకు తక్కిన గ్రామస్థులతో (బాటు వారికి వీనియందును విద్యాలయములయందును సామాన్యహక్కులను గలిగించవలెను. కొంతకాలమువఱకు వీరిని మ్యునిసిపాలిటీలలోను తాలూకా జిల్లాబోర్డులలోను మెంబర్లుగా దొరతనమువారే విశేషముగ నియమించుచు వారికి ప్రత్యేకపు నియోజకవర్గములు స్థాపించి వారి సంఖ్యకు ననుగుణ్యాముగ వారు పరిపాలనా సభవులలో సభ్యులుగ నుండునట్లు ఏర్పాట్లు చేయుట అత్యావశ్యకము. ఇంతియ కాదు. మన దేశములో రమారమి 6 కోట్ల నిమ్నజాతిజనము కలదు. కుటుంబమునకు మొత్తము మీద అయిదుగురు జన ముండు నని తలంచినచో కోటి కుటుంబము లుండు నని లెక్కవేయవచ్చును. వీరికి భూవసతిని సమకూర్చుమార్గమును మనము ఆలోచింపవలెను. కుటుంబమునకు 5 ఎకరముల భూనివేశము వీరికి ఇప్పించవలెను. మన దేశమునందు భూమికి కొఱత లేదు. దరఖాస్తు మీఁద మంజూరు చేయు భూములను మాలమాదిగలకే ఇయ్యవలెను. సర్కారువారు వేలమువల్ల భూములను అమ్మకుండ నిమ్నజాతులవారికే భూముల నిచ్చునట్లు ప్రోత్సాహించుట మన కర్తవ్యము. అటుపిమ్మట తక్కువయిన భూమిని మనము కొని వీరి కిప్పించవలెను. కొనుటకు సొమ్ము జాతీయ ఋణమువలన సంపాదింపవలెను. నూరుకోట్ల రూపాయిల ఋణమును ప్రస్తుతము మనము తీసికొనవచ్చును. దీనిమీఁది వడ్డీయే సాలుకు 5 కోట్లగును. కాని అంతమాత్రము శిక్షను దేశము వీరియెడల చిరకాలోపేక్షకు గాను భరింపవలెను.

మన మ్యునిసిపాలిటీల బిల్లు ఇప్పుడు సంస్కరణనొందుచున్నది. మిక్కిలి అసంతృప్తికరముగ నున్నది. అచిరకాలములోనే దీనిని విరివిగ సవరించి దేశీయ సాంప్రదాయానుగుణ్యాముగ స్థానికస్వపరిపాలనమును మార్పవలెను. రాధాకమలముఖర్జీవంటి పండితోత్తములు సూచించిన రీతిని స్థానిక స్వాతంత్ర్యమును గ్రామకట్టుబడిని పునరుద్ధారణ చేయవలసియున్నది. ఈ స్థానికసంస్థలపై దొరతనమువారి పైతనిఖీని త్వరలో తీసివేయ వలసియున్నది.

వైద్యసహాయము దేశమునందు చాల తక్కువగ నున్నది. ఆంగ్ల వైద్యవిద్యాధురీణులు తగుమంది వచ్చువఱకు దేశము వైద్యసహాయము లేక కాచియుండవలెననుట హేతువిరుద్ధము. వీలయినంతవఱకు ఆయుర్వేద యూనానీవిద్యలను స్థానికస్వపరిపాలనాధికారులు ఆదరించి ప్రజలకు వైద్యసౌకర్యముల నందుబాటు చేయవలెను. పిమ్మట ప్రతితాలూకాకును నొక్కొక్క స్త్రీల యాస్పత్రిని స్థాపింపవలెను. ప్రతి 3 మైళ్లకును ఒక్కొక్క ఆసుపత్రిని స్థాపించవలెను. అనఁగా ఒక ఆసుపత్రికి బోవుటకు మూడు మైళ్ల దూరముకన్న నెక్కువదూరము బోవలసి యుండకుండున ట్లుండవలెను. అప్పుడు కృష్ణాజిల్లాకు 50 ఆస్పత్రు లుండును. రెండువేల చదరపు మైళ్ల విస్తీర్ణము గలిగి 20 లక్షల జనముగల ప్రాంతమునకు ఏబది ఆస్పత్రులు అధికము గావు.

ఒక గ్రామమునుండి వేఱొక గ్రామమునకు పోవు మార్గములలో వెంటనే రోడ్లు వేయవలెను. పంటకాలువల పైనను మురుగుకాలువల పైనను తక్షణమే బల్లకట్టులను వైచి వీలయినచోట్ల నెల్ల వంతెనలు గట్టవలెను. గ్రామ పారిశుద్ధ్యమును పెంపొందించుటకు దేశమునం దెల్ల నారోగ్యసంఘములను స్థాపించి గ్రామోపాధ్యాయుల మూలమునను గ్రామోద్యోగుల మూలమునను పరపతిసంఘము యొక్కయు ఇతర విధములగు నట్టియుపంచాయతీదార్ల మూలమునను ఆరోగ్యాభివృద్ధికరమగు బోధనను ప్రజలకు చేయించవలెను.

కాని యీయత్నములన్నియు సఫలము లగుటకు ప్రజలు తమ దురభ్యాసములను త్యజింపవలెను. మద్యపానము దురభ్యాసములలో మొదటిది. మన మంత్రి 20 సంవత్సరములలో మద్యపానమువలన లభించు రివిన్యూనంతను గోల్పోవలెను. సాలుకు నాలుగున్నరకోట్ల ఆదాయము వచ్చుచున్నది. సాలుకు 20 లక్షల చొ. తగ్గించుకొనుచు బోయినయెడల ఇరువది సంవత్సరములలో నీయాదాయము సమసిపోవును. అప్పటికి మద్యపానము నిర్మూలము కావలెను. ఇది గొప్ప మార్పు. ఇంతటిఆదాయముఅన్యమార్గములసంపాదించుట కష్టము ప్రజలు తమ దురభ్యాసములను మానుటయుఁ గష్టము. కాని స్వపరిపాలనమే కష్టము. అధికారము మన చేతికి వచ్చిన పిమ్మట సొమ్మే ప్రధానముగ మనము చూడరాదు. ప్రజల శ్రేయస్సే పరమప్రమాణమును ప్రధా

నమును అయియున్నది.

కట్టకడపటి మార్పు కూలివాని స్థితిని సంస్కరించుట. దినమునకు కూలివాఁడు ఎనిమిది గంటలకన్నను ఎక్కువకాలము పనిచేయరాదు. వాని జీతము వానికి సరిపోయి యుండవలెను. వారములో ఒకటిన్నర రోజు సెలవు ఉండవలెను. 12 ఏండ్లలోపు వయస్సుగల పిల్లలను పనిలోనికి రానీయరాదు. ఫ్యాక్టరీలయందు పనిచేయువారికి తగు నివాస సౌకర్యములు నుండవలెను.

రాబోవు పది సంవత్సరములలో మనము చేయవలసిన మార్పులను కొన్నిటిని మాత్రమే ఇక్కడ సూచించితిని. ఈ పట్టీ సంపూర్ణమైనది కాదు. దీని పూర్వపక్ష సిద్ధాంతముల నిచ్చట జర్చించుట కవకాశము లేదు. వోట్లనిచ్చువారెల్లరు అభ్యర్థులను ప్రశ్నించుటకు మాత్రము ఇవి కొన్ని గుర్తులుగ నుండగల వను నమ్మకముతో వీని నిచ్చట పొందుపఱచితిని.

తిక్కయజ్వస్మృతి

రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరు గారు

ఆంధ్రదేశీయుల కఖిలార్థదంబుఁ గాఁ
బంచమవేదంబుఁ బ్రబలఁ జేసి
అసమానధోరణీ లసమానకవితచే
భాషాపతిత్వంబుఁ బ్రౌఢిఁ గాంచి
మంజులపద వినిర్మాణ పాటవముచేఁ
జతురాస్యభావంబు సంతరించి
సకలార్థవిజ్ఞాన చాతురీమహిమచే
సురబుధజ్యేష్ఠత నొప్ప మీఱి
గీ. హరిహరారాధనైకతత్పరత మించు
నల పురాణకవిబ్రహ్మ నభినుతింతు
నస్మదాదుల కెల్ల నుపాస్యుఁ డయిన
శుభగుణవిరాజి తిక్కన సోమయాజి.

చ. కవులకుఁ బట్టుకొమ్మ, నుడికారపు శైలికి మార్గదర్శి, కా
కవులకు నంకుశంబు, ఘనకావ్యగుణంబుల కాటపట్టు, శా
స్త్రవ పదభంగచాతురి కుదారనిదాన, మనంతధైర్యవై
భవమున కాస్పదంబు నగు భారత మీతని జిహ్వఁ బుట్టదే?

మ. స్మృతు లెల్లన్ శ్రుతిమార్గముం బలె నవిచ్ఛిన్నానురక్తిన్, సము
న్నతవైయాకరణప్రసంగమున, ఛందఃప్రక్రియన్ శబ్దసా
ధుత, నుర్విం గవు లెల్ల నెవ్వనివచస్తోమంబు శుంభత్ప్రమా
ణత మన్నించెద రట్టి తిక్కనకవి న్వర్ణింప శక్తుండనే ?

చ. దివి బుధవర్యులం దన యుదీర్ణహవిర్మధురామృతంబునన్
నవరసతృప్తులం జలిపి నర్మిలి యజ్వపదంబుఁ గాంచఁ గా
భువి బుధవర్యులం దన యమూల్యవిశుద్ధ వచోమృతంబునన్
నవరసతృప్తులం జలిపి నవ్యకవీంద్రపదంబుఁ గాంచఁడే ?

ఉ. వ్యాసమహర్షి చేతకు సెబాసను నన్నియఁ దెచ్చి యంత నీ
చేసినకష్ట మున్వర రచింప నొనర్చి జనంబులందుఁ బే
ర్వాసి గడించి, యా ప్రశయవర్ధితపూర్ణయశోధనంబు స్వ
ర్వాసమునందుఁ గాశ్యపిని వడ్డికొసంగితి మేలు తిక్కనా!

ఉ. ఎన్ని సమంబు లేగఁ గవు లెందఱు పుట్టిరి, కావ్యరాజ లు
త్పన్నము లయ్యె నెన్ని, నృపవర్యు లమ్మన్ననఁ గన్న వెన్ని, వి
ద్వన్నుతిపాత్రమై కడు ముదం బిడ దెన్ని, కనంగ నందుఁ ది
క్కన్న! త్వదీయకావ్యములకన్నను మిన్నలఁ గాన నెన్నఁగన్.

చ. ఒకఁడు తెనుంగునందున,మఱొక్కఁడు సంస్కృతమందు,ధర్మమం
దొకఁడును, న్యాయమందొకఁడు, నొక్కఁ డలంకరణంబునందు, వే
ఱొకఁడు సుశయ్యలం గృతుల నొయ్యన నేలము లాచరించి, రీ
వొకఁడవె తిక్కనా! సకల మెప్పుగఁ జూపితి భారతమ్మునన్.

చ. కృతు లొనరించి యెక్కుడగు కీర్తిఁ గాంచితి కేతనార్యస
త్కృతినిఁ గృతిత్వముం గని కృతికర్తను నెంతయే మహో
న్నతయశముల్ ఘటించితి, గుణంబు గణించి గణంబు డించి తీ
వతులకవిత్వతత్వపటిమాతిశయంబును గంటి తిక్కనా!

శా. ఉర్విన్ ద్వ్యద్రచితాంధ్రభారతము నోహో! చూపుకొం చెప్పుడున్
గర్వంబున్ వహియించుచుందు మిట నిక్కాలంబునన్ మూర్తితో
సర్వజ్ఞుండవు నీవ యున్నయెడ నిచ్చ నిన్ను జూపించు మా
గర్వప్రక్రియ కింత మేర గలదే కన్గొన్న నో తిక్కనా!

చ. పితరులునున్ బితామహులుఁ బృథ్విఁ జిరంబు సజీవులై మహో
న్నతదశ నుండఁ గోరుదు మనారతమున్ బ్రకృతిప్రకార మీ
గతిఁ జనుచుండు దీనికి వగన్ బొగులన్ దగ దెందు నందు నం
చితమృతజీవమూర్తి వని చెందుదు మెందు నమందమోదమున్.

ఉ. పంచమవేదమై పరగు భారతసంహిత నాంధ్రభాషఁ గా
వించితి వంచు, యజ్వ వని పేర్మి సురేశుఁడు స్వర్గమందుఁ బూ
జించుచు నిల్పె దేవగురుచిత్తము శాంతివహింపఁ దోడుగా;
వంచన నాటగోలె కలుషం దలపోయరు వైర మెన్నడున్.

ఉ. తిక్కన! నీప్రయోగమె నుతింపఁగ నెల్లెడ నాంధ్రభాషకుం
దిక్కనఁ జెల్లు, నీదగు కృతిప్రకరంబులె దుర్వివాదపుం
దిక్కు నణంచు, నెక్కుడుగఁ దెల్పఁగ నేటికి లోకమందు నీ
చక్కని పేరె సత్కవుల స్వాంతమునం జెదబాయకుండెడున్.

మ. తిగకన్నంటకుఁ దిక్క నంచు జను లాదిన్ దప్పుగా నాడిరో?
తగఁ ద్ర్యక్షుం డనఁ దిక్కనంచుఁ దొలుతం దబ్బిబ్బుగాఁ బల్కి భ
గవంతుం డగు తండ్రి పిన్నటను బిల్వ న్వాసిఁ గన్నట్టి ము [రో
ద్దగు పేరో? ఎది యెట్టులైన శివనామాంకుండవే తిక్కనా!

క. బ్రహ్మకు మారట మిగులన్
బ్రహ్మజ్ఞానంబు గల్గి వసుధాస్థలి ను
ద్బ్రాహ్మణుఁడ వగుచును గవి
బ్రహ్మ వయితి తిక్కనార్య ప్రస్తుతిఁ గనుచున్.

క. నీవలె వ్రాసితి నన్నన్
నీవలె నే వ్రాయుచుంటి నే నన మతియున్
నీవలె వ్రాయుదు ననినన్
"నీ" వలెఁ దల కంచెదరు మనీషులు వానిన్.

చెత్తయొక్క చిత్రము — ప్రత్తిగింజల నూనె

తేకుమళ్ల వెంకాజీ గారు

హిందూదేశము పరిశ్రమలలో నానాఁటికి వెనుకఁబడుచున్నది. సమస్తపదార్థములకుఁ బుట్టినిల్లయినను స్వతంత్రముగ నెక్క పరిశ్రమము నయినను నిర్వహింపలేకున్నది. పూర్వము ప్రపంచ మంతకును మనదేశపు దుస్తులను బంపి ఎంతయో వన్నెకెక్కిన ఈ హిందూదేశము ప్రపంచమం దంతకును హీనస్థితిలో నుండుట యెంత శోచనీయము! ప్రత్తికాడలనుండి కాగితముల నెట్లు తయారుచేయఁగలమో గతవత్సరము ముచ్చటించి యుంటిని. ఇంకను ఆ విత్తులవలన హిందూదేశమునకు ధనము నెట్లు చేకూర్పవచ్చునో యోజింతము. మనము ఈ విత్తులను నిష్ప్రయోజనముగ పాఱుచేయుదుము. ఇట్లు చెత్తగ బాఱఁబోయువిత్తులను ఇతరదేశస్థు లెవ్విధమున నుపయోగపఱచి ధనమును సంపాదించి వారి శ్రామికవిద్యను, వారి స్వదేశపరిశ్రముల నెట్లభివృద్ధి నొందించుకొనుచున్నారో చూతము.

హిందూదేశమం దంతకును, పేరునకుఁ దగిన ప్రత్తివిత్తుల యంత్రము పరిశ్రమ యెచ్చటను గానరాదు. ఏదో యొక మాఱుమూల నొకటి సుతారియా కంపెనీవారిచే నడుపఁబడుచున్నది. కాని యిల్లలికినంతనే పండుగ యగునా? ఒకటి ఉండిన మన కున్న సౌభాగ్యమేమి? అదియును మనచేతులలో లేదు. మనవారిచే నడుపఁబడుట లేదు.

మొన్న మొన్నటివఱకు ఈప్రత్తివిత్తులు దూదియంత్రములయొద్ద చెత్తగా పాఱవేయఁబడుచుండెడివి. ఈచెత్త నెట్లు తొలఁగించుట యనునది యొక గొప్ప క్లిష్టతమ మగు యత్న మయ్యెడిది. ఈచెత్త చుట్టుప్రక్కల నివసించు ప్రజలకు బాధకరముగా నుండెడిది. దీనిని తొలఁగింపవలయు నని కొన్ని శాసనములు కూడ ఏర్పడినవి. దానంజేసియే యంత్రకారులు నదులు కాలువలు మున్నగువాని ప్రక్కన వారి యంత్రముల స్థాపించి ఈచెత్త నానదీప్రవాహమువలన తీసివేయుచుండెడివారు. కాని ఈచెత్తయొక్క విచిత్రమగు మహిమను గ్రహించి అమెరికావారు చేసిన యత్నముల నందులకు వలయు పరికరములను యంత్రములను జూచిన మన మచ్చెరువు నొందకతప్పదు.

ప్రతివత్సరము ప్రత్తిపంట అపరిమితముగా హెచ్చుచున్నది. ఆకారణముచేతనే ప్రత్తివిత్తులుకూడ అపరిమితముగా హెచ్చయినవి. వీని నన్నిటిని పాఱవేయుట యొక సమంజస మయిన పని కాదు. వ్యవహారముపట్ల జరుపవలసిన పని కాదు. ఏదోవిధముగ నీచెత్తవలన నుపయోగము పొందవలెను. ఈ విషయమయి యాంకీ కంపెనీవారు తీవ్రముగా నాలోచింపఁగా ఈ విత్తులలో నొకవిధమయిన విలువ గల చమురు గలదనియు ఆపప్పు పొట్టు గొడ్లకుపయోగింపవచ్చుననియు తేలినది. క్రమముగ ఇందలి చమురును తీయుటకు యంత్రముపైని యంత్రములు స్థాపింపఁబడెను. ప్రస్తుతము అమెరికాలో 500 యంత్రములు కలవు. పెట్టుబడి, పెట్టినవారికిని వానిని నడిపించువారికిని చాల లాభము గలుగుచున్న దని తెలియుచున్నది. గొప్పవారందఱు ఈ యత్నమును జూచి నివ్వెరపాటు నొందిరి. నిష్ప్రయోజన మని పాఱవేయబడిన రాళ్లే కదా మేడలను నిర్మించునది. ఈసామెత ఈయత్నములో సఫలమయిన దని జియోర్జియా సంస్థానపు వ్యవసాయకళాశాలలోని డాక్టరు సౌలిగారు నుడివియున్నారు. పూర్వము ముసలమ్మకథలో చింపిరితలముష్టికుఱ్ఱవాఁడు గొప్ప రాజగుట నమ్మఁదగినది కాదంటిమి. కాని ఇంత తుక్కుగ పాఱవేయఁబడినవిత్తులు ఇంతగ నుపయోగపడుట చూడ నాశ్చర్యముగా నున్నది. ఈ యుపయోగము ఒక్కచోటనే కాకుండ ప్రతిదేశమునకును ప్రపంచమంతకును చెందినదై యున్నది. ఈపరిశ్రమవలన, స్వాతు

లాభము ప్రతివత్సరము 450 లక్షల రూపాయలను సంపాదించుచున్నదని వినుచున్నాము. సుమారు 40 వేలు 50 వేల కూలీలకీ పరిశ్రమ జీవనోపాధిగా నున్నది. మన జీవనోపాధికి తగిన యేర్పాటు గలుగుచున్నది. మెత్తని తివాసీలు మొదలగువానిని తయారు చేయుటకు తగిన పదార్థము నిచ్చుచున్నది, ఈ పరిశ్రమయే సబ్బు మొదలగు వానిని తయారు చేయుటకు సహాయపడు పదార్థముల నిచ్చుచున్నది. ఇంకను ఈ పరిశ్రమము లనేకవిధముల మనకు తోడ్పడుచున్నవి. పెక్కువేల పరిశ్రమలకు సహాయభూతముగా నున్నది.

ఈ క్రింది పట్టికవలన నీ పరిశ్రమము అమెరికాలో నెంత యభివృద్ధి నొందినదో తెలియుచున్నది.

సం॥ రం	యంత్రముల సంఖ్య	ప్రత్తివిత్తుల పంట టన్నులలో	యంత్రము వలన పొట్టు జేయబడిన విత్తులు టన్నులు	పిండిచేయబడిన విత్తుల మొత్తము 100 కి చొప్పున
1878	30	1,300,000	52,000	4
1880	45	2,600,000	286,000	11
1890	115	3,500,000	910,000	26
1900	357	4,700,000	2,820,000	60
1910	8.6	4,500,000	3,269,000	73
1914	885			

ఈ పరిశ్రమమువలనఁ గలుగు లాభములను పర్యాలోచించి ఈ పరిశ్రమను యూరపుదేశమందలి అన్నిజాతులవారును యంత్రముల స్థాపించి లాభమును పొందుచున్నారు. ఈ క్రింది పట్టికవలన ప్రపంచములోని దేశము లెన్నెన్ని యంత్రములను 1914 సం॥ రమునకు కలిగియున్నారో తెలియుచున్నది.

1914 సం॥రమునకు ప్రపంచములో నున్న ప్రత్తి విత్తుల యంత్రముల సంఖ్య:—

అమెరికాదేశము 885, ఇంగ్లాండు 50, రష్యా 32, పెరూ 11, జెర్మనీ 9, చైనా 9, బ్రేజిలు 7, ఫ్రాంసు 4, ఈజిప్టు 4, టర్కీ (ఆసియాలోనిది) 4, మెక్సికో 1, ఆస్ట్రియా 1, ఛిలీ 1, హిందూదేశము 1, మొత్తం 10,19.

కొన్ని దేశములలో యంత్రములు కేవలము ప్రత్తివిత్తులనుండి నూనెనే తీయక ఇతర విత్తులనుండి కూడ నూనెను తీయుచున్నారు.

ప్రత్తిపంటలో అమెరికాతరువాత రెండవది హిందూదేశమే. అక్కతన, యంత్రము లుండుటలో కూడ మనదేశము ఆవిధముగనే రెండవదిగ నుండవలసియున్నది. కాని మన దురదృష్టవశమున, ఒక ప్రత్తికాడయయిన పండని ప్రదేశము దీనికి వలయు విత్తులు మొదలగువానికై ఈజిప్టు హిందూదేశముపై నాధారపడియున్న యింగ్లాండు మన స్థలము అనగా రెండవస్థలము నాక్రమించియున్నది. ఇంతికన్న దరిద్ర మేమన, రష్యా, టర్కీలు కూడ మనల నీ పరిశ్రమలలో నణఁగఁద్రొక్కఁ గలిగియున్నవి. మనకన్న నాగరికత లేనివై మన కున్న పంటలో నూఱవవంతయిన పంటలేని యీదేశములు మన పైస్థానముల నాక్రమించుకొని యున్నవి. ఈ పరిశ్రమలలో కూడ మనదేశము చివర నేడ్వవలసినదేనా? మన కింక మోక్షము లేదా?

పశువుల కాహారము

ఇందులకు కారణ మేమన, మనదేశములో వీనినేవిధముగ నుపయోగించుచున్నారో యోజించినఁ దెలియును. సాలునకు సగటున 16 లక్షల టన్నుల ప్రత్తి విత్తులు మన దేశములో తయారగుచున్నవి. ఇందులో పదవవంతు నాటుట కుపయోగించెదము. 2,50,000 టన్నులు ప్రతి సంవత్సరమును యూరపుదేశముల కెగుమతి యగుచున్నది. అందులో ముఖ్యముగా నింగ్లాండునకే యెగుమతి యంతయును. ఇంకను సుమారు 12లక్షల టన్నులు మనదేశములో మిగిలిపోవుచున్నవి. ఇవి యేమగుచున్నవో వివరముగా తెలియదు కాని, పశువులకు మేతగా నుపయోగపడుచున్నవని చెప్పవచ్చును.

అమెరికాలో నీ విత్తులు పనికిరానివని తలంచుటవలన దాని నెట్లుపయోగపఱుచుట యని యాలోచన పుట్టినది. కాని, ఇండియాలో నేదో విధముగ నుపయోగపడుటవలన, దాని నెట్లు ఎక్కుడుగ నుపయోగపఱుపవలె నని యాలోచన మైన కలుగుట కవకాశము లేదు. అందుచేతనే మన మీయధోగతికి లోఁబడి యున్నాము. పశువులకు మేతగా నుపయోగించుటవలన నష్టమేమి యని మీరడుగవచ్చును. ఈ విషయమును గూర్చి (Neol Paton) నియాల్ పేటను గారిట్లు

నుడివియున్నారు. "పశువుల మేతక్రింద నీవిత్తుల నుపయోగించుచున్నాము. కొందఱు యంత్రములవలన పిండి చేసి,నూనె తయారుచేసిన లాభ మేమి? యని యడుగుచున్నారు. విత్తులరూపమున పశువులకు బెట్టిన జీర్ణింపఁ జేసికొనుట చాల కష్ట మయిన పని. నూనెకూడ సంపాదించుటవలన, ధనలాభము గలదు. పశువుల కారోగ్య లాభము గలదు. విత్తులలోని నూనెను పశువుల శరీరమున కేదో విధముగ నుపయోగింపక చాల భాగము నూనె, మలమూత్రముల మూలమున బయటకు వచ్చుచున్నది.

ఈ పరిశ్రమవలన, చాల విలువ అయిన పశుపులమేత పోవు నని కొందఱు వివరింతురు. కాని యెన్ని యంత్రములవలన తీసినను నూటికి 12 వ వంతు నూనె మనకు వచ్చును. తక్కిన 88 వంతులు ఏదో విధమున పశువుల కాహార మగుచునే యున్నది. అంచుచేత ఈ పరిశ్రమవలన, పశువులమేత ఏమాత్రము నష్టము కాకుండుటయే గాక, దేశమునకు ధనముకూడ చేరును. ఈ క్రింది పట్టికను బట్టి మనకు కలుగు లాభములను ఊహింపవచ్చును.

12 లక్షల టన్నుల విత్తులు, టన్ను రూ 450 ల నిలువ చొప్పున, 120,000 టన్నుల నూనె నిచ్చును. దాని ఖరీదు—రూ. 5,40,00,000.

530,000 టన్నుల పొట్టు తీసిన పప్పు తయారగును. టన్ను 1-కి రూ 50 లు—దాని ఖరీదు రూ. 2,65,00,000.

550,000 టన్నుల పైపెచ్చు తయారగును. టన్ను 1-కి రూ 20 లు. దాని ఖరీదు-రూ. 1,10,00000.

విత్తులవలన కలిగిన పదార్థముల విలువ—రూ. 9,15,00,000.

ఇందులకు 12,00,000 టన్నుల విత్తు లవసరము కదా. టన్ను 1-కి రూ 50 ల చొప్పున, దాని ఖరీదు-రూ. 6,00,00,000.

మనకు ఖర్చులు పోను కలుగు లాభము—రూ. 3,15,00,000

ఈ 3 కోట్ల రూపాయిలు మనకు రావలసినది పశువుల మేతక్రింద పోవుచున్నది.

ఇదియును గాక, పశువులకు వలయునది పైపొట్టే గాని విత్తంతయు నవసరము కాదు. ఈ కఱవు దినములలో ఇంత నష్టముపైని ఇంత యనవసరపు తిండి నెవరు ఉపయోగింతురో తెలియకున్నది. దీనిని జాగ్రత్తపఱచి, యుపయోగానుపయోగములను గ్రహించి, సర్కారువా రుపయోగపఱచుటవలననే 1912, 1915 సం॥లలో గుజరాతులోను, 1913 వ సం॥లో అహమ్మదు నగరములలోను కలిగిన కాటకములలో చాల వఱకు సహాయపడఁగలిగిరి.

అమెరికాలో పశువులకు ఈ పైపొట్టును మాత్రమే యుపయోగింతురు. 1912—13 సం॥ లో నీ పొట్టు మాత్రమే తిండిగా నుపయోగించిన నష్ట ముండునేమో యని ప్రయత్నములు జరుపఁబడెను. ఏమియు నష్ట ముండ దనియు, విత్తులు పూర్తిగ మేతకై వదలివేయుట యనవసర మనియు నష్టదాయక మనియు వాక్రుచ్చిరి:-

ఇతర దేశములలో నీపరిశ్రమ యెట్లభివృద్ధి పొందుచున్నదియుఁ జూడుఁడు. వారు తయారుచేయు నూనె కాక ఇంకను వారికి ఎక్కువనూనె కావలసి యున్నది. కావున మనదేశములో పరిశ్రమకు ఇంత ప్రోత్సాహము లేకపోయినను, మనము తయారుచేయు నూనె ఇతరదేశములలో కొనుబడి యగును. ఈ క్రింది పట్టికవలన అమెరికాదేశములో సాలున కెంతనూనె దిగుమతి యగునో తెలియును.

	1911 టన్నులు	1912 టన్నులు	1913 టన్నులు	1914 టన్నులు	1915 టన్నులు
ప్రత్తివిత్తుల నూనె-ముతకది	3,558	6,168	1,070	3,114	4,080
,, సాఫుచేసినది	21,909	2,666	16,586	19,866	38,771
,, పిండి	199,087	281,890	236,723	183,169	217,464

ఇంకను, మనదేశములో తయారగు నూనె ఇతర దేశములకంటె నెక్కుడు ప్రశస్తముగఁ జేయుటకు వీలు కలదు. ఏల యన, ఈ ప్రత్తివిత్తులు రాకపోకలలో వేడిమికి తాఁకుడువలన చెడిపోవుననియును, అందువలన ప్రశస్తమయిన నూనె దొరక దనియు, ఆ నూనె ఇంచుక వాసన చెడు ననియుఁ గొందఱు వ్రాయుచున్నారు.

ఆ విధమునఁ గాక, ప్రత్తిలోనుంచి గింజలు తీసిన తోడనే, నూనె తయారుచేసిన, ఆ నూనె సర్వవిధముల నేతిక్రింద నుపయోగింపవచ్చును. సబ్బులు మొదలగు పరిశ్రమలకు ఉపయోగపడును.

కమర్షలు ఇంటెలిజెన్సు డిపార్టుమెంటు వారు ఈ విషయమై రెండు ఇబ్బందులను సూచించి యున్నారు: 1. విత్తుల రాకపోకలయందును నూనెయెగుమతులందును పన్ను హెచ్చుగ నున్నది. 2. విత్తుల యెగుమతి చాల చవుక. నూనెను డబ్బాలలో పోసి రవాణాచేయుటకు తయారుచేయు ఇబ్బంది.

మొదటిది ప్రస్తుతము మన రాజ్యాంగస్థితులందు మన దేశవర్తకపద్ధతులను బట్టి మన మేమి చేయుటకు వీలు లేదు. ఎగుమతిదిగుమతులకు గల కష్టములు. ఈ నూనెయొక్క చవుకధరలలో కొట్టుకొని పోవును, మూఁడవది అలవాటుమీఁద కుదురును. ఈయిబ్బందులు ఒక లెక్కలోనికిఁ దెచ్చి మన పరిశ్రమలయొక్క భావిస్థితిని జెడఁగొట్టుట ధర్మము కాదు.

కావున నో సోదరులారా! చేతులార నీ ధనమును గోల్పోయి, "మనకుఁ బరిశ్రమలు లేవు, మనకు స్వాతంత్ర్యము లేదు, మా కది లేదు. మా కిది లేదు. మా కిదియున్న నెంత చేయుదుమో? మా కదియున్న నెంతెంత ఘనకార్యము లొనరించెదమో" యను నుత్తరకుమార ప్రజ్ఞలకుఁ బనిఁ గోల? కాల మేల వ్యర్థపుచ్చెదరు? సభలపైని సభలు జరుగుచునే యున్నవి. వేనకువేలు ధనము వెచ్చించుచున్నారు. ఇందువలన సభలు వల దని నా యభిప్రాయముకాదు. కాని సభల జరుపుట వేలము వెఱ్ఱిగా నయినది. ఒక్కొక్కసభకు వందలు గావు; వేలు ఖర్చగుచున్నవి. కార్యశూరత్వము క్షీణించుచున్నది. నిష్ప్రయోజన ప్రసంగములు హెచ్చినవి.

కాలము విలువ గలది. ఇఁకనయిన కాలయాపన మొనరింపక, కార్యశూరత్వమునకు గడంగుఁడు. ఈ పరిశ్రమకు పెట్టుబడి యంతగా ననవసరము. ఫల మధికము. కావున నాంధ్రసోదరులు ఈ విషయమును గూర్చి జక్కగ పర్యాలోచనముఁ జేసి యితరదేశీయులు మనదేశమునకు వచ్చి యీపరిశ్రమ నభివృద్ధిఁ జేయ సమకట్టి యున్నారని గుర్తెఱింగి ఆలాభము మనదేశమునుండిబయటకు పోనీయక ఆపరిశ్రమము నభివృద్ధి చేసి రను కీర్తి మన యాంధ్రదేశమును దాఁటనీయక ఆంధ్రమాతకు యశస్సును సంపాదించెదరు గాక!

ఆమని

బులుసు రామజోగరావు గారు

చిపురుం గైదువుజోదు ప్రేమసఖుఁడై ♦ చెన్నారు వాసంతబాం
ధవుఁడై క్రీడలుసల్పు మారుతుని శ్ర ♦ ద్ధాభక్తి నీరార్చుచున్
ధవళాంభోజపుపొత్తులన్ బొదవి వే ♦ ధాత్రీజముల్ లాలి రా
ఘవ యంచున్ జివురాకు నుయ్యెలను బా ♦ గానుంచి పాడున్ మహిన్.

భరతఖండపు గ్రామముల స్థితిగతులు

కొమ్మాజోస్యుల జగన్నాథం గారు, బి. ఏ.

ప్రాచీన స్థితి

గ్రామప్రభుత్వము:— ప్రతి గ్రామమునకు భుక్త నాయుడు, పటేలు మున్నగు స్థానిక నామములతో ఒక అధికారి యుండెడివాడు. అతనికి సహకారిగా వ్రాతకోతలు జరిగించుటకు ఒక కరణము ఉండెడివాడు. వీ రిద్దరును కలిసి గ్రామము మొత్తముపైని సర్కారుకు కట్టవలసిన పైకమును పరిష్కారము చేసుకొని ఆ యా తరుణములలో కట్టుచుండువారు. ఏవేని పెద్ద అవాంతరములు బందిపోటు (హత్య) మొదలైన (క్రూరకర్మలు) జరిగినప్పుడు, పై అధికారులకు తెలియచేయుట, దోషులను పట్టి శిక్షించుటలో వారికి సహాయము చేయుట, ఇవి వీరికి సాధారణముగా చేయఁదగిన పనులు. తక్కిన విషయము లన్నియు, పై యధికారుల సహాయము లేకయే వీరు నెఱవేర్చుకొనుచుండిరి. ఈ గ్రామ ప్రభువు లెంతమాత్రమును సర్కారుచే నియమింపబడినవారు కారు. గ్రామస్థు లందఱకు వీరు జామీనుగా నుండి, గ్రామ సౌకర్యమును గురించి సర్కారుకు జవాబుదారు లగుచుండిరి. వేతన పూర్వకమైనది గాక వీరి యుద్యోగము గౌరవపూర్వకమైనదై యుండెను.

పన్నులు, న్యాయపరిపాలన:-పూర్వము సర్కారుకు ఇయ్యవలసిన మొత్తము పన్నులో గ్రామములోని యేయే రయితు లెంతెంత చెల్లించవలెనో, ఏ యే పొలములకు ఎంతెంత నీరు పారించుకొనవలెనో, మొదలుగాగల విషయములు తమలో తామే యేర్పాటు చేసుకొనెడివారు. చిన్న చిన్న నేరములు జరిగినప్పుడు, గ్రామాధికారి గ్రామస్థుల సమక్షమున ఆ నేరములను విచారణ జేసి, నేరము చేసినవానికి దండము విధించుచుండెను. బొంతకొయ్యలో నుంచుట, కొరడా దెబ్బలు కొట్టించుట, ఫిర్యాదికి పరిహార మిప్పించుట, ముద్దాయికి జరిమానా వేయుట మొదలగు దండనలను విధించు వాడుక కలదు. సివిల్ తగాదాలు గ్రామాధికారివలన గాని, పంచాయితీ మూలమున గాని పరిష్కరింపబడుచుండును. ఇప్పటి కోర్టు తీర్పులవలె సంవత్సరములు పట్టక, ఎప్పటి తగాదాలు అప్పుడే తీర్పఁబడి తత్క్షణమే అమలు జరుపబడుచుండెను. రాజు ఎక్కడ నున్నది గ్రామస్థులకు బొత్తిగ తెలియదు. నాయుఁడు కరణములే వారికి ప్రభువులు. ఇట్టి ప్రభుత్వమును దాల్చినను, గ్రామాధికారులు, గర్వితులై వర్తింపక న్యాయాన్యాయముల సమముఁగ పరిశీలించి న్యాయ్యమార్గముఁ జూపుచు తమ గ్రామస్థుల యభివృద్ధియే ముఖ్యోద్దేశముగఁ బెట్టుకొని, పాలించుచుండిరి. అట్టిన్యాయ పరిపాలనము జరుగుచుండుటచేత, ప్రజలుకూడ ఈ యధికారులయెడల భక్తి విశ్వాసములు కలిగి తమతోడి గ్రామస్థులయెడల దయాపూర్వకముగ నడచుకొనుచు, అధికారులు చేసెడు మేలులను పొందుచు, అభివృద్ధిఁ జెందుచుండిరి.

వ్యవసాయము:—పూర్వము ఇప్పటివలె అసామివారీ భూములు స్థిరపంపకములు చేయబడ లేదు. పంట పరిమితిని బట్టియు, వాటి నీరసనరసములు చూచియును భూములను చరపంపకము వేసి, చీట్ల మూలముగా ఎవరికి వచ్చినది వారు 5 లేక 10 సంవత్సరములు సాగు చేసుకొని అనుభవించుచుండెడివారు. నియమితకాలము పూర్తి కాఁగానే తిరిగి పూర్వపురీతిని చరపంపకము చేసికొనుచుండిరి. చెఱువులు, ఏటికాలువలు కొండవాగులు మొదలుగాగల జలాధారములు గ్రామస్థు లందఱు సాముదాయికముగా మరమ్మత్తు చేసికొని గ్రామపొలము లన్నింటిని తడుపుకొనుచుండిరి. బీడు భూములు గ్రామస్థు లందఱికిని దామాయిషీగా నుండును. గ్రామములో ఉండెడి పశువు లన్నింటిని యీబీళ్లలోనే మేపుకొనువారు. ఎక్కువ పశువు లున్న వారికిని తక్కువగా నున్న వారికిని విచక్షణ లేదు. ఇవికాక గ్రామ సమిష్టిని తోటలుకూడ నుండెడివి. భూము లే గ్రామమున నున్న భూమి ఖామందులు కూడ ఆగ్రామముననే యుదురు. భూము లొకచోటను భూమి ఖామందు లొకచోటను ఉండుట చాల యరుదు.

గ్రామరక్షణము :—హైందవ ప్రభుత్వములో

బంధిపోటుమూకలు పితూరీదార్లు అంతగా ఉన్నట్లు కానరాదు. మహమ్మదీయ ప్రభుత్వ మారంభించినది మొదలు (అనగా ద్వంద్వప్రభుత్వములు అచిరప్రభుత్వములు ప్రబలినది మొదలు) బందిపోటు మూకలు అధికమయి గ్రామస్థులను బాధపెట్టి దోచుకొనెడివి. అప్పటిలో గ్రామముచుట్టు దిట్టమైన మట్టిగోడలు పెట్టి ద్వారము లెత్తి గోడలపైని ముండ్లకంచెలను నాటి గ్రామములో చేవ గలవా రందఱు ఆయుధపాణులై, గోడ లెక్కి శత్రువులను పారదోలి పశువులను పంటలను మానధనములను కాపాడుకొనెడివారు. గ్రామములు కేవలము చిన్నవై దోపిడిగాండ్ర సంఖ్య అధికమై అధైర్యము కలిగినప్పుడు, గ్రామము మొత్తముపైని కొంత సొమ్ము లేవనెత్తి దాని నా దోపిడిగాండ్రకు ఇచ్చి పరిమితకాలమువఱకు తమ గ్రామముపైకి రాకుండునట్లు కట్టడ చేసుకొందురు. బందిపోటు మూకలు వచ్చెడు సంగతి ముందుగా తెలిసినయెడల ఇరుగుపొరుగున నున్న నాలుగైదు గ్రామములవారు కలిసి వానిని పారతోలెడువారు.

గ్రామములోని యువకు లందఱు కలిసి రాత్రులయందు గ్రామములో గస్తి తిరుగుచు మధ్యమధ్యను గ్రామస్థులను హెచ్చరించు వాడుక కలదు. కన్నగాండ్రు దొంగలగుంపులు ఆ యా ప్రాంతములయందు తిరుగుచున్నట్లు తెలిసినప్పుడు గస్తి తిరగడము చాల జాగరూకతతో జరిపెడివారు. యువకు లందఱును గ్రామచావడిలో చేరి జట్టులుగా ఏర్పడి, జామున కొక్క జట్టుచొప్పున గస్తి తిరుగుట కేర్పాటు చేసుకొని, ఒకరి తరువాత నొకరు రాత్రి యంతయు గ్రామమును కాపాడుచుందురు. కన్నగాండ్ర భయము లేనప్పుడు గ్రామబారికే యీ గస్తి తిరిగి గ్రామస్థులను హెచ్చరించుచుండును.

ఆర్థికస్థితి :—ఆకాలములో అన్న వస్త్రములకెవరికిని లోపము లేదు. ఆకలిచే కృశించినవా రెవరును లేరు. ఇప్పటివలెనే రహదారులు దినుసుల యెగుమతి ధరలు దినదినమును హెచ్చుటలు లేవు. ఏ సంవత్సరము పండినపంట ఆసంవత్సరమునకు సరిపోయేడిది. బాగుగ పండినప్పుడు మఱొక సంవత్సరము వఱకు సరిపోవును. ఎవనికైన అన్నిరకముల పంటలు బాగుగ పండి వెచ్చమునకు మించి మిగిలినప్పుడు వెండిబంగారములకు మార్చుకొనెడివారు. నాణెములు చెలామణి అంతగా లేదు. సాధారణముగ గ్రామస్థులు ఒక వస్తువుకొఱకు కాని, మఱి యేవిధమైన యవసరమునకు కాని మఱియొక యూరికి పోవ నవసరము లేక తమ యూరియందే తగిన యేర్పాటులను చేసికొందురు. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మంగలి, చాకలి, తెలకుల, దేవర, దుకాణదార్లు ఏ గ్రామమునకు తగినట్టు ఆ గ్రామముననే యుండెడివారు. ఒక్కొక్క వార మొక్కొక్క బస్తీగ్రామములో సంత కూడెడిది. అట్టి సమయములలో గ్రామములోనివారు తాముచేసిన వస్తువులను కాని, పండించిన ధాన్యాదులం గాని సంతకు తీసుకొనిపోయి, వాటిని మార్పుగా నిచ్చి తమకు కావలసిన వస్తువులను తెచ్చుకొందురు. బంగారపు పనివాండ్రు, బట్టలునేసెడివాండ్రు మొదలగు సున్నితపు పనులు చేసెడివారు బస్తీలలో తప్ప ప్రతిగ్రామములోను ఉండరు.

విద్య:— ఉత్తమజాతి బాలకులు చదువుకునేవారు. బాలికలు చదువుట యరుదు. కేవలము చదువ లేదని చెప్పుటకు వ్రాయుటకును చదువుటకును రానివా రందఱును జ్ఞానశూన్యు లనుటకు వీలు లేదు. అప్పటికాలపు వారి జ్ఞానము వారి బుఱ్ఱలోనే యుండెడిది. పుస్తకములలో దాగి యుండ లేదు. గ్రామములో జరిగెడి పురాణ కాలక్షేపములు పాటలు, భజనలు, పంచాంగశ్రవణము కాలమానస్థితిని, గమనించుట, గ్రామసభలలో చేరియుండుట, ఈ మొదలైన వన్నియు జ్ఞానదాయకములు కావా? విద్యయన నింతకంటె మఱి యే మున్నది? ఆ కాలమందు బుఱ్ఱలో మోయలేనంత విద్య యెవనియందును ప్రబలి యుండ లేదు. ఇప్పటిలో అంతకుమించి విద్య ప్రబలుటచే తలభారమునకు మించినదానిని పుస్తకములలో సంగ్రహించి మోయుచున్నాము.

ప్రతిగ్రామమునందును కోళ్లు, గొఱ్ఱెలు, పశువులు మెండుగా నున్నను, గ్రామములు చాల పరిశుభ్రములుగ నుండెడివి. పేడ పెంట మొదలయిన తొక్కంతయు కుప్పలుగా వేసికొని తరుణమందు వాటిని పొలములకెరువుగా నుపయోగించుకొనుచుండిరి. అట్టి కుప్పలు ఊరిబైట వేసుకొనెడివారు. స్త్రీపురుషాదు లందఱును యథోచితముగ పాటుపడెడివారు. దాదాపుగ ప్రతియింటను ప్రత్తిరాట్నములుండెడివి. ప్రతియిల్లాలును నూలు వడికెడివి. బట్టలు కావలసినప్పుడు, ఎవరి నూలు వారు దేవాంగుల కిచ్చి కూలి నిచ్చి

నేయించుకొనుచుండిరి. పంటలు పోయినప్పుడు అన్ని సస్యములకు ఒక్కపర్యాయము పోవు. వరిమొదలగు పల్లపుపంటలు పోయినప్పుడు జొన్న చోడి కొఱ్ఱ ఊద చామ ఆరిక మొదలగు మెట్టపంటలు పండుటవల్లను క్షామబాధ ఆకాలపువారిని అంతగా పీడించుట లేదు. వరుసగా మూడు నాలుగు సంవత్సరములు అన్నివిధము లయిన పంటలును పోయి నీరు లేక పశువులు నశించి దూరదేశములనుండి ధాన్యము రా వీలులేమి—ఇవి యన్నియు సంభవించినప్పుడు ప్రజలు బాధపడేవారు. కాని యిప్పటివలె పంటలు హెచ్చుగ నుండి క్షామ బాధ పడుట లేదు. క్షామబాధ కలిగినప్పుడు వలస తీసేవారు. సుభిక్షము కాఁగానే తమ గ్రామములను చేరు కొనేవారు. అన్నివిధములను గ్రామములు మిక్కిలి స్వాతంత్ర్యము కలిగి, తమ వ్యాపారములను తామే జరుపుకొనుచు రాజాధికార మెంతవట్టు కవసరమో అంతమట్టుకు మాత్రమే జొరబిచ్చెడివారు. ప్రతిగ్రామ ము ప్రజాపరిపాలక మని చెప్పదగిన స్థితిలో నుండెను.

వర్తమానస్థితి

ఆంగ్లేయప్రభుత్వములో మనదేశ మెట్టియున్నత స్థితికి ఎట్టి నాగరకస్థితికి వచ్చినదో, ప్రత్యేకముగా చెప్ప నవసరములేదు పట్టణములు అభివృద్ధి చెందినవి. వర్త కము వర్ధిల్లినది. దొంగభయములు తగ్గి రాకపోకలు సుఖముగా జరుగుచున్నవి. మొదట కంపెనీవారి యాజ్ఞ, పిదప చక్రవర్తిగారి యాన ప్రతి పల్లెయందును పట్ట ణమందును నిరంకుశముగా చెల్లుచున్నది. ఇట్టి పరిపూ ర్ణాభివృద్ధిలో మన పల్లెటూళ్లస్థితి యెట్లున్నదో విచా రింతము.

బ్రిటిషువారు తమ యాజ్ఞ నెల్లెడల నిరాఘాట ముగఁ బ్రవర్తిల్ల చేయుటలో, తెలిసియో తెలియకయో మనగ్రామములకు పూర్వమున్న స్వాతంత్ర్యమును పడ గొట్టిరి. గ్రామాధికారులు గ్రామస్థుల ప్రతినిధులుగా నుండుట పోయి, సర్కారువారి సేవకులయిరి. వీరికి కల నౌకరీయినాములు తగుమాత్రము సిస్తుకు వీరి కిచ్చివేసి జీతములు ఏర్పాటు చేయుటవలన వీరు మఱింత సేవకులైరి. సర్కారుకు రావలసిన సిస్తు ఒక గవ్వయి నను పోకుండ వసూలుచేయుటకుగాను వీరు ప్రజా ప్రతినిధు లగుట పోయి సర్కారుప్రతినిధు లయిరి. అధి కారము హెచ్చినది. ప్రజానుమతము తప్పినది. వీరు ప్రజలను పీడింప నారంభించిరి. ప్రజలకు వీరియందు నమ్మకమును, గౌరవము తగ్గినవి. ఆకారణముననే వీరికి సివిల్ క్రిమినల్ అధికారములు తగుమాత్రముగా నున్నను పల్లెటూరిప్రజలు వీరిమూలముగా తమ తగ వులు పరిష్కరించుకొనక కోర్టులకెక్కి చీమ నెత్తురుగా కూడబెట్టిన ద్రవ్యమును అక్కడ సమర్పించి గతజల సేతుబంధన మన్నట్టుగా బుద్ధివచ్చి, ఇల్లు చేరు చున్నారు. ప్రతి గ్రామమునందును పూర్వపు ఐక మత్యము పోయి కక్షలేర్పడినవి. ఎల్లప్పుడు తగాదాలు పెంచుకొని న్యాయసభల కెక్కి న్యాయవాదులను పెంచుచు, న్యాయసభల సంఖ్య వృద్ధిచేయుచున్నారు. పూర్వమువలె గ్రామస్థులు తమ గ్రామములో దొంగ తనములు జరుగకుండ గస్తీ తిరుగుట మానివేసిరి. దొంగతనము జరిగినతరువాత పోలీసువారికి రిపోర్టు చేయుటవలన నెంత లాభ మున్నదో అందఱకు తెలి సిన విషయమే.

పాఠశాలల సంఖ్య రానురాను హెచ్చి, చదువ నేర్చిన బాలికాబాలకుల సంఖ్య హెచ్చుచున్నను వారి విద్య వారిని సేవకావృత్తికే పురికొల్పుచున్నది గాని, స్వతంత్రపరిశ్రమలకు పురికొల్పుట లేదు ఆంగ్లదేశము మొదలగు విదేశములలో బట్టలు మొదలగు నేయే వస్తువులు యంత్రసహాయమువలన ఎంత విరివిగా తయా రగుచున్నవో, అంతగా మన దేశ పరిశ్రమలు క్షీణిం చుచు వచ్చినవి. యంత్రకృతము లంత చౌకగా హస్త కృతములు విక్రయించ వీలు లేదు. ఇందువలన మన పల్లెటూళ్లలో పరిశ్రమలు క్షీణించుటయే కాక విదేశ యంత్రములకు కావలసిన కారు పంటలను పండించు టయే మనవారి పనిగా నున్నది. పంటలు హెచ్చిన కొలఁది, ధరలు హెచ్చినకొలఁది, పల్లెటూరివారికి క్రొత్త నష్టములు సంభవించినవి. సర్కారువారు పన్నులు బిగించుచున్నారు. పల్లెటూరివారు పండిం చెడు పంటలకు హెచ్చు ధరలు వచ్చినను వారికి కావ లసిన వస్తువుల ధరలు అంతకంటెను హెచ్చినవి. అంతే కాక, మునుపటికంటె పలువిధములైన క్రొత్తవస్తువులు ఆవశ్యకము లైనవి. మునుపటి పల్లెటూళ్ల పరిశ్రమలు నశించినవి. ఈపై నుదాహరించిన మూఁడు నాలుగు కారణముల వలన, సర్కారువారు పన్నులు వసూలు చేయుటచేతను, రయితులు వర్తకుల కంట్రాక్టుధరలకు లోఁబడి, సొమ్ము తెచ్చి సర్కారుకు సిస్తుకట్టి తమయావ

సరఘులను తీర్చుకొనవలసి యుండుటవలనను సాధారణపు రయితు లందఱును కాలక్రమమున ఋణమగ్నులై పశువులను భూములను అమ్ముకొని, విదేశములకు కూలి చేసికొనుటకు పోవుట కాని, తమగ్రామములోనే హీనస్థితియం దుండుట కాని తటస్థించుచున్నది. అట్టి స్థితిలో కాటకము వచ్చెనా, వారి పాట్లు చెప్ప నవసరము లేదు. పూర్వ మందఱును కడుపార తిందురు. ఇప్పుడు సుఖభోజనము చేయువా రొకరును ఒక ప్రక్క మాడియున్న వారు పదిమందియు.

భావిస్థితి

ఇట్టి అవస్థ లన్నియు నొక్కమారు పో అని కాని, పూర్తిగా పోవునని కాని చెప్ప బూనుకొన లేదు. కాలము మారినది. పోయిన కాలమానస్థితులు అప్పటి మాదిరిగ తిరిగి రానేరవు. పరరాష్ట్రీయ ప్రభుత్వమున నున్నాము. పూర్వమువలె మన పల్లెటూళ్లు ఒకదానితో నొకటి సంబంధపడుట లేదు. ఇప్పుడు, ఒకయూరి సంగతులు మఱియొక యూరికి కావలసి యున్నవి. మనదేశపు ఉబుసు ప్రపంచమున నుండెడు దేశము లన్నిటికిని కావలసి వచ్చెను. వాటి యుబుసు మనకు కావలసియున్నది ఇట్టి నవీనస్థితిలో, పూర్వపు స్థితికి రాలేక పోయినను, పూర్వపు సౌఖ్యమును వీలయినంతవట్టుకు స్వాతంత్ర్యమును తిరిగి పొందగలుగుటకు ఆధారములు మన మాలోచించవలసి యున్నది. జాగ్రత్తగా పరిశీలనము చేయగా మన యనుభవమువలన బుద్ధిమంతులము కాఁజాలుదు మేని, ఈక్రింది మార్గములు కానవచ్చుచున్నవి. 1. కోఆపరేటివుసంఘములు, 2. గ్రామపంచాయతీలు, 3. క్రొత్త ఇండియా ప్రభుత్వచట్టము-దాని అమలు,4. బాలికాబాలకుల విద్యాభివృద్ధి.

కోఆపరేటివు సంఘములు

కోఆపరేషను (Co-operative) అనగా సాముదాయికముగా కార్యములు నెఱవేర్చుకొనుట - అన్ని విధములయిన అభివృద్ధులకు నిది కుంకుటివేరువంటిది. అందులో సర్కారువారి చట్టప్రకారము ఆమోదించి అమలు జరుపుచున్నవి పరపతి (credit) సంఘములు స్టోర్లు, పరిపతిసంఘములు మెంబర్లకు నూటికి మూప్పావులాచొప్పున అప్పు లిచ్చి, ఇతర ఋణబాధల నుంచి తొలగించుచున్నవి. అప్పువాయిదాలపైని తీర్చుకొనుచున్నవి. ఇట్టి సంఘము లిప్పు డక్కడక్కడ నున్నవి. అవి ప్రతి పట్టణములోను, ప్రతి గ్రామముగ్రూపున నొకటి చొప్పునను ఉండవలెను. వీటివలన నిపుడు అప్పులలో మునిగియున్న రయితులు ఆబాధలనుండి తప్పించుకొనవచ్చును. కూడబెట్టిన సొమ్ము భద్రముగా నీసంఘములలో దాచుకొనవచ్చును. తగిన ధర వచ్చినవఱకు పండినపంటలను నిలవ చేసికొని, లాభము గా నున్నప్పుడు అమ్మవచ్చును. ఇప్పటిలో సాహుకారులు (గ్రామములోని ధనవంతులు, పట్టణములలోని వర్తకులు) వస్తువులు తమచేతిలో చిక్కువఱకు ధరలను హెచ్చనీయక, తరువాత ఏలము పాడినట్టుగా దినదినము ధరలు పొడిగించుచున్నారు. ప్రతి గ్రామములోను పండినపంటలో ఆగ్రామస్థులకు సంవత్సరగ్రాసమునకు విత్తులకు మదుపులకు తగినంతవట్టుకు గ్రామములో నిలవవుంచి మిగిలినదియు ఎగుమతి చేసినయెడల ప్రజలకు కష్టముగా నుండదు. పంటలు సాహుకారుల స్వాధీనములో నుండుటం బట్టి యిట్టి యేర్పాటు చేయుటకు వీలు లేకున్నది అనేకమంది రయితులకు సాహుకారు అప్పు తీర్పగా రెండుమూఁడు నెలల గ్రాసమయిన నుండదు. సంవత్సరమునకు తొమ్మిదినెలల కాలము ఎక్కువ వడ్డికి అప్పు తెచ్చి హెచ్చుధరలలో వస్తువును కొని కాలక్షేపము చేయు రయితుల కష్టములు వర్ణించ నక్కరలేదు. తిరుగ మార్పులు కాగానే సాహుకారు అప్పు తీర్చకపోతే మఱి అప్పు పుట్టదు. రయితుల నిట్టి బాధలనుండి తప్పించగలవి పరిపతిసంఘములు తప్ప వేఱేవియు గానరావు. ఈసంఘములలో చేరి పనిచేసిన రానురాను, ఇప్పుడు గ్రామములలో నున్న కక్షలు పోయి సంఘీభావము ఐకమత్యము అభివృద్ధి కాఁగలవు. కోఆపరేటివుస్టోర్లు (దుకాణములు) కోఆపరేటివు ధాన్యపుబ్యాంకులు ఏర్పడిన యెడల నిప్పుడు మధ్యవర్తులకు పోవుచున్న లాభములు ప్రజలే పొందగలరు; ధరలును ఇంతగా హెచ్చవు

గ్రామ పంచాయతీలు

మన చెన్నరాష్ట్రపు దొరతనమువారు ఈమధ్యనే గ్రామపంచాయతీల శాసనము చేసినారు. ఈచట్టము ప్రకారము గ్రామస్థు లందఱు చేరి న్యాయ్యమే ప్రధానముగా ఎవరు వర్తింతు రని నమ్మకమో, అట్టి

వారిని అయిదుగురిని యెన్నుకొనవచ్చును. ఈ ఎన్నుటలో సర్కారువారు జోక్యము కలిగించుకొనరు. ఇట్టి పంచాయతీల మూలముగా, 50 రూ॥లకు మించని సివిల్ తగాదాలు, కొన్ని క్రిమినల్ తగాదాలు పరిష్కరించుకొనవచ్చును. ఇందువలని లాభములు గ్రహించినకొలది పెద్దతగాదాలు కూడ పరిష్కరించుకొనిన యెడల, ఇప్పుడు కోర్టులలో తగులుబెట్టుచున్న సొమ్ము ప్రజలకు మిగిలి, సద్వినియోగమునకు రావచ్చును. ఈ చట్టముయొక్క లాభ మంతయు తగిన పంచాయతీదార్లను ఎన్నుకొనుటలో నున్నది.

క్రొత్త యిండియా ప్రభుత్వ చట్టము

మన చెన్నరాష్ట్ర శాసన నిర్మాణ సభలో సుమారు 120 సభ్యులు ఉందురు. ఇందులో 63 లేక 66 గురిని ప్రజలు ఎన్నుకోవలెను. ఈయెన్నబడిన వారిలో నుండి యిద్దరిని మంత్రి పదములకు నియామకము చేయుదురు. వారిచేతిలో కొంత అధికారముండును. అందుమూలమున జిల్లాబోర్డు, తాలూకాబోర్డు, గ్రామపంచాయతీలకు, ఎక్కువ అధికార మీయబడును. సభ్యులను ఎన్నుకొను, హక్కు ఇంతకు పూర్వము కొంచెము మందికే కలదు. ఈక్రొత్తపద్ధతి ప్రకారము సర్కారుకు రు 20 లకు తక్కువకాని పన్ను చెల్లించు ప్రతిపురుషునకును ఎన్నికహక్కు వచ్చుటవలన, ఎన్నికగణముయొక్క సంఖ్య పూర్వముకంటె చాల హెచ్చుగా నుండును. ప్రజలు తమకు వచ్చిన యీ అధికారమును క్రమముగా వినియోగించి, తగిన వారిని యెన్నుకొనినయెడల, ప్రభుత్వము ప్రజానుమతముగను, ప్రజాక్షేమకరముగను ఉండును. అప్పుడు గ్రామములకు కావలసిన బాటలు, జలాధారములు గ్రామ పారిశుద్ధ్యము, రోగనివారణ, చికిత్స, విద్య, పరిశ్రమలు మొదలుగాగల విషయము లన్నియు ప్రజల చేతిలోనికి వచ్చును. భారతశాసనసభలో కూడ 120 మంది సభ్యులు ఉందురు. ఇందులో 80 మంది ప్రజలచే నెన్నబడుదురు.

విద్య

ఈ కాలములో విద్య నేర్చినఁ గాని కార్యములు క్రమముగా జరుగవు. పూర్వము వ్యవహారమంతయు నోటిమాటలలోనే జరిగేది. ఇప్పుడంతయు లేఖనరూపముగా నుండవలెను. చదువుకున్న వారిలో తగుమాత్రముఁగా నున్న మోసగాళ్లకు లొంగవలసిన అవసర ముండదు. జ్ఞానాభివృద్ధియు, బుద్ధికుశలతయు విద్యవలన వచ్చును. బుద్ధికుశలత గలవారికి లోకమంతయు స్వాధీన మగుచున్నది. కాపున విద్యాభివృద్ధి లేనిది దేశాభివృద్ధి కానేరదు.

విద్యాభివృద్ధి మూలమున మన గ్రామములలో క్షీణించిన కొన్ని పరిశ్రమలను అభివృద్ధిచేయవచ్చును. అందులో మొదటిది ప్రతి యింటిలోను నూలువడికి ఆనూలుతో నేయించిన బట్టలే వాడుకొనినయెడల సంసారులకు, సాలీలకు కూడ లాభకరముగ నుండును. రెండవది పశువులను బాగుగ మేపి, ఆ పశువులను వాటి కోడె దూడలను అమ్ముటవలన పాలు, పెరుగు, నెయ్యి అమ్మకమువలనను ప్రతికుటుంబమును ఆదాయము వృద్ధిచేసుకొనవచ్చును. మూడవది కోళ్లను బాతులును పెంచుట, మనము వృథాగా పారవేయు ప్రతివస్తువును, కళ్లములలోని రద్దును కోళ్లకు ఆహారము గనుక, కోళ్లను పెంచినవారు రద్దును వినియోగములోనికి తెచ్చినవారై, ఎక్కువ ముదుపుపెట్టకుండ మిక్కిలి లాభమును పొందఁగలరు. వ్యవసాయమువలన వచ్చిన ఆదాయమునకు ఈపరిశ్రమలవలని ఆదాయముతోడుపడినయెడల సుఖముగాఁ గాలక్షేపము చేయవచ్చును.

ఈ విషయము లన్నిఁటి నిందు సూచనగా మాత్రము వ్రాసితిని. ఒక్కొక్కదాని నొక్కొక్క పర్యాయము విపులముగా చర్చించి కొలదికాలములోనే ఆంధ్రపత్రికలో ప్రచురించెదను. ఆంధ్ర సోదరు లందఱు నీవిషయములను గురించి బాగుగ నాలోచించి ఆచరణలోనికి తెచ్చి, దేశాభివృద్ధికిని, ప్రజాసౌఖ్యమునకును, తోడ్పడఁగోరుదును.

మోహినీతైలము వెంట్రుకలను పెంచి నిగనిగలాడించును

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తులములు నూనె గల సీసా 1-కి రూ 0-12-0

అమృతాంజనం డిపో, నెం. 6, తంబుశెట్టివీధి, మద్రాసు; నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి

మద్యపానము

గొల్లపల్లి సామ్యుయలు గారు

ఏది మనుజుని సర్వవిధముల పాడుసేయుచున్నదో, ఏది మన హైందవులలో లక్షాధికారుల నేకులను భిక్షాధికారులనుగా జేయుచున్నదో, అట్టి మద్యపానమును గూర్చి మన మీదినములలో యోజించుట యుక్తమనియు నీ దుర్వ్యసనమును నాశనము చేయు పని దేశనాయకులకు మనవిచేయుట యవసరమనియు నాకుఁ దోఁచినందున నీ చిన్నవ్యాసమును వ్రాయఁబూనితి.

భగవంతుఁడు మానవులమైన మన మేలునిమిత్త మనేకపదార్థములను సృజియించెను. మన యాహారార్థమై నిర్మించిన పదార్థములన్నియు ఘనపదార్థములనియు ద్రవపదార్థములనియు ద్వివిధములు. ఘనపదార్థము లేవి యనగా ధాన్యములు, కాయధాన్యములు దుంపలు మొదలైనవి. వీనిని మనము ఇష్టాయిష్టములను బట్టి మితముగా భుజింపవచ్చును. ద్రవపదార్థములు రెండువిధములు: పాలు, పెరుగు, నీరు మొదలైనవి. వీనిని గూడ మితముగా ననుభవించవలెను. "అతి సర్వత్ర వర్జయేత్" యని బుధులు చెప్పినట్లు మితిమించి దేనినైనను మనము అనుభవింపరాదు. భోజనపానాదులందు మాత్రమేగాక వస్త్రధారణమందును ఖర్చుపెట్టుటయందును వాక్కునందును మితముగా నుండవలెను. ఆయితే రెండవతరగతి ద్రవపదార్థము లగు ఈతకల్లు తాటికల్లు మొదలగు మద్యముల విషయములో మిత మనుమాట కేవల ముపయోగింపదగదని తోఁచుచున్నది. ఏల యన వీనిని మితముగా నేకాలమునందైన నెవరైన వాడుకొనగలిగినట్లు విని కని యుండలేదు. గనుక పైజెప్పిన రెండవ రకపు ద్రవపదార్థములను మితముగానైనను నెవ్వరు వాడుకొనవలను గాదు. కేవలము విసర్జనీయము. ఎందుకనఁగా మితము అమితమునకు నడుపును.

దినమంతయు కూలిజేసి యలసియున్న యొకఁడు, నొకద్రాము ద్రాగిన హాయి నిచ్చునని యెవరైన ననవచ్చు నేమో? కొంచెమంత సుఖమును కొన్ని గడియలవఱకిచ్చినను పిదప నది జేయు నష్టము మెదట నిచ్చిన సుఖముకన్న నెన్నియో రెట్లు అధికముగా నున్నది. ఏలాగనఁగా:—సారాయిని ద్రాగినవెంటనే యది మెదడున కెక్కును. మెదడు జ్ఞానమునకు మూలస్థానము మనస్సునకాధారము నై యున్నది. గాన వెంటనే మతిహీనుఁడై వెఱ్ఱిమాట లాడును. క్రమముగా నది వాని జ్ఞానహీనునిగాఁ జేసి వక్రకార్యములను జేయించును గనుక సారాయి ఇచ్చెడి సుఖము స్వల్పము. కీడు అమితము.

మద్యపానము దానివలన వచ్చు కీడులు:— శ్రమ. ఆకలి బాధచే శ్రమ నలుగురితో తిరుగలేనందున మనస్సునందుండు శ్రమ. మఱియును జగడములు మున్నగునవి కలుగును. చింత: త్రాగువాని నడిగిన, సంతోషమునకే త్రాగుచున్నా ననును. త్రాగినప్పుడు పండుగుగా నగపడును. గాని వెనుక చింత గలుగును. ఈచింత వర్ణనాతీతము. ఆర్జనమంతయు సారాయి దుకాణమునకు సమర్పించుటచే నింట వంట లేనందున •నాకలిబాధచే చింత. మత్తుడై యుండగా మొలనో జేబులోనో యున్న కొద్దిపైకము స్నేహితులని నమ్మినవా రపహరించినందున చింత. పెద్దచిన్నలు చీవాట్లు పెట్టుటవలన చింత. బిడ్డలకు విద్య చెప్పించలేదు గాన వా రుద్యోగములు లేనివారై ముసలికాలమున పెంచలేక పోవుటచేత చింత. ముదిమిని పాటుపడు శక్తిలేదు, భిక్షమెత్త సిగ్గు, సరిగదా అమ్ముకొని తినుటకు యింట సామగ్రియైనను లేనందున చింత. తలదింపు పరాభది చింత. దీని వర్ణింప కవులకే చెల్లును. హేతువు లేని దాఘములు:— త్రాగి నడచుచుండగా తూలి మొదలునఱకిన తాడిచెట్టువలె నేలఁ గూలగాఁ గాలుచేతులువిరుగును ముఖముపై దెబ్బలు తగులును. ఎవరు గొట్టిరి. ఎవరును గొట్టలేదు. తానే మత్తుచేపడి గాయపర్చబడెను. మందదృష్టి: కాకచేతను నరముల పటుత్వముతగ్గుటచేతను, దృష్టిమాంద్యము గలుగుచున్నది. పరస్త్రీలనుజూచుట: మద్యపానము సమస్తపాపములకు మూలమన్న ప్రకారము నిషాచేత వావివరుసలు దప్పి వర్తించును. తనను తా నెరుఁగక స్త్రీలను జూచి పండ్లిగిలించును. పరిహాసము లాడుచు నవాచ్య కార్యములను జేయఁ గాలుద్రవ్వును. వక్రపుమాటలు: వీధులలో నెండలో యిట్టి స్థితియందు, పోవుచుండగా మనము జూచితిమి. వారు నిషా తగ్గిన పిదప మఱల నా దారిని వచ్చుటకు భిడియపడుచున్నారు. భ్రమింపజేయును: దరిద్రుని ధనికునిగను బలహీనుని బలముగలవాని వలెను, భ్రమింపజేయును. ఒక వ్రేలితో త్రోసిన తూలిఁబడు స్థితియందుండియు పదిమందిని గొట్టగల సింహబలుఁడ నని భ్రమింపజేయును. త్రాగుబోతులు దయాహీనులై బిడ్డలను, భార్యలను సదా కొట్టుటయుఁ గొన్నివేళల యందు నరుకుటయు మనము జూచుచున్నాము. త్రాగ డబ్బు లేనప్పుడు దొంగలించును. మరి యేక్రూరకార్యమైనను చేయ సాహసించును.

త్రాగుడువలన గల్గుచున్న కష్టనష్టములను, తెలుపక మున్ను సహాయము చేయు నగత్యము గానబడదు. కాన త్రాగుడువలన నెంతకీడు మనదేశమున గల్గుచున్నదో దానిని మొదట దెలిపి మీసహాయమును గోరుతలంపుచే పైసంగతులను దెల్పితిని. క్రమక్రమముగా బీదలగుచున్న మన సోదరులస్థితిని పరికించుడు. ప్రతి సం॥ సారా కల్లు మొదలగు వానికి ప్రజలు ఖర్చుచేయుచున్న ద్రవ్యము నొకమా రంచనా వేసిచూచిన గుండె లదురుచున్నవి. ఎన్నికోట్లరూపాయి లిందు నిమిత్తము వ్యయ మగుచున్నవో! పరికించిన పరితాపము గలుగక మానదు. ఎన్నిప్రాణు లాహారము లేక మలమల మాడుచున్నవో తలంచుడు. ఎందఱు వస్త్రహీనులై యున్నారో జూడుడి. బీదలై తిరుగువారు రాబడిలేక కాదు, గాని తమరాబడి నిందు నిమిత్తము ఖర్చుచేయుటవల్ల బీదలగుచున్నారు. ఓపికతో పరీక్షజేయుడు. తాలూకాకచ్చేరీలకు వెళ్లి భూమిపన్నుల రాబడి హెచ్చుగా నున్నదో సారామొదలైన వానివలన రాబడి హెచ్చుగా నున్నదో తనిఖీచేయుడు. అప్పుడు మన సోదరుల స్థితిని బట్టి మనకు దుఃఖము గలుగక మానదు. త్రాగుడు మాన్పవలెనని యాశ పుట్టక పోదు.

నివారక మార్గములు ఓ చదువరీ! నీ విట్టి యలవాటున మునిగియున్న యెడల నిప్పుడే దాని విడువ దైవసహాయమును గోరుము. ఎన్నడు పుచ్చుకొనననని బహిరంగమందు శపథముఁ జేయుము. ఏలయనఁగా రహస్యముగా నొప్పుకొనుట కన్న బహిరంగముగా

నొచ్చుకొనుట మఱల జేయకుండుటకు శక్తి నొసగును. మంచినీళ్లు మాత్రమే త్రాగుము. మిత్రమండలివా రేకమనస్కులై జయించు వఱకును బూనికతో బోరాడినట్లు పెద్దలును సంఘనాయకులును పూనికతో మనదేశమందు వృద్ధినొందుచున్న నీ క్రూరశత్రువును జయింప నడుము కట్టవలయునుసుమా.

దొరతనమువారికి దుకాణములను తగ్గించుమని మహాజరులు మిమోరియలు పంపుటవలన ప్రయోజనములేదు. వారు దుకాణములను తగ్గించుచున్నను చాటుమాటున నమ్మెడి దుకాణములు పుట్టకొక్కులవలె నభివృద్ధి గాంచుచున్న వనియు, నీ విషయము పై యధికారులకు తెలియుననియు, మీ రెఱిగిన విషయమే గాన కర్తవ్య మేమనగా త్రాగుడువలని నష్టమును వివరించుటకై వీధులలో బోధనసేయు నేర్పాటులు జేయించుడు. త్రాగుడువలని నష్టమును దెలియజేయు పటములను వీధులలో జూపుటయు, గోడలపై నంటించుటయు, శ్రేష్ఠము. వెవ్వేరు భాషలలో కరపత్రములను వ్రాయించి విరివిగా బంచిపెట్టించిన జాల మేలు గలుగును. దొరతనమువారికి బంపు మహాజరులకన్న నీ యుద్యమము చాలపనిచేయును. కాలుచున్న యింటిలో నున్న మనసోదరుని దప్పించక మన మూరకుండుట యుచితమా? నిన్నువలె నీపొరుగువాని ప్రేమించుమను దేవోక్తి మనము విన్నాము గదా! ఈ శత్రుని మనదేశమునుండి బారద్రోలుటకు చేయవలసిన ప్రయత్న మింకను చేయ లే దని నన్ను క్షమించుడి.

శ్రీ మహాత్మా గాంధిమహాశయుడు ఆఫ్రికాలోని మనవారిని శ్రమలనుండి తప్పించుటకై శ్రమపడినట్లు, అమెరికనులు బానిసవర్తకమును మాన్ప బోరాడినట్లు, మనము నీ పిశాచిని పారద్రోలుటకై పోరాడవలయును. ఇతరులకు బోధించులాగున ప్రతిపట్టణములో పెద్దపెద్ద గ్రామములోను నిషేధక సమాజములను నెలకొల్పుడు! ఇవి చక్కగా జరుగుచున్నవో లేవో చూచుటకై జనరలు సెక్రెటరీని నియమించుట యుక్తము.

దేశాభిమానులార! విరివిగా చందాల నిచ్చి మాతృదేశము నుద్ధరింపుడు! మహాయుద్ధనిధికి సహాయపడిన రాజులార! ఈ ఘనకార్యమునకు తోడ్పడి మీ ధనసహాయమువలన ననేకులను దరిద్రతనుండి తొలగించి వారిమన్ననకు పాత్రులు కండు.

ఆంధ్రభాషాప్రాశస్త్యము

మదిగొండ నాగలింగశాస్త్రి గారు

విందులు గాంచుడీ భువనవిశ్రుతభాషలఁ జూడఁజూడఁ జ
క్కందన మిందె గాక మఱి కల్గునె యెయ్యెడ నే, న్మరందముం
జిందెడు కుందకుట్మలరుచిం దవు లొంది చరించు తుందిలేం
దిందిర బృంద సుందర రుతిం దలపించెడి ముద్దుపల్కులం
జెంది, మనీషిపఙ్క్తి రసశేవధి ముంచుచు మించు నాంధ్రి నె
మ్మిం దివిషద్వచోవిదులు మెప్పునకై కృతిఁ గోరినన్, శతా
నంద నివాస నివృత దసంత విభంగ తరంగ సంగతా
మంద కలధ్వని స్ఫురద మర్త్యధునీ పృథునీరపూర ని
ష్యందవిడంబి శుంభ దుపసంభృత సంభ్రమశోభి గుంభనా
నందిత పండితక్రమమునం బచరింపఁగ వచ్చు దేశ్యసూ
క్తిం దనియింపు మన్న నల తేనెలసోనలు జాలువాఱు లేఁ
కం దగు జుంటి తేంటు తెలిగంటుల వాతెఱపంటినంటు తి
య్యందనముం దలిర్ప, మరునమ్ముల నిమ్మగు కమ్మతావులుం
గ్రందుకొనం, గొనంబులు కరం బలరన్, రతనాలప్రోకలై
యందపుమోకలై గొనజలా లలిపల్కుల సానువారికి
న్విం దొనరింపవచ్చు, మఱి వెణ్ణెయ్ కొ[illegible] తన్ మరల్
కొండలిమైడె మిద [illegible] నరల్లిర
ల్లిం దను ద్రావిడోక్తి యెన యెట్లగు దీనికి? ఇంకమీఁద ని
ల్లిందయదన్ను రాక్షసగళింద విభీషణ కేళి మాడి కూ
డం దను కన్నడంబు సరియా? కన నీగతి నెల్ల బాసలం
దుం దులలేక శోభిలు నను త్తమభాషకు మూల మెంచఁగాఁ
గొందఱు పూని, రెండిటను గొన్ని పదంబులు సేరియుంటఁ జూ
డం దమిళంబు దీనికి స్ఫుటంబుగ బీజ మటందు, రంకనుం
గొంద ఱిలం ద్రిలింగపదగోచరమైన తెలుంగుఁ బండితా
ళిం దనియింపలేని త్రికళింగపదోత్థఁగ నెంతు, రించనీ
కొందఱు తెంతు, తెంగనెడి కొత్తపదంబులు మూలమందు రే
మందము దీనిఁ బోవిడువుఁ [illegible]యుఁడీ మఱి యొక్క చిత్రము
న్నందఱి సత్కవీశ్వరుల మూలధనంబును జూడ సంస్కృతం
బందలి పూర్ణపాండితి గదా! ఇఁకఁ గొందఱు గ్రంథకర్తలం
దుం దలపోయ నిప్పు డది తోఁచదుగా సురభారతిం గవుల్
ముందుగఁ బద్యబంధముల ముచ్చటగా రచియించి నాటకం
బుం దనరం బొనర్పకయ పూర్ణ మహాకవిపట్ట మబ్బదం
చుం దిలకించి వ్యంగ్యములు శోభిల నొక్కటొ రెండు మూఁడొ జా
నొంద రచించుచుండ్రు. మఱియు న్మనమందటి యాంధ్రసత్కవీ
డ్బృందము నోయి వెల్ల హరించెను పద్యనిబంధనంబుతో
నందము గాగ నాటకములన్ రచియించు నదృష్టరేఖ వా
రొందఁగఁ జాల రైరి. యిపుడో మఱి కొందఱు ధీయుతుల్ కృషు
ల్పొందుగ నల్పఁ బూని గణము ల్యతి ప్రాసములుం గడింపఁ గా
నిందు శ్రమంబు గల్గు ననియోఁ దలపెట్టక పద్యకావ్యముల్
ముందుగ నాటకంబులనె పుష్కలతన్ రచియింతురౌర! మె
చ్చొందగుఁ గాలసుస్థితినిఁ జయ్యన వెల్వడి దూరదేశము
ల్పొందఁగ ధూమయానము బలెం బహుదూరపు వార్తలాలకిం
పం దగు తంత్రిసాధనము మాడ్కి మహాకవిపట్ట మారకే
యుంద సుసాధనంబు గన నయ్యెఁ గదా. మఱి వీరు తొల్లి యే
చందపు నోము నోచిరొకో! చాలిఁక వీరల నిట్టు లీసుతో
నింద నొనర్పఁ గాదు. మఱి నిక్కముగా బుధులార యిప్పుడున్
ముందును గల్గు సత్కవులు ముఖ్యవిశేషము నేర్పరింపఁ గా
డెందమునం దలంచియె సుడీ! ఇఁక నేమన దేవవాణి శో
భం దనరారు ధీయుతులు భాసురహేతువిమర్శనంబు లిం
పొందఁగఁ జేసి సత్కృతుల నొప్పుగఁ గూరిచి దేశమాతృభా
షం దగునట్లు సూరిజనసంస్తవనీయను గా నొనర్ప వేఁ
డం దొరకొంటి, నియ్యెడ దృఢంబుగ నెవ్వని పిచ్చివాని శా
నంద మటన్న నీతిని మనంబున నెంచి మదీయభాషితం
బందలి దోషపఙ్క్తి ముదమారఁ ద్యజించి గుణంబు గల్గినం
బొందికతో గ్రహించి యనుమోదము జూపి యనుగ్రహింపఁ గా
వందనముల్ రచించి, ఇటుపై విరమింప ననుజ్ఞ నొందెదన్.

మా బావమఱఁది

మంగిపూడి వేంకటశర్మ గారు

కాంచి గమ్మన్నచోఁ గాల్చి వచ్చుటలోను
పవననందనుఁడు మా బావమఱఁది
హాలమ్ముఁ బట్టుటలోను నాస్వాదనమ్మునను
బలరామమూర్తి మా బావమఱఁది
జన్నంబు లెల్లను జక్కఁజేయఁగ దీర
భద్రావతారమే బావమఱఁది
పనులఁ జెర్పఁగఁ గోర్కులను పెంపు చేయంగ
వక్రతుండుండు మా బావమఱఁది
తృణమె మేరువుగా నెంచి తృప్తిపడఁగ
బసవనకు సాటి మా పెద్ద బావమఱఁది
మాపు రే పవతారాలు మార్చు పనికి
పద్మనాభుండు మా చిన్న బావమఱఁది.

సీ. కళ లందమా రోమకళఁ జూచి జాంబవం
తుఁడె పుట్ట లడవులఁ దూరవలయు
అంద మందమ ! మొగ మందాన కనుమంతుఁ
డే కొంకి తోక జాడింపవలయు!
శౌచ మందమ హేమలోచను పగవాని
దాయాదులే తుంగ దలంపవలయు
చాకచక్యం బందమా కాలయముని సుం
దరవాహములు మద్వఁ జొఱఁగవలయు
గాత్రరుచి యందమా రాధికాధిహారు
ప్రభవమున వసుదేవుని కభయ మిడిన
యతని సంతతి రేవులు వెతుకవలయు
ఇన్నిఁటను మేటి మా బావ కెవరు సాటి?

సీ. దాంపత్యములు గూర్పఁ దగునొ లేదో గాని
యింతులపై నస్త్ర మెత్తగలఁడు
క్రౌంచభేదనశక్తి కలదొ లేదో గాని
యన్న పం డ్లూడంగఁ దన్నఁగలఁడు
జలనిధి లంఘింపఁగలఁడొ లేఁడో గాని
పురముల గాల్పంగఁ బూనఁగలఁడు
విష మాని జగ మేల వశమౌను కాదో గాని
యుద్ధమ్ము పెండ్లాల నేలఁగలఁడు
భూమిధర మెత్తు శక్తి లే దేమొ గాని
భామినుల వల్వ లపహరింపంగఁగలఁడు
కంతుఁ డనఁ గందుఁ డన హనుమంతుఁ డనఁగ
శంభుఁ డన శౌరి యన నేమి సంశయంబు ?
వర్ణనము సేయ వశమె మా బావయశము?

సీ. బ్రహ్మచర్యవ్రతంబుఁ బట్టఁ డింతే గాని
గ్రుద్దులాడఁగలండు గురుల తోడ
శస్త్రాస్త్రవేది కాఁజాలఁ డింతే గాని
నిద్రాణులను జంప నేర్వ గలఁడు
శత్రుల నుఱుమాడఁ జాలఁ డింతే గాని
భ్రాతృహత్యకు సిద్ధపడఁగలండు
ముక్తి నీయంగ నశక్తుఁ డింతే గాని
యెంగిలి పండ్లైన నీయఁగలఁడు
శాంతనవునకు ద్రోణాత్మజన్మునకును
పార్థునకు నీశ్వరునకును ప్రతి యనంగ
వివిధగుణగణములతోడ వెలుఁగువాఁడు
కాశ్యపిని వేఁడు మా బావ గారి జోడు.

సీ. దేవతాకార్యముల్ దీర్పఁజాలఁడు గాని
బ్రహ్మహత్యలకు పాల్పడఁగలఁడు
శ్రీరామపదభక్తి సేయఁజాలఁడు గాని
యింటిగుట్టరి కెఱిఁగింపఁగలఁడు
శాపచాపాదుల కోపఁజాలఁడు గాని
జననిపైఁ దెగఁ గొంకు జంకు వడఁడు
బాహాబలాఢ్యుడై ప్రబలఁజాలఁడు గాని
దినముల కొలఁది నిద్రింపఁగలఁడు
రాముని విభీషణుని భృగురాము కుంభ
కర్ణునిం జంపి పుట్టిన గడుసువాఁడు
సాహసాదిమహాగుణసమితి వీఁడు
మూఁడు లోకాల మాబావ జోడు లేఁడు.

స్వాతంత్ర్యరథము

దువ్వూరి రామిరెడ్డి గారు

అంబుదంబుల నమృతపూరంబు లొలుక
నింద్రచాపంపుఁ దోరణ మింపు గులుకఁ
గారుమెఱుఁగులు నెల్లెడఁ గడలుకొనఁగ
వెడలె స్వాతంత్ర్యరథము విన్వీథియందు.

చ. జలధరమాలఁ జీల్చికొని
స్యందనకాంతి నభోంతరాళము
జ్వలితముఁ జేసి యంధతమ
సంబులువాఱిన మూలనైన శో
భల నన లెత్తఁ జేయుచుఁ
బ్రభాతవిభాకర బింబమట్లు సొం
పిలుచు నవీనజీవనము
వేడ్కఁగ నింపె సమస్తపృథ్విలోన్.

ఉ. ఆరథమందు దీప్తిమయ
మై కనుపట్టె నిజప్రభావ దు
ర్వారపవిత్రమూర్తి కడు
పండువు సేయుచు, "ధర్మజీవనా
కారమొ! శాంతిబింబమొ!
యకల్మషసత్యనికేతనంబొ! సం
సారఫలస్వరూపమొ! ప్రజా
హృదయంబొ!" యన న్వెలుంగుచున్.

మ. ఒకచేతన్ రుధిరంపుఁ బాత్రమును
వేఱొక్కంటఁ బీయూషపా
త్రికయుం గైకొని సభ్యతా
మిషమునన్ దేశంబులం దెల్ల నిం
తకు ధర్మంబులు గాక నెన్నఁబడు
నన్యాయ్యంబు లీనాటితో
వికలంబై చన్నుఁ గాక యంచుఁ
గరుణావేశమ్ము దీపింపగన్.

తే. పచ్చినెత్తురు నమృతంపుఁ బాత్రఁబోసి
దివ్యదుగ్ధంబుగను మార్చె దేవి మహిమ!
హాలహలగర్భ మందైన నమృతరసము
సంభవించు నటం చిలఁ జాటనేమొ?

చ. నిలువదు స్యందనంబు ధర
ణీపతిపాలన దండభీతిచే,
నిలువ దనాథబాష్పములు
నిల్చిన పల్లపునేల; మోసగిం
పుల మఱపించు క్రించుదనపుం
జతురాత్ముల కౌఁగిఁబో దన
గ్గళజవ మొప్ప నేఁగెడిని
కన్నులకుం గనరానిచోటికిన్.

తే. గీ. పూర్వసింహాసనంబులు, ప్రోజ్జ్వలంపు
మణిమయకిరీటములు, భోగమందిరములు,
చక్రసంఘర్షణంబునఁ జదిసిపోయి
యవియివి యనంగరాక రూపఱెడు నేఁడు.

తే. గీ. లేవు దివ్యతురంగముల్; లేవు కరులు
ప్రజలె యాతేరు మోకులఁ బట్టువారు
వాయుజవమునఁ దారకాధ్వమున నేఁగు
నంతరాయశతంబుల నైన దాఁటి.

తే. గీ. తేరుజాడల నెత్తురు పాఱి పాఱి
బంగరుంబంటఁ బండించె, బక్కనేలఁ
జక్రనేములు దాఁకిన స్థలము లెల్ల
సస్యలక్ష్మికిఁ గల్యాణశాల లయ్యె.

తే. గీ. స్యందనాసీన యగుదేవి "శాంతి శాంతి"
యనుచు మంజులగానమ్ము నలరఁ జేసి
నవ్య నక్షత్ర వీణాస్వనంబులందు
మేళవించెను జనులు విస్మితులు గాఁగ;

మన కీదారిద్ర్య మేల?

వద్లమాని వేంకటసుబ్బారావు గారు బి. ఏ.

అనాదినుండియు మనదేశము సకలైశ్వర్యములతోడఁ దులఁ దూఁగుచుండెడిది. ఇందునకు నిదర్శనము లనేకము లున్నవి. వాని నన్నిఁటి నిచ్చటఁ దెలుపఁ దలఁచినయెడల స్థలము చాలదు. కావునఁ గొన్నిటిని మాత్రము తెలిపెదను. క్రీస్తుపూర్వము 3000 సంవత్సరముల నుండియు మనదేశమునకును ఇతరదేశములకును మంచివర్తకము జరుగుచుండెడిది. ఈవర్తకమువలన ప్రస్తుతమువలె నష్ట మేమియును లేక దేశదేశములనుండియు నపారమగు ధనము నాకర్షించుచుండెడిది. ఇందునకు దార్కాణముగా ప్లినీ బెర్నియర్ మొదలుగాఁ గల చరిత్రకారు లందఱు నితరదేశములనుండి మనదేశములోనికి వచ్చుచుండిన ధనమును చూచి అసహనమును చూపియుండిరి. మెగాస్థనీసు ఫాహియన్ హ్యూయనుత్సాంగు మనదేశమును గుఱించి వ్రాయుచు ధనధాన్యములతో నిండియుండి యేవిధమైన లోటును లేకయుండె నని వ్రాసియుండిరి. వీరిలో కడపటి మహనీయుఁడు క్రీ.శ. 644 సంవత్సరప్రాయమున మన దేశమునకు వచ్చియుండెను. అప్పుడు హిందూస్థానమును పాలించుచుండిన చక్రవర్తి శ్రీహర్షుఁడు. ఆసంవత్సరమున నతఁడు ప్రయాగలో బంగారముతోఁ దులాభారముఁ దూఁగి అంతకు ఐదు సంవత్సరములనుండి బొక్కసమునఁ జేరిన ధనమునంతయు ప్రజలకు దానము చేసియుండెనఁట! ఇట్లుఁ దాను రాజ్యము చేసిన ముప్పది సంవత్సరములలోను ప్రతి యైదుసంవత్సరముల కొకసారి చేసియుండె నఁట! ఈమహోత్సవము 75 దినములు జరుపఁబడునఁట! ఈసందర్భమున వెచ్చింపబడిన ధనమును గూర్చి తెలిసికొనవలెననిన నొక యుదాహరణమును దెలిపెదను. 10,000 సన్న్యాసుల కొక్కదినమున నొక్కొక్కనికి 100 బంగారునాణెములును ఒక మంచిముత్యము నొక వస్త్రము చొప్పున నిచ్చియుండె నఁట! ఇట్లు లక్షలకొలఁది జనులకు ఈవిధమున నీయఁగలుగుటకు మనదేశ మాకాలమున నెంతటి యైశ్వర్యముతో నుండి యుండవలెనో గదా! ఇంకను మహమ్మదీయుల పాలనమునందుఁ గూడ ఈయైశ్వర్యమున కంతగ భంగపాటు కలిగినట్లు కాన్పింపదు. కాని 17 వ శతాబ్దిని మన దేశమున మొట్టమొదట శ్వేతముఖులు పాదమును బెట్టిననాటనుండి మన యైశ్వర్య మడుగంట నారంభించినది. ఆనాఁటి ప్రపంచమందెల్ల మిక్కిలి భాగ్యవంతమై యలరారుచుండిన మనదేశము ఈనాఁడు అధోగతిఁ బడి దారిద్ర్యపిశాచపీడితమై నవయుచున్నది. ఈ విపరీతపరిణామమునకుఁ గల కారణములఁ గొన్నింటిని చూపుటయే యీ వ్యాసమునకు ముఖ్యోద్దేశము.

ఈ విషయమై యిదివఱకే దాదాభాయి నౌరోజీ (వీరి 'పావర్టీ అన్డ్ బ్రిటిషురూలు' అను గ్రంథ మాంధ్రమున ననువాదిత మైన మేలుగా నుండును.) రమేశచంద్రదత్తు హిన్డ్మన్ డిగ్బీ బెసంటు మొదలుగాఁగల మహనీయులు విపులముగాఁ జర్చించి యున్నారు. కాని వారివ్రాఁత లన్నియును ఆంగ్లభాషనే యుండుటచేత ఆ భాష తెలియని మన సోదరుల కంతగా నుపయోగింపవని తలఁచుచున్నాను. నా కీ వ్యాసముల వ్రాయుటలో ముఖ్యముగా అనిబెసంటుగారి 'ఇండియా ఎ నేషన్' ల అను గ్రంథము సాయపడినది.

ఇట్టి దురవస్థకు మనల నీడ్చిన కారణములను సంక్షేపముగా ముందు తెలిపి అనంతరము వానినిగూర్చి కొంత విపులముగఁ జర్చించెదను. (1) మనదేశమునుండి పన్నుల మూలమున వసూలుచేయఁబడి ఇంగ్లాండులో నుండు ఇండియా ఆఫీసు పోషణనిమిత్తమును ఇంగ్లీషు ఉద్యోగీయుల యుపకార వేతనములకును ఇనుపదారులు మున్నగువానిమీఁద వెచ్చింపఁబడిన ఆంగ్లేయుల ధనముపైని వడ్డీల విధముగను ప్రతి సంవత్సరమును బోవుచున్న ధనప్రవాహము మొదటిది. ఈ మహాప్రవాహమే మనదేశపు నిరంతరదారిద్ర్యమునకును వినాశకరములగు క్షామములకును కర్షకులఋణగ్రస్తతకును కారణభూత మగుచున్నది. ఈఋణగ్రస్తత ప్రస్తుతము 500 కోట్లరూపాయలవఱకు నున్నది. మఱియును సాధారణముగ వచ్చుచుండు కఱవులను నివారించునిమిత్తము వెచ్చింపఁబడు నపారమగు ధనము మన దేశపు లాభముకొఱకుఁ గాక సామ్రాజ్యసంరక్షణనిమిత్తమై చేయఁబడిన యుద్ధముల వ్యయమును గూడ గమనింపవలసి యున్నది. (2) ఈ కఱవులకును ఈ రైతుల ఋణగ్రస్తతకును ముఖ్యకారణముగా నెన్నఁదగు పన్నులవిధానము. (3) బ్రిటిషుపరిపాలనకొఱకగు నపారమగు వ్యయము. ఈ సందర్భమున గమనింపవలసిన విషయము లేవి యనఁగా గొప్ప గొప్ప జీతములపైని యూరపియను ఉద్యోగుల నియమించుట. పెద్దజీతములు గల ఉద్యోగములసంఖ్య రానురాను వృద్ధి చేయుట. ఏఁటేటను సీమకుపోవు ఈయుద్యోగుల నిల్వధనము (మొత్తమును నిర్ణయించుట దుస్తరము) స్వదేశీయుల కిచ్చు అత్యల్పపు జీతములు. (4) స్వదేశపరిశ్రమలయెడ ప్రభుత్వమువారికిఁ గల విముఖత. ఇందున కుదాహరణములు: (అ) సీమనుండి మనదేశములోనికి వచ్చు నూలుబట్టలమీఁద వేసిన పన్నునకు పరిహారముగా మనదేశములో తయారగుచున్న బట్టలమీఁద పన్ను విధించుట. (ఆ) పైనుండి వచ్చు ఉప్పుధర దేశములోఁ జేయఁబడు ఉప్పుధరకంటె హెచ్చుగా నుండకుండుట. దేశీయు లందఱకు మిగుల కంటకముగఁ బరిణమించిన యుప్పుపన్ను. (ఇ) ఇంకను శైశవమున నున్న స్వదేశపరిశ్రమలను సంరక్షింప నొల్లకుండుట. (ఈ) దీనిమూలమున దేశమునుండి పైకిఁ బోవుచున్న (Raw materials) పైనుండి పదింతల ధరలతో దేశములోనికి వచ్చుచున్న (Manufactur.d foods) నీటిపారుదల పరిశుభ్రత విద్యావ్యాప్తి మున్నగు దేశమున కుపకరించు పనులయెడల ప్రభుత్వవర్గమునకుఁ గల నిరాదరణము. దీనికి వారుచెప్పు కారణము సొమ్ము చాలదని. 1, 3 విషయములలో ననవసరముగ నంతధనమును పాడుచేయకుండినయెడల స్థితిగతు లెట్లుండెడివో కదా!

ధనప్రవాహము

ధనప్రవాహ మని దీనిని పిలుచుట కొందఱకు కష్టముగా నుండియుండును. కాని యిదియే దానికి సరియగు పేరు. కాదనిన నిక్క మనకుఁ గల మాట శాలిస్బరీ ప్రభువు ఉపయోగించిన "నెత్తురు

తీయుట." దీని నుపయోగించుట మఱింత కష్టముగా నుండును గదా! 1880 వ సంవత్సరమున వెస్టుమిన్స్టర్ రివ్యూలో వ్రాయుచు డబ్ల్యు. టి. తారనన్ "ఇనుపదారులు మంచివియే. నీటిపాఱుదలకుఁ గలసౌకర్యములును మంచివియే కాని యిందులో నేదియును గూడ ఇండియా దేశముయొక్క హృదయసీమనుండి నెత్తురును పీల్చుచుండిన ధనప్రవాహమునకు సరియైన పరిహారము కానేరదు" అని వ్రాసెను. 1900 సెప్టెంబరు నెల (New England Magazin) లో రెవరెండు సదర్ లాండు—మనదేశములోని క్షామములనుగూర్చి వ్రాయుచు,నియ్యవి వర్షములు సరిగా లేకపోవుటచేతఁ గాని జనసంఖ్య హెచ్చగుచుండుటవలనఁగాని కాక, ప్రజలయొక్క హేయమును భయంకరమును నగు దారిద్ర్యమువలనఁ గలుగుచున్నవని నుడివియుండెను. ఈ మహాదారిద్ర్యమునకు కారణములు విదేశీయులకు మనము కట్టుచున్న కప్పమును ప్రపంచములోనెల్ల నెక్కుడు వ్యయహేతువగు ప్రభుత్వవర్గమును సేనలును విదేశములతోడ యుద్ధములును (వీనివిషయమై మనదేశము భరించిన ఖర్చు పదికోట్ల సవరనులు. అందు ఇంగ్లండుఇచ్చినది ఒకమాఱు ఏబదిలక్షలు మఱియొకమాఱు 500000 సవరనులుమాత్రమే) అని పేర్కొనెను. డిగ్బి "ఇది యంతయు బలీయమగు నొకదేశము బలహీనమగు మఱియొక దేశముయొక్క రక్తమును పీల్చుటే" అని వ్రాసెను. హిండ్మన్ తాను వ్రాసిన "హిందూదేశముయొక్క దివాలా" (బాంక్రప్ట్సీ ఆఫ్ ఇండియా) అను గ్రంథములో మన గొప్ప వలసరాజ్యముయొక్క జీవాధారమగు రక్తమును తీసివేయుచున్న తెఱవబడిన రక్తనాళము" అని వ్యవహరించియున్నాడు. ఆ గ్రంథములోనే హిందూదేశము రానురాను మిక్కిలి బలహీనమగుచుండుట మనము కనుగొనగలము. జనబాహుళ్యముయొక్క జీవరక్తమంతయు మనపరిపాలనములో అతిత్వరితగతిని క్షీణించుచున్నది" అనెను. ఈ విధముగ నెన్నియో యుద్గ్రంథములనుండి యుదాహరణములను నెక్కులు జూపింపవచ్చును. కాని యేమిలాభము? హిండ్మన్ చెప్పినట్లు దీనికంతకు నుత్తరవాదులు ఆంగ్లదేశమునందలి వోటర్లే యని చెప్పక తప్పదు.

దేశమునుండి తీసికొనబడిన పన్నులు దేశములోనే వెచ్చపెట్టిన దేశమున కంతగా కష్టము తోఁపదు. కాని మనదేశముపట్ల నట్లుగాక ధనమంతయు పైకి ప్రవహించుచున్నది. దీనినిగూర్చి సర్. జార్జి 'విన్‌గేటు' అను పత్త్రమున నిట్లు చెప్పియుండెను:

"ఏదేశమునుండి తీయబడిన పన్నులా దేశముననే ఖర్చుపెట్టుటకును వానిని యితర దేశములలో ఖర్చుపెట్టుటకును చాల తారతమ్యము గలదు. అట్లు తీయబడిన మొత్తమంతయు పన్ను విధింపబడిన దేశమునకు నాశనమయ్యె ననియే యెంచదగును. మనము హిందూదేశములో ఇంతకాలమునుండియు విధించుచుండిన పన్నులన్నియు నీ విధమువే! ఈపన్నులా దేశముపట్ల నెంత క్రూరముగను వినాశహేతువుగను పరిణమించుచున్నవో కొంత యూహింపఁగలము."

రమేశచంద్రదత్తు కూడ నీసంగతినే చెప్పి ఈవిషయమున నాంగ్లముసల్మానుల పరిపాలనములకు గల భేదమును ఇట్లు వివరించెను:

"మొగలాయీల రాబడి యంతయు నీదేశములోనే వెచ్చింపబడి వ్యవసాయమునకును పరిశ్రమలకును అనేకవిధముల తోడ్పడుచుండెనని మనము మఱచియున్నాము. సేనలవిషయమై ఖర్చుపెట్టబడి ఆ సేవలకు జీవనాధారమొసంగుచుండెను. దివ్యభవనములు నిర్మించుటయందును భోగముల నిమిత్తమును వెచ్చింపబడి కళలకును చేతిపనులకును చేయూత నొసంగుచుండెను. బాటలకొఱకును, కాల్వలకొఱకును వెచ్చింపబడి వ్యవసాయమును వృద్ధి నొందించుచుండెను. కనుకనే మనలనుండి పన్నులవలన తీయబడు సొమ్ము ఏదూరదేశమునకో పోయి అక్కడి వర్తకమునకును పరిశ్రమలకును తోడ్పడక, తిరిగి మనకే చేరుచుండినయెడల ఈ పన్నులభారమును మన మిప్పటికంటె నెక్కుడు సులువుగా వహించియుండెడివారము."

ఇంతియకాక పన్నులను పరులు విధించుటకంటె దేశీయులే విధించుకొనినయెడల నంతగా నసంతృప్తియుండదు. మింటో-మార్లే సంస్కరణముల యనంతరముకూడ శాసనసభలలోని సభ్యులకంతగా దేశముననుండి పన్నులను విధించుట వానిని ఖర్చుపెట్టుట - ఈ విషయములలో నంతగ స్వాతంత్ర్యమే లేదు.

"ప్రపంచములోనెల్ల నారవభాగము జనసంఖ్య గలిగి ఆదినుండియు నాంగ్లస్వాతంత్ర్యాశయములచేతనే పోషింపబడుచుండిన హైందవుల నెప్పటికిని వారి దేశపాలనవిషయమున జోక్యమీయక ఉంచగలుగుదుమని నేను విశ్వసింపలేను. 'ప్రాతినిధ్యము లేనిది పన్నులు కూడదు.' అను మహామంత్రము నుపదేశించిన మనము స్వదేశీయులకు ఆదాయవ్యయవిషయములయెడల నధికారమేమియును లేక ఉంచగలుగుదుమని నేను నమ్మను" అని సర్ విలియము గారు వ్రాసిరి.

ఇంకను ఈ ధనప్రవాహము దినదినము ప్రవర్ధమానమగుచున్నది గాని తగ్గుచున్నట్లు సూచనలు గాన్పింపవు. హిండ్మన్ వ్రాసిన కాలమునకంటె నిప్పు డెక్కువగా దేశము దివాలా అగుటకు సిద్ధముగా నున్నది. ఈచేటు మాన్పగలందులకే మన కిప్పుడు ముఖ్యముగా స్వరాజ్యమవసరముగా నున్నది. ఇండియా ఐశ్వర్యముతో నుండుట ఇంగ్లాండునకు కుడిభుజముగాదా? దారిద్ర్యములో నుండినయెడల భారము గాక తదితర మెట్లగును? ఇప్పుడైను మేల్కొని దానిని వారింప ప్రయత్నింపనియెడల హిందూదేశము నాశనమగుట నిశ్చయము. దానితోపాటు ఇంగ్లాండును ధ్వంసము కాఁగలదు.

కొందఱీ ధనప్రవాహము మనకు విదేశీయు లొనర్చు సేవలకొఱకు మనము న్యాయ్యముగ నీయవలసిన ఉపహారము అనియెదరు. కాని, యీసేనలు, విరివిగా పోషింపఁబడుచున్న యీ యుద్యోగులు, మనయిష్టము లేకయే ఏర్పాటైన వనియు, మనకే స్వతంత్రత అవంతయేని యున్నచో, మనవారే చేసియుండెదరనియు, అప్పుడు ఈధనమంతయు మనయొద్దనే యుండెడిదనియును మఱచుచున్నాము.

దుర్భరములగు పన్నులు

ఇఁకను రాళ్లనుండి రక్తమేవిధముగా పిండబడుచున్నదో విచారింతము. రాళ్ళనఁగా కేవలము రాళ్లు గావు. కాని జీవముగల రాళ్లు—కష్టసుఖములను విచక్షణ చేయగలిగిన రాళ్లు—మంచిచెడ్డల వివేకము గల రాళ్లు—పూర్తిగా కడుపునిండ రెండుపూటలు భుజింపదిండిలేని సేద్యగాండ్రు, అన్నమన్న నేమియో నెఱుగక తుదకు రోజున కొకమారైనను త్రాగ గంజినీళ్లైనను కని కూలివాండ్రు; ప్రాణములమాత్రము పోకుండ నిలువఁబెట్టుకొని తాము మనుష్యులవలె సంచరించుచున్న యస్థిపంజరములు రుధిరమాంసములు లేని బక్కమృగములు. రాళ్లు — "మనరైతులు సంవత్సరము పొడవునను పూర్తిగా తమ ఆకలిని తీర్చుకొనుట యనదాని నెఱుఁగరని చెప్పుటకు

నే నెంతమాత్రము సంశయింపను! పదికోట్ల జనులు ఆబాలగోపాలము ఎల్లప్పుడును ఆకలిచేఁ బీడింపఁబడుట దీనికి కారణము దుర్భరమగు పన్నులు వీని నింకను హెచ్చింపఁ బ్రయత్నించినయెడల నిష్ఫలమనోరథుల మగుదుము" (డిగ్బీ) భూమినుండి విధింపఁబడు పన్ను రైతునకు సరిగా తిండికి కావలసినంత గూడ విడువనంతగ నెక్కుడుగా నున్నదని రణఢి, గోఖలే మొదలగు మహనీయులు చెప్పిరి.

ఈమహాదారిద్ర్యమునకు పండుగలు పబ్బములపట్ల రైతులు ఖర్చుపెట్టు ధనమే కారణమని సర్ ఆంటనీ మెగ్డానల్ (సంయుక్త రాష్ట్రములకు లెఫ్టినెంటు గవర్నరుగా నుండెను) చెప్పెను. కాని ఈ భోగములకుగాను వారికి మిగులునది ఏపాటి? ఒకవేళ మిగిలినను ఆంగ్లయుద్యోగి యొకడు క్లబ్బులలో నొక్కమాఱు వ్యయపఱచు ధనములో నెన్నవవంతో? డిగ్బీ మనరైతుల ఆదాయవ్యయముల లెక్కలు తయారుచేసి యుండెను. అందునుండి యొక యుదాహరణమును చూపెదను. సంయుక్త పరగణాలలో $5\frac{1}{2}$ యెకరముల భూమి ఒక జత యెడ్లు ఒక నాగలి గలిగిన రైతునకు ఖర్చులు పోగా సంవత్సరమునకు మిగిలినది రూ 45-14 అణాలు. వానికి కుటుంబమున నైదుగురు. కనుక తల యొకటికి సంవత్సరమునకు 9-2-10 దాదాపు అగును. ఇట్టి వనేకములు గలవు. రివరెండు మెక్ ఫర్ లేను గారు:—"రెండు మూఁడు రోజుల కొకసారి యొకపూట నేదో తిని ప్రజలు జీవించుచున్నారు. ఈ భోగమును కూడ లేనివారున్నారు. నాతో నొక క్రైస్తవుఁ డిట్లు చెప్పెను. "రెండు రోజుల కొకపూట తిండి యుండిన మా కింక కావలసిన దేమియును లేదు. ఆహా! అనాదినుండియు ఐశ్వర్యముతో తులఁదూఁగుచుండిన భారతదేశము నేఁ డిట్టి దుస్థితికి వచ్చినది. దానికి చాలవఱకు కారణము ప్రస్తుతరాజ్యాంగవిధానము. దూరదృష్టి లేక తాత్కాలిక లాభమును గోరు ప్రభుత్వవర్గము. "వారి ఐశ్వర్యమే మాబలము" అని శ్రీవిక్టోరియా మహారాజ్ఞి నుడివి యుండెను గదా! వారి దారిద్ర్యమో!!

ఆంగ్లపరిపాలనవ్యయము

డిగ్బీ యిట్లు చెప్పెను:—"ఇండియామంత్రి యొక్క వేతనము 90,000 హైందవుల సంవత్సరాదాయమునకు సరిపోవును." అన్యతమా? ఇట్లు పరిపాలననిమిత్తము పోవు ధనప్రవాహము గాక దేశములో అగుచున్న ఖర్చు వైస్రాయిగారికి సంవత్సరమునకు రు 250,800. ముగ్గురు గవర్నరులకు సంIIమునకు రు 3,60,000, లెఫ్టినెంటు గవర్నరులకు రు 1,00,000. ఇట్లే మిగిలిన ఉద్యోగుల జీతములును ఉన్నవి.

వీనికిఁ గాక క్రైస్తవదేవాలయములకై బోలెడుసొమ్ము వెచ్చింపబడుచున్నది. ఇదియును, హైందవులను ముసల్మానులను పారసీకులను నిరసనభావముతో చూచుచు వారిలో వారికి నిరంతరము అనైకమత్యమును గలుగజేయఁజూచు క్రైస్తవస్వాములకొఱకగుచున్నది

స్వరాజ్య ముండినయెడల అనవసరముగ మనలను పీడించుచుండిన ఖర్చులలో చాలభాగము తగ్గగలదు. దీనినిగూర్చి సర్కార్ ఇట్లు వ్రాసెను. ఇండియా ఇంగ్లాండునకు లోఁబడి యున్న పెద్ద రాజ్యము. దాని అస్వతంత్రతవలన చాలమంది ఆంగ్లోద్యోగులను నియమించుకోవలసి యున్నది. వీరి కిచ్చు ఉపకారివేతనములును, ఉద్యోగమునుండు తఱి వీరుచేర్చిన నిలువలును, ఇంగ్లాండునకు పంపఁబడుచున్నవి. ఆంగ్లేయులు మనదేశమున పెరుఁగఁజాలరు. కనుక, వారి పిల్లలను బాలుగేండ్లు రాఁగానే చదువునకుఁ గాను వారు సీమకు పంపుచుందురు. తండ్రుల జీతములలో చాలభాగము (ఒక్కొక్కప్పుడు 3 పాళ్లుగూడ) వారినిమిత్తము సీమకు పంపఁబడుచుండును.

ఇవి గాక విద్యా న్యాయాపథశాఖలలో గొప్పవేతనము లనుభవించువారందఱును చాలభాగము శ్వేతముఖులే! ఏలయన—ఆశాఖలకు సాధారణముగ ఆంగ్లపరీక్షలయం దారితేరినవారు గావలెను. హైందవుఁ డెవఁడైన వీనిలో దేనికైన ఆసించెనా సీమకు పోయి సంవత్సరమునకు మూఁడువేల రూIIల చొప్పున ఖర్చుపెట్టి అక్కడిపరీక్షలో తేలి రావలెను. ఇది యంతయును ధనప్రవాహమునకు తోడే కదా! ఇది తగ్గుటకు సివిల్ సర్వీసు మొదలగు పెద్దపరీక్షలను మనదేశమునందున్ను ఉంచవలసిన దని మన మనేకసార్లు పెట్టిన మొఱ్ఱ చెవిని పెట్టిరి.

దేశీయపరిశ్రమలు

పూర్వకాలమున నసఁగా తెల్లవారు మనదేశమునకు రాకపూర్వము మనదేశ మెక్కుడైశ్వర్యము ననుభవించుచున్నట్లు తెలిసితిని. ఈ ఐశ్వర్యమునకు కేవలము వ్యవసాయమే గాక పరిశ్రమలు గూడ కారణములే! హిందూదేశమునందు తయారుచేయు బట్టలు మొదలుగాగల వస్తువు లనేకములు దేశదేశములకు గొంపోబడి ఆయాదేశీయుల కాశ్చర్యమును పురికొల్పుచుండెడివి. ప్రస్తుతము ఇంగ్లాండులోనికివలె, ఆనాఁడు మనదేశములోని కెక్కడలేని ధనమును అనర్గళముగా ప్రవహించుచుండెడిది. కాని యిప్పుడు కారణాంతరముల చేత నవన్నియు నశించినవి. ఎక్కడనైన తిరిగి నెలకొల్పబడినను ప్రభుత్వమువారికి వానియందు గల అభిమానాభావముచేత నడుగంటుచున్నవి. ఇందుల కొక యుదాహరణము.— బొంబాయి నగరమున కొంతకాలము క్రిందట బట్టలు నేయు యంత్రములు స్థాపింపబడినవి. సీమనుండి వచ్చు బట్టలకు వీనిమూలమున నష్టము వచ్చునేమో యని వీనిమీద పన్ను విధించిరి. ఉప్పుపన్ను గూడ నీరకముదే. కనుక మొత్తముమీద మనదేశములో పరిశ్రమలు సున్న. పండిన మోటుపదార్థముల నన్నిఁటిని పరదేశముల కెంతయో చౌకగా పంపి అక్కడ తయారై వచ్చిన సరకులను మిగుల హెచ్చుధరలకు తిరిగి మనకే పంపుచుండుట తటస్థించినది. ఈకొఱంత దీర్ఘ స్వదేశోద్యమము కొంతవఱకు తోడ్పడెను గాని, స్వరాజ్యప్రాప్తి యైనచో జర్మనీ, జపాను యునైటెడ్ స్టేట్సులో వలె మనమును మన పరిశ్రమలను తగురీతిని సంరక్షించి పెంపొందింపఁగలము.

పబ్లిక్ వర్క్సు

మన రాజకీయసంస్కర్తలు సాధారణముగా పెట్టుచుండిన మొఱలలో నిది యొకటి. దేశముయొక్క పురోభివృద్ధికి ఎక్కువగా తోడ్పడు ఇరిగేషన్ ఎడ్యుకేషన్ శానిటేషన్ కంటె నెక్కువ ఖర్చు ఇనుపదారులు మొదలగువానిమీద పెట్టుచుండుట. ఈ యినుపదారులమీఁద ఖర్చుచేసిన సొమ్ము దేశీయులది. దీనివడ్డీకి గవర్నమెంటే హామీగా నుండుటే గాక దేశమునుండివచ్చిన ఆదాయములో కొంతభాగము వేరుపెట్టియున్నారు. 1914-15 వసంవత్సరములో ఇందునిమిత్తమైన ఖర్చు రు 1,16,000,00. ఇరిగేషన్ గురించి 12,00000, ఎడ్యుకేషన్ 32,20000 వైద్యము ఆరోగ్యముకొఱకు 15,00000.

లాభ మెక్కువగల ఇరిగేషన్ ఎడ్యుకేషన్ మొదలగువానిమీఁద గాక, రైలుమార్గములమీఁద ప్రభుత్వమువారేల యెక్కుడుగ సొమ్ము వ్యయపెట్టవలయునో కొంత యోచించిన ప్రజాలాభము

కంటె నాంగ్లభాగస్వాముల లాభము నే వారు ఎక్కువగా గోరుచుండురని తేటపడఁగలదు.

ఈ విషయము లన్నియును చూడ—దేశమునకు ధనలాభము గలుగఁజేయు వ్యవసాయము పరిశ్రమలు మొదలగునవి క్షీణించుచుండుట, వానియెడల ప్రభుత్వమునకు గల నిర్లక్ష్యభావము, వీలైనంతవఱకు ధన మంతయును దుర్భరమగు పన్నులరూపమున పీల్చబడుచుండుట, ఇవి మన ప్రస్తుతపు దారిద్ర్యమునకు గల కారణములలో కొన్ని. దారిద్ర్యమువలన క్షామము. దానివలన కాటకము. ఈ రెండింటివలన ప్రతిసంవత్సరమును కోట్లకొలది మనసోదరులు మరణించుట తటస్థించుచున్నది. ఇంతయేల? ప్రపంచములో నెల్ల మన దేశములో జీవనకాలపరిమితి చాల తక్కువగా నున్నది. సగటున ఇంగ్లాండులో 40 వత్సరములును న్యూజీలండులో 60 వత్సరములును ఉన్నది. కాని మనదేశమున నది 25 లోపలనే యున్నది. ఈస్థితి ప్రతిభారతీయునకును ఒడలు ఝల్లుమనిపింపక మానదు. ఇందులకు గత్యంతరము ఒక్కటియే! ప్రభుత్వములో మనకు చాలవఱకు జోక్యముండవలయును. ఆదాయవ్యయములు మన యిష్టము వచ్చినట్లు జరుగుచుండవలెను. ఇంత యేల? మనకు స్వరాజ్యము రావలయును. అప్పుడీ యిక్కట్టు లన్నియు నడుగంటును. మనదేశము తిరిగి ఐశ్వర్యములోనికి రాగలుగును. మనకు తినుటకు తిండియును కట్టుటకు గుడ్డయును లోటు లేక యుండును. మన మిట్లు బాగుండుటవలన ఇంగ్లాండునకును సామ్రాజ్యమునకును కూడ మనదేశము మఱింత లాభకారిగా నుండగలుగును. కనుక స్వరాజ్యప్రాప్తికొఱకు ప్రతి హైందవుఁడును విసుగులేక పని చేయవలసియున్నది. ఇట్లు పనిచేసిన వాంఛాసిద్ధి అచిరకాలముననే తప్పక కలుగగలదు. ఇది భగవదిచ్ఛ. దీనిని తప్పింప నెవరితరమును గాదు. కనుక కార్యసిద్ధి బడయువఱకును ప్రతి భారతీయుఁడును పాటుపడునుగాక!

కతిపయసుభాషితములు

బుక్కపట్టణము రామానుజయ్య గారు

ఎన్నఁడును జెప్పరాదు తా నెఱుఁగు టెల్ల;
ఎవ్వఁ డెఱిఁగిన దంతయు నితరులకును
జెప్పఁ బూనునో, యాతఁ డెల్లప్పుడుఁ దన
తెలిసినంతకంటెఁ దెలియఁ బలుకుచుండు. ౧

ఆ. వినెడిమాట లెల్ల విశ్వసించునతండు
వినినయంతకంటె నినుమడిగను
విశ్వసించుచుండు వివరించి యిది మిథ్య
మనుచు నేర్పరించు నను వెఱుఁగమి. ౨

ఆ. ఇచ్ఛవచ్చినట్టు వెచ్చింపఁ గా రాదు;
ఆయ మెఱిఁగి వ్యయము సేయవలయు;
మితములేని వ్యయము మిడుకుచుఁ జేయువాఁ
డప్పు సేసి తుదకు ముప్పుఁ జెందు. 3

ఆ. మితము మీఱి యెపుడు మెక్కుంగ వలదు
అట్లు సేయువాని కగు నజీర్తి;
దాన రక్తము చెడి హీనబలుం డగు
రోగయుక్తుఁ డగును బాగు తప్పి. ౪

ఆ. కాలనియతి లేక కడు నిద్ర పోరాదు
నిద్రయందుఁ గూడ నియతి వలయు
నధికనిద్ర యెపుడు హానిప్రదము సుమ్ము
పగటినిద్ర మొదలె తగదు తగదు. ౫

క. మితముగ భాషించుటయును
మితముగ భుజియించుటయును మిడుకక సతమున్
మితముగ వెచ్చించుటయును
మితముగ నిద్రించుటయును మే లొనగూర్చున్. ౬

ఆ. 'అమిత మయ్యె నేని యమృతంబు నైతము
విషమె యగు' నటండ్రు విబుధవరులు;
కనుక సకలకార్యకరణంబులందును
మితమె యుక్త మగుచు మేలు గూర్చు. ౭

క. కొలఁదికి మీఱిన పనులను
సలుపం దలపడిన మాత్ర సాధ్యం బగునే?
కొలఁదికిఁ దగు పనులను దాఁ
జలుపం దివురంగ వలయు సఫలతకొఱకున్. ౮

క. వేగిర మొప్పదు పనులను
బాగును మఱి యొప్ప దటులె; శ్రద్ధను గార్యో
ద్యోగంబు సేయు నెడలను
బాగుగఁ గొనసాగు నండ్రుఁ బలికిరి విబుధుల్. ౯

క. ఈయఁగ రా దమితంబుగ
ఈయక మఱి యుండరాదు; హేయం బదియున్;
ఈయఁగవలయును తగుగతిఁ
బాయని ప్రేమంబుతోడఁ బరులకు నెపుడున్. ౧౦

బసవేశ్వరుఁడు

బండారు తమ్మయ్య గారు

మండఁగి వంశ భూషణుఁడు మాదయ,
తత్సతిమాదమాంబ బ్ర
హ్మాండవికీర్ణ గీతయశు నంబుజ
లోచన ముఖ్యదేవతా
మండల సేవ్య ధీరగుణ మండితు
శ్రీబసవేశ్వరాఖ్యు నే
దండితపంబు మైఁగనిరో! ధన్యతఁజెంది
నిజైక పుత్త్రుగాన్.

సీ. ఫాలాక్షుభక్తక ల్పక మెవ్వఁడనిన వీఁ
డను జిహ్వకు నమృతమ్మైన వాఁడు
భక్తిసీమంతినీ వరుఁ డెవ్వఁ డనిన వీఁ
డని చూపుటకు లక్ష్య మైన వాఁడు
అకలంకధర్మరక్షకుఁ డెవ్వఁ డనిన వీఁ
డని యెన్నుటకు నాద్యుఁడైన వాఁడు
సర్వజ్ఞమూర్తి నాఁ జను నెవ్వఁడనిన వీఁ
డను పల్కునకు రూఢి యైనవాఁడు

గీ. బిజ్జల క్ష్మాతలాధిపోద్వేలరాజ్య
రక్షణను దక్షుఁ డపరఫాలేక్షణుండు
భరతజనయిత్రి సల్పిన వ్రతముఫలము
ప్రథితగుణహారి! మాదయ బసవశౌరి.

సీ. ఉరు రాష్ట్రపతి యయ్యు నుద్ధతిఁ జూపకే
వీరమతాప్తిఁ గా వించినాఁడు
గురుఁడు శ్రీసంగమేశ్వరుఁ డొనర్చినబోధ
లెల్లను లీలఁ బాలించినాఁడు
లింగాయతులఁ గాంచి యంగజహరు లని
యెంచి సద్భక్తిఁ బూజించినాఁడు
ప్రతివాదిచయము నుద్భటవివాదముల జ
యించి యశశ్శ్రీ వహించినాఁడు

గీ. జననుతంబుగ సంగమేశ్వరునిగుడికి
నేఁగి యాదివ్యమూర్తిఁ బల్కించినాఁడు
శర్వునధికత నుర్విని జాటినాఁడు
మనుజమాత్రుండె బసవనామాత్య వరుఁడు.

ఉ. భక్తియె జ్ఞానసాధనము
భక్తియె మోక్షరమాలవాలమున్
భక్తులె రుద్రమూర్తు లిల
భక్తుల యంద వసించు లోకముల్
భక్తులఁ గొల్వఁ దత్ఫలము
భర్గునిఁ జెందు నటంచు నెంచు నీ
ప్రాక్తనజన్మవాసనల
ప్రాభవముం గణుతింప శక్యమే ?

చ. కలియుగమందు సంఘమున
కన్నను మించిన శక్తి లేదు భ
క్తులయెడ జాతిభేదమును
కూర్చుట పాప మటంచు వీరదీ
క్షల దయచేసి ప్రేమమున
సర్వ సమత్వపు దృష్టి నన్నిజాఁ
తుల పరికించు నీ వపర
ధూర్జటి వౌటకు శంక యున్నదే!

మోహినీతైలము వెండ్రుకలను పెంచి నిగనిగలాడించును
స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది — 5 తులములు నూనె గల సీసా 1-కి రూ 0-12-0
అమృతాంజనం డిపో, నెం. 6, తంబుశెట్టివీథి, మద్రాసు; నెం. 109, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబయి

కవితాకుమారి

గుండిమెడ వేంకటసుబ్బారావు గారు

కలఁ గన్న హరిణంబు వలె లేచి కూర్చుండు
తనుమధ్య యర్ధరాత్రంబువేళ
నోట మాటలు రాక మాటిమాటికి నట్టె
కమలాక్షి కన్నీరు గార్చుచుండు
ననుఁ గాచువార లంతము నొందిరే యంచు
నేణాక్షి భోరున నేడ్చుచుండు
గర్భదరిద్రు లీక్ష్మాతలేంద్రు లటంచు
కోమలాలక పండ్లు కొఱుకుచుండు
కృష్ణరాయనరేంద్ర ! నీ వెచట నుంటి
వనుచుఁ బరుగిడు నిర్జనోద్యానములకు
పోయి యటునిటుఁ బరికించుఁ బుష్పరాజిఁ
దళ్కులమిటారి మాకవితాకుమారి.

సీ. నీకోరికలఁ దీర్చి నీముద్దుఁ జెల్లింప
నువిదరో పెద్దనార్యుండు లేఁడు
నినుఁ జెంతఁ జేర్చి తియ్యని పల్కులను దేర్ప
బాల ! కృష్ణావనీశ్వరుఁడు లేఁడు
నిను ముద్దుఁగొనుచు శయ్యను జేర్చి లాలింప
రాజీవముఖి ! కవిరాజు లేఁడు
కన్నకూఁతుని రీతిఁ గాంచి నిన్ బ్రేమింప
లోలాక్షి ! పోతనార్యుండు లేఁడు
పట్టణంబులపై నాసపడకు మింక
నీకు నిలువంగ మాయండ నీడ లేదు
నిర్జనారణ్య సీమలే నీకు దిక్కు
తళ్కులమిటారి ! యో కవితాకుమారి !

సీ. కాంతారములలోనఁ గలకంఠములఁ గూడి
పాటఁ బాడఁగ నెంచు నాఁటి తలఁపు
కాసారసార పంకజ రంగముల పైన
నాట్య మాడఁగ నెంచు నాఁటి తలఁపు
పొదరిండ్లలో నక్కి, పోయెడి ముగ్ధకాం
తారచోరుల గెల్చునాఁటి తలఁపు
గహనధాత్రీధరాగ్రములపై నెక్కి-తాం
డవపాటవముఁ దెల్పునాఁటి తలఁపు
తలఁపు లన్నియు దీర సంతసము మీఱ
మునిసతీ ఖేలనాలోల జనితబుద్ధి
గహనముల కేగు శ్రీరాముకాంతవోలె
కాననంబుల కేఁగఁ బొమ్మా కలికిమిన్న !

సీ. ధనకాంక్షచే నిన్ను దరిఁ జేర్చుకొన నెంచు
నదయాత్ములను చేర నరుగకమ్మా !
కామశాంతికి నిన్ను గామింపగా నెంచు
చండాలబృందమ్ముఁ జేరకమ్మా
కీర్తివాంఛను నీదు కేలుఁ బట్టఁ గడంగు
జీవచ్ఛవంబులఁ జేరకమ్మా
వక్తృత్వమున నిన్ను భయపెట్ట నెంచు
వదరుఁబోతులఁ గాంచి బెదరకమ్మా!
నీటిబుగ్గలు వీ రెంత? నేఁడు గాని
బ్రహ్మకల్పాంత మందురే బాల ! చెపుమ!
నిత్యకల్యాణివి గదమ్మ నీవు తలఁప
తళ్కులమిటారి ! యో కవితాకుమారి !

అమృతాంజనము

అన్ని నొప్పులకును లోకవిఖ్యాతమైన మందు

అమృతాంజనము డిపో, బొంబాయి, మద్రాసు   వెల బుడ్డి ౧-కి ౦-౧౦-౦ మాత్రమే

The Hon. Mr. T. Arumunatham Pillai

గౌ. టి. అరుమునాథంపిళ్లె గారు

The Hon. Mr. Madhava Rajah

గౌ. మ ధవ రా జా గారు

The Hon'ble Khan Bahadur Habibullah Sahib Bahadur

గౌ. హబిబుల్లాసాహేబు గారు

The Hon. R. Littlehailes M. A. (Director of Public Instruction)

గౌ. ఆర్. లిటిల్ హేల్సు గారు

The Hon. T. R. Ramachandra Iyer

గౌ. టి. ఆర్. రామచంద్రయ్యరు గారు

The Hon'ble Dr. Usman Sahib

గౌ. డాక్టరు ఉస్మానుసాహేబు గారు

The Hon'ble Dewan Bahadur A. Subbarayulu Reddiar

గౌ. ఎ. సుబ్బరాయులురెడ్డి గారు

Mr. Sadulla Badsha Sahib

సదుల్లా బాషాసాహేబు గారు

The Hon. Khan Bahadur Ahmed Thambi Maracar

గౌ. అహమ్మదు తంబి మరక్కాయరుగారు

The Hon. The Rev. E. M. Macpail M.A.B.D



గౌ. రివరెండు మెక్ఫైలు దొరగారు

Sir Clement Simpson

సర్ క్లెమెంటు సిమ్సన్ దొరగారు

The Hon. Mr. M. C. Raja (Panchama Member)



గౌ. ఎమ్. సి. రాజాగారు, (పంచముల తరఫున సభ్యుడు)

ఆంధ్రులు - గ్రంథముద్రణము

దేశాభ్యుదయ మహాసౌధ నిర్మాణమునకు విజ్ఞానవ్యాప్తి ప్రధాన సాధనము. విజ్ఞానవ్యాప్తికి గ్రంథనిలయములును, వానికి శేముషీధురంధరు లనఁదగిన కవిమనీషుల గ్రంథరాజములును ఆది కారణములు. ఇట్టి గ్రంథరాజముల యుపచయాపచయములపైనను, వ్యాప్త్యనతివ్యాప్తులపైనను దేశాభ్యుదయమహాసౌధ మాధారపడి యుండును. మహాసౌధముయొక్క స్థైర్య సౌకుమార్య సౌష్ఠవములకు కారణభూతములైన తదవయవములలో, ఏకారణమువలననైనఁగాని ఎచ్చోటనైనను ఏమాత్రము శైథిల్యముగాని వైకల్యముగాని పొరయునేని, ఆమహాసౌధపు అందముచందములకును చిరస్థాయితకును మాత్రమే లోపము వాటిల్లుటయేగాక, ఒక్కొకప్పుడు అనిమిత్తాగమములగు భయప్రమాదములకు తనలో వసించువారితో గలపి చుట్టుప్రక్కల వారిని సయితము లోనగునట్లు చేయుటయుఁ గలదు. కావున దేశీయ మహాభ్యుదయ సౌధనిర్మాణ చికీర్షువు లగు నాయకులు సౌధనిర్మాణ చికీర్షువులవలెనే తమకుఁగల దూరదర్శకతా మనీషావిశేషములను అప్రమత్తతతో, అనితరసాధారణ మగు నేర్పుతో వినియోగించి తొలుతనుండియును సర్వవిషయములఁ బరీక్షించుచు, అప్పటప్పటికి నందందు వాటిల్లు లోపములను, తద్వినివారణోపాయములను, అందుమూలమున ప్రకృతవస్తువునకు దార్ఢ్యముఁ జిరజీవితను ఆపాదించు తెఱఁగులను, నిర్దేశించి, దేశము కాలము పాత్రము పరిస్థితి మున్నగువాని వృత్తవర్తిష్యమాణములను తిలకించి తదనుసారముగ, దేశాభ్యుదయ మహాసౌధమును దృఢముగను నిర్దుష్టముగను అందముగను, అనుపమానముగను తీర్చుచు, విజ్ఞానవ్యాప్తికి పరంపరా కారణము లగు గ్రంథములను తద్భాండాగారములను ప్రచారపథమునకుఁ గొనివచ్చుటకై ప్రయత్నించుట ధర్మ్యము. కావునఁ బ్రకృత మీ వ్యాసమునందు ఆంధ్రులు గ్రంథముద్రణము అను విషయములను గుఱించి కొన్ని సంగతులను వివరింపఁబూనితిని.

ఆంధ్రులు

మన యాంధ్రమహాజనులు మిగులఁ బ్రాచీనకాలముననే స్వతంత్రులై నాగరకాగ్రేసరులై భరతఖండమునందు సుప్రసిద్ధప్రజాపరిపాలకులలో నొకరుగ నున్నట్లు ఆదికావ్య మగు వాల్మీకి రామాయణమునందలి సీతాన్వేషణావసరకథితము అగు శ్లోకోక్తిచే నూహింప వీలగుచున్నది. ఇట్టి మన ఆంధ్రులు ఉదారహృదయులు నగుటచేతఁ గాబోలు తొల్లిటినుండి నేటివఱకును లోకకల్యాణసంధాయకములగు నూత్నసంస్కారము లనిన నత్యంతము సంతుష్టహృదయులై ముందంజవైచెడి స్వభావము గలవారని చరిత్రము సహస్రముఖముల నుద్ఘోషించుచున్నది. క్రీ. పూ. 800 నుండి క్రీ. శ. 230 వఱకును ఆంధ్రదేశమును పాలించిన ఆంధ్రరాజులలోనివాఁ డని పేర్కొనబడిన హాలుఁడే దేశభాషానిబద్ధాదరుఁడై విశ్వచమత్కారనిధి యనఁదగు బృహత్కథను ప్రాకృతభాషలో వ్రాయించి వెలయించె నను వార్త ఆనుపూర్విగ వచ్చుచున్నయది. ఇంతయేల? ఆంధ్రులు నాగరకోత్తములై తదితరులకు అన్నివిధములను ఆదర్శప్రాయులైరనిన అతిశయోక్తి కానేరదు. చరిత్రముఁ జాటుఁడు. అహింసా పరమో ధర్మః, యను బౌద్ధమతవ్యాప్తికి కారకు లాంధ్రులు. అశోకవర్ధనుని సామ్రాజ్యధూర్వహు లాంధ్రులు. సంకుచితహృదయులై సాటిదేశములవా రున్నప్పుడు ఉదారహృదయతను ప్రదర్శించి సముద్రయానము స్త్రీజనమునకు విద్యాస్వాతంత్ర్యాదులు మున్నగువానిని ఆచరణమునఁ బెట్టిన సంస్కర్త లాంధ్రులు. ఇది చాల పురాతనపుమాట. కాని ఇప్పటికిని మనవారిలో నిట్టి యుదారగుణశోభితు లగు మహాజనులు లేకపోలేదు.

గ్రంథముద్రణావశ్యకత

తొల్లిటి సంప్రదాయ మెట్లున్నను ప్రకృతము మహత్పరిశ్రమార్జితము లగు గ్రంథరత్నములలోని విజ్ఞానకళికలను దేశమున వెదజల్లవలయు ననిన గ్రంథముద్రణముకంటె నుత్తమమగు సాధనసంపద వేఱొకటి కానరాకున్నయది. ముద్రణములేని ప్రాచీనకాలమునందు గ్రంథములకు వ్యాప్తిలేదా? యని ప్రశ్నింప వచ్చును. కాని అది ఏకదేశోక్తి. పూర్వులలో-అనితరసాధారణములగు శారీరక మానసిక పరిశ్రమల నారితేరినవారికైనను తొలుత గ్రంథార్జనమును, అటుపైని పరిశుద్ధముగ సందర్భలేఖనమును, పిమ్మట క్రిమికీటకాదులనుండి పరిరక్షణము మున్నగు క్లేశబాహుళ్యముతో సిద్ధించుచుండెడిదే కాని ఇప్పటివలె పండిత పామరులకు సమీపదేశ దూరప్రదేశస్థితులకు సమముగా శుద్ధముగ నింపుగ గ్రంథములు లభించుట లేవనుట సత్యేతరము కాఁజాలదు. మనవారు పరంపరగ లిఖిత గ్రంథాంతములయందు వ్రాయుచువచ్చిన ఈ శ్లోకము, గ్రంథలేఖక పరిశ్రమమును వ్యక్తీకరింపఁ జాలును.

శ్లో. భిన్నపృష్ఠకటిగ్రీవ స్తబ్ధబాహు రధోముఖమ్,
ప్రయత్నేనాలిఖం గ్రంథం యత్నేన పరిపాల్యతామ్.

ఇట్టి క్లేశబాహుళ్యములను పర్యాలోచించి బుద్ధిమదగ్రగణ్యు లగు పెద్దలు గ్రంథములను ముద్రించురీతిని గనిపెట్టినారు. దీనివలన గ్రంథములను వ్రాయించుకొను కాలమునుండి కలిగిన కాల, ధన, మనఃక్లేశములు చాలవఱకు అంతరించిన వన వచ్చును.

గ్రంథముద్రణపు ఆద్యచరిత్ర

లేఖన మన నేమో ఖండాంతరవాసుల కెవ్వరికిని నేడగట్టక మున్నే నాగరకతామూలకమగు లేఖనమునకు ఆద్యోపజ్ఞను గడించిన మన భారతఖండమునందు తొలుత గ్రంథముద్రణ మున్నదో లేదో

స్పష్టముగ చెప్పఁజాలము. కాని గ్రంథముద్రణమున కనురూపకము లైన కొన్ని చిహ్నములు కలవనుటలో నేమియును సందియము లేదు. అయినను ప్రస్తుతకాలపు పరిస్ఫుటము లగు పరదేశీయచరిత్రలఁబట్టి ఈయశమును శ్వేతద్వీపవాసులకే ఇచ్చుట సమంజసముగా నుండును. గ్రంథముద్రణము తొలుతఁ బదియవ శతాబ్ది ప్రథమభాగమునఁ జీనాయందు కనిపెట్టఁబడి 13 వ శతాబ్ది ఆరంభమునాఁటికి దాదాపు జర్మనీవఱకు వ్యాపించెనని చారిత్రికులమతము. జర్మనీలోని మెంట్సునివాసులగు గ్యూటెంబర్గు జోహాన్నా ఫాస్టు లనువారు తొలుత కఱ్ఱదిమ్మెలతో ముద్రణయంత్రమును సిద్ధముచేసిరి. ఇదియే చాల కాలమువఱకు వాడుకలో నుండెనఁట. తరువాత 18 వ శతాబ్దిలో అమెరికాలోని జార్జిక్లైమరు అనునతఁడు కొలంబ్రియను అను క్రొత్త యంత్రమును వాడుకలోనికి తెచ్చెనఁట. పిమ్మట క్రమముగా నీముద్రణకార్యమునందు చిత్రచిత్రములగు పనితరములు, కళాకౌశలములు ప్రదర్శింప ననువగునట్టులు ఆద్వీపవాసులు చేసియున్నారు. మఱియును గ్రంథముద్రణము ఆరంభమున రాగిరేకులు, ఒకపాటి మెత్తఁదనము గలరాళ్లు మున్నగువానిపై చెక్కుట మూలముగా వ్యాపించినది. శాసనములు శిలాలేఖలు మున్నగునవి ఈజాతిలో చేరినవే. అజంతాగుహలలోని గోడలనిండ బుద్ధుని విలాసకథలు ఈరీతిగానే చెక్కఁబడియున్నవని ఒకరివలన వినియున్నాను. చెక్కుటపు పని కొంత ప్రాతవడినపిదప, లిథోముద్రణము వ్యాప్తిలోనికి వచ్చినది. కాని అందును సరియగు సౌలభ్యము కుదురలేదు. అటుపైని టైపుముద్రణమారంభమై ఇప్పుడెక్కడ చూచినను తానయై విశ్వరూపస్ఫురణతో రాజిల్లుచున్నది. హిందూదేశమునందీగ్రంథముద్రణము క్రైస్తవమత పీఠాధిపతుల పరిశ్రమము మూలమున నంకురించియన్నిదెసల నల్లుకొనిన దనుటలో అనృతము ఇనుమంతయు లేదు. ఇందులకు ప్రతిభారతీయుఁడును వారియెడల కృతజ్ఞత వహించి యుండవలెననుట నిక్కము.

ఆంధ్రుల గ్రంథముద్రణపు ఆద్యచారిత్రము

పదునేడవ శతాబ్ది ప్రథమార్థములో క్రైస్తవమత బోధకులు కొందఱు ఆంగ్లదేశమునుండి వచ్చి కలకత్తాకు సమీపముననున్న శ్రీరామపురమున నివసించి మతప్రచారమును చేయుచు, మతగ్రంథములను దేశీయభాషలలో ముద్రింపవలయునని సంకల్పించుకొని చెన్నపురి కలకత్తా బొంబైలయందు ముద్రణ యంత్రములను స్థాపించిరనియును ఆయంత్రములయందే ప్రప్రథమమున నాంధ్రగ్రంథముగ వారి మత గ్రంథమును ముద్రించిరనియును విజ్ఞానసర్వస్వలేఖకులు వ్రాసిరి. ఇఁకను అన్యదేశీయుఁడైనను ఆంధ్రమును ప్రేమపూర్వకముగఁ బఠించి అందే విజ్ఞానమును గడించిన బ్రౌను దొరగారు తాము వ్రాసిన తెలుఁగు ఇంగ్లీషు డిక్ష్నరీ యుపోద్ఘాతమునందు ఆంధ్రమునందు గ్రంథముద్రణము పదునేడవ శతాబ్ది ప్రథమార్థములోఁ గాక, 1806-వ సంవత్సరములో ప్రారంభింపఁబడిన దని సూచించియున్నారు. సంవత్సర నిర్ణయమునందలి ఈ స్వల్పమాత్రపు భేద మెట్లున్నను సమస్తదేశములనుండి పండితుల రావించి సభచేయించి సంస్కృతాది భాషలలో క్రైస్తవమతాచార్యులు తమ బైబిలును వ్రాయించుట నిక్కము. పదునెన్మిదవ శతాబ్ది సగభాగము గడచువఱకును ఆంధ్రగ్రంథముద్రణకార్యము అంతగా వ్యాప్తినిఁ గాంచక ఏకదేశవ్యాప్తికి పాత్రమై యొప్పుచుండెను. అయినను ముద్రితములగు గ్రంథములు దేశమునందు వ్యాపించుకొలఁదిని ప్రజలలో పండితపామరుల కుభయులకును, పరంపరగ వచ్చుచున్న తాళపత్రాదులయం దగు లేఖన ప్రయాసాభిలాష సడలి ముద్రితగ్రంథములపై నొకవిధమగు నాదరము జనించినది. ఈయవకాశమును కనిపెట్టి విశాఖపట్టణము నెల్లూరు మున్నగు స్థలముల ముద్రణాలయములు నెలకొల్పఁబడినవి. అయిననవి చెన్నపురిలో స్థాపితములైన వానివలె జయావహములు కాలేదు. ఇందులకు ముఖ్యకారణము ముద్రణ పరికరములు మున్నగునవి మద్రాసులో వలె తక్కినచోట సులభముగ లభింపకుండుటయే!

తన్మధ్యకాలస్థితి

పదునెన్మిదవ శతాబ్ది ముక్కాలుభాగము గడచునప్పటికి ముద్రణకార్యము సర్వసాధారణ్యము నొందినది. సంస్కృతభాషానిబద్ధము లగు గ్రంథములను ఆంధ్రాక్షరముల ముద్రించు వారును ఆంధ్రగ్రంథములను ముద్రించువారలును, వైద్యము, జ్యోతిషము, మున్నగు నితర విషయిక గ్రంథములను ముద్రించువారును ఆ కాలమునఁ బ్రబలిరి. తొలుదొలుత మనవారు జనాదరమును గడించుటకైఁ గాబోలును, గ్రంథములను పండితులచే చక్కగా పరిష్కరింపఁజేసి ముద్రించినను, రాను రాను ధనలాభైకపరాయణు లగుటచేత పండిత పరిష్కృతితోఁబాటు పత్రపరిష్కృతిని గూడ త్యజించి చేత దొరకిన చెత్తనెల్ల ముద్రించి కట్టఁగట్టి అధికమూల్యమునకు ఈయ నారంభించిరి. ఇప్పటికిని అట్టివా రున్నారు. అయినను గుణగ్రహణ పారీణమగు నాంధ్రదేశ మిసుమంతయేని ఏవగింపును చూపక పూర్వగ్రంథముల పై, గ్రంథకర్తలపైఁ గల ప్రేమచేత, ఆ చెత్తనే ప్రియపూర్వకముగ చేకొనుచువచ్చినది. ఈ స్థితి దాదాపు పందొమ్మిదవ శతాబ్ది యారంభ మగునంతవఱకు నున్నదనియే చెప్పవచ్చును. కాని ఈ మధ్యకాలమున ఆనందముద్రణాలయమువారు వావిళ్లవారు మున్నగువారు ఆంధ్రగ్రంథ ముద్రణమున కొకవిధమగు నందమును చందమును గల్పించి పాఠకులకు గ్రంథపఠనాభిలాషను హెచ్చునట్లు చేసిరి. ఈ సందర్భమున ననేకములఁ బూర్వగ్రంథములను ముద్రించిన కీ. శే. పోలవరంరాజు గారికి ఆంధ్రులు కృతజ్ఞతఁ జూపవలసియున్నది. ఇందులకు చేఁదోడు వాఁదోడుగా ఆంగ్లవిద్యలఁ బరిశ్రమఁ జేసిన మన యాంధ్ర మహాజనుల యాదర భావమును పనిచేసినది.

ప్రస్తుతస్థితి

అనిర్వచనీయ సామర్థ్య విరాజితమగు కాలము ప్రభావమునఁ బ్రస్తుతము అనేకములు పరివర్తనములు జరుగుచున్నవి. ఎన్నెన్నియో మరుభూములు శాలిసస్యపూరితములుగను, ఎన్నెన్ని శతాబ్దులనుండి

యో అధికారము నొందుచున్న జాతులు సర్వోన్నతస్థానమును పొంది శోభిల్లుచున్నవి. ప్రపంచమునం దెచ్చటం బట్టినను కుప్పలు తెప్పలుగా నున్న విద్యాద్వ్యాపిసులు, యంత్రపరికరములు ఈమార్పువిషయమై ప్రత్యక్షసాక్ష్యము నిచ్చుచున్నవి. ఇట్టిస్థితిలో మనవారి గ్రంథ ముద్రణము మాత్రము మార్పునొందక యుండునా? ఉండంజాలదు. కనుకనే, ఈయుద్యమము క్రమముగా నాంధ్రదేశమునం దంతటను వ్యాపించినది. ఊరూరను పల్లెంబల్లెను ముద్రాలయము లేర్పడినవి. నవలలు నాటకములు ప్రబంధములు కట్టుకథలు, యోగములు, పురాణములు, మున్నగు ననేకగ్రంథములు అనుదినమును వింత వింత రూపులతో బయలువెడల సాగినవి. ముద్రణయంత్రము లున్నచోటుల నెల్ల గ్రంథమాలిక లేమి, నకలారాజము లేమి, నాటకప్రకటనలేమి, వాణిజ్యసూచకవిజ్ఞప్తులేమి లెక్కకు మిక్కుటము కాసాగినవి. పదిపదునైదువత్సరములక్రిందటి చరిత్రమునకును ఇప్పటి స్థితికిని చాల భేదము కలదు. ఒక్కశతాబ్దిలో జరుగవలసిన మార్పు ఈపదునైదేడుల కాలములో గన్పట్టుచున్నది. ఇన్నియున్నను, మనలో విజ్ఞానము వ్యాపించుట లేదు. ఆర్థికవిషయములు, రాజకీయవిషయములు, సాంఘిక విషయములు, నైతికవిషయములు సాహిత్యవారిత్రాదులు మున్నగువానిలో నింతవఱకు వేవోకొన్ని వ్రేళ్లపైని లెక్కపెట్టదగిన కొన్ని గ్రంథములు మాత్రమే యున్నవి. కాని ఆయావిషయములలో నాంగ్లము మొదలగు విదేశభాషలలోవలె కాకున్నను భారతఖండము లోని ఉత్తరదేశమువారి హిందీ బెంగాలీ మున్నగు భాషలలో నున్న

1909 నుండి 1919 వఱకు ముద్రితములైన ఆంధ్ర గ్రంథములు.

సంవత్సరము	వైద్యగ్రంథములు	జీవచరిత్రలు	నాటకములు	నవలలు లేక కథలు	శిక్షాగ్రంథములు	న్యాయగ్రంథములు	జ్యోతిషగ్రంథములు	వేదాంతములు	పద్యకావ్యములు	మతగ్రంథములు	గణితశాస్త్రములు	ప్రకృతిశాస్త్రములు	చారిత్రికములు	నైతికములు	ఆర్థికములు	రాజకీయములు	ఇతరగ్రంథములు	గ్రంథముల మొత్తము
1909	7	2	44	12	31	...	7	...	43	123	9	...	2	...	...	1	32	318
1910	...	...	25	10	15	2	2	1	26	99	4	4	4	...	...	...	33	241
1911	3	10	35	27	24	2	6	...	34	151	4	4	4	...	...	1	56	361
1912	3	2	41	32	48	3	56	2	58	105	7	2	5	...	...	1	14	374
1913	2	13	78	69	48	1	5	...	100	187	8	1	24	...	...	2	100	633
1914	3	14	66	98	66	1	...	3	79	209	2	2	10	...	...	...	102	154
1915	2	13	62	92	64	1	8	1	57	200	8	1	24	...	2	1	103	689
1916	6	51	20	110	68	1	12	4	46	191	2	4	19	...	1	3	102	635
1917	...	23	45	84	74	2	15	1	69	165	...	4	15	...	...	3	134	634
1918	2	12	30	32	55	...	13	...	74	142	9	8	...	...	...	...	118	495
1919	3	7	32	27	62	...	5	6	62	135	8	8	4	...	...	2	130	491

మాత్రమైనను గ్రంథములు లేకున్నవి. ప్రాచీన సంప్రదాయసిద్ధములగు కావ్యనాటకపురాణేతిహాసాదులకంటెను ప్రకృతము రాజకీయార్థిక నైతిక విషయములలో మనవారికి విజ్ఞాన మలవడం జేయందగిన ఆంగ్లగ్రంథములు పెక్కులు మన భాషలలోనికి తర్జుమా చేయవలసి యున్నది. మనలోని విద్వత్ప్రముఖుల సహాయమున నిట్టివే స్వతంత్రగ్రంథములును వెలువడియున్నవి. ఈ ప్రక్కను గనంబడిన దొరతనమువారి వార్షిక గ్రంథముద్రణ పట్టికను సునూక్ష్మముగా సహృదయులైన పాఠకులు గమనించినచో స్థాలీపులాకన్యాయమున, మనదేశములోం గల గ్రంథవ్యాప్తియును, ప్రస్తుతము మనకు ఆవశ్యకము లైన గ్రంథజాలపు విభాగమును వృద్ధినొందింపదగిన విషయములను మనస్సునకు స్ఫురింపంగలుగును.

ఈ పట్టికలో చెన్నరాజధానియందలి ఇతర భాషలలోని గ్రంథముల పట్టికను ఈయ వలనుపడినది కాదు. కాని మొత్తముపైని 2 కోట్ల జనులు గల యాంధ్రమండలములలో పండ్రెండింటిలోను, ఇంత స్వల్పముగ గ్రంథసంఖ్య యుండుట మాత్రము చాల పరితాపమునకు కారణ మగుచున్నది. చెన్నరాజధాని భాషలలో ఆంధ్రము ముద్రణ విషయమున 2-వ స్థానము నాక్రమించినను భారతఖండము నందలి తక్కిన భాషలతోం బోల్చినచో మనకుం గల హాస్యస్థితి వెంటనే మనస్సునకు గోచరించును. విషయానుసారముగ గ్రంథములు వేర్వేరుగ ఇందు సూచింపంబడి యున్నవి. వీటిని జాగ్రత్తతోం బరిశీలించెదమేని మన గ్రంథకర్తలు ప్రస్తుత కాలమునందు ఏ యే విషయములలో గ్రంథరచనను సంపూర్ణస్థితికి తీసికొనిరావలసినదియును తెల్లమగును. ఈ పట్టిక ప్రభుత్వమువారి సూచికనుండి సంగ్రహింపంబడినది. వారు పట్టికను నిర్మించుటలో స్థూలదృష్టితో మాత్రమే ప్రవర్తించిరి. మతగ్రంథములలో నెన్నియో పద్యగ్రంథములు మున్నగునవియును, ఇతరగ్రంథములు అనినవానిలో కొన్ని భిన్నజాతీయములును గలవు. ఆంధ్రగ్రంథకర్తలు ఆర్థిక రాజకీయ నైతిక గ్రంథములు అతిబాల్యదశలో నున్నవని గ్రహింపవలయును. దేశముయొక్క భావిశుభోదయము చాలవఱకు ఈ గ్రంథముల యుపచయము పైననే ఆధారపడి యుండును. నూతన సంస్కారణములు, క్రొత్తక్రొత్త పరిపాలన పద్ధతులు, ఆర్థికసుపరిపాలనము, నైతికజీవనము వీనిని మనవారికి అలవఱచం బ్రయత్నింప వలయును. గ్రంథకర్తలు ఈ విషయములను గ్రాంథిక గ్రామ్యవివాదములతో బెనంగక, లలిత మగు భాషలో వెలయించి ప్రచారమునకు తెచ్చుటకై నడుముకట్టుకొనవలయును. ఇయ్యది చాల ముఖ్యవిషయము. మఱియు, ఇచ్చట నింకనొక్క ముఖ్యమగు విషయము గలదు. గ్రంథముద్రణమునకు ముఖ్యముగా నడ్డువచ్చుచున్న పరికరముల దరిద్రమును ధనికులును, రాజకీయశాసన నిబంధనముల దొరతనములో పేరుగాంచి పలుకుంబడిగల రాజకీయవేత్తలును, భాషాసౌష్ఠవమునకై దేవులాటను భాషాభిమానము గల పండితకవులును, తీర్చుటకై విశ్వప్రయత్నములను చేయవలసి యున్నది. ఈ రీతిగా మనవారు సర్వులును ఏకకంఠముగ

బని చేసినచో మనకు ఈప్సితార్థసిద్ధి మిగుల నచిరకాలములో ప్రత్యక్షీభవించును.

గ్రంథప్రచారమునకై మనము చేయవలసినపని.

పైపట్టికను జూచినవారికి మన మిపుడు చేయవలసిన కార్యము తెలుఁగు కొంత బోధపడియుండవచ్చును. మన గ్రంథములను పురాతనములని అధునాతనములని ద్వివిధముగ విభజించి ప్రాచీనములలో నింతవఱకు ముద్రితములుగాని గ్రంథములను, నూతనములలో వ్యాప్తికి తీసికొని రావలసినగ్రంథములను చక్కఁగ ముద్రించుటకును, ముద్రింపదగిన గ్రంథసముదాయమును విభజించి యేర్పరించుటకును, ఆతదుల కగు వ్యయప్రయాసాదులను భరించుటకును శక్తి గలుగునట్లు ఒక సంఘమును ఏర్పాటుగావించిన బాగుగనుండును. ఒక్కరిద్దరు ప్రకాశకులు మోయలేని ఎంతటిభారము నైనను సంఘముగా జేరినచో సులువుగా వహింపఁ గలిగియుండును. ఇట్టిసంఘమును ఏర్పాటుచేసినచో, ప్రాచీనములు నవీనములునగు గ్రంథములు సులభముగా ప్రచారమునకు రాఁగలుగును. దీనివలన ప్రకృతము ఏవిధమైన సాయముగాని లేక కలిగిన కొంచెముపాటిధనమును అచ్చుదిమ్మల క్రిందను కాగితముల క్రిందను కర్చుచేసి అటుపైని వైయాకరణఖసూచులను బోలి కూర్చొనిన మన ప్రచురణ కర్తలకును, ఎన్నిదినములో కష్టించి మహాప్రయాసమున నొక్కగ్రంథమును రచించి, దానిని తామై ప్రచురింపఁజాలక, ప్రకాశకుల సహాయము నపేక్షించి ప్రతిఫల విషయమునఁ ద్రిశంకుస్వర్గతిని జూఱఁగొను గ్రంథకర్తలకును, ఎన్నిదినములు చదివినను ఒకటేకల్పనము ఒక్కటే భావముగల యొక్క పుస్తకమునే చదివి చదివి విసిగి దేశభాషలలో గ్రంథప్రకటనమునకు త్రోవ లేదనుకొను గ్రాహకులకును, ఇంకను తదితరుల కనేకులకును, అమూల్యమైన సహాయము లభించుటయేగాక, ఇప్పటికంటెను నూరురెట్లెక్కువగఁ బనిచేసి దేశమును సర్వసంపత్సమన్వితముగను స్థిరతర ప్రతిష్ఠితముగను చేయుట కవకాశ ముండును. కావున కార్యశూరు లని ప్రఖ్యాతి గడించిన యాంధ్రపుత్రులీ విషయమును మఱవక, ఎట్టిదైనను నెఱవేర్పఁ బ్రయత్నములను సల్పికృతార్థులు కావలయునని ప్రార్థించెదను. ఆంధ్రులు తమ ప్రతిభాప్రభావములను ప్రకటించెదరు గాక.

ముఖ్యముగా నింకనొక్కవిషయమును మనవి చేయవలసి యున్నది. మనలో ననేకులు గ్రంథముద్రణము నిప్పటికిని సామాన్యకార్యమని తలంచుచున్నారు. కాని గ్రంథముద్రణము ప్రత్యేకముగా నభ్యసింపఁ దగినయొకకళ. ముద్దులు మూటగట్టునట్లున్న ముద్రితగ్రంథములు సర్వాకర్షకములుగ నుండునవనుటలో నేమియు వింతలేదు. ముద్రణమన కేవలమును అచ్చుగుద్దుటయే కాదు. గ్రంథసందర్భము తత్పరిశోధనము సమ్ముద్రణము మున్నగునవి యథాయోగ్యముగ నుండవలయును. సందర్భగ్రథనము మొదలగు కొన్నిఁటిని ప్రణోతలపైని వదలినను తక్కినవి చాలవఱకు ముద్రణాలయాధికారులుపేర్చు అచ్చు పరిశోధకులపైని యాధారపడును. (Proof readers) పరిశోధకులకు బహుగ్రంథసందర్భపరిచయ మావశ్యకము. తెలుఁగుగ్రంథములను ముద్రించుటలో మనవారు అందు అనుభవము పూర్ణముగా లేని ఎవరినో యొకరిని యత్కించిద్‌జ్ఞానవిశిష్టుని నియోగించుచున్నారు. కేవలమొక్కని నియోగించుట మాత్రమేగాక వారి యోగ్యతను లేఖకుల (writer) యోగ్యతకంటెఁ దక్కువగాఁ జూచుచున్నారు. ఇది కేవలమన్యాయ్యము. దీననెన్నియో యనర్థములు రాఁగలవు. ఓలి తక్కువసామెత ఈవిషయమునందు విస్పష్టమగును. మనవారనుకొనినట్లుగాక పరిశోధకుఁడు బహుగ్రంథ సందర్భములనెఱిఁగి, గ్రంథకర్త్రభిప్రాయము ఇసుమంతయైనఁ దొసగిపోకుండ విషయానుసారమగు శోధనను జేయ నలవాటుపడియుండవలయును. ఇయ్యది చిరకాలపరిశ్రమమువలనఁగాని చేకూఱదు. ఇట్లే గ్రంథకర్త్రవస్థానిర్ణయమునఁగూడ నెఱుఁగవలయును. ఈచెప్పిన చొప్పున మన దేశీయు గ్రంథకర్తలను తత్పరిశోధకులను ఏర్పఱచి వారిని తగినరీతిని సత్కరింపఁగలుగుదురేని అప్పుడే మనకభివృద్ధియును సిద్ధించును. మఱియు మనము ఎప్పుడో ముందు బహుకాలమునకుగాని సంసిద్ధులు కాఁజాలని శోధకులకై కాచుకొని యుండనక్కఱలేదు. ప్రస్తుతము ఇందుల కుపయోగించుటకు పండితులు పెక్కురు గలరు. ఏవిధమయిన జీవనోపాధియును లేక పెక్కండ్రు అల్లాడుచున్నారు. వారిని నాలుగయిదు మాసములు ట్రైనపు చేయఁగలమేని మనయభీష్టము ననుసరించిన పరిశోధకవర్గమును పండితవర్గమును చేకూఱును. ఇట్లు మన వారిని ట్రైనపుచేయుటకును అప్పటప్పటికి సమావేశమై ఆంధ్రదేశాభివృద్ధికి వలయు గ్రంథసందర్భమును నిర్ణయించి వానిని నిర్మింపఁజేయుటకును ఒక సంఘ మావశ్యకమని యిదివఱకే చెప్పియున్నాము. అట్లు చేయవలయు నని ఆంధ్రుల నందఱను ప్రార్థించుచున్నాము.

ముగింపు.

ఆర్యులారా! ఈవ్యాసమునందు ఎన్నో విషయములను వివరింపవలసియుండుట నిక్కము. అయినను ప్రస్తుతపు అవకాశములఁబట్టి మనస్సునకుఁదోఁచిన కొన్ని విషయములను మాత్రమే ఇందు వివరించితిమి. చదువరు లందులకు మన్నింపఁ బ్రార్థించెదము. మఱియును మన గ్రంథకర్తలకును గ్రంథముద్రాపకులకును ఇతోధికముగు నుత్సాహమును కార్యాచరణశక్తియు కర్తవ్యపరిజ్ఞానమును ప్రస్ఫుటములగునను నుద్దేశముతో నీ క్రింద గతవర్షమునందు ముద్రితములైన ఆంధ్రగ్రంథములయును, తద్గ్రంథకర్తలయొక్కయు వివరములను ఇచ్చుచు ఆంధ్రులకు నాంధ్రదేశమునకు సర్వోత్కృష్టమగు విజయము వాటిల్లవలయునని పరమేశ్వరుని ప్రార్థించుచు నింతతో ముగించుచున్నాము.

౧౯౧౯-౨౦ సంవత్సరమున ముద్రితములగు నూతనాంధ్ర గ్రంథములు

1. పద్యకావ్యములు—

అనంతగిరి విలాసము:— గ్రంథకర్త కే. ఓబరాజకవిగారు, తరిమెళ, అనంతపురముజిల్లా. వెల 0-12-0.

అన్నపూర్ణాపరిణయము:— శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులుగారు ప్రణేతలు. రాజమండ్రి.

అభినవ సుమతిశతకము :— గ్రంథకర్త హెచ్. మహబూబుమియ్యాసుగారు. ప్రొద్దుటూరు. వెల 0-4-0.

ఆంధ్రకవిప్రశంస:— గ్రంథకర్త. నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారు. మచిలీపట్టణము. వెల 0-4-0.

ఈశ్వరస్తవము:— గ్రంథకర్త చింతలపల్లి నరసింహశాస్త్రిగారు. బళ్లారి. వెల 0-1-0.

ఒంగోలు మహామారి:— గ్రంథకర్త. పిశుపాటి చిదంబరశాస్త్రిగారు. కరవది, గుంటూరుజిల్లా. వెల 0-0-6.

కృతకసూత్రము:— గ్రంథకర్త. వేలూరి శివరామశాస్త్రిగారు, శతావధాని. చిరివాడ, కృష్ణాజిల్లా. వెల 0-12-0.

కుశలవ రామాయణము:— గ్రంథకర్త జి. అక్షయలింగంగారు. కాకినాడ.

చిత్రకేతు చరిత్రము:— గ్రంథకర్త. చింతపల్లి నరసింహశాస్త్రిగారు బళ్లారి. వెల 0-12-0.

చింతామణీ విలాసము:— గ్రంథకర్త. ములకపల్లి పెదకేశవగిరిరావుగారు, కూరుపూరు, గోదావరిజిల్లా. వెల 1-0-0.

జనకస్మృతి:— గ్రంథకర్త. కే. రాఘవయ్యగారు. పెంటపాడు, కృష్ణాజిల్లా.

జాతీయకీర్తనలు:— గ్రంథకర్త. అయ్యంకి వెంకటరమణయ్యగారు. బెజవాడ.

జారవిచారము:— గ్రంథకర్త. కే. మృత్యుంజయవర్మగారు. కాకినాడ. వెల 0-0-6.

తిమ్మనాయనిచరిత్ర :— గ్రంథకర్త. ఆర్. దానంరాజు. వెల 1-0-0.

దశరత్నములు:— ప్రకాశకులు. ఏ. సత్యనారాయణమూర్తిగారు. విశాఖపట్టణము. వెల 0-1-0.

దశావతారములు:— ప్రకాశకులు. ఏ. సత్యనారాయణమూర్తిగారు. విశాఖపట్టణము వెల 0-1-0.

దాంపత్యధర్మబోధిని:— గ్రంథకర్త. మం. భుజంగరావుగారు ఏలూరు.

దీనకల్పద్రుమము:— గ్రంథకర్తలు. ప్రకాశకులు. దోమా వెంకటస్వామిగుప్తగారు, రామభజనసమాజ సభ్యులు. వెల 0-1-6.

ధర్మోపదేశము:— ప్రకాశకులు. పి. వి. నరసింహారావుగారు రాజమండ్రి.

నాపిత మదభంగము:— గ్రంథకర్త. ఏ. సూర్యనారాయణగారు. కాకినాడ. వెల 0-0-6.

నీతిమాలిక:— గ్రంథకర్త. ముడుంబి వెంకటరమణాచార్యులుగారు. ప్రకాశకులు. మై. హనుమంతరావుగారు. మద్రాసు.

నీతిపద్యరత్నావళి:— ఇది ఆంధ్రమునందలి భారత భాగవతములనుండి కూర్చిన పద్యరత్నములు గలది. ప్రకాశకులు. వి. తిరునారాయణమూర్తిగారు. బ్రాహ్మణకోడూరు, గుంటూరుజిల్లా.

పండుగకట్నము:— గ్రంథకర్త. భో. నారాయణమూర్తిగారు.

పూలమాల:— గ్రంథకర్త. ప్రకాశకులు. పి. వెంకటరావుగారు. పార్వతీపురము. వెల 0-2-0.

ప్రబంధకుసుమావళి:— ప్రకాశకులు. సి. వేంకటనరసింహారావుగారు. రాజమండ్రి. వెల 1-0-0.

ప్రభురత్నము:— ప్రకాశకులు కే. వెంకటసుబ్బారెడ్డిగారు. ప్రొద్దుటూరు.

భారతమాతృవిలాపము:— గ్రంథకర్త. జే. సీతారామస్వామిగారు. పిఠాపురము. వెల 0-2-0.

మల్లిక:— వరశుల్కములను నిరసించు గ్రంథము. గ్రంథకర్త. మోచెర్ల హనుమంతరావుగారు. కాకినాడ. వెల 0-2-0.

మహాలక్ష్మీపరిణయము:— గ్రంథకర్త. పి. వెంకటరమణయ్యగారు. ప్రకాశకులు. ఏ. సుందరరామయ్యగారు. కొమరిపాలెము గోదావరిజిల్లా.

మిత్రద్రోహము:— గ్రంథకర్త. బి. వేంకట్రావుగారు.

మీనాక్షీస్మృతి :— గ్రంథకర్త. వి. శ్రీరంగనాయకులు పంతులుగారు. గొడుగుపేట, బందరు.

ముక్తాలత:— గ్రంథకర్త. శతావధాని. వేలూరి శివరామశాస్త్రిగారు. చిరివాడ, కృష్ణాజిల్లా.

రాజశేఖరశతకము:— గ్రంథకర్త. టి. ఏకామ్రరావుగారు, సత్తెనపల్లి, గుంటూరుజిల్లా. వెల 0-3-0.

రుక్మిణీకళ్యాణము:— గ్రంథకర్త. ద్వి. నారాయణశాస్త్రిగారు. వెల 0-3-0.

వినాయక పంచరత్నములు:— గ్రంథకర్త. రామపిళ్లె బైరాగిగారు. బెజవాడ.

విదురుడు:— గ్రంథకర్త. సి. నరసింగరావుగారు. బళ్లారి. వెల 0-2-0.

వీరేశలింగపంక్తి:— గ్రంథకర్త కాళ్లకూరి నారాయణరావుగారు. వెల 0-1-0.

శ్రీసాధుని లేఖలు:— గ్రంథకర్త. అధికారుల సూర్యనారాయణరావుగారు. పార్వతీపురము. వెల 0-2-0.

శ్రీహరిశతకము:— గ్రంథకర్త. కే. మృత్యుంజయవర్మగారు. కాకినాడ. 0-1-6.

సరోజిని, లేక కన్నీరుకథ:— గ్రంథకర్త. ఏ. వెంకటేశ్వర్లు గారు. నూతనభక్తి గ్రంథము. పార్వతీపురము. వెల 2-0-0.

సర్వేశ్వరశతకము:—యథా వాక్కుల అన్నమయ్యగారు. (పూర్వకవి) ప్రకాశకులు ఆంధ్రసాహిత్య పరిషదధిపతులు, మద రాసు, 0-8-0.

సీమంతినీ కల్యాణము:—గ్రంథకర్త పెనుమళ్ల సోమమంత్రి (పూర్వకవి) ప్రకాశకులు చెలికాని లచ్చారావుగారు, చిత్రాడ గోదావరి జిల్లా 0-14-0.

సీతా చరిత్రము:—ప్రకా. ఎస్. యస్. రాజు మద్రాసు.

సుందరరామచరితము:—గ్రంథకర్త పి. వి. వెంకటరమణయ్య గారు, పార్వతీపురము. వెల రూ 0-2-0.

సుకవిసూక్తి సుధాసారము:—ప్రకాశకులు తిక్కన పబ్లి షింగ్ కంపెనీవారు, నెల్లూరు 0-8-0.

సునీతిముక్తావళి:—గ్రంథకర్త వి. సుబ్రహ్మణ్యము గారు పార్వతీపురము 0-3-0.

సోప్రాబు:—గ్రంథకర్త మోచర్ల హనుమంతరావు గారు, కాకినాడ, 0-8-0.

చౌడేశ్వరశతకము: గ్రంథకర్త కే. అచ్చయ్యగారు వేటపా లెము 0-4-0.

విజయనందన విలాసము: గ్రంథకర్త మంగళగిరి ఆనందకవి గారు ప్రకాశకులు సి. లచ్చారావుగారు చిత్రాడ 0-12-0.

పుణ్యపురుషస్తుతి: గ్రంథకర్త ఎమ్. బుచ్చిరామకవి.

దీనావనశతకము: గ్రంథకర్త పి॥ బుచ్చిరాజుగారు కాకినాడ గ్రంథమునందు కరుణరసము చిప్పిలునట్టి పద్యములు పెక్కులుగలవు. వెల 0-2-6.

ప్రణయవిజయము: తిరుమలసెట్టి జగన్నాథకవిగారు వెంకట గిరి 0-12-0.

భువనమోహినీవిలాసము: గ్రంథకర్త ఆర్. కృష్ణమూర్తికవి గారు విజయనగరము 0-6-0.

చంద్రగిరిపాలశతకము: గ్రంథకర్త బి. కృష్ణశాస్త్రిగారు, ప్రకాశకులు జి॥ లక్ష్మీనారాయణగారు జొన్నవాడ.

కృష్ణశతకము: ప్రకాశకులు కే. లక్ష్మణమొదలిగారు మద్రాసు 0-1-0.

హితబోధిని: కే॥ నమశ్శివరావుగారు విశాఖపట్టణము.

భారతి: గ్రంథకర్త దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు నెల్లూరు 0-10-0.

నలచరిత్ర: (ద్విపద) గ్రంథకర్త చక్రపురి రాఘవాచార్యులు గారు, ప్రకాశకులు బి. యతిరాజులునాయుడుగారు 0-2-0.

గోపాలనక్షత్రమాల: గ్రంథకర్త కే. శ్రీరాములుగారు ఈ మని, గుంటూరుజిల్లా.

గోవిందకృష్ణ యాచేంద్రవిజయము: గ్రంథకర్త రత్నాకరము సుబ్బరాజకవిగారు, ప్రకాశకులు సి. సుందరరామశాస్త్రులు మద్రాసు.

వాల్మీకిచరిత్రము: చెలికాని లచ్చారావుగారు చిత్రాడ, గోదా వరిజిల్లా 0-12-0.

సకలజనమనోభిరంజనము: గ్రంథకర్త ఎస్. వీరరాజకవిగారు ప్రకాశకులు కే. కృష్ణకుమార్ కాకినాడ 0-12-0.

2. గద్యగ్రంథములు—

ఉత్తరరామాయణసారము:—గ్రంథకర్త డి. సీతారామయ్య గారు. ప్రకాశకులు రామా కంపెనీవారు. ఏలూరు 0-8-0.

కంసనాశనము:—గ్రంథకర్త కే. వెంకటరమణయ్యగారు నెల్లూరు. 0-10-0.

కవిత్వతత్త్వము:—గ్రంథకర్త కే. కోదండరామయ్య గారు. బెజవాడ. ఆంధ్రమున కవిత్వము శైలి మున్నగు విషయములపై విమర్శనము లిందు గలవు 0-8-0.

కుమారోపదేశము:—అనువాదకులు. సి. వెంకటనరసింహా రావుగారు రాజమండ్రి. 0-12-0.

పద్మవ్యూహము:—గ్రంథకర్త డి. యస్. రామారావుగారు రాజమండ్రి.

పరశురామచరిత్రము:—ప్రకాశకులు రామా కంపెనీవారు. ఏలూరు. 0-10-0.

పరీక్షిజ్జననము:—గ్రంథకర్త. కే. వెంకటరావుగారు ప్రకా శకులు సి. అమ్మయ్యగారు, నెల్లూరు. 0-8-0.

ప్రచ్ఛన్నపాండవము:—గ్రంథకర్త. చిలకమర్తి లక్ష్మీనృ సింహముగారు, రాజమండ్రి, 1-0-0.

బాలగుణితము:—ఎన్. చలపతిరావుగారు ఏలూరు. 0-3-0.

బాలరామాయణము:—ఏ. మాధవయ్యగారు. ప్రకాశకులు మాక్మిలన్ కంపెనీవారు. మద్రాసు.

భాసనాటక కథాసారము:—గ్రంథకర్త కపిస్థలము కృష్ణ మాచార్యులుగారు. ప్రకాశకులు మాక్మిలన్ కంపెనీవారు, మద్రాసు రు. 0-6-0.

భాగవత కథాసారము. ప్రకాశకులు రామా కంపెనీవారు. ఏలూరు. రు 0-10-0.

భీష్మచరిత్ర:—గ్రంథకర్త బుక్కపట్టణము-రామానుజయ్య, 58 పేరంబాలుసెట్టివీథి, చాకలపేట. వెల రు. 0-14-0.

మధురలాలస:—గ్రంథకర్త. ఎస్. వి. రంగాచార్యులుగారు. మాంబళము, 0-12-0.

మహాభారతము:—(సభాపర్వము) గ్రంథకర్త, కలిదె వీర రాజుగారు (పూర్వకవి) ప్రకాశకులు స్టూడెంట్సు క్లబ్బువారు. అనంతపురము.

మీరాబాయి:—గ్రంథకర్త. ఎన్. చలపతిరావు గారు, ఏలూరు. 0-2-0

మహాభారత కథలు:—గ్రంథకర్త డి. సీతారామయ్య అ. 12.

విక్రమార్కుని కథలు:—గ్రంథకర్త. మహోపాధ్యాయ వేదము వేంకట్రాయశాస్త్రిగారు మద్రాసు. 0-14-0.

శబ్దోచ్చారణరత్నమాల:—పి. ఎస్. రామశర్మగారు 0-2-0

సిరియాళ చరిత్రము:—గ్రంథకర్త. కొత్తపల్లి సూర్యరావు గారు. ప్రకాశకులు వన్నియభట్టారక విలాసమువారు. చింతాద్రిపేట, మద్రాసు.

సీతాదేవి:—గ్రంథకర్త. ఎస్. చలపతిరావుగారు. 0-2-0.

సీతాదేవి:—గ్రంథకర్త ఎమ్. హనుమంతరావుగారు 0-1-0.

సీతారామము:—గ్రంథకర్త్రి. కలగర అన్నపూర్ణమ్మగారు. వెల 1-0-0.

సోముడు:—గ్రంథకర్త. శతావధాని వేలూరు శివరామశాస్త్రిగారు. చిరివాడ కృష్ణాజిల్లా వెల 1-4-0.

హరిశ్చంద్రచరిత్రము:—గ్రంథకర్త. ఎస్. జలదుర్గాప్రసాదరావు గారు. రాజమండ్రి, 0-12-0.

ఆంధ్రవచనభారతము: గ్రంథకర్త పూర్వకవి యగు కలిదె వీరరాజు 0-8-0.

సావిత్రి: ఎస్. చలపతిరావుగారు ఏలూరు 0-2-0.

మొదటి హిందీవాచకమునకు తెలుగు అనువాదము: ప్రకాశకులు హిందీసాహిత్య సమ్మేళనమువారు, మద్రాసు.

జ్ఞానార్థసంగ్రహము: వెల 0-1-6.

భీష్మచరిత్ర: గ్రంథకర్త బి. రామానుజయ్యగారు 58, పేరంబాలుసెట్టివీధి, రాయపురం పోస్టు, మదరాసు 0-14-0.

ప్రహ్లాదచరిత్రము: గ్రంథకర్త జే. సీతారామస్వామిగారు పీఠాపురము 0-6-0.

3. చరిత్రగ్రంథములు—

సోలచరిత్రము:—గిడుగు వేంకటసీతాపతి గారు గ్రంథకర్త. ప్రకాశకులు వెంకటేశ్వర కంపెనీవారు మద్రాసు 0-8-0.

నానారాజన్య చరిత్రము:—గ్రంథకర్త శ్రీరామ్ వీరబ్రహ్మము గారు. మచిలీపట్నము రు. 8-0-0.

మచిలీపట్టణము: గ్రంథకర్త ఎమ్. అప్పారావుగారు మచిలీపట్టణము.

4. వైద్యగ్రంథములు—

ఆరోగ్యవిషయములు:—గ్రంథకర్త. వై. యస్. హనుమంతరావు గారు ప్రకాశకులు ఏలూరు రామా అండు కంపెనీవారు. 0-2-0.

ఇన్ఫ్లుయెంజా:—గ్రంథకర్త. బి. శ్యామసుందరరావుగారు బరంపురము, 0-8-0.

కొన్ని ప్రశస్తయోగములు: గ్రంథకర్త ఆచంట లక్ష్మీపతి గారు మద్రాసు 0-4-0.

ఆరోగ్యసర్వస్వము: గ్రంథకర్త వి. వాసుదేవశాస్త్రిగారు కాకినాడ 0-6-0.

శ్రీబాలవైద్యసుధాబ్ధి: గ్రంథకర్త జి. వెంకటసుబ్బయ్య రాయగుప్తగారు గుంటూరు 2-8-0.

ధన్వంతరి:—మల్లంపల్లి భైరవమూర్తిగారు, బందరు 4-8-0.

5. రాజకీయములు—

ఇండియా ప్రభుత్వపుబిల్లు:—ప్రకాశకులు పి. ఆర్. పార్థసారథి అయ్యంగారు చిత్తూరు.

హైందవ స్వరాజ్యము:—జి. హరిసర్వోత్తమరావు గారు. అనువాదకులు 1-0-0.

6. కళాగ్రంథములు—

మనశ్శక్తి:—గ్రంథకర్త ఎమ్. వి. మూర్తిరాజు గారు. మోదుకూరు తెనాలి తా॥ 1-0-0.

సంగీతగానమనోహరి:— గ్రంథకర్త్రి. వీణ అమ్మణ్ణిగారు. ప్రకాశకులు ఎస్. ఆళవందారు నాయుడు, మద్రాసు.

7. వేదాంతగ్రంథములు.

ఆత్మానాత్మవివేకము:— గ్రంథకర్త కే. పట్టాభిరామశర్మ గారు, కోవూరు, నెల్లూరుజిల్లా వెల 0-2-0.

ఆంధ్ర వేదాంతాద్వైతసిద్ధాన్త చింతామణి:— గ్రంథకర్త వజ్ఝల నారాయణశాస్త్రి ప్రకాశకులు. ఏ. వి. జగ్గారావు గారు, విశాఖపట్టణము వెల 0-12-0.

తత్త్వానుసంధానము:— అనువాదకులు డి. ఆదినారాయణరెడ్డి మున్నగువారు, మరువాడ, నార్త్ఆర్కాడుజిల్లా వెల 4-0-0.

విశిష్టాద్వైత సంగ్రహము:—వావిలాల వేంకటశివావధానులు గారు, గ్రంథకర్త, బందరు వెల 0-6-0.

ఈశ్వరప్రమాణములు, బ్రాహ్మసిద్ధాంతములు: ప్రకాశకులు ఆంధ్రబ్రాహ్మమండలివారు కాకినాడ 0-3-0.

న్యాయదర్శనపరిచయము: ఆర్య. నారాయణమూర్తి గారు హిందూపూరు.

8. జీవితచరిత్రలు.

అడిదమునూరకవి:—గ్రంథకర్త అడిదము రామారావుగారు విజయనగరమునందలి ఆంధ్రపారిజాత గ్రంథమాలికలోని తొలికుసుమము వెల రు 1-4-0.

కబీరుదాసు చరిత్రము:— గ్రంథకర్త శిరిపి ఆంజనేయులు గారు వెల 0-8-0.

గంధిమహాత్ముడు:—గ్రంథకర్త పి. నరసింహముగారు విజయనగరము వెల 0-1-0.

చన్నమ్మ జీవితచరిత్రము:—గ్రంథకర్త రెంటకొండు క్రొత్తు దొరగారు, మద్రాసు.

సిద్ధార్థచరిత్రము:—గ్రంథకర్త చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు, రాజమహేంద్రవరము వెల 0-12-0.

రాతు జగన్నాథరాయుని జీవితము: గ్రంథకర్త సూరిదాసకవి తిరుపతి, వెల లేదు.

9. కల్పనాగ్రంథములు.

అపూర్వప్రతిజ్ఞ:— కే. అర్. కృష్ణారావుగారు గ్రంథకర్తలు. ప్రకాశకులు సి. లచ్చారావుగారు, చిత్రాడ వెల 0-12-0.

ఆంధ్రరాజులకథలు:— గ్రంథకర్త టి. కేశవరావుగారు. ప్రకాశకులు ఆంధ్రవాణీ గ్రంథమాలా సంపాదకులు, ఇనగల్లు, గుంటూరుజిల్లా వెల 0-2-0.

ఇచ్ఛినీకుమారి:—గ్రంథకర్త కేతవరపు వేంకటశాస్త్రిగారు, వెల 1-8-0.

కథాగీతములు:—చెల్ల పాపయ్యగారు వెల 0-4-0.

కరిక్రృష్ణస్తోత్రము:—పి. యతిరాజముగారు, మద్రాసు.

క్రీస్తమనుపూలదండ:— కే. రాజరత్నముగారు వరహాపురము వెల 0-2-0.

గోదావరి:— గ్రంథకర్త యాతగిరి లక్ష్మీకాంతరావుగారు, ప్రకాశకులు వి. ఆర్. జగపతివర్మగారు, పెద్దాపురము.

జయచంద్ర విజయము:— గ్రంథకర్త ఎన్. వెంకటనరసింహారావుగారు, భీమవరము. 1-8-0

త్రిలింగ చిన్నకథలు:—గ్రంథకర్త అక్కిరాజు ఉమాకాంతముగారు, ప్రకాశకులు ఆంధ్రవాఙ్మయసమితివారు గుత్తికొండ, పిడుగురాళ్ల పోస్టు.

దుర్బుద్ధి:—గ్రంథకర్త ఎమ్. రాఘవాచార్యులుగారు, ప్రకాశకులు రామాకంపెనీవారు ఏలూరు.

ధీరవల్లి:—గ్రంథకర్త కే. వెంకట్రావుగారు కాకినాడ 0-1-0.

పల్నాటివీరుల కథలు:—గ్రంథకర్త అక్కిరాజు ఉమాకాంతముగారు 0-8-0.

పిచ్చివానికథ:— ఎమ్. హనుమంతరావుగారు గ్రంథకర్త కాకినాడ 0-0-6.

మదనకామరాజు చరిత్రము:— ప్రకాశకులు, ఎ. బాలకృష్ణనాయకరు, మద్రాసు.

మనోహర విజయము:—ఎస్. వాసుదేవరావుగారు 0-12-0.

మయసభ: —గ్రంథకర్త పిల్లలమఱ్ఱి గోపాలకృష్ణయ్యగారు ప్రకాశకులు చెలికాని లచ్చారావుగారు, చిత్రాడ 0-10-0.

ముక్తాంబ:—పిల్లలమఱ్ఱి గోపాలకృష్ణయ్యగారు, ప్రకాశకులు వి. రామకోటీశ్వరరావుగారు కూచిపూడి, గుంటూరుజిల్లా.

యుగంధరవిజయము: — గ్రంథకర్త దొడ్ల వెంకటరామరెడ్డిగారు. ప్రకాశకులు ఎమ్. ఆర్. కృష్ణాకంపెనీవారు నెల్లూరు 2-4-0.

రాజరత్నము:—గ్రంథకర్త చిలకమర్తి లక్ష్మీనరసింహముపంతులుగారు, రాజమండ్రి 0-12-0.

రుద్రమదేవి:— గ్రంథకర్త సీతారామచంద్రరాయశాస్త్రిగారు (ఒద్దిరాజు)

రేచుక్క- పగటిచుక్క-కథలు:— ప్రకాశకులు కుప్పుసామి మొదలి మద్రాసు 0-1-0.

లోకతంత్రము:—ఎస్. చలపతిరావుగారు ఏలూరు 0-12-0.

వచనకళాపూర్ణోదయము:— ప్రకాశకులు సి. వెంకటనరసింహారావుగారు రాజమండ్రి, వెల. రు 1-8 0

శశికళ:—గ్రంథకర్త కే. రంగయ్యగారు, నరసాపూరు 0-4-0.

శుకసప్తతికథలు:—ప్రకాశకులు టి. బాలకృష్ణనాయకరు, మద్రాసు 0-4-0.

విధిలేని దత్తత: గ్రంథకర్త డి. అప్పయ్యశాస్త్రిగారు గుంటూరు 0-1-0.

విద్యుత్ప్రభ: గ్రంథకర్త భాగవతుల చెన్నకృష్ణమ్మగారు గుంటూరు 1-0-0.

బాలవినోదకథలు: గ్రంథకర్త ఎస్. చలపతిరావుగారు ఏలూరు.

గిరిబాల: గ్రంథకర్త రాళ్లపల్లి గోపాలకృష్ణశర్మగారు, ప్రకాశకులు సి. శ్రీనివాసరావుగారు అనంతపూరు 0-8-0.

అశోకుడు: గ్రంథకర్త కే. యల్. యన్. సోమయాజులు రాజమండ్రి 0-12-0.

ఎడమకాలితన్ను కుడిచెంపముద్దు, ఇతడునామగడు, అతడు నాకూతురిమగడు: గ్రంథకర్త ఏ. సుందరరామయ్య కొమరిపాలెము 0-4-6

10 నాటకములు.

ఆంధ్రమాళవికాగ్నిమిత్రము:— గ్రంథకర్తలు మహోపాధ్యాయ వేదము వేంకటరాయశాస్త్రిగారు మద్రాసు 0-12-0.

ఆంధ్రీకృతాభిజ్ఞానశాకుంతలము:— గ్రంథకర్త మంత్రిప్రెగడ భుజంగరావుగారు, ఏలూరు 0-12-0.

చారిత్రనాటకపంచకము:—గ్రంథకర్త వి. వేంకటలక్ష్మీనరసింహముగారు, కాకినాడ 0-10-0.

చింతామణిమాలామహానాటకము:—గ్రంథకర్త కజ్జుల నారాయణశాస్త్రిగారు, ప్రకాశకులు వి. వి. సత్యేశశర్మగారు శ్రీకాకుళము 0-12-0.

చిరకారినాటకము:—ప్రకాశకులు వి. కృష్ణమాచార్యులు కంపెనీవారు, బళ్లారి. 1-0-0.

తపతీసంవరణము;— అనువాదకులు శాకర్ల కొండలరాయుడుగారు, కొవ్వూరు, కృష్ణాజిల్లా 0-12-0.

నందిపాటిమిత్రవిందాపరిణయము:— గ్రంథకర్త్రి యన్. శేషాంబగారు, ప్రకాశకులు ఏ. పి. కవి. అనంతపూరు 0-8-0.

పద్మవ్యూహము:— గ్రంథకర్త రాళ్లబూరి నారాయణరావుగారు 1-0-0.

పాదుకాపట్టాభిషేకము:-- టి. యస్. రామస్వామి అయ్యంగారు తిప్పము, నార్త్ ఆర్కాడుజిల్లా.

పౌరాణికకథానాటకములు:-- ఏ. వి. నరసింహముపంతులుగారు, ప్రకాశకులు ఆర్. వెంకటాచలము కంపెనీ ట్రిప్లికేన్, మద్రాసు 0-4-0.

ప్రతిజ్ఞావిజయరామరాజీయము:--గ్రంథకర్త భాగవతుల నరసింహశర్మగారు బరంపురము.

ప్రచ్ఛన్నపాండవము:--గ్రంథకర్త గాడిచెర్ల హరిసర్వోత్తమ రావుగారు మద్రాసు 0-12-0.

భర్తృహరిప్రబోధము: - అనువాదకులు దాశరి లక్ష్మణ స్వామిగారు పిఠాపురము 0-12-0.

మదనసాయకము:-- గ్రంథకర్త ఎల్లాప్రగడ జగన్నాథము పంతులుగారు బరంపురము.

మనోహరము:--గ్రంథకర్త తల్లాప్రగడ వెంకటసుబ్బారావుగారు శనివారపుపేట, ఉచితము.

రఘుకౌత్సీయము:--గ్రంథకర్త టి. యస్. రామస్వామి అయ్యంగారు తిప్పము, నార్త్ ఆర్కాడుజిల్లా. 0-2-0.

వసంతకోకిల:--గ్రంథకర్త ఏ. అంజనేయశాస్త్రిగారు. ప్రకాశకులు టి. నరసింగరావుగారు బందరు 1-0-0.

వీరసంయుక్త:-- గ్రంథకర్త మోచెర్ల హనుమంతరావుగారు, కాకినాడ 1-0-0.

శ్రీకృష్ణతులాభారము:--గ్రంథకర్త బి. సీతారామరావుగారు బందరు 0-12-0.

సత్యవతీవిలాసము:--గ్రంథకర్త ఎల్. వెంకటరమణకవిగారు ప్రకాశకులు బి. త్యాగరాయశాస్త్రిగారు మద్రాసు. 0-4-0.

సావిత్రీనాటకము:--గ్రంథకర్త పి. గోపాలకృష్ణయ్యగారు రాజమండ్రి.

సావిత్రినాటకము:-- గ్రంథకర్త డి. సీతారామరావుగారు బందరు 0-12-0.

సుగ్రీవపట్టాభిషేకము:-- గ్రంథకర్త కస్తూరి సుబ్బారావుగారు అనంతపురము.

హరిశ్చంద్రనాటకము:-- రావుబహద్దరు ధర్మవరం కృష్ణమాచార్యులు భవానందంపిళ్లెగారు మద్రాసు. 0-8-0.

హిందూకథానాటకము: గ్రంథకర్త ఏ.వి. నరసింహము పంతులుగారు ప్రకాశకులు ఆర్. వెంకటాచలము కంపెనీవారు0-4-0.

బ్రాహ్మణపల్లె చంద్రహాసనాటకము: గ్రంథకర్త కే. సింగయ్యగారు, ప్రకాశకులు ఏ. పి. కవి అనంతపురము వెల 0-8-0.

లంకాదహనము: గ్రంథకర్త డి. సీతారామరావుగారు, ప్రకాశకులు కే. సుబ్బారావుగారు భీమడోలు వెల 0-8-0.

ప్రతిజ్ఞాపాండవము: గ్రంథకర్త ఏ. సుందరరామయ్యగారు, ప్రకాశకులు యస్. వి బి. నారాయణరావుగారు కొమరిపాలెము 0-10-0.

సత్యభామామనోల్లాస నాటకము: గ్రంథకర్త ఎల్. తాతాచార్యులుగారు నరసారావుపేట.

వీరసేనవిజయము: గ్రంథకర్త ఏ. వెంకటహనుమంతరావుగారు పడమర గోదావరిజిల్లా 0-10-0.

అకటవికటనాటకము: గ్రంథకర్త ఎస్. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు గుంటూరు 0-4-0

11. ఇతర గ్రంథములు

అనార్యమతఖండనము:---గ్రంథకర్త మద్భాక సీతారామశాస్త్రులుగారు బుక్కపట్నము.

అనుభవశతకము:-- నల్లా దినకోటయ్యగారు. పాలకొల్లు. కృష్ణాజిల్లా 0-1-0,

ఆంజనేయదండకము:--ప్రకాశకులు వావిళ్లవారు మద్రాసు. వెల 0-2-0.

అంతరంగిక జీవితము:--ఇది ఇమిటేషను ఆఫ్ క్రీస్తు అనుదాని కనువాదము. అనువాదకులు నిడమర్తి వెంకటనరసింహారావు భీమవరము 0-12-0.

ఆత్మానంద బోధానందశతకము:--గ్రంథకర్త బి. వెంకటాచలశర్మగారు. కోనరారిపల్లె, చిత్తూరుజిల్లా.

ఆదిత్యహృదయము:-- ప్రకాశకులు. సి. సూర్యనారాయణగారు, ఏలూరు 0-1-0.

ఆరాధనక్రమము:--గ్రంథకర్త. రెవరెండు పి. బి. ఎమ్మెటుగారు. కర్నూలు

ఆర్యానంద సంకీర్తనలు:--ప్రకాశకులు. సి. సుబ్బయ్యగారు. ఏలూరు 0-4-0.

ఆలూరు రంగనాయక మాహాత్మ్యము:--గ్రంథకర్త. బి. వెంకటాచార్యులుగారు 0-8-0.

ఈశ్వరతారావళి:-- గ్రంథకర్త, జే. సీతారామస్వామిగారు. పిఠాపురము.

ఈశ్వరీశతకము:--సినగల హనుమయ్యగారు పొలపర్తి. గుంటూరుజిల్లా 0-2-0.

కపోతేశ్వరశతకము:-- గ్రంథకర్త, ఏ. సీతారామస్వామిగారు, పిఠాపురము

కీర్తనలు:--అద్దంకి దావీదుగారు, గ్రంథకర్త సికింద్రాబాదు (దక్కను) 0-1-6.

కృష్ణదండకము:--కే. యస్. రాఘవాచార్యులు కడప.

కృష్ణస్తోత్రము:--వెంకటాచార్యులుగారు ఏలూరు.

కోటీశ్వరస్వామిదండకము:--గ్రంథకర్త, పాపరాజు వెంకటకృష్ణయ్యశర్మగారు. నరసారావుపేట 0-1-0.

క్రీస్తుమతసుశీలదండ:--గ్రంథకర్త. కే. రాజరత్నముగారు. శరభాపురము. గుంటూరుజిల్లా 0-2-0.

క్రైస్తవమతోపదేశము:--ప్రకాశకులు, క్రిశ్చియన్ లిటరరీ అసోసియేషనువారు మద్రాసు 0-1-0.

గణపతి:--సత్యసుబ్రహ్మణ్యకవులు 0-0-6.

జగన్నాయికాస్తవము:--గ్రంథకర్త. ఎస్. పేరరాజుగారు. చగలూరు. కర్నూలుజిల్లా 0-1-0.

జ్ఞానాంబాదండకము:--గ్రంథకర్త కే. సుదర్శనదాసు గారు వెల 0-0-6.

తిరుమంత్రార్థసారసంగ్రహము:--గ్రంథకర్త బి. రాఘవదాసుగారు వెల 0-1-0.

తెలుగు కీర్తనలు:-- గ్రంథకర్త శివరంగు భాను గారు మెదకు, నైజామురాష్ట్రం.

దీనసంరక్షణశతకము:-- గ్రంథకర్త మోచెర్ల హనుమంతరావుగారు కాకినాడ 0-4-0.

ధన్వంతరి దండకము:--గ్రంథకర్త చివుకుల సత్యనారాయణశాస్త్రి వెల 0-1-0.

నాగబ్రహ్మశతకము:--శంకరరెడ్డిగారు 0-4-0.

నారసింహ నక్షత్రమాల:--గ్రంథకర్త బి. సత్యనారాయణమూర్తి గారు బెజవాడ 0-0-6.

నిజలింగచిక్కయ్య చరిత్రము:--గ్రంథకర్త ఎస్. పెద్దరంగయ్యగారు కర్నూలు.

పంచముఖలింగశతకము:-- గ్రంథకర్త ఏ. పాపారావుగారు పినతాడివాడ, విశాఖపట్నంజిల్లా 0-1-0.

పరమపదవిలాసము:-- గ్రంథకర్త ఎమ్. వెంగళ్రాయప్ప బసవింగుపేట 1-0-0.

ప్రత్యక్షీకరణము:--ద్వితీయకాండము.

పానకాల నృసింహస్మరణము:-- ఎమ్. ముత్యముగారు మంగళగిరి 0-1-0.

పానకాలస్వామిస్తోత్రము:--పి. సుబ్బరావు తెనాలి 0-1-0.

పార్థసారథిశతకము:-- ఎస్. రామస్వామికవిగారు విజయనగరము 0-2-0.

పెరుంబూదూరు మాహాత్మ్యము:- 0-2-0.

భక్తకల్పద్రుమశతకము:--బి. అమరయ్యశాస్త్రిగారు బయ్యవరము, గుంటూరుజిల్లా 0-2-0.

భక్తజనమనోరంజనము:--గ్రంథకర్త నాసరి లక్ష్మణస్వామి గారు, పిఠాపురము 0-4-0.

భక్తిశతకము:-- సి. వెంకటనరసయ్యగారు, విశాఖపట్టణము వెల 0-4-0.

భక్తిజ్ఞానకీర్తనలు:-- గ్రంథకర్త సి. నాగలింగాచారి గారు, ప్రకాశకులు ఒంటెద్దు నాగయ్యకంపెనీవారు రాజమండ్రి 0-2-0.

భగవద్గీతార్థమంజరి: - గ్రంథకర్త వోలేటి పట్టాభిరామయ్య గారు 0-2-0.

భగవదనుమతము:--డి. సూరయ్య, చల్లపల్లి.

భజనకీర్తనలు:--గ్రంథకర్త బి. నరసింహదాసుగారు, ప్రకాశకులు పి. రంగనాయకులుగారు తిరుపతి 0-1-6.

భద్రకాళీశతకము:- గ్రంథకర్త జి. రామభద్రరాజుగారు, ప్రకాశకులు జి. సూరపరాజుగారు బరగపూడి, గోదావరిజిల్లా 0-2-0.

భద్రాచలాధీశ్వరశతకము:--గ్రంథకర్త్రి మోదుకూరు లక్ష్మీనరసమాంబగారు 0-2-0.

మతశిఖ:-- ప్రభాకర ఉమామహేశ్వరశాస్త్రిగారు గ్రంథకర్త, నరసారావుపేట 0-4-0.

మల్లేశ్వరకీర్తనలు:--గ్రంథకర్త జి. వెంకటసుబ్బరాయగుప్త గారు.

మహాశక్తిస్తోత్రము:-- ఐ. నరసింహస్వామిగారు తోట్లవల్లూరు, కృష్ణాజిల్లా 0-1 0.

మహోన్నతసేవ:--ప్రకాశకులు క్రిశ్చియను లిటరరీ అసోసియేషన్‌వారు మద్రాసు వెల 0-1-0.

మానసశతకము:--బి. సీతారామరాజకవిగారు వులపల్లి, గోదావరిజిల్లా 0-1-0.

మీరాబాయిచరిత్రము:--కే. సంజీవమూర్తిరావుగారు బళ్లారి వెల 0-1-0.

ముకుందశతకము:-- గ్రంథకర్త పి. శ్రీనివాసరావుగారు ఏలూరు 0-2-0.

ముక్తికాంత ఎటుక:-- ప్రకాశకులు రామయ్య అండు కన్ను కాకినాడ.

మోక్షకాంతచిద్విలాసము:-- గ్రంథకర్త కే. కాశయ్యదాసు గారు 0-4-0.

మోక్షమార్గప్రదీపిక:--పి. త్యాగరాయశెట్టిగారు మద్రాసు.

మోక్షమార్గ నిజస్వరూపమబోధ.--గ్రంథకర్త. కే. బంగారయ్యగారు 0-4-0

రంగనాథ సంకీర్తనలు. ఐ. సుబ్బారెడ్డిగారు మోపిదేవి కృష్ణాజిల్లా

రాజయోగసారము... ప్ర. కా. పి. త్యాగరాయ శెట్టి గారు మద్రాసు.

రామచంద్రశతకము:... నారాయణ పిళ్లె గారు, చిత్తూరు.

రామశతకము:... గ్రంథకర్త. టి. సీతారామచౌదరి గారు కాపూరు, గుంటూరు జిల్లా.

రామేశ్వరమంజరీలు:... గ్రంథకర్త్రి. కే. వెంకటరంగనాయకమ్మ గారు బెజవాడ. వెల 0-6-0.

విద్యాస్మాలు:... గ్రంథకర్త, హైదరాబాదు మహమ్మదుఖాన్. ప్రకాశక. వి. రామదాసు పంతులుగారు. విశాఖపట్టణము వెల 0-4-0.

విష్ణుపురాణకథాసారము...ప్రకాశకులు. జి. లక్ష్మణశాస్త్రి గారు బెజవాడ.

వీరాంజనేయతారావళి...ప్ర. కా. పి. శేషయ్యగారు నరసారావుపేట.

వెంకటకృష్ణభారతము:—(హరికథ) గ్రంథకర్త. పాపరాజు వెంకటకృష్ణయ్యగారు నరసారావుపేట. వెల 0-1-0.

వెంకటాచలరమణశతకము:— గ్రంథకర్త. పి. శ్రీరాములు నాయుడుగారు బందరు.

వెంకటేశ్వరమేలుకొలుపులు:— గ్రంథకర్త. కే. చెంగయ్య దాసుగారు. 0-1-6.

వేదవాక్యపాఠములు:— గ్రంథకర్త. గ్లెటనుగారు. 0-10-0.

వేదాంతరత్నాకరము.— గ్రంథకర్త కే. వీరభద్రయ్యగారు గుంటూరు. వెల 0-2-0.

శివశతకము:... వి. వెంకటకవిగారు కాకినాడ.

శివతారహారావళి:— గ్రంథకర్త. బంకపల్లి వెంకటనృసింహ సిద్ధాంతి శ్రీకాకులము.

శ్రీరామశతకము:— గ్రంథకర్త. రాధామాధవరావు గారు కాకినాడ. వెల 0-2-0.

శ్రీహరిశతకము:—సి. వెంకట్రామాచార్యులు గారు ఏలూరు, వెల 0-4-0.

శుద్ధనిర్గుణతత్త్వములు:— గ్రంథకర్త్రి. నేలనూతుల వెంకట సుబ్బమ్మగారు. ప్రకాశకులు. రామా కంపెనీవారు ఏలూరు.

షట్స్థలగురుబోధసారము:—గ్రంథకర్త్రి చాగంటి వీరమాంబగారు రాజమంద్రి. 0-8-0.

సంగమేశ్వరశతకము:—గ్రంథకర్త. డి. భవానీసింగు గారు కంబంమెట్టు.

సిద్ధాసిద్ధాంతపద్ధతి:— ప్రకాశకులు కంచెర్ల సత్తిరాజుగారు కాకినాడ. వెల 0-1-6.

హనుమజ్జీవితము:— ఎస్. వెంకటసుబ్రమణ్యశాస్త్రి గారు గ్రంథకర్తలు. గుంటూరు. 0 12-0.

అధ్యాత్మరామాయణకీర్తనలు: ప్రకాశకులు కే. అప్పయ్య రాజమండ్రి.

మతపాఠములు: ప్రకాశకులు క్రిశ్చియను లిటరేచరుసొసైటీ వారు మద్రాసు.

సత్యరత్నము: గ్రంథకర్త కే. ధారిపాటిశర్మగారు కొట్నూరు, అనంతపురము.

ఉడిపిక్షేత్రమహిమ: గ్రంథకర్త పి. గుండురావు గారు ఉడిపి 0-8-0.

అద్వైత బ్రహ్మేశ్వరి తారావళి: టి. కోదండపాణిగారు ప్రకాశకులు జి. యస్. ఏ. నారాయణహరిరావుగారు చెరుకుపల్లి గుంటూరుజిల్లా 0-2-0.

రామతారావళి: ప్రకాశకులు బి. కోసిరెడ్డిగారు కంకల గుంట, నరసారావుపేట తాలూకా.

క్రైస్తవజీవ్యపునియమములు: జి. జి. లారీగారు బెంగుళూరు 0-0-6.

తత్త్వరహస్యములు: గ్రంథకర్త నాగభూషణముగారు ప్రకాశకులు పి. త్యాగరామశ్రేష్ఠిగారు మద్రాసు, 0-1-0.

భ్రామరి: గ్రంథకర్త ఎమ్. నాగవీరేశ్వరశాస్త్రిగారు సికందరాబాదు (దక్కను) 0-4-0.

ప్రాటెస్టెంటుమతఖండనము: గ్రంథకర్త పాస్కువాలీగారు ఏలూరు 0-9-9.

శ్రోతపరిమదృష్టాంతము: ప్రకాశకులు పి. బుచ్చిరామయ్య గారు బెజవాడ.

సింహగిరిశశతకము:— వరద గిరి నారాయణశర్మగారు.

తిరుపతి వెంకటేశ్వర కర్ణామృతము: గ్రంథకర్త యస్. సూరిదాసకవి తిరుపతి 0-4-0.

ఆర్తరక్షామణి: గన్నవరపు సూర్యనారాయణమూర్తి గారు బరంపురము 0-4-0.

వెంకటేశ్వర కీర్తనలు: జి. తిమ్మాదాసు గారు, ప్రకాశకులు పి. త్యాగరాజుశెట్టిగారు మద్రాసు.

లక్ష్మీ చెన్నకేశవశతకము: పోకా వెంకటకృష్ణదాసుగారు, ప్రకాశకులు బి. వెంకటప్పయ్య బెజవాడ 0-4-0.

త్రిపురసుందరీశతకము: గ్రంథకర్త సి. వెంకట్రామయ్యగారు కాకినాడ 0-4-0.

అమ్మవారిదండకము: ప్రకాశకులు ఏ. సన్యాసినాయుడు గారు బెజవాడ 0-1-0

ఎడ్లరామదాసుచరిత్ర: ప్రకాశకులు బి. యతిరాజులునాయుడుగారు మద్రాసు 0-4-0.

సూర్యనారాయణాష్టోత్తరశతము: వి. వెంకయ్యదాసుగారు రాజమంద్రి.

12. ఇతరగ్రంథములు.

అంటరానివాళ్లో!— ప్రకాశకులు శ్రీకృష్ణాశ్రమము వారు వెదపాలెము. వెల 0-2-0.

అబ్బీకోటు:— గ్రంథకర్త. యాతగిరి లక్ష్మీనరసింహరావు గారు ప్ర. కా. జగపతివర్మగారు పెద్దాపురము. వెల 0-4-0.

ఆంజనేయరగడలు:— ప్ర. కా. జి. పాపయ్య గారు ముత్యాలమ్మపేట.

ఉపన్యాసమాలిక:—గ్రంథకర్త. కే. చినరఘుపతిరావు, పిఠాపురము.

ఊర్మిళనిద్ర:— ప్రకాశకులు. ఏ. సూర్యనారాయణమూర్తి గారు విశాఖపట్టణము.

ఏకశిలానగరద్వయవివాదసంగ్రహము:—గ్రంథకర్త. శాసనకోలను సుబ్బారావుగారు మదరాసు.

ఒరంగలు ఒంటిమిట్ట వివాదము:— గ్రంథకర్త. పొద్దుబొట్ల వీరయ్యపంతులుగారు బెజవాడ.

కన్యకాంబాచరిత్రము:—గ్రంథకర్త. నారాయణభాగవతులుగారు. ప్రకాశకులు చెదలువాడ సుందరరామ శాస్త్రులుగారు.

కమ్మకులాభ్యుదయము:... ఎస్. వెంకటకవి గారు ఏలూరు. వెల 0-8-0.

కలియుగచర్య:... గ్రంథకర్త. ఏ. వెంకటరత్నము గారు. పిఠాపురము. వెల 0-4-0.

కాంభోజరాజు:... ప్ర. కా. కుప్పుమొదలిగారు మదరాసు.

కైకేయీప్రబోధము:... గ్రంథ. నారాయణ భాగవతులు. ప్ర. కా. సి. సుందరరామశాస్త్రిగారు మద్రాసు. వెల 0-2-0.

గయోపాఖ్యానము:...(పదము) గ్రంథకర్త. పి. రామబ్రహ్మముగారు. ప్ర. కా. ఏ. సత్యనారాయణమూర్తి గారు, విశాఖపట్టణము. వెల 0-1-6.

గీతావళి:... ప్రకాశకులు. బి. నరసింహారావుగారు చిత్తూరు.

గోపాలవ్యాసఖండనము:... కే. వి. కృష్ణారావుగారు గంపలగూడెము కుమారరాజాగారు.

గ్రంథాలయోద్యమము... గ్రంథకర్త. యాతగిరిలక్ష్మీరమణ

గారు కాకినాడ. వెల 0-2-0.

చవితిచందురునికథ:... గ్రంథకర్త. పొడుగు రామబ్రహ్మము గారు విశాఖపట్టణము.

జాతీయవస్త్రధారణము:—గ్రంథకర్త. కే. సుబ్బారాయులు గారు అనంతపురము. వెల 0-2-0

డింజాఫార్సు:— కే. యల్. యస్. సోమయాజులు రాజమండ్రి.

తిరుపతివేంకటేశ్వర్ల సాక్ష్యము:— ప్రకాశకులు. ఎ. సత్యనారాయణగారు, విశాఖపట్టణము.

దయగలయోగి:—ప్రకాశకులు. పి నంజుండప్పగారు పారిగె అనంతపూరుజిల్లా.

నారాయణప్రశ్నరత్నమాల:... ప్ర. కా. టి. పురుషోత్తము గారు బెజవాడ. వెల 0-2-0.

నిరుద్యోగులఫార్సు:...గ్రంథకర్త. కే. యల్. యస్. సోమయాజులుగారు రాజమండ్రి. వెల 0-4-0.

నౌకాచరిత్రము:... ప్రకాశకులు దువ్వూరి జగన్నాథశర్మ గారు కాకినాడ. వెల 0-2 6.

పాటలు:...జే. రామలక్ష్మమ్మ. బందరు. వెల 0-4-0.

పాటలు;...గ్రంథకర్త. సనగల హనుమయ్యగారు వడ్లమూడి గుంటూరు. వెల 0-4-0.

పార్సీపాటలు...ప్ర. కా. వి కుప్పుమొదలి. మద్రాసు.0-4-0.

పెండ్లిపాటలు,...ఎన్ వెంకటరామకవి ఎనుముజాల గుంటూరు జిల్లా.

పొడుపుగీతములు ...ఎన్ చలపతిరావు ఏలూరు.

ప్రస్తుతపాఠశాలలు,...రామకోటిశాస్త్రి. గుంటూరు.

ప్రొద్దుపొడుపువ్వులు,...ప్ర. కా. ఓలేటి పార్వతీశముగారు. పిఠాపురము వెల 0-12-0.

ప్రహ్లాదచరిత్ర,...ప్ర. కా. ఎ. సత్యనారాయణగారు విశాఖపట్టణము.

బమ్మెరపోతరాజవిజయము: ప్రకాశకులు పోతరాజసమాజమువారు కడప వెల 0-12-0.

బాతాఖానీ: బి. సుబ్బారావు 0-4-0.

బాలకృష్ణలీలలు: ప్రకాశకులు ఏ. సత్యనారాయణగారు విశాఖపట్టణము 0-0-2.

బాలభటునికవాతు: అక్షరావధానము గ్రంథకర్త అయ్యంకి వెంకటరమణయ్యగారు బెజవాడ.

బాలభటపటాలమును కూర్చుట ఎట్లు: గ్రంథకర్త అయ్యంకి వెంకటరమణయ్యగారు బెజవాడ.

బాలభటులమై యుండు టెందులకు? : గ్రంథకర్త అయ్యంకి వెంకటరమణయ్యగారు బెజవాడ.

భూస్వర్గ్లడ్డు: ప్రకాశకులు అభినవ కవిసమాజమువారు కొంగనపాడు, కర్నూలుజిల్లా.

మల్లమ్మదేవిచరిత్రము: ప్రకాశకులు కే. కాశయ్యశెట్టిగారు వెంకటగిరి 0-8-0.

మహామ్మదీయవిలాసము: గ్రంథకర్త ఎమ్. వెంకటపతిదాసు గారు ప్రకాశకులు కే. కాశయ్యశెట్టిగారు.

మూర్ఖవాదఖండనము: మృత్యుంజయరావుగారు గుడివాడ 0-4-0.

మైరావణచరిత్రము: ప్రకాశకులు వి. కుప్పుమొదలిగారు.

రామాయణబోధితప్రభావధర్మములు: గ్రంథకర్త సి. కుంటవరామశాస్త్రులుగారు మద్రాసు 0-4-0.

రామకథామృతము: గ్రంథకర్త కారుపల్లి శివరామదాసు గారు బెంగుళూరు 0 1-0.

రామకథాసంగ్రహము: పొడుగు రామబ్రహ్మము గారు విశాఖపట్టణము 0-0-8.

రుక్మాంగదచరిత్రము: ప్రకాశకులు ఎస్. వెంకటరామయ్య గారు నిడదవోలు.

లంకాయాగము: గ్రంథకర్త రఘుపతికవిగారు ప్రకాశకులు వి కుప్పుమొదలి మద్రాసు.

లంకణాలబోటు: గ్రంథకర్త ఎమ్. రాఘవాచార్యులుగారు ఏలూరు 0-1-0.

లక్ష్మణమూర్ఛ: గ్రంథకర్త పి. బుచ్చన్నపంతులుగారు ప్రకాశకులు ఏ॥ సత్యనారాయణగారు విశాఖపట్టణము 0-0-9.

వివిధదంపతీవిలాసము: ప్రకాశకులు పి లక్ష్మయ్యగారు కర్నూలు 0-4-0.

వృద్ధవరప్రహసనము: గ్రంథకర్త నూరి సుందరరామశాస్త్రి గారు బెజవాడ.

వేగుజుక్క కథలు: 5, 6 7, 8, 10 నంబర్ల సంచికలు ఒక్కొక్కటి 0-8-0. ప్రకాశకులు వేగుజుక్క కథావళీమండలివారు బరంపురము.

సంగీతసత్యహరిశ్చంద్ర: గ్రంథకర్త్రి పింగళి అనంతమ్మ గారు హనుమకొండ 0-3-0.

సత్యత్వలక్షణము: ప్రకాశకులు ఎన్. ఆనందరావుగారు ఏలూరు.

సీసపంచరత్నములు: వి. ఎఱుకయ్యగారు పెరుకలపూడి, గుంటూరుజిల్లా.

హరిశ్చంద్రోపాఖ్యానము: గ్రంథకర్త వి. అప్పలదాసు పార్వతీపురము 0-8-0.

వ్యవసాయమార్గబోధిని: పి. అప్పారావుగారు తిరుపతి 0-2-0.

జాతిపుష్కశాస్త్రము: గ్రంథకర్త ఈ. భాగవతయ్యగారు విశాఖపట్టణము 0-4-0.

దేసింగురాజుకథ: ప్రకాశకులు బి. యతిరాజులుశెట్టిగారు మద్రాసు 0-1-6.

రాద్ధాంతపంచాంగము: గ్రంథకర్త కే. వి. కృష్ణారావుగారు విజయనగరము 0-1-6.

నందనందనచరిత్రము: గ్రంథకర్త బి. కృష్ణశాస్త్రిగారు, ప్రకాశకులు జి. లక్ష్మీనారాయణరావుగారు జుజ్జూరు, నందిగామ తాలూకా.

ఘోషా: గ్రంథకర్త సి. లచ్చారావుగారు చిత్రాడ, గోదావరిజిల్లా 0-8-0.

హితుడు: గ్రంథకర్త ఎన్. నరసింహమునాయుడుగారు గుంటూరు.

పత్త్రావవర్ణనము: జి. రామకృష్ణశాస్త్రిగారు, నూచర్లపల్లె.

మద్యపానము: గ్రంథకర్త మల్యాల సాంబశివరావుగారు ప్రకాశకులు బి. రామానుజయ్య చిత్రాడ.

అభ్యుదయము: గ్రంథకర్త కే. శివరామదాసుగారు బెంగళూరుసిటి 0-1-0.

విజయము: ప్రకాశకులు క్రిశ్చియను లిటరేచరు సొసైటీవారు మద్రాసు.

సుకృతిప్రశస్తి

* జ్యోతిషరత్నాకర సిద్ధాంతి శివశంకరశాస్త్రులు గారు

శివమగు శంకరుఁ డా రా
ఘవుఁ డా వాల్మీకికృతిని తుద నెలకొలిపెన్
శివశంకరుండు శ్రీ యాం
ధ్రవాల్మికిప్రోక్తకృతికిఁ బ్రాముఖ్య మిడున్.

క. కవి సాష్టాంగనమస్కృతి
సవినయత సమర్పిత మని సత్కృతి నికటన్
చవిగొనక యుండఁ దగ దని
సవివేకత నాదుకొంటి సద్వినయముతోన్.

క. పుట్టిరి కవు లెందఱో, మఱి
గిట్టిరి కావ్యంబు లెన్ని గిట్టెం బుట్టెన్
ఇట్టిపరిస్థితి నేఁ గవి
భట్టారకుఁ డనుచుఁ గాదు భావింపంగన్.

క. అయిన న్నాయాశయమున్
నహోక్తులం దెల్పువాఁడ నాహ్య ల్వర్యల్
దయచే మదుక్తిభావము
స్వయంమతిప్రభ నెఱింగి స్వస్తి వచింపన్.

క. సద్యః పరనిర్వృతికై
నాద్యము మొదవుటయ విజ్ఞసూచక మందున్
హృద్యకృతిరూప మగుట య
విద్యావిచ్ఛేద మనుట విదితార్థం బౌ.

క. ఎటు లన శ్రుతిసారం బని
పటుమతు లరసిరి సదర్థ పరిణతిచే సం
స్ఫుటజగదాకృతి నొక్కటి
వటుతమతారకము రామపద మని కాదే.

క. ఆ దివ్య రామనామమె
భేదాభేదప్రపంచ భిన్నార్థంబున్
మేదిని దనరూపున నుప
పాదించెం ద్రివిధజన్మపరతత్త్వముచే.

క. సకలపురాణంబులలో
నకళంకము రామచరిత మని వినుతింపన్,
ప్రకటప్రభావమహిమన్
సుకవీంద్రుఁడు పుట్టఁబట్టె సుయశం బందెన్.

క. ఆ వాల్మీకిమునీంద్రుఁడె
భూవినుతుం డయ్యె భవ్యభూతిం గనుటన్
భావింప నతఁ డెటులొ మా
యావల్మీకమున వెడలి యాత్మానందున్.

క. అమ్ముని వచోగభీరత
నిమ్మగ మది నెఱుఁగ నేరఁ గెంపులో విజ్ఞుల్
సమ్మదమునఁ బారాయణ
సమ్మతిఁ గడదేలు మంద్రు సతతము ధాత్రిన్.

క. అట్టి మహాకావ్యంబుం
గట్టిగ సరికట్టఁ బూని కడు సాహసియై
తుట్టతుదవఱకుఁ దీర్చెడు
పట్టు గదా! యిట్టి గట్టిపట్టే పట్టు.

క. వ్యక్తీకరించె నిర్మల
భక్తిప్రాభవమొ! పూర్వభవపుణ్యంబో!!
సూక్తిక్రియామనస్క
ప్రోక్తం బెద్దియును భువినిఁ బూర్ణత నందన్.

క. ఏవంవిధకావ్యంబుం
గావింపన్ సాంతముగను కర్త యెవం డౌ
భావింపఁగ నని యడిగెద
రా వావిలికొలను సుబ్బరాయుండె యగున్.

క. అంతటి సుకృతం బబ్బుట
వింత యనం దగదు చూడ విధివిహితం బౌ
శాంతరసైకనిధాన
స్వాంతుండై యొప్ప నతఁడు సత్కవి గానన్.

క. విరుదుగ వెలసెన్ సత్కవి
యురుముదమున నాంధ్రవామలూరాద్భవుఁడౌ
ధరణి నితం డని మెచ్చుట
వరయంగా నింతకన్న నధికుఁడు కలఁడే.

క. ఇక్కవి గద ధన్యుం డన
నొక్కఁడె విలసిల్లు చుండు నూర్జితయశుఁడై
తక్కంగ లాంధ్ర లెందఱో
గ్రక్కున సొమ్మాయి లైరి గ్రామ్య ల్గారే.

---

* వీరు మద్రాసు ప్రెసిడెన్సీకళాశాలలోఁ గర్ణాటక పండితులుగ నున్న యాంధ్రులు. భాషాత్రయకవిత్వశోభితు లఁట. వీరి యాంధ్రకవితాశైలి తెలియుటకై ఆంధ్రవాల్మీకిరామాయణముపై నిచ్చిన పద్యాత్మక మగు అభిప్రాయపత్రమునుండి కొన్ని పద్యములు ఇందు ప్రకటితములు.—సంపాదకుడు.

క. సౌమ్యకృతి నెంద ఱతికై
వమ్యమతిం గ్రామ్యకృతిగఁ జాటఁగ నేలా
రమ్యాని దోషాకరుఁ డన
రమ్యత కే హాని గాని రాఁగలదె కనన్.

క. ప్రాజ్ఞంమన్యు ల్గొందఱు
స్వాజ్ఞానవశంబు జగము సర్వ మనుచు న
ల్పజ్ఞతఁ దమలో నెంచక
సుజ్ఞకృతిం దెగడి తెగడి సొంపఱుదు రోగిన్.

క. లక్షణ మలక్షణం బను
పక్షమె భగవత్కృతాద్యపద్యంబులలో
లక్షింపము కా దనుచు స్వా
పేక్ష న్భక్తులను దూఱు విజ్ఞాలె యజ్ఞుల్.

క. తన యాళ్వారులు మును పె య్యు
పనిషత్సారంబు నింది పాశురము లనం
గనకపుఁగుంభము లిడి భువి
జనసామాన్యం బటంచుఁ జాటించిరటుల్.

క. గాయత్ర్యాదికమహిమ క
పాయము రాకుండ నదియు పరిణామం బై
యీ యాంధ్రమునం దుండఁగ
వ్రాయంగా నెవనితరము ప్రాజ్ఞుఁ డితండౌ.

క. దుష్ప్రవిజ్ఞాభావతయున్
నిష్ప్రత్యూహాత్తకార్యనిర్వాహతియున్
దుష్ప్రభుసేవాభావ ము
దుష్ప్రాపముఖ్యము నిరస్తదురితఫలంబుల్.

క. ఇన్నిఁటి నందిన సత్కవి
కన్న స్మృతియోఁకడు కలఁడె ఘనుఁ డీయిలలో
నన్ని యటులుండె నిందు వ
రోన్నతి ననమాయుఁ డగుట నభినుతగుణుఁడౌ.

క. సాజముగానా విష్ణుని
తే జానకభూప్రభుత నుతిం గనఁ గలరే
రాజవరేణ్యుఁడు రాముఁడె
రాజిల్లెం బీఠికాపురప్రభువరుఁ డై.

క. మద్గురుపూర్ణాశ్రయునిన్
సద్గుణవంతున్ సుగుప్తసద్దానపరున్
తద్గుణతేశాకృష్ణ సు
హృద్గుణకై యిట్లు చెప్పి హృష్టుఁడ నగుదున్.

క. *పుట్టగ వచ్చిన గుణములు
కట్టెలతో గాని పోని కలుషాత్మకున్
గట్టిగఁ జెప్పిన బుద్ధులు
పట్టునెమనమునకు నిలుపఁబడునే? తిరమై? (ఆం. వా. రా. అర. ౯౩౬)

క. ఇ ప్పద్యప్రకరణమున
నొప్పుగ నర్థంబుఁ బూని యూహించినచో
దప్పని నేఁ జెప్పను మఱి
తప్పకఁ దా నిట్లు చేయఁదగు నని తోఁచున్.

క ఎవని కెది దృఢగుణం బగు
వివర్జితం బగుట యద్ది విహితం బయినన్
చెవిఁగొను కుమతుల యింటి
న్నివసింపదు ధర్మ మచలనిష్ఠై కద రా.

క. దోషమె? ఇది బుధులకు, మఱి
దోషాభాసంబొ? చూచి తోఁచిన భంగిన్
దూషించిన భూషించిన
దూషణభూషణలు లేవు దుష్టాత్మునకున్.

క. భూసురుఁడవు వానుకవీ
భాసిల్లగ భానుసమతి వ్యాసోక్తులకున్
వ్రాసెద వీక నీ సుమతము
బాసయొఁగడు వాసి కెక్కె భాసిల్లు నిలన్.

క. పుణ్యుం డగు నీతం డని
గణ్యుం డగు నీతఁ డనియుఁ గవితాసక్తిన్
పుణ్యుం డని ధన్యుం డని
గణ్యగుణుం డనియు ధాత్రిఁ గంటివి ఖ్యాతిన్.

క. కవి యాయుస్సుఖవృద్ధులఁ
బ్రవిమలమానాదికావ్యప్రాచుర్యమునన్
అవిరళకీర్తినిఁ దన ద్విజ
సువిధానాశీస్సు నామసూక్తి ఘటింతున్.

క. ఆనందరామసత్కృతి
నానందించితిని మఱియు నాంధ్రుఁడ నగుటన్
ఆనందము నాంధ్రమునం
దానీతసుధోక్తులందు నందితిని గడున్.

క. భాషాత్రయకవితావా
గ్యోషాపాదారవింద యుగళీభూళీ
భూషానిరస్తదోషము
నీషాశ్యత నిచ్చి ప్రోచు నల్భారతియే.

క. శివుఁడు వరదుండు శంభుఁడు
కవిగమ్యుఁడు కటుఁడు శాస్త్రకరుఁడు నరయ శ్రీ
స్తవరహితుఁ డాత్మసిద్ధాం
తివిహితకృత్యుఁ డని పలుక ధృతి రఘువరుఁడే.

---

* 'కామం స్వభావో యో యస్య న శక్యః పరిమార్జితుం, న హి దుష్టాత్మనా మార్య మావస త్యాలయే చిరమ్.' (వా. మూలము)

కౌమారభృత్యము

ఆయుర్వేదవిశారద, చావలి రామమూర్తిశాస్త్రి గారు

కుమారుల రక్షణ మననది యాయుర్వేదాష్టాంగములలో నొక ముఖ్యమయినది. శిశువులకు కలయు దినదినాభివృద్ధియు సంభవించెడు వ్యాధుల చికిత్సయు, నీభాగమున విపులముగా విమర్శింపఁబడినవి. ఈభాగము కేవలము మన యాయుర్వేదముననే కాక ఆంగ్ల యూనాని వైద్యశాస్త్రములందును విమర్శింపఁబడినవి. కాని ప్రకృతము మనదేశమున కాయుర్వేదీయ పద్ధతులంతటి యుపకారకము లితరములు గావని యెల్ల రెఱింగిన విషయ మగుటను ఈ పద్ధతులు మన దేశమున విశేషవ్యాప్తిలో లేనందువను జనసామాన్యము చాలఁ గష్టములకు లోనగుచున్నది. కావున నీవిషయమును గొంచెము వివరింపఁ బూనితిని.

శిశువు జనించినతోడనే సైంధవ లవణముఁ గలిపిన తేనె నేయి శరీరమునకుఁ బూసి శరీరము నావరించియుండు మావిని తీసివేయవలయును. అనంతరము ప్రసవమువలనఁ గలిగిన ఆయాసముపోవుటకై బలాతైలము మున్నగుతైలములచేఁ జక్కఁగ శరీరమును తడుపవలెను. సైంధవలవణము కలిపిన తేనె నేయిని వ్రేలితో శిశువునోటియందు రాయుటవలన కఫము మున్నగుదోషములు హరించును. నేతితో గర్పూరమును గలిపి దానిని శిరముపైని బ్రత్తిపింజతో వేయవలయును. పిదప నాభినాళమును నాలుగంగుళములకై పైని దారము గట్టి యక్కడ ఛేదించి యా నాళశకలముతోఁ గూడిన సూత్రమును శిశువు మెడలో గట్టవలయును. ఛేదించిన నాళమును చెంగల్వకోష్టుచే కాచిన తైలముతో లేపనము చేయవలయును.

తరువాత పాలుగలచెట్ల ఆకులు మొదలగువవి వేసి కాఁచినవియును, సుగంధద్రవ్యములచే కాఁచినవియును బంగారు, వెండి, మొదలగు లోహములు వేసి కాఁచినవియు నగు నీళ్లతో గాని గోరువెచ్చని నీళ్లతో గాని శిశువులకు ఆకాలములయందుండు దోషములకుఁ దగినట్లు వెలఁగయాకు మొదలగువానిని వేసి కాఁచిన జలములోఁ గాని స్నానమును జేయింపవలయును.

స్తన్యపానక్రమము.

శిశువునకు మొదటి దినమున నల్లసుగంధివేళ్ల చూర్ణము తేనె నేయి వీనిని గలిపి మూఁడుసారులు నాకింపవలయును. రెండుమూఁడు దినములందు లక్ష్మణ యను మూలికతోఁ దయారుచేసి నేతిని త్రాగింపవలయును. మూఁడవదినమునఁ గాని నాలవ దినమునఁగాని తల్లికి స్తన్యము ఆవిర్భవించును. అప్పటినుండియుఁ దల్లిపాలు పిల్లల కాహారముగా నుపయోగింపవలయును. మొట్టమొదటినాఁడు చేఁపినపాలను మొదటఁ గొన్ని ధారలను వైన పిండివేయవలయును. అట్లు చేయకున్న బిడ్డకుఁ బ్రమాదము వాటిల్లును. తల్లిపాల నిచ్చుటయే పిల్లలు క్రమక్రమాభివృద్ధి నొందుటకు ముఖ్యకారణము, ఒకవేళ తల్లిపాలు లేనియెడలఁ బిల్లయందు మిక్కిలి ప్రేమగలదియును, సమానజాతి గలిగియును యోగ్యురాలును రోగములేనిదియు లేనిదియును వ్యసనము లేనియు లేనిదియును జీవద్వత్సయును సమృద్ధిగాఁ బాలు గలదియును నగు స్త్రీని శిశువునకుఁ బాలిచ్చుటకై నియమించితిమేని ఆశిశువునకు సదా ఆరోగ్యము మంచి బలమును గలుగును. శిశువులకు శుద్ధమయిన స్తన్యము నుపయోగింపవలయును. శుద్ధస్తన్యలక్షణము వాగ్భటమున నిట్లు వివరింపఁబడినది. పాలను నీటిలో వైచినతోడనే భేదములేకుండ నీటిలోఁ గలసిపోయినయెడల నవి శుద్ధ మగు పాలు. వాతదూషిత మగు పాలు నీటిలో వేసినతోడనే నీటిపైని దేలుటయు, నురుగు గట్టుటయు మొదలగు గుణము లగపడును. ఆపాలను సేవించినచో మలమూత్రబంధము గలుగును. పైత్యదూషిత మగు స్తన్యము నీటిమీఁద వేసినతోడనే పచ్చని రంగుగీత లగపడును. వానిని సేవించిన సర్వాంగతాపము గలుగును. కఫదూషితస్తన్యము నీటిమీఁద వేసినతోడనే నురువు గట్టినీటిలో మునిఁగిపోవును వాని నుపయోగించిన నగ్నిమాంద్యము గలుగును.

వీనిలో రెండేసి దోషము లున్నయెడల ద్వంద్వజము లనియు మూఁడు దోషము లున్నయెడల సాన్నిపాతికదూషితము లనియు నెఱింగి శుద్ధ మగు స్తన్యమునే బిడ్డల కుపయోగింపఁదగును. ఒకవేళఁ బైని చెప్పిన లక్షణములు గల యుపమాత (పాలతల్లి) లభింపనియెడల మేకపా లిచ్చుట యుత్తమము. అవియు దుర్లభము లయినచో నావుపాలను మేకపాలతో సమానగుణము గలవానిగాఁ జేసి యుపయోగింపవలయును. వాగ్భటాచార్యుఁడు "ఆవుపాలలో ముయ్యాకుపొన్న కోలపొన్న వాఁకుడు నేలమునఁగ పల్లేరు వీని వేళ్లుగాని, ముయ్యాకుపొన్న కోలపొన్నల వేళ్లను మాత్రమే గాని వేసి కాఁచి కొంచెము చక్కెరఁ గలిపినచో నవి మేకపాలయందు లాఘవాదిసుగుణములు గలవి యగు"నని చెప్పియున్నాఁడు. బిడ్డ కాఱుమాసములు గడచువఱకును బాలిచ్చువారు గాని పోయువారు గాని మిగుల వివేకముతో మెలఁగవలయును. తెలివిలేమిని బిడ్డ యేడ్చినపుడెల్లఁ బాల నిచ్చినచో నజీర్ణము కలుగును. ప్రస్తుతము మనదేశమునందలి శిశుమరణముల కిది యొక హేతు వనుట నిస్సంశయము. కావున నదివఱకు త్రాగించిన పాలు బాగుగ జీర్ణించిన వని తెలిసికొని తిరిగి పాలిచ్చుచుండవలయును. ఆఱు మాసములకు లోఁబడిన శిశువునకు క్షీరాదుఁ డనియును (పాలుమాత్ర మాహారముగాఁ గలవాఁడు) అటుతరువాత క్షీరాన్నాదుఁ డనియు సంజ్ఞలు గలవు. ఆఱు మాసములు గడచిన

పిదప శిశువునకు మామూలురీతి పాలను లఘువును బృంహణమును నగు నన్నమును గూడ నీయవచ్చును. దంతములు మొలచిన పిదప శిశువునకు క్రమముగాఁ దల్లిపాలు మానిపింపవలయును. మానిపించుటలో మిక్కిలి లఘువును బుష్టికరమును నగు నన్నమును నుపయోగించుచుండవలయును. శిశువునకు దంతము లంకురించినపిదప (1) సారపప్పు, అతిమధురము, తేనె, పేలపిండి, కలకండ, వీనిని జక్కఁగఁ గలిపి ఆవిరిపై నుడికించి యుండ్రముగాఁ జేసి యిచ్చిన మంచి పుష్టి కలుగును. (2) మారేడుపిందెలు, ఏలకులు, పేలపిండి, చక్కెర, వీనిని ఆవిరిచే నుడికించి యుండ్రముగా నుపయోగించిన జఠరాగ్ని చక్కఁగ వృద్ధి యగును. (3) ఆరెపువ్వు, చక్కెర, పేలపిండి, మఱియును తృప్తికరములు బలకరములు నగు నితరవస్తువులను జేర్చి పైరీతి నుండ్రములు చేసి యిచ్చినచో నజీర్ణ విరేచనములు మొదలగువాని నాపి శిశువున కారోగ్యము నిచ్చును శిశువునకు పదునెనిమిది మాసములు గడచినపిదప స్తన్యమును క్రమక్రమముగా నాపివేయవలెను. కొందఱు పాలుగల తల్లులు తమబిడ్డలకు అయిదాఱేండ్లు వచ్చు వఱకును స్తన్యము నిచ్చుచుండుట నక్కడక్కడ కలదఁట. అది పిల్లలకుఁ జాల బుద్ధిమాంద్యమును గలుగఁజేయును. కావున ఈ దురభ్యాసమును మానవలెను. ఆవయస్సు చిన్నపిల్లలు చాపల్యమున నేవేని యనర్థము లగు పనులు చేయుటయు వారి నితరులు భయపెట్టుటయుఁ గలదు. అట్లు భయపడిన శిశువునకు బాలగ్రహాదివ్యాధు లతిసులభములుగ సంభవించును. కావున నట్టిసందర్భములనుండి శిశువులను గాపాడుకొనవలయును. మఱియుఁ బిల్లలనుమురికిబట్టలనుండియు, చెడుగాలినుండియు గృశింపఁజేయు నాహారవిహారములనుండియు రక్షింపవలయును సంతతము బిడ్డలనెత్తికొని నలిపివేయరాదు. ఈవిషయములను చక్కఁగ గమనింపనియెడల గొప్ప అనర్థము వాటిల్లును. ఈ విషయమున వాగ్భటాచార్యులు 'వస్త్రవాతా త్కరస్పర్శా త్పాలయే ల్లంఘితాచ్చ తమ్' అని తెలిపియున్నాఁడు. ఈవయసు కలుగు బాలురకు బ్రాహ్మ్యాదిఘృతమును వచాదిఘృతమును ఇచ్చిన జాలలాభము గలుగును. బ్రాహ్మ్యాది ఘృతము:—మండూకబ్రాహ్మి తెల్ల ఆవాలు వసకొమ్ము నల్లసుగంధిపాల చెంగల్వకోష్టు సైంధవలవణము పిప్పళ్లు వీనిని సమభాగములుగా తీసుకొని అందు నీళ్లు పోసి స్వరసమును దీసి దానికి నాల్గవ భాగము నేతిని కలపి యథావిధిగ నేయి మిగులునట్లు కాచుకొనవలయును. దీని నుపయోగించినచో బిడ్డలకు వాక్పటుత్వము బుద్ధిపాటవము జ్ఞాపకశక్తి ఆయుర్వృద్ధి గలుగును. మఱియును పిల్లలకు పీడపోవుట గ్రహబాధ ఉన్మాదము మున్నగునవి నశించును.

వచాదిఘృతము.—వస తిప్పతీగ కచ్చోరములు కరకకాయలు తెల్లదంతెన వాయువిడంగములు సొంటి ఉత్తరేణి వీనిని సమభాగములుగా గ్రహించి కల్కము చేసి ఆవునేతిలో జేర్చి విధిప్రకారము పాకము జేసి యిచ్చిన శిశువునకు బలము బుద్ధి జ్ఞాపకశక్తి ఆయుర్వృద్ధి వాక్పటుత్వమును గలుగును. ఇట్టిసులభములు నుత్తమములు నగు ఔషధము లెన్నియో యాయుర్వేదమునఁ జెప్పఁబడి యుండినను తెలియక పోవుటచేత బిడ్డలను పాడుచేసికొనుచున్నారు. విజ్ఞులిఁకనైనను శిశురక్షణమున బద్ధాదరు లగుదురు గాక యని ప్రార్థించెదను.

మధురకవిత

అ. రామలింగస్వామిగారు

మలయ నగమునందుఁ బుట్టి మందమంద గతుల మెట్టి
వాసనతో నాసలతో వరలు చుండెదన్.

లతికల నుయ్యాల లూఁగి యతిమధురరసంబుఁ ద్రాగి
కేళితోడ, హాళితోడఁ దిరలు చుండెదన్.

సెలయేటను స్నానమాడి యళుల పాట హాయిఁ గూడి
చలువడితోఁ గలరుతితో నలరు చుండెదన్.

గాలి పడగగములఁ దేల్చి ఘనతరుసుమచయములఁ దాల్చి
వేడుకతోఁ బోడిమితోఁ గ్రీడఁ జేసెదన్.

ఘన మహీజములను మీటి వనధుల నవలీల దాఁటి
బలముతోడఁ జలముతోడఁ జెలఁగు చుండెదన్.

జిలిబిలి చెమరించు బాలి కల కపోలములను సోలి
త్రాఁచు నోటఁ దగిలియోటఁ దరలి పోయెదన్.

ఏమి జన్మ మేమి చేవ? ఏల బ్రతుక యారె! జీవ సౌఖ్య మింత * జరుగుచుండ పమసి పోయినన్.

హస్తివర్మ ఉర్లాము శాసనము.

మొదటి ప్రక్కము.



రెండవ రేకు—మొదటి ప్రక్క.



రెండవ రేకు—రెండవ ప్రక్క.



మూడవ రేకు—మొదటి ప్రక్క.



మూడవ రేకు—రెండవ ప్రక్కను.

మొదటి ప్రక్కను.

శ్రీస్వస్తి సర్వర్త్తు సుఖరమణీయా ద్విజయ కలిఙ్గ నగరా త్సకల భువన నిర్మ్మాణైక
సూత్రధారస్య భగవతో గోకర్ణ్ణస్వామిన శ్చరణకమలయుగల ప్రణామా దపగత
కలికలఙ్కో వినయనయ సమ్పదా మాధారః స్వాసిధారా పరిస్పన్దాధిగ
తసకల కలిఙ్గాధిరాజ్య శ్చతు రుదధితరఙ్గ మేఖలావనితల ప్రథి
తామలయశాః అనేక సమరసంక్షోభజనిత జయశబ్దో గాఙ్గా
మలకుల ప్రతిష్ఠః ప్రతాపానితయా నామిత సమస్త సామన్త చూడా

రెండవ రేకు—మొదటి వైపున.

మణి ప్రభామఞ్జరీపుఞ్జరఞ్జిత చరణో మాతాపిత్రు పాదాను ధ్యాతః పరమ
మాహేశ్వరః శ్రీమహారాజో హస్తివర్మ్మా క్రోష్టుకవర్త్తన్యాం హాంద్గోలకగ్రామే స
ర్వ్వా సమవేతా న్కుటుమ్బినః సమాజ్ఞాపయతి విదితమస్తు వోయథాస్మాభి

అస్మిన్గ్రామే గ్రహారిక సకాశాత్క్రీత్వా ద్వ్యర్ధహాలస్య భూశ్చేది కృత్వా చన్ద్రార్క-
ప్రతిష్ఠ మగ్రహారఞ్చకృత్వా సర్వకరైః పరిహృత్య మాతాపిత్రో రాత్మనశ్చ పుణ్యాభి వృద్ధయే
ఉరామల్ల నివాసినే వత్ససగోత్రాయ వాజసనేయస బ్రహ్మచారిణే జయ

రెండవ రేకు—రెండవ ప్రక్క.

కమ్మిజనో కార్తికకృష్ణాష్టమ్యా ముదకపూర్వ [ం] సంప్రత్తా తద్వితిత్వా స్వభూమి మానుషాం
యతాం న కేనచి త్పరివాధా కార్యేతి । సీమాలిఙ్గానిచాత్ర పూర్వేణ వల్మీక స్తతః
క్షేత్రపాలీ తతో ఘోషణవాప్యాః పశ్చిమపాలీ తతః పునరపి క్షేత్రపాలీ
దక్షిణేన హ్యుత్తరవన్న సీమాన్తికాపీవ పశ్చిమేన క్షేత్రపాలీ తతో వల్మీకః
తతః కృత్రిమా పాషాణపఙ్క్తిః ఉత్తరేణాపి క్షేత్రపాలీ తతో వల్మీకః పునర్వల్మీకః
[త]తో పూర్వ వల్మీకమనుప్రాప్తతి । భవిష్యద్రాజభిశ్చాయం స్థానధర్మానః పాలనీయః

మూడవ రేకు—మొదటి ప్రక్క.

తథాచ వ్యాసగీతాః—బహుభిర్వసుధాదత్తా బహుభిశ్చానుపాలితా యస్యయస్య
యదాభూమి స్తస్యతస్య తదాఫలం-స్వ దత్తాంపరదత్తాంవా యత్నాద్రక్ష యుధిష్ఠిరమహీం [●]
మహీమతాంశ్రేష్ఠ దానా చ్ఛ్రేయోనుపాలనం షష్టింవర్షసహస్రాణి మోదతేదివి
భూమిదః ఆక్షేప్తా చానుమన్తాచ తాన్యేవ నరకేవసేదితి । ప్రవర్ధమాన విజయ
రాజ్యసంవత్సరా అశీతి ఌం కార్తికదిన S ॥ ఇదం వినయచన్ద్రసభావ
చన్ద్రిస్యసూనునా శాసనం రాజసింహస్య లిఖితం స్వముఖాజ్ఞయా ॥

మూడవ రేకు—రెండవ ప్రక్క ను.

మణ్డలాగ్రాగ్రనిష్పేష నిష్పిష్టా రాతిసన్హతేః
శ్రీమతో ప్రతిభూపాజ్ఞస్య రణాభీతస్య శాసనమ్ ॥

తెలుఁగున అర్థ వివరణము

శుభము. సర్వర్తు సుఖ రమణీయ మైన విజయ కళింగనగరము నుండి:—సకల భువన నిర్మాణైక సూత్రధారుఁడును భగవానుఁడును నగు గోకర్ణస్వామియొక్క పాదద్వంద్వ ప్రణామము వలన నశించిన సమస్త కలికల్మషము గలవాఁడును, వినయ నయసంపదల కాధారుఁడును, తన అసిధారయొక్క సంచలన మాత్రముచేత జయించుకొనిన సమస్త కళింగ రాజ్యము గలవాఁడును, చతుస్సముద్రిత భూమండలమునఁ బ్రసిద్ధి గాంచిన నిర్మల మగు కీర్తి గలవాఁడును, అనేక రణరంగములయందు జయశబ్దము నార్జించినవాఁడును గాంగామలకుల ప్రతిష్ఠుఁడును ఎడతెగని ప్రతాపముచే వినమితు లగు సమస్త సామంతరాజుల చూడామణి ప్రభామంజరీ పుంజములచే రంజితము లగు పాదములు గలవాఁడును, మాతాపితృ పాదసేవకుఁడును పరమ మాహేశ్వరుఁడును అగు శ్రీ హస్తివర్మ మహారాజా గారు, క్రోష్టుకవర్తని ప్రదేశమునందున్న హిందోళగ్రామమునందు కూడియున్న కుటుంబుల నందఱను ఇట్లు ఆజ్ఞాపించుచున్నాఁడు :—మీకు తెలియుఁగాక, ఏమనఁగా — మాచేత నిచ్చట అగ్రహారికుల యొద్దనుండి అర్ధహలాల పరిమాణము గల భూమి విక్రయించుకొనఁబడి, విభక్తమై ఆచంద్రార్క ప్రతిష్ఠముగా నగ్రహారముగా నేర్పాటు చేసి, ఏ విధమైన పన్నులు లేకుండఁ జేసి, మా తల్లి దండ్రుల యొక్కయు మా యొక్కయు పుణ్యాభివృద్ధికై, ఉరామల్ల నివాసియును వత్సగోత్రుఁడును వాజసనేయ శాఖీయుఁడును అగు జయశర్మ కిది కార్తిక కృష్ణాష్టమియందు ఉదకధారాపూర్వకముగ నీయఁబడినది. ఈ విషయమును ఎఱింగి, స్వభూమిని పాలించుకొను ప్రతిగ్రహీతలకు ఎవ్వరును నే విధమైన బాధను చేయఁదగదు.

దాన మీయఁబడిన భూమికి హద్దులు ఇవి:—తూర్పున నొకపుట్ట, అటుపైని క్షేత్రపాళి, అటుపైని ఘోషణవాపియొక్క పశ్చిమపాళి, అచ్చటినుండి పలుల క్షేత్రపాళి. దక్షిణమునం దుత్తరమునందు వలెనే హద్దులు. పశ్చిమమున క్షేత్రపాళి, అటుపైని వల్మీకము, అటుపైని కృత్రిమ మగు పాషాణపంక్తి. ఉత్తరమునందు క్షేత్రపాళి, అటుపైని వల్మీకము, పిమ్మట మఱియొక వల్మీకము కూడ, తరువాత మొదటి వల్మీకము అనుక్రమముగా వచ్చును. రాజులు ఈ దానధర్మములను అనుమోదించి పాలింపఁదగుదురు. వ్యాస గీతలు కూడ ఇట్లే కలవు.

ఎట్లనగా:—అనేకులు వసుధను దానము చేసిరి. ఇట్లే అనేకులు అనుపాలించిరి. భూమి ఏ యే కాలమున నెవ్వ రెవ్వరి వశమున నుండునో అప్పుడు వారివారికి తత్ఫలము లభ్య మగును. ధర్మజా!—స్వదత్తమును కాని పరదత్తమును కాని భూమిని బాధ నొందకుండ రక్షించుచుండుము. మహానుభావులలో నుత్తముఁడ వగు ధర్మజా! భూమిని దాన మిచ్చుటకంటెను ఇతరు లిచ్చినదానిని అనుమోదించి పాలనము చేయుట యుత్తమము. ఇట్లు చేసిన దాతయును అనుపాలకుఁడును అరువదివేలేండ్లు స్వర్గమునఁ గ్రీడింపఁగలఁడు. ఇందులకు ఆక్షేపించువాఁడును, ఆక్షేపకుని అనుమోదించువాఁడును అరువదివేలేండ్లు నరకమునఁ గూలియుండెదరు. అనుక్రమముగా జరుగుచు వచ్చుచున్న విజయరాజ్య సంవత్సరములు ౮౦ అగు నేటి కార్తిక కృష్ణ ౮ దినమునందు ఈ శాసనము భానుచంద్రనామఁ డగు విజయచంద్రుని చేత రాజసింహుఁ డగు హస్తివర్మయొక్క ఆజ్ఞ ననుసరించి లిఖిత మైనది. కరవాలాగ్రమునఁ జిప్పిచిప్పిగాఁ గొట్టఁబడిన శత్రురాజులు గలవాఁడును, శ్రీమంతుఁడును రణాధీశుఁడును నగు గాంగవంశీయునికి ఈ శాసనము.

గడచిన సంవత్సరమున (1919) జూను నెలలో నామిత్రులైన శ్రీయుత కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు ఈగ్రామ రాజాగారివలన లభింపఁబడిన యొక తామ్రశాసనమును పరిశోధనార్థమై నాకొసఁగిరి. ఈశాసనము మూఁడు రాగిరేకులమీఁద వ్రాయఁబడినది. ఈరేకులు ఒక యుంగరమువలన బంధింపఁబడియున్నవి. రాజదత్తములగు తామ్రశాసనముల యందు యుంగరములమీఁద రాజముద్రిక యుండుట యాచారము. కాని ఈశాసనపు టుంగరముపై నుండు ముద్రిక యెప్పుడో యెట్లో ఛేదింపఁబడినందున, దీనిపై నిది యిప్పుడు కానఁబడుట లేదు. కాఁబట్టి ముద్రికవలన తెలియఁదగిన విశేషవిషయములను తెలిసికొను నవకాశము నాకుఁ గలుగలేదు. ఈశాసనమునందలి రాగిరేకులలో మొదటిదానికి ఒక్క ప్రక్కను మాత్రమే అక్షరములు కలవు. తక్కిన రెండింటికిని రెండు ప్రక్కలను అక్షరములు కలవు. ఇందలి లిపి మిక్కిలి ప్రాచీనమైనది. ఆంధ్రాక్షరములతో వ్రాయఁబడిన యీశాసనము క్రీ॥ శ॥ నాలుగవ శతాబ్దమునాఁటిదై యుండవచ్చును. ఇందలి లిపి మిక్కిలి ప్రాచీనమైన దనుట కెంత మాత్రమును సందేహము లేదు. ఈశాసనము ఇప్పటికించుమించు పదునాలుగు శతాబ్దులకు ముందు వ్రాయఁబడినను, అక్షరము లెంత మాత్రమును అరిగిపోక, స్ఫుటములై నిన్ననో నేఁడో వ్రాయఁబడినట్లున్నవి. ఈశాసనము ఈగ్రామ సంస్థానములో ఏగ్రామమునందు ఎప్పుడు ఏప్రదేశమున ఏ సందర్భమునందు దొరకినదో శ్రీ నాగేశ్వరరావుపంతులుగారు విచారించి ప్రచురింపఁ గర్తలు. ఇది యిసుకతో నిండిన మట్టికుండయందు భూస్థాపితమై దొరకినట్లు తెలియవచ్చుచున్నది. అందువలననే ఇందలి యక్షరము లంత స్ఫుటముగా నున్నవి. లేనియెడల నీ ఱోఁపులు చిలుముపట్టి మట్టిచే తినఁబడి యెప్పుడో జీర్ణదశకు వచ్చియుండును. ఈశాసనము త్రికళింగ మను నాంధ్రరాజ్యము మహోచ్ఛదశయందున్న ప్రాచీనకాలమున నాదేశపు చక్రవర్తులలో నొక్కఁడగు హస్తివర్మ మహారాజుచే వ్రాయింపఁబడినది. ఈతఁడు గాంగవంశజుఁడు. ఈశాసనముయొక్క పాఠమును ఆ ప్రతిబింబములను ఎదుట నున్న పేజీయందు ఇచ్చితిమి.

ఇఁక మిప్పుడీ శాసనముయొక్క కాలనిర్ణయము చేయవలసి యున్నది. మహారాజైన హస్తివర్మ ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరములు 80 అగు కార్తిక కృష్ణాష్టమినాఁడీ దానము చేసినట్లు మాత్రమే మన కీ శాసనము తెలుపుచున్నది. కాని, యీహస్తివర్మ తండ్రితాత లెవ్వరో, ఈ అశీతి (80) సంఖ్యను శాలివాహనశకమునకు గాని, పురాణశకమునకుగాని మార్చుట యెట్లో—మున్నగు విషయములు మనకుఁ దెలియరావు. సముద్రగుప్తునితో యుద్ధముచేసి యోడిపోయిన హస్తివర్మయొక్కఁడు కలఁడు గాని, యాతఁడు వేంగి దేశాధిపుఁడైనట్లు గయాక్షేత్రమునందలి స్తంభముపై వ్రాయఁబడిన శాసనమువలనఁ దెలియవచ్చుచున్నది. కళింగనగరాధిపుఁడైన మన శాసనములోని హస్తివర్మయు ఆ హస్తివర్మయు నొక్కరే యనుటకు వలసినంత యాధారము దొరకుటలేదు, ఆహస్తివర్మను మన శాసనములోని హస్తివర్మనుగా నూహింప వీలులేకున్నది. అందువలన నీ శాసనకాలమును మనము వేఱుసాధనములవలన నిర్ణయింపవలసి వచ్చుచున్నది. "గాంగామలకులతిలకో" అను శాసనములోని సమాసమువలన నీహస్తివర్మ గంగవంశపు రాజైనను, కళింగదేశపు చరిత్రము లింకను స్పష్టముగా వ్రాయఁబడకపోవుటచేతను, పాశ్చాత్యపరిశోధకులు వ్రాసిన కొన్ని విషయములు అన్యోన్యవిరుద్ధములై యుండుటచేతను, గంగరాజుల చరిత్రమును నేను శాసనప్రమాణానుసారముగా నిచ్చోట ముందు నిర్ణయించి, అవెనుకనే హస్తివర్మకాల నిర్ణయము చేయవలసియున్నది.

శాసనములవలనఁ దెలియఁబడిన సంగతుల ననుసరించి, త్రికళింగ రాజులను రెండుశాఖలవారినిగా మనము విభజింపవలసి యున్నది. అందు రెండవశాఖవారిలో నొకఁడైన కామార్ణవుఁడను రాజు తత్పూర్వపు కళింగవంశపు రాజులను జయించినట్లు అనంతవర్మ చోడగంగదేవుని సింధురాపురపు శాసనమువలనఁ దెలియవచ్చుచున్నది. ఈరెండవశాఖవారి వంశవృక్షము కొన్ని శాసనముల ననుసరించి యీక్రింద వివరింపఁబడినది. ఒక్కొక్కరాజుయొక్కయు రాజ్యపరిపాలన కాలముకూడ దీనివలనఁ దెలియఁదగును. ఈశాసనమును ఇతరశాసనములతోఁగూడఁ బోల్చిచూచి, సరియైన కళింగరాజుల పట్టికను ఈవ్యాసాంతమునందుఁ జేర్చుచున్నాను.

మహావిష్ణువు
⋮
చంద్రుఁడు
⋮
గాంగేయుఁడు
⋮
కోలాహలుఁడు
(గంగవాడిలో కోలాహలపురాధిపుఁడు)
|
విరోచనుఁడు
⋮ 81 మంది రాజులు వంశ పారంపర్యముగా
వీరసింహుఁడు

వీరసింహుఁడు కుమారులు:

- కామార్ణవుఁడు I — ఇతఁడు బాలాదిత్యుని జయించి కళింగరాజై 36 ఏండ్లు రాజ్యపాలనము చేసెను (1)
- దానార్ణవుఁడు — 40 సంవత్సరములు (2)
  - కామార్ణవుఁడు II — నగరము రాజధానిగా 50 సం॥ రాజ్యమేలెను (3)
    - రణార్ణవుఁడు 5 సం॥ (4)
      - వజ్రహస్తుఁడు II 15 సం॥ (5)
      - కామార్ణవుఁడు III 19 సం॥ (6)
        - గుణార్ణవుఁడు II 27 సం॥ (7)
          - గుండమరాజు 8 సం॥ (10)
          - పేరు తెలియదు
            - కళింగాంకుశుఁడు 12 సం॥ (9)
          - జితాంకుశుఁడు 15 సం॥ (8)
          - కామార్ణవుఁడు IV 35 సం॥ (11)
            - వజ్రహస్త అనియంకభీముఁడు 35 సం॥ (13)
              - కామార్ణవుఁడు ½ సం॥ (14)
                - వజ్రహస్తుఁడు 33 సం॥ (17)
                  - రాజరాజు 8 సం॥ (18)
                    - అనంతవర్మ చోడగంగదేవుఁడు.
              - గుండమరాజు 3 సం॥ (15)
              - రెండవ భార్య: మధుకామార్ణవుఁడు 19 సం॥ (16)
          - వినయాదిత్యుఁడు 3 సం॥ (12)
- గుణార్ణవుఁడు I
- మారసింహుఁడు
- వజ్రహస్తుఁడు

నేను తెలిపిన ఈ మొదటి వంశావళికి ఆధారము లెవ్వి యని యెవ్వరైనను ప్రశ్నింపవచ్చును. "వియదుదధిఖేందు గణితేషు శకవత్సరేషు పుణ్యేహాని" అనఁగా శక సంవత్సరములు 1040 యందు వ్రాయఁబడిన, త్రికళింగాధిపుఁ డగు అనంతవర్మ చోడగంగదేవుని సింధూరపురి తామ్రశాసనములలో నితని వంశావళి తెలుపఁబడినది. ఈ శాసనమును ఇప్పుడు చెన్నపురిలోని చిత్రవస్తుప్రదర్శనశాలయందు చూడవచ్చును. ఇదిగాక శక సంవత్సరములు "అజగిరినిధి" అనఁగా 979 సంవత్సరపు ఫాల్గున శుద్ధ ద్వాదశి ఆదివారమునాఁడు త్రికళింగాధిపుఁ డగు వజ్రహస్తదేవునిచే వ్రాయఁబడిన నదగాము తామ్రశాసనములవలనఁ గూడ నీవంశములోని గుండమరాజు (10 యవరాజు) వంశావళి (పదునేడవరాజగు) వజ్రహస్తునివఱకును దెలుపఁబడినది. ఇందలి లెక్కలనుబట్టి ఈవంశపురాజులు పందొమ్మండ్రనుచేరి 482½ సంవత్సరములు ఏలిన ట్లగుచున్నది.

పైని చెప్పినది రెండవ వంశమునకు సంబంధించిన త్రికళింగ రాజులవిషయము. మొదటివంశమునకు చేరిన కళింగరాజుల చరిత్రమునకు ఇంకను ఆధారము లంతగా దొరకలేదు. పశ్చిమ చాళుక్యచక్రవర్తి యగు మంగళేశరణవిక్రాంతుఁడు వంగాంగ కళింగ కట్టూర మగధ మద్రక కేరళ గాంగ మూషక పాండ్య ద్రమిళ చోళీయ అళీవ వైజయంతీ పురాధీశులను జయించినట్లు బాదామిశాసనమువలనను, సత్యాశ్రయపులకేశి కళింగరాజుతో యుద్ధముచేసినట్లు ఐహోలు శాసనమువలనను, దెలియుచున్నందున ఈశాసనముల కాలమునాఁటి కళింగరాజ్యచరిత్రము విశదమగుచున్నది. వారిలోని మొదటిరాజగు కామార్ణవుఁడు బాలాదిత్యుని జయించి కళింగాధిపుఁ డైనట్లు అనంతవర్మశాసనమువలనఁ దెలియఁబడుటచే, ఈ బాలాదిత్యుఁ డెవ్వఁడో మనకుఁ దెలియవలసియున్నది. (1) శక సంవత్సరములు 620 ప్రాంతములందు బాలాదిత్యుని కుమారుఁడైన ప్రకటాదిత్యుఁడను రాజొకఁడుండినట్లు కలకత్తా చిత్రవస్తుశాలలో నున్న సారానాథశాసనమువలనఁ దెలియుచున్నది, ఈశాసనము శిథిలమై యున్నందున ఈ బాలాదిత్యుఁడే కళింగాధిపుఁడని నిర్ణయించుట సులభము కాదు. (2) మగధరాజ్యము నేలిన గుప్తవంశములో నొక బాలాదిత్యుఁడు కలఁడు. అతనినిఁగూర్చియు మనకంతగా తెలియదు. (3) గుప్తశకము 310 ప్రాంతములలో ధ్రువసేన బాలాదిత్యుఁ డొకఁ డుండినట్లు వల్లభిశాసనమువలనఁ దెలియవచ్చుచున్నది. ఈశాసనమువలన శీలాదిత్యుఁడను రాజునకు ధారసేనుఁడను కుమారుఁడుండినట్లును, అతనికి శిలాదిత్యుఁడును, అతనికి కరగ్రాహుఁడును, ఆకరగ్రాహునికి ధారసేన బాలాదిత్యులను నిరువురు కుమారులును గలిగినట్లు తెలియవచ్చుచున్నది.

మనకుఁ గావలసిన యీ బాలాదిత్యుఁ డెవ్వఁడో తెలిసికొనుటకు ఆధారములు లేవు. కాని ఈతని పూర్వమునందు త్రికళింగము నేలిన రాజుల శాసనము లనేకములు మనకుఁ గానవచ్చుచున్నవి. అందు సత్యవర్మ [illegible]రాజు కళింగనగరమునుండి సూర్యోపరాగసమయమున "గాంగేయవంశ సంవత్సర శతత్రయైక పంచాశతి" నొసగిన శాసనమువలన బాలాదిత్యునికిఁ బూర్వమందు గాంగశక మొకటి యుండె ననియు నాశకసంవత్సరములు 351 లో సత్యవర్మ యుండె ననియును తెలియుచున్నది. సత్యవర్మకును బాలాదిత్యునికిని నడుమ నెందఱు రాజు లుండిరో తెలియవచ్చుటలేదు. ఈయిరువురికిని నడుమ రమారమి ఏఁబదేండ్లవ్యవధి యుండినను నుండవచ్చును.

హ్యోనుత్సాంగు అను చీనాదేశపు యాత్రికుఁడు తనకాలమునందు కళింగరాజ్యమునకు రాజమహేంద్రవరము ముఖ్యపట్టణ మని వ్రాయుచున్నాఁడు. వేంగిరాజ్యమునుజయించిన రెండవ సత్యాశ్రయపులకేశి కళింగరాజ్యముతో యుద్ధముఁ జేసినట్లు ఐహోలుశాసనమువలనఁ దెలియఁబడిన దని ఇదివఱకే నేను చెప్పియున్నాను. పులకేశియొక్క ఈశాసనము శకసంవత్సరముల 556 నాఁటిది. మంగళేశుఁడు కళింగరాజును జయించిన విషయముగూడ ఇదివఱకే చెప్పఁబడినది. ఈ బాలాదిత్యుఁడు పశ్చిమ చాళుక్య చక్రవర్తులకు సంబంధించిన మనుష్యుఁడు కావచ్చును. ఏదియెట్లున్నను శకవర్షములు 351 లో సత్యవర్మ శాసనము తరువాత మనకు మొదటివంశపు గాంగుల శాసనములు కానవచ్చుటయే లేదు. ఈకాలమునందు తేశము చాళుక్యులకు స్వాధీనమై యుండినను నుండవచ్చును. సత్యవర్మ తరువాత మనకుఁ దెలిసిన రాజు బాలాదిత్యుఁడే. వీరినడుమ ఒక నూఱు లేక ఏఁబది సంవత్సరములవ్యవధి యుండవచ్చును. సత్యవర్మ తరువాతిరాజే బాలాదిత్యుఁడని తలంచుటకు ఆధారము లెవ్వియు లేవు. పేరునుబట్టి యీ బాలాదిత్యుఁడు చాళుక్యవంశపు రాజుగా కానవచ్చుచున్నాఁడు. ఇదిగాక సత్యవర్మయొక్క యొక శాసనము గాంగేయ సంవత్సరములు 351 లో కానవచ్చుటచే ఆసంవత్సరమునందే సత్యవర్మ చనిపోయెనని గాని, బాలాదిత్యుఁడు 591 లో రాజ్యభ్రష్టుఁ డైనందున అతఁడు ఆ ఏటనే రాజ్యమునకుఁగూడ వచ్చెనని గాని చెప్పుట సమంజసము కాదు. ఎట్లుచూచినను సత్యవర్మకును బాలాదిత్యునికిని నడుమ అనఁగా గాంగశకవర్షములు 351 కిని శాలివాహనశకవర్షములు 591 కిని మధ్య-అధమము మున్నూది నలువది సంవత్సరముల వ్యవధి యైన నుండవచ్చును. లేనియెడల ప్రకృతమున విమర్శింపఁబడుచున్న శాసనములలోని మిక్కిలి ప్రాచీనములైన యక్షరముల తత్త్వమునకు సరియైన సమాధానము రాదు. గాంగేయశకసంవత్సరములు 284 లో అనంతవర్మయను మహారాజుండినట్లు 'ఇండియన్ అంటిక్వేరి' పత్రిక 18 వ సంపుటములోని 144 పుటవలనఁ దెలియుచున్నది. గాంగేయ శకవర్షములు 183 లో గుణార్ణవుని కుమారుఁడగు దేవేంద్రవర్మచే నొక దానశాసన మీయఁబడినట్లు 'ఎపిగ్రాఫియా ఇండిక' యను పత్రికయొక్క మూడవ సంపుటము 131 వ పుటలో వ్రాయఁబడియున్నది. ఇంద్రవర్మ యను రాజు రెండవశాసనము లొసఁగినట్లు "ఇండియన్ అంటిక్వేరి పత్రిక" 18 వ సంపుటములోని 120, 124 పుటలవలనఁ దెలియుచున్నది. ఇందు మొదటి శాసనము గాంగేయశకము 146 వ సంవత్సరమునను రెండవది 128 వ సంవత్సరమునను వ్రాయఁబడినది. గాంగేయశకము 91 వ సంవత్సరములో గంగమహారాజగు ఇంద్రవర్మరాజసింహుని శాసన మొక్కటి

కానవచ్చుచున్నది. అచ్యుతాపురపు తామ్రశాసనములవలన కళింగ రాజ్యాధిపుఁడగు నింద్రవర్మ యను రాజేంద్రుఁడు గాంగశక వర్షములు 87 లో నరాహావర్తనియందలి సిద్ధార్థక గ్రామమును గౌతమ ప్రపౌత్రుఁడగు దుర్గశర్మకు ఒసఁగినట్లు తెలియుచున్నది. ప్రకృత మున మనము విమర్శించుచున్న శాసనము గాంగశకవర్షములు 80 వ సంవత్సరమునకుఁ జెందియున్నది. గాంగశకము 87 వ సంవత్సరము నాఁటి ఇంద్రవర్మయొక్క శాసనమును గాంగశకవర్షములు 80 నాఁటి మన ప్రకృతశాసనమును వ్రాసినవాఁ డొక్కఁడేయని "ఇదం శాసనం చంద్రేణ భానుమాత్రస్య సూనునా శాసన రాజసింహస్య లిఖితం స్వముఖాజ్ఞయా" యను శ్లోకమువలనఁ దెలియుచున్నది. హస్తివర్మ తరువాతిరాజే ఈ యింద్రవర్మ యని తెలుపుట కీ 87 వ సంవత్సరపు శాసనమొకంటె ప్రబలాధారము తెప్పియు నవసరముం లేదు. ఆ శాసనము నీ దిగువ నుదాహరించుచున్నాము.

1. ఓం స్వస్తి సర్వర్తుక రమణీయా ద్విజయిన కళింగనగరా త్సకలభువన నిర్మాణైక,

2. సూత్రధారస్య భగవతో గోకర్ణస్వామిన శ్చరణ కమల యుగల ప్రణామా,

3. ద్విగత కలికలఙ్కో వినయనయ సంపదా మాధారః స్వాసిధారా పరి,

4. స్పందాధిగత సకలకళిఙ్గాధి రాజ్య శ్చతురుదధి తరంగ మేఖ లావనీత,

5. ల ప్రతిష్ఠితామలయశాః అనేక సమర సంఘట్ట జనిత జయశబ్దో,

6. గాఙ్గామల కుల ప్రతిష్ఠః ప్రతాపాతిశయానా మిత సమస్త సామన్త,

Second Plate First Side.

7. చూడామణి ప్రభాలకష్ఠీకృష్ట రంజిత చరణో మాతా పితృ పాదానుధ్యాతః,

8. పరమమాహేశ్వరః శ్రీమహారాజేన్ద్ర వర్మా వరాహ వర్తన్యాం సిద్ధార్థక గ్రామే,

9. సర్వాన్ సమవేతా స్కుటుమ్బిన స్సమాజ్ఞాపయతి విదిత మస్తువో యథాస్మి న్గ్రామే,

10. మే రాజతటాక పిత్రే హాలస్య భూ ర్క్షేత్రీకృత్య సర్వా కరైః పరిహా,

11. రేణా చన్ద్రార్క ప్రతిష్ఠ మాకృత్వా మాతాపిత్రో ర్మాత్మనశ్చ పుణ్యాభివృద్ధయే గౌత,

12. మసగోత్రాయ చ్ఛన్దోగస బ్రహ్మచారిణే దుర్గశర్మణే మాతృ భట్టారికా,

Second Plate Second Side.

13. పాదానా న్తట్యాక ప్రతిష్ఠాపన ముదగయనే ఉదక పూర్వ కేతుప్మాభి స్సంప్రదత్తా,

14 తద్విదిత్వా స్వభూమి మనుపాలయత [న్న] కేనచి త్పరిబాధా కార్యాస్మిన్నోమే కిఞ్చిని,

15. పూర్వేణ రాజతటాక పానవైదవతీ సేన పశ్చిమేన పరిపాల్యా పల్మీక శ్రయా,

16. ఉత్తరేణ పాళ్యా కపాటసన్ధ పరిపాపాణ స్తతః సేవ్యతో స్యః పాషాణ,

17. స్తతో దక్షిణేన స్వయమా ఏతః శారకవృక్ష శ్చేతి ఏతా లో ఏకబన్ధ మాహే నగేంబి.

18. వ్యాసగీతాః శ్లోకా భవన్తి భవిష్య ద్రాజభి శ్చాయ స్థాన ధర్మో నూకపాశ్య స్తథా చ వ్యాసేన గీతా

Third Plate.

19. బహుభి ర్వసుధా దత్తా బహుభి శ్చానుపాలితా యస్య యస్య యదా భూమి స్తస్య

20. తస్య తదా ఫలం। షష్ఠివర్ష సహస్రాణి మోదతే దివి భూమిదః ఆక్షేప్తా చా ప,

21. మన్తా చ తాన్యేవ నరకే వసేత్ ॥ స్వదత్తాం పరదత్తాం వా యత్నా ద్రక్ష యుధిష్ఠిర,

22. మహీం మహీమతాం శ్రేష్ఠః దానా చ్ఛ్రేయోనుపాలన మితి ప్రవర్ధమాన విజయ,

23. రాజ్య సంవత్స రాః సప్తాశీతి (87) చైత్రామావాస్యాం ఇదం వినయ చన్ద్రేణ,

24. భానుచన్ద్రస్య సూనునా శాసనం రాజసింహస్య లిఖితం స్వముఖాజ్ఞయా ॥

ఈ శాసనమునకు సాంవత్సరము చేయునపుడు బాలాదిత్యుఁడు ఎప్పుడు రాజ్యపదభ్రష్టుఁడయ్యెనో తెలియవలసియుండును. శకసంవత్సరము 591 లో ఈతఁడు శాముఖ్యునిచే జయింపఁబడినను ఈ శాసనము అంతకు పూర్వపు కాలమునాఁటిదై యుండవలె నిశ్చయము. సత్యవర్మ యొసఁగిన శాసన మొకటి గాంగశకము 351-కి చెందియున్నందున బాలాదిత్యునికి పూర్వము 351 సంవత్సరములు గాంగులు రాజ్య మేలినమాట సిద్ధము. మన హస్తివర్మ శాసనము గాంగవర్షమునకు 80 నాఁటి దగుటచే ఇతఁడు సత్యవర్మకు 351—80=271 సంవత్సరములకు మునుపటి వాఁడు. సత్యవర్మ శకవర్షము 591 లోనె రాజ్యమునకు వచ్చుటయు ఆయేటనే బాలాదిత్యునిచే ఓడింపబడుటయు అదే సంవత్సరముననే బాలాదిత్యుఁడుగూడ కళింగరాజ్యమునుండి తొలగింపఁ బడుటయు సంభవమగునేని గాంగివర్షములు 351 ని శకవర్షములు 591 గ పరిగణింపవచ్చును. అట్లైన సత్యవర్మకు 271 సంవత్సరములకు ముందున్న హస్తివర్మ 591—271=320 శకవర్షమునాఁటి వాఁడగును. కాని పై మూఁడును ఏకకాలముననే జరుగుట అసంభవమగుటచేతను మేమునుబట్టి బాలాదిత్యుఁడు వర్మరాజులలోనివాఁడు గాక చాళుక్య వంశజుఁడుగ కానవచ్చుటచేతను చాళుక్యచక్రవర్తులు శకవర్షములు 528, 556, సంవత్సరములలో సైతము కళింగముతో పోరాడుచుండుటచేతను ఒకప్పుడు కళింగరాజ్యమునకు ప్రధానపట్టణము రాజమహేంద్రవరమై యుండినట్లు హూనుత్సాంగు చెప్పుచుండుట చేతను

ఈశాసనమునందలి లిపి యత్యంత ప్రాచీనమగుటచేతను ఇదివరకు మనకు దెలియఁబడిన ప్రాచీన పూర్వచాళుక్య శాసనములలోని లిపికంటెను గూడఁ నిందలి లిపి యెక్కువ ప్రాచీనముగఁ గానవచ్చుటచేతను బాలాదిత్యుఁడు కామార్ణవునిచే జయింపబడిన 591 వ సంవత్సరమునకును సత్యవర్మయొక్క గాంగశకవర్షములకు 551 కిని నడుమ 50 సంవత్సరముల వ్యవధియుండునటుల తలంచుట అసంభవము కాదు. అప్పుడు హస్తివర్మశాసనము 86—27=250 లేక హూణ శకవత్సరములు 270 x 78=348 అగును. ఇదియే సముద్రగుప్తునిచే వెంగిరాజు ఓడింపబడినట్లు తెలుపుచున్న గయాక్షేత్రములోని ప్రసిద్ధశాసనముయొక్క కాలము ఎట్లు నూచినను ఈహస్తివర్మయే సముద్రగుప్తునిచేత ఓడింపఁబడిన హస్తివర్మగ కానవచ్చుచున్నాఁడు. అట్లు కాకపోయినను ఈతఁడు శకవత్సరములు 270 లేక హూణవత్సరములు 348 కాలమువాఁడనుటకు సందేహమేలేదు. అప్పుడు సత్యవర్మ రాజ్యమునకు వచ్చుటయు రాజ్యమును పోగొట్టుకొనుటయు బాలాదిత్యుఁడు రాజ్యమునకు వచ్చుట యీ బాలాదిత్యుఁడు రాజ్యభ్రష్టుఁడగుటయు రెండవ వంశపు గాంగులు కళింగాధిపులగుటయును వీనికన్నిటికిని 50 సంవత్సరములు వ్యవధియుండును. కాబట్టి ఈ హస్తివర్మయే సముద్రగుప్తుని కాలమునాఁటి హస్తివర్మగ మనము ఊహించుకొనవలయును.

పాశ్చాత్యపరిశోధకులు గాంగశకవర్షములను హూణశకవర్షములకుగా మార్చు పద్ధతిని ఇంకను కనిపెట్టలేదు. ఈశాసనమువలన మనము ఇంచుమించుగ దీనిని తెలిసికొనవచ్చును.

సముద్రగుప్తుఁడు క్రీస్తుశకము 326 మొదలుకొని 375 వరకు పరిపాలించినట్లు చరిత్రమువలన తెలియుచున్నది. ఈతఁడు 330 క్రీ॥శ॥ సంవత్సములో సింహళద్వీపరాజగు మేఘవర్మచేత బహుకానుకలనందినవాఁడు. ఈతఁడు 11 రాజ్యములను జయించినందున్నను, అందు వెంగిరాజ్యము గూడ నుండినందునను, ఇతర రాజ్యములజయించిన వెనుకనే ఈతఁడు దక్షిణరాజ్యములకు వచ్చినందునను వెంగిరాజ్యము నితఁడు జయించిన నాఁటికాలము ఇంచుమించుగ క్రీస్తుశక వర్షములు 350 అయియుండును. అదియే హస్తివర్మకాల మగుటచేతను ఈహస్తివర్మ తరువాత యేఁబది సంవత్సరముల నాటికి ఇంద్రవర్మ కళింగరాజై యుండుటచేతను గాంగశకవర్షములు 80 ని క్రీ॥శ॥ వర్షములు 350 గ మనము కొంతవరకు పరిగణించుకొనవచ్చును. కాబట్టి 350—80 క్రీస్తుశకము 270 లో లేక గాంగశకము ఆరంభమైనట్లు ఊహింపవచ్చును. దీనివలన గాంగశక వర్షములకు 270 కలిపిన యెడల క్రీస్తుశక వర్షములు వచ్చునని తేలుచున్నది. కాని ఇంచుమించుగ కొంతవరకుమాత్రమే దీనివలన సంవత్సరపరిమితి తేలగలదు. ఈహస్తివర్మయు ఈతనివంశపువారును శైవులు. "పరమమాహేశ్వర" అనుపదము ఈవంశపు రాజులకు సామాన్యమైయున్నది. వీరు అఖండశివపూజాధురంధరులై శైవమతము ప్రతిష్ఠించినటుల దీనివలన నిశ్చయింపవచ్చును.

అమృతాంజనము అన్నినొప్పులకు పరమామృతము

లోకప్రఖ్యాతిజెందిన అమృతాంజనము అనేకులచే వాడబడుచున్నది.

వేసవేలు విక్రయము
తలనొప్పుల మాన్పును
వాపుల రూపుమాపును
దురదను తగ్గించును వాయువుపోట్లు
బాపును బెణుకుల భేదించును దగ్గును
తేలుబాధను తీసివేయును పార్శ్వపు
నొప్పుల బారదోలును పోట్ల

పోగొట్టును పడిశముల పారదోలును
వనమూలికలచే హిందూదేశమందు
తయారుచేయబడు చుంచిమందు
దీనిని విదేశములలోకూడ
వాడుచున్నారు

చక్కని డబ్బితో సహా సీసా 1-కి 0-10-0 అణాలు మాత్రమే.

పంచభాషచీటి చూచికొనిన మోసము గలుగదు.

అమృతాంజనం డిపో, మద్రాసు-బొంబాయి